

# మధుబాబు

# హంటర్ షాడో

(కొత్త సీరియల్ ప్రారంభం)



పూలసజ్జ నిండా అరవిచ్చిన గులాబీలను నింపుకుని దగ్గర్లో వున్న కాళిక గుడికి ఒంటరిగా వెళుతున్నట్టు కల ఒకటి వచ్చింది బిందుకి. సుప్రభాత సేవను చూసేందుకుగాను, చీకట్లు ఇంకా తొలగి పోకముందే బయలు దేరిందట. తోడు రమ్మనమని షాడోని అడిగిం దిట గాని, పొరపాటున కూడా బెడ్ దిగనని మొండికేశాడట ఆ పెద్ద మనిషి.

వీధి లైట్లు సరిగ్గా వెలగటం లేదు. దట్టమైన పొగమంచు కారణంగా పది పన్నెండు అడుగులకు మించి ముందుకు చూపడం కుదరటం లేదు. ఆ మంచు మూలకంగానే ఇళ్ళల్లో నుంచి బయటికి రావటం లేదు ఎవరూ.

పయట చెంగును భుజాల చుట్టు కప్పుకుని, వడివడిగా అడుగులు వేస్తున్న ఆమె దారికి, ఆ పొగమంచులో నుంచి హఠాత్తుగా అడ్డం వచ్చాడు ఒక వృద్ధుడు.

వంద సంవత్సరాలకు పైనే వుంటుంది వయస్సు. ముడుతలు పడిన శరీరం, చినిగి పేలికలైపోవటానికి సిద్ధంగా వున్న పొడవాటి అంగీ, దుమ్ము కొట్టుకుని వున్న పాదాలు, భుజాల మీదికి పరుచుకుని వున్న పొడవాటి తెల్లటి జుట్టు, పెద్ద గడ్డం... చేతిలో పెద్ద బాణాకర్ర.

తన కళ్ళను తనే నమ్మలేక పోయింది బిందు.

'ఫకీర్ బాబా.. మీరేనా... నిజంగానే మీరేనా?' అస్పష్టంగా అడిగింది.

'హాం బేటీ... నేనే ఫకీర్‌బాబాని..' చిరునవ్వు తన జీర్ణవదనాన్ని కాంతివంతం చేస్తుండగా సమాధానం ఇచ్చాడు ఆ మనిషి.

గబుక్కున ముందుకు వంగి పూలసజ్జలోని గులాబీలన్నిటినీ అతని పాదాల మీద పోసింది బిందు. చేతులు కలిపి నమస్కారం చేసింది.

పొరుగు దేశపు పడమటి కొండల్లో సంచరించే నిష్కల్మషమూర్తి ఫకీర్ బాబా. ఆర్తులకూ, ఆకొన్న వారికీ సహాయం చేయటమే పరమావధిగా జీవిస్తున్న పవిత్ర హృదయుడు.

దొంగగా జీవితం గడిపినప్పుడు ఎన్నెన్నో మార్లు ఆ దైవసేవకుడిని కలుసుకున్నాడు షాడో... ఒక విధంగా అతనికి బాగా చేరువ అయ్యాడు.

ఎంతోమంది ఎన్నెన్నో విధాలుగా ప్రయత్నించారో, ఆ మహనీయుడిని పడమటి కొండల్లోనుంచి ఇవతలికి తీసుకురావాలని. నిర్మొహమాటంగా తల అడ్డం తిప్పాడాయన.

'నా అవసరం ఇక్కడివారికి చాలా ఎక్కువగా వుంది. ఇక్కడే వుంటాను, మరెక్కడికీ రాను' అంటూ తిరస్కరించాడు.

అటువంటి మనిషి ఇవతలికి రావటమే కాదు?.... ఏకంగా సరిహద్దుల్ని దాటి భారతదేశంలో ప్రత్యక్షం కావటం...

బిందు మనసులో మెదులుతున్న ఆలోచనలు ఏమిటో తనకు తెలిసి పోయినట్టు మరింత అందంగా నవ్వాడు ఫకీర్‌బాబా.

'అవసరం నన్ను ఇంత దూరం లాక్కువచ్చింది బేటీ... ఒక్క నిముషం ఏమరిపాటుగా వుంటే వందకు పైగా కష్టాలను కొని తెచ్చుకునే నీ మొండి పెనిమిటి కోసం వచ్చాను' అన్నాడు.

కాశిక సుప్రభాత సేవను చూడాలన్న కోరికను ఎప్పుడో వదిలేసింది బిందు.

'ఇంట్లోనే వున్నాడు. రండి... ఇంటికి పోదాం..' అంటూ వెను తిరగబోయింది.

'నమాజుకు సమయం దగ్గర పడుతోంది... నేను రావటం కుదరదు గాని, నాకు నువ్వే ఒక సాయం చెయ్యాలి' చెప్పాడు ఫకీర్‌బాబా.

'చెప్పండి స్వామి ఏం చెయ్యమంటారో వెంటనే చెప్పండి' చేతులు జోడించి నమస్కారం చేస్తూ అడిగింది బిందు.

'ఒక్కసారి... ఒకే ఒక్కసారి నీ పెనిమిటిని నా దగ్గరికి రమ్మని చెప్పాలి... గట్టిగా చెప్పాలి. చెపుతావా?' తాయిలం కోసం ఎదురు చూసే చిన్నపిల్లాడి మాదిరి ఆర్తిగా అడిగాడు ఆ వృద్ధమూర్తి.

ఆయన్ని చూసినప్పటి ఆనందం చిటికెలో మటుమాయం అయి పోయింది బిందు మొఖం మీది నించి.

అవకాశం అంటూ దొరికిన మరుక్షణం అడవి మృగాన్ని వేటాడినట్టు వెంటపడి తరమటానికి సిద్ధంగా వున్నారు పొరుగుదేశపు పాలకులు. రోజురోజుకీ పదునెక్కుతోంది వారి నిఘావ్యవస్థ. సరిహద్దుల్ని దాటి షాడో ఆ గడ్డ మీదికి అడుగు పెట్టడం అంటే కత్తుల బోనులోకి ఎంటర్ అవటం వంటిదే!

అస్తవ్యస్తంగా వున్నాయి రాజకీయ పరిస్థితులు. సి.బి.ఐ.కి హెడ్ అయినటువంటి కులకర్ణిగారికి ఈ విషయం తెలిస్తే అగ్గిమీద గుగ్గిలం అయి పోతారు..



# పిల్లల పెంపకం

5



నూతన శిశువు జన్మించిన వెంటనే అందరి మనసులో ఉండే మొదటి సందేహం 'శిశువు ఆరోగ్యంగా ఉందా?'

## ఆరోగ్యంగా ఉన్న శిశువు లక్షణాలు

*బరువు:* గర్భం ప్రారంభమైన మొదటి రోజు నుండి 9 నెలల తరువాత జన్మించే శిశువు దాదాపు 6 బిలియన్ల రెట్లు పెరుగుతుంది. కాని జన్మించిన తరువాత పెరుగుదల ఆగిపోయే వరకు కేవలం 20 రెట్లు పెరుగుతారు.

జన్మించినప్పుడు అమ్మాయి 3.2 కేజీ, అబ్బాయి 3.3 కేజీ ఉండాలని, ఐసిఎంఆర్ నిర్దేశిస్తున్నది. ప్రసవం తరువాత మొదటి 4–5 రోజులు దాదాపు 5–8% బరువు కోల్పోతారు. పదవరోజు వరకు తిరిగి కోల్పోయిన బరువును సమకూర్చుకొంటారు. తల్లి పాలు కోరినప్పుడల్లా త్రాగిస్తే ఈ విధంగా బరువు తగ్గడం తక్కువ. జన్మించిన తరువాత వారం రోజులకు, తిరిగి రెండు వారాలకు బరువు చూడాలి. ఆ తరువాత మొదటి ఆరు నెలలు ప్రతి పదిహేను రోజులకొకసారి, ఆరు నెలల నుండి సంవత్సరం వరకు ప్రతి నెలకొకసారి బరువు రికార్డు చేయాలి. దీనివల్ల శిశువు పెరుగుదల సరిగా ఉందో లేదో గమనించి అవసరమైనప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు.

శిశువు మొదటి నాలుగు నెలలు వారానికి దాదాపు 200–250 గ్రాములు పెరుగుతారు. కనీసం 125 గ్రాములన్నా పెరగాలి. నాలుగు నెలలు తరువాత నెలకు కనీసం 400 గ్రాములు పెరగాలి. ఆరోగ్యంగా ఉన్న వారి బరువు 5 నెలలకు రెట్టింపు కాగా సంవత్సరానికి మూడు రెట్లు అవుతుంది. పిల్లల్లో పెరుగుదల ఎక్కువగా మొదటి సంవత్సరం, ఆ తరువాత తిరిగి యుక్త వయస్సులో కనిపిస్తుంది.



బరువు తక్కువగా పుట్టిన పిల్లలు మొదటి కొద్ది నెలలు ఎక్కువగా పెరగగా, ఎక్కువ బరువుతో పుట్టిన వారు నెమ్మదిగా పెరుగుతారు. లావుగా, బుగ్గలతో ఉన్న వారే ఆరోగ్య వంతులనే అపోహతో ఉండరాదు.

*పొడవు:* పిల్లలు తమంతట తాము నిలుచునే వయస్సు వచ్చే వరకు (రెండు సంవత్సరాలు) పడుకోబెట్టి చూసే దానిని పొడవని, నిలుచున్నప్పుడు ఎత్తు అని అంటారు. పడుకోబెట్టి పొడవు చూసే పరికరాన్ని ఇన్‌ఫాంటో మీటర్ అంటారు.

ఆరోగ్యంగా జన్మించిన శిశువు దాదాపు 50 సెం.మీ ఉంటుంది. మూడు నెలలకు 60 సెం.మీ., 9 నెలలకు 70 సెం.మీ., సంవత్సరానికి 75 సెం.మీ. ఉంటారు. ఆ తరువాత 10–12 సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం దాదాపు 5 సెంటీమీటర్లు పెరుగుతారు. అందరికీ తమ పిల్లలు పెద్దవారయ్యాక ఎంత పొడవు ఉంటారో తెలుసుకోవాలని ఆసక్తి ఉంటుంది. పిల్లలు రెండు సంవత్సరాల వయసులో ఉన్న పొడవుకు దాదాపు రెట్టింపౌతారు.

పిల్లల పొడవు తల్లిదండ్రుల ఎత్తు, ఇతర దగ్గర రక్త సంబంధీకులు వంశ పారంపర్య లక్షణాలు, తీసుకొనే ఆహారంపై ఆధారపడి ఉంటుంది. పొడవు పెరగడానికి మంత్రంలా పనిచేసే మందులేవీ లేవు.

పొడవులేని వారు అదే విషయం గుర్తించి పదే పదే ఆలోచిస్తూ ఆత్మ న్యూనతకు, లోనుకాకుండా, తమ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలి. ఇతరుల పట్ల ప్రేమ, అవగాహన, ఆత్మవిశ్వాసం, పట్టుదల, సత్ప్రవర్తన, ఏదో ఒక కళ పట్ల ఆసక్తి సంతోషంగా జీవించడానికి అవసరం.

రాజధాని నగరాన్ని వదిలి ఒక్క అడుగు అవతలికి వేసినా ఊరుకునేది లేదని చాలా ఘాటుగా వార్నింగ్‌లు ఇస్తారు.

బిందు మనసులో చెలరేగుతున్న మాటల్ని మరోసారి అర్థం చేసుకున్నట్టు గట్టిగా నిట్టూర్చాడా వృద్ధుడు.

'భూ భాగాలను తేలికగా గుర్తుపట్టేందుకు ఏర్పాటుచేయబడిన సరిహద్దులు మన హృదయాలకు, సంబంధాలకు హద్దులవటం చాలా బాధాకరం. నువ్వు నేను చేయగలిగింది ఏమీ లేదు. కాని నా అవసరం మాత్రం చాలాపెద్దది... ఆ తాచుపాము తప్ప మరెవ్వరూ సాయం చెయ్య లేరు. చిన్న కంఠంతో చాలా నెమ్మదిగా అన్నాడు.

ఫకీర్‌బాబా అంతటి మహనీయుడు అలా బేలగా మాట్లాడటాన్ని చూసే సరికి రివ్వున వచ్చేసింది బిందుకి – తెగింపు.

'వస్తాడు బాబా... షాడో మీ దగ్గరికి వస్తాడు. రాకుండా ఏ శక్తీ ఆపలేదు, నా మాట నమ్మండి... ఈ మాటల్ని స్వయంగా వినవచ్చు నాతో మా ఇంటికి వస్తే' స్పష్టమైన కంఠంతో గట్టిగా అన్నది.

గుండెల మీది నించి కొండంత బరువు దిగిపోయినట్టు చిన్నగా నవ్వాడు ఫకీర్ బాబా...

'ఆ చిరుతపులికి తగిన జోడీవి. మీరు నాకు పరిచయం కావటానికి నేను చాలా పుణ్యం చేసుకుని వుంటాను. అమ్మవారి దర్శనం చేసుకున్న తర్వాత ఇంటికి వెళ్ళి ఆ గండుపిల్లికి నా మాటల్ని వినిపించు – వెళ్తున్నాను' ఆర్ద్రంగా అన్నాడు.

'అప్పుడే వెళ్ళిపోవడం ఏమిటి స్వామి... దయచేసి నాతో మా ఇంటికి రండి. ప్లీజ్' అంటూ అతని చేతిని పట్టుకోబోయింది బిందు.

'పిచ్చి తల్లి వి... యదార్థం ఏమిటో నీకు ఇంకా అవగతం కాలేదు. నేను వచ్చిన పని ముగిసింది' సున్నితంగా ఆమె చేతిని అవతలికి నెడుతూ అదృశ్యం అయిపోయాడు ఫకీర్ బాబా.

అదిగో... అప్పుడు కరిగిపోయింది బిందుకు వస్తున్న కల.

'బాబా... ఆగండి... అప్పుడే వెళ్ళిపోకండి.. ఆగండి' అని బిగ్గరిగా అరుస్తూ చటుక్కున లేచి కూర్చుంది బెడ్ మీద.

బెడ్‌రూమ్ ద్వారంలోనే పడుకుని వుంది షాడో పెంచుకుంటున్న సమురాయ్ హంటింగ్ డాగ్ జూజీ. మాజీ మూడు గంతుల్లో దగ్గిరికి వచ్చి మొఖంలోకి చూసింది.

దాన్ని వెనుకే ప్రత్యక్షం అయింది దాని ఏకైక సంతానం పెడ్రో. తన చిన్ని తోకను నిటారుగా ఎత్తి గావురు గావురుమని అరవటం మొదలు పెట్టింది.

తలగడ క్రిందపెట్టి వుంచిన డాగర్‌ని చేతిలోకి తీసుకుంటూ లేచాడు షాడో విసురుగా.

'కల వచ్చింది రాజు.... మంచికల. మన ఫకీర్ బాబా కనిపించాడు' తన వంకే చూస్తున్న జూజీ తలను నిమురుతూ అతనికి చెప్పింది బిందు.

'నిన్ననో మొన్ననో నువ్వు ఆయన్ని తలుచుకుని వుంటావు. నీ సబ్‌కాన్షస్ మైండ్ తిరిగి ఇంకోసారి గుర్తు చేసుకుని వుంటుంది. అంతే' బెడ్ పక్కనే వున్న టీపాయ్ మీది సిగరెట్ పాకెట్‌ని అందుకుంటూ అన్నాడు షాడో.

తాము ఎలర్ట్ కావల్సినంత పెనుప్రమాదం ఏదీ అక్కడ లేదని తెలిసిన తర్వాత కూడా ఆగలేదు పెడ్రో... చిన్ని చిన్ని కోరపళ్ళు బయటికి కనిపించేలా నోరు తెరిచి అలాగే అరుపుల్ని కంటిన్యూ చేస్తోంది.

'కంటిమీద కునుకులేకుండా నువ్వు డ్రాయింగ్ రూమ్‌లో మెత్తటి సోఫా మీద హాయిగా పడుకొని, మమ్మల్ని కాపలా కాస్తున్నావని మేము వప్పు కుంటున్నాము. ఇంక నోరు మూసుకో' కనులు చిట్లిస్తూ దానికి చెప్పాడు షాడో.

ఇంకో రెండుసార్లు మాత్రమే అరిచింది పెడ్రో. తన చిన్నితోకను ఊపు కుంటూ డ్రాయింగ్ రూమ్‌లోకి వెళ్ళిపోయింది.

'మూడురోజుల క్రితం ఫకీర్‌బాబా నివశించే ప్రదేశంలో రెండు మూడు ఎర్త్‌క్వేక్స్ వచ్చాయి. ఆ డిజాస్టర్‌లో దెబ్బతిన్న వారికి సహాయం చెయ్య మని అడగటానికి వచ్చి వుంటాడా?' కాఫీ ప్రిపేర్ చేసేందుకు కిచెన్‌వైపు నడుస్తూ అడిగింది బిందు.

'వచ్చింది ఆయన. చూసింది నువ్వు. ఆయన మాట్లాడింది ఏమిటో నువ్వు విన్నది ఏమిటో నాకెలా తెలుస్తుంది?' సిగరెట్ పొగను గుండెల నిండా పీల్చుకుంటూ అన్నాడు షాడో.

'నిన్ను వెంటనే తన దగ్గరికి పంపమని అడిగాడు..' కాఫీ కప్పును అతనికి అందిస్తూ చెప్పింది బిందు. పక్కనే కూర్చొని తను రాసినదంతా వివరంగా చెప్పింది.

'ఇది డెఫినిట్‌గా నీ సబ్‌కాన్షష్ మైండ్ ప్లే చేసిన నాటకం. నో డౌట్ ఎ బౌట్ ఇట్. ఫకీర్‌బాబా దేవుడు కాదు... మహిమల్ని శాసించే మంత్రవేత్త అంతకన్నా కాదు... అవసరం అయితే ఫిజికల్‌గా వర్తమానం పంపిస్తాడు... ఎక్కువగా ఆలోచించటం అనవసరం' సగం వరకూ కాలిన సిగరెట్‌ని అవతలికి విసిరేయటానికి రెడీ అవుతూ అన్నాడు షాడో. రెడీ అవటమైతే అయ్యాడు గాని విసరటం మాత్రం చెయ్యలేదు.

ఎందుకంటే – సిగరెట్ పొగవాసన తెలిసిన

వెంటనే బెడ్‌రూమ్ దగ్గిర ప్రత్యక్షం అయింది పెడ్రో.

అది చూస్తూ వుండగా ఏ వస్తువునైనా విసిరికొడితే తన తోక తెగిపోయి నట్లు గోల మొదలు పెడుతుంది.

కామ్‌గా యాష్ ట్రేలో పడవేసి కాఫీని రుచి చూడటంలో బిజీ అయి పోయాడు షాడో.

కళ్ళ చివర్లనుంచి అతని వంకే చూస్తున్న బిందు ఫక్కున నవ్వింది.

'నెత్తి నోరు కొట్టుకుని కూడా నేను మాన్పించలేని ఒకపాడు అలవాటుని వేలేడు కూడా లేని పెడ్రో దూరం చేసింది' అంటూ పెడ్రో కేసి చూసి.

'వెల్‌డన్ పెడ్రో డార్లింగ్. కీపిటప్' అంటూ మెచ్చుకుంది.

సగర్వంగా తన తల్లికేసి చూసి ఠీవిగా చూసి, డ్రాయింగ్ రూమ్‌కేసి వెళ్ళి పోయింది పెడ్రో – తోక ఊపుకుంటూ.

***

యాక్సిలేటర్‌ని అదుగుకంటూ తొక్కిపట్టాడు చంద్ర, హారన్‌ని చాలా గట్టిగా ప్రెస్ చేశాడు.

కళ్ళెం విడిచిన పందెపు గుర్రంలా పరిగెత్తటం మొదలు పెట్టింది అతను నడుపుతున్న వైట్ అంబాసిడర్ కారు.

'మనం మన పని మీద ఎటువంటి అపాయింటుమెంటూ తీసుకోకుండా హోమ్ మినిస్టర్ గారి దగ్గిరికి పోతున్నాం. ఆయన అర్జంట్‌గా రమ్మని కబురు పంపితే వెళ్ళటం లేదు? నువ్వు కొంచెం శాంతిస్తే నేను చాలా సంతోషిస్తాను' కూల్‌గా అతన్ని హెచ్చరించాడు? వెనుక సీట్లో కూర్చొని సిగార్ వెలిగించుకోవటానికి రెడీ అవుతున్న కులకర్ణి.

వెంటనే తగ్గిపోయింది అంబాసిడర్ స్పీడ్... రోడ్డు మీది జనం కంగారుగా చూడటం కూడా ఆగి పోయింది.

'ఇవాళ ఉదయం తొమ్మిది గంటలకి హోమ్ మినిస్టర్ గారు ఎవరో ఫారిన్ డెలిగేట్స్‌ని ఆహ్వానించేందుకు ఎయిర్‌పోర్ట్‌కి వెళ్ళాలి. ఆయన బయలు దేరకముందే మనం కలిసి మాట్లాడాలి.. టైమ్ సరిపోతుందా?' రెండు నిముషాల తరువాత అడిగాడు కులకర్ణి.

ఎనిమిది గంటల నలభై నిముషాల్ని చూపిస్తోంది డేష్‌బోర్డు మీద వున్న డిజిటల్ క్లాక్.

రియర్ వ్యూ మిర్రర్‌లో నుంచి ఆయన వంక ఒక చూపు చూసి మళ్ళీ యాక్సిలేటర్‌ని అదిమాడు చంద్ర.

ఈసారి పందెం గుర్రం మాదిరిగా కాదు. సూపర్ సానిక్ జెట్‌లాగా కదిలింది అంబాసిడర్. అడ్డం రాబోయిన వారందర్నీ హారన్‌తో అదర గొడుతూ దృష్టినంతా రోడ్డు మీదే కేంద్రీకరించాడు చంద్ర.

సిగార్‌ని వెలిగించుకోవడం పూర్తి అయినందువల్ల ఈసారి ఎటువంటి కామెంట్ చేయలేదు అతని బాస్. సీటు వెనక్కి చేరగిలబడి హేపీగా పొగను ఎంజాయ్ చేయటంలో మునిగిపోయాడు.

హోమ్‌మినిస్టర్ గారి బంగ్లాగేటు మరో రెండు వందల మీటర్ల దూరంలో వుండగానే ఇంకోసారి హారన్‌ని ప్రెస్ చేశాడు చంద్ర.

నిద్ర మత్తు వదలక పోవడం వల్ల ఆవులిస్తూ నిలబడి వున్న వాచ్‌మన్ అదిరిపడ్డాడు. అంబాసిడర్‌ని గుర్తుపట్టి కంగారుగా గేట్లను ఓపెన్ చేశాడు. క్షణంలో పదో వంతు కాలం ఆలస్యం అయివుంటే ఢామ్మంటూ గేట్లను ఢీ కొట్టేది అంబాసిడర్.

అదిరిపడి నోళ్ళు తెరుచుకు చూస్తున్న సెక్యూరిటీ సిబ్బంది కళ్ళముందే రివ్వున పోయి పోర్టికోకి పది అడుగుల దూరంలో కీచుధ్వనులు చేస్తూ ఆగింది.

'ఇక్కడికి వచ్చిన ప్రతిసారీ నువ్వు వీళ్ళకి హార్ట్ ఎటాక్ తెప్పించే ప్రయత్నాలు చేస్తున్నావు. ఎప్పుడో నీకు నలుగు పెట్టేస్తారు... డెఫినిట్' అంటూ కిందికి దిగాడు కులకర్ణి.

ఆయన ముఖద్వారాన్ని క్రాస్‌చేసి బంగ్లాలోకి ఎంటర్ అయ్యేదాకా వినయంగా నిలబడ్డాడు చంద్ర. ఆ తర్వాత పాంటు జేబులోనుంచి ఒక బీడీని తీసి వెలిగించుకుంటూ గేటు దగ్గిరికి పోయాడు.

'అరె భాయీ... కావాలంటే నీ కాళ్ళు పట్టుకుంటా.. ఇంకో వంద మీటర్లు ఎక్కువదూరంలో వుండగానే హారన్ మోగించు... ఎప్పుడు గేట్లు ఎగిరి పోతాయో తెలియటం లేదు.' దగ్గిరికి వచ్చి మొరపెట్టుకున్నాడు సెక్యూరిటీ సిబ్బంది నాయకుడు.

***

'హల్లో ... సర్‌ప్రయిజ్... నేనే నీకు మెస్సేజీ పాస్ చెయ్యమని చెప్ప బోతున్నాను. నీకు నువ్వే వచ్చి ఎంతో మేలుచేశావ్... కమాన్ కులకర్ణీ... నాకు చాలా హేపీగా వుంది'. ముఖద్వారంలో నుంచి లోపలికి పోయిన వెంటనే ఎదురువచ్చి కులకర్ణిని ఆహ్వానించారు హోమ్ మినిస్టర్.

సగం కూడా కాలని సిగార్‌ని, దగ్గర్లో వున్న యాష్ ట్రేలోకి నెడుతూ కనులు చిట్లించాడు కులకర్ణి.

హోమ్‌మినిస్టర్ గారికి సి.బి.ఐ.తో పని పడటం అంటూ జరగదు సామాన్యంగా. జరిగే అవకాశం అంటూ వుంటే – ఆ విషయం రెండు రోజుల ముందే తమకు తెలిసిపోతుంది. ఆ తర్వాతనే ఆయన దగ్గర్నించి వర్తమానం వస్తుంది. అటువంటిది సడన్‌గా ఈ మాట ఎందుకు? వచ్చింది?

'విషయం ఏమిటో చెపుతారా?' అంతరంగంలో చెలరేగటం మొదలు పెట్టిన అనీజీనెస్‌ని ఎంతో ప్రయత్నం మీద అణుచుకుంటూ అడిగాడాయన.

'తర్వాత .. తర్వాత చెప్పుతాను కులకర్ణీ... ముందు నువ్వు వచ్చిన పని చెప్పు... మిగిలినవన్నీ తర్వాత...' సాదరంగా అన్నాడు మినిష్టర్ గారు.

"మీరు తొమ్మిదింటికి ఎయిర్‌పోర్ట్‌కి –' అని మొదలు పెట్టబోయిన కులకర్ణిని చేయెత్తి ఆపేశారాయన.

'నో ఎయిర్ పోర్ట్... అది వేరేవాళ్ళకి బదలాయించేశాను... వెరీవెరీ ఇంపార్టెంట్ పని పడింది. నువ్వు చెప్పు' అంటూ ప్రాంప్ట్ చేశారు.

చూడ చక్కటి సిల్వర్ ట్రేలో సెగలు వెలువరించే టీ కప్పుల్ని తీసుకు వచ్చి చిరునవ్వుతో అందించింది ఆయన సెక్రటరీ.

తనను మినిస్టర్‌గారు ఎందుకు పిలిపించాలని అనుకున్నారో ఆమెకు తెలుసని అర్థమైపోయింది కులకర్ణిగారికి.

అందరికీ తెలిసిన ఆ మాట తనకు ఎందుకు తెలియలేదు?

'కమాన్ కులకర్ణీ... కమౌట్ విత్ యువర్ ప్రాబ్లెమ్...' అంటూ మినిస్టర్ మరోసారి గుర్తు చేయటంతో టీ కప్పుని టీపాయ్ మీద పెట్టేశారాయన.

'ఇప్పుడో ఇంకాస్సేపటికో మా మంకీలన్నీ మీ దగ్గరికి రావచ్చు. వాళ్ళు ఏమడిగినా మీరు నిర్మొహమాటంగా నో చెప్పండి! సూటిగా స్ట్రెయిట్‌గా చెప్పేశారు తను వచ్చిన పనిని.

భారతదేశపు సార్వభౌమాధికారాన్ని క్వశ్చన్ చేయటానికి ప్రయత్నించే శక్తుల ఆట కట్టించటం కోసం స్థాపించబడినటు వంటిది సి.బి.ఐ. నలుగురో ఐదుగురో డైరెక్టర్స్ వుంటారు. వారి సూచనల ప్రకారం ఆ సంస్థను నడుపుతారు కులకర్ణి. హీ ఈజ్ ది హోల్ అండ్ సోల్ హెడ్ ఆఫ్ సి.బి.ఐ.

హోమ్‌మినిస్టర్ గారు వన్ ఆఫ్ ది డైరెక్టర్స్ మాత్రమే కాదు. చాలా యాక్టివ్ పార్టిసిపేంట్. అయినా సరే కులకర్ణి గారి మాటకు తిరుగు లేదు.


సంతాన సాఫల్యతకు సృష్టి IVF ICSI



● 45 సం॥లు పైబడిన స్త్రీలలో & కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అయిన వారిలో సంతాన సాఫల్యత.

• IUI, IVF, ICSI

• సరోగసి & ఎగ్ డొనేషన్

log on: surrogacyindia.biz

✆998943 2345, 998946 2345

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్

కె.పి.హెచ్.బి.కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-72.

జడ్.పి. జంక్షన్, మహారాణిపేట, విశాఖపట్నం-2,

లిటిల్‌కృష్ణ థియేటర్ ఎదురు, కొత్తపేట, గుంటూరు-2,

వెంకటరత్నం వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2.

కందిరీగల తుట్టె వంటిది సి.బి.ఐ. ఎవరైనా ఎప్పుడైనా ఆ తుట్టెలోని ఒక్క ఈగ మీదికి రాయి విసిరే ప్రయత్నం చేస్తే అది ఆ ఒక్క ఈగకే కాదు... తుట్టెలోని ఈగలన్నిటికీ తగిలి తీరుతుంది. కలిసికట్టుగా రియాక్ట్ అవుతారు అందరూ... హెడ్‌క్వార్టర్స్‌లో రిసెప్షనిస్టు చెట్టీ, సెక్రటరీ సులోచన, సెక్యూరిటీ ఆఫీసర్ వాసు మొదలు కొని ఏజెంట్లుగా పనిచేసే షాడో ముఖేష్, శ్రీకర్ వరకూ అందరూ కదులుతారు. ఆఖరికి డ్రయివర్ చంద్ర కూడా వారిలో చేరిపోతాడు.

వారందరి మీద అపరిమితమైన వాత్సల్యం హోమ్ మినిస్టర్ గారికి. కులకర్ణి గారికి ఇష్టం లేని ఎన్నో అంశాల్లో సి.బి.ఐ. స్టాఫ్‌కి అనుకూలంగా ఆయన స్పందించిన దృష్టాంతాలు చాలా వున్నాయి.

'యూ నో వెరీ వెల్... రాజు వచ్చి అడిగితే నేను కాదని అనలేను. అందరినీ కలుపుకుని వస్తే రెండో ఆలోచన చెయ్యలేను?' సి.బి.ఐ. స్టాఫ్ తన దగ్గరికి రావాల్సిన అవసరం ఏ మొచ్చిందో ఊహించటానికి ప్రయత్నం చేస్తూ అన్నారాయన.

'మీకు తెలియదు సార్... ఆ బిగ్ మంకీ ఇప్పుడు సరిహద్దులు దాటి వెస్టర్న్ మౌంటెయిన్స్ దాకా పోవాల్సిన పని ఉందంటున్నాడు. మీకు బాగా తెలుసు.. హద్దులు దాటిన వెంటనే రెడ్అలర్ట్ ప్రకటించబడుతుంది. రెండు గంటలు కూడా గడవక ముందే ఖతమై పోతాడు' ఫ్రెష్ సిగార్‌ని బయటికి తీస్తూ అన్నారు కులకర్ణి.

సీరియస్‌గా చూడటమో, చిరాకుగా తల విదిలించటమో చేయాలి హోమ్‌మినిస్టర్ గారు – లెక్క ప్రకారం. లేదా, అటువంటిదేమీ జరగ దన్నట్టు నాలుక చప్పరించేయాలి.

అటువంటి పనులేవీ చెయ్యలేదు సరికదా – విపరీతమైన ఆశ్చర్యానికి గురి అయినట్లు కనుల్నిపెద్దవి చేసి చూశారు.

'ఎందుకు సార్ అంత ఆశ్చర్యం?' అడిగారు కులకర్ణి.

'పవర్ ఆఫ్ కో ఇన్సిడెన్స్ అనే మాట నువ్వు వినే వుంటావు. యామై రైట్?'

'ఇప్పుడు ఆ టాపిక్ దేనికిసార్? ఐ డోన్ట్ బిలీవ్ ఇట్. మీ వృత్తిలో కో ఇన్సిడెన్స్ అనేది వుండదు. ఎవ్రీథింగ్ ప్రీ ప్లాన్డ్' బ్లంట్‌గా సమాధానం ఇచ్చారు కులకర్ణి.

'ఓ..కే. నేను ఏమిచెప్పినా నువ్వు వినిపించుకోవని నాకు అర్థం అయింది. కాన్ఫిడెన్స్ మీద నీకు నమ్మకం లేదు.. ఓ..కే. మనం ఈ టాపిక్ గురించి తర్వాత మాట్లాడుకుందాము... కమ్ విత్ మి' అంటూ సోఫాలో నుంచి లేచారు హోమ్ మినిస్టర్ గారు.

టాపిక్‌ని ఓపెన్ చేయించి, పూర్తిగా చెప్పకముందే, తర్వాత మాట్లాడదామని అంటున్న ఆయన్ను ఎలా అర్థం చేసుకోవాలో తెలియలేదు కులకర్ణి గారికి.

'అది కాదు సార్.. అసలు జరిగింది ఏమిటంటే..' అనబోతుండగా అసహనంగా చేయి ఊపారు మినిస్టర్‌గారు.

'తర్వాత.. తర్వాత మాట్లాడదాం... ముందు నువ్వు ఒక ముఖ్యమైన మనిషిని కలుసుకోవాలి. కమాన్' అంటూ అవతలి పక్కన వున్న ఇంకో విశాలమైన గదిలోకి దారి తీశారు.

అక్కడ వున్న సోఫాలో కూర్చుని ఏదో మాగజైన్‌ని చూస్తున్నాడు మినిస్టర్ గారి వయస్సే వున్న వ్యక్తి.

తల ఎత్తి తమ వంక చూడగానే అతను పొరుగు దేశం నించి వచ్చినట్టు తెలిసిపోయింది కులకర్ణి గారికి.

హోమ్ మినిస్టర్ గారి పూర్వీకులు అక్కడి వాళ్ళే! ఆయన చిన్నతనం అంతా అక్కడే గడిచింది. స్నేహితులందరూ అక్కడే వున్నారు.

'ఇతను నవాబ్ ఇదయ్‌తుల్లా... నా క్లాస్‌మేట్..' అతన్ని పరిచయం చేశారు హోమ్ మినిస్టర్ గారు.

సినిమారీళ్ళ మాదిరి టకటకా కులకర్ణి గారి కళ్ళ ముందు ఫ్లాష్ అయినాయి ఆ పెద్దమనిషి వివరాలు.

పూర్వకాలపు రాచవంశం అతనిది. తను తన కుటుంబం తన ఊరు, తన ఇలాకాలోని ప్రజలు సుఖంగా వుండాలని కోరుకునే మనిషి. సమస్య అంటూ ఏదైనా వస్తే దాన్ని పరిష్కరించే ప్రయత్నాలు చెయ్యాలే తప్ప రాజకీయాలు చేయకూడదని ప్రగాఢంగా విశ్వసించే మనిషి.

'ఇటువంటి వ్యక్తులు ఉండబట్టే ఈ మాత్రం శాంతి మన సరిహద్దుల్లో కనిపిస్తోంది. హీ ఈజ్ ఎ వెల్ విషర్' పరిచయం పూర్తి చేస్తూ అన్నారు హోమ్ మినిస్టర్ గారు.

వెంటనే వెలగటం మోగటం పెట్టాయి కులకర్ణిగారి మనసులో వార్నింగ్ బెల్స్.

'మీ మినిస్టర్‌గారు నాకు స్నేహితుడవటం వల్ల ఎక్కడికీ పోకుండా మరెక్కడికీ చేరకుండా ఇక్కడికి వచ్చాను గానీ, నిజం చెప్పాలంటే నాకు వున్న పని మీతోనే... మిమ్మల్ని కలిసి మాట్లాడటం కోసమే వచ్చాను' సూటిగా అన్నాడు ఇదయ్‌తుల్లా.

'ఐయామ్ ఎట్ యవర్ సర్వీస్... చెప్పండి' అన్నాడు కులకర్ణి.

'మనందరికీ స్వాతంత్ర్యం రాకముందు? మనమందరం కలిసి అఖండ భారతదేశంగా వున్నప్పుడు మిమ్మల్ని మమ్మల్ని అందరినీ తమ ఆగడాలతో హడలెత్తించిన థగ్గీల గురించి మీకు తెలుసనే అనుకుంటున్నది! స్ట్రెయిట్‌గా టాపిక్‌లోకి వచ్చేవాడు ఇదయ్‌తుల్లా.

వెయ్యి సంవత్సరాలకు ఇంకా కొంచెం ముందు నుంచీ భారతదేశాన్నీ గడగడలాడించారు థగ్గీలు అన బడే దొంగల ముఠా.

ఎంతమంది వుంటారో, ఎక్కడెక్క వుంటారో ఎవరూ, కనిపెట్టలేక పోయారు. రహదార్లు సరిగ్గాలేని కాలం అది... ప్రయాణ సౌకర్యాలు అనేమాటకు అర్థం తెలియని టైమ్...దూరాభారాలకు వెళ్ళాలంటే కాలి నడక తప్ప మరో సాధనం కనిపించని యుగం.

వంటరిగా వెళ్ళినా, గుంపుగా ప్రయాణించినా ఎక్కడో ఒక చోట క్రమం తప్పకుండా ఎటాక్ చేసే వాళ్ళు థగ్గులు.

పూచిక పుల్లల్ని కూడా వదిలిపెట్టకుండా వంటి మీది మొలతాళ్ళతో సహా దోచుకునేవాళ్ళు. అంతటితో ఆగలేదు వాళ్ళు. తాము ఎవరిని దోచు కున్నారో వాళ్ళని మెడకు ఉరి బిగించి కిరాతకంగా హతమార్చేసే వాళ్ళు.

బ్రిటిష్ సామ్రాజ్యం భారతదేశంలో ప్రారంభం అయిన తర్వాత ఆ ముఠాలను గురించి గట్టిగా ఆలోచించాడు విలియం బెంటిక్. 1830 సంవత్సరంలో స్లీమన్ అనే లెఫ్టినెంట్‌ని పంపించి ఆ దుర్మార్గులను కఠినంగా అణచి వేయించాడు.

అప్పుడు తీసిన రికార్డులను బట్టి చూస్తే థగ్గులు అప్పటివరకూ ఇరవై లక్షల మంది అమాయకుల ప్రాణాలు తీయటం జరిగిందని తెలియ వచ్చింది.

బెంటిక్ తర్వాత క్రమక్రమంగా అదృశ్యం అయి పోయారు థగ్గులు. ఆ తరువాత కొంత కాలానికి అందరూ వారిని గురించి మర్చిపోయారు.

తిరిగి ఇప్పుడు మళ్ళీ బయటికి వచ్చింది ఆ పేరు... ఎందుకని?

కనురెప్ప కూడా కదిలించకుండా కులకర్ణి గారి ముఖంలోకే చూస్తున్న ఇదయతుల్లాకి అర్థం అయి పోయిందా ప్రశ్న.

తన దగ్గిర వున్న బేగ్‌లో నుంచి కొన్ని ఫోటోలను తీసి ముందుకు జాచాడు.

గట్టిగా ఉరి వేయడం వల్ల విరిగిపోయిన మెడలతో బీభత్సంగా కనిపిస్తున్నారు ఆ ఫోటోల్లోని నిర్భాగ్యులు.

'ఒకటి రెండు సంఘటనలైతే కో ఇన్సిడెన్స్ అని సరిపెట్టుకోవచ్చు. ఇప్పటి వరకూ నూట యాభై మందిని అతి కిరాతకంగా ఇదే పద్ధతిలో హత్య చేయబడ్డారు. ముక్తసరిగా చెప్పాడు ఇదయ్‌తుల్లా.

'మరి మీ ప్రభుత్వం ఏం చేస్తోంది?' అడిగారు కులకర్ణి.

'వాళ్ళ శక్తి వంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నారు... వాళ్ళ పరిశోధనలు ఫలించి ఈ పనులు చేసే దుర్మార్గులు పట్టుబడే రోజు అతి త్వరలోనే వస్తుందని మేమూ ఆశిస్తున్నాము. సమాధానం ఇచ్చాడు ఇదయ్‌తుల్లా.

'మీ వాళ్ళు తెలివైన వాళ్ళు. ఎటువంటి సవాల్‌నైనా వెనుకంజ వేయకుండా ఎదుర్కోగల శక్తిమంతులు.. మరి మీరు మా దగ్గరికి ఎందుకు వచ్చినట్టు?' నిర్మొహమాటంగా అడిగారు కులకర్ణి.

'ఆర్డినరీ హత్యలు ఆర్డినరీ దొంగతనాలైతే మా వాళ్ళు సమర్థవంతంగా ఇన్వెస్టిగేట్ చేస్తారు... మాకు ఆ నమ్మకం వుంది'

'మరి?'

'ఈ దురంతాల వెనక ఏదో రెలిజియస్ యాక్టివిటీ నడుస్తోందని నాకు అనుమానం వచ్చింది. ఎందుకంటే థగ్గీలు తాముచేసే దుర్మార్గాలన్నిటినీ కాళికాదేవిని సంతోషపరచటం కోసమే చేసే వాళ్ళమని గతంలో వాంగ్మూలం ఇచ్చినట్టు పాత బ్రిటిష్ రికార్డుల్లో నమోదై వుంది'.

ఇదయ్‌తుల్లా ఏం చెప్పటానికి ప్రయత్నం చేస్తున్నాడో ఊహించుకునే సరికి చలిగాలి వీచినట్లు జలదరించింది కులకర్ణిగారి శరీరం.

(ఇంకా వుంది)



## మధుబాబు

# హంటర్ షాడో

2



తమ సమర్థతను క్వశ్చన్ చేసే సమస్య ఏదైనా తటస్థ పడినప్పుడు, రెండో ఆలోచన లేకుండా అది సరిహద్దులకు అవతలివైపు నుంచే వచ్చిందని ప్రచారం చేసి, తమ అసమర్థతను కప్పి పుచ్చుకోవడం బాగా అలవాటు పొరుగుదేశం పాలకులకి.

ఇప్పుడు ఈ హత్యల విషయంలో కూడా అదే పాలసీని పాటించ బోతున్నట్లున్నారు వాళ్ళు. దారినపోయే దానయ్య ఎవరో ఎందుకో జరిపిన మారణకాండకు మతం రంగును పులిమి-

అంతవరకే సాగాయి కులకర్ణిగారి ఆలోచనలు. ఆయన ముఖంలోకే సూటిగా చూస్తున్న ఇదయ్‌తుల్లా వెంటనే అడ్డు తగిలాడు.

'జరిగిన హత్యలు గతంలో థగ్గులు జరిపిన దారుణాల మాదిరిగా వున్నాయన్న అనుమానం నాకు వచ్చింది. మా వాళ్ళకు రాలేదు. కాని ఇటువంటివే ఇంకా కొన్ని జరిగితే తప్పకుండా వాళ్ళకి కూడా వస్తుంది. అప్పుడు మీరు అనుకుంటున్నవన్నీ అక్షరాలా యదార్థం అవుతాయి!' ఒక్కొక్క మాటను ఆచితూచి ఉపయోగిస్తూ చెప్పాడు.

నోటిలో పెట్టుకోకుండా, చేతిలోనే ఉంచుకోవడం వల్ల ఆరిపోయిన సిగార్‌ని వెలిగించుకుంటూ, అతని ముందు గొప్పగా మెచ్చుకోలుగా తల ఊపారు కులకర్ణి.





'ఏది ఏమైనా ప్రస్తుతం మన సరిహద్దుల వద్ద నెలకొని వున్న శాంతి భద్రతలకు ఈ సమస్య మూలకంగా విఘాతం కలగకూడదు... మా వాళ్ళకు విసుగుపుట్టి కొత్తకొత్త మాటలు మొదలు పెట్టకముందే ఇది సాల్వ్ అయిపోవాలి. డూ సమ్‌థింగ్ కులకర్ణీ... ఏదో ఒకటి చేసి ఈ తల నొప్పిని దూరం చెయ్యి'' అర్థింపుగా అన్నాడు ఇదయతుల్లా.

హోమ్ మినిస్టర్‌గారి వైపు చూశారు కులకర్ణి. సన్నపాటి చిరునవ్వు ప్రత్యక్షం అవుతోంది ఆయన పెదవుల మీద.

'ఇప్పుడు కూడా నేను కో ఇన్సిడెన్స్‌ని నమ్మను సార్..మా మంకీ అడుగుతున్నదానికి, ఈ పనికి ఎటువంటి సంబంధమూ లేదు.' ఆ నవ్వు దేనికో అర్థం అయినట్లు వెంటనే చెప్పారు కులకర్ణి.

'నీతో ఆర్గ్యుమెంట్ పెట్టుకోవాలని నేను అనుకోవటం లేదు. ఇదయతుల్లా నాకు స్నేహితుడు మాత్రమే కాదు. మన మీద మన పరిపాలన మీద సదుద్దేశం కలిగి వున్నవాడు. ఇటువంటి వాళ్ళని మనం చాలా జాగ్రత్తగా చూసుకోవాలి' సాభిప్రాయంగా అన్నాడు హోమ్ మినిస్టర్.

### ● జరిగిన కథ

షాడో భార్య బిందు కలగంది. ఆ కలలో తన దగ్గరకు షాడోను పంపమని, ఆ విషయాన్ని అతడికి తెలియజేయమని ఫకీర్ బాబా కోరాడు. మేల్కొన్న బిందు షాడోకి తన కల గురించి వివరించింది. కాగా, సి.బి.ఐ హెడ్ కులకర్ణి కేంద్ర హోమ్ మంత్రిని కలిశారు. అక్కడున్న ఇదయ్‌తుల్లా, కులకర్ణి సహాయం కోరాడు.

తల ఊపి ఏదో చెప్పటానికి నోరు తెరిచారు కులకర్ణి. మాట బయటికి రాక ముందే సన్నగా శబ్దం చేయటం మొదలు పెట్టింది ఆయన కోటు జేబులో వున్న మొబైల్.

'ఒక్కక్షణం మీరు నన్ను క్షమించాలి సార్...' అంటూ బయటికి తీసి 'హల్లో' అన్నారు కులకర్ణి. అవతలివైపు నుంచి మాట్లాడుతున్నది ఎవరో హోమ్ మినిస్టర్ గారికి తెలియలేదు గాని, నిర్వికారంగా కనిపించే కులకర్ణి గారి వదనంలో చిన్నపాటి ఉద్వేగం ప్రత్యక్షం అవటం కనిపించింది.

'వాట్ ఈజ్ ఇట్ కులకర్ణి.... ఎనీథింగ్ బేడ్.' కుతూహలంగా అడిగారు.

'ఓ.కే... ఐ విల్ హేండిల్ ఇట్... డోన్ట్‌వర్రీ..' అని చెప్పి మొబైల్‌ని తిరిగి కోటు జేబులోకి నెట్టేశారు కులకర్ణి. ఇదయతుల్లా కేసి తిరిగి 'మీరు ఇక్కడికి వస్తున్నట్టు ఎవరికి తెలుసు?' అని అడిగారు.

అర్థం కానట్టు అయోమయంగా చూశాడు ఇదయతుల్లా.

'మీ స్నేహితుడు మిమ్మల్ని కలుసుకోవటానికి ఇక్కడికి వచ్చినట్టు మన స్నేహితులకి తెలిసిపోయింది సర్... మనవాళ్ళు ఎవరు అక్కడికి పోయినా వెంటనే కస్టడీలోకి తీసుకోవటానికి సిద్ధంగా వున్నారట..' ముక్తసరిగా చెప్పారు కులకర్ణి హోమ్ మినిస్టర్ గారికి.

'అయ్యయ్యో... ఇప్పుడు ఎలా?' ఆందోళనగా అడిగారు హోమ్ మినిస్టర్.

అయోమయంగా చూస్తున్న ఇదయతుల్లాకి అప్పుడు అవగతమైంది వాళ్ళను ఇబ్బంది పెడుతున్నది ఏమిటో.

'ఐ యామ్ సారీ.. నా గురించి ఎవరూ పట్టించుకోరని అనుకున్నాను. ఏ మాత్రం అనుమానం వచ్చినా సూటిగా వచ్చేవాడిని కాదు.. రహస్యం గానే మీట్ అయి వుండేవాడిని' చిన్నకంఠంతో చెప్పాడు.

'మీరు ఎలా వచ్చినా వచ్చేది మా దగ్గరికి రావటం వల్ల మీ ప్రతి స్టెప్‌ని అతి జాగ్రత్తగా అబ్జర్వ్ చేయటం జరుగుతుంది. వాళ్ళప్లేస్‌లో నేను వున్నా ఇలాగే చేస్తాను కాబట్టి - ఫర్‌గెట్ ఇట్..' అంటూ హోమ్ మినిస్టర్ గారితో 'ఐ విల్ టేక్ లీవ్ సర్..' అన్నారు కులకర్ణి.

'మరి మన వాళ్ళు వస్తారని నువ్వు -' అంటూ మాటని ఆపారాయన.

'పరిస్థితి వాళ్ళకి తెలిసిపోయింది. రారా' అని చెప్పి ఇదయతుల్లాకి విష్ చేసి ఆ గదిలో నుంచి బయటికి వచ్చారు కులకర్ణి.

***

మ్రోతలు చేసుకుంటూ వచ్చి దట్టంగా పెరిగివున్న కాక్టస్ పొద వెనుక ఆగింది మిలిటరీ వెహికల్. పవర్ ఫుల్ రైఫిల్స్‌ని పట్టుకుని బయటికి దూకారు పదిమంది సోల్జర్స్... అంతకుముందు నుంచీ అక్కడే వున్న మరో ఇద్దరితో కలిసిపోయారు.

'ఎలర్ట్‌గా వుండండి. ఏ మాత్రం అనుమానం వచ్చినా ఫైరింగ్ మొదలు పెట్టండి. ఆలోచించవద్దు' ఖంగుమంటున్న కంఠంతో ఆర్డర్స్ వినిపించాడు వారిని అక్కడికి తీసుకువచ్చిన ఆఫీసర్.

ఒకరి తరువాత ఒకరుగా స్ట్రాటజిక్ పొజిషన్స్‌లో సెటిల్ అవుతున్న ఆ సోల్జర్స్‌ని చూస్తూ గాఢంగా నిట్టూర్చాడు షాడో.

ఫాజిల్ ప్రావిన్స్‌లో నివసించే ఇదయతుల్లా తమ దేశాన్ని వదిలిపెట్టి ఇవతలికి వచ్చిన రెండో నిముషంలో స్టార్ట్ అయింది బోర్డర్స్‌లో కదలిక... డేగ కళ్ళతో వాచింగ్ మొదలయింది.

'అసలు ఇదంతా మనల్ని కార్నర్ చేయటం కోసమే అరేంజ్ చేయబడిన నాటకం మాదిరి కనిపిస్తోంది. ఇదయతుల్లా మాటల్లో నిజం వున్నట్టు నాకు అనిపించటం లేదు' హెడ్ క్వార్టర్స్‌కి తిరిగి వచ్చిన తర్వాత కులకర్ణి గారు చెప్పిన మాటలన్నీ విన్న జూనియర్ ఏజంట్ శ్రీకర్ కామెంట్ చేశాడు.



నిశితంగా పరిశీలించి చూస్తూ, అడుగు అడుగు చొప్పున ముందుకు కదిలాడు.

'అరే బేవకూఫ్... అలా అలా నడుచుకుంటూ ముల్తాన్ సిటీ దాకా వెళ్ళి పోతావా ఏంటి? వచ్చేయ్ వెనక్కి' బిగ్గరగా అరిచాడు ఒక సోల్జర్.

తనకు లభించిన అవకాశం ఆవిరైపోవటానికి ఎంతో వ్యవధి లేదని తెలిసి పోయింది షాడోకి. వెంటనే వెనక్కి తిరగకపోతే తమ ఆయుధాలకు పని చెపుతారు వాళ్ళు. ఇంకో వందమీటర్ల దూరం పోగలిగితే తప్ప వాటి ఫైరింగ్ రేంజి నుంచి తను తప్పించుకోలేడు.

'ఖడ్ జావ్ బద్మాష్... ఖడ్ జావ్...' కరుకు కంఠంతో హెచ్చరించనే హెచ్చరించాడు ఆ సోల్జర్. వట్టిగా హెచ్చరించడంతో ఆగలేదతను. ట్రిగ్గర్‌ని కూడా ప్రెస్ చేశాడు.

గుండెల నిండా ఊపిరి పీల్చుకుని, ఒక్కసారిగా పరుగు అందుకున్నాడు షాడో. కన్నుమూసి తెరిచేటంతలో పది అడుగుల దూరం వెళ్ళి పోయాడు.

తమను వెర్రివాళ్ళను చేసి అతను తప్పించుకుంటున్నాడని అర్థమై పోయింది సోల్జర్స్‌కి. మోకాళ్ళమీద కిందికి వంగి సీరియస్‌గా పని చెప్పారు రైఫిల్స్‌కి.

గుండెలు జలదరించే శబ్దాలు చేస్తూ, రివ్వురివ్వున దూసుకువస్తున్న బుల్లెట్లలో ఏ ఒక్కటి తగిలినా తన పని అంతే సంగతని షాడోకి తెలుసు. కాని చేయగలిగింది ఏముంది? రోటిలో తలపెట్టి రోకటి పోటుకు భయపడటం దేనికి?

పిచ్చిపట్టిన వాడిలా పరిగెత్తాడు అతను. మరో పాతిక అడుగుల దూరం పోగానే ఎగిరి ఒక పల్లపు ప్రదేశంలో పడ్డాడు. పడినవాడు పడిన చోటులో ఆగకుండా బండి చక్రం దొర్లినట్టు దొర్లుకుంటూ చకాచకా కొంచెం అవతలికి వెళ్ళిపోయాడు.

రైఫిల్ దెబ్బల్నించి అతను తప్పించుకున్నాడని అర్థమైంది సోల్జర్స్‌కి. ఆ పైన ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయలేదు వాళ్ళు. తమ దగ్గిర వున్న వైర్‌లెస్ సెట్‌ని యాక్టివేట్ చేసి అక్కడికి అర కిలోమీటర్ దూరంలో వున్న తమ బేస్ కాంప్‌కి రిపోర్ట్ చేశారు.

***

బేస్‌కాంప్‌ని దాటి జాగ్రత్తగా ముందుకు పోగలిగితే గంగానగర్ దగ్గిరి బోర్డర్ ఏరియా వస్తుందని తెలుసు యాసుకీకి. అక్కడ వుండే సోల్జర్స్‌ని ఏమార్చగలిగితే బోర్డర్స్‌ని దాటి అవతలివైపుకు వెళ్ళడం చిటికెలో పని అని కూడా తెలుసు.

అందుకే ఇంకో అరగంటలో మసకచీకట్లు ముసురుకోవటం మొదలు పెడతాయనగా, తను తల దాచుకుని వున్న ముళ్ళ పొద చాటు నుంచి ముందుకు కదిలింది.

మూడు అడుగులే వేసిందామె. నాలుగో అడుగు వేయలేదు. చెవులు చిల్లులుపడే శబ్దంతో దారుణంగా మ్రోగటం మొదలుపెట్టింది బేస్ కాంప్ మధ్యలో వున్న సైరన్.

'హెచ్చరిక... సోల్జర్స్ అందరికీ హెచ్చరిక... గంగానగర్ దగ్గిర్నించి ఒక దుష్మన్ మన భూ భాగంలోకి ఎంటర్ అయ్యాడు. ఎట్టి పరిస్థితిలోను అతను మన ఏరియాను దాటి ఆవలికిపోకూడదు.... హెచ్చరిక... అందరికీ హెచ్చరిక...' ఖంగుమంటున్న కంఠం ఒకటి లౌడ్ స్పీకర్లో అందరినీ ఎలర్ట్ చేయటం మొదలు పెట్టింది.

తన చుట్టూ వున్న ప్రపంచం అంతా గిర్రున గింగిరాలు తిరిగిపోతున్న సెన్సేషన్ కలిగింది యాసుకీకి.

# తాప్సీకి ఎంత ధైర్యం?

సాధారణంగా రిస్కీ సీన్స్‌లో నటించడానికి హీరోయిన్స్ ముందుకి రారు. చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వంలో రూపొందుతున్న ఓ చిత్రంలో తాప్సీ నటిస్తోంది. ఈ సినిమాలో ఓ సన్నివేశంలో పరుగులు పెడుతున్న గుర్రాల మీద యుద్ధం చేస్తున్న దృశ్యం వుంటుంది. ఈ గుర్రాల మధ్య తాప్సీ నిలబడాలి. ఈ సీన్‌లో తాప్సీకి బదులు డూప్‌ని పెడతామని దర్శకుడు చెప్పినా తాప్సీ వినలేదట! డూప్ కాకుండా తానే నిలబడతానని చెప్పి ఆ సీన్ చేసిందట! ఏదన్నా అవుతుందేమోనని తాప్సీ భయపడలేదట కానీ, యూనిట్ సభ్యులు మాత్రం తెగ భయపడిపోయారట! సీన్ పూర్తయ్యాక కానీ ఊపిరి పీల్చుకోలేకపోయారట! సీన్ జరుగుతున్నంత సేపు తాప్సీ ధైర్యం చూసి యూనిట్ సభ్యులు తెగ ఆశ్చర్యపోయారట! ఎంతైనా ఢిల్లీపాపకి ధైర్యం ఎక్కువేనని సినీజనాలు అనుకోవడం ముక్తాయింపు.



నెల రోజులు తాగి తందనాలాడటానికి సరిపడేంతటి కరెన్సీ నోట్లను ఇచ్చి ముల్తాన్‌నగరంలో సంపాదించిదామె, గంగానగర్ దగ్గిరి బోర్డర్ వివరాల్ని.

రెండు రోజుల పాటు ఆ చుట్టుపట్ల వున్న సెక్యూరిటీ అరేంజ్‌మెంట్స్‌ని అతి జాగ్రత్తగా పరికించింది. ఆ కష్టమంతా ఇప్పుడు ఎందుకూ పనికి రాకుండా పోయింది.

బేస్‌కాంప్‌లోనుంచి హడావుడిగా బయటికి వస్తున్న సోల్జర్స్‌ని చూడ గానే తను ఆ పరిసరాల్లో వుండటం క్షేమకరం కాదని గ్రహించి, వేగంగా పరిగెత్తింది వెనక్కి.

రోడ్డు పక్కనే ఒక పెద్ద చెట్టుచాటున వదిలి పెట్టిన మోపెడ్‌ని ఒకే ఒక కిక్‌తో స్టార్ట్‌చేసి, ముందుకు దూకించబోతుండగా కనిపించాడు ఆమెకు ఆ యువకుడు.

అతను అల్లంతదూరంలో వుండగానే గుప్పుమని ఆమెకు సోకింది దారుణమైన చెమటవాసన. మురికి ఓడుతున్న అతని దుస్తుల్ని చూసే సరికి వెంటనే కలిగింది వామిటింగ్ సెన్సేషన్.

'అర్జంటుగా ముల్తాన్ దాకా పోవాలి. దయచేసి నన్ను వెంటతీసుకు పోతావా?' దగ్గరికి వస్తూ అభ్యర్థించాడు అతను.

అతనితో మాట్లాడుతూ అక్కడే నిలబడి వుంటే, బేస్ కాంప్ నించి బయలు దేరిన సోల్జర్స్‌లో ఎవరో ఒకరు తనను అబ్జర్వ్ చేసి తీరుతారని యాసుకీకి తెలుసు. అందుకని అధికంగా ఆలోచించలేదామె. తల ఊపి మోపెడ్ క్లచ్‌ని వదిలింది.

ఒక్క గంతులో వచ్చి వెనుకసీటు మీద పడ్డాడు ఆ యువకుడు. తల క్రిందులు కాబోయిన బండిని ఎంతో ప్రయత్నం మీద అదుపు చేసుకుని అతి వేగంగా పరిగెత్తించింది యాసుకీ.

***

'లాభం లేదు తల్లీ... బోర్డర్స్‌ని దాటి వచ్చిన దుష్మన్ ఎవరో గాని, నీ పని చెడగొట్టేశాడు... యుద్ధం ముంచుకు వస్తున్నంత గొడవ జరుగుతోంది. వీధులన్నీ సోల్జర్స్‌తో నిండిపోతున్నాయి'. ఉదయం ఎనిమిది గంటల సమయంలో వీధిలోకి వెళ్ళివచ్చిన యాసుకీ దూరపు బంధువు నిదానంగా చెప్పింది.

నేల మీద చతికిలబడి బావురుమని ఏడ్వాలన్నంత డిప్రెషన్ యాసుకీని ఆవరించుకుంది.

'నేను వెళ్ళితీరాలి పెద్దమ్మా.... వెళ్ళకుండా వుండటానికి వీలులేదు. ఏదైనా మార్గం వుంటే చెప్పు..' అంటూ ఆ బంధువును వేడుకొంది.

'ఓపిక పట్టు తల్లీ... ఈ సోల్జర్స్ గోల తగ్గిన తర్వాత–' అంటూ ఆ మాటల్ని మధ్యలోనే మింగేసింది బంధువు.

టైట్‌గా మూసివచ్చిన వీధి తలుపులు టకటకమని మోగటమే అందుకు కారణం.

'నువ్వు కామ్‌గా కూర్చో. నేను చూసి వస్తాను' అంటూ గబగబా వెళ్ళి తలుపుల్ని తెరిచింది బంధువు.

మంచి మర్యాదలనేవి తమకు తెలియనట్టు దురుసుగా ఆమెను పక్కకు నెట్టి వేగంగా లోపలికి వచ్చేశారు పది మంది సోల్జర్స్.

'అదిగో... ఆ పిల్లే... మొన్న నాకు డబ్బు ఇచ్చి గంగానగర్ బోర్డర్స్ గురించి అడిగింది. ఆమె..' వారి మధ్యలో వున్న ఒక మధ్య వయస్కుడు లోపల గదిలో నిలబడి వున్న యాసుకీ వంక చేయి చూపిస్తూ



# మధుబాబు

# హంటింగ్ షాడో

3



రచ్చరచ్చ అయిపోతూ వుండి వుంటుంది బోర్డర్స్ దగ్గర. కచ్చతో రగులుకుపోతూ వుంటారు సోల్జర్స్. ఈసారి వాళ్ళ కళ్ళపడాల్సిన అవసరమే వుండదు. వాసన తగిలినా జరిపేస్తారు కాల్పులు.

'ఏమిటి నీ ఆలోచన?' అతని ముఖంలోకే చూస్తున్న యాసుకీ వెంటనే అడిగింది.

అంతకు ముందు వరకు ఆమె వంక ఏమంత గట్టిగా చూడలేదు షాడో. ఇప్పుడు చూశాడు.

అప్పుడే చెరువులో విచ్చుకోబోతున్న కలువ పువ్వులా వున్నది. ఇరవై రెండు - గట్టిగా మాట్లాడితే ఇరవై మూడు సంవత్సరాల కంటే ఎక్కువ వుండదు వయస్సు. సుతారంగా పెరిగింది కాబోలు - చాలా సున్నితంగా కనిపిస్తోంది.

సరయిన సమాధానం రాకపోవచ్చని తెలుస్తూనే వున్నా నోరు వూరుకోలేదు షాడోకి. 'సరిహద్దులకి అవతల నివసించే ప్రతిమనిషి ఎందుకు పనికిరాని వాడని, నమ్మించి గొంతులు కోసే నమక్ హరామ్ అని మీ వాళ్ళు భావిస్తూ వుంటారు. అటువంటి చోటికి నీ వంటి మల్లెమొగ్గ పోవాలని అనుకోవటం దేనికి?' పరమచెత్తగా కనిపిస్తున్న పాంటు జేబులో నుంచి నలిగిపోయిన బీడీ వొకదాన్ని తీసి వెలిగించుకుంటూ అడిగాడు.

తనను మల్లెమొగ్గగా అతను వర్ణించటం అమితమైన

## జరిగిన కథ

థగ్గుల కాలం తరహా హత్యలు రిపీట్ కావడాన్ని కనిపెట్టేందుకు కులకర్ణి ఆదేశంతో బోర్డర్స్ ఆవలకు బయల్దేరతాడు షాడో. అక్కడ యాసుకీని సోల్జర్స్ బారినుండి తప్పించిన షాడో, ఆమెకు తాను పాములు పట్టేవాడినని వేరేచోట చెప్పిన అబద్ధమే చెబుతాడు. సరిహద్దులు దాటించి తనను గంగానగర్ బస్ స్టేషన్‌కు చేరిస్తే కావల్సినంత డబ్బిస్తానని యాసుకీ చెబుతుంది. ఇరకాటంలో పడిన షాడో వేషం బైట పడకుండా ఉండేందుకు 'సరే' నంటూ సవాలు చేయాల్సి వస్తుంది.

ఆనందాన్ని కలిగించింది కాబోలు, వంద వోల్టుల బల్బులు రెండు ఒకేచోట వెలిగించినట్టు ప్రకాశించింది యాసుకీ వదనం.

అయితే అతను వెలిగించిన బీడీ పొగను చూడ గానే, ముక్కుని గట్టిగా మూసుకుని గబగబా అవతలికి జరిగింది.

'పొగతాగటం మహాభయంకరమైన అలవాటు. బాడీలో వున్న బ్లడ్ వెస్సెల్స్ అన్ని సన్నగిల్లిపోతాయి. అవి బ్లాక్ అయిన మరుక్షణం హార్ట్ ప్రాబ్లెమ్ వస్తుంది. చూస్తూచూస్తూ వుండగానే ఎప్పుడో గుటుక్కు మంటావ్. అవతలపారేయ్! విపరీతమైన అసహ్యంతో హెచ్చరించింది.

బీడి పొగను గుండెల నిండా పీల్చుకుని, నాసికా రంధ్రాలలో నుంచి బయటికి వదులుతూ - 'నా సంగతి తర్వాత, ముందు నీ గురించి చెప్పు. సరిహద్దు లకి అవతల ఏంటీ నీకు పని?' అని అడిగాడు.

పవర్‌కట్ మూలంగా ఒక్కసారిగా చీకట్లు కమ్మి నట్టు వెంటనే మ్లానమై పోయింది యాసుకీ ముఖం.

'నువ్వు నన్ను ఏమీ అడగవద్దు. జస్ట్ సరిహద్దులు దాటించి గంగానగర్ చేరిస్తే చాలు.... కావాలంటే ఇంకా సిని డబ్బులు ఇస్తాను' అంటూ దుస్తుల్లో నుంచి ఇంకో చిన్న నోట్ల పొత్తికను తీసి, అంతకుముందు పట్టుకుని వున్న వాటికి కలిపింది.

వంపు సొంపులన్నీ కొట్ట వచ్చేటట్టు కనిపించే ఆ దుస్తుల్లో బయటికి తీసిన కట్టలే కాకుండా ఇంకా చాలా వున్నట్టు అనిపించింది షాడోకి.

'చెప్పు! త్వరగా చెప్పు. నీకు చేతకాదని అనుకుంటే నేను ఇంకో దారి చూసుకుంటాను' కాస్తంత కినుకగా ఆమె మాట్లాడేసరికి తన ఆలోచనలలో నుంచి బయట పడ్డాడు.

అప్పటికప్పుడు ఆమెను వెంటబెట్టుకుని బోర్డర్స్ దగ్గరికి పోవడం అవుటాఫ్ క్వశ్చన్. ఇప్పుడు ఎరైజ్ అయిన పరిస్థితిలో ఆమె తనంతట తానుగా ఆ పని చేయటం కూడా ఇంపాజిబుల్.

ఆ రెండూ కాకుండా మధ్యేమార్గం చూడాలి.

'పన్నెండు పాముల్ని పట్టుకు వస్తానని చెప్పి పాముకు రెండు వందల చొప్పున అడ్వాన్సు తీసు కున్నాను. పాములు లేకుండా వెనక్కిపోతే వాటి చర్మా నికి బదులు నా చర్మాన్ని ఒలిపిస్తారు. మాటతప్పిన వాడిగా ముద్ర పడుతుంది. నా నోట్లో దుమ్ము కూడా పడుతుంది. 'బొగ్గుతో నడిచే రైలింజన్ మాదిరి గుప్పు గుప్పున బీడి పొగను వదులుతూ అన్నాడు.

'అయితే ఇప్పుడు ఏమంటావ్?' ఇంకాస్త వెనక్కి జరుగుతూ అడిగింది యాసుకీ.

'నా పని పూర్తి అయ్యేవరకూ నాతోనే వుంటే, నేను తిరిగి వెళ్ళేటప్పుడు తప్పకుండా వెంట బెట్టుకు పోతాను'

'నీతో వుండటమంటే ఎన్ని రోజులు?'

'నాలుగైదు రోజులు'

'అమ్మో! అన్నిరోజులా?'

'బోర్డర్స్ దగ్గర గొడవ చల్లారాలి.. సిటీలో పోలీ సుల ఎద్దడి సద్దుమణగాలి. ఆ రెండూ జరగకుండా అటుకేసిపోతే ఇంతే సంగతులు. అయిపోతాం.'

కాటుక పెట్టుకోకపోయినా, పెట్టుకున్నట్టు నల్లగా నిగనిగలాడుతున్న కనురెప్పల్ని అల్లల్లారుస్తూ ఆలోచిం చింది యాసుకీ.

అప్పుడయినా తను ఎందుకు అవతలికి పోవాలని అనుకుంటున్నదో తెలియ చెపుతుందని ఆశించాడు షాడో.

అలాంటిదేమీ జరగలేదు. 'ఐదు రోజులు... ఖచ్చి తంగా ఐదు రోజులు ఓపిక పడతాను.' అంటూ బయ టికి తీసి పట్టుకున్న నోట్ల కట్టల్లో ఒకదాన్ని అతనికి ఇచ్చింది. రెండో కట్టకేసి అతను చూసేసరికి, 'ఇప్పుడు సగం! పని పూర్తి అయిన తర్వాత మిగిలిన సగం' అని చెప్పింది.

ఆయాచితంగా లభించిన ఆ సొమ్మును పొంటు



## బుద్ధి వచ్చింది....



ఈ మాట అన్న చిన్నది నయనతార! అయితే నయనతారకు ఇంతకు ముందు బుద్ధి లేదా? అంటే...వుంది. కానీ ఇప్పుడు వచ్చిన బుద్ధి వేరు. అదేమిటో ఆమె మాటల్లోనే...

"గతంలో ప్రేమ విషయంలో రెండు సార్లు మోసపోయాను. ఆ రెండు సార్లు నాకు నేనుగా స్వతంత్రించి తీసుకున్న నిర్ణయాలే! అందుకేనేమో అవి సక్సెస్ కాలేదు. మరోసారి ప్రేమ విషయంలో మోసపోదల్చుకోలేదు. మా పెద్దలు కుదిర్చిన సంబంధాన్నే చేసుకుంటాను. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే...ఇటీవల నేను, శింబు తిరిగి దగ్గరవుతున్నామన్న పుకార్లు షికారు చేస్తున్నాయి. అలాంటిదేమీ లేదు. అదంతా ప్రొఫెషన్‌కు సంబంధించిన సాన్నిహిత్యమే తప్ప వ్యక్తిగతంగా కాదు. ప్రేమ అంటేనే విరక్తి కలిగింది. తెలిసో తెలియకో కొన్ని పొరపాట్లు చేశాను. వాటిని ఇప్పుడు సరిదిద్దుకుంటున్నాను. నాతోనూ, నా ప్రేమతోనూ ఆడుకున్న వారి పట్ల నాకేమీ ద్వేషభావం లేదు. వారి కారణాలేవో వారు చెబుతారు! నా కారణాలు నాకుంటాయి. ఒకరి గురించి ఒకరం విమర్శించుకుంటుంటే ఇతరులకు ఆనందం కలుగుతుందే తప్ప మనకు కలిగే లాభం ఏమీ వుండదు. అందుకే ప్రేమ గురించి మాట్లాడదల్చుకోలేదు. దయచేసి అలాంటి ప్రశ్నలు వేసి ఇబ్బంది పెట్టకండి" అంటూ ఇటీవల నయనతార ఓ మహిళా విలేకరితో తన గోడు మనసు విప్పి చెప్పుకుందట!

జేబులో పెట్టుకుని, కాలుస్తున్న బీడీని కింద పడేసి మడమతో గట్టిగా నలిపాడు షాడో.

ముల్తాన్‌నగరం చుట్టుపట్లే జరిగాయి హోమ్ మినిస్టర్‌గారి దగ్గిరికి వచ్చిన ఇదయతుల్లా చెప్పిన హత్యలు. అక్కడికి వెళ్ళటానికి, ఆ దారుణాల గురించి తెలుసుకోవటానికి ఆ టైము సరిపోవచ్చు.

'ముల్తాన్ గొడవలు సరే! మరి ఫకీర్‌బాబా సంగతేమిటి?' అంతరాత్మ వెంటనే క్వశ్చన్ చేయటంతో, విసుగ్గా తల విదిలించి మరోసారి జేబులో చెయ్యి పెట్టాడు, ఇంకో బీడీ కోసం.

'బాప్‌రేబాప్... ఇప్పుడేగా కాల్చావ్... మళ్ళీ అప్పుడేనా' అని అసహ్యించుకోబోయింది యాసుకీ.

మెరుపుకంటే వేగంగా కదిలాడు షాడో. ఆమె నోటిని గట్టిగా అదిమి, దగ్గిర్లో వున్న గోడచాటుకి దొర్లించి, తను కూడా తలవంచుకున్నాడు.

'ఏమిటిది? ఏం చేస్తున్నావ్?' విపరీతమైన కోపంతో గంయ్‌మని అరవ బోయి, ఈసారి తనకు తనే నోటిని గట్టిగా అదుముకున్నది యాసుకీ.

ముల్తాన్‌సిటీకి పోయే హైవేమీద రోడ్డు పక్కనే కట్టబడి వుంది, వాళ్ళిద్దరూ తల దాచుకుని వున్న పాత కాలపు భవంతి.

పాడుబడిపోయి, పిచ్చి మొక్కలతో నిండి వుంది ఆవరణ. తలుపులూ, దర్వాజాలూ చోరీకి గురై బోసిగా కనిపిస్తోంది బిల్డింగ్.

దాని దగ్గరికి అతి వేగంగా రెండు పోలీస్ వెహికల్స్, ఒక మిలటరీ ట్రక్కూ వచ్చేశాయి. మిలటరీ ట్రక్కులో నుంచి పాతిక మంది సైనికులూ, పోలీస్ వెహికల్స్‌లో నుంచి పది మంది పోలీసులూ దిగి వరుసల్లో నిలబడ్డారు.

'సిటీని దాటి మనకి అవసరమైన విద్రోహులు ముల్తాన్ వైపుగా పోవాలంటే ఇటునుంచే ప్రయాణం చేయాలి. ఈ పాడుబడిన బిల్డింగ్‌ని బేస్‌గా చేసుకుని రోడ్డును జాగ్రత్తగా వాచ్ చెయ్యండి. అనుమానంగా ఎవరు కనిపించినా ఉతికి ఆరేయండి' ఖంగుమంటున్న కంఠంతో వారందరికీ చెప్పాడు కమాండర్ మాదిరిగా కనిపిస్తున్న ఒక మిలటరీ మనిషి.

చకచకా కదిలి తమ ఆయుధాలతో సహా పాడుబడిన బిల్డింగ్ ఆవరణలోకి వచ్చారు సైనికులూ, పోలీసులూ.

మరో పది అడుగులు వేస్తే తమ గుట్టు రట్టు అయిపోతుందని యాసుకీకి తెలిసిపోయింది.

'ఇప్పుడు ఎలా? ఏం చేద్దాం?' అది రహస్యంగా అడగటానికి పక్కకు చూసింది.

పక్కన లేడు షాడో!

ఝల్లుమన్నది యాసుకీ శరీరం. అతని సహాయంతో సరిహద్దుల్ని దాటి అవతలికి పోవాలని అనుకున్నది తను. బోలెడంత డబ్బును అడ్వాన్స్‌గా కూడా ఇచ్చింది. అతని పేరును మాత్రం అడగటం మర్చిపోయింది.

పోలీసుల్నీ, మిలటరీ సైనికుల్నీ చూడగానే అతను తన దారి ఏదో తను చూసుకున్నాడని అనిపించింది ఆమెకు.

ఊరూ పేరూ లేని ఒక పరాయి మనిషిని నమ్మి దారుణంగా మోసపోయిన తన తెలివితేటల మీద తనకే అసహ్యం కలుగుతుండగా, ముక్కును ఎగబీల్చి, వెనక్కి జరిగిందామె.

వెంటనే వినవచ్చింది ఆ కంఠం.

'కదిలావంటే కాటు పడిపోతుంది. నిన్ను కాపాడటం ఆ భగవంతుడికి కూడా సాధ్యం కాదు..'

అదిరిపడి తల తిప్పిన యాసుకీకి రెండు అడుగుల దూరంలోనే కనిపించింది ఆరు అడుగులకు పైగా పొడవు వున్న పాము ఒకటి.

పచ్చటిరంగులో మిలమిల మెరిసిపోతోంది అది. బొటనవేలి లావు మాత్రమే వుంది. తనను బలవంతంగా పట్టుకున్నందుకు కోపంతో రగులుకు పోతోంది కాబోలు, అదేపనిగా తెరిచి మూస్తోంది నోటిని.

'ఇది.. ఇది... దీన్ని ఎక్కడి నుంచి తీసుకువచ్చావ్?' తడబడకుండా వుండటానికి ప్రయత్నం చేస్తూ అడిగింది యాసుకీ.

'రోడ్డుమీది సందడిని, చూసి ఆవరణలో నుంచి పారిపోయి వస్తూ కనిపించింది. ఎందుకైనా మంచిదని గట్టిగా పట్టేశాను'. చేతి చుట్టూ టైట్‌గా చుట్టుకుపోతున్న దాని శరీరాన్ని వదులు చేసి, వేరుగా పట్టుకుంటూ చెప్పాడు షాడో.

'ఏం చేయబోతున్నావ్' భయం తీరకపోయినా అడిగింది యాసుకీ.

'ఇక్కడి నించి మనం అవతలికి వెళ్ళిపోవాలి. అందుకు ఇది సహాయపడాలి' అంటూ చేతుల్ని పైకెత్తి బలంగా ముందుకు విసిరాడు షాడో, మెలికలు తిరుగుతున్న ఆ పాముని.

ఆవరణను దాటి వరండాలోకి వస్తున్నారు సైనికులూ, పోలీసులూ. గింగిరాలు తిరుగుతూ పోయి వారి మధ్యలో పడిందా పాము. మసక చీకట్లు మెల్లిమెల్లిగా అడుగు పెడుతున్న సమయం. అస్పష్టమైన ఆ వెలుగులో పరమ భయంకరంగా వారికి కనిపించింది షాడో విసిరిన పసిరిక పాము. చెట్ల మీదా పొదల మధ్య నుంచి సంచరిస్తూ, బల్లులు, తొండలు మిడతల వంటి అల్ప జీవుల్ని మాత్రమే ఆహారంగా తీసుకునే అతి సాధారణమైన నిరపాయకరమైన జీవం అది.

వాళ్ళకి మాత్రం వణుకును పుట్టించింది. ఒకరికొకరు నెట్టుకుంటూ రోడ్డు మీదికి పరిగెత్తారు. ఆ తరువాత జరిగేది ఏమిటో చూడాలన్న కోరిక లేదు షాడోకి. యాసుకీ చేతిని పట్టుకుని, భవనం వెనుక భాగంలో వున్న ప్రహరీ గోడని అధిగమించి ముల్తాన్ పట్టణం వైపు పరిగెత్తాడు.

నేలను తాకిన వెంటనే రెండు మూరల ఎత్తుకు పైకి ఎగిరి నాలుగు అడుగుల దూరంలో పడింది పాము. పాదరసం మాదిరి సుతిమెత్తగా జారుతూ ఆవరణలో వున్న పిచ్చి చెట్లలోకి దూసుకుపోయింది.

దానివంకే చూస్తూ వుండడం వల్ల రోడ్డును క్రాస్ చేసి అవతలిపక్కన వున్న చెట్ల చాటుకు పారిపోతున్న జంటను గమనించలేక పోయారు సోల్జర్స్.

***

'దాహంతో నాలుక తిరగలాక్కుపోతోంది. నడిచి నడిచి నా పాదాలు ఎందుకూ పనికి రాకుండాపోతున్నాయి. ఇంకా ఎంతసేపు ఈ నరకం?'

పగలు పన్నెండు గంటల సమయంలో షాడోని ప్రశ్నించింది యాసుకీ. ముల్తాన్‌నగరానికి ముందు భాగంలో వుండే డ్రై లాండ్‌లో లెఫ్ట్ రైట్ కొడుతున్నారు వాళ్ళు.

ఎడారి కాదు అది. కాని ఇసుక తప్ప ఏమీ కనిపించడం లేదు. కొండ ప్రదేశం అంతకన్నా కాదు. గోలీ సైజు దగ్గర్నించి మొదలుపెట్టి అరటన్ను బరువుండే బండరాళ్ళు దర్శనమిస్తున్నాయి. పచ్చటి చెట్టు అనేది లేదు? కాని కంటికి తగిలితే కత్తిపెట్టి చీలినట్లు గాట్లు పడే ముళ్ళ పొదలు చాలా దట్టంగా వున్నాయి.

మెయిన్‌రోడ్డు మీద ప్రయాణం చేస్తే తమ ఉనికి బట్టబయలు అవుతుందన్న అనుమానంతో ఆ ప్రదేశాన్ని ఎంచుకున్నాడు షాడో. తను ప్రాజెక్ట్ చేసిన పాములవాడి పాత్రకు తగినట్టు బండల్నీ, పొదల్నీ చాలా నిశితంగా గమనిస్తూ నడుస్తున్నాడు.

'అదిగో... అదిగదిగో' ఉన్నట్లుండి అరిచి వేగంగా కదిలాడు అతను.

'ఏమిటది? పామేనా?' బెదురు బెదురుగా అడిగింది యాసుకీ.

పది అడుగుల వెడల్పున పన్నెండు అడుగుల పొడవున వున్నది ఒక పెద్ద బండరాయి. మధ్యభాగంలో చాలా పల్లంగా కనిపిస్తోంది. ఆ పల్లపు ప్రదేశంలో నిలిచి వున్నాయి నీళ్ళు.

'ఇవా? మంచినీళ్ళా? తాగాలా?' కనులు పెద్దవి చేసి చూస్తూ ఆశ్చర్యంగా అడిగింది యాసుకీ.

సమాధానం ఇవ్వలేదు షాడో. పల్లపు ప్రదేశం అంచుమీద బోర్లా పడుకుని అడవి జంతువు మాదిరి ఆ నీటిని తాగాడు.

'వాంతులు అయిపోతాయి. డయేరియా స్టార్ట్ అవుతుంది. కడుపు నొప్పితో మెలికలు తిరిగి పడిపోతావు, నాకు తెలుసు' ఖచ్చితమైన కంఠంతో చెప్పింది యాసుకీ.

పాంటు జేబులో నుంచి బీడీని బయటికి తీసి వెలిగించుకున్నాడు షాడో. ఆనందంగా ఆ పొగను ఆస్వాదిస్తూ ఆ బండరాయికి పది అడుగుల దూరంలో వున్న ఒక పొద పక్కన కూర్చున్నాడు.

పది నిముషాలు.... పదిహేనో... అరగంట గడిచినా కూడా అతనిలో వస్తాయని తను అనుకుంటున్న మార్పులు రాకపోయ సరికి, తను కూడా ఆ బండ మీదికి ఎక్కి నీటి వంక పరీక్షగా చూసింది యాసుకీ. ఎర్రటిఎండలో వుండే బండ అది. పొద్దుటినించీ సాయంత్రం దాకా విపరీతంగా వేడెక్కుతూ వుంటుంది. నిలువనీటిలో కనిపించే సామాన్య మైన బాక్టీరియా ఏదీ మనుగడ సాగించలేని పరిస్థితి అది. చూపుడు వేలిని నీటిలో ముంచి, అనుమానంగానే నాలుకకు తాకించుకున్నది యాసుకీ.

విపరీతమైన దాహంతో తిరగలాక్కుపోతూ వుండడం వల్లనేమో! మహా రుచిగా అనిపించింది. క్షణం కూడా ఆగకుండా దోసిటితో తీసుకుని గబగబా గుటకలు వేసింది.

మరో పది నిముషాలు వెయిట్‌చేసి 'ఇక బయలు దేరుదాం' అంటూ పొద దగ్గిర్నించి లేచాడు షాడో.

లేచి మూడు అడుగులే వేశాడు. నాలుగో అడుగు వేయబోతుండగా అతని చెవికి చేరిందా ఆర్తనాదం.

'బచావ్... బచావ్... రక్షించండి... కాపాడండి'

'ఎవరు? ఎవరు వాళ్ళు?' అదిరిపడి చుట్టూ చూస్తూ అడిగింది యాసుకీ. జవాబు చెప్పలేదు షాడో. వింటి నుంచి వెలువడిన బాణంలా వేగంగా పరుగు తీసేశాడు ఆ కంఠం వినవచ్చిన దిశలోకి.

***

స్పీడ్‌గా వచ్చి పోలీస్ డిపార్ట్‌మెంట్ హెడ్‌క్వార్టర్స్ ఎదుట ఆగిందొక ఖరీదయిన కారు. అందులో నుంచి దిగి, తన దుస్తుల మడతల్ని సరి చేసుకున్నాడు స్పెషల్ బ్రాంచి హెడ్ అబ్దుల్ రహమాన్.

ఠక్కున అటెన్షన్‌లో నిలబడ్డారు హెడ్‌క్వార్టర్స్ ముఖద్వారం దగ్గిర సెంట్రీ డ్యూటీ చేస్తున్న కానిస్టేబుల్స్ ఇద్దరు.

'అందరూ వచ్చారా?' ఠీవిగా వారిని అడిగాడు రహమాన్.

'కల్నల్ సాబ్ వచ్చి పది నిముషాలు అయింది సార్... యస్.పి. దొర పొద్దుటి నించీ మీ కోసం వెయిట్ చేస్తున్నారు' వినయంగా సమాధానం ఇచ్చాడు ఒక సెంట్రీ.

గంభీరంగా తల ఊపి లోపలికి పోయాడు రహమాన్. అటెన్షన్‌లో నిలబడిన యస్.పిని, సగౌరవంగా విష్ చేసిన కల్నల్‌ని అదోలా చూస్తూ, తనకు ఆఫర్ చేయబడిన కుర్చీలో కూర్చున్నాడు.

'పాములు పట్టుకుని, వాటి చర్మాలను ఒలిచే దుష్మన్ ఒకడు మన సరిహద్దులోకి వచ్చిన మాట వాస్తవం.' ఎటువంటి ముందస్తు మాటలూ లేకుండా మొదలు పెట్టాడు కల్నల్. 'మా వాళ్ళు తొందరపడి కాల్పులు మొదలు పెట్టేసరికి భయపడినట్లున్నాడు, వచ్చినదారినే వెనక్కి పోకుండా మన సిటీకేసి వచ్చాడు' అని పూర్తి చేశాడు.

'మరి వాటెబౌట్ దట్ యంగ్ లేడీ? సరిహద్దుల వివరాలను డబ్బులు పోసి ఎందుకు ఖరీదు చేసింది?' అడిగాడు రహమాన్.

'యంగ్‌లేడీ కదా సాబ్! సరిహద్దుల అవతల ఎవరితోనో ప్రేమలో పడి వుంటుంది. ఇంట్లో చెప్పకుండా పారిపోవాలని ప్రయత్నం చేసింది' తడుముకోకుండా చెప్పాడు యస్.పి.

'మరి ఆ పిల్లను పట్టుకునేటప్పుడు జరిగిన విస్ఫోటనం సంగతేమిటి? విచారణ చేశారా?' అడిగాడు రహమాన్.

ఎవరూ నివసించక పోవటం వల్ల పనికి రాకుండా పోయిన గుడిసె దగ్గిర తమ క్లూస్ టీమ్ సేకరించిన ఆధారాలను అతనికి చూపించాడు యస్.పి.

'మొదట ఏదో బాంబని అనుకున్నాము. తర్వాత కుకింగ్ గాస్ సిలిండర్ అని భావించాము... కాని చివరికి అవేమీకాదని తేలింది. మురుగు కాలువడ్డున నాలుగు అడుగుల లోతున్న గొయ్యి మాత్రం ప్రత్యక్షమైంది' చెప్పాడు యస్.పి. ఆ ఫోటోని కూడా చూపించాడు.

సాలోచనగా తల ఊపి, తమ వెంట తీసుకు వచ్చిన బ్రీఫ్ కేసును ఓపెన్ చేశాడు రహమాన్. అందులోని కాగితాల కింది నించి మరో నాలుగు ఫోటోల్ని తీసి టేబిల్ మీద పెట్టాడు. వాటిలో కూడా ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి పెద్దపెద్ద గోతులు. అచ్చం యస్.పి సాబ్ చూపించిన ఫోటోలో వున్నట్లే వున్నాయి.

'మైగాడ్! ఇవేమిటి సాబ్? మురికి వాడలో వున్న గోతిని మీరు కూడా ఫోటోలు తీయించారా?' ఆశ్చర్యంగా అడిగాడు యస్.పి.

గట్టిగా నిట్టూర్చి తను తీసిన ఫోటోల్ని తిరిగి బ్రీఫ్ కేసులో పెట్టేశాడు రహమాన్.

'మన శత్రుదేశానికి చెందిన సీక్రెట్ ఏజెంట్ షాడో మన మధ్యలోకి వచ్చాడు. ఇక్కడి ప్రేలుడు అతను ఉపయోగించే మినియేచర్ బాంబు వల్ల ఉద్భవించిందే. నో డౌట్ ఎబౌట్ ఇట్'.

'మైగాడ్ అతను సీక్రెట్ ఏజెంట్ మాత్రమే కాదు. పెద్ద దొంగ. ఇప్పటికి చాలాసార్లు మన దగ్గరికి వచ్చి నానా రగడ చేసి పారిపోయాడు' గుండెల మీద చేయి వేసుకున్నంత పని చేశాడు కల్నల్.

'యస్. జంటిల్మన్! అతన్ని వెంటనే పట్టుకోకపోతే గతంలో జరిగిన దురదృష్టకర సంఘటనలన్నీ ఇంకోసారి రిపీట్ అవుతాయి. ఎలర్ట్ చేయండి అందర్నీ. ముల్తాన్‌సిటీకి కూడా హెచ్చరిక పంపించండి. బై హుక్ ఆర్ క్రూక్ అతన్ని మనం పట్టుకోవాలి. అర్థం అయిందా?'

'యస్ సర్! రహమాన్ సర్, మీరు చెప్పినట్లే చేస్తాం' అన్నాడు యస్.పి.

'సరిహద్దులో నిఘాని నాలుగింతలు చేస్తాము..' అన్నాడు కల్నల్.

బ్రీఫ్ కేసును పట్టుకుని, ఆ గది ద్వారం దాకా వెళ్ళి ఒక్కసారిగా ఆగిపోయాడు రహమాన్. 'అసలు షాడో మన సరిహద్దుల్లోకి ఎందుకు వచ్చాడో మనకు తెలియాలి. ఎలా తెలుస్తుంది?' అని అడిగాడు వారిద్దరినీ.


సంతాన సాఫల్యతకు సృష్టి IVF ICSI



● 45 సం॥లు పైబడిన స్త్రీలలో & కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అయిన వారిలో సంతాన సాఫల్యత.
● IUI, IVF, ICSI
● సరోగసి & ఎగ్ డొనేషన్
log on: surrogacyindia.biz
✆998943 2345, 998946 2345

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్

కె.పి.హెచ్.బి.కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-72.
జడ్.పి. జంక్షన్, మహారాణిపేట, విశాఖపట్నం-2,
లిటిల్‌కృష్ణ థియేటర్ ఎదురు, కొత్తపేట, గుంటూరు-2,
వెంకటరత్నం వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2.

'మా ఇన్‌ఫార్మర్లనందర్నీ ఎలర్ట్ చేస్తాం సాబ్! ఎవరికో ఒకరికి ఎక్కడో ఒకచోట అతను కనిపించి తీరతాడు. అప్పుడు తెలుస్తుంది, తను ఇటుగా వచ్చిన కారణం' అన్నాడు యస్.పి.

తల ఊపి బయటికి వెళ్ళిపోయాడు అబ్దుల్ రహమాన్.

టేబిల్ మీద వున్న ఫోన్‌ని దగ్గరికి జరుపుకుని, ఎవరెవరికో, చాలా కాల్స్ చేశాడు యస్.పి. సాబ్. అబ్దుల్ రహమాన్ ఆ సిటీలో నుంచి ముల్తాన్‌నగరం వైపు బయలుదేరక ముందే, చెవులు చిల్లులు పడే విధంగా స్టార్ట్ అయినాయి ఎనౌన్స్‌మెంట్లు.

'గతంలో మనందర్నీ ఆందోళనకు గురిచేసిన గజదొంగ షాడో, మన శత్రుదేశపు ఏజెంట్‌గా అవతారం ఎత్తి మనమధ్యకి వచ్చాడు. హెచ్చరికగా వుండండి అందరూ... పోలీసులకి సహకరించండి'.

ఎప్పుడు చూసినా నిద్రపోతున్నట్టు నిశ్శబ్దంగా వుండే ఆ పట్టణపు వీధులన్నీ విపరీతమైన గందరగోళంతో నిండిపోయాయి. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా నిలబడి షాడోని గురించి మాట్లాడు కోవడమే కనిపించనారంభించింది.

***

అడ్డం వచ్చిన పెద్ద బండరాయి మీది నుంచి అమాంతం అవతలకు దూకి ముందుకు చూశాడు షాడో.

చిత్తుచిత్తుగా పెరిగి వున్నాయి ముళ్ళపొదలు, ఏడు అడుగుల ఎత్తున ఎదిగి కనిపిస్తున్నాయి.

అటువంటి దట్టమైన ఒక పొద మధ్యలో చిక్కుబడి వున్నాడు పది సంవత్సరాల వయసుండే బాలుడు ఒకతను.

ఇనుప స్ప్రింగులు పట్టుకున్నట్టు అతని దుస్తులు పట్టుకుని వున్నాయి ముళ్ళు. ముంజేతుల్నీ ముఖాన్నీ, పాదాన్నీ తీవ్రంగా గాయపరిచినట్లున్నాయి. ఎర్రటి రక్తం ధారలు ధారలుగా వెలుపలికి వస్తోంది.

'బచావ్... బచావ్..' బండరాయి మీది నుంచి దూకిన షాడోని చూసి దీనాతి దీనంగా అరిచాడు అతను.

'కదలకు.. కదిలావంటే ఇంకా గట్టిగా ఇరుక్కుపోతావ్. కదలకుండా నిలబడు' అని అతన్ని హెచ్చరిస్తూ ఆ పొద దగ్గర నిలుచున్నాడు షాడో. అంత దట్టమైన పొదలోకి అతను ఎలా దూరగలిగాడో తెలియలేదతనికి.

'ఎలా దూరాడోనని ఆలోచిస్తూ కూర్చోకు. బయటికిలాగు' అతని మనసులోని మాటను అర్థం చేసుకున్నట్టు వెంటనే హెచ్చరించింది. వెనుకగా పరిగెత్తుకు వచ్చిన యాసుకీ.

'లాగుతాను బేబీ. లాగటానికే కదా వచ్చింది. లోపలికి ఎలాపోయాడో తెలుసుకోగలిగితే ఆ పని తేలిక అవుతుంది' అంటూ పాంటు వెనుక నుంచి పదునైన తన డాగర్‌ని బయటికి తీశాడు షాడో.

దాన్ని కుడిపాదం బూటుకు అడ్డంగా బిగించుకోవటం అలవాటు అతనికి. కాని ఇప్పుడు వేసిన పాముల వేషానికి బూట్లు మాచ్ కావని సాధారణమైన చెప్పులతో వచ్చాడు. డాగర్‌ని పాంటు బెల్టు వెనుక దాచి పెట్టాడు.

'చచ్చిపోతున్నాను. ఈ ముళ్ళు నన్ను చంపేస్తున్నాయి' దెబ్బ తగిలిన కుక్కపిల్ల మాదిరి సన్న కంఠంతో గొణిగాడు ఆ బాలుడు.

'నరికేయ్! ముందు ఆ మండల్ని అడ్డంగా నరికేయ్!' మరింత ఆదుర్దాగా హెచ్చరించింది యాసుకీ.

మరో నిముషం గడిస్తే, హెచ్చరించటంతో ఆగకుండా మీదపడి డాగర్‌ని తనే లాగేసుకుంటుందేమోనన్న అనుమానం కలిగి, కిందికి వంగాడు షాడో. బాలుడి పాదాలను గట్టిగా ఇముడ్చుకుని వున్న నాలుగు ముళ్ళ మండల్నీ 'ఛట్ ఛట్'మని నరికాడు. ఆ తరువాత మోకాళ్ళను బిగించి పట్టుకున్న కొమ్మల్ని ఛేదించాడు. నడుమును ఆపుతున్న మండల్ని కట్ చేస్తూ తల ఎత్తి బాలుడి కేసి చూశాడు.

అతని వంకా, అతని చేతిలోని డాగర్ వంకా, తెగి పడుతున్న ముళ్ళ మండల వంక చూస్తూ వుండాలి అతను. అసలు ఆ పనులతో తనకు సంబంధం లేనట్టు ఎటో చూస్తున్నాడు అతను. మధ్యమధ్యలో ఆటోమేటిక్ మెషీన్ మాదిరి 'బచావ్ బచావ్' అని కీచు కేకలు పెడుతున్నాడు.

సూదుల మాదిరి లేచి నిలుచున్నాయి షాడో మెడ మీది వెంట్రుకలు. చలిగాలి వీచినట్టు ఒక్కసారిగా జలదరించింది శరీరం.

అనుక్షణం ప్రమాదాలతో తలపట్లు పడుతూ జీవించటం వల్ల సామాన్యులు ఎవరికీ అలవడని సిక్స్‌త్‌సెన్స్ అతనికి అలవడింది. కంటికి కనిపించని ప్రమాదం ఏదో ముంచుకు వస్తున్నదని, అది డేంజర్ సిగ్నల్స్ పంపడం మొదలు పెట్టింది ఇప్పుడు.

ముళ్ళను తొలగించటంతో లేట్ అవుతోందని అనుకున్నది కాబోలు, తను కూడా రెండు మండల్ని పట్టుకుని మధ్యకు విరవటానికి ప్రయత్నించింది యాసుకీ. కస్సున ఆమె ముంజేతుల మీద దిగబడ్డాయి నాలుగు ముళ్ళు. బాధను భరించటం అసాధ్యమే! చిన్నగా ఆర్తనాదం చేసింది ఆమె.

'బచావ్.. బచావ్...' ఈ సారి చెవులు చిల్లులు పడిపోయేటట్లు బిగ్గరిగా అరిచాడు బాలుడు.

అతని గుండెల దగ్గిర వున్న కొమ్మల్ని తొలగించబోతున్నాడు షాడో. ఆ పనిని వదిలేసి గిర్రున వెనక్కి తిరిగాడు.

అప్పటికే చాలా దగ్గరికి వచ్చేశారు నల్లటి తలపాగాలతో వున్న నలుగురు ఆగంతకులు.

'తప్పుకో... పక్కకి తప్పుకో' అని యాసుకీని హెచ్చరించాడు షాడో. అతంటితో ఆగకుండా ఆమెను బలంగా పక్కకు నెట్టాడు.

బాలెన్స్ నిలబెట్టుకోవటానికి ఎంతగానో ప్రయత్నం చేసిందామె. ఆ ప్రయత్నం విఫలమై దబ్బున క్రింద పడిపోయింది.

అలా పడిపోవటమే ఆమె ప్రాణాలను కాపాడింది ఆ సమయంలో. మూరెడు పొడుగున్న లావుపాటి కర్ర ముక్కను చాలా బలంగా విసిరాడు ఆగంతుకుల్లో ఒకతను. యాసుకీ తలకు తగిలి వుంటే అక్కడికక్కడ తల పగిలిపోయి వుండేది. మెడకి గాని, భుజానికి గాని తగిలి వుంటే ఎముకలు చూర్ణం అయిపోయేవి. మిగిలిన ముగ్గురి చేతుల్లో కూడా అటువంటి ఆయుధాలే వుండటాన్ని చూసి, అమాంతం గాలిలోకి ఎగిరి ఎడమ పాదంతో ఒక ఆగంతకుడి ముఖం మీద తన్నాడు షాడో. గావురుమని అరిచి వెనక్కి పడిపోయాడు అతను. పైకి ఎగిరిన షాడో పాదాలు నేలకు ఆనిన మరుక్షణం, ముందుకు వంగి చేతిలోని డాగర్‌ని విసురుగా గాలిలోకి దూశాడు.

వెనక్కి పడిపోయిన మనిషికంటే వికృతంగా అరిచి, కుడిచేత్తో తన ఎడమ ముంజేయిని అదుముకుంటూ దూరంగా జరిగాడు ఇంకో ఆగంతకుడు.

అతను వదిలేసిన కర్ర ముక్కను తాను స్వాధీనం చేసుకోవటానికి ముందుకు వంగాడు షాడో. అదే అతను చేసిన తప్పు. అమాంతం మీదికి దుమికి, తన దగ్గిర వున్న ఆయుధంతో బలంగా తల మీద మోదాడు నాలుగో ఆగంతకుడు. యాసుకీని గాయపరచకుండా నిరపాయకరంగా కింద పడిపోయిన తన ఆయుధాన్ని అందుకుని, తను కూడా దెబ్బతీశాడు మొదటి ఆగంతకుడు.

చిట్లింది షాడో తల. ఎర్రటి రక్తం వెల్లువలా మెడ మీది నించి భుజాల మీదికి జారటం మొదలు పెట్టింది. భరించరాని బాధతో కళ్ళు బైర్లు కమ్మడం మొదలయింది. పళ్ళు బిగించి తనను వివశుడిని చేయబోతున్న ఆ బాధను దూరం చేసుకున్నాడు షాడో. కంటికి కనిపించనంత వేగంతో డాగర్‌ని ప్రయోగించాడు. కీచుగా అరిచాడు నాలుగో ఆగంతకుడు. ముఖం తీవ్రంగా గాయపడింది మొదటివాడికి. ఊడి కింద పడిపోయింది, అతని ముఖం చుట్టూ చుట్టుకున్న తలపాగా.

'భాగో...భాగో యహా సే.. భాగ్ జావ్' అని తన సహచరులు ముగ్గుర్నీ హెచ్చరిస్తూ ఒక్కసారిగా వెనుతిరిగి పరుగు మొదలుపెట్టాడు అతను. అటువంటి హెచ్చరికలను రెండవసారి వినాలనే కోరిక తనకు లేనట్టు అతని వెనకే పాదాలకు పని చెప్పారు మిగిలిన వారు.

షాడో తన పాంటు వెనుక నుంచి డాగర్‌ని బయటికి తీసిన పద్దెనిమిదో సెకనులో అంతం అయిపోయిందా గొడవ.

తల మీది నుంచి ధారలు ధారలుగా కారుతున్న రక్తాన్ని ఆపటానికి దెబ్బ తగిలిన చోటును అర చేతులతో అదుముకుంటూ నేలమీద కూర్చున్నాడు షాడో.

(ఇంకా వుంది)




### ఎక్కువే



తండ్రి: ఇన్ని తక్కువ మార్కులు వచ్చి తగలడ్డాయేంటి?

కొడుకు: ఇవి తక్కువ మార్కులా? ఫెయిల్ అయిన వాళ్ళల్లో ఇవే హయ్యస్ట్ మార్కులు తెలుసా?

### దొరకలేదు



కామాక్షి(రచయిత్రి): నా నవల వెలుగు చూడ్డానికి ఇరవై సంవత్సరాలు పట్టింది.

విలేకరి: అబ్బో....! చాలా కష్టపడ్డారన్నమాట!

కామాక్షి: నవల రాయడానికి వారం రోజులే పట్టింది. పబ్లిషర్ దొరకడానికి 20సంవత్సరాలు పట్టింది.

### పేరు నిలబెట్టా



కొడుకు: నాన్నా! ఈ రోజు నేను నీ పేరు నిలబెట్టాను తెలుసా?

తండ్రి: కొంపతీసి....క్లాస్ ఫస్ట్ వచ్చావా?

కొడుకు: లేదు నాన్నా! మీ నేమ్‌ప్లేట్ కిందపడితే తీసి నిలబెట్టాను.



మధుబాబు

4

# హంటర్ షాడో

చిన్నదే దెబ్బ. అయినాసరే తల రెండుగా విచ్చిపోయినట్టు అదేపనిగా కారుతోంది రక్తం. అటువంటి దృశ్యాన్ని చూస్తే తట్టుకోలేరు ఆడవాళ్ళు. విపరీతంగా భయపడిపోతారు. వెర్రిగా కేకలు పెట్టినా పెట్టవచ్చు. కనీసం కళ్ళు కూడా చిట్లించలేదు యాసుకీ. 'గాయం పైభాగంలో నొక్కితే పెద్దగా ప్రయోజనం వుండదు. పక్క భాగంలో అదమాలి' అని సలహా ఇస్తూ తనే చేసింది ఆ పని.

వెంటనే ఆగిపోయింది వెల్లువ.

గట్టిగా గొంతు ఎండుకుపోయిన రెండో నిముషంలో నీళ్ళు నీళ్ళంటూ గోలగోల చేసిన ఆ పిల్ల, నెత్తురును చూసి చలించక పోవటం ఏమిటో, నెత్తురు కారటాన్ని ఆపే ప్రక్రియను సూచించటం ఏమిటో అర్థం కాలేదు షాడోకి.

'నువ్వు ఎంతవరకూ చదువుకున్నావ్?' అని అడుగుతూ లేచి నిలబడ్డాడు. శిలా విగ్రహం మాదిరి ముళ్ళ పొదలోనే నిలబడి వున్న బాలుడి కేసి కదలబోతుండగా, అతని దృష్టిని ఆకర్షించింది. నాలుగో దృఢకాయుడి తల మీది నించి జారి క్రింద పడిపోయిన తలపాగా గుడ్డ.

అర్జంటుగా పారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడటం వల్ల, దాన్ని తీసుకోకుండానే పరిగెత్తాడా మనిషి.

ఏడు మూరల పొడుగున్నది అది. రెండు అడుగుల వెడల్పున్నది. బిగుతుగా తలకు చుట్టుకోవటం వల్ల ముడుతలు పడి మందపాటి తాడు మాదిరిగా కన్పిస్తోంది.

రక్తంతో మలినమైన మొఖాన్ని తన షర్టు అంచులతో తుడుచుకుంటూ చుట్టూవున్న పరిసరాల్ని పరిశీలనగా చూశాడు షాడో.

పనీపాటా లేని తనలాంటి ఆవారాగాళ్ళు పిట్టల్నో పాముల్నో పట్టుకోవటానికి తప్ప మరెందుకూ రావాల్సిన అవసరం లేని వట్టి బారెన్ ఏరియా అది. దారి తప్పి రావచ్చు ఎవరైనా. అటువంటివాళ్ళని దోచుకోవటానికి డైరక్టుగా ఎటాక్ చేయవచ్చు. చిన్నపిల్లల్ని ముళ్ళ పొదల్లో ఎరగా నిలబెట్టి ఏమార్చవలసిన అవసరం లేదు.

కత్తుల్నో బరిశెల్నో ఉపయోగించి చిటికెలో దోపిడీ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోకుండా, వట్టి కర్రముక్కల్ని మాత్రమే ఉపయోగించారు వాళ్ళు.

ఎందుకు అలా చేశారు? ఏమిటి వాళ్ళ ఉద్దేశ్యం? అసలు ఎవరు వాళ్ళు??

షాడో మనసులో మొదలవటం మొదలుపెట్టిన ప్రశ్నలకు సమాధానం లభించకముందే 'వచ్చేయ్ త్వరగావచ్చేయ్. ఇతను స్పృహ కోల్పోయేట్టున్నాడు...' అని యాసుకీ హెచ్చరించడంతో ముళ్ళపొద దగ్గరికి జంప్ చేశాడు అతను.

యాసుకీ మాటల్లో అసత్యం అంటూ ఏమీలేదు. గట్టిగా చిటికెవేస్తే చాలు కళ్ళు తేలవేసి క్రిందికి జారిపోయేటట్టు కనిపిస్తున్నాడు పొదలో వున్న పిల్లవాడు.

డాగర్‌ని మళ్ళీ ఉపయోగించాడు షాడో. భుజాల్ని, తలకు తాకించి వున్న మండల్ని చకచకా ఛేదించి, అతి జాగ్రత్తగా అతన్ని ఇవతలికి లాగాడు.

'రక్తం చాలా వేస్ట్ అయిపోయింది... వెంటనే మెడికల్ ఎయిడ్ అందాలి. కనీసం రెండు మూడు డిప్‌లు పెట్టాలి..' అతన్ని నేలమీద పడుకోబెట్టి పైనుంచి పాదాల దాకా పరిశీలించి చూస్తూ చెప్పింది యాసుకీ.

ఆమె ఎంతవరకు చదువుకున్నదో తెలుసుకోవాలన్న కోరిక మరోసారి కలిగింది షాడోకి. అడగటానికి నోరు తెరవకముందే, అటు ఇటూ కదిలి బాధగా శబ్దం చేశాడు ఆ పిల్లాడు.

'ఎందుకు వచ్చావ్ ఇక్కడికి? ఈ పొదలోకి ఎలా పోయావ్?' అతని నుదురు నిమురుతూ ఆర్ద్రంగా అడిగింది యాసుకీ.

'అమ్మ... అమ్మకి ఆకలి.. బేరీ పళ్ళకోసం...' ఎండుకుపోయినట్లు పొడి బారిపోయిన పెదవుల్ని నాలుకతో తడిచేసుకుంటూ అస్పష్టంగా చెప్పాడు అతను.

'సిటీలోకి పోయి ఏదైనా పనీపాటా చేసుకోవాలి. ఈ పాడు ప్రదేశంలో బేరీ పళ్ళకోసం వస్తారా ఎవరైనా?' చిరుకోపంతో అంటున్న యాసుకీ మీది నించి తన దృష్టిని ముళ్ళపొద మీదికి మరలించాడు షాడో.

ఆ బాలుడు చెప్పిన మాటలు నిజమే. కత్తుల వంటి ముళ్ళు కలిగి వున్న ఆ పొద మధ్య భాగంలో నిట్టనిలువుగా ఎదిగి వుంది ఒక రేగి చెట్టు. గోలీల వంటి రేగి పళ్ళతో నిండి వున్నాయి దాని కొమ్మలు.

'మా మీద దాడి చేసింది ఎవరో నీకు తెలుసా?' ఉన్నట్లుండి అతని కేసి తిరుగుతూ అడిగాడు.

'నీకు ఎప్పుడు ఏ సమయంలో ఏది అడగాలో తెలియదు. అసలీ బాధను భరించలేకపోతున్నాడు... ఎలా చెపుతాడు నీ ప్రశ్నలకి సమాధానాలు?' గయ్‌మంటూ అరిచినంత పని చేసింది యాసుకీ.

'ఓ.కే... ఓ.కే. ఇప్పుడు ఏం చెయ్యాలో చెప్పు. నువ్వు చెప్పినట్టే చేస్తాను' ఆమెతో ఆర్గ్యుమెంట్ స్టార్ట్ చేయడం ఇష్టం లేక పోవడం వల్ల వెంటనే అన్నాడు షాడో.

'ఇతన్ని వెంటనే మనం ఏదైనా హాస్పిటల్‌కి తీసుకుపోవాలి' డిక్లేర్ చేసిందామె.

ఎదురు చెప్పినందువల్ల ఏమీ ఉపయోగం వుండదని అర్థమై, మగతగా చూస్తున్న ఆ కుర్రవాడిని చేతుల్లోకి ఎత్తుకున్నాడు షాడో.

'దారిని జాగ్రత్తగా చూసుకో... కింద పడేయకు... ఒక్క దెబ్బ చాలు అతని ప్రాణాలు పోవటానికి' అంటూ ఈసారి తనే ముందు నడిచింది యాసుకీ.

చచ్చీచెడీ అన్నిటికీ తెగించి తాను సరిహద్దుల్ని ఎందుకు క్రాస్ చేసి వచ్చాడో, వచ్చిన తర్వాత చేస్తున్న పనులేమిటో తెలియకుండా పోతున్నందుకు చిరాకు పడుతూ పెద్దపెద్ద అడుగులు వేశాడు షాడో.

గంట... రెండు గంటల తరువాత వారికి కనిపిం

### • జరిగిన కథ

థగ్గుల కాలం తరహా హత్యలు రిపీట్ కావడాన్ని కనిపెట్టేందుకు కులకర్ణి ఆదేశంతో బోర్డర్స్ ఆవలకు బయల్దేరాడు షాడో. అక్కడ యాసుకీ తారస పడుతుంది. ఈలోగా భారత సరిహద్దులు దాటి షాడో లోనికి ప్రవేశించాడని స్పెషల్ బ్రాంచి హెడ్ అబ్దుల్ రహమాన్ కనిపెడతాడు. షాడో, యాసుకీ సోల్జర్స్ బారిన పడకుండా తప్పించుకుని వెళుతుండగా ముళ్ళపొదల్లో చిక్కుకున్న బాలుణ్ణి రక్షించే ప్రయత్నంలో కొందరు అగంతకులు షాడోపై దాడి చేస్తారు. షాడో తల చిట్లి రక్తం కారుతూ ఉంటుంది.



చింది ముల్తాన్ సిటీకి దారి తీసే మెయిన్‌రోడ్డు. దాన్ని చేరుకుని అర ఫర్లాంగు దూరం కూడా నడవకముందే మోతలు చేస్తూ వచ్చి వారి దగ్గిర ఆగాయి రెండు మిలటరీ వెహికల్స్.

***

నిర్ఘాంతపడి నిలిచిపోయింది యాసుకీ. ఆమె కళ్ళల్లో ప్రత్యక్షం అయిన భయాన్ని గమనించేసరికి చీమలు పాకిన సెన్సేషన్ కలిగింది షాడోకి తన వంటి మీద.

'తల వంచుకో... వీళ్ళు ఏమడిగినా నోరు తెరవబోకు?...' చిన్నకంఠంతో ఆమెను హెచ్చరించి, ఎటువంటి పరిస్థితినయినా ఎదుర్కోవటానికి సిద్ధంగా నిలుచున్నాడు.

'ఎవరు మీరు? ఎక్కడినించి వస్తున్నారు? ఎక్కడికి పోతున్నారు?' టకటక మని ప్రశ్నల వర్షం కురిపిస్తూ ఒక వెహికల్‌లో నుంచి దిగి వారి దగ్గరికి వచ్చాడు ఒక మిలటరీ అధికారి.

అమితమైన కష్టాల్లో వున్నప్పుడు అనుకోకుండా ఆప్తులు ఎవరైనా ఎదురు పడితే ఎంత దుఃఖం ముంచుకు వస్తుందో, అంతకు రెట్టింపు ఏడుపుతో ఆ అధికారిని హడల కొట్టేశాడు షాడో.

'తమ్ముడు సాబ్... నా చిన్ని ముద్దుల తమ్ముడు... బేరీ పళ్ళకోసం వద్దు వద్దంటున్నా వినకుండా పొదల్లోకి పోయి... చూడండి...బాగా చూడండి.. ఎలా గాయాలయ్యాయో... ఇప్పుడు నేను ఏం చేయాలి బాబోయ్...'

గాయపడిన బాలుడిని చేతుల్లో ఎత్తుకోవటం వల్ల, రక్తంతో మలినపడిన అతని షర్టు ముందు భాగాన్ని, చేతుల మీది చారకల్ని చూసి సాలోచనగా తల ఊపాడు ఆ అధికారి.

'నీ తల మీద ఆ దెబ్బ ఏమిటి?' ఉన్నట్లుండి అడిగాడు.

'పడ్డాను సాబ్.. వీడు ఇరుకున్న పొదను విరగదీస్తూ కాలు జారి ఒక బండ మీద పడ్డాను... ఫరవాలేదు సాబ్... పెద్దవాడిని కాబట్టి తట్టుకుంటాను. వీడి పరిస్థితే భయంగా వుంది' అంటూ మరోసారి పెద్ద దీర్ఘం తీయబోయాడు.

'ఖామోష్..' ఖంగుమంటున్న కంఠంతో ఒక్కసారిగా ఆర్డర్ ఇచ్చాడు ఆ అధికారి. అదిరిపడి నోటిని గట్టిగా మూసుకున్నాడు షాడో.

'వీళ్ళని వెనకాల కూర్చోబెట్టండి... సిటీలోకి వెళ్ళగానే ఎక్కడో ఒకచోట దింపేయండి' తన వెనుక నిలబడిన ఇద్దరు సోల్జర్స్‌కి చెప్పి, 'ఇంతకీ మీది ఏ గ్రామం?' అని సడన్‌గా అడిగాడు ఆ అధికారి.

లావుపాటి గులకరాయి గొంతుకు అడ్డం పడినట్లయింది షాడోకి. ముల్తాన్ సిటీ ముందు భాగంలో వుండే డ్రైలాండ్‌కి సమీపంలో చాలా గ్రామాలున్నాయి. వాటిలో దేని పేరు చెపితే కన్విన్సింగ్‌గా వుంటుంది.

'సురయా...సురయా గ్రామం...' మగతగా వున్న బాలుడి నోటి వెంట అతి నెమ్మదిగా వెలువడింది పేరు.

'నీ కంటె నీ తమ్ముడే నయం.. బడితె పెరిగినట్టు ఆరడుగులు పెరిగావే గాని గుండెల్లో దమ్ము కొంచెం కూడా లేదు. అంత బాధలోనూ అడిగిన దానికి ఎంత సూటిగా సమాధానం ఇచ్చాడో చూడు..' అంటూ అప్పటి కప్పుడు తన పాంటు జేబులో నుంచి 'రెండు కరెన్సీ నోట్లను తీసి బాలుడి గుండెల మీద పెట్టాడు ఆ మిలటరీ అధికారి.' మందులు ఏవైనా అవసరం అయితే కొనుక్కో... మీ అన్నకి మాత్రం ఇవ్వకు. బీడీలకు తగ

లేసే మొఖం మాదిరిగా కనిపిస్తోంది' అన్నాడు.

అతన్ని, అతని వెంట వున్న సోల్జర్స్‌ని చూసి అమితంగా భయపడి పోతున్న యాసుకీకి అంత భయంలోనూ తరుముకుంటూ వచ్చేసింది నవ్వు.

షాడో ఉరిమి చూడటం వల్ల అదుముకున్నది ఆ నవ్వుని. తల ఊపిన సోల్జర్స్ వెనుకే నడిచి, లేలాండ్ ట్రక్కులా వున్న రెండో వెహికల్ వెనుక భాగంలోకి చేరుకున్నాడు షాడో.

'సురయా గ్రామంలో చిట్టచివరి ఇల్లు... పెద్ద చింత చెట్టు వుంటుంది మా ఇంటి ముందు. మా అమ్మ పేరు రజియా. మా నాన్న లేడు... నన్నూ అమ్మనీ వదిలిపెట్టి ఎటో పారిపోయాడు' అస్పష్టంగా తన చరిత్రను షాడోకి మాత్రమే వినబడేటట్టు వివరంగా చెప్పటానికి ట్రై చేశాడు బాలుడు.

'ప్రమాదం గడిచిపోయింది. నీకు ఈనాం కూడా దొరికింది. నోరు మూసుకుని పడుకో' హెచ్చరించాడు షాడో. మిలటరీ అధికారి బాలుడి గుండెల మీద పెట్టిన నోట్లను తీశాడు.

అతనితో పాటుగా ట్రక్కు ఎక్కిన యాసుకీ పరిశీలనగా చూసింది అతని వంక. మిలటరీ అధికారి అనుమానపడినట్టు అతను వాటిని స్వంతం చేసుకుంటాడనే భావించింది ఆమె.

రెండు మడతలు పెట్టి కామ్‌గా బాలుడి చొక్కాపై జేబులోకి నెట్టాడు షాడో ఆ నోట్లని. 'నీకు త్వరగానే నయమైపోతుంది. ఇంటికి వెళ్ళేటప్పుడు అమ్మకి ఏదైనా కొనుక్కువెళ్ళు...' అతని బుగ్గల్ని మృదువుగా తడుతూ చెప్పాడు.

ఊటలో నుంచి ఉబికినట్లు గబగబా వెలుపలికి వచ్చేశాయి ఆ బుడతడి కళ్ళల్లో నించి నీళ్ళు.

'చేయనని చెప్పాను సార్... ఎవరినీ మోసం చేయనని చాలా గట్టిగా చెప్పాను. చంపేస్తామన్నారు... నాతో పాటు మా అమ్మను కూడా మెడకు ఉరివేసి ప్రాణాలు తీస్తామని బెదిరించారు..' వణుకుతున్న కంఠంతో చెప్పాడు అతను.

కరెంట్ షాక్ కొట్టినట్టు జలదరించింది షాడో శరీరం. 'ఎవరు! నిన్ను బెదిరించింది ఎవరు? ఆ ముసుగులు వేసుకున్న వాళ్ళేనా?' ముందుకు వంగుతూ అడిగాడు.

గుండెల నిండా గాలిని పీల్చుకున్నాడు బాలుడు. జారిపోతున్న శక్తినంతా కూడగట్టుకుంటున్నట్టు మొఖం పెట్టి నోరు తెరవబోతుండగా–

'స్టాప్...స్టాప్...' అంటూ ముందు వెహికల్‌లో నుంచి వినవచ్చింది ఆర్డర్.

సడన్‌గా బ్రేకులు వేసేసరికి కీచుధ్వనులు చేస్తూ ఆగిపోయింది ఆఖరి వెహికల్.

'ఏమయింది సాబ్? ఎందుకు ఆగాం?' అని అడుగుతూ అనుమానంగానే చూశాడు షాడో రోడ్డు మీదికి.

సెంటిమెంట్లు ఎక్కువగా వుండటం వల్ల కాబోలు తేలికగా తమ కథని నమ్మాడు ముందు వెహికల్‌లో వున్న అధికారి, అతని మాదిరిగా వుండరు ఇతర అధికారులు. ముందు తోలు వలిచి తర్వాత మాట్లాడతారు. అటువంటి వాళ్ళు ఎవరైనా రోడ్డుకు అడ్డంగా నిలబడి వుండలేదు కదా!

మిలటరీ జనంగాని, వాళ్ళ వెహికల్స్‌గాని కనిపించలేదు షాడోకి. గుంపులు గుంపులుగా నిలబడి వున్న గ్రామస్తులు అనేకమంది అగుపించారు.

తన వళ్ళో వున్న బాలుడిని యాసుకీ వళ్ళో పడుకోబెట్టాడు షాడో. 'ఇక్కడ ఏదో జరిగింది. అదేమిటో చూసి వస్తాను' అంటూ రోడ్డు మీదికి దుమికి గుంపు దగ్గరికి పోయాడు.

'ఎప్పుడు? ఎప్పుడు జరిగింది ఇది.' రెండు మూరల పొడుగున్న తన హేండ్‌స్టిక్‌ని పొంటుకేసి దాటించుకుంటూ గంభీరంగా అడుగుతున్నాడు, ఒక పౌరుడిని – ముందు వెహికల్‌లో నుంచి దిగిన మిలటరీ అధికారి.

'ఎప్పుడో కాదు సాబ్... ఇంతకుముందే జరిగింది. మూడు గంటలకు ముందు గ్రామంలోనే వున్నారు వీళ్ళిద్దరూ.. ఇక్కడికి ఎప్పుడు వచ్చారో ఏమో. ఇలా అయిపోయారు' బాధ నిండిన కంఠంతో చెప్పుతున్నాడు ఒక పౌరుడు.

ఎత్తుగా ఎదిగివున్న ఒక పెద్ద ముళ్ళపొద దగ్గర అడ్డదిడ్డంగా పడి వున్నారు ఇద్దరు గ్రామస్తులు. బలమైన కర్రలతో కొట్టినట్లు పగిలిపోయి వున్నాయి తలలు.

ప్రాణాలు పోయింది మాత్రం ఆ దెబ్బల మూలంగా కాదు. ఏడు మూరల పొడుగున్న నల్లటి వస్త్రాన్ని లావుపాటి తాడు మాదిరిగా మెలి పెట్టి మెడల చుట్టూ చుట్టి పట్టుకున్నారు ఎవరో... ఊపిరి ఆడక గిలగిల లాడుతూ ఖతమైపోయారు. మెడ ఎముకలు విరిగిపోయినట్లు వంకర తిరిగి వున్నాయి తలలు.




ఈజీగా చనిపోవాలనుకుంటున్నారా? అయితే ఈ కింది మూడు పద్ధతులూ మీ కోసమే!

1. రోజూ మూడు సిగరెట్లు తాగండి: పదేళ్ళు ముందుగానే చనిపోతారు.



2. రోజూ విస్కీ తాగండి: ముప్పయి యేళ్ళ ముందుగానే చనిపోతారు.

3. ఎవర్నయినా నిజంగా ప్రేమించి చూడండి: రోజూ మీకు చావు తప్పదు.

***

తాగుడు మానుకోవాలనుకుంటున్నారా? అయితే ఈ కింది రెండు విధాలూ మీ కోసమే!

పెళ్ళికాక ముందు: ఎప్పుడు బాధగా అనిపిస్తే అప్పుడు తాగండి.

పెళ్ళి అయిన తర్వాత: ఎప్పుడు ఆనందంగా ఉంటే అప్పుడు తాగండి.

***

**ప్రశ్న:** అత్యంత వేగవంతమయిన సమాచార సాధనాలను మూడింటిని పేర్కొనుము.

1. టెలిఫోన్ 2. టెలివిజన్ 3. ఆడవారు.

***



అడవిలో నాలుగు చీమలు నడుచుకుంటూ వెళ్తున్నాయి. వాటికో ఏనుగు అడ్డొచ్చింది. కోపం వచ్చింది వాటికి. ఇలా అనుకున్నాయి.

**ఒకటో చీమ:** చంపి పారేయాలి దీన్ని.

**రెండో చీమ:** కాదు, కాలు తీసి పారేయాలి.

**మూడో చీమ:** కాదు, దారికి అడ్డంగా వచ్చింది కాబట్టి, బంతిలా విసిరి పారేయాలి.

**నాలుగో చీమ:** తప్పు! క్షమించి వదిలేయండి దాన్ని. ఎందుకంటున్నానంటే, అది ఒక్కతే! మనం నలుగురం. బాగోదు.

తన తలను చిట్లగొట్టిన కర్రముక్కలు కదలాడాయి షాడో కళ్ళ ముందు. నాలుగో దృఢకాయుడి మొఖం మీది నించి జారిపోయిన తల పాగా ప్రత్యక్షమై వేపాకులు నమిలినట్టు చేదుగా తయారయింది నోరు.

కత్తులు కఠార్లు బరిశెలు బాణాల వంటి పదునైన ఆయుధాలతో ఎటాక్ చేస్తే, వాటి దెబ్బలకి ఎదుటి వారి ప్రాణాలు గాలిలో కలిసిపోవచ్చు. అలా ఆయుధాలతో ప్రాణాలు తీయటం కాళికాదేవికి ఇష్టం వుండదట! కర్రలతో వివశుల్ని చేసి, తమ చేతులతో తామే మెడచుట్టూ తాడు చుట్టి ఊపిరి తీయటమే ఆ దేవతకు ఇష్టమట. పూర్వకాలంలో థగ్గీలు తూచా తప్పకుండా ఆచరించిన ఆచారం అది. తిరిగి ఇప్పుడు ఈ దేశంలో కనిపించడం యాదృచ్ఛికమా? కావాలని చేస్తున్న గందరగోళమా??

'ముల్తాన్ సిటీలోకి పోగానే పోలీసులకు చెప్పి వాళ్ళను ఇక్కడికి పంపిస్తాను. ఈ పని చేస్తోంది ఎవరో విచారించమని గట్టిగా వార్నింగ్ ఇస్తాము. మీరు ఎవరూ ఫికర్ చేయకుండా ఇళ్ళకు పొండి. వంటరిగా తిరగకండి..' తమ వంకే చూస్తున్న పౌరులందరికీ నమ్మకంగా చెప్పి వెను తిరిగాడు మిలటరీ అధికారి.

సి.ఐ.బి. హెడ్‌క్వార్టర్స్‌లో తమ ఇన్ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్ సంపాదించిన థగ్గీల చరిత్రను గురించే ఆలోచిస్తూ పది అడుగులు వెనుక పడ్డాడు షాడో.

'వచ్చేయ్... త్వరగా వచ్చేయ్' వెనుక వెహికల్‌లో నుంచి యాసుకీ బిగ్గరగా అరవటంతో ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాడు అతను.

పొగలు విడుస్తూ కదులుతున్న తమ వెహికల్ వెనుకే వేగంగా పరుగుతీసి ఒక్క గంతులో పోయి లోపల పడ్డాడు.

'నిన్ను పిలవాలంటే నాకు చచ్చిన చావైపోతోంది. నీ పేరేమిటో నాకు చెప్పలేదు ఇంతవరకు.' నిష్టూరంగా అంది యాసుకీ.

'రాజు... రాజూ మియా అంటారు నన్ను' యథాలాపంగా సమాధానం ఇచ్చి ఆమె వళ్ళో వున్న బాలుడి వంక చూశాడు షాడో.

అంతకుముందు వరకూ ఎంతో ప్రయత్నం మీద కళ్ళు తెరుచుకు చూసిన అతను నిస్త్రాణ అధికమైపోయింది కాబోలు, మైకంలో మునిగిపోయి కనిపించాడు.

***

'జయ్ బోలో కాళికా మాతాకీ...' పొట్టమీద నిలువకుండా కిందికి జారిపోతున్న పట్టు పంచెను గట్టిగా పట్టుకుంటూ అరిచాడు గంగారాం.

'జయ జయ జయహో...' విపరీతమైన భక్తితో బదులు పలికారు అతని చుట్టూ చేరి వున్న భక్తులు.

అస్సాంలోని కోస్గిల్ సిటీకి దగ్గిరగా వున్న ఝుంఝుం బస్తీ అది. ఎప్పుడో కొన్ని వందల సంవత్సరాల క్రితం నిర్మించబడి ప్రస్తుతం శిథిలం అయి పోవటానికి సిద్ధంగా వున్న కాళికగుడిని తనే స్వయంగా పునర్నిర్మించాడు గంగారాం. అమ్మవారిని తిరిగి సమంత్రకంగా ప్రతిష్ఠింప చేశాడు.

ప్రతి సంవత్సరం చాలా ఘనంగా జరుగుతాయి జాతర ఉత్సవాలు. తనకు ఎటువంటి బాధ కలిగినా, కలిగిన రెండో క్షణంలో అమ్మవారి ముందుకు వచ్చేస్తాడు గంగారాం. బాధ ఒక్కటే కాదు, సంతోషం కలిగినా కూడా అదే మాదిరి చేసేస్తాడు.

పొట్టిగా లావుగా పిచ్చివాడిలా పెద్దపొట్టతో కనిపించే గంగారాం సాబ్ అమ్మవారి దగ్గరికి వచ్చాడంటే అది ఆషామాషీ ఈవెంట్ కాదు. అప్పటికప్పుడు బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయినంత సందడి స్టార్ట్ అవుతుంది.

సి.ఐ.బి.లో చేరకముందు దొంగగా జీవితం గడిపాడు షాడో. కార్చిచ్చు వంటి అతనికి ఆప్తమిత్రుడై పోయాడు ఈదురుగాలి వంటి గంగారాం.

ఇద్దరూ కలిసి తమను పట్టుకోవడానికి ప్రయత్నించిన ఎందరో స్పెషల్ బ్రాంచి అధికారులను ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగించారు. సి.ఐ.బి.లో చేరిన తర్వాత దొంగ జీవితానికి స్వస్తి పలికాడు షాడో. గంగారాంని కోస్టల్ సిటీలో కుదురుగా కూర్చోబెట్టి రకరకాల వ్యాపారాలు స్టార్ట్ చేయించాడు. రాజకీయాలతో సంబంధం లేకుండా, చాలాఎత్తుకు ఎదిగిపోయాడు గంగారాం. తన వ్యాపారాలను ఈస్టర్న్ కంట్రీస్‌లోనూ, వెస్టర్న్ కంట్రీస్‌లోనూ విస్తరింప చేసుకున్నాడు. అటువంటి వ్యాపారవేత్తకి ఆ రోజు సాయం సమయంలో వచ్చింది ఒక ఫోన్‌కాల్. 'నేను ప్రస్తుతం ముల్తాన్‌సిటీలో వున్నాను. మనవాళ్ళు ఎవరైనా ఈ నగరంలో వున్నారా?' అంటూ, ఎవరికీ అర్థం కాని విచిత్రమైన భాషలో అతన్ని అడిగింది షాడో కంఠం.

ఓవర్సీస్ కాల్స్ అన్నింటినీ ఆ దేశం మానిటర్ చేస్తూ వుంటుందని గంగారాంకు తెలుసు.

తడుముకోకుండా అదే భాషలో సమాధానం ఇచ్చాడు అతను. 'దావూద్ అలీ లిక్కర్ వ్యాపారం... మనవాడే... ముల్తాన్ టూ టవున్లో సినిమా థియేటర్ ఒకటి వుంది. వాడిదే అది. దొంగచాటుగా మన సినిమాలన్నీ వేసి బాగా సంపాదిస్తూ వుంటాడు' గబగబా చెప్పాడు.

'నేను వస్తున్నానని చెప్పు. నాకు కొంచెం సాయం కావాలి!' చెప్పాడు షాడో.

'సాయం కావాలా? వాడెందుకు. నన్నే రమ్మంటావా? వచ్చేస్తాను' గబుక్కున అన్నాడు గంగారాం.

'ఏడిచావ్... నువ్వు కదిలితే నా గుట్టు చిటికెలో రట్టు అయిపోతుంది. అంత అవసరం లేదు. దావూద్‌కి చెప్పు'.

'ఇప్పుడే ఇప్పుడే చెప్పేస్తాను' అన్నాడు గంగారాం. వెంటనే లైన్ డిస్కనెక్ట్ అయిపోవటంతో తిక్కరేగి, 'అరేయ్... ఎవడ్రా... ఎవడ్రా అక్కడ?' అని బిగ్గరిగా అరిచాడు.

అతను చేసే రకరకాల వ్యాపారాలను ఇరవై నాలుగు గంటలు పరివేక్షిస్తూ వుండే సెక్రటరీలు పాతిక మంది వరకూ పని చేస్తూ వుంటారు అతని దగ్గిర. కట్ట కట్టుకుని వచ్చేశారు వారందరూ ఇప్పుడు. చేతులు కట్టుకొని వినయంగా నిలబడ్డారు.

'మా గురువుగారు ఇప్పుడు ముల్తాన్‌లో వున్నట్టు... ఇప్పటిదాకా మీకు ఎందుకు తెలియలేదు ఈ విషయం?' కనుబొమ్మలు మధ్య నుంచి క్రూరంగా చూస్తూ అడిగాడు.

తెల్లబోయి ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు వారందరూ... 'ఈ రోజు ఉదయమే నాకు తెలిసింది సాబ్ ఈ సంగతి. మీకు చెపుదామని అనుకున్నాను గాని మీరు బిజీగా వున్నారు'. చిన్న కంఠంతో సమాధానం ఇచ్చాడు సన్నగా పొడుగ్గా రివట మాదిరిగా వున్న ఒక సెక్రటరీ.

రాజధానిలో వుండే షాడోకి గాని, బిందుకు గాని ఎప్పుడు ఎటువంటి అవసరాలు వస్తాయో ఎవరికీ తెలియదు కాబట్టి, వారిని కనిపెట్టుకుని వుండేందుకే నియమించబడిన సెక్రటరీ అతను.

తను ఎందుకు అపాయింట్ చేయబడ్డాడో, ఆ విషయాన్ని మర్చిపోవటం మామూలు విషయమా?

'రేయ్... వీడిని తీసుకుపోయి తల్లక్రిందులుగా వేలాడతీయండి... కింద పెద్దమంట పెట్టండి..' ఎర్రబడి

## నవ్య వీక్లి-విశ్వపతి సంయుక్త నిర్వహణలో

# సింగిల్ పేజీ కథలు కార్టూన్ల పోటీ

**సింగిల్ పేజీ కథకు రూ. 1,000 చొప్పున**
**10 కథలకూ రూ. 10,000 నగదు బహుమతి**

**కార్టూన్‌కు రూ. 500 చొప్పున**
**12 కార్టూన్లకూ రూ. 6,000 నగదు బహుమతి**

### సింగిల్ పేజీ కథ నిబంధనలు

- కథ తెలుగు వారి జీవితాన్ని ప్రతిబింబించాలి.
- కథ 500 పదాలకు మించకుండా కాగితానికి ఒకవెపునే రాసి పంపాలి. దస్తూరి చక్కగా అర్థమయ్యేలా ఉండాలి. డి.టి.పి. చేసి పంపితే మరీ మంచిది.
- హామీ పత్రం విధిగా జత చేయాలి. కవరు మీద 'నవ్య వీక్లీ సింగిల్ పేజీ కథల పోటీకి' అని స్పష్టంగా పేర్కొనాలి.
- బహుమతి పొందిన కథలు 'నవ్య' వీక్లీలో ప్రమరితమవుతాయి.
- పోటీ గడువు తేదీని పొడిగించేందుకు కానీ, అర్హమైన రచనలు రాకపోతే బహుమతుల్లో మార్పులు చేసేందుకు కానీ 'నవ్య వీక్లి' యాజమాన్యానికి సర్వహక్కులూ ఉన్నాయి.
- కథల ఎంపిక విషయంలో తుది నిర్ణయం నవ్య సంపాదక వర్గానిదే! ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు కాని, వాద ప్రతివాదాలకు కాని తావు లేదు. ప్రమరణకు అనర్హమైన కథలను తిప్పి పంపడం సాధ్యం కాదు.

### కార్టూన్ల నిబంధనలు

- కార్టూన్ 26x15 సెం.మీ. సైజుకి మించకూడదు. సరికొత్తవై ఉండాలి. పాత కార్టూన్లను 'కాపీ' కొట్టి పంపరాదని మనవి.
- ఒక కార్టూనిస్ట్ ఎన్ని కార్టూన్లనైనా పంపించవచ్చు.
- కార్టూన్‌ను మల్టీ కలర్స్‌లో మాత్రమే గీసి పంపించాలి. బ్లాక్ & వైట్ కార్టూన్లు పోటీకి అనర్హం.
- కార్టూన్ల వెనక మీ పేరూ, అడ్రసూ రాసి, కవరు మీద 'నవ్య వీక్లి కార్టూన్ల పోటీకి' అని స్పష్టంగా పేర్కొనాలి.
- పోటీ గడువు తేదీని పొడిగించేందుకు కానీ, అర్హమైన కార్టూన్లు రాకపోతే బహుమతుల్లో మార్పులు చేసేందుకు కానీ 'నవ్య వీక్లి' యాజమాన్యానికి సర్వహ క్కులూ ఉన్నాయి.
- కార్టూన్ల ఎంపిక విషయంలో తుది నిర్ణయం నవ్య సంపాదక వర్గానిదే! ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు కాని, వాద ప్రతివాదాలకు కాని తావు లేదు. ప్రమరణకు అనర్హమైన కార్టూన్లను తిప్పి పంపడం సాధ్యం కాదు.

**సింగిల్ పేజీ కథలు, కార్టూన్లు పంపవలసిన చిరునామా**

నవ్య వీక్లీ
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్
ప్లాట్ నెం. 76, రోడ్ నెం 70
అశ్వనీ లే అవుట్, హుడా హైట్స్
జూబ్లీ హిల్స్
హైదరాబాద్-500033

**సింగిల్ పేజీ కథలు, కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేది**

# 13 అక్టోబర్ 2012

పోయిన మొఖంతో చెవులు చిల్లులు పడేలా అరవబోయిన గంగారాంకి, వెంటనే జ్ఞాపకం వచ్చింది తను ముల్తాన్‌లో వుండే తన ఏజెంట్‌కి కబురు అందించాలన్న అంశం.

'ఫోన్ కొట్టరా... ముందు దావూద్‌కి ఫోన్ కొట్టి మాట్లాడు' క్రూరంగానే చూస్తూ ఆ సెక్రటరీకి చెప్పాడు.

గంగారాం సాబ్‌కి ఎప్పుడు కోపం వస్తుందో, ఎప్పుడు సంతోషం కలుగుతుందో చెప్పగలిగిన వాళ్ళు ఎవరూ లేరు. షాడో సాబ్‌కి సంబంధించిన విషయంలో కోపం వస్తే ఇంక చెప్పాల్సిన అవసరం లేదు. దేవుడు దిగివచ్చి చెప్పినా కన్విన్స్ కాడు.

వణుకుతున్న చేతులతో దావూద్‌కి రింగ్ ఇచ్చాడు ఆ సెక్రటరీ. అతను ఆ రోజున లేచిన వేళ చాలా బాగున్నట్లుంది. మూడో రింగుకే లైన్‌లోకి వచ్చేశాడు దావూద్.

'అత్యవసరమైన వ్యవహారం. అది సీక్రెట్టు. తేడా వస్తే గంగారాం సాబే స్వయంగా వచ్చి నీ పీక నులిమి చంపేస్తాడు.' తన కంఠంలోని భయాన్ని కప్పి పెట్టుకుంటూ బింకంగా అన్నాడు సెక్రటరీ.

'ఓరి నీ దుంపతెంగ ... త్వరగా చెప్పు... ఆలస్యం చేయకు' అర్జంటుగా ప్రాంప్ట్ చేశాడు అవతలి పక్కన వున్న దావూద్.

'మా షాడో సాబ్ ఇప్పుడు మీ సిటీలోనే వున్నాడు... ఏ క్షణంలోనైనా నీ దగ్గరికి రావచ్చు. వస్తే ఏం చేయాలో తెలుసుగా?'

'తెలుసు భాయీ... బాగా తెలుసు. తెలియకపోతే ఏం జరుగుతుందో అన్నిటికంటే ఎక్కువగా తెలుసు..' అన్నాడు దావూద్.

'మా సాబ్ మాట్లాడతారు.. లైన్‌లోనే వుండు' అంటూ తన ఫోన్‌ని షర్టుకేసి శుభ్రంగా తుడిచి గంగారాం సాబ్‌కి అందించాడు సెక్రటరీ.

'అరేయ్ దావూద్ గాడా... విషయం అర్థమైందిగా..' అరిచినంత పని చేశాడు గంగారాం. అవతలి నుంచి పాజిటివ్ రిప్లయి రాగానే' ఉంటాను. వళ్ళు దగ్గర పెట్టుకుని బతుకు..' అంటూ స్విచ్చాఫ్ చేసి ఫోన్‌ని రబ్బర్ బంతిలా విసిరేశాడు సెక్రటరీ కేసి.

'వీడు తానుచేసిన తప్పును జాగ్రత్తగా కవర్ చేసుకున్నాడు. దావూద్ గాడితో అధికంగా మాట్లాడకుండా సూటిగా వ్యవహారాన్ని తేల్చేశాడు. నాకు నచ్చాడు' అంటూ ఇంకో సెక్రటరీ కేసి తిరిగాడు గంగారాం.

పోతున్న ప్రాణాలు తిరిగి వచ్చినట్లయింది మొదటి సెక్రటరీకి. మొఖం నిండా ప్రత్యక్షం అయిన చెమట బిందువుల్ని తుడుచుకుంటూ వెనక్కి జరిగి నిలబడ్డాడు.

'మా గురువుగారు క్షేమంగా తిరిగి రావాలని మనమందరం కోరుకోవాలి బే... వట్టిగా కోరుకుంటే ఉపయోగం ఏమీ వుండదు... గట్టి ప్రయత్నం ఏదో ఒకటి చేయాలి. ఏం చేస్తే బాగుంటుంది?' రెండో సెక్రటరీని అడిగాడు గంగారాం.

'ముందు మనం మన ఝుంఝుం బస్తీ అమ్మవారికి జాతర చేయించాలి సార్... షాడో సాబ్ పేరు వినపడితే చాలు పులకరించిపోతుంది ఆ తల్లి' తడుముకోకుండా చెప్పాడు ఆ సెక్రటరీ.

'నిజమేరా... మా గురువు గారు నేను కలిసి తిండి తిప్పలు లేకుండా ఆగమ్మకాకుల మాదిరి దేశాలు పట్టుకు తిరుగుతున్న రోజుల్లో ఎటువంటి ఆపద వచ్చినా ఆ తల్లినే తలుచుకునేవాడిని. తలుచుకున్న మరుక్షణం వచ్చి అడ్డం పడిపోయేది. ఆపద నించి గట్టెక్కించేసిది' అరమూసిన కళ్ళతో ఆ దేవతను తలుచుకుంటూ తన్మయంగా చెప్పాడు గంగారాం.

ఆ మాటల్లో అసత్యం ఏమీ లేదని ఆ సెక్రటరీలందరికీ తెలుసు. ఎన్నెన్నో సార్లు ప్రమాదం చివరి అంచుల దాకా వెళ్ళి, చిటికెలో వడ్డున పడేవారట వాళ్ళిద్దరూ... పోలీసులు పన్నిన చక్రబంధనాల్లో నుంచి చివరి క్షణంలో అతి తేలికగా తప్పించుకునే వాళ్ళట!

ఆ రోజుల్లో మొక్కుకున్న మొక్కులన్నీ వరసపెట్టి చెల్లించేసుకున్నాడు గంగారాం సాబ్. వెండి రథం, వజ్రాల కిరీటం, వళ్ళంతా బంగారు తొడుగూ.. కలకత్తాలో వెలిసిన కాళికామూర్తి కంటే వందితలు వైభవంగా వెలిగిపోయే ఏర్పాట్లు చేశాడు.

'మీరు వెంటనే సిద్ధం కావాలి... చీకటిపడితే అమ్మవారికి ఆవులింతలు వచ్చేస్తాయి. మెలకువగా వున్నప్పుడే మనం వెళ్ళి ప్రార్థించాలి' అన్నాడు ఆ సెక్రటరీ.

ఎదుటవున్న ఫైళ్ళను, కాయితాల్ని నిర్మొహమాటంగా అవతలికి విసిరేశాడు గంగారాం. 'పదండి పోదాం... మా గురువుగారి పని కంటే ముఖ్యమైన పనులు మనకి అస్సలు వుండవు' అంటూ బిల్డింగ్‌లో నుంచి బయటికి వచ్చాడు.

ఒక దాని వెనుక ఒకటిగా బయలుదేరాయి కార్లు. దుమ్ముతెరల్ని రేపుతూ ఝుంఝుం బస్తీలోకి ఎంటర్ అయ్యాయి.

వెంట తీసుకువచ్చిన పట్టుపంచెను కార్లో వుండగానే గంగారాం చేత ధరింప చేసి, ఆలయం ముందుకు తీసుకుపోయారు సెక్రటరీలందరూ.

అదిగో అప్పుడు అమ్మవారికి జేజేలు పల్కటం మొదలు పెట్టాడు గంగారాం. అందరూ తనతోపాటుగా అరవటాన్ని చూసి ఆనందించాడు.



అతను అనుచరగణంతో రావటాన్ని అల్లంత దూరంలో వుండగానే చూసింది ఆ ఆలయాన్ని ఆశ్రయించుకుని బతికే గణాచారి ఒకర్తె.

వేపమండల్ని విరిచి పట్టుకొని పరుగుపరుగున వచ్చి అతనిదారికి అడ్డంగా నిలిచింది.

'తప్పుకో తల్లి... లోపలికి పోవాలి. చీకటి పడిపోబోతున్నది' చేతులు జోడించి నమస్కారం చేస్తూ వేడుకున్నాడు ఒక సెక్రటరీ.

'నా బిడ్డడు విదిలించే ఎంగిలి మెతుకులు తిని బతికే కుక్రకుంకవి. నువ్వు నన్ను పలకరించటమేమిటిరా? నువ్వెంత నీ బతుకెంత?' గంయ్‌మని అరిచింది గణాచారి.

'అయ్య బాబోయ్... నాటుసారా తాగకముందే తల్లి తన తన వంటి మీదికి వచ్చేసింది. ఇదేదో చాలా వింతగా వుంది. రండి... అందరూ రండి' దూరదూరంగా నిలబడిన ఝుంఝుం బస్తీ పౌరులందరినీ పిలిచాడు గ్రామ పెద్ద.

అమ్మవారికి పూజాలు చేసే సమయంలోనూ, జాతర్లు జరిపించే రోజుల్లోనూ గణాచార్లకు ఫుల్‌గా నాటుసారా పోయించి, ఆ మత్తులో వాళ్ళుచేసే చిందుల్ని, తల్లి తమ వంటి మీదికి వచ్చినట్టు వాళ్ళు మాట్లాడే మాటల్ని ఆలకించి ఆనందించటం పెద్ద అలవాటు అక్కడి వారందరికీ. అయితే ఆ పద్ధతికి విరుద్ధంగా పచ్చి మంచినీళ్ళు కూడా తాగక ముందే శివాలెక్కినట్టు చిందు మొదలు పెట్టింది గణాచారి. చిత్రం కాదా?

గోలగోలగా అరుస్తూ గొంతులెత్తి జయజయధ్వానాలు చేస్తూ గుడి ముందుకు వచ్చేశారు జనం.

'వస్తే బాగుండునని అనుకుంటున్నానురా. నువ్వే వచ్చావ్. నాకు చాలా సంతోషంగా వుంది'. వేపాకుల్ని నోటితో దూసి, నేల మీదికి ఉమ్ముతూ చెప్పింది గణాచారి.

'నేను ఎందుకు వచ్చానో తెలుసు కదా తల్లీ... నా నోటితో నేను ఒకసారి చెప్పిపోవాలని వచ్చాను' తల వంచి నమస్కారం చేస్తూ అన్నాడు గంగారాం.

'చెప్పాల్సిన అవసరం ఏముందిరా? నేను ఇవాళ ఇంత వైభోగంగా కనిపించటానికి నువ్వే కారణం. నువ్వు ఈ రోజున ఒక మొనగాడివి అవటానికి నా బిడ్డే కారణం.' వెనక్కీ ముందుకీ ఊగుతూ అన్నది గణాచారి.

'అందుకే తల్లీ.... ఆ బిడ్డకి ఎటువంటి బాధ కలగకూడదు. ఈ రోజు నుంచీ తను తిరిగి వచ్చేంతవరకూ నీకు అఖండ పూజలు... ఈ గ్రామంలో వాళ్ళందరికీ విందులు, వినోదాలు' చెప్పాడు గంగారాం.

సంతోషం... చాలా సంతోషం.. చూడటానికి సూటిగానే వున్నది దారి. కంటికి కనపడని కష్టాలు... వెళ్ళింది ఒకటి, జరిగేది మరోటి. అనుకునేది ఒకటి, అయ్యేది మరోటి..' అరమూసిన కన్నులతో చెప్పుకుంటూ పోయింది గణాచారి.

'ఏం మాట్లాడుతోంది బే? నీకేమైనా అర్థం అయిందా?' తల తిప్పి ఆ గుడి వ్యవహారాలను చూసే సెక్రటరీని అడిగాడు గంగారం.

'గణాచార్ల మాటలకు అర్థాలు సరిగ్గా వుండవు సార్... సారా పోయిస్తే వివరంగా చెప్పవచ్చు. మీరు గుళ్ళోకి పోయి రండి. నేను ఆ పని మీద వుంటాను' చిన్న కంఠంతో చెప్పాడు ఆ సెక్రట్రీ.

గంతులు వేస్తున్న గణాచారికి ఇంకోసారి నమస్కరించి, ఆమె పక్కనుంచి గుళ్ళోకి పరిగెత్తాడు గంగారాం. ఖరీదయిన ఆభరణాలతో మిలమిల మెరిసిపోతున్న అమ్మవారి ముందు సాష్టాంగ నమస్కారం చేశాడు.

(ఇంకావుంది)

మధుబాబు

5

# హంటర్ షాడో



'హెచ్చరిక! ముల్తాన్ పౌరులకు పోలీసువారి హెచ్చరిక..' చెవులు చిల్లులు పడే శబ్దంతో ఎనౌన్స్ చేస్తూ దూసుకువచ్చింది ఒక పోలీస్‌వాన్.

ఓవర్సీస్ కాల్స్‌ని ఎలౌవ్ చేసే ఫోన్‌బూత్‌లో నుంచి బయటికి రాబోతున్న షాడో ఠక్కున ఆగిపోయాడు.

'అరెభాయీ! ముందు నువ్వు మా జాగాని ఖాళీచెయ్యి. ఒక్కటంటే ఒక్కఫోనని బతిమాలి లోపలికి వచ్చావ్. చచ్చిపోతున్నాం నీ చెమట కంపుతో' ఫోన్ బూత్ యజమాని వెంటనే హెచ్చరించాడు అతన్ని.

ఆర్గ్యుమెంట్ పెట్టుకోలేదు షాడో. పెట్టుకుంటే పర్మినెంట్‌గా అతని దృష్టిలో పడి పోవడం జరుగుతుంది.



బోర్డర్స్‌ని క్రాస్ చేసేందుకు వేసుకున్న పాముల వాడి వేషం ఆ స్థాయిని కూడా దాటి లెప్రసీ పేషెంట్ లెవెల్‌కి చేరిపోయింది. అటువంటి వదనాన్ని ఒకసారి వీక్షిస్తే చాలు, వంద జన్మలు ఎత్తిన తర్వాత కూడా గుర్తుండి పోతుంది.

'డబ్బులు తీసుకోండి సాబ్... నేను చేసిన ఫోన్‌కి..' అంటూ పాంటు జేబులో నుంచి కరెన్సీ నోటును బయటికి తీశాడు.

'పెట్టు, దాన్ని దూరంగా పెట్టు' కంగారుగా అరిచి, ఆ నోటును తన టేబిల్‌మీద కాకుండా ఒక కుర్చీ మీద పెట్టించి, తను ఇవ్వాల్సిన చిల్లరను, బెగ్గర్స్‌కి విసిరేసినట్లు అతని మీదికి విసిరాడు బూత్ యజమాని. 'ఫో! తొందరగా అవతలికి పో' అని అరిచి తలను పక్కకు తిప్పుకున్నాడు.

'సరిహద్దుల్ని దాటి శత్రువులు కొందరు మన దేశంలోకి ఎంటర్ అయినట్లు అనుమానంగా వున్నది. కొత్త ముఖాలు ఏవి కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి, ఎలర్ట్‌గా వుండండి అందరూ.' ఆ వీధి చివరన నిలబడి అదే పనిగా ఎనౌన్స్ చేస్తోంది, పోలీస్ వాన్.

తలను తీసి పక్కనే వున్న ఫోన్‌బూత్‌కి కొట్టుకోవాలన్నంత చిరాకు కలిగింది షాడోకి.

చే చేతులా తను సృష్టించుకున్న పరిస్థితి అది. తన దారిన తను వెళ్ళిపోకుండా ఆ పిల్లను కాపాడటానికి మినీ బాంబును విసిరి కలకలం క్రియేట్ చేశాడు. ఆ ఇన్సిడెంట్ ఆధారంగా తన ఐడెంటిటీని పిన్ పాయింట్ తీశారు వాళ్ళు. యమభటులనైనా తప్పించుకోవచ్చునేమో గాని, ఈ పోలీసుల్ని మాత్రం సైడ్‌ట్రాక్ పట్టించలేరు ఎవరూ.

'వెళ్ళరా భాయీ! ముందు నువ్వు మా దుకాణం ముందు నుంచి వెళ్ళు. ఆలస్యం చేశావంటే ఆ పోలీసులకు కావల్సిన మనిషివి నువ్వేనని రిపోర్ట్ చేస్తా' బూత్ యజమాని గట్టిగా ఇంకోసారి హెచ్చరించటంతో ఉలిక్కి పడి, అంతలోనే సర్దుకుంటూ చిరునవ్వు నవ్వాడు షాడో.

నిజమేమిటో తెలియలేదు అతనికి. ఊరూ పేరూ లేని ఒక ఆవారా అనుకుంటున్నాడు. తెలిస్తే మాత్రం గుండె పగిలి కూర్చున్నచోటే కళ్ళు తేల వేస్తాడు.

పాంటు జేబులో నుంచి బీడిని తీసి వెలిగించు కొంటా ముందుకు అడుగు వేశాడు.

షాడో.

పుట్టుకతో వచ్చిన కవచ కుండలాలు కర్ణుడిని కాపాడి నట్టు, తనను కాపాడుతూ వస్తోంది తన పాములవాడి అవతారం. కొన్నికొన్ని విషయాల్లో మాత్రం తీవ్రమైన అభ్యంతరాలను క్రియేట్ చేస్తోంది.

ముల్తాన్ సిటీలోకి ఎంటర్అయిన వెంటనే కనిపించిన మొట్టమొదటి హాస్పిటల్ ముందు వెహికల్స్‌ని ఆపించి, తమను దించేశాడు మిలిటరీ అధికారి. 'త్వరగా వెళ్ళి వైద్యం చేయించుకోండి' అని హెచ్చరించి తన దారిన తను వెళ్ళిపోయాడు.

ద్వారం దగ్గిరే వున్న స్ట్రెచర్ మీద బాలుడిని పడుకో బెట్టి అర్జంటుగా లోపలికి తీసుకుపోయారు అటువంటి పనులు చేయటానికి నియమించబడిన అటెండర్స్. యాసుకీని లోపలికి అనుమతించారుగాని, తననూ ఒక్క అడుగు కూడా ముందుకు వేయనీయ లేదు. 'గెటవుట్..' అంటూ నిర్మొహమాటంగా హెచ్చరించింది.

'వెళ్ళు రాజూమియా.. వెళ్ళి ముందు నీ వంటిని శుభ్ర పరుచుకో.. త్వరగా వెళ్ళు' అని యాసుకీ కూడా చెప్పింది.

ఆమెను వదిలి ఇవతలకు వచ్చేందుకు సరైన కారణం దొరికినందుకు ఎంతగానో సంతోషిస్తూ ఇవతలికి వచ్చే శాడు తను....

గంగారాంకి ఫోన్ చేశాడు. ఓ.కే... సహాయం చేసే మనిషి అడ్రసు దొరికింది డబుల్ ఓ.కే... సహాయాన్ని పొందటం ఒక్కటే మిగిలి ఉంది.

బీడి పొగల్ని గుప్పుగుప్పున వదులుతూ తమ పక్క నుంచి అవతలి వీధి లోకి పోతున్న షాడోని ఒకసారి ఎగా దిగా చూశారు వీధి చివర నిలబడిన వ్యాన్ లోని పోలీ సులు.

చూసిన వెంటనే కలిగింది కాబోలు ఎలర్జీ. తలల్ని అత్యవసరంగా పక్కకు తిప్పుకున్నారు.

చకచకా అడుగులు వేశాడు షాడో. అరగంట తరువాత టూ టవున్లో వుండే ఏకైక సినిమా థియేటర్‌ని చేరుకున్నాడు.

***

'వెళ్ళండి... ఇళ్ళకు వెళ్ళిపోండి.. తిరిగి నేను ఫోన్‌చేసి చెప్పేదాకా ఎవరూ ఈ చుట్టుపట్ల కనిపించకండి' అని ఆర్డర్స్ ఇచ్చి తన దగ్గిర పనిచేసే వారినం దర్నీ ఇళ్ళకు పంపేశాడు దావూద్ మియా.



## జరిగిన కథ

థగ్గుల కాలంనాటి తరహా హత్యలు రిపీట్ కావడాన్ని కనిపెట్టేందుకు బోర్డర్స్ దాటి వెళ్ళాడు షాడో. అక్కడ యాసుకీ తారసపడిందతనికి. మిలటరీ వాళ్ళని తప్పించుకుని ముల్తాన్ సిటీకి వెళ్ళే ప్రయత్నంలో ముళ్ళపొదల్లో ఉన్న బాలుడ్ని రక్షిస్తాడు షాడో. బాలుడితో పాటు యాసుకీని కూడా ఆసుపత్రికి పంపిస్తాడు. గంగారాం షాడోకి పాత జతగాడు. గంగారాం ఆదేశంతో షాడోకి సహాయం చేసేందుకు దావూద్‌మియా సంసిద్ధమయ్యాడు.

నెత్తీనోరూ కొట్టుకుని ఏడ్చినా ఒకరోజు కాదుగదా... ఒక రెండు గంటలు కూడా అవతలికి పోయేందుకు పర్మిషన్ ఇవ్వని అతను ఆ రోజు ఏకంగా ఇళ్లకు వెళ్లిపొమ్మని చెప్పటం ఆశ్చర్యాన్ని కలిగించింది ఆ పని వాళ్ళందరికీ.

'ఫరవాలేదు సాబ్... ఇళ్లదగ్గర మాకెవరికీ పనులు లేవు.. రోడ్డుమీద కూర్చోమంటే కూర్చుంటాం... మీకు అడ్డం రాము' ధైర్యం చేసి చెప్పబోయి, దావూద్‌మియా గుడ్లు ఉరిమేసరికి, ఠక్కున నోటిని అదుముకున్నాడు వారిలో ఒకతను. తలవంచుకుని బయటికి వెళ్లిపోయాడు.

సినిమా థియేటర్లోని పనివాళ్ళని కూడా పంపించేద్దామని అనుకున్నాడు దావూద్‌మియా. కాని లోపల అంతకుముందు రోజే వచ్చిన సినిమా ఆడుతోంది. కిక్కిరిసి పోయి వుంది హాలు.. తేడా ఏదైనా వస్తే టాపులు లేపేయటం జరుగుతుంది. ఎందుకు అంత రిస్కు?

'ఆట ఆయిపోగానే తలుపులు మూసి వెళ్ళిపొండి... నా కోసం చూడద్దు. నన్ను కలవటానికి ప్రయత్నించవద్దు..' అని హాలు మేనేజర్‌కి స్ట్రిక్ట్ వార్నింగ్ ఇచ్చి తన ఇంట్లోకి వచ్చాడు అతను.

భార్యాపిల్లల్ని పై అంతస్థులోకి పంపి తలుపులు బిగించాడు. ఖరీదయిన రమ్‌బాటిల్‌ని తీసి టీపాయ్ మీద పెట్టాడు... పనామా సిగరెట్స్ అంటే మహాఇష్టం షాడోసాబ్‌కి. కాని ఆ బ్రాండ్ లేదు తనదగ్గిర... రెండు క్షణాలు ఆలోచించి తను కాల్చే సిగరెట్ పాకెట్లనీ రమ్‌బాటిల్ దగ్గిర పెట్టాడు. ముఖం మీదికి పడుతున్న జుట్టును సరిచేసుకుంటూ ముఖద్వారం దగ్గరికిపోయి నిలబడ్డాడు.

'సహాయం కావాలని అడిగిన వాడిని నేను. నేనే వచ్చి నిన్ను కలుసుకుంటాను. నా కోసం ఎదురుచూపులు మొదలు పెట్టటం కొంచెం ఎక్స్‌ట్రాగా లేదూ?' వినవచ్చింది వెంటనే ఆ కంఠం, ఇంటి ముందున్న గేటు పక్కనుంచి.

ముక్కులు మూసుకుని దూరంగా పారిపోవాలన్నంత ఎలర్జీని కలిగిస్తూ ఎదుటికి వచ్చింది ఒక అవతారం.

ఎగిరి ముందుకు దూకి పాదాలు పట్టుకున్నంత పని చేశాడు దావూద్ మియా. 'నేను ధన్యుడిని అయిపోయాను. నా జన్మ ధన్యమైపోయింది. ఎవరి కంటికీ కనిపించని షాడోసాబ్ నా ఎదుటికి వచ్చాడు. అదృష్టవంతుల్లో మహా అదృష్టవంతుడిని నేను' గద్గదంగా అంటూ చేయి పట్టుకుని లోపలికి లాగి, తలుపుల్ని గట్టిగా బంధించాడు.

టీపాయ్ మీది సిగరెట్ పాకెట్స్‌ని, రమ్‌బాటిల్‌ని చూసేసరికి మహా ఇదైపోయింది షాడో మనసు.

'అవన్నీ తర్వాత... ముందు నా వేషం సంగతి చూడు'. అంతరాత్మ కరకుగా హెచ్చరించడంతో దావూద్ మియా వంక సాభిప్రాయంగా చూశాడు.

'ఇటు రండిసాబ్.. ఇటు' అంటూ ఆ గదిలోనే ఒక పక్కగా వున్న బాత్ రూమ్ దగ్గరికి తీసుకుపోయాడు దావూద్ మియా.

'మీరు మీ పని కానిచ్చుకుంటూ వుండండి'' అని చెప్పి, తను ఇంటి బయటికి పరిగెత్తాడు.

చినిగిపోవటానికి సిద్ధంగా వున్న దుస్తుల్ని వదిలేసి, వంటి మీది మురికిని పూర్తిగా వదిలించుకున్నాడు షాడో... తడి టవల్‌ని చుట్టుకుని అతను బయటికి వచ్చే సమయానికి, ఖరీదుచేసి తీసుకువచ్చిన రెడీమేడ్ డ్రస్‌తో రెడీగా వున్నాడు దావూద్ మియా.

డ్రెసప్ అయ్యాడు షాడో. టీపాయ్ మీది రమ్‌బాటిల్‌ని ఎత్తి రెండు గుటకలు పుచ్చుకున్నాడు.

'కబాబులున్నాయి... వేడివేడిగా బిర్యానీ వుంది..' అంటూ మొదలు పెట్టిన దావూద్ మియాని మొదట్లోనే ఆపేశాడు.

'అవేమీ వద్దు గాని, నాతో పాటు తిరుగుతున్న ఒక అమ్మాయిని వెంటనే బోర్డర్స్ దాటించి గంగానగర్‌లో వదిలిపెట్టాలి. వీలౌతుందా?' సూటిగా అడిగాడు షాడో.

రెండు క్షణాలు కూడా ఆలస్యం చేయలేదు దావూద్ మియా. 'కష్టం సాబ్.. కష్టం ఒక్కటే కాదు... అసలు వీలుపడనేపడదు. సీళ్ళు వేసేశారు బోర్డర్‌కి... మీరు ఇవతలికి వచ్చినట్టు అందరికీ తెలిసిపోయింది. తెగించి అడుగు వేస్తే ప్రాణాలు పోగొట్టుకోవడమే' అని చెప్పాడు.

తను వచ్చిన పనేమిటో తను చూసుకోకుండా ఆ పిల్లను కాపాడటానికి అవసరమైన రిస్కు తీసుకోవడం, అంతటితో ఆగకుండా ఆమెను బోర్డర్స్ దాటిస్తానని వాగ్దానం చెయ్యటం - తలనొప్పి వచ్చిన ఫీలింగ్ కలిగింది షాడోకి.

'ఓ..కే... ఆ పని నీ వల్లకాదు. మరేం ఫరవాలేదు. మరి వంటరి ప్రదేశాల్లో జరుగుతున్న హత్యల గురించి ఏం తెలుసు?' రమ్‌ని సిప్ చేస్తూ అడిగాడు.

'తెలిసింది ఒక్కటేసాబ్... వంటరి ప్రదేశాల్లోకి పోతే ప్రాణాలు పోయినట్టే... చావుల రుచి మరిగిన సైకోలు ఎవరో తెగ రెచ్చిపోతున్నారు'

'మరి మీ పోలీసులు ఏం చేస్తున్నట్టు?'

'కాపలాలు కాస్తున్నారు సాబ్... వాళ్ళు కాపలాలు కాసినంతసేపు ఏమీ జరగటం లేదు.. ఇవతలికి వచ్చిన వెంటనే ఏదో ఒకటి జరిగిపోతోంది. భయంగా వుంది సాబ్... ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఒకటే బెంగగా వుంది'.

'సరే.. నీకు ముస్తాఫా హాస్పిటల్‌లో తెలిసినవాళ్ళు ఎవరైనా వున్నారా?' సడన్‌గా రూట్ మార్చి వేరే ప్రశ్న అడిగాడు షాడో.

అంతవరకూ అతని మొఖంలోకి ఆరాధనా పూర్వకంగా చూస్తూ, చకచకా సమాధానాలు చెపుతున్న దావూద్ మియా వదనం ఒక్కసారిగా ఎర్రబడి పోయింది సిగ్గు వేసినట్టు.

'ఎందుకు? ఎందుకు సిగ్గు?' ఆశ్చర్యంగా అడిగాడు షాడో.

'ఏం లేదుసాబ్... తెలుసా అని అడిగారు కదా... అందుకు' చెప్పాడు అతను.

సిగ్గు పడాల్సినంత విశేషం తన ప్రశ్నలో ఏముందో షాడోకి అర్థం కాలేదు. అసలు విషయం బయట పెట్టేస్తే సరయిన సమాధానం వస్తుందని అనుకుంటూ వుండగానే 'అది మనదే సాబ్... ఆ మధ్య గంగారాం సాబ్ కొంత డబ్బు పంపించి మంచి వ్యాపారంలో పెట్టుబడి పెట్టమన్నాడు. ఏది మంచిదో తెలియక, నేను తల బరుక్కుంటుంటే తనే చెప్పాడు దవాఖానాని ఓపెన్ చెయ్యమని. ఇవ్వాళ రేపు ఆ వ్యాపారాన్ని మించిన వ్యాపారం ఇంకోటి ఏమీ లేదని అన్నాడు' చెప్పాడు దావూద్‌మియా.

వైద్యం పేరుతో యాసుకీ దగ్గిర వున్న డబ్బునంతా ఆ హాస్పిటల్ వాళ్ళు వసూలు చేసేస్తారని తెలిసిపోయింది షాడోకి.

'నేను వెంటనే వెళ్తాను. నువ్వు వాళ్ళకి ఫోన్ చెయ్యి. నాతో రావాల్సిన అవసరం లేదు' అంటూ సోఫాలోంచి లేచాడు.

క్షణం కూడా ఆలస్యం చేయలేదు దావూద్ మియా. తన జేబులోనే వున్న ఫోన్‌ని చేతుల్లోకి తీసుకున్నాడు.

ఒకవంతు మాత్రమే ఖాళీ అయిన రమ్ బాటిల్‌ని టీపాయ్ మీదనే వదిలి, సిగరెట్ పాకెట్‌ని మాత్రం తీసుకుంటూ వీధిలోకి వచ్చాడు షాడో.

అవతారం మారి పోయినందువల్ల, ధైర్యంగా పిలిచాడు ఒక ఆటోని. ముస్తఫా హాస్పిటల్ దగ్గరికి పోనీయమని చెప్పి, సీట్లో వెనక్కి వాలి కూర్చున్నాడు.

పది నిముషాలు మాత్రమే ప్రయాణం చేసింది ఆటో. పదకొండో నిముషంలో రోడ్డు పక్కకు పోయి ఆగింది.

'ఏమయింది?' విసుగ్గా అడిగాడు షాడో.

'రోడ్డు బ్లాకయింది సాబ్... ట్రాఫిక్‌జామ్ అయింది' అంటూ ఇంజన్‌ని ఆపి కిందికి దిగాడు డ్రయివర్.

దేశం కాని దేశంలో కూడా ట్రాఫిక్‌జామ్‌లు ఏమిటో ననుకుంటూ తల బయటికి పెట్టాడు షాడో.

తన ముందు ఆగిపోయిన వెహికల్స్ దగ్గరికివెళ్ళి, ఎంత స్పీడ్‌గా వెళ్ళాడో అంతగా రెట్టింపు వేగంతో తిరిగి వచ్చాడు ఆటో డ్రయివర్.

'ముస్తాఫా హాస్పిటల్ దగ్గిర ఏదోబాంబు పేలిందట సాబ్... దవాఖానాలో సగం నాశనం అయిపోయిందట.. అందుకే ఈ జామ్' అంటూ రిపోర్టు చేశాడు.

చెంపమీద ఎవరో లాగిపెట్టి కొట్టిన సెన్సేషన్ కలిగింది షాడోకి. డ్రయివర్ మీదికి ఒక కరెన్సీ నోటును విసిరి ఫుట్‌పాత్ మీదికి పరిగెత్తాడు.

***

ముక్కలు ముక్కలై పెద్ద రాళ్ళగుట్ట మాదిరిగా తయారయింది ముస్తాఫా హాస్పిటల్ ముందు భాగం.

'దేవుడు ఈరోజు ఈ దవాఖానా వంక దయతో చూశాడు... ఎమర్జెన్సీ పేషెంట్స్ మాత్రమే కనిపించే గది పేలిపోయింది. మిగిలిన భాగం అంతా క్షేమంగానే వున్నది' హాస్పిటల్ ముందు గుంపుగా నిలబడి వున్న పౌరుల్లో ఒకతను చెప్పాడు షాడోకి.

మంటలు చెలరేగకుండా ముందు జాగ్రత్త కోసం వచ్చిన ఫైరింజన్లను ఒక పక్క ఆపి, చెల్లా చెదురుగా పడి వున్న రాళ్ళను తొలగిస్తున్నారు వాటి సిబ్బంది.

'ఎంతోమంది లేరట భాయి... ఇందాక ఒక రెండు గంటల క్రితం ఒక చిన్నపిల్లాడిని తీసుకు వచ్చారుట... అతనితో పాటు ఒక అమ్మాయి వచ్చిందట. వాళ్ళిద్దరే.. వాళ్ళకోసమే వెతుకుతున్నాం' చెప్పాడు మరో పౌరుడు.

అర్జంటుగా ఏదైనా గోడను వెతుక్కుని దాన్ని ఆసరగా చేసుకోకపోతే కళ్ళు గిర్రున తిరిగి కింద పడిపోవడం జరగుతుందేమోనన్న అనుమానం షాడోకి కలిగింది.

తను తీసుకువచ్చిన బాలుడు, తన సమాయాన్ని అర్థించి గుడ్డిగా అనుసరించి వచ్చిన యాసుకీ - ఆ రాళ్ళ గుట్టల్లో -

ఆపైన ఆలోచించటానికి మనస్కరించలేదు. తల విదిలించి గుంపులో నుంచి ఇవతలికి వచ్చేశాడు. హాస్పటల్‌కి ఎదురుగా ఇవతలి పక్కనే వున్న ఒక ఇంటి ముందుకు పోయి నిలబడుతుండగా - అతని చెవులకు చేరింది పిలుపు.

## కోరిక తీరిందట!

ఎంత బాలీవుడ్ నటి అయినా కంగనా కూడా సాదా సీదా మనిషే కదా! అందరికీ వుండే చిన్న



చిన్న కోరికలే ఆమెకీ వున్నాయి. ఇంతకీ ఆ చిన్న కోరికేమంటే...ఈఫిల్ టవర్ కింద భేల్‌పూరీ తినాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నదట! మొన్నీమధ్య ఈఫిల్ టవర్ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతుండడంతో నిర్మాతను అడిగి ఆ కోరిక తీర్చేసుకుందట! కాకపోతే ఆ నిర్మాతకే తడిసిమోపుడయిందని సమాచారం!

'ఇక్కడే వున్నాం ... ఇటుగా వచ్చేయ్... ఇటు ఇటు...'

ఝల్లుమన్నది షాడో శరీరం... గబుక్కున తలతిప్పి అటుకేసి చూశాడు. ఏ ఇంటి ముందు అతను నిలబడి ఉన్నాడో, ఆ ఇంటికి రెండో పక్కనే వున్న చిన్న ఖాళీ స్థలంలో నిలబడి వుంది యాసుకీ... ఎత్తుగా అరుగు మాదిరిగా వున్న మట్టి గుట్ట మీద పడుకుని వున్నాడు బాలుడు.

***

'నువ్వు అటు వెళ్ళగానే ఇటు వీళ్ళు పదివేలు అడిగారు. కాటన్‌తో మొఖం తుడిచి ఒక సెలైన్‌పెట్టి, మందుల ఖర్చుల కింద ఇంకో నాలుగు వేలు ఇవ్వమన్నారు..' దగ్గరికి వచ్చిన షాడో చెయ్యి పట్టుకుంటూ చెప్పింది యాసుకీ.

'మరి నువ్వు ఇక్కడ?' అడిగాడు షాడో.

'మండిపోయింది నాకు. ఒక్క దమ్మిడీ కూడా ఇవ్వనని అరిచి, వాళ్ళందరూ లోపలికి పోగానే ఇతన్ని తీసుకుని ఇక్కడికి వచ్చేశాను. అంతే... బాంబుపేలింది' తను బయటికి వచ్చేయటం మంచిదైందన్న సంతోషంతో గబగబా చెప్పిందామె.

ముఖం మీదికి పడుతున్న జుట్టును చేతివేళ్లతో వెనక్కి దువ్వుకుంటూ హాస్పిటల్ కేసి చూశాడు షాడో.

తన వాళ్ళు ప్రమాదం నించి తప్పించుకోవడం సంతోషించదగ్గదే అయినా, ఆ బాంబు పేలటం మాత్రం అనుమానించాల్సిన అంశమే!

ఎవరికోసం పేలిందది? బాలుడి కోసమా? అతనితో పాటుగా వుండాల్సిన తన కోసమా?? ఎవరి కోసం??

'ఏంటీ ఆలోచిస్తున్నావ్? ఇప్పుడు ఏంచేద్దాం మనం?' ఉన్నట్లుండి యాసుకీ ప్రశ్నించడంతో తన ఆలోచనల నించి బయటపడ్డాడు షాడో.

'ఇతని పరిస్థితి ఏమిటి?' బాలుడిని చూపిస్తూ అడిగాడు.

'బాగానే వుంది. ప్రమాదం నించి బయటపడినట్టే' అతని చేతికి పెట్టిన సెలైన్ బాటిల్‌తో సహా బయటికి తీసుకు వచ్చేసింది కాబోలు – పక్కనే వున్న గోడమీద పెట్టిన సెలైన్ బాటిల్‌ని సరిచేస్తూ చెప్పింది యాసుకీ.

'రెండు మూడు రోజులు విశాంత్రి తీసుకుంటే నయమై పోతుంది..' అని కూడా అన్నది.

అప్పటికప్పుడు ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చేశాడు షాడో. 'ఇతన్ని మనం వాళ్ళ ఊరికి పంపించేస్తే ఎలా వుంటుంది?' అని అడిగాడు.

'దారి మనకి తెలియదు. ఎలా?' ఎదురు ప్రశ్న వేసింది యాసుకీ.

కనులు మూసుకుని వున్న బాలుడి పక్కన మోకరించి కూర్చున్నాడు షాడో.

'అనుకోని విధంగా కొత్త ఇబ్బంది ఒకటి వచ్చింది... మీతో పాటు నేను తిరిగితే మీ ప్రాణాలకు ప్రమాదం ఏర్పడవచ్చు... నిన్ను మీ ఇంటికి చేర్చాలని అనుకుంటున్నా... మీ గ్రామానికి దారి–' అంటూ మొదలు పెట్టాడు మృదుస్వరంతో.

మాటలు పూర్తి కాకముందే అటూ ఇటూ కదిలి కళ్ళు తెరిచాడు బాలుడు. 'ఎలా వుంది? తేలికగానే వున్నదా?' గబుక్కున ముందుకు వంగుతూ అడిగింది యాసుకీ.

చిన్న నువ్వు కనపడీ కనపడనట్లు అతని పెదవుల మీద మెరిసింది. 'మా ఊరికి ఒక బస్సు ఎనిమిది గంటలకు వుంది. అందులో కూర్చోబెడితే వెళ్ళిపోతాను' అస్పష్టంగా అన్నాడతను.

తనకు యాసుకీ ఇచ్చిన కరెన్సీ నోట్లన్నిటినీ తీసి అతని చొక్కా జేబులో పెట్టాడు షాడో.

'నీకు పూర్తిగా నయమైన తర్వాత మీ అమ్మతో ఇక్కడ టూ టవున్లో వుండే దావూద్‌మియా దగ్గరికి


## నవ్య వీక్లీ-విశ్వపతి సంయుక్త నిర్వహణలో

# సింగిల్ పేజీ కథలు కార్టూన్ల పోటీ

## సింగిల్ పేజీ కథకు రూ. 1,000 చొప్పున 10 కథలకూ రూ. 10,000 నగదు బహుమతి

## కార్టూన్‌కు రూ. 500 చొప్పున 12 కార్టూన్లకూ రూ. 6,000 నగదు బహుమతి

### సింగిల్ పేజీ కథ నిబంధనలు

- కథ తెలుగు వారి జీవితాన్ని ప్రతిబింబించాలి.
- కథ 500 పదాలకు మించకుండా కాగితానికి ఒకవైపునే రాసి పంపాలి. దస్తూరి చక్కగా అర్థమయ్యేలా ఉండాలి. డి.టి.పి. చేసి పంపితే మరీ మంచిది.
- హామీ పత్రం విధిగా జత చేయాలి. కవరు మీద 'నవ్య వీక్లీ సింగిల్ పేజీ కథల పోటీకి' అని స్పష్టంగా పేర్కొనాలి.
- బహుమతి పొందిన కథలు 'నవ్య' వీక్లీలో ప్రచురితమవుతాయి.
- పోటీ గడువు తేదీని పొడిగించేందుకు కానీ, అర్హమైన రచనలు రాకపోతే బహుమతుల్లో మార్పులు చేసేందుకు కానీ 'నవ్య వీక్లీ' యాజమాన్యానికి సర్వహక్కులూ ఉన్నాయి.
- కథల ఎంపిక విషయంలో తుది నిర్ణయం నవ్య సంపాదక వర్గానిదే! ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు కాని, వాద ప్రతివాదాలకు కాని తావు లేదు. ప్రచురణకు అనర్హమైన కథలను తిప్పి పంపడం సాధ్యం కాదు.

### సింగిల్ పేజీ కథలు, కార్టూన్లు పంపవలసిన చిరునామా

నవ్య వీక్లీ
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్
ప్లాట్ నెం. 76, రోడ్ నెం 70
అశ్వనీ లే అవుట్, హుడా హైట్స్
జూబ్లీ హిల్స్
హైదరాబాద్–500033

### కార్టూన్ల నిబంధనలు

- కార్టూన్ 26x15 సెం.మీ. సైజుకి మించకూడదు. సరికొత్తవై ఉండాలి. పాత కార్టూన్లను 'కాపీ' కొట్టి పంపరాదని మనవి.
- ఒక కార్టూనిస్ట్ ఎన్ని కార్టూన్లనైనా పంపించవచ్చు.
- కార్టూన్‌ను మల్టీ కలర్స్‌లో మాత్రమే గీసి పంపించాలి. బ్లాక్ & వైట్ కార్టూన్లు పోటీకి అనర్హం.
- కార్టూన్ల వెనక మీ పేరూ, అడ్రసూ రాసి, కవరు మీద 'నవ్య వీక్లీ కార్టూన్ల పోటీకి' అని స్పష్టంగా పేర్కొనాలి.
- పోటీ గడువు తేదీని పొడిగించేందుకు కానీ, అర్హమైన కార్టూన్లు రాకపోతే బహుమతుల్లో మార్పులు చేసేందుకు కానీ 'నవ్య వీక్లీ' యాజమాన్యానికి సర్వహ క్కులూ ఉన్నాయి.
- కార్టూన్ల ఎంపిక విషయంలో తుది నిర్ణయం నవ్య సంపాదక వర్గానిదే! ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు కాని, వాద ప్రతివాదాలకు కాని తావు లేదు. ప్రచురణకు అనర్హమైన కార్టూన్లను తిప్పి పంపడం సాధ్యం కాదు.

## సింగిల్ పేజీ కథలు, కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేది

# 13 అక్టోబర్ 2012

వెళ్ళు. నేను చెప్పానని చెప్పి, ఏదైనా పని చూపించమని అడుగు. చూపిస్తాడు. సరేనా?' అన్నాడు.

ఖాళీ అయిపోయింది కాబోలు, అతని చేతికి వున్న సెలైన్ బాటిల్‌ని తీసి అవతల పడేసింది యాసుకీ.

'ఏదైనా ఆటో చూడు... తీసుకుపోదాం..' షాడోకి చెప్పింది.

'వాళ్ళు వట్టి బద్మాష్‌గాళ్ళ మాదిరి వున్నారు... మీరు జాగ్రత్తగా వుండక పోతే ఇంకోసారి మీ మీదకి వచ్చేస్తారు' ఉన్నట్లుండి అన్నాడు బాలుడు షాడోతో.

రోడ్డుమీదికి పోయి ఆటోరిక్షా ఏదైనా దొరుకుతుందేమో చూడాలని అనుకుంటున్నాడు షాడో. ఆ మాటల్ని వినేసరికి, ఆ ఆలోచనని వదిలేసి, మళ్ళీ అతని పక్కన కూర్చున్నాడు.

'బీడీల కోసం పొదలోకి పోయి ఇరుక్కున్నాను. బచావ్ బచావ్ అని కేకలు పెడుతుండగా వచ్చారు ఆ దుష్మన్లు. నన్ను చూసి నవ్వారు. నేను వాళ్ళకి బాగా ఉపయోగపడతానని కూడా అన్నారు..' బారెన్ ఏరియాలో జరిగింది గుర్తు చేసుకుంటూ చెప్పాడు బాలుడు.

'వాళ్ళు ఎవరో నీకు తెలుసా?' అడిగాడు షాడో.

'తెలియదుగాని, ఇక్కడ వున్న వింజరాకోటలో ఏదో ములాఖాత్ వుందట.. ఇవ్వాళరాత్రికి అందరూ అక్కడికి వెళ్ళాలిట... వాళ్ళు మాట్లాడుకోవటం నాకు వినిపించింది' అన్నాడు బాలుడు.

పాంటు జేబులోంచి సిగరెట్ పాకెట్‌ని తీసి సిగరెట్ వెలిగించుకుంటూ సాలోచనగా తల ఊపాడు షాడో.

ముల్తాన్‌సిటీకి ఉత్తర భాగంలో రెండు చిన్నచిన్న కొండగుట్టల మీద వుంటుంది వింజరాకోట... ఎప్పుడో చాలాకాలం క్రితం వరకూ అత్యంత వైభవంతో వెలిగిపోయింది అది. ఇప్పుడు మాత్రం పాడుబడి నాశనమైపోయింది. పాముల పుట్టలూ, పిచ్చిచెట్లూ తప్ప మరేమీ కనిపించని ప్రదేశంగా మారిపోయింది.

వింజరాకోటను గురించి తనకు కూడా తెలిసినట్టు, 'ఆ ముదనష్టపు ప్రదేశంలోకి పగటి సమయంలో వెళ్ళటమే ప్రమాదం. చీకటిపడిన తర్వాత అయితే అస్సలు చెప్పటానికే వీలుండదు' కామెంట్ చేసింది యాసుకీ.

'నా పని చాలాతేలిక అయిపోతుంది బేబీ... కావల్సినన్ని పాముల్ని తేలికగా పట్టేసుకోవచ్చు. ఈ బుడతడి మూలకంగా నా పని నాశనమై పోయిందని అనుకున్నాను.. అది నిజం కాదు. వాడి మూలంగా ఆ కోటని గురించి తెలిసింది' అంటూ బాలుడి బుగ్గల్ని ఆప్యాయంగా నిమిరాడు షాడో.

'నువ్వు ఇంకా నీ పాముల్ని గురించి మరిచిపోలేదా?' నొసలు ముడివేసి అసహ్యంగా చూస్తూ అడిగింది యాసుకీ.

'నువ్వు ఇచ్చిన డబ్బులతో కొత్త పాంటు షర్టు కొనుక్కున్నంత మాత్రాన నా కులవృత్తిని వదిలేస్తానని ఎలా అనుకున్నావ్? అసలు మనం ఇటుకేసి వచ్చింది దేనికి?' అని అడుగుతూ రోడ్డుమీదికి పోయాడు షాడో. దూరంలో వున్న ఆటోని సైగ చేసి పిలిచాడు.

'ఇతన్ని తీసుకుపోయి బస్ ఎక్కించు... బస్‌స్టేషన్ దగ్గిరే పెద్ద హోటల్ ఒకటి వుంది. నేను తిరిగి వచ్చేంత వరకు అందులో గడుపు. గది తీసుకో... హాయిగా నిద్రపో... తెల్లారేసరికి నీ ఎదుట వుంటాను' అంటూ యాసుకీని ఆటోలో కూర్చోబెట్టి, బాలుడిని కూడా ఎక్కించాడు.

'పాములు తేళ్ళంటూ నువ్వు నీ దారిని నువ్వు పోబోకు. త్వరగా వచ్చేయ్' అని హెచ్చరించింది యాసుకీ. తల ఊపి, లెఫ్ట్ రైట్ మొదలు పెట్టాడు షాడో. చీకట్లు దట్టం అయ్యే సమయానికి వింజరాకోట దగ్గిరికి పోయాడు.

***

సిగరెట్ వెలుగు బయటికి కనిపించకుండా చేతుల్లో దాచిపెట్టి పొగను ఆస్వాదిస్తున్న షాడో కంటికి కనిపించింది ఒక కదలిక.

చిమ్మచీకటి... కన్ను పొడుచుకున్నా ఏమీ కనిపించనంత కటిక చీకటి. దెయ్యాలమాదిరి తలలు ఊపుతున్న చెట్లపొదలు... విరిగిపోయిన బురుజులతో కూలిపోయిన గోడలతో భూతాల నిలయంగా వున్న పాత కాలపు కోట..

ఎత్తుగా వున్న ఒక రాతి గుట్ట చాటునుంచి వచ్చింది ఆ కదలిక... సరిగ్గా రెండు నిముషాల తరువాత ఎత్తయిన ఆకారం. ఒకటి కాదు రెండు...

'ఎవరు నువ్వు? ఏం చేస్తున్నావ్ ఇక్కడ?' ఖంగుమంటున్న కంఠంతో ఒక ప్రశ్న.

సగం వరకూ కాలిపోయిన సిగరెట్‌ని కిందపడేసి కాలి మడమతో నలుపుతూ చిరునవ్వు నవ్వాడు షాడో.

'మొండి బండోడిని కాబట్టి తట్టుకుని నిలబడి వున్నాను గానీ, ఇంకోడిని అయివుంటే మిమ్మల్ని దయ్యాలుగా భ్రమించి తారెత్తిపోయేవాడిని..' నవ్వుతూనే అన్నాడు.

'అడిగిన దానికి సమాధానం చెప్పు.. వెర్రి మాటలు మాట్లాడకు' కోపంగా హెచ్చరించింది ఒక ఆకారం.

నీలం రంగు అంగీ మాదిరి డ్రస్సు. తల మీద నలుపు రంగు తలపాగా.. చేతిలో మూరెడు పొడుగుండే కర్ర ముక్కలు... వేగంగా కొట్టుకోవడం మొదలు పెట్టిన గుండెల్ని చిక్కబట్టుకున్నాడు షాడో.

'పాములోడిని నేను. పాముల కోసం వచ్చాను. వాటి చర్మాలను వలిచి అమ్ముకోవడం నా వృత్తి' తడుముకోకుండా చెప్పేశాడు.

'నీతోపాటు ఇంకెవరైనా వచ్చారా?' అడిగింది రెండో ఆకారం.

తల అడ్డం తిప్పాడు షాడో... అంతే! ఎటువంటి హెచ్చరిక లేకుండా ఎగిరి అతని మీదికి దుమికాయి అవి.

చేతుల్ని విరిచి పట్టుకున్నది ఒకటి. తన తలపాగాను తీసి మెడచుట్టూ చుట్టింది రెండవది.

'లాగు.. గట్టిగాలాగు.. ఒక్క శబ్దం కూడా బయటికి రాకూడదు' ఆత్రుతగా హెచ్చరించింది మొదటి ఆకారం.

తలపాగా అంచుల్ని మరింత గట్టిగా పట్టుకుని ఝుమ్మని హూంకరిస్తూ బిగలాగింది రెండవ ఆకారం.

ఊపిరి అందక గిలగిలా కొట్టుకుంటారు ఆ పరిస్థితిలో చిక్కుబడిన వారు.. కళ్ళు తేలవేస్తారు.. నాలుక బయటికి వచ్చేస్తుంది.

నాలుగు నిముషాలకు పైగానే ఊపిరి బిగపట్టే అలవాటు షాడోకి వున్నది. గొంతు బిగుసుకుపోతున్నా కూడా వాళ్ళు ఎదురు చూసే కళలు ఒక్కటి కూడా కనిపించలేదు అతనిలో.

'ఇదేమిటి? వీడు శబ్దం ఏమీ చేయటం లేదేమిటి.' ఆశ్చర్యంగా అన్నది మొదటి ఆకారం.

చిన్నగా తల విదిలిస్తూ సన్నపాటి శబ్దం చేశాడు షాడో. నాలుకని బయట పెట్టాడు. కళ్ళను విశాలంగా తెరిచి, నెమ్మదిగా క్రిందికి జారడం మొదలు పెట్టాడు.

'అయిపోయాడు.. వాడి పని అయిపోయింది. కాళికా మాతకీ జయ్' సంతోషంగా అరిచాడు మొదటి మనిషి.

కిందికి జారుతున్న షాడో సడన్‌గా జారటాన్ని ఆపి, అతివేగంగా పైకి లేచాడు. అదిరిపడి దూరంగా జరిగాడు అతని చేతుల్ని విరిచి పట్టుకున్న ఆ మనిషి.

విడివడిన చేతుల్ని గట్టిగా విదిలించి, కంటికి కనిపించనంత వేగంతో కొట్టాడు షాడో తలపాగాని తన మెడ చుట్టూ బిగించిన మనిషి గుండెల మీద.

కీచుగా అరవబోయాడు ఆ మనిషి. అరుపు బయటికి రాకముందే వెల్లకిలా వెనక్కి పడిపోయి, కళ్ళు తేల వేశాడు.

'శత్రువు.. శత్రువు మన మధ్యకి వచ్చాడు. శత్రువు' అని అరుస్తూ దూరంగా పరిగెత్తటానికి ప్రయత్నం చేశాడు మొదటి మనిషి.

ఎగిరి దూకాడు షాడో అతని వెన్నుమీదికి. ఒకే ఒక దెబ్బతో ముందుకు నెట్టి మెడ మీద పాదంతో బలంగా అదిమాడు.

గిలగిలా రెండుసార్లు కాళ్ళూ చేతులూ కొట్టుకున్నాడు ఆ మనిషి. ఆ తరువాత తను కూడా తెలివి తప్పిపడిపోయాడు.

కొండరాళ్ళ మధ్య నుంచి వాళ్ళు ఇవతలికి వచ్చిన యాభై రెండు సెకన్లలో పూర్తి అయిపోయింది అంతా.

మొదటి వ్యక్తి తలపాగాని చింపి, వాళ్ళమాదిరిగా చేసి, అతని కరచరణాలను, అతని సహచరుడి కాళ్ళూ చేతుల్నీ కదలకుండా బంధించాడు షాడో. అరిచి గోల చేయకుండా కొన్ని గుడ్డముక్కల్ని నోటిలో కుక్కి, ఇద్దర్నీ దగ్గిర్లో వున్న కొండరాళ్ళ మధ్యకి దొర్లించాడు.

రెండో మనిషి తన మెడకుచుట్టిన తలపాగాని తీసి, తాను తలకు చుట్టుకుని, కిందపడిన కర్రముక్కల్లో ఒకదాన్ని కత్తిలాగా పట్టుకుని ముందుకు అడుగు వేశాడు.

***

పడిపోయిన కోట గోడల వెనుక షాడోకి కనిపించింది ఒక పెద్ద మీటింగ్ హాల్ వంటి శిధిల భవనం.

సుశిక్షితులైన సైనికుల మాదిరి ఆ భవనంలో కూర్చుని ఉన్నారు. దగ్గిర దగ్గిరగా పాతికమందికి పైగానే వున్న దృఢకాయులు.

అందరికీ తల పాగాలున్నాయి. అందరూ తలపాగా అంచులతో తమ మొఖాల్ని మరుగు పరచుకుని వున్నారు.

ఎంతగానో సంతోషించాడు షాడో. ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా తను కూడా తన ముఖాన్ని తలపాగా అంచువెనుక దాచి పెట్టుకుని, ఆ భవనంలోకి పోయాడు.

'మన ఆశయం సిద్ధించే రోజు చాలా దగ్గిరికి వచ్చేసింది... రెండు మూడు రోజుల్లో ఫకీర్‌బాబా జాన్‌పుటీ గ్రామంలోకి రాబోతున్నాడు. ఆయన అక్కడ వుండగానే మన పని పూర్తి అయిపోతుంది. ఈ లోపల ఎవరికీ అనుమానం రాకుండా ముల్తాన్ చుట్టుపట్ల మీమీ కార్యక్రమాల్ని వేగవంతం చేయండి... పోలీసుల దృష్టి అంతా మీరు చేస్తున్న పనుల మీదనే వుండాలి. ఫకీర్‌బాబాని గురించి ఎవరూ ఆలోచించకూడదు. అర్థం అయిందా?' వేదిక వంటి పెద్ద బండరాయి మీద నిలబడి అందర్నీ అడిగాడు. వారందరికీ నాయకుడి మాదిరిగా కనిపిస్తున్న ఇంకో నల్ల తలపాగా వ్యక్తి.

ధగ్గీల ఆచారాల్ని తిరిగి ప్రచారంలోకి తేవాలని అనుకుంటున్న దుర్మార్గాల ఆచూకీ అతి తేలికగా లభించిందని సంతోషిస్తున్న షాడో గుండెలు ఝల్లుమన్నాయి. ఫకీర్ బాబా ప్రసక్తిని వినేసరికి.

(ఇంకా వుంది)




### అనుమానం

భర్తకు తన నలుగురి కొడుకుల్లో ఆఖరి కొడుకు మీద అనుమానం. మిగతా ముగ్గురి కన్నా వాడు విభిన్నంగా వుండడమే దానికి కారణం. వాడు తన కొడుకు కాడేమో అని తెగ దిగులుపడేవాడు. ఆ దిగులుతోనే మంచం పట్టాడు. ఓ రోజు తన భార్యతో



"ఇదిగో...నేను చావబోతున్నాను. నిజంచెప్పు ఆఖరి వాడు నా కొడుకేనా?" చెప్పు అంటూ భార్యని అడిగాడు.

దానికి ఆ భార్య..."మీకెందుకొచ్చిందీ అనుమానం? వాడు కచ్చితంగా మీ కొడుకే" అని చెప్పింది. వెంటనే భర్త ప్రశాంతంగా చనిపోయాడు.

ఆ తరువాత భార్య హాయిగా ఊపిరి పీల్చుకుంది. "ఇంకా నయం ఆయన మిగతా ముగ్గురి కొడుకుల గురించి అడిగితే నేను చచ్చేదాన్ని" అని అనుకుంది.

## మధుబాబు

6

# హంటర్ షాడో





**ఒక మనిషి తనను తాను ఎలా ప్రేమించుకుంటాడో, ఎదుటి వారితోపాటు, సృష్టిలో వున్న ఇతర ప్రాణులన్నిటినీ అదేవిధంగా ప్రేమించాలని బోధిస్తాడు ఫకీర్‌బాబా. తూచ తప్పకుండా తను పాటిస్తాడు. అటువంటి మహానుభావుడి మీద ఈ థగ్గుల దృష్టి ఎందుకు పడింది?**

**పిడికిళ్ళు బిగించి అక్కడున్న వారందరి మీదా కలబడాలన్నంత కోపం వున్నట్లుండి వచ్చేసింది షాడోకి. కళ్ళు ఎరుపెక్కాయి. దవడలు బిగుసుకున్నాయి.**

**అంతలోనే అతని వెన్నుతట్టి హెచ్చరించింది వివేకం. తొందరపడితే లాభం కంటే నష్టమే అధికం. ఇప్పుడు ఇక్కడ తనకు కనిపిస్తున్న వాళ్ళు కాకుండా, ఇంకా ఎక్కడెక్కడ ఇంకెంతమంది వున్నారో తనకు తెలియదు.**

తమను ఎదిరించే ప్రయత్నం జరిగిందని తెలిసిన వెంటనే ముందు జాగ్రత్తలు చాలా తీసుకుంటారు వాళ్ళు. అనుకోనివిధంగా వాళ్ళను గమనించేందుకు లభించిన ఈ అవకాశం వంటిది తిరిగి ఇంకోటి మరో సారి తనకు లభించకపోవచ్చు.

ఎంతవేగంగా వచ్చిందో అంతే వేగంగా దిగజారి పోయింది షాడో కోపం. ముఖం మీద ప్రత్యక్షం అయిన స్వేదబిందువుల్ని తలపాగా అంచుకు అద్దుకుంటూ, చప్పుడు చేయకుండా ముందుకు జరిగాడు అతను. ఆఖరి వరుసలో వున్న థగ్గుల వెనుక కూర్చున్నాడు.

వేదికవంటి బండరాయి మీద నిలబడి వున్న వ్యక్తి తన ఉపన్యాసాన్ని కంటిన్యూ చేస్తాడని అనుకున్న అతని ఊహ మాత్రం దారుణంగా తప్పిపోయింది.

'జయ్ బోలో కాళికా మాతాకీ' బిగ్గరిగా అరిచాడు అతను.

గ్రామదేవతల జాతర్లలో గుగ్గిలపు పొగను వాసన చూసిన వారందరికీ పూనకాలు వచ్చేసినట్టు ఊగి పోయారు బండ ఎదుట వున్న థగ్గులందరూ.

పెద్దగా చప్పట్లు కొడుతూ కాళికా నామస్మరణ చేయటం మొదలు పెట్టారు.

చెవులు గట్టిగా మూసుకోవాలన్న కోరిక షాడోకి కలిగిన మాట వాస్తవం. కాని అలా చేయటం మాత్రం సాధ్యపడలేదు.

'తల ఊపుతూ దిక్కులు చూస్తావేమిటి బే? భజన చెయ్యి. తల్లిపేరును చెవులు చిల్లులు పడేటట్లు ఉచ్చరించు...' ఉన్నట్లుండి ముందున్న థగ్గీ ఒకతను వెనక్కి చూసి వికృతంగా హెచ్చరించాడు అతన్ని.

ఆలస్యం చేస్తే అతనికి అనుమానం వచ్చేస్తుందేమో అనిపించింది షాడోకి. 'కాళికా మాతకీ జై... కన్నతల్లికీ జై... మహిషాసురమర్దనికీ జై... మమ్మల్నందర్నీ చల్లగా చూసే చంపకవల్లికీ జై..' చెవులు చిల్లులు పడిపోయేటట్లు అరిచాడు.

'వాడు ఎవడో చాలా బాగా కీర్తిస్తున్నాడు. ఇటు పంపించండి. ఈ బండ మీద నిలబడి తల్లిమీద పాటలు పాడతాడు...' ఉన్నట్లుండి బిగ్గరగా అన్నాడు బండమీద నిలబడి వున్న వ్యక్తి.

చ్రున తలలు తిప్పి వెనక్కి చూశారు థగ్గులు అందరూ..

గులకరాయి ఏదో గొంతుకు అడ్డం పడినట్లు అయింది షాడోకి. నోరు ఊరుకోక తను అరిచిన అరుపులు తన కొంప ముంచబోతున్నాయని తెలిసిపోయింది అతనికి.

బండమీదికి పోగానే, తన ఐడెంటిటీ క్వశ్చన్ చేయబడుతుంది. తను వారిలో ఒకరు కాదని తెల్సిన మరు క్షణం మెడకు తలపాగాలు చుట్టి సమిష్టిగా ప్రాణాలు తీసేస్తారు.

'అయ్యో రమ్మని పిలుస్తుంటే దెబె మొఖంతో దిక్కులు చూస్తావేమిటి? బండరాయి మీద నిలబడి చెయ్యి భజన...' అన్నాడు అంతకుముందు అతన్ని పలుకరించిన థగ్గీ. పలుకరిస్తూ వుండగానే వచ్చినట్లుంది అనుమానం.

'ఎవడివి బే నువ్వు? ఇంతకుముందు ఎప్పుడూ నిన్ను చూసినట్టు అనిపించటం లేదు. తలపాగా తీసి నీ మొఖం ఒకసారి చూపించు' తనే ఆ పని చేయటానికి చేతిని ముందుకు జాస్తూ అన్నాడు.

### జరిగిన కథ

థగ్గుల కాలంనాటి తరహా హత్యలు రిపీట్ కావడం వెనుక రహస్యాన్ని కనిపెట్టేందుకు బోర్డర్స్ దాటి వెళతాడు షాడో. అక్కడ యాసుకీ తారసపడుతుంది. మిలటరీవాళ్ళకు దొరక్కుండా మారువేషంలో యాసుకీతో కలిసి ముల్తాన్‌సిటీకి చేరుకుంటాడు షాడో. భారత్ సరిహద్దులు దాటి షాడో దేశంలోకి ప్రవేశించాడని స్పెషల్ బ్రాంచి హెడ్ అబ్దుల్ రెహమన్ గ్రహిస్తాడు.

గంగారామ్ ఫోన్‌కాల్‌తో ముల్తాన్ సిటీలో దావూద్ మియా, షాడోకి ఆశ్రయం ఏర్పాటు చేసి సహకరిస్తాడు . బాలుడిచ్చిన విలువైన సమాచారం తీసుకుని షాడో వింజారాకోటలోకి ప్రవేశిస్తాడు. థగ్గుల ఆచారాల్ని తిరిగి ప్రవేశపెట్టాలనుకుంటున్న అజ్ఞాత ముఠా ఆచూకీని కనిపెట్టి వారి రహస్య సమావేశ వివరాలు తెలుసుకుంటాడు షాడో.



తన బండారం బట్టబయలు అయిపోవటానికి ఎంతో సమయం లేదని తెలిసిపోయింది షాడోకి.

బతుకంతా భజనలు చేస్తూ బతికినవాడి మాదిరి పెద్దపెద్దగా అరిచినందుకు తన మీద తనకే చిరాకు కలుగుతూ వుండగా మీదికి వచ్చినా ఆ చేతికి అందకుండా తలను వెనక్కి తీసుకున్నాడు.

'పది మందీ చూస్తుండగా మొఖాన్ని బయల్పరచటం పద్ధతికి విరుద్ధం... తల్లికి కోపం వచ్చేస్తుంది. మూడో కన్ను తెరిచి నన్నూ నిన్నూ మాడ్చి మసిచేసి పారేస్తుంది..' విపరీతమైన భయంతో వణికిపోతున్నట్లు హీనస్వరంతో చెప్పాడు.

'శభాష్‌గా చెప్పావ్... ముసుగు తియ్యాల్సిన అవసరం లేదు. బండమీదికి వచ్చి మంచిపాట ఒకటి పాడేయ్... అందరికీ ఉత్సాహం కలుగుతుంది' అతని అబ్జెక్షన్‌ని ఆలకించి వెంటనే మెచ్చుకుంటూ అన్నాడు బండ మీది వ్యక్తి.

'నోరు ఒకటి వున్నది కదా అని ఏదిపడితే అది వాగకూడదు మిస్టర్ షాడో... ఎటువంటి పరిస్థితిలో ఇరుకున్నావో చూసుకోవాలి. ఇప్పటికి ఇప్పుడు కాళికాదేవి మీద ఎటువంటి పాటలు పాడుతావ్?' వెక్కిరింపుగా అడుగుతున్న అంతరాత్మ మాటల్ని వినిపించుకోనట్లు నటిస్తూ కూర్చున్న ప్రదేశంలో నుంచి లేచాడు షాడో.

బండమీదికి వెళ్ళి తన ప్రజ్ఞను ప్రదర్శించటానికి మాత్రం కాదు. తోడేళ్ళ గుంపు మాదిరి కూర్చుని వున్న ఆ థగ్గీల్లో ఎవరికో ఒకరికి తప్పకుండా వచ్చేస్తుంది అను

మానం. తలపాగని తొలగించకపోయినా తన గుట్టు రట్టు అయ్యే సిట్యుయేషన్ క్రియేట్ అవుతుంది. అలా జరిగేటంత వరకూ వెయిట్ చేయడం దేనికి?

ముందుకు అడుగు వేసినట్లే వేసి, ఒక్కసారిగా మాయం అయిపోవాలని అతని ఉద్దేశ్యం.

కళ్ళు మిరుమిట్లు గొలిపే కాంతుల్ని వెలిగించే లైట్లు ఏమీ లేవు ఆ శిథిల మందిరంలో... నూనెతోనో, డీజిల్ తోనో తడిపిన గుడ్డల్ని ఒక పెద్ద కర్రకు తగిలించి కాగడా మాదిరి నిలబెట్టారు. మిణుకు మిణుకుమంటూ గుడ్డి వెలుగుల్ని ప్రసరిస్తోంది అది. ఆ మసక వెలుగు కూడా లేకపోతే అక్కడ మిగిలేది గాఢాంధకారమే...

బండకేసి రెండు అడుగులు వేశాడు షాడో.... మూడో అడుగు వేయబోతూ కాలికి ఏదో దెబ్బ తగిలి నట్లు ముందుకు వంగాడు.

దుమ్ముధూళితో నిండి వుండటమే కాదు. పటిష్టు లావున్న గులకరాళ్ళు కూడా వున్నాయి క్రింద. క్రికెట్ బాల్ సైజులో వున్న రాయి నొకదాన్ని తీసుకుని పైకి లేచాడు అతను. పది అడుగుల దూరంలో నిలబెట్టి వున్న కాగడా కర్రకేసి గురిపెట్టబోతుండగా–

'రండి... రండి... అందరూ బయటికి రండి... శత్రువులు మనల్ని దొంగదెబ్బ తీయటానికి వచ్చారు. శత్రువులు..' బిగ్గరగా వినవచ్చింది ఒక అరుపు.

అనుకోని విధంగా వచ్చిన అరుపు విని అవాక్కయి పోలేదు థగ్గులు. గొల్లుమంటూ పైకి లేచారు.

'పదండి... అందరూ బయటికి పదండి' అని ఆజ్ఞ ఇస్తూ బండమీది నుంచి దూకి బయటికి పరిగెత్తాడు ఉపన్యాసం ఇచ్చిన వ్యక్తి. తాము కూర్చున్న ప్రదేశంలో కింద పెట్టుకున్న కర్రముక్కల్ని తీసుకుని పెద్ద పులుల మాదిరి అతన్ని అనుసరించారు థగ్గులు అందరూ.

బిగపట్టిన ఊపిరిని తేలికగా బయటికి వదులుతూ చేతిలో వున్న రాయిని కిందికి వదిలేశాడు షాడో.

తాను బబ్బోపెట్టి వచ్చిన థగ్గులు ఇద్దర్నీ వేరెవరో చూసి గోల మొదలు పెట్టారు.

ముఖాల మీద నీళ్ళు చిలకరిస్తే తెలివి తెచ్చుకుని జరిగింది ఏమిటో అందరికీ వివరంగా చెపుతారు బబ్బున్న ఇద్దరూ. తన పోలికల్ని కూడా సవివరంగా వెల్లడిస్తారు. బయటికి పరిగెత్తిన వారందరూ తిరిగి లోపలికి వచ్చి తన భరతం పట్టే ప్రయత్నం చేస్తారు. అంతవరకూ అక్కడే వెయిట్ చెయ్యటం అవసరమా? జాన్‌పుటీ గ్రామానికి వస్తున్న ఫకీర్‌బాబాని కలిసి, ఈ దుర్మార్గుల నోటి వెంట ఆయన పేరెందుకు వచ్చిందో తెలుసుకోవటం అతి ముఖ్యం.

చెమటపట్టి జిడ్డుగా తయారైన అరిచేతుల్ని పాంటు కేసి రుద్దుకుంటూ, వేదికవంటి బండరాయి వెనుక భాగంలో వున్న ద్వారం కేసి నడిచాడు షాడో.

జాన్‌పుటీ గ్రామానికి వెళ్ళి ఫకీర్‌బాబాని కలుసుకో వడం ఏమంత కష్టమైన పని కాదు... కాని పాములు పట్టే పనిని వదిలేసి వేరే పనుల్లో బిజీగా తిరగటమంటే అనుమానం వచ్చేస్తుంది యాసుకీకి. ఆమెకు అసలు విషయం చెప్పటం కుదరని పని. అలాగని అదే పనిగా అబద్ధాలు చెప్పుకుంటూ పోవటం కూడా తగనిపని... ఏం చేస్తే బాగుంటుంది??

సమావేశం జరుగుతున్న శిథిల మందిరం కంటె కొంచెం చిన్నది బండ రాయి వెనుకభాగంలో అతనికి అగుపించిన గది... అందులోకి అడుగు పెట్టి మూడే మూడు గజాల దూరం నడిచాడు అతను. నాలుగో గజం లోకి ఎంటర్ అవుతుండగా రెండు ఫుల్‌బాటిళ్ళ రమ్ము పుచ్చుకున్నట్టు గిర్రున తిరిగింది తల. పాదాల లోని శక్తి అంతా హరించుకుపోయినట్లు తిరిగింది వళ్ళు.

సరిహద్దులు దాటిన క్షణం నించీ సరయిన విశ్రాంతి తీసుకోకపోవడం వల్ల, తిండి సరిగ్గాలేక పోవటం వల్ల అలా జరుగుతున్నదేమోనన్న అనుమానంతో నిదానంగా నిలబడి తలను గట్టిగా విదిలించాడు. గుండెల నిండా గాలిని పీల్చుకుంటూ చుట్టూ చూశాడు.

పైకప్పు లేని గది అది. స్పష్టంగా కనిపిస్తోంది ఆకాశం. మిణుకు మిణుకుమంటున్న చుక్కలు కూడా చక్కగానే కనిపిస్తున్నాయి.

ఆ మసక వెలుగులో షాడో కళ్ళకు అస్పష్టంగా అగుపించింది ఆ గది చివరి భాగంలో ఒక గోడకు ఆనించి వున్న పెద్ద కాళికా విగ్రహం.

***

గాయపడిన బాలుడిని బస్ ఎక్కించింది యాసుకీ. రెండు బిస్కట్ పాకెట్లను, ఒక గ్లూకోజ్ పాకెట్‌ని, వాటర్ బాటిల్‌ని కూడా ఖరీదు చేసి అతని చేతిలో పెట్టింది.

'దాహం వేస్తుంది. వేసినప్పుడల్లా కొంచెం గ్లూకోజు నోటిలో వేసుకుని, కొద్దికొద్దిగా నీళ్ళు తాగుతూ వుండు. ఆకలివేస్తే బిస్కట్లు తిను... వేరే చిరుతిళ్ళు ఏమీ తినకు. అర్థం అయిందా?' అతని తల నిమురుతూ ఆప్యాయంగా అడిగింది.

అంత ఆదరంగా అంతకుముందు ఎవరూ పలకరించలేదు కాబోలు, నీటితో నిండిపోయాయి బాలుడి కళ్ళు.

'ఏడుస్తున్నావా? చిన్నపిల్లాడి మాదిరి ఏడ్వకూడదు. నువ్వు పెద్దవాడివి. ధైర్యంగా వుండాలి. నీకు పూర్తిగా తగ్గిపోయిన తర్వాత ఇక్కడికి వచ్చి–' అంటూ మాటల్ని ఆపింది యాసుకీ.

'సారు ఎవరో దావూద్ మియాని కలుసుకోమన్నారు'. ఆ మాటని వెంటనే పూర్తిచేశాడు బాలుడు.

నికృష్టజీవులైన పాముల్ని పట్టుకోలేకపోతే రోజులు గడవని ఆవారాలాగా కనిపించే ఆ రాజుమియా... ఇంకొకళ్ళకి పని చూపించడం ఏమిటో యాసుకీకి అప్పుడే కాదు – ఇప్పుడు కూడా అర్థం కాలేదు.

'ఆ మాటల మీద పెద్దగా నమ్మకం పెట్టుకోవద్దు గాని, మీ పల్లెటూళ్ళో కంటే ఈ పట్నంలోనే పని దొరికే అవకాశాలు ఎక్కువగా వుంటాయి. ఒకసారి వచ్చి ఒకటి రెండు ప్రయత్నాలు చేయటంలో తప్పేమీ లేదు' సాలోచనగా చెప్పిందామె.

'సారు నిజమే చెప్పారు. ఆ దావూద్‌మియాని నేను తప్పకుండా కలుసుకుంటాను. మా అమ్మకి కాక పోయినా నాకైనా ఏదైనా పని తప్పకుండా దొరుకుతుంది. నాకు నమ్మకం వుంది' ఎటువంటి తడబాటు లేకుండా స్పష్టంగా అన్నాడు బాలుడు.

రాజుమియా ఏదైనా మాట చెపితే అది ఖచ్చితంగా జరిగి తీరుతుందనే నమ్మకం ఎందుకనో తనకు కూడా కలిగినట్లు బయటికి చెప్పలేదు యాసుకీ.

ముక్కు మొఖం తెలియకపోయినా, అతను ఎటువంటి వాడో ఎరుగక పోయినా, అతన్ని గుడ్డిగా అనుసరించి వచ్చేసింది తాను... నమ్మకం కలగబట్టే కదా!

'సరే సరే... మీ సారు చాలా గొప్పవాడు... నువ్వు కూడా గొప్పవాడివే.. వప్పుకుంటున్నాను. నేను చెప్పినవన్నీ గుర్తున్నాయి కదా?'.

తన ఆలోచనలు తన ముఖంలో కనిపించకుండా జాగ్రత్త పడుతూ అన్నది.

కల్మషం లేని నవ్వు ఒకటి నవ్వి, తలవంచి సలాం చేశాడు బాలుడు..

'దిగండి... ప్రయాణీకులు కాని వాళ్ళందరూ దిగిపొండి.. బస్ కదులుతోంది' బిగ్గరగా అరిచి ఇంజన్‌ని స్టార్ట్ చేశాడు అంతవరకూ సీట్లో కూర్చుని కునికిపాట్లు పడిన బస్ డ్రయివర్.

బాలుడి తలను మరోసారి నిమిరి గబగబా క్రిందికి దిగింది యాసుకీ. వెంటనే కదిలి, పొగలు విడుస్తూ బస్ స్టేషన్ బయటికి వెళ్ళిపోయింది బస్సు.

కారణమేమిటో తెలియదుగాని, తను ఎందుకో ఒంటరిదైపోయిన అనుభూతి కలిగింది యాసుకీకి.

'కమాన్ బేబీ... కమాన్' అని హెచ్చరిస్తూ పరుగులు పెట్టించే రాజు మియా దగ్గర లేకపోవటమా? పరిచయం అయిన కొద్ది గంటల్లోనే బాగా మాలిమి అయిన ఆ బాలుడు వెళ్ళిపోవటమా?

యథాలాపంగా అడుగులు వేస్తూ రోడ్డు మీదికి వచ్చిందామె. రోడ్డుకు ఆవలి వైపునే వుంది హోటల్... రాజుమియా తనని రెస్ట్ తీసుకోమని చెప్పింది అందులోనే. రోడ్డును క్రాస్ చేయబోయి, ఒక్కసారిగా అడుగు వెనక్కి వేసిందామె. రయ్ రయ్‌మంటూ వచ్చి నాలుగు పోలీసు వ్యాన్లు ఆ హోటల్ ముందు ఆగటమే అందుకు కారణం. స్టీలు హెల్మెట్లు ధరించిన రిజర్వ్ పటాలం పాతికమందికి పైగా ఆ వ్యాన్లలో నుంచి దిగి హోటల్ ఎంట్రన్స్‌ని కవర్ చేశారు.

అంతవరకూ ఎవరిదారిన వాళ్ళు పోతున్న పౌరులందరూ ఒక్కసారిగా ఆగి ఆ సంరంభాన్ని గమనించటం స్టార్ట్ చేశారు.

'ఏమిటది? ఏమిటా గందరగోళం?' తనకు దగ్గర్లో నిలబడి పోలీస్‌వ్యాన్ల వంక ఆసక్తిగా చూస్తున్న ఒక



పోరుడిని పలుకరించింది యాసుకీ.

'చదువుకున్న దాని మాదిరి కనిపిస్తున్నావ్? ఇంత కుముందే టెలివిజన్‌లో వచ్చిన వార్తను చూడలేదా?' అడిగాడు ఆ పోరుడు.

బాలుడిని బస్ ఎక్కించే పని మీద తాను బిజీగా వున్నట్టు, అప్పటివరకు బస్‌స్టేషన్లోనే కాలక్షేపం చేసినట్టు అతనికి చెప్పలేదు యాసుకీ.

'ఒక స్నేహితురాలి కోసం ఇక్కడే నిలబడి వున్నాను. ఆ వార్త ఏమిటో చెప్పండి' అని రిక్వెస్ట్ చేసింది.

'ముస్తఫా దవాఖానా మీద బాంబు వేసింది మన సరిహద్దులు దాటి ఇటుగా పారిపోయి వచ్చిన విద్రోహులట. ఒక యువకుడు ఒక యువతి ఒక చిన్నపిల్లాడు' పోలీస్‌వ్యాన్ల మీది నించి చూపుల్ని తిప్పకుండా చెప్పాడు పోరుడు.

'ఎలా తెలిసింది వీళ్ళకి? అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలిగారు?' గుబగుబలాడటం మొదలు పెట్టిన గుండెల్ని చిక్కబట్టుకుంటూ అడిగింది యాసుకీ.

'నువ్వెక్కడి నించి వచ్చావమ్మా? ఇప్పుడు ఎక్కడ చూసినా అవేవో కెమెరాలు పెడుతున్నారు కదా... దవాఖానాలో కూడా అవున్నాయట.. బాంబు దెబ్బకి గోడలు పడిపోయినయ్ గాని, అవి మాత్రం సరిగ్గానే పని చేస్తున్నాయట' చెప్పాడు ఆ పోరుడు.

'ఆ విద్రోహుల మొఖాలు టెలివిజన్లో చూపించారా?' ఎందుకు పోయినట్లయిన పెదవుల్ని చేత్తో అద్దుకుంటూ అడిగింది యాసుకీ.

'చూపించటం ఏమిటి? పాంప్లెట్లు వేసి పంచి పెడుతున్నారు. కనిపించిన వాళ్ళందర్నీ కిందినించి పైదాకా పట్టి పట్టి చూస్తున్నారు... అదిగో... అటు చూడు..' అంటూ ఆఖర్లో నిలబడిన వ్యాన్‌కేసి చూపించాడు ఆ పోరుడు.

వ్యాన్‌మీద నిలబడి వున్నాడు సూటుబూటు వేసుకుని వున్న ఒక పెద్ద ఆఫీసర్... చీకటిలో సైతం చూడటానికి వీలయ్యే బైనాక్యులర్స్ పట్టుకుని బస్‌స్టేషన్ వైపే చూస్తున్నాడు.

ఆ ప్రదేశాన్ని ఖాళీచేసి అర్జంట్‌గా అవతలికి వెళ్ళిపోవాల్సిన సమయం వచ్చేసిందని యాసుకీకి తెలిసిపోయింది.

రాజామియా చెప్పినట్లు హోటల్లో గది తీసుకోవటం జరిగి వుంటే – ఆ పైన ఊహించటానికి కూడా భయం వేసి, వెంటనే పక్కకు తిరిగింది ఆమె.

అదే సమయంలో బస్‌స్టేషన్ మెయిన్‌గేటు మీది నుంచి ఆమెకేసి తిరిగింది పోలీస్‌వ్యాన్ మీద నిలబడి వున్న ఆఫీసర్ చేతిలోని బైనాక్యులర్.

'ఆపండి... ఆ పిల్లను వెంటనే ఆపండి.. కమాన్.. కమాన్ ఎవ్రీబడీ' ఖంగుమంటున్న కంఠంతో కింద వున్న కానిస్టేబుల్స్‌ని హెచ్చరిస్తూ, వ్యాన్ మీది నించి కిందికి దుమికాడు అతను.

అసలు పోలీసులను చూసిన వెంటనే పాదాలకు పని చెప్పకుండా ఆరిందా మాదిరి అడ్డమైన ప్రశ్నలు వేస్తూ అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకున్నందుకు ఎంతగానో బాధపడుతూ పరుగు మొదలు పెట్టింది యాసుకీ.

చెవులు చిల్లులు పడేటట్లు మోగటం మొదలు పెట్టాయి పోలీస్ విజిల్స్. 'పట్టుకోండి.. పట్టుకోండి' అనే అరుపులు అధికం అయిపోయాయి.

కళ్ళ నిండుగా ప్రత్యక్షం అవుతున్న కన్నీళ్ళను అతి బలవంతంగా అదిమి పట్టుకుంటూ పరిగెత్తింది యాసుకీ.. పాతిక గజాల దూరం పోయిన తర్వాత కనిపించిన ఒక గల్లీలోకి టర్న్ అయింది.

బస్‌స్టేషన్ ముందు పార్క్‌చేస్తే ట్రాఫిక్ వాళ్ళు అబ్జక్ట్ చేస్తారని కాబోలు, ఆ గల్లీలో ఆపుకున్నాడు ఆటోని ఒక డ్రయివర్.

'పోనీ... అర్జంట్‌గా పోనీ... ఆలస్యం చేయవద్దు' అంటూ అతని యాక్సెప్టెన్స్ కోసం ఎదురు చూడకుండా లోపలికి ప్రవేశించింది యాసుకీ.

'ఎక్కడికి పోవాలి?' ఆశ్చర్యంగా అడిగాడు డ్రయివర్.

'వింజరాకోటకి రెండు మైళ్ళ ఇవతల కాలనీ వుంది తెల్సుగదా.. అక్కడికి' ఉబికివస్తున్న ఆత్రుతని అణుచుకోవటానికి విశ్వప్రయత్నం చేస్తూ చెప్పిందామె.

'చీకటి పడిపోయింది కదా... తిరుగు సవారీలు దొరకవు. మీటరు మీద ఇంకో యాభై ఎక్కువ ఇవ్వాలి..' అంటూ ఆమె సమాధానం కోసం ఎదురు చూడకుండా స్టార్ట్ చేసి, ఆ గల్లీ చివరి భాగంలోకి పోనిచ్చాడు డ్రయివర్.

సూటు బూటు వేసుకున్న పోలీస్ ఆఫీసర్ కానిస్టేబుల్స్ అందరితో కలిసి ఆ గల్లీ దగ్గరికి వచ్చేసరికి, అవతలి పక్కనుంచి ఒక మెయిన్ రోడ్డు మీదికి పోయి ట్రాఫిక్‌లో కలిసిపోయింది ఆటో.

***

'ఎట్టఎదుట కనిపించిన ఒక నేరస్థురాల్ని పట్టుకోలేని మీకు పోలీసు ఉద్యోగాలు దేనికి? అసలు మీరు ఎందుకు పనికి వస్తారు?' విపరీతమైన కోపంతో రంకెలు పెట్టినంత పనిచేసి, చేతిలో వున్న బైనాక్యులర్స్‌ని బలంగా నేలకేసి కొట్టాడు అబ్దుల్ రహమాన్.

స్పెషల్ బ్రాంచి వాళ్ళు తలుచుకుంటే కారణాలు లేకుండానే తమ ఉద్యోగాలు ఊడగొట్టించగలరని తెలుసుకాబట్టి, తలలు వంచుకున్నారు అందరూ. ఆ పిల్ల కోసం పరుగులు తీసింది తాము ఒక్కళ్ళే కాదు. తమతో పాటు ఆ పెద్దమనిషి కూడా వచ్చాడు. మరి ఆయన విరగతీసింది ఏముంది? ముందు జాగ్రత్తలు తీసుకోవటం చాలా బాగా అలవాటు అయి వుండటం వల్ల ఆ మాటల్ని బయటికి చెప్పలేదు వారెవరూ. కనీసం గుర్తు చేసే ప్రయత్నాన్ని కూడా చేయలేదు. తలలు ఎత్తి ఆయన మొఖంలోకి చూడకుండా నిలబడ్డారు. కింద పడిన బైనాక్యులర్స్‌ని మాత్రం పైకి తీసి, దానికి అంటుకున్న దుమ్మును తన పాంటుకేసి రుద్ది, ఆయనకి అందించాడు ఒకతను.

'పదిక్షణాల ముందు వరకూ మనకి కనిపించిన ఆ పిల్ల చిటుక్కున మాయం అయిందంటే ఏదో వెహికల్‌లో పారిపోయి వుండాలి. ఆ గల్లీ లోకి పోయి విచారించండి. వెళ్ళండి' అని ఆజ్ఞలు ఇవ్వబోతూ ఆఖరి క్షణంలో ఆగిపోయాడు అబ్దుల్ రహమాన్.

'మమ్మల్ని ఏం చేయమంటారు సార్?' ధైర్యం చేసి అడిగాడు దగ్గరగా నిలబడి వున్న ఒక ఇన్స్‌పెక్టర్.

'బస్‌స్టేషన్ ముందు ఆటోలు టాక్సీలు ఏమీ నిలబెట్టకూడదని సిటీలో ఆర్డర్స్ పాస్ అయివున్నాయి కదూ?' అడిగాడు రహమాన్.

'కరెక్టు సార్. ఖచ్చితంగా అమలు చేస్తున్నాము. అధిగమించిన వారి మీద కేసులు బుక్‌చేసి జరిమానాలు విధిస్తున్నాము' జరుగుతున్న పనేమిటో వివరంగా చెప్పాడు ఆ ఇన్స్‌పెక్టర్.

'ఆ గల్లీని గాలించాలి... గుర్తుంచుకోండి. ఆషామాషీ విద్రోహులు కాదు మనం వెదుకుతున్న వాళ్ళు... కన్ను మలిపితే చాలు వెయ్యి మైళ్ళ దూరం పారిపోగల శక్తి కలిగినవాళ్ళు.. పొండి... వెళ్ళండి'. ఆర్డర్ ఇచ్చాడు రహమాన్. ఇవ్వటంతో ఆగలేదు. వారితోపాటు తాను కూడా అటుకేసి పోయాడు.

ఖాళీగా వున్నది గల్లీ... వాళ్ళు మాట్లాడుకున్న ఆటోలు గాని, టాక్సీలు గాని అక్కడ ఏమీ కనిపించలేదు.

'చీకటి పడిపోయింది కదా... బస్‌ల రాకపోకలు తగ్గిపోతాయి. సవారీలు కూడా సరిగ్గా దొరకవని వేరే సెంటర్లకి వెళ్ళిపోయి వుంటారు!' సాలోచనగా చూస్తూ చెప్పాడు అంతకు ముందు మాట్లాడిన ఇన్స్‌పెక్టర్.

కోటు జేబులో నుంచి చిన్న టార్చిలైటును తీసి గల్లీలోకి ఫోకస్ చేశాడు రహమాన్.

బస్‌స్టేషన్లో నుంచి బయటికి విసిరేసిన చెత్తా చెదారాలతో పెద్ద డంపింగ్ యార్డ్ మాదిరిగా కనిపిస్తోంది ఆ గల్లీ.

## అనుభవాన్ని తప్ప పేరును వాడుకోను....

'గబ్బర్‌సింగ్' తరువాత అందరి దృష్టి శృతి హాసన్ వైపు మళ్ళింది. నిన్న మొన్నటి దాకా ఆమెను 'ఐరన్‌లెగ్' అన్నవారే ఇప్పుడు 'గోల్డెన్‌లెగ్' అని పొగడుతున్నారు. అలాంటి గోల్డెన్ లెగ్‌తో ఇంటర్వ్యూ తీసుకోవాలని కొందరు ముచ్చటపడ్డారు. ఆమె ఒప్పుకుంది. ఆమె గురించీ, ఆమె తండ్రి గురించి బోలెడన్ని ప్రశ్నలు సంధించారు. అన్నిటికీ ఒకే ఒక్క సమాధానం చెప్పింది. 'మానాన్న సకలకళా కోవిదులు. అలాంటి వ్యక్తి అనుభవాన్ని తీసుకుంటానే తప్ప ఆయన పేరును వాడుకోను' అంటూ అందరి ప్రశ్నలకూ ఒకే ఒక్క సమాధానం చెప్పి చక్కాపోయింది. కమల్‌హాసన్ అనుభవాలంటే చాలానే వుంటాయి. మరి వాటిల్లో వేటిని వాడుకుంటుందో తెలియక ప్రశ్నలు అడిగిన వారు తెల్లమొహం వేశారట పాపం!



'ఈ దరిద్రపు గొట్టు జాగాలోకి ఎవరూ రారు సార్.. దాక్కోవటానికి సరయిన చోట్లు లేవు... గల్లీ చివర బురఖాన్ రోడ్డు వుంది. సూటిగా అది వింజరా కోట దగ్గరికి పోతుంది. అంతే' చెప్పాడు ఇన్స్‌పెక్టర్.

టార్చిలైటును అటూ ఇటూ ఫోకస్ చేస్తున్న రహమాన్ ఉన్నట్లుండి ఒక అడుగు ముందుకు వేసి క్రిందికి వంగాడు.

'ఏమిటి సార్? ఏమిటి కనిపించింది??' ఆశ్చర్యంగా అడుగుతూ తానూ కూడా ముందుకు వంగబోయాడు ఇన్స్‌పెక్టర్.

టార్చి వెలుగులో తళతళ మెరుస్తున్న వస్తువు నొకదాన్ని సున్నితంగా పట్టుకుని పైకి తీశాడు రహమాన్.

ఆడవాళ్ళు మనసుపడి మక్కువగా చెవులకు అలంకరించుకునే జూకా అది. బంగారపు జూకా కావటంతో టార్చి వెలుగులో మిలమిల మెరుస్తోంది.

'పాపం. ఎవరో పోగొట్టుకుని వుంటారు సార్.. నెత్తి నోరు కొట్టుకుని ఏడుస్తూ వుంటారు..' సానుభూతిని ధ్వనిస్తున్న కంఠంతో కామెంట్ చేశాడు ఇన్స్‌పెక్టర్.

పది క్షణాల పాటు పరీక్షగా చూసి వున్నట్లుండి ఒక కానిస్టేబుల్ వంక చూశాడు రహమాన్. 'ముస్తాఫా హాస్పిటల్ దగ్గిర్నించి మనం తీసుకున్న ఫోటోలు ఎవరి దగ్గిరున్నాయి?' అని అడిగాడు.

గుంపుగా నిలబడి వున్న కానిస్టేబుల్స్‌లో నుంచి గబగబా ముందుకు వచ్చాడు ఒకతను. పాంటుజేబులో నుంచి కొన్ని ఫొటోల్ని తీసి అందించాడు.

ఎంట్రన్స్ ముందు నిలబడి స్ట్రెచర్ మీద పడుకోబెట్టబడిన బాలుడి మీద ఒక చెయ్యి వేసి, తన వెనకగా నిలబడిన ఎవరితోనో మాట్లాడటానికి తలను పక్కకు తిప్పి వుంది ఒక యువతి.

'బాప్‌రే బాప్... ఆ పిల్లదే ఈ జూకా... ఆమెదే..' ఎగ్జయిట్‌మెంట్‌ని అణుచుకోవటం అసాధ్యమై బిగ్గరిగా అరిచాడు ఇన్స్‌పెక్టర్.

'ఇందాక నువ్వు చెప్పింది ఏమిటి?' కూల్‌గా అడిగాడు రహమాన్.

సిగ్గు అధికం అయిపోతున్నట్టు అర్జంటుగా తల వంచుకున్నాడు అతను.

'ఆ పిల్ల ఈ గల్లీలోకి వచ్చి ఏదో వెహికల్‌లోకి దూకింది. హడావుడిగా ఆ పని చేయడం వల్ల తన చెవి ఆభరణం జారిపోయినట్లు తెలుసుకోలేక పోయింది..' జరిగిపోయిన సంఘటనను ఊహించటానికి ప్రయత్నం చేస్తూ చెప్పాడు రహమాన్.

'ఇప్పుడు మనం చేయాల్సింది ఏమిటి సార్?' అడిగాడు ఇన్స్‌పెక్టర్.

'ఈ గల్లీ అవతల విచారణ మొదలు పెట్టాలి'.

'వినబడిందా?' కానిస్టేబుల్స్ వైపు తిరుగుతూ అరిచాడు ఇన్స్‌పెక్టర్.

'ఒక్క ఇంటిని కూడా వదిలి పెట్టద్దు. రోడ్డు మీద ఎవరు కనిపించినా ఊరికే వెళ్ళిపోనివ్వద్దు... మూవ్..' ఖంగుమంటున్న కంఠంతో ఆర్డర్స్ ఇవ్వబోతుండగా – చేతిని ఎత్తి అడ్డుకున్నాడు రహమాన్.

'ఈ చుట్టుపట్ల ఎక్కడయినా తల దాచుకోవాలని అనుకుంటే ఆ పిల్ల ఏమంత పెద్దగా కంగారు పడేది కాదు. తను ఉపయోగించిన వెహికల్ తిరిగి ఈ చుట్టపట్లే కనిపిస్తే తన గుట్టు రట్టు అవుతుందని తెలుసు.' సాలోచనగా అన్నాడు.

'అయితే మరి ఎక్కడ సెర్చి చేయమంటారు?' వినయంగా అడిగాడు పోలీస్ ఇన్స్‌పెక్టర్.

ఇక్కడికి దూరంగా వెతకాలి... తానెక్కిన వెహికల్ తిరిగి ఈ ప్రదేశంలోకి రావటానికి బాగా ఆలస్యం అయ్యే ప్రదేశాన్ని పిన్‌పాయింట్ చెయ్యాలి. ఈ గల్లీ అవతల రోడ్డు' అంటూ మాటల్ని ఆపాడు రహమాన్.

'బురఖాన్ రోడ్డు సార్. వింజరాకోట దాకా పోతుంది'.

'యస్... అదే మన డెస్టినేషన్. బురఖాన్ రోడ్డుకు అటూ ఇటూ కాలనీలు వుంటే వాటన్నిటినీ పరిశీలించాలి. పది మంది ఇంకా ముందుకు పోయి ఆ కోట దగ్గిర కూడా చూసి రావాలి' చెప్పాడు రహమాన్.

కోట దగ్గరికి పోవటం అనవసరం. సైతాన్లు తప్ప మనిషి అనేవాడు ఎవడూ చీకటి సమయంలో అక్కడ కనిపించడు' అన్నాడు ఇన్స్‌పెక్టర్.

చిన్నగా నవ్వి అతని భుజం తట్టాడు అబ్దుల్ రహమాన్. 'నాకు కావాల్సిన పర్సనాలిటీ మనిషి కాదు బ్రదర్.. సైతానుల్లో కెల్లా పెద్ద సైతాను.. అతన్ని పట్టుకో గలిగితే నా జీవితమే కాదు, మీ జీవితాలు కూడా ధన్యమైపోతాయి. గోల్డ్‌మెడల్స్ ఇచ్చి సత్కరిస్తుంది ప్రభుత్వం' అన్నాడు.

రెండు అంగుళాలు విస్తరించింది ఇన్స్‌పెక్టర్ ఛాతీ... 'అయ్ విల్ డూ ఇట్ సర్... వింజరా కోటలోకి నేనే స్వయంగా పోయి ఇన్వెస్టిగేట్ చేస్తాను' అని చెప్పాడు.

అతని సైగను అందుకొని గల్లీ చివరి భాగంలోకి పరుగులు తీశారు కానిస్టేబుల్స్ అందరూ. రోడ్డు మీదకి వచ్చి వెయిట్ చేస్తున్న ఒక వ్యాన్‌లో కూర్చొని వింజరా కోట కేసి బయలుదేరాడు ఇన్స్‌పెక్టర్.

***

## హన్సిక సూట్ కాదా?

బాగా లావెక్కిన హన్సిక ఆంటీలాగా కనిపిస్తోందనీ, ఆమె పక్కన నటించడానికి కుర్రహీరోలు జంకుతున్నారనేది చాలా కాలంగా వినవస్తున్న



మాటే! ఇది మరోసారి రుజువైంది. నాగచైతన్య పక్కన నటించడానికి హన్సికని అప్రోచ్ అయ్యారు. హన్సిక కూడా అంగీకరించింది. ఫోటో షూట్ అనంతరం నాగచైతన్య కన్నా హన్సిక పెద్దగా కనిపించడంతో ఆమెను తప్పించేశారు. అయితే ఈ విషయంలో హన్సిక వాదన మరో రకంగా వుంది. ఆ సినిమాకి బల్క్ డేట్లు అడిగారు. అందుకే చేయడం లేదు. అంతే తప్ప 'మీరనుకుంటున్న కారణం కాదు' అంటూ బుకాయిస్తోంది. హన్సిక బక్క హీరోల పక్కన సూట్ కాదు అన్నది ప్రస్తుతం వినిపిస్తున్న టాక్!

భయంకరంగానే వుంటాయి కాళికా విగ్రహాలు. ఏమరిపాటుగా చూస్తే ఒళ్లు ఝల్లుమనిపించే పరిస్థితి ఎదురవుతుంది.

శిధిల మందిరం వెనుక భాగంలో వున్న గదిలో షాడోకి కనిపించిన విగ్రహం భయం కొల్పించే విధంగానే కాదు... అదో విధమైన గుబులును కూడా కలిగించే విధంగా వుంది. పసుపు కుంకుమలు ఏవీ లేవు. ప్రమిదలు దీపాలు మొదలైన సరంజామా ఏదీ కనిపించటం లేదు... చిమ్మచీకటిలో వున్నా కూడా అదోరకమైన పచ్చటి వెలుగు ఆ విగ్రహం మీద ప్రతిఫలిస్తోంది. సూటిగా షాడో వంకే చూస్తున్నట్లున్నాయి విగ్రహం కళ్ళు.

'జీవం కావాలి బిడ్డా... నాకు నువ్వు వెంటనే ఏదో ఒక జీవాన్ని బలి ఇవ్వాలి... జీవం.. నాకు జీవం కావాలి' తన వెనుక నిలబడి చెవిలో ఎవరో ఊదిన అనుభూతి అతనికి కలిగింది.

ఎండుకు పోయినట్లయింది షాడో నోరు. విపరీతమైన దాహం వేస్తున్నట్లు పిడచకట్టుకుపోయింది నాలుక.

'బలి తతంగం జరపకుండా నా ఎదుటికి వచ్చిన వాళ్ళని నేను క్షమించను. నువ్వు వెంటనే నాకు బలి ఇవ్వు. వెళ్ళు... వెంటనే వెళ్ళు.' రహస్యంగా చెవిలో ఊదటం కాదు – ఈసారి గట్టిగా కమాండ్ చేసినట్లు అనిపించింది.

తప్పని తెలుస్తూనే వుంది షాడోకి.. అతనికి తెలియకుండానే గిర్రున వెనక్కి తిరిగాడు.

(ఇంకా వుంది)





మధుబాబు

7

# హంటర్ షాడో

'వెతకండి, ఒక్క పొదని కూడా వదలిపెట్టొద్దు. వెతకండి' ఎత్తుగా వున్న ఒక బండమీద నిలబడి గొంతు చించుకుని అరుస్తున్నాడు థగ్గుల నాయకుడు. కత్రముక్కల్ని గట్టిగా పట్టుకుని పెద్దపులుల మాదిరి తిరుగుతున్నారు థగ్గులు.

షాడో కొట్టిన దెబ్బల నించి ఇంకా తేరుకోలేదు కాబోలు, నాయకుడు నిలబడిన బండ దగ్గిరే కూర్చుని వున్నారు - అంతకు ముందు పడిపోయిన ఇద్దరూ.

మీటింగ్ హాలు వంటి మందిరంలో నుంచి బయటికి వచ్చిన వెంటనే షాడోకి కనిపించిన దృశ్యాలు అవి.



ఎంత రహస్యంగా అక్కడికి వచ్చాడో అంతే రహస్యంగా అవతలికి జంప్ చేసే అవకాశం. చూస్తూ చూస్తూ వుండగానే చేజారిపోతోందని తెలుస్తూనే వుంది.

ఎంత తెలిసినా, మరెంత ప్రయత్నించినా అడుగు పక్కకి వెయ్యటం అసాధ్యం అయిపోతోంది అతనికి.

'బలి... బలి కావాలి బిడ్డ. నాకు జీవం కావాలి. జీవం... జీవం..' అరిగి పోయిన గ్రామఫోను రికార్డు మాదిరి అదేపనిగా హెచ్చరిస్తోంది అతని కంటికి కనిపించని కంఠం.

'నేను షాడోని. సంప్రదాయాల్ని గౌరవిస్తానుగానీ, మూఢనమ్మకాల్ని పొరపాటున కూడా పాటించను. ఎదుటివారి ప్రాణాలు తీయమని నన్ను బలవంతపెట్టగల వాళ్ళు ఎవరూ లేరు. నీ మాటల్ని నేను వినను' గుండెల నిండా ఊపిరి తీసుకుని, తల విదిలిస్తూ, ఆ కంఠానికి చెప్పే ప్రయత్నం చేశాడు.

'నా ఎదుటికి వచ్చిన తర్వాత నేను చెప్పినట్టు చేయవలసిందే, తప్పించుకోవటానికి ప్రయత్నిస్తే నేను ఊరుకోను.... చంపేయ్. ఎవరినో ఒకరిని వెంటనే చంపేయ్' ఉన్నట్లుండి మహా వికృతంగా హెచ్చరించింది అతనికి ఆ కనిపించని కంఠం.

ఒట్టిగా హెచ్చరించటం ఒక్కటే కాదు. కారం రాసి

## జరిగిన కథ

థగ్గుల కాలం నాటి తరహా హత్యలు రిపీట్ కావడం వెనుక రహస్యాన్ని కనిపెట్టేందుకు బోర్డర్స్ దాటి వెళతాడు షాడో. అక్కడ యాసుకీ తారసపడుతుంది. దారిమధ్యలో ఓ బాలుణ్ణి కూడా రక్షిస్తాడు షాడో. ముల్తాన్ సిటీ చేరుకుంటారు ఈ ముగ్గురూ. ఆసుపత్రిలో బాంబు పేలుడు నుంచి తప్పించుకున్న యాసుకీ బాలుణ్ణి బస్సు ఎక్కించి సొంత వూరికి పంపిస్తుంది. ఆసుపత్రి సీసీ కెమెరాల్లో చూసి అపరిచితుల్ని గుర్తుపట్టి పోలీసులతో కలిసి యాసుకీని వెంటాడతాడు స్పెషల్ బ్రాంచి హెడ్ అబ్దుల్ రెహ్మాన్. యాసుకీ ఆటోలో వింజారాకోటవైపు పారిపోతుంది. మరోవైపు వింజారాకోటలో ప్రవేశించిన షాడో మారువేషంలో థగ్గుల రహస్య సమావేశంలో పాల్గొని ఫకీర్‌బాబాను టార్గెట్ చేస్తున్నారని గ్రహిస్తాడు. ఇటు థగ్గులు కూడా షాడోను గుర్తుపట్టి వెంటాడుతూ ఉంటారు.

నట్లు భగభగమని మంటలు మొదలయ్యాయి వంటి మీద... కడుపులో కత్తిపెట్టి పొడిచినంత బాధ స్టార్టయింది.

చెమటలు పట్టేశాయి షాడోకి. ఆ బాధల్ని భరించటం అసాధ్యం అనిపిస్తున్న సమయంలో ఉన్నట్లుండి కనిపించాడు ఒక థగ్గు.

కర్ర ముక్కని గట్టిగా పట్టుకుని, అడుగులో అడుగువేస్తూ షాడో నిలబడిన ప్రదేశానికి పాతిక అడుగుల దూరంలో వున్న ఒక పొద దగ్గరికి వస్తున్నాడు.

'అడుగో... అడుగో బలి మానవుడు.... చంపేయ్. అతన్ని చంపేయ్'.

షాడో దృష్టి అతనిమీద పడిన మరుక్షణం, షాడో చెవుల్లో మార్మోగింది ఆ అరుపు.

తనకు తెలియకుండానే అడుగు కదిపాడు షాడో. నీడ మాదిరి నిశ్శబ్దంగా పొద వెనక్కిపోయాడు.

మూడే మూడు అడుగుల దూరంలోకి వచ్చేశాడు ఆ థగ్గు. మరొక్క అడుగు వేస్తే చాలు ఎదుట వున్న ప్రమాదాన్ని గమనిస్తాడు.

కత్తిలాగా బిగుసుకున్నది షాడో దక్షిణ హస్తం. ఆ థగ్గు శరీరానికి కనెక్ట్ అయిన మరుక్షణం ఛట్‌మని శబ్దం చేస్తూ విరిగిపోతాయి ఎముకలు. తల మీద పడితే కొబ్బరి కాయ పగిలినట్లు భళ్ళున పగిలిపోతుంది తల.

'బలి... బలి... బలి' పాట పాడుతున్నట్టు అదే పనిగా రెట్టించటం మొదలు పెట్టింది కంఠం.

గుండెల నిండా ఊపిరి పీల్చుకుని చేతిని పైకెత్తాడు షాడో... భయంకరమైన కరాటే దెబ్బ ఆ థగ్గు తల మీద పడబోతుండగా-

'ఏమిటి నువ్వు చేస్తున్న పని?' కరుకుగా అడిగింది అతని అంతరాత్మ.

తనకు తెలియకుండానే గబుక్కున చేతిని వెనక్కి లాక్కున్నాడు షాడో. శరీరంలో వున్న జీవశక్తినంతా ఆ చేతిలోకి ప్రతిక్షేపించుకుని కొట్టబోతున్నాడు అతను. ప్రాణాలు తీసే దెబ్బని. ఆఖరి క్షణంలో వెనక్కి లాక్కోవటంతో అస్తవ్యస్తం అయింది మెటబాలిజం.

గిర్రున తిరిగాయి కళ్ళు. పాదాల్లోని శక్తి అంతా నశించిపోయినట్లు వెనక్కి తూలి దబ్బుమని శబ్దం చేస్తూ కింద పడిపోయాడు.



అదిరిపడి చూశాడు ఆ థగ్గు. 'అరెరే.. ఏమయింది భాయీ? ఎందుకు పడిపోయావు?' అని అడుగుతూ చేతుల్ని జాచి భుజాలు పట్టుకోబోయాడు.

'పారిపో. ముందు నువ్వు నా ఎదుటినించి దూరంగా పారిపో' బిగ్గరిగా అరవాలని అనుకున్నాడు షాడో.

మాటలు అతని పెదవుల్ని దాటి వెలుపలికి రాక ముందే థగ్గులు చేస్తున్న శబ్దాలు తప్ప మరెటువంటి చప్పుడు వినిపించని ఆ ప్రదేశంలో అతి పెద్దగా వినవచ్చిందొక ఆడకంఠం.

'రాజూ మియా.. ఎక్కడ వున్నావు? రాజూ మియా?'

మంచుకంటె చల్లగా వున్న నీళ్ళు పెద్దకుండలో తెచ్చి తన తల మీద కుమ్మరించినట్లు ఛట్‌మని విడిపోయింది షాడోని ఆవరించుకుని వున్న అశక్తత. నేలను కొట్టిన రబ్బర్‌బంతి మాదిరి చివాలున లేచి నిలుచున్నాడు. తలపాగా జారి ముఖం కనిపించింది.

'ఏయ్... ఎవరు నువ్వు? ఎవరివి నువ్వు?' ఆశ్చర్యంగా అడిగాడు ఎదుట వున్న థగ్గు.

'రాజూ మియా... రాజూ మియా' మరోసారి వినవచ్చింది పిలుపు.

చాచిపెట్టి కొట్టాడు షాడో థగ్గు చెంపమీద. ఛెళ్ళుమని వినవచ్చింది శబ్దం. తూలిపక్కకు పడిపోయాడతను. అతని మీదినించి జంప్ చేసి వింటి నుంచి వెలువడిన బాణంలా పిలుపు వినవస్తున్న వైపు పరుగు తీశాడు షాడో.

***

'అయ్య బాబోయ్... థగ్గుల గురించి తెలుసుకోవటానికి వెళ్లాడా? ఎవర్ని అడిగి వెళ్ళాడు? అసలు మనకి ఏ సంబంధం వుందని వెళ్ళాడు?' విపరీతమైన ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసి అడిగాడు గంగారాం.

చీకటిపడిన తర్వాత కూడా ఝుంఝుం బస్తీలోనే వున్నాడు అతను. అమ్మ వారికి పవళింపు సేవ ఎప్పుడు జరుగుతుందోనని ఎదురు చూస్తున్నాడు.

అంతకుముందు ఒక అరగంట క్రితమే అక్కడికి వచ్చింది బిందు. ఆమెను చూడగానే సుశిక్షుతులైన సైనికుల మాదిరి గంగారాం బసచేసిన గెస్ట్ హౌస్ చుట్టు నిలబడ్డారు అతని సెక్రటరీలు అందరూ.

బిందు మేడమ్ స్వయంగా వచ్చిందంటే - ఏదో పెద్దగొడవ స్టార్ట్ అవబోతున్నట్టే. రోజువారీ కార్యక్రమాలన్నీ అటక ఎక్కినట్టే.

'ఇది మనంతట మనం నెత్తిమీదికి తెచ్చుకున్న విషయం కాదు. హోమ్ మినిస్టర్ గారి నిర్వాకం' జరిగినదంతా వివరంగా చెప్పి గట్టిగా నిట్టూర్చింది బిందు.

'అరేయ్. ఎవడ్రా అక్కడ? ఎవడ్రా?' తలుపుల వంక చూస్తూ బిగ్గరిగా అరిచాడు గంగారాం.

అటువంటి అరుపుల్నే వినటానికి సిద్ధంగా వున్నారు సెక్రటరీలు. బిలబిలలాడుతూ లోపలికి వచ్చి వరుసల్లో నిలబడ్డారు.

'మనకి థగ్గుల గురించి వివరంగా తెలియాలి. చెప్పగలిగే వాళ్ళు ఎవరున్నారో వెళ్ళి మన అయ్యవార్లను అడిగి రండి. వెళ్ళండి' ఖంగు మంటున్న కంఠంతో ఆజ్ఞ ఇచ్చాడు గంగారం.

సరిగ్గా ఆరు నిముషాల తరువాత ఒకరి తరువాత ఒకరుగా అతని ముందుకు వచ్చేశారు ఆలయంలో పూజలు చేసే అర్చకులు.

'థగ్గులు పూజించినది మనం అర్చించే కాళికా దేవినే. కాబట్టి మీరు తొందర పడద్దు. నిదానంగా ఆలోచించండి' అని చెప్పబోయాడు వారిలో ఒకతను.

పళ్ళు బిగించి పిడికిలితో అతని గుండెల మీద పొడిచాడు గంగారాం. లావుపాటి ఇనుప సమ్మెటతో పొడిచినట్లు గావురుమని అరిచి వెల్లకిలా పడి

## నవ్య వీక్లి-విశ్వపతి సంయుక్త నిర్వహణలో

# సింగిల్ పేజీ కథలు కార్టూన్ల పోటీ

**సింగిల్ పేజీ కథకు రూ. 1,000 చొప్పున**
**10 కథలకూ రూ. 10,000 నగదు బహుమతి**

**కార్టూన్‌కు రూ. 500 చొప్పున**
**12 కార్టూన్లకూ రూ. 6,000 నగదు బహుమతి**

### సింగిల్ పేజీ కథ నిబంధనలు

- కథ తెలుగు వారి జీవితాన్ని ప్రతిబింబించాలి.
- కథ 500 పదాలకు మించకుండా కాగితానికి ఒకవెపునే రాసి పంపాలి. దస్తూరి చక్కగా అర్థమయ్యేలా ఉండాలి. డి.టి.పి. చేసి పంపితే మరీ మంచిది.
- హామీ పత్రం విధిగా జత చేయాలి. కవరు మీద 'నవ్య వీక్లీ సింగిల్ పేజీ కథల పోటీకి' అని స్పష్టంగా పేర్కొనాలి.
- బహుమతి పొందిన కథలు 'నవ్య' వీక్లీలో ప్రచురితమవుతాయి.
- పోటీ గడువు తేదీని పొడిగించేందుకు కానీ, అర్హమైన రచనలు రాకపోతే బహుమతుల్లో మార్పులు చేసేందుకు కానీ 'నవ్య వీక్లి' యాజమాన్యానికి సర్వహక్కులూ ఉన్నాయి.
- కథల ఎంపిక విషయంలో తుది నిర్ణయం నవ్య సంపాదక వర్గానిదే! ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు కాని, వాద ప్రతివాదాలకు కాని తావు లేదు. ప్రచురణకు అనర్హమైన కథలను తిప్పి పంపడం సాధ్యం కాదు.

### కార్టూన్ల నిబంధనలు

- కార్టూన్ 26x15 సెం.మీ. సైజుకి మించకూడదు. సరికొత్తవై ఉండాలి. పాత కార్టూన్లను 'కాపీ' కొట్టి పంపరాదని మనవి.
- ఒక కార్టూనిస్ట్ ఎన్ని కార్టూన్లనైనా పంపించవచ్చు.
- కార్టూన్‌ను మల్టీ కలర్స్‌లో మాత్రమే గీసి పంపించాలి. బ్లాక్ & వైట్ కార్టూన్లు పోటీకి అనర్హం.
- కార్టూన్ల వెనక మీ పేరూ, అడ్రసూ రాసి, కవరు మీద 'నవ్య వీక్లి కార్టూన్ల పోటీకి' అని స్పష్టంగా పేర్కొనాలి.
- పోటీ గడువు తేదీని పొడిగించేందుకు కానీ, అర్హమైన కార్టూన్లు రాకపోతే బహుమతుల్లో మార్పులు చేసేందుకు కానీ 'నవ్య వీక్లి' యాజమాన్యానికి సర్వహ క్కులూ ఉన్నాయి.
- కార్టూన్ల ఎంపిక విషయంలో తుది నిర్ణయం నవ్య సంపాదక వర్గానిదే! ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు కాని, వాద ప్రతివాదాలకు కాని తావు లేదు. ప్రచురణకు అనర్హమైన కార్టూన్లను తిప్పి పంపడం సాధ్యం కాదు.

**సింగిల్ పేజీ కథలు, కార్టూన్లు పంపవలసిన చిరునామా**
నవ్య వీక్లీ
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్
ప్లాట్ నెం. 76, రోడ్ నెం 70
అశ్వనీ లే అవుట్, హుడా హైట్స్
జూబ్లీ హిల్స్
హైదరాబాద్-500033

**సింగిల్ పేజీ కథలు, కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేది**

# 13 అక్టోబర్ 2012


పోయాడు అర్చకుడు.

'మనం అర్చించే కాళికాదేవి పరమ సాధువు. ప్రాణాలు పోయమంటుందే తప్ప ఉసురు తీయమని చెప్పదు. ఇంతకాలం పూజలు చేసిన తర్వాత కూడా నీకు ఈ విషయం అర్థం కాకపోవటం నిజంగా చాలా విచారించ దగ్గ అంశం. ఇంకొక్కసారి పాడు మాటలు మాట్లాడితే నిన్నే తీసుకు పోయి బలి ఇచ్చేస్తాను'.

కరుకు కంఠంతో అతన్ని హెచ్చరించి, మిగిలిన వారి వంక చూశాడు గంగారాం.

'థగ్గులు కాళికను పూజించటంలో ఏదో మతలబు వుంది. అదేమిటో మనకి తెలియాలి. చెప్పగల వాళ్ళు ఎవరు?' అని అడిగాడు.

తమలో తాము చర్చించుకుని రెండు నిమిషాల తర్వాత ఒక నిర్ణయానికి వచ్చారు అర్చకులు అందరూ.

'బురియా గ్రామంలో ముసలి బిగ్గా తాత దగ్గరికి పోతే అన్ని విషయాలు వివరంగా తెలుస్తాయి.' అని చెప్పారు.

'బిగ్గా తాత దగ్గిరికి ఎందుకు పోవాలి?' కోరగా అడిగాడు గంగారం.

'ఎందుకంటే అతని పూర్వీకుల్లో చాలామంది థగ్గులే... ఎటొచ్చీ గత నూట యాభై సంవత్సరాల నించీ మాత్రమే వాళ్ళు నీతిగా బతుకు తున్నారు' చెప్పాడు ప్రధాన అర్చకుడు.

మౌనంగా నిలబడి వున్న బిందుకేసి చూశాడు గంగారాం.

'వెళ్ళొద్దాం. ఈ వ్యవహారంలో అన్ని వివరాలు పూర్తిగా తెలియందే నాకు నిద్ర పట్టదు' అన్నది ఆమె.

'అరేయ్. తియ్యండిరా బండిని' అని ఆజ్ఞ ఇస్తూ ద్వారం కేసి కదిలాడు గంగారాం. అతనికంటె ముందుగా బయటికి పరిగెత్తి అతను ఉపయోగించే వెహికల్‌ని గెస్ట్‌హౌస్ ముందుకు తీసుకు వచ్చారు సెక్రటరీలు. డోర్లు తెరిచి పట్టుకున్నారు.

'అమ్మవారికి పవళింపు సేవ చెయ్యాలి.' గంగారం వెనకే వస్తూ నెమ్మదిగా అడిగాడు ప్రధాన అర్చకుడు.

'మా పని పూర్తి అయిన తర్వాతనే తల్లి నిద్ర పోవాలి. మమ్మల్ని మా కర్మానికి వదిలి తాను పవళించటం నాకు ఇష్టం లేదు. మేము తిరిగి వచ్చేవరకూ ఆగండి.' నిర్మొహమాటంగా చెప్పబోయిన గంగారాం వంక చురుకుగా చూసింది బిందు.

'అది కాదు బిందూ. నా ఉద్దేశ్యం ఏమిటంటే' అంటూ తను అలా అనటానికి కారణాన్ని వివరించ బోయాడు గంగారాం.

'మన బాధలేవో మనం పడదాం. అంతవరకూ దేవతలకు జరగాల్సిన సేవల్ని వాయిదా వెయ్యటం పద్ధతి కాదు. అవసరం అయితే వెంటనే సుప్రభాతం పాడి నిద్ర లేపవచ్చు' అతనికి అర్థం అయ్యే మాటల్లో చెప్పింది బిందు.

తల ఊపాడు గంగారాం. అర్చకుడికి సైగ చేశాడు. 'కదిలించు బే. కళ్ళు తెరుచుకునే నిద్రపోతున్నావా ఏమిటి?' అని డ్రయివర్‌ని కసురు కున్నాడు.

వెంటనే కదిలింది వెహికల్. అక్కడికి ఇరవై మూడు కిలోమీటర్ల దూరంలో వుండే బురియా గ్రామం వైపు వేగంగా దూసుకుపోయింది.

***

'నీకు అసలు బుద్ధి వున్నదా? ఈ చీకట్లో నువ్వు ఈ దరిద్రపు చోట్లోకి ఎందుకు వచ్చావ్?' వింజారా కోట ఎదుటి భాగంలో ఖాళీగా విశాలంగా వున్న ప్రదేశంలో యాసుకీని అడిగాడు షాడో.

తను గట్టిగా కేకపెట్టిన వెంటనే మంత్రం వేసినట్టు పరిగెత్తుకుంటూ వచ్చిన అతన్ని చూసి ఆనందించ

బోతున్న యాసుకీ వదనం చిన్న బోయింది ఒక్కసారిగా.

'అది కాదు రాజూమియా. అక్కడ బస్‌స్టేషన్ దగ్గిర–' తను అక్కడికి వచ్చిన కారణాన్ని చెప్పబోతుం డగా, అసహనంగా చెయ్యి ఊపాడు షాడో.

'అవన్నీ తర్వాత... ముందు ఇక్కడినించి దూరంగా వెళ్ళిపోవాలి. అర్జంట్' అంటూ ఖాళీ స్థలాన్ని ఆనుకుని వున్న రోడ్డుకేసి ఆమెను కదిలించబోయాడు.

కదలలేదు యాసుకీ... 'అటుగా పోతే పోలీసులు... మన కోసం పోలీసులు వెతుకుతున్నారు..' ఆందోళనగా చెప్పింది.

ఒక్క క్షణంపాటు బ్లాంక్ అయిపోయింది షాడో మెదడు. అదే సమయంలో అతను పరిగెత్తుకు వచ్చిన దిశలో ప్రత్యక్షం అయ్యారు థగ్గులు.

'అరుగో.. అరుగరుగో... ఒక్కళ్ళు కారు... ఇద్దరు... పట్టుకోండి... జయ్ బోలో కాళికా మాతాకీ..' అని అరుస్తూ అతి వేగంగా ముందుకు వచ్చేశారు.

తల మీది నించి జారి మెడచుట్టూ పడిన నలుపు రంగు వస్త్రాన్ని తీసి అవతలికి విసిరాడు షాడో.

'వాళ్ళు మనకి చాలా బాగా కావాల్సిన వాళ్ళు. దొరి కామంటే తీసుకు పోయి కాళికాదేవికి బలి ఇచ్చేస్తారు' అంటూ ఆమె అంగీకారం కోసం ఎదరు చూడకుండా చెయ్యి పట్టుకుని పరుగు మొదలు పెట్టాడు.

'అక్కడ ముళ్ళపొదల్లో ఎటాక్ చేసిన వాళ్ళేనా వీళ్ళు?' పరిగెత్తుతూనే అడిగింది యాసుకీ.

తల ఊపి ఏదో చెప్పటానికి నోటిని తెరిచి వెంటనే ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు షాడో.

దూరంలో రోడ్డు మీద ఏవో వెహికల్స్ వస్తున్నట్లు లైట్లు కనిపించటమే అందుకు కారణం... అవి మామూలు వెహికల్స్‌కి సంబంధించినవి అయితే ఎటు వంటి ప్రాబ్లెమూ వుండదు... యాసుకీ చెప్పినట్లు పోలీ సులవి అయితే ప్రమాదం తప్పదు...

'కొంచెం నెమ్మదిగా పరిగెత్తు రాజూమియా. నీతో పాటు పరుగెత్తటం నాకు చేతకావడం లేదు' అతని చేతిని వదిలించుకోవటానికి ప్రయత్నం చేస్తూ అన్నది యాసుకీ.

'ఆ మాట మన వెనకాల వస్తున్న వాళ్ళకు చెప్పు బేబీ... వాళ్ళు వప్పుకుంటే నాకు ఎటువంటి అభ్యంతరం లేదు' అంటూ ఇంకాస్త వేగం పెంచాడు షాడో – రోడ్డును చేరుకున్నాడు... రోడ్డుకు అవతలి పక్కన వున్న పొదల్లోకి వారిద్దరూ ఎంటర్ అవడం – వేగంగా వచ్చిన వెహికల్స్ అన్నీ రోడ్డు మీద ఆగడం ఒకేసారి జరిగింది.

'చూడండి... రోడ్డును క్రాస్ చేసింది ఎవరో చూడండి' అని ఆర్డర్ ఇస్తూ తన వెహికిల్‌లో నుంచి క్రిందికి దూకాడు అబ్దుల్ రహమాన్.

అతనితోపాటు దిగిన ఇన్స్‌పెక్టర్ తన కానిస్టేబు ల్స్‌తో ముందుకు అడుగు వేయకముందే – అతని దృష్టి పథంలోకి వచ్చారు కోటలో నుంచి బయటికి వచ్చి – తమను చూసి ఆగిపోయిన థగ్గులు.

అబ్దుల్ రహమాన్ ఇచ్చిన ఆర్డర్స్‌ని మర్చిపోయాడు అతను.

'ఎవరు? ఎవరు మీరు? ఏం చేస్తున్నారు ఇక్కడ??' అని అరుస్తూ వారికేసి పరుగు తీశాడు.

ఒకరి మొఖం ఒకరు చూసుకుని, ఒకేసారి వెనక్కి తిరిగారు థగ్గులు అందరూ...

***

'తాత నిద్రపోతున్నాడు... తెల్లవారేదాకా నిద్ర లేవడు. లేపటానికి చూస్తే నోటికి వచ్చినట్టు తిట్టి, చేతికి ఏది దొరికితే దాన్ని మీదికి విసిరేస్తాడు' తమ ఇంటి ముందు ఆగిన వెహికల్‌లో నుంచి దిగిన వారిని చూస్తూ చెప్పిందా ఎనిమిది సంవత్సరాల బాలిక.

'చూడు తల్లీ... మేము ఝుంఝుం బస్తీ నుంచి వచ్చాం. నా పేరు చెప్పు.. మీ తాత నిన్ను ఏమీ అనడు.. ఏదీ విసిరేయడు' సాదరంగా చెప్పాడు గంగారాం.

'మీ పేరేమిటి?' అమాయకంగా అడిగిందా బాలిక...

రంయ్‌మంటూ దూసుకు వచ్చేసింది కోపం గంగారాంకి.

'ఝుంఝుం బస్తీకి చుట్టుపట్ల నూటయాభై కిలో మీటర్ల దూరం వరకూ నా పేరు తెలియని వాళ్ళు ఉండటం? ఉండటమే కాకుండా పేరేమిటిని నన్నే అడగటం? అరేయ్... ఎవడ్రా అక్కడ?' రంకె వేసినట్టు అరిచాడు.

వాళ్ళు వచ్చిన వెహికల్‌లో ఒక మూలగా కూర్చుని వచ్చారు ఇద్దరు సెక్రటరీలు.

'మేము చెపుతాం సార్.. అన్ని విషయాలు మేము వివరిస్తాం. మీరు కొంచెం నెమ్మదిగా నిలబడండి' అంటూ గబగబా ముందుకు పోయి ఆ బాలికను కొంచెం అవతలికి తీసుకుపోయారు.

'మీ బిగ్గు తాతను కలుసుకోవటానికి ఝుంఝుం బస్తీ ఆలయాన్ని కట్టించిన గంగారాం సాబ్ వచ్చాడని చెప్పు. ఆలస్యం చేయకు. వెళ్ళు' అంటూ ఇంటికేసి నెట్టారు.

వాళ్ళ వంకా, రౌద్రంగా చూస్తున్న గంగారాం వంకా ఒకసారి చూసి లోపలికి పోయిందా బాలిక. సరిగ్గా రెండు నిముషాల తరువాత నిద్ర కళ్ళను నులుముకుంటూ బయటికి వచ్చాడు తొంభై సంవత్స రాలకు పైగానే వయస్సుండే బిగ్గు తాత.

నడుము మీద చేతులు వేసుకుని చురచురా చూస్తూ నిలబడిన గంగారాంని చూడగానే మాయమైపోయింది అతని నిద్రమత్తు. పెదవుల మీద ఒక బోసి నవ్వు ప్రత్యక్షం అయింది

'అనుకుంటూనే వున్నాను... ఇవాళ కాకపోయినా ఏదో ఒక రోజున నన్ను వెతుక్కుంటూ వస్తా రని నాకు తెలుసు..' అంటూ ఇంటి గోడను ఆనించి వున్న ఒక పాత నులక మంచాన్ని వాల్చి, కూర్చోమన్నట్టు సైగ చేశాడు.

'కూర్చోటానికి కులాసా కబుర్లు చెప్ప టానికి మేము రాలేదు. మేం ఎందుకు వచ్చా మంటే–' అంటూ మొదలు పెట్టబోయిన అతన్ని మధ్య లోనే ఆపేశాడు.

'ఈ బిగ్గూ తాత దగ్గిరికి ఎవరైనా వచ్చా రంటే అందుకు గతంలో మా పూర్వీ కులు చేసిన పనుల్ని గురించి తెలుసుకోవా లనే కోరిక కలగటమే కారణం. అంతకంటే మరేదీ వుండదు. నాకు తెలుసు' తను ఇంటి ముందున్న మట్టి అరుగు మీద కూర్చుంటూ చెప్పాడు.

'థగ్గుల గురించి, వాళ్ళు చేసిన హత్యలు, దొంగతనాల గురించి మీకు చాలా విష యాలు తెలుసు. అవి మాకు అవసరం లేదు' అప్పటి వరకు మౌనంగా వున్న బిందు వెంటనే కల్పించుకున్నది.

'మరి మీకు కావాల్సింది ఏమిటి?' సూటిగా అడి గాడు బిగ్గూ తాత.

'థగ్గులను అణచివేయడానికి ఎంతోమంది ఎన్నెన్నో విధాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ బ్రిటిష్ వాళ్ళు వచ్చేంత వరకూ ఓటమిని చవి చూడలేదు వాళ్ళు. తెలివి తేటల్లోను, సాహస పరాక్రమాల్లోనూ తక్కువ వాళ్ళు కారు. కాని ఎందుకు విజయాన్ని సాధించలేకపోయారు? ఎక్కడో పుట్టి ఈ దేశంలోకి వచ్చి అక్రమంగా రాజ్య స్థాపన చేసిన బ్రిటిష్ వాళ్ళకి విజయం ఎందుకు సిద్ధిం చింది?' అడిగింది బిందు.

'ఒకటి కాదు తల్లి... రెండు కారణాలు..' సాలోచ నగా చెప్పాడు బిగ్గూ తాత.

'బ్రిటిష్ వాళ్ళు పట్టుదలగా పెద్ద సైన్యాన్ని ప్రత్యే కంగా థగ్గుల అంతు చూడటం కోసమే నియమించటం ఒక కారణం. రెండోది థగ్గుల్లో తాంత్రిక ప్రయోగాల మీద పట్టు తొలగిపోయి కేవలం దొంగతనాల మీదనే దృష్టి అధికం అవటం' అన్నాడు.

మొదటి కారణాన్ని విని అంగీకార సూచకంగా తల ఊపుతున్న బిందు రెండో కారణాన్ని వినేసరికి నివ్వెరపోయింది.

'తాంత్రిక ప్రయోగాలా? అంటే ఏమిటి?' ఆశ్చ ర్యంగా అడిగింది.

'థగ్గులు ముందుగా కాళికకు పూజ చేయాలి. ఆమెకు బలి ఇవ్వాలి. ఆ తరువాతనే దొంగతనాలు చెయ్యాలి. దొంగతనాలు చెయ్యటం కేవలం కాళికకు పూజలు చెయ్యటానికి అవసరమైన ధనం సంపాదించడం


సంతాన సాఫల్యతకు సృష్టి IVF ICSI



● 45 సం॥లు పైబడిన స్త్రీలలో & కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అయిన వారిలో సంతాన సాఫల్యత.

● IUI, IVF, ICSI

● సరోగసి & ఎగ్ డొనేషన్

log on: surrogacyindia.biz

✆998943 2345, 998946 2345

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్

కె.పి.హెచ్.బి.కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-72.

జడ్.పి. జంక్షన్, మహారాణిపేట, విశాఖపట్నం-2,

లిటిల్‌కృష్ణ థియేటర్ ఎదురు, కొత్తపేట, గుంటూరు-2,

వెంకటరత్నం వీధి, సూర్యరావుపేట, విజయవాడ-2.

కోసమే. నాశనం అయిపోయే చివరిదశలో థగ్గులు దొంగతనాలు చెయ్యటం కోసమే కాళిక పేరును ఉపయోగించడం వల్ల వారికి శక్తి సన్నగిల్లి పోయింది' చెప్పాడు బిగ్గూ తాత.

'వివరంగా చెప్పు..' రిక్వెస్ట్ చేసింది బిందు.

'కాళికా విగ్రహాన్ని ప్రతిష్ఠించి కొన్ని మంత్రాల ద్వారా ప్రాణాలను బలి కోరే శక్తిని ఆ విగ్రహానికి కల్పిస్తారు. థగ్గు అయినా మరే మానవుడయినా ఆ విగ్రహాన్ని చూస్తే చాలు ఆవేశం వచ్చి హంతకుడిగా మారి పోవాల్సిందే. అటువంటి శక్తిని ప్రేరేపించగల వాళ్ళు ఆఖరి దశలో ఎవరూ లేకపోవడం వల్ల థగ్గుల ఆచారం అంతమయిపోయింది.

'అంటే ఆ విగ్రహాన్ని చూసినవాళ్ళు ఎవరయినా సరే హంతకులుగా మారి పోవాల్సిందేనా?' ఆందోళనను అణుచుకోవటానికి ప్రయత్నం చేస్తూ రెట్టించి అడిగింది బిందు.

తల ఊపాడు బిగ్గూ తాత.

షాడో వెళ్ళిన ప్రదేశంలో పొరపాటున అతనికి అటువంటి విగ్రహం కంట పడితే ఏం జరుగుతుందో తలుచుకునే సరికి స్వేద బిందువులు ప్రత్యక్షం అయ్యాయి బిందు నుదుటి మీద.

'మీరు ఎందుకో కలవరపడుతున్నట్టున్నారు... అటువంటి శక్తిని ప్రేరేపించ గల వాళ్ళు లేక పోవడం వల్లనే థగ్గులు నాశనం అయి పోయారు. ఇక ఇప్పుడు అలా జరుగుతుందని అనుకోవటం వట్టి భ్రమ... అసలు ఇప్పటి థగ్గులు వేరు..' నమ్మకంగా అన్నాడు బిగ్గూ తాత.

'అసలు ఈ తతంగం అంతా దేనికి తాతా? దేవతల్ని పూజించటానికి మనకి ఎన్నెన్నో ఆచారాలున్నాయి. ప్రత్యేకంగా పనికట్టుకుని ఈ థగ్గుల ఆచారం ఎందుకు ఏర్పడింది?' తన ఆందోళనను పక్కకు నెట్టి నెమ్మదిగా అడిగింది బిందు.

తాను ధరించి వున్న షరాయి జేబులోనుంచి ఒక బీడిని తీసి వెలిగించుకుంటున్న బిగ్గూ తాత ఉలిక్కిపడినట్టు చూశాడు ఆమె వంక.

'థగ్గులు చేసే హత్యలు-దొంగతనాలు చేయటానికి కాదు. కాళికను పూజించటానికి. ఆ దేవతను తృప్తి పరచటానికి. కాళికను తృప్తి పరచటం దేనికి? ఏమి ఆశించి ఆ పనులు చేయటం?' మరోసారి సూటిగా అడిగింది బిందు.

గుప్పుగుప్పున బీడి పొగను బయటికి వదులుతూ తల విదిలించాడు బిగ్గూ తాత.

'చెప్పు తాతా... ఎందుకు అలా చేయటం?' ఇంకోసారి అడిగింది బిందు. కొంచెం కూడా కాలని ఆ బీడిని కింద పడవేస్తూ ఆమె వంక చూశాడు బిగ్గూ తాత.

'థగ్గు అనే పేరు వినబడితే భయపడి పారిపోయే వాళ్ళు అందరూ. కుదురుగా నిలబడి మీ మాదిరి ఆలోచించిన వాళ్ళు ఎవరూ లేరు. థగ్గులను నాశనం చేయటానికి ప్రయత్నించిన వాళ్ళు కూడా నాశనం చేయటమే తమ పని అనుకున్నారు గాని, అసలు థగ్గుల ఆచారం ఎందుకు మొదలయిందో తెలుసుకోవాలని చూడలేదు..' సాలోచనగా అన్నాడు.

'అరె భాయీ... ఇప్పుడు తెలుసుకోవటానికి చూస్తున్నాం కదా... త్వరగా చెప్పు... అవతల మళ్ళీ మా ఝుంఝుం బస్తీ అమ్మవారికి మేలు కొలుపులు జరపాల్సిన సమయం దగ్గరికి వచ్చేస్తోంది'. అసహనంగా అన్నాడు ఒక పక్కగా నిలబడిన గంగారాం సెక్రటరీల్లో ఒకతను.

'మా పూర్వీకులు థగ్గులే గాని, పూజలు చేసిన వాళ్ళు మాత్రం కాదు. మూటలు మోయటం, సేవలు చేయటం, ఎవరి మెడకు తలపాగాల్ని చుట్టి చంపాలనుకుంటున్నారో వాళ్ళ కాళ్ళ చేతులు కదలకుండా పట్టుకోవడం మొదలయిన పనులు మాత్రమే చేశారు..' చెప్పాడు బిగ్గూ తాత.

'నీ మాటల పద్ధతిని బట్టి చూస్తుంటే నీ పూర్వీకులు చాలా తెలివైన వాళ్ళ మాదిరిగానే మాకు అనిపిస్తున్నారు. తమకు తెలియని విషయాల్ని ఏదో ఒక విధంగా తెలుసుకోవడం తెలివిగల వాళ్ళ లక్షణం...' ముక్తసరిగా అన్నాడు గంగారాం.

'అవును సాబ్... అక్షరాలా నిజం. థగ్గుల ఆచారం వెనుక ఒక ప్రత్యేకమైన ఆశయం వుంది. అదేమిటో వివరంగా ఎవరికీ తెలియదుగాని, ఆ ఆశయం నెరవేరితే థగ్గులే ఈ ప్రపంచాన్ని పరిపాలిస్తారు, సర్వం సహా చక్రవర్తులు అవుతారు..' చిన్నగా నవ్వి నెమ్మదిగా చెప్పాడు బిగ్గూ తాత.

'ఎలా? ఏ విధంగా?' వెంటనే అడిగింది బిందు.

'తెలియదు తల్లి... ఎలా ఆ పని జరుగుతుందో తెలియదు. తెలిసిన వాళ్ళు ఎవరూ బ్రతికి లేరు..' అన్నాడు బిగ్గూ తాత.

'మన దేశంలో లేరు.. నిజమే.. మన సరిహద్దులకు అవతల ఏమైనా వుండే అవకాశం వున్నదా?' అడిగింది బిందు.

'ముల్తాన్ కొండల దగ్గిర ఒకటి రెండు కుటుంబాలు వున్నట్టు వినికిడి.. నిజం ఏమిటో తెలియదు.. ఎప్పుడో అరవై సంవత్సరాల క్రిందటి మాట. ఇప్పటిది కాదు' నమ్మకంగా చెప్పి మట్టి అరుగుమీది నించి లేచాడు బిగ్గూ తాత.

అంతవరకూ నిబ్బరంగా కూర్చుని వున్న గంగారాం మొఖంలో వెంటనే ప్రవేశించింది విపరీతమైన ఆందోళన.

'ఏమిటి గంగూ? ఏమైంది?' ఆశ్చర్యంగా అడిగింది బిందు.

'గురువుగారు నాకు ముల్తాన్ సిటీ నుంచే ఫోన్ చేశాడు..' ఆమెకు మాత్రమే వినబడేటట్లు రహస్యంగా చెప్పాడు గంగారాం.

ఉలిక్కి పడినట్లు అయి, అంతలోనే సర్దుకుంది బిందు.

'ఓ.కే.. మనం తర్వాత మాట్లాడుకుందాం.. ముందు ఇతను చేసిన సహాయానికి ప్రతి ఫలం ఏదైనా ఇవ్వాలి. అది చూడు' అంటూ నులక మంచం మీది నించి లేచింది.




### పి.ఎమ్.



*ఒకడు:* సార్, మన్మోహన్‌సింగ్ ఈవినింగ్ వాక్‌కి వెళ్తారేంటి మార్నింగ్ వాక్‌కి రాకుండా.

*ఇంకొకడు:* ఆయన ఎవరనుకున్నావు, పి.ఎమ్. ఏ.ఎమ్. కాదు. అర్థం చేసుకో!

### బార్



రాత్రి పదిగంటలయింది. భర్త ఇంకా ఇంటికి రాలేదు. చిర్రెత్తుకొచ్చింది భార్యకి. భర్తకి ఫోన్ చేసింది.

"ఎక్కడ చచ్చారు?"

"ఎక్కడంటే, ఎల్లుండి ఆదివారం నీ పుట్టినరోజంటూ, కొనిపెట్టమని నువ్వో నెక్లెస్ చూపించావు చూడూ, ఆ నగల దుకాణం...

కోపం అంతా ఎగిరిపోయింది భార్యకి. తీయగా ఫోన్లో ఇలా అంది.

"అక్కడున్నారా?"

"అక్కడంటే అక్కడే! కాకపోతే దుకాణానికి పక్కన ఉంది చూడూ బార్, అందులో ఉన్నాను."

'అరేయ్ ముసలోడా.. మీ మనవరాలికి మంచి దుస్తులు కొనిపెట్టు. నువ్వు కూడా బీడీలు కొనుక్కో...' అంటూ చిన్న నోట్ల పొత్తికను తీసి బిగ్గూ తాత చేతిలో పెట్టాడు గంగారాం సెక్రటరీ ఒకతను.

కనుబొమ్మల మధ్యలో నుంచి గంగారాం వంకా, బిందు వంకా అదోలా చూస్తూ ఆ డబ్బు తన షరాయి జేబులో పెట్టుకున్నాడు బిగ్గూ తాత.

గబగబా పోయి వెహికల్ డోర్లు తెరిచి పట్టుకున్నాడు రెండో సెక్రటరీ. బిందు ఎక్కిన తర్వాత తాను కూడా కూర్చోబోతూ, ఒక్కసారిగా ఆగి వెనక్కి చూశాడు గంగారాం.

'ఏమిటి సాబ్?' వెంటనే అడిగాడు మొదటి సెక్రటరీ వినయంగా.

'చప్పుడు ఏదో వినవచ్చింది బే... రోగం వచ్చిన వాళ్ళు మూలుగుతున్నట్టు..' అంటూ మరింత పరిశీలనగా చూశాడు గంగారాం.

'గంగారాం సాబ్‌కి పరిశీలనాశక్తి చాలా ఎక్కువ... పావురాలు చేస్తున్న చప్పుడు. నేను పావురాల్ని పెంచుతాను' నవ్వుతూ చెప్పాడు వెహికల్ వంకే చూస్తున్న బిగ్గూ తాత.

తల ఊపి తన సీట్లో తను కూర్చున్నాడు గంగారాం. సెక్రటరీలు కూడా ఎక్కి ఒక మూలగా సర్దుకోగానే కదిలింది వెహికల్. వచ్చిన దారినే ఝుం ఝుం బస్తీ వైపు బయలుదేరింది.

బురియా గ్రామ పొలిమేరలు దాటీదాటగానే.. 'ఆపు బే... బండిని ఆపు' ఉన్నట్లుండి హెచ్చరించాడు గంగారాం.

కీచుధ్వనులు చేస్తూ, దుమ్ముతెరలు లేపుతూ ఆగింది వెహికల్. ఆగిన వెంటనే డోర్ తెరచుకుని క్రిందికి దూకాడు గంగారాం.

'పది నిముషాల్లో వచ్చేస్తాను. ఇక్కడే వుండండి' అంటూ గ్రామంలోకి పరుగు మొదలు పెట్టాడు.

పొట్టిగా లావుగా పెద్దపొట్టతో కనిపించే గంగారాం సాబ్‌కి నడవటమే చాలా కష్టమైన పని అనుకుంటూ వుంటారు సెక్రటరీలు. ఒలింపిక్ రన్నర్ మాదిరి పరిగెత్త గలడని వాళ్ళకు తెలియదు. బిందుకు తెలుసు.

'నేను కూడా వెళ్ళొస్తాను. వెయిట్ చెయ్యండి' అంటూ తను కూడా వెహికల్‌లో నుంచి కిందికి దూకి వేగంగా అతన్ని అనుసరించింది.

చీకట్లు చుట్టుముట్టీ ముట్టగానే తిండి తిప్పల్ని ముగించుకుని నిద్రలకు ఉపక్రమించటం అలవాటు కాబోలు ఆ గ్రామీణులకి, చీమ చిటుకుమన్న పెద్దగా వినిపించేటంత నిశ్శబ్దం గ్రామంలోని వీధుల్ని ఆవరించుకుని వుంది.

చప్పుడు చేయకుండా పరిగెత్తుతున్న గంగారాంని రెండే రెండు నిముషాల్లో కలుసుకున్నది బిందు.

'ఆ ముసలాడి ఇంటి వెనకాల పెద్ద బూరుగు చెట్టుంది. దాని దగ్గరికి పోతాను. నువ్వు ఇంటి పక్క నుంచి తొంగి చూడాలి' ఆమెకు చెప్పి సడన్‌గా తను ఒక చిన్న సందులోకి టర్న్ అయ్యాడు గంగారాం.

సూటిగా ముందుకి వెళ్ళి మరో నిముషం తరువాత బిగ్గూ తాత ఇంటిని చేరుకున్నది బిందు... మెత్తగా అడుగులు వేస్తూ ఇంటి పక్క భాగంలో నుంచి వెనక్కిపోయి, గోడ చాటునుంచి ముందుకు చూసింది.

గంగారాం చెప్పిన బూరుగుచెట్టు కనిపించింది. దానికి ఆనుకుని పావురాలను పెంచే పెద్ద చెక్కల పెట్టె కనిపించింది. ఆ పెట్టె దగ్గిర నిలబడి ఒక పావురాన్ని బయటికి తీస్తున్న బిగ్గూ తాత కూడా కనిపించాడు.

**(ఇంకా వుంది)**



# మధుబాబు

# హంటర్ షాడో



**బూరుగుచెట్టు దగ్గిరికి వస్తానని చెప్పిన గంగారాం ఆ చుట్టుపక్కల ఎక్కడా కనిపించ లేదు బిందుకి.**

**పరిచయం లేని ప్రదేశం కదా... చీకట్లోదారి తప్పి వుంటాడు! తనలో తను అనుకుంటూ బిగ్గూ తాత మీదనే దృష్టిని కేంద్రీకరించింది. గూట్లో నించి తీసిన పావురం వళ్ళు నిమిరి, తలను ముద్దు పెట్టుకుంటున్నాడు ఆ వృద్ధుడు. 'పక్కచూపులు చూడకుండా సూటిగా చంచేలీ గుట్టల దగ్గరికి వెళ్ళిపో... శాకోబా అక్కడే వుంటాడు' అంటూ వున్నట్లుండి దాన్ని గాలిలోకి విసిరేశాడు.**

**నిద్రకు ఉపక్రమించే ముందు ఒకసారి తన పెంపుడు పావురాల్ని పలుకరించే పని మీద వున్నాడని అనుకుంటున్న బిందు వళ్ళు ఝల్లు మన్నది ఒక్కసారిగా.**

'ఆగు తాతా.. ఆగు.. దాన్ని వదలకు' అని కమాండ్ చేస్తూ గోడ చాటు నుంచి ముందుకు జంప్ చేసింది.

అప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది. గాలి లోకి విసరబడిన వెంటనే బిగ్గూ తాత చుట్టూ రెండు రౌండ్లు కొట్టి, రాకెట్ మాదిరి ఆకాశంలోకి దూసుకు పోయిందా పావురం.

సడన్‌గా ప్రత్యక్షం అయిన బిందును చూడగానే రకరకాల భావాలు కనిపించాయి. బిగ్గూ తాత మొఖంలో.

'పారిపో తల్లి.... దూరంగా పారిపో..' అని ఎవరినో హెచ్చరిస్తూ గిరుక్కున వెనక్కితిరిగి బూరుగు చెట్టు పక్కనించి పరుగు మొదలు పెట్టాడు.

అతను హెచ్చరించింది ఇంట్లో వుండే తన మనవ రాలినే అని అర్థమైంది బిందుకు. పక్కకు తిరిగి ఇంట్లోకి పోవాలనిగాని, ఆ మనవరాల్ని పట్టుకోవాలని గాని అనుకోలేదామె.

'పారిపోకు ముసలాడా – పారిపోయి నీ ప్రాణాల మీదికి తెచ్చుకోకు. ఆగు' అని హెచ్చరిస్తూ అతని వెనుక పరుగుతీసింది తను కూడా.

బూరుగుచెట్టును దాటి పది అడుగుల దూరం పోగానే, చటుక్కున పక్కకు తిరిగి చిమ్మచీకటితో నిండి వున్న ఒక చిన్న సందులోకి మరలాడు బిగ్గూ తాత. మరలిన తర్వాత మరో పది అడుగులే వేశాడు అతను. ఉన్నట్లుండి ఆగిపోయాడు. తన దారికి అడ్డంగా ఏదో పెద్దభూతం ప్రత్యక్షం అయినట్లు బెంబేలు పడుతూ వెనక్కి తిరిగాడు.

'నీ లాంటి లఫూట్‌గాళ్ళని ఫుట్‌బాల్ ఆడటం నాకు మహాఇష్టం. నన్ను తప్పించుకుని ఎక్కడికి పోగ లనని అనుకుంటున్నావ్?' అంటూ అమాంతంగా గాలి లోకి ఎగిరి అతిబలంగా తన్నాడు గంగారాం అతని వెన్నుమీద.



భయంకరమైన బరువు వుంటాడు గంగారాం. అడుగుతీసి అడుగు వేయటమే కష్టమని అనిపించే టంత లావుగా వుంటాడు. అయినా అతని శక్తి యుక్తులు ఎటువంటివో బాగా తెలుసు బిందుకి. అటు వంటి ఆమె కూడా ఇప్పుడు కనిపించిన దృశ్యాన్ని చూసి ఆశ్చర్యంతో ప్రమాన్పడి పోయింది.

ఆరు అడుగుల ఎత్తుకు లేచాడు గంగారాం... సుశి క్షితుడైన మార్షల్ ఆర్ట్స్ విద్యార్థి ఎలా డెలివర్ చేస్తాడో, అలాగే విసిరాడు అతను తన ఎడమ పాదాన్ని.

లావుపాటి కాంక్రీట్ దిమ్మ ఏదో వచ్చి వెన్నుకు తగి లినట్లు గావురుమని అరిచి ముందుకు పడిపోయాడు బిగ్గూ తాత.

'ఈ సందు చివర ఒకే ఇంటి ముందున్నాయి నాలుగు కుక్కలు. అడుగుల చప్పుడుకు విని అరవ లేదు అవి... నా కాళ్ళను పట్టుకుని కండలు ఊడి పోయే టట్లు పీకటానికి ట్రై చేశాయి. అందుకే ఆలస్యం అయింది' తను ఆలస్యంగా రావటానికి సంజాయిషీ ఇచ్చుకుంటూ, కుడిపాదంతో బిగ్గూ తాత భుజాలను కదిలించాడు గంగారాం.

కండలు ఊడిపోయి వుండాల్సిన అతనికాళ్ళ

బాగానే కనిపిస్తూ వుండడం వల్ల, ఎటాక్ చేసిన ఆ శున కాలకి ఎటువంటి గతి పట్టి వుంటుందో ఊహించటానికి ప్రయత్నం చేయలేదు బిందు.

'నీ అనుమానం చాలా కరెక్టు. ఇతను టపా పావురంతో ఎవరికో ఏదో మెసేజీని పంపించాడు' ఒక ఇంటి గోడను ఆనుకుని నిలబడుతూ అతనికి చెప్పింది.

భుజాలను సున్నితంగా, సుతారంగా కదిలించటాన్ని మాని, చాలా బలంగా ఒక కిక్‌ని డెలివర్ చేశాడు గంగారాం.

ఎంత బలమైన దెబ్బ అంటే, ఆ అదుటుకు అర అడుగు గాలిలోకి లేచి పన్నెండు అంగుళాల అవతల పడిపోయాడు బిగ్గా తాత.

'అరేయ్ ముసలాడా... నీకు ఒక విషయం తెలుసా?' అతని దగ్గరికి జరిగి ముందుకు వంగుతూ అడిగాడు గంగారాం.

'ఏ... ఏమిటది సాబ్?' తడి ఆరిపోయిన కంఠంతో అడిగాడు బిగ్గా తాత.

'ఇదే దెబ్బ మా గురువుగారు కొట్టివుంటే ఈపాటికి నువ్వు మీ పొలిమేరల్లోకి పోయి పడి వుండేవాడివి. నాది జాలిగుండె... కాబట్టి నీకు దెబ్బగట్టిగా తగలలేదు..' సానుభూతిగా చెప్పాడు గంగారాం.

'ఎందుకు? ఎందుకు సాబ్ నన్ను కొట్టటం?' ఆర్తిగా అడిగాడు బిగ్గా తాత.

'చెపుతాను బే.. తప్పకుండా చెపుతాను. అయితే చెప్పేముందు నీకు ఇంకో మాట కూడా తెలిసి తీరాలి...'

'ఏమిటా మాట సాబ్?'

'మా గురువుగారు నేను కలిసి ఒకసారి పోలీసుల్నించి తప్పించుకోవటానికి పందెపు పావురాల్ని పెంచే పెద్దమనిషి ఇంట్లో తల దాచుకున్నాము పది రోజుల పాటు. ఎవరెవరి దగ్గర ఎటువంటి పక్షులు వుంటాయో, ఉన్నవాటిని బట్టి వాటిని పెంచేవాళ్ళు ఎటువంటి పనులు చేస్తూ వుండవచ్చో చాలా వివరంగా చెప్పాడతను. ఇప్పుడు ఈ సంగతి నీకు ఎందుకు చెపుతున్నానో అర్థం అయిందా?' అడిగాడు గంగారాం.

కనులు పెద్దవిచేసి అతని ముఖంలోకే చూస్తున్న బిగ్గా తాత మొఖం మీద వెంటనే ప్రత్యక్షం అయ్యాయి చెమటలు.

'నీ ఇంటి వెనకాలనించి వినవచ్చిన శబ్దాలు మామూలు పావురాలివి కాదని నాకు ముందుగానే తెలిసిపోయింది. ఇప్పుడు చెప్పు..' అని అతనికి చెప్పి బిందు వంక చూశాడు గంగారాం.

'శాకోబా అనేవాడు చంచేలీ గుట్టల దగ్గర వుంటాట్ట.. వాడికి ఏదో మెస్సేజిని పంపించాడు... అదేమిటో మనకి తెలియాలి' అప్పుడు అసలు విషయంలోకి వచ్చింది బిందు.

'ఆల్‌రైట్... చెప్పరా ముసలాడా...' అంటూ బిగ్గా తాతకేసి తిరిగాడు గంగారాం.

అతను గాని బిందుగాని ఊహించని విధంగా గబుక్కున పైకి లేచాడు బిగ్గా తాత. పక్కకు తిరిగి దూరంగా పారిపోయే ప్రయత్నం చేయలేదతను. పందెపు పొట్టేలు మాదిరి తలను ముందుకు జాచి, బిందు ఏ గోడను అనుకుని నిలబడి వున్నదో ఆ గోడను ఢీ కొట్టాడు.

ఫట్‌మని వినవచ్చింది ఒక వికృతశబ్దం.. గోడకు తగిలిన వెంటనే పగిలి పోయింది అతని శిరస్సు. తల పగిలిన రెండో క్షణంలో వికటంగా నవ్వుతూ కళ్ళు తేలవేశాడు అతను. చూస్తూచూస్తూ వుండగానే ప్రాణాలు వదిలేశాడు.

***

'కమాన్ ఎవ్రీబడీ... ఒక్కళ్ళను కూడా వదిలిపెట్టకూడదు. అందరినీ పట్టుకుని మక్కలు విరిచేయాల్సిందే... ఖంగుమంటున్న కంఠంతో తన కానిస్టేబుల్స్‌కి చెపుతూ అందరికీ ముందుగా పరుగు మొదలు పెట్టాడు వింజారాకోట దగ్గిర ధగ్గులను చూసిన



## జరిగిన కథ

థగ్గుల కాలం నాటి తరహా హత్యలు తిరిగి విజృంభించడంతో ఆ రహస్యం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి అవతలికి వెళ్ళాడు షాడో. అక్కడ యాసుకీ, ఆమెతోపాటు ఓ బాలుడు కూడా తారస పడ్డారు. బాలుడు ఇచ్చిన విలువైన సమాచారంతో షాడో, థగ్గులు రహస్య సమావేశం జరిపే వింజారాకోట స్థావరాన్ని కనిపెట్టి అందులోకి ప్రవేశిస్తాడు.ఫకీర్‌బాబాను థగ్గులు టార్గెట్ చేశారని తెలుసుకుంటాడు. కారణం ఏమిటా అని ఆలోచిస్తాడు. తమస్థావరంలోకి ప్రవేశించాడన్న విషయాన్ని తెలుసుకుని థగ్గులు షాడో కోసం, మరోవైపు పోలీసులు యాసుకీ కోసం వెతుకుతూ ఉంటారు. ఈ లోపు షాడో శిష్యుడు గంగారాం తన పరివారంతో కలిసి, థగ్గుల పూర్వ చరిత్ర గురించి కూపీ లాగే ప్రయత్నం చేస్తుంటాడు.

ఇన్స్‌పెక్టర్.

థగ్గులు అనబడే కాన్సెప్ట్ ఇంకా ఎవరి మనసుల్లోనూ రిజిష్టర్ కాలేదు కాబట్టి, తమను చూసి కోటలోకి పారిపోతున్న వాళ్ళు సాధారణమైన విద్రోహులే అయివుంటారని భావించాడు అతను.

తాను చెప్పినట్టు రోడ్డును క్రాస్ చేసి పొదల్లోకి పారిపోయిన వారిని చేజ్ చెయ్యకుండా, వేరే ఎవరి వెనకో పడడం ఇబ్బందిగా అనిపించింది వ్యాన్ దగ్గరే వున్న అబ్దుల్ రహమాన్‌కి.

'ఒక్క క్షణం ఆగి నేను చెప్పేది సరిగ్గా వినండి.. ఆగండి' బిగ్గరగా అరిచి వారందర్నీ ఆపటానికి ట్రై చేశాడు అతను.

అప్పటికే కోట ముందు భాగంలోకి వెళ్ళిపోవటం వల్ల ఆ మాటల్ని వినిపించుకోలేదు ఇన్స్‌పెక్టర్. బండ రాళ్ళ మధ్యకు పోయి మాయం కావటానికి చూస్తున్న వారి మీదనే దృష్టిని కేంద్రీకరించి పరుగులు తీస్తున్నాడు అతను.

'ఎప్పుడు లేనిది ఈ పోలీసులు ఇంత పట్టుదలగా మన వెనకాల పడటం దేనికో!' నాయకుడి పక్కనే ఉన్న ఒక థగ్గు అనుమానాన్ని బహిర్గతం చేశాడు.

'అసలు ఇదంతా ఆ ముస్తాఫా హాస్పిటల్ మీద బాంబు వేయడం వల్ల వచ్చింది. ఆ బాంబే గనుక వేసి వుండకపోతే పోలీసులు అసలు సిటీలో నుంచి కదిలే వాళ్ళు కాదు' ఎగసుకు వస్తున్న ఆయాసాన్ని అణుచుకోవటానికి ప్రయత్నం చేస్తూ కామెంట్ చేశాడు ఇంకో థగ్గు.

'ఎవడ్రా? ఎవడు ఆ పని చేసింది? ఎందుకు??' సమావేశం జరిగిన శిథిల మందిరంలోకి అడుగు పెడుతూనే గంయ్‌మని అరిచాడు నాయకుడు.

వెనుకగా వచ్చిన థగ్గులలో నలుగురు వెంటనే తలలు వంచుకున్నారు. 'ముళ్ళపొదల దగ్గర మేము ఎటాక్‌చేసిన మనిషి మా మొఖాల్ని చూశాడు. అతను బతికివుంటే ఎప్పటికయినా ప్రమాదమేనని హాస్పిటల్ మీదికి బాంబుని విసిరాము...' తలలు ఎత్తకుండానే సమాధానం ఇచ్చారు.

'ముందు వెనుకలు చూసుకోకుండా మీరు చేసిన ఆ పాడు పని ఇప్పుడు ఎటువంటి ఇబ్బందిని తెచ్చిపెట్టబోతున్నదో మీకు అర్థం అవుతోందా?' కోపంగా అడిగాడు నాయకుడు.

'బాంబువేసిన వాళ్ళకోసం వెతుకుతూ వచ్చేశారు పోలీసులు. వచ్చిన వాళ్ళు మన శత్రువుల వెనకాల పడకుండా మనల్నే టార్గెట్ చేశారు. కోట లోపలికి వచ్చి..' అని అతను చెపుతూ వుండగానే,

'లోపలికి వచ్చి ఏం చేయగలరు? మనం తప్పించుకు పోతాం కదా...' అన్నాడు మరో థగ్గు.

కంటికి కనిపించనంత వేగంతో కదిలింది నాయకుడి చెయ్యి. ఫట్‌మంది ఆ థగ్గు చెంప.

'మూర్ఖుడా... మనం తప్పించుకున్నంత మాత్రాన సమస్య పరిష్కారం అయిపోతుందా? మన కోసం వెతికే ఆ పోలీసులకు మన కాళీ విగ్రహం కనిపిస్తుంది.. అప్పుడు జరిగేది ఏమిటో తెలుసా?' పళ్ళు బిగపడుతూ ఆడిగాడు నాయకుడు.

'కళ్ళు బైర్లు కమ్మేస్తాయి. పూనకం వచ్చినట్టు అవుతుంది. వాళ్ళల్లో వాళ్ళు కొట్టుకుని చచ్చిపోతారు.. అది కూడా మంచి శకునమే కదా..' అన్నాడు చెంపదెబ్బతిన్న థగ్గు.

మరోసారి కొట్టటానికి చేతిని ఎత్తి ఎందుకనో మనసు మార్చుకున్నట్టు ఆ చేతిని దించేశాడు నాయకుడు.

'మీరందరూ వట్టి అమాయకులు... పూనకాలు వచ్చినా, కళ్ళే బైర్లు కమ్మినా ఊరికే అవతలికి పోరు వాళ్ళు. ఆ విగ్రహాన్ని విరగగొట్టటమో, నాశనం చేయటమో చేస్తారు.. పాతిక సంవత్సరాల పాటు ఎన్నెన్నో శ్రమలకోర్చి ప్రాణప్రతిష్ట చేసిన శాకోబా ఆశయం ఎందుకూ పనికి రాకుండా పోతుంది..' అన్నాడు.

వెనుక నుంచి పోలీసులు తమను తరుముకుంటూ వస్తున్నారన్న టెన్షన్ థగ్గులందరి వదనల్లోనూ ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అయినా సరే శాకోబా పేరు వినబడేసరికి అప్రయత్నంగా చేతులు ఎత్తి, శివాలెక్కినట్టు చిందులు తొక్కారు.

'థగ్గుల ప్రాబల్యాన్ని పెంచటం కోసం అవిరళంగా కృషి చేస్తున్న మహా గురువుకు వందనం... అభివందనం'' అంటూ కాళికకు జేజేలు పల్కటానికి సిద్ధపడ్డారు.

జయజయ ధ్వానాలు చేస్తే తమ ఉనికి వెంటనే బట్టబయలు అయి పోతుందని తెలుసు కాబట్టి వెంటనే అడ్డుకున్నాడు వారిని నాయకుడు.

'ఇటువంటి పరిస్థితి ఏదైనా వస్తే జాగ్రత్తలు తీసుకోవటం కోసం సరయిన ప్రదేశాన్ని సిద్ధం చేసి వుంచాను... మన విగ్రహాన్ని వెంటనే అక్కడికి తరలించాలి. మన జాడలు ఎవరికీ అగుపించకుండా చెరిపేయాలి' అన్నాడు.

'మనం మన పనుల్లో వుంటే ఆ పోలీసులు చూస్తూ నిలబడతారా? ఇక్కడికి వచ్చేసి మన భరతం పట్టకుండా వదిలి పెడతారా?' ప్రశ్నించాడు చెంపదెబ్బ తిన్న థగ్గు. అతని వెనుకవున్న నలుగుర్నీ దగ్గిరికి పిలిచి వారి చెవిలో ఏదో చెప్పాడు నాయకుడు.

మొఖమంతా నవ్వుల మయం అయిపోతుండగా – బయటికి పరిగెత్తారు వాళ్ళు. సమావేశమందిరం వెనుక భాగంలో వున్న గదిలోకి బయలుదేరారు మిగిలిన వారందరూ.

***

'వెతకండి – ఒక్క బండని కూడా వదల వద్దు. ఒక్క పొదని కూడా బైపాస్ చేయవద్దు. అంగుళం అంగుళం అతి జాగ్రత్తగా గాలించండి' ఒక పెద్దబండ మీద నిలబడి తన కానిస్టేబుల్స్‌ని ఉత్సాహపరిచాడు ఇన్స్‌పెక్టర్.

అతని మాటలు ముగియటం – నిప్పురవ్వల్ని వెదజల్లుతూ నాలుగు తారాజువ్వలు గాలిలోకి లేవటం ఒకేసారి జరిగింది.

గతంలో ఆ కోట శిథిలం కాకముందు అక్కడ నివసించిన నవాబు వంశీయులు ఉత్సాహం అధికం అయినప్పుడల్లా తారాజువ్వల్ని వెలిగించి గాలిలోకి వదిలే వాళ్ళట...

ఇప్పుడు కూడా వాళ్ళు ఆ పనే చేస్తున్నారా??

ఒకదాని వెనుక ఒకటిగా పైకి లేవటం మొదలుపెట్టిన ఆ బాణా సంచాని గట్టిగా గమనించేసరికి, తాము విన్న దయ్యాల కథలన్నీ గుర్తుకు వచ్చి, అదోరకమైన భయానికి గురి అయ్యారు కానిస్టేబుల్స్ అందరూ.

'పిచ్చి ఆలోచనలు చేయకండి... అవి దయ్యాల పనులు కాదు – మనల్ని ఏమార్చటానికి మనుషులే చేస్తున్నారు... వదండి ముందుకు' బిగ్గరగా అరిచి అందరీని హెచ్చరించాడు ఇన్స్‌పెక్టర్.

ఎంతగా ధైర్యాన్ని కూడగట్టుకున్నా, మొదట విలసిల్లిన ఉత్సాహం కనుమరుగు అయిపోయింది కానిస్టేబుల్స్‌లో. అతి నెమ్మదిగా కదిలారు వాళ్ళు. కోట ముందున్న బండల్ని దాటి శిథిల మందిరాల దగ్గిరికి పోయేసరికి, మటుమాయం అయిపోయాయి అక్కడ థగ్గులు బస చేసిన జాడలు.

పాదాల ముద్రలు కూడా కనిపించకుండా పోయాయి సమావేశమందిరంలో. వెనుకగదిలో వున్న విగ్రహం కూడా ఎటో తీసుకుపోబడింది.

***

నడిచి నడిచి పాదాలు ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయనీ యాసుకీ ఎంత గోల చేస్తున్నా వినిపించుకోలేదు షాడో. అర్థరాత్రి గడిచిన తర్వాత కూడా ప్రయాణాన్ని కొనసాగించాడు.

'పోలీసులు ఎప్పుడో వెనుకబడి పోయారు. ఈ చీకట్లో మనల్ని వెంటపడి తరమటం కూడా కష్టమే. ఎక్కడయినా కొద్దిసేపు ఆగి విశ్రాంతి తీసుకుందాం' తొలిఝాము ప్రవేశిస్తున్న సమయంలో ఉన్నట్లుండి ఎనౌన్స్ చేసింది యాసుకీ.

ముస్తఫా హాస్పిటల్ దగ్గిర ప్రేలిన బాంబు సమాచారం ఆధారంగా వింజరాకోట వరకూ రాగలిగిన పోలీసులు, చీకటి మూలంగా తమను వదిలేస్తారంటే






మా ఇంటి ముందు ఓ గాడిద చనిపోయింది. వెంటనే వచ్చి తీసికెళ్ళండి అంటూ ఫోన్ చేశాడు రాజారావు మున్సిపాల్టీ వాళ్ళకి.

ఇంటి ముందు అదొక్కటే చచ్చిపడి వుందా? దాని బంధువులు ఎవరూ రాలేదా? అంటూ అలవాటులో పొరపాటుగా అడిగాడు ఆ గుమాస్తా!

నేను ఇప్పుడు ఫోన్ చేసింది దాని బంధువులకే! అంటూ ఫోన్ పెట్టేశాడు.రాజారావు.

నమ్మబుద్ధి కాలేదు షాడోకి.

'వాళ్ళని ఎవరో వెనుక నిలబడి గైడ్ చేస్తున్నారు.. ఆ గైడ్ చేసేది స్పెషల్ బ్రాంచి వాళ్ళయితే మనకి ప్రమాదం తప్పిపోయినట్టు కాదు... వెంట వస్తున్నట్టే!' ఓపికగా చెప్పాడు యాసుకికి.

తల ఊపి తిరిగి నడక మొదలు పెట్టవలసిన యాసుకీ ఆ పని చేయలేదు.

'పాములు పట్టుకుని బ్రతికేవాడివి... పోలీసులు గురించి, స్పెషల్ బ్రాంచిని గురించి చాలా బాగా తెలిసినట్లు ఎలా మాట్లాడ గలుగు తున్నావ్?' అని అడిగింది.

సందర్భం చూసుకుని తను ఆ దేశంలోకి ఎందుకు వచ్చాడో తెలియ పరచటమే మంచిదన్న ఆలోచన చేస్తున్నాడు షాడో. వెంటనే పాంటు జేబులోనుంచి ఒక సిగరెట్‌ని బయటికి తీశాడు.

'బీడీలు కదా నువ్వు కాల్చేది... సిగరెట్టు ఎక్కడి నించి వచ్చింది?' అని అడగబోయి ఆఖరి క్షణంలో ఆగిపోయింది యాసుకీ... తాను ఇచ్చిన డబ్బుతో మంచి పాంటు షర్టూ ఖరీదు చేసి హేండ్‌సమ్‌గా తయారయ్యాడు అతను. బీడీలకు బదులు సిగరెట్లు కూడా అప్పుడే కొనుక్కొని వుంటాడు.

'నీకు కొన్ని విషయాలు వివరంగా చెప్పాలి. ఆగిన వాళ్ళం ఎలాగూ ఆగిపోయాం కాబట్టి కుదురుగా కూర్చో..' సిగరెట్ పొగను గుండెల నిండా పీల్చుకుంటూ అన్నాడు షాడో.

'నువ్వు చెప్పేది తర్వాత వింటాను. ముందు నేను చెప్పేది నువ్వు విను. వింటావా?' సడన్‌గా ప్రశ్నించింది యాసుకీ.

తిరిగి తనను బోర్డర్స్ దాటించమని ఇంకోసారి అడిగితే ఎలా నచ్చ చెప్పాలో వెంటనే అవగతం కాలేదు షాడోకి.

'నేను సరిహద్దుల్ని దాటి అవతలికి పోవాలని అనుకున్నది ఎందుకంటే రాజస్థాన్ రాష్ట్రంలో స్మగ్లర్ రామ్‌దయాళ్ సోదరులను కలుసుకోవటానికి... వాళ్ళను కలిసి అతి ముఖ్యమైన ఒక మాటను చెప్పటానికి..' సూటిగా మాట్లాడటం మొదలు పెట్టింది యాసుకీ.

ఎప్పుడయితే ఆమె నోటి వెంట రామ్‌దయాళ్ సోదరుల ప్రసక్తి బయటికి వచ్చిందో అప్పుడే తల గిర్రున తిరిగిన సెన్సేషన్ ఇంకోసారి కలిగింది షాడోకి.

పంచపాండవుల మాదిరి సరిగ్గా ఐదుగురే వుంటారు వాళ్ళు. పెద్దవాడు రామ్‌దయాళ్. ఆ తర్వాత రంగరాజు, దీనబంధు, ధనుష్కోటి... ఆఖరి వాడు తుకారాం... సరిహద్దులకు ఇవతల అవతల నిరభ్యంతరంగా నిరాటంకంగా సాగిపోతూ వుంటాయి వారి స్మగ్లింగ్ కార్యక్రమాలు.

షాడోకి ఆప్తమిత్రులు వారందరూ... అతను దొంగగా జీవితం గడిపినప్పుడు ఆరంభమైన వారి స్నేహం ఇప్పటికీ అప్రతిహతంగా కొనసాగుతూనే వున్నది.

ఆలోచన కలిగినవాడు రామ్‌దయాళ్... అత్యంత ఆవేశపరుడు రంగరాజు. అన్నగారి మాటను జవ దాటటం అలవాటు లేదు తమ్ముళ్ళకి. వాళ్ళ అభీష్టాలకి విరుద్ధంగా నడుచుకోవటం తెలియదు అన్నగారికి.

వాళ్ళతో పని ఏమిటి ఈ పిల్లకి??

షాడో మనసులో సుడులు తిరగటం మొదలు పెట్టిన ప్రశ్నలను గమనించ లేదు యాసుకీ...

'స్మగ్లర్ రామ్‌దయాళ్‌కి గజదొంగ షాడోతో చాలా పరిచయం వుందని అందరూ చెప్పుకుంటూ వుంటారు. నాకు ఆ షాడో ఎక్కడ వుంటాడో అడ్రసు కావాలి. అందుకే నేను సరిహద్దుల్ని దాటి వెళ్ళే పని పెట్టుకున్నాను...' చకచకమంటూ చెప్పేసింది.

ఛట్‌ఛట్‌మని చెంపదెబ్బలు పడినట్లు ఫీల్ అయిపోయాడు షాడో. నోరు తెరిస్తే మాట సరిగ్గా బయటికి వస్తుందో రాదోనన్న అనుమానం కలిగి మౌనంగా వుండిపోయాడు.

అందమైన కళ్ళతో అమాయకంగా చూసే ఈ పిల్ల తన కోసం సరిహద్దులు దాటటానికి సిద్ధపడిందా??

ఎందుకో అడగటానికి సంకోచించాడు షాడో, తనెవరో చెప్పకపోతే ఆమె ఆ మాటను బయట పెట్టేది కాదేమో అని కూడా అనిపించింది అతనికి.

'ఇప్పుడున్న ఈ పరిస్థితుల్లో నా అంతట నేనుగా సరిహద్దుల్ని దాటి అవతలకు పోలేను సరికదా – నువ్వు కూడా నాకు సహాయం చెయ్యలేవు. కాబట్టి నేను షాడోని కలుసుకొనే ఆలోచనను విరమించుకుంటున్నాను' ఉన్నట్టుండి చెప్పిందామె.

ఇంకో చెంపదెబ్బ పడినట్లు అయింది షాడోకి... వెంటనే తన ఆశ్చర్యాన్ని అణుచుకుని.

'అయితే నువ్వు ఎక్కడ నివసిస్తూ వుంటావో చెప్పు. తీసుకు పోయి అక్కడ దింపుతాను' అన్నాడు.

'నేను వచ్చినదారినే వెనక్కిపోవటానికి నీకు ఈ విషయం చెప్పటం లేదు.. గుంపుగా వచ్చి మీదపడే హంతకుల్ని వట్టి చేతులతో ఎదిరించగల సాహసం నీకు వుంది. భయంకరమైన పాముల్ని పట్టుకునే నేర్పు వుంది. అన్నిటికీ మించి మిలటరీ అధికారుల్ని, పోలీసుల్ని ఏమార్చగల తెలివి వుంది. నాకు నువ్వు సాయం చెయ్యాలి. నీకు ఎంత డబ్బు కావాలంటే అంత డబ్బు ఇస్తాను... చేస్తావా రాజా మియా?' బేలగా అడిగింది యాసుకీ.

తనెవరో ఆమెకు చెప్పవలసిన అవసరం లేదని తేటతెల్లం అయ్యేసరికి మహా ఆనందం అనిపించింది షాడోకి. తాను వచ్చిన పని ఏమిటో ఆమెకు చెప్పి ఏదో ఒకవిధంగా వదిలించుకోవాలన్న ఆలోచన కూడా చెయ్యనక్కరలేదని తెలిసి ఇంకా ఇంకా సంతోషం కలిగింది.

'మాట్లాడవేమిటి రాజామియా? నాకు సాయం చెయ్యటం నీకు ఇష్టం లేదా?' యాసుకీ ఆత్రుతగా రెట్టించేసరికి తన ఆలోచనల్ని తనలోనే అదుముకున్నాడు అతను. సమాధానం చెప్పటానికి నోటిని తెరిచాడు గాని మాటలు బయటికి రాకముందే దూరంలో నుంచి వినవచ్చింది మోటార్ వెహికల్ ఏదో వస్తున్న సవ్వడి. కనులు చిట్లించుకు చూసేసరికి మిణుకుమిణుకుమంటూ కనిపించాయి హెడ్‌లైట్లు.

'అన్ని విషయాలు తర్వాత మాట్లాడుకుందాం... పోలీసులు మనల్ని వెంటాడుతున్నట్టే కనిపిస్తోంది.. పద పద...' అంటూ ఆమె చేయి పట్టుకుని మళ్ళీ పరుగు మొదలు పెట్టాడు.

***

'చంచేలీ గుట్టలు ఎక్కడ వున్నాయో వారికి తెలియాలి. ముందు అర్జంటుగా ఆ పని చూడండి' ఝుంఝుం బస్తీ గెస్ట్‌హౌస్‌లో కూర్చుని తన సెక్రటరీలను ఆదేశించాడు గంగారాం.

ప్రాణాలు కోల్పోయిన బిగ్గూ తాతని అతను పడిపోయిన ప్రదేశంలోనే వదిలిపెట్టి తొలి ఝాము వేళలో తిరిగి వచ్చారు అతనూ – బిందూ.

వచ్చీరావడం తోటే ఆలయం దగ్గిరికి పోయి అమ్మవారి సుప్రభాత సేవ చేసుకున్నాడు గంగారాం. ఆ తరువాత గెస్ట్ హౌస్‌లో కొలువు తీరాడు.

అతను చెప్పినది వినగానే లాప్‌టాప్‌లు ఓపెన్‌చేసి రకరకాల యాంగిల్స్‌లో ఇన్ఫర్మేషన్ సంపాదించే ప్రయత్నాలు మొదలు పెట్టారు అతని సెక్రటరీలు అందరూ.

ఉత్తరప్రదేశ్‌లో ఏడు ప్రదేశాల్ని చంచేలీ గుట్టలుగా పిలుస్తారని అన్నాడు ఒకతను. మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో యేకంగా పదిహేడు గుట్టలున్నాయి తేల్చారు మరో ఇద్దరు.

## ■ తెలుగు ప్రేక్షకులు మహా తెలివిగలవారు...

తమిళ తంబిలకు ఎమోషన్స్ ఎక్కువట! అదే తెలుగు ప్రేక్షకులకు తెలివి ఎక్కువట! ఈ మాట అంది ఎవరో కాదు దేశముదురు పోరి హన్సిక! తమిళంలో నెంబర్ వన్‌గా వున్న మీకు తెలుగులో అంత పేరు ఎందుకు రాలేదు? అని అడిగితే పై విధంగా సమాధానం చెప్పింది.

''తెలుగులో నెంబర్ వన్ పొజిషన్‌కి రావాలంటే చాలా కష్టం. అందుకే తెలుగు మీద పెద్దగా ఆశలు పెట్టుకోలేదు. 'దేశముదురు' అప్పుడే నాకు ఆ ఛాన్స్ వచ్చేది. ఇప్పుడు చాలా కష్టం. అయినా తెలుగు ప్రేక్షకులు చాలా తెలివైన వారు. తమిళ తంబిలంత ఎమోషన్స్ కాదు. తెలుగువారిని మెప్పించడం అంత తేలికైన పని కాదు. అందుకే తెలుగులో నెంబర్ వన్ పొజిషన్ మీద ఆశలు పెట్టుకోదలచుకోలేదు. అందుకే మంచి పాత్ర దొరికితేనే చేస్తున్నాను. ప్రస్తుతం నటిస్తున్న 'దేనికైనా రెడీ' నాకు తెలుగులో బ్రేక్ ఇస్తుందని అనుకుంటున్నాను'' అంటూ తెలుగు వారి మీద తన కున్న అభిప్రాయాన్ని తెలిపింది.



'మనకి కావాల్సింది మామూలు గుట్టలు కాదు.... బిగ్గూ తాత మాదిరి అజ్ఞాతంలో బతికే థగ్గులున్న గుట్ట. ఒకసారి ఆ ముసలివాడు చెప్పిన మాటల్ని గుర్తు చేసుకో... థగ్గులు ఇప్పుడు ఈ చుట్టుపక్కల ఎవరూ లేరని అన్నాడు... ముల్తాన్‌సిటీ దగ్గిరే ఎవరో వున్నట్టు చెప్పాడు' వారి హంగామానంతా ఓపికగా పరికిస్తున్న బిందు – ఉన్నట్టుండి మాట్లాడింది.

'అది ఎప్పుడో అరవై సంవత్సరాల క్రిందట మాట అని కూడా చెప్పాడు కదా..' సాలోచనగా అన్నాడు గంగారాం.

'మనకి దగ్గిర్లోనే ఒక ముసలి థగ్గు నివసిస్తున్నట్టు ఇప్పటిదాకా మనకి తెలియదు.. అక్కడి వాళ్ళు కూడా అదేవిధంగా అజ్ఞాతంలో బతుకుతూ వుండి వుండవచ్చు కదా...' అన్నది బిందు.

'అరేయ్... సరిహద్దులకి అవతల చూడండిరా' వెంటనే సెక్రటరీలకు ఆర్డర్ ఇచ్చాడు గంగారాం.

ఎంతో సమయం పట్టలేదు.. పది పన్నెండు నిముషాల తరువాత ప్రింటర్ సహాయంతో ఒక పెద్ద మాప్‌ని తయారుచేసి చూపించాడు ఒక సెక్రటరీ.

'ముల్తాన్‌కి నలభై రెండు కిలోమీటర్ల దూరంలో చంచేలీ గుట్టలున్నాయి... మన హిందువులు కొంచెం ఎక్కువగా కనిపించే ప్రదేశమని చెప్పబడుతోంది..' అని చెప్పాడు.

అతను తయారుచేసిన మేప్‌లో ఆ గుట్టలున్న ప్రదేశం వంక చూసి, తర్వాత బిందుకేసి చూశాడు గంగారాం.

'బయటికి తెలిస్తే కులకర్ణిగారు కదలనివ్వరు. హోమ్ మినిస్టర్ గారికి తెలిస్తే హౌస్ అరెస్టు అని కూడా అనవచ్చు. రెండో కంటికి తెలియకుండా వెళ్ళాలి మనం..' సాలోచనగా అన్నది ఆమె.

'గురువుగారు అబ్జక్ట్ చేస్తే?' సందేహాన్ని వెలిబుచ్చాడు గంగారాం.

'చేసినప్పుడు చూసుకుందాం... ముందు మనం బయలుదేరాలి. బిగ్గూ తాత చెప్పినవి తలుచుకుంటుంటే చాలా భయం వేస్తోంది' అన్నది బిందు.

అవసరం అయితే ఎటువంటి సాహసానికైనా సిద్ధం కాగల ఆమె నోటి వెంట భయమనే పదం వెలువడేసరికి, కుషన్ చైర్లో కుదురుగా కూర్చోలేకపోయాడు గంగారాం.

వారిద్దరి సంభాషణను క్లోజ్‌గా ఫాలో అవుతున్నారు సెక్రటరీలు.

'గురువుగారు అటుకేసి వెళ్ళిన తర్వాత సరిహద్దులన్నీ టైట్ అయిపోయాయని ఒక వార్త... ఫ్లయిట్‌లో వెళ్ళటానికి కూడా వీలు పడక పోవచ్చు..' అన్నాడు ఒకతను.

'వాళ్ళు వీలు పడనిచ్చేది ఏముంది? దుబాయ్ దాకా వెళ్ళి అటు నుంచి టిక్కట్ బుక్ చేస్తే పని జరిగిపోతుంది..' అన్నాడు మరో సెక్రటరీ.

'రిస్కుతో కూడిన పని.. బిందు మేడమ్ ఐడెంటిటీ బయటికి వస్తే స్పెషల్ బ్రాంచి నిద్రపోదు. వెంటపడి తరుముతుంది' అన్నాడు ఇంకో వ్యక్తి.

'నోటికి వచ్చిన వాగుళ్ళు వద్దు. పని జరిగేందుకు సరియైన మార్గం చెప్పండి.. సొల్లు బందు చేయండి' ఉన్నట్లుండి కోపంగా అన్నాడు గంగారాం.

సమాధానం చెప్పటానికి చేతకాలేదు కాబోలు – ఒకరి మొఖాలు ఒకరు చూసుకుంటూ నిలబడిపోయారు సెక్రటరీలు అందరూ.

'లాలా... లాలా ఎక్కడున్నాడు?' సడన్‌గా అడిగింది బిందు.

సీరియస్‌గా వున్న గంగారాం మొఖం ఒక్కసారిగా నవ్వుల మయం అయిపోయింది.

విమానాలు నడిపే వృత్తిలో వున్న పైలట్లందరిలోకి అత్యంత మేధావి పైలట్ ఆ లాలా... ముక్కుకు సూటిగాపోయే మనస్తత్వం వల్ల నికార్సుగా పనిచేసే ఉద్యోగాల్లో నిలదొక్కుకో లేకపోయాడు. తను అడిగిన ఎమౌంట్‌ని ఇవ్వగలిగిన వాళ్ళు ఎటువంటి పని అప్పజెప్పినా సమర్థవంతంగా పూర్తి చేస్తాడు.

హెలీకాప్టర్లు నడపటం అతని స్పెషాలిటీ.. ఎటువంటి వాతావరణం లోనైనా సరే సురక్షితంగా ప్రయాణం చేయటంలో దిట్ట.

'చూడండిరా... ఆ లాలాగాడు నాలుగు గంటల్లో నా ముందుండాలి... వెతకండి ఎక్కడున్నాడో' రెండో ఆలోచన లేకుండా ఆర్డర్ ఇచ్చాడు గంగారాం.

***

నలభై మూడు ఇళ్ళు, యాభై రెండు కుటుంబాలు, నాలుగు వందల ఇరవై ముగ్గురు జనాభా నివసించే ప్రాంతం జుకారా గ్రామం. మూడే మూడు వీధులు కలిగి వుంటుంది.

షాడో, అతని వెనుకే యాసుకీ ఆ వీధుల్లో మొదటి దాన్ని చేరుకునే సమయానికి అరుపులతో కేకలతో దద్దరిల్లిపోతోంది రెండో వీధి. పొడుగాటి కర్రల్ని పట్టుకుని అటుకేసి పరుగులు తీస్తూ కనిపించారు గ్రామం లోని ఆడ మగ అందరూ.

కొత్తమొఖాలు ఏవి కనిపించినా అనుమానంగా చూసి, పొలిమేర్లలో నుంచే అవతలికి పంపిచేయటం అలవాటు ఆ గ్రామస్తులందరికీ.

రెండో వీధిలోని గందరగోళం కారణంగా తమను అడ్డుకునేవారు ఎవరూ లేక పోవడంతో, నిరాటకంగా లోపలికి వచ్చేశారు వారిద్దరూ.

'ఏమయింది భాయీ? ఏమిటి సందడి?' కర్ర నొకదాన్ని పట్టుకుని అందరి కంటే వెనుకగా అటుపోతున్న గ్రామస్తుడొకతన్ని అడిగాడు షాడో.

'పాములు భాయీ... జమిలి పాములు.. కొండల్లో నుంచి వచ్చి సుబుకూ దాదా ఇంట్లో తిష్టవేశాయిట..' తనను పలుకరించింది పరాయి వాళ్ళనే సంగతిని పట్టించుకోకుండా చెప్పి, వడివడిగా వెళ్ళిపోయాడు ఆ గ్రామస్తుడు.

'స్వర్గానికి పోయినా సవతిపోరు తప్పదన్నట్టు ఎక్కడికి పోయినా నీకు పాముల ప్రసక్తి వినిపించకుండా వుండదు కదా?' నవ్వుతూ షాడోని అడిగింది యాసుకీ.

మట్టి కొట్టుకుపోయి వుంది అందమైన ఆమె మొఖం. మలినపడి వున్నాయి దుస్తులు. అయినా సరే ఆకర్షణీయంగానే వున్నది ఆమె రూపం.

పరిచయం అయిన క్షణం నుంచీ అప్పుడప్పుడు ఆమె వంక తేరిపార చూస్తూనే వున్నాడు షాడో. అలా ఎందుకు చూస్తున్నాడో అతనికీ తెలియదు..

ఇప్పుడు ఆమె నవ్వుతూ మాట్లాడేసరికి చటుక్కున తెలిసిపోయింది కారణం....

అంతకుముందు పరిచయం లేకపోయినా, ఎక్కడో చూసినట్లే వుంది ఆమె రూపం.. తనకు చాలా బాగా కావాల్సిన వారు ఎవరికో ఆమెకు చాలా దగ్గర బంధువు అయివుండాలన్నట్లుగా అనిపిస్తోంది.

ఎవరై వుంటారు?

**(ఇంకా ఉంది)**






***అరుణ్ నువ్వు చాలా అదృష్టవంతుడివిరా! అన్నాడు తరుణ్.***

*ఎందుకు? అంటూ ప్రశ్నించాడు అరుణ్.*

*అదృష్టం కాకపోతే మరేమిట్రా? అటు పిఏగానూ, ఇటు టైపిస్ట్‌గానూ ఇద్దరు అందమైన అమ్మాయిలను పెట్టుకుని ఎంజాయ్ చేస్తున్నావు గదా? అందుకు అన్నాడు తరుణ్.*

*నీ మొహం! వాళ్ళిద్దర్నీ మా ఆవిడ అపాయింట్ చేసింది. వాళ్ళిద్దరూ మా బాబాయిగారి అమ్మాయిలు! నాకు సిస్టర్స్! అంటూ చావు కబురు చల్లగా చెప్పాడు అరుణ్.*

***



*టీచర్ వాస్తవానికీ, నమ్మకానికి తేడా ఏమిటండి అంటూ అడిగాడు ఓ విద్యార్థి.*

*నేను మీకు పాఠం చెప్పడం వాస్తవం నాయనా....దాన్ని మీరు వింటున్నారు అనుకోవడం నమ్మకం అంటూ వివరించాడు ఆ టీచర్.*





# మధుబాబు

9

# హంటర్ షాడో

అంతకుముందు పరిచయం లేకపోయినా, ఎక్కడో చూసినట్లు అనిపిస్తున్న యాసుకీ రూపం అదోరకమైన అనీజీనెస్‌ని క్రియేట్ చేస్తోంది షాడో హృదయంలో. అయితే ఆ పాయింట్‌ని పట్టుకుని అదేపనిగా తల పగుల కొట్టుకునే అవకాశం మాత్రం ఇప్పుడు కూడా లభించలేదు అతనికి.

'చంపండి... వాటిని చంపండి' అంటూ కేకలు మరింత బిగ్గరగా వినిపించటమే అందుకు కారణం.

'పద రాజుమియా... అదేమిటో చూద్దాం. త్వరగా పద' అంటూ యాసుకీ తొందర పెట్టడంతో తన ఆలోచనల్ని తనలోనే అదుముకుని రెండో వీధిలోకి పరిగెత్తాడు.

గుంపుగా నిలబడి వున్నారు ఒక ఇంటిముందు గ్రామం లోని జనం. చిన్నా పెద్దా, ఆడ మగ అందరూ అక్కడే కనిపిస్తున్నారు.

చెక్కలతో నిర్మించబడింది వారు చూస్తున్న ఇల్లు. నిర్మించి చాలాకాలం అయినట్టు చాలా పాతగా కనిపిస్తోంది.

'దీన్ని కట్టి ఎంతకాలం అయి వుంటుందని నీ ఉద్దేశ్యం?' గుంపు వెనుక నిలబడి తను కూడా ఆర్తిగా ఆ కట్టడం వంక చూస్తూ షాడోని అడిగింది యాసుకీ.

'మా తాత ముత్తాతలకు తెలియదు. వాళ్ళ ముత్తాతలకు కూడా తెలుసని మేము అనుకోవటం లేదు' వెంటనే సమాధానం ఇచ్చాడు ఆమె ముందు నిలబడి వున్న గ్రామస్తుడు ఒకతను.

సమాధానం అయితే ఇచ్చాడుగాని, వెనక్కి తిరిగి ఆమె వంక చూడ లేదతను. చూపుల్ని ఆ కట్టడం మీది నించి కొంచెంగా కూడా పక్కకు తిప్పటం లేదు.

'జమిలి పాములంటే ఎలా వుంటాయి రాజుమియా? అనకొండల మాదిరి వుంటాయా?' మళ్ళీ షాడోని ఇంకో ప్రశ్న అడిగింది యాసుకీ.

సంతానం కోసం జతకట్టే పాములు రెండింటినీ జమిలి పాములంటారని ఆమెకు చెప్పే వ్యవధి లేక పోయింది.

జత కట్టటం మీదనే దృష్టిని కేంద్రీకరించి వుంటాయవి. చుట్టూ ఏం జరుగుతున్నా, ఎటువంటి ప్రమాదాలు పొంచివున్నా కొంచెంగా కూడా లెక్క చెయ్యవు. తమ తమకానికి అడ్డువస్తే అస్సలు సహించవు.

పొడుగాటి వెదురు గడ నొకదాన్ని పట్టుకుని, కట్టడం ద్వారంలో నుంచి లోపలికి పొడిచే ప్రయత్నం చేస్తున్నాడు ఒక గ్రామస్తుడు. ఒక్కసారిగా వినిపించింది పెద్ద బుస. గోధుమ రంగులో వున్న వెదురుగడ, చలి మంటలో పెట్టినట్టు నలుపురంగుకు తిరిగి పోయింది. ముక్కలు ముక్కలై విరిగి కింద పడిపోయింది.

కరెంట్ షాక్ కొట్టినట్లు అయింది కాబోలు - వెర్రిగా అరిచి, వెనక్కి పరిగెత్తుకు వచ్చాడు ఆ గ్రామస్తుడు.

'వద్దువద్దని చెపుతున్నా వినిపించుకోకుండా పెద్ద మొనగాడి మాదిరి పట్టుకున్నావ్ వెదురుగడని... వాటి విషం ఎంత శక్తి కలదో ఇప్పుడు తెలిసింది గదా... ఇంకెప్పుడూ వాటిని తక్కువగా అంచనా వెయ్యకు. వెళ్ళు వెనక్కి వెళ్ళు' అంటు అతన్ని దూరంగా నెట్టేశాడు ఒక వృద్ధ గ్రామస్తుడు.

చిమచిమలాడుతున్న చేతుల్ని తన దుస్తులకేసి రుద్దుకుంటూ అవతలికి పోతున్న ఆ గ్రామస్తుడి వంక జాలిగా



### జరిగిన కథ

థగ్గుల కాలం నాటి తరహా హత్యలు తిరిగి విజృంభించడంతో ఆ రహస్యం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి అవతలికి వెళ్ళాడు షాడో. అక్కడ యాసుకీ, ఆమెతోపాటు ఓ బాలుడు కూడా తారసపడ్డారు. బాలుడు ఇచ్చిన విలువైన సమాచారంతో షాడో, థగ్గులు రహస్య సమావేశం జరిపే వింజారాకోట స్థావరాన్ని కనిపెట్టి, ఫకీర్‌బాబాను థగ్గులు టార్గెట్ చేశారని తెలుసుకుంటాడు. షాడో,యాసుకీ కలుసుకుని, థగ్గుల నుంచి, పోలీసుల నుంచి తప్పించుకుంటారు. యాసుకీ తన కోసమే అన్వేషిస్తోందని తెలుసుకుని ఆశ్చర్యపోతాడు షాడో. ఈ లోపు గంగారాం,బిందూ థగ్గుల పూర్వచరిత్రపై కూపీ లాగే యత్నంలో బిగ్గుతాత వారికి చిక్కుతాడు. కానీ రహస్యం చెప్పకుండా ఆత్మ హత్య చేసుకుంటాడు.

చూస్తూ, మిగిలినవారిని ఉద్దేశించి మాట్లాడాడు ఆ వృద్ధుడు.

'తమకం తీరేవరకూ తమ ఏకాంతాన్ని భగ్నం చేసే వారిని ఊరికే వదిలి పెట్టవు అవి... వాటి మానానికి వాటిని వదిలేసి మన దారిన మనం పోవటమే మంచిది... కదలండి అందరూ ఇక్కడినించి. వెళ్ళిపొండి'.

గ్రామం మొత్తానికి పెద్దవాడి మాదిరిగా కనిపిస్తున్న ఆ వృద్ధుడి మాటల్ని వెంటనే వినిపించుకోవాలి అందరూ.... కాని ఆ పని జరగలేదు.

'పెళ్ళి కావటం లేదని పొద్దున్నే లోపలికి పోయింది జకారియా కూతురు. ఈ పాటికి ఆ పాముల దెబ్బకి మసీ బొగ్గుగా మారిపోయి వుంటుంది.' నిలబడిన చోటునుంచి కదలకుండా చెప్పాడు ఒక గ్రామస్తుడు.

అతను ఆ మాట చెప్పినప్పుడు అర్థమైంది షాడోకి. అందరూ అక్కడ గుమికూడి వుండటానికి కారణం.

మనుషులు నివసించే కట్టడం కాదు అది. పురాతన కాలం నించీ పవిత్రంగా చూసుకుంటున్న పూజా మందిరం. మనుష్యుల అలికిడి వినిపించదన్న నమ్మకంతో అందులోకి ఎంటర్ అయ్యాయి ఆ పాములు. ఆల్‌రెడీ ఒక మనిషి అక్కడ వుండటంతో ఆగ్రహంతో రగులుకు పోతున్నాయి.

అంతవరకూ మౌనంగానే తన బాధను భరిస్తున్నాడు లోపలికి వెళ్ళిందని అందరూ చెపుతున్న అమ్మాయి తండ్రి. ఇప్పుడు ఒక్కసారిగా బరస్ట్ అయ్యాడు అతను.

'తల్లీ... నా బిడ్డా... లేకలేక పుట్టావు... లేత వయస్సు లోనే గాలిలో కలిసి పోతున్నావా... నా తల్లీ...' అంటూ పెద్దగా శోకాలు మొదలు పెట్టాడు.

బింకంగా నిలబడి వున్న గ్రామస్తులందరి కళ్ళల్లోను సుడులు తిరిగాయి కన్నీళ్ళు. అందరినీ అవతలికి వెళ్ళి పొమ్మన్న వృద్ధుడికీ వచ్చింది దుఃఖం. షాడో పక్కన వున్న యాసుకీ కూడా వచ్చేసింది.

'ఆడపిల్ల అంటున్నారు రాజుమియా... ఇంకా పెళ్ళికాని పడుచని అంటున్నారు. ఏదో ఒకటి చేసి ఆమెను బయటికి తీసుకురాలేవా?' అతని చేయి పట్టుకుని అభ్యర్థించింది.

బుద్ధి జ్ఞానం వున్న వాడు ఎవడూ జమిలి పాముల జోలికి పోడని ఆమెకు చెప్పే ప్రయత్నం చేయలేదు షాడో. తను మెయింటైన్ చేస్తున్న పాముల వాడి వేషం దెబ్బతినే అవకాశం వుంది. తన గుట్టురట్టు అవకుండా ముందుకు అడుగువేయాలి. గ్రామస్తుడి చేతిలోని వెదురు గడ మసీ బొగ్గుగా మారిపోయినట్టు తను కూడా గల్లంతు అయిపోకుండా క్షేమంగా వుండాలంటే, అక్కడి నించి దూరంగా పారిపోవాలి. ఆ రెండు తప్ప మరో ఆప్షన్ అంటూ లేదు.

'తల్లీ... నా బంగారు తల్లీ' అంటూ కూతురిని తలుచుకుని మరోసారి ఆ తండ్రి బావురుమనేసరికి అదో మాదిరిగా తయారైపోయింది అతని మనస్సు.

'నువ్వు ఇక్కడే వుండు. పొరపాటున కూడా నా వెన కాల రాకు... ఒకవేళ నాకు ఏమైనా అయితే నీ దారి నువ్వు చూసుకో.. ఈ గ్రామంలోనే తిష్ట వేశావంటే ఏదో ఒక సమయంలో పోలీసులు వచ్చి పట్టేసుకుంటారు' అని యాసుకీకి జాగ్రత్తలు చెప్పి, ముందుకు అడుగువేశాడు.

'వద్దు... వద్దు నాయనా... పోవద్దు. వద్దు' అతను తమలో ఒకడు కాదనే సంగతిని మరిచిపోయి ఒకేసారి అరిచారు గ్రామస్తులు.

వినిపించుకోలేదు షాడో. కట్టడం ముందుకు పోయాడు. గుండెల నిండా గాలిని పీల్చుకుని ఒక్క సారిగా ఎగిరి దూకాడు లోపలికి.

***

హైటెన్షన్ వైర్స్‌లో కరెంటు ఎంత ఫాస్ట్‌గా ప్రయాణం చేస్తుందో అంతకు రెట్టింపు వేగంతో బంగ్లాదేశ్‌లోకి ఎంటర్ అయింది పైలట్ లాలాకోసం గంగారాం సాబ్ వెతుకులాడుతున్న వార్త.

నాలుగో, నలభై రెండో బ్రాంచి ఆఫీసులున్నాయి గంగారాం సాబ్‌కి ఆ దేశంలో.. క్షణాలమీద ఎలర్ట్ అయిపోయారు వాటి మేనేజర్స్ అందరూ.

'వెతకండి... ప్రతి వీధిని, ప్రతి గల్లీని వెతకండి... ఇంకో అరగంటలో అతని ఆచూకీ మనకి తెలిసితీరాలి..' అంటూ తమ అనుచరులకు ఆదేశాలు జారీచేశారు వాళ్ళు.

'ఇంతగోల దేనికి సారూ? ఫోన్ అంటూ ఒకటి వుంది .కదా... ఆ పైలట్ గారి నెంబరుకు ఒక్కరింగు కొడితే పని జరిగిపోతుంది కదా..' తను ఎవరి దగ్గిర పని చేస్తున్నాడో



# నవ్య వీక్లి-విశ్వపతి సంయుక్త నిర్వహణలో



# సింగిల్ పేజీ కథలు కార్టూన్ల పోటీ



## సింగిల్ పేజీ కథకు రూ. 1,000 చొప్పున
## 10 కథలకూ రూ. 10,000 నగదు బహుమతి

## కార్టూన్‌కు రూ. 500 చొప్పున
## 12 కార్టూన్లకూ రూ. 6,000 నగదు బహుమతి

### సింగిల్ పేజీ కథ నిబంధనలు

- కథ తెలుగు వారి జీవితాన్ని ప్రతిబింబించాలి.
- కథ 500 పదాలకు మించకుండా కాగితానికి ఒకవైపునే రాసి పంపాలి. దస్తూరి చక్కగా అర్థమయ్యేలా ఉండాలి. డి.టి.పి. చేసి పంపితే మరీ మంచిది.
- హామీ పత్రం విధిగా జత చేయాలి. కవరు మీద 'నవ్య వీక్లీ సింగిల్ పేజీ కథల పోటీకి' అని స్పష్టంగా పేర్కొనాలి.
- బహుమతి పొందిన కథలు 'నవ్య' వీక్లీలో ప్రచురితమవుతాయి.
- పోటీ గడువు తేదీని పొడిగించేందుకు కానీ, అర్హమైన రచనలు రాకపోతే బహుమతుల్లో మార్పులు చేసేందుకు కానీ 'నవ్య వీక్లి' యాజమాన్యానికి సర్వహక్కులూ ఉన్నాయి.
- కథల ఎంపిక విషయంలో తుది నిర్ణయం నవ్య సంపాదక వర్గానిదే! ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు కాని, వాద ప్రతివాదాలకు కాని తావు లేదు. ప్రచురణకు అనర్హమైన కథలను తిప్పి పంపడం సాధ్యం కాదు.

### కార్టూన్ల నిబంధనలు

- కార్టూన్ 26x15 సెం.మీ. సైజుకి మించకూడదు. సరికొత్తవై ఉండాలి. పాత కార్టూన్లను 'కాపీ' కొట్టి పంపరాదని మనవి.
- ఒక కార్టూనిస్ట్ ఎన్ని కార్టూన్లనైనా పంపించవచ్చు.
- కార్టూన్‌ను మల్టీ కలర్స్‌లో మాత్రమే గీసి పంపించాలి. బ్లాక్ & వైట్ కార్టూన్లు పోటీకి అనర్హం.
- కార్టూన్ల వెనక మీ పేరూ, అడ్రసూ రాసి, కవరు మీద 'నవ్య వీక్లి కార్టూన్ల పోటీకి' అని స్పష్టంగా పేర్కొనాలి.
- పోటీ గడువు తేదీని పొడిగించేందుకు కానీ, అర్హమైన కార్టూన్లు రాకపోతే బహుమతుల్లో మార్పులు చేసేందుకు కానీ 'నవ్య వీక్లి' యాజమాన్యానికి సర్వహ క్కులూ ఉన్నాయి.
- కార్టూన్ల ఎంపిక విషయంలో తుది నిర్ణయం నవ్య సంపాదక వర్గానిదే! ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు కాని, వాద ప్రతివాదాలకు కాని తావు లేదు. ప్రచురణకు అనర్హమైన కార్టూన్లను తిప్పి పంపడం సాధ్యం కాదు.

**సింగిల్ పేజీ కథలు, కార్టూన్లు పంపవలసిన చిరునామా**

నవ్య వీక్లీ
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్
ప్లాట్ నెం. 76, రోడ్ నెం 70
అశ్వనీ లే అవుట్, హుడా హైట్స్
జూబ్లీ హిల్స్
హైదరాబాద్-500033

## సింగిల్ పేజీ కథలు, కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేది

# 13 అక్టోబర్ 2012


ఆ మేనేజర్‌కి సలహా ఇచ్చాడు జతిన్‌పురాలో ఒక తెలివైన అనుచరుడు.

చటుక్కున తన జేబులోనుంచి సెల్‌ఫోనుని బయటికి తీశాడు మేనేజర్. 'నెంబరు చెప్పు' అంటూ ప్రాంప్ట్ చేశాడు.

తెల్లమొఖం వేశాడు ఆ అనుచరుడు. తను అంత గొప్ప సలహా ఇచ్చినందుకు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయి పోతున్నవాడు కాస్తా డీలా పడిపోయాడు.

'తెలివి నీకు ఒక్కడికే కాదు... ఎదుటి వాళ్ళకి కూడా వుంటుంది. ఆ లాలా ఫోన్ నెంబరు తెలిస్తే ఈ కబురు మనదాకా రాదు. గంగారాం సాబ్ దగ్గిరే సెటిలైపోయి వుండేది... ఇంకెప్పుడు చచ్చు సలహాలు ఇవ్వకు. పోయి పని జరిగేమార్గం చూడు' చాచిపెట్టి అతని చెంప పగల గొట్టాలన్నంత కోపాన్ని బలవంతంగా అదుముకుంటూ చెప్పాడు మేనేజర్.

చింతాకంత అయిన మొఖంతో ఆ బిల్డింగ్‌లో నుంచి బయటికి వచ్చాడు ఆ అనుచరుడు. ఎనిమిది గంటలే అయింది అప్పటికి సమయం. రాత్రి తాగిన మందు తాలూకు హేంగోవర్ ఇంకా కొంచెం మిగిలే వుంటుంది ఆ టైములో. అయినాసరే ఓరగా తీసివున్న ఒక మందు దుకాణం తలుపుల్ని విసురుగా తెరిచి లోపలికి పోయాడు అతను.

'పొద్దుపొద్దున్నే ఏదో చచ్చుసలహా ఇచ్చి వుంటావు. చితకకొట్టినంత పని చేసి మీ మేనేజర్ నిన్ను బయటికి తరి మేసి వుంటాడు. అంతేనా?' ఖాళీ అయిపోయిన బాటిల్స్‌ని డస్ట్‌బిన్‌లోకి విసురుతూ దుకాణాన్ని శుభ్రం చేసుకునే పనిలో వున్న యజమాని నవ్వుతూ కామెంట్ చేశాడు.

నోరు తెరిచి ఏదైనా అంటే, అతనితో కూడా చివాట్లు తినవలసి వస్తుందన్న భయంతో మౌనంగా వుండి పోయాడు అనుచరుడు. ఖర్చు తక్కువే అయినా కిక్కు గొప్పగా వుండే చీప్‌లిక్కర్ బాటిల్ నొకదాన్ని తీసుకుని, ఆ దుకాణం వెనుక వున్న రేకుల షెడ్లోకి పోయాడు.

'ఇదిగో... నీ వంటి కస్టమరే ఇంకోడు వున్నాడు షెడ్డులో... తీసుకున్న బాటిల్ ఖాళీ అయిందో లేదో చూసి చెప్పు'. చనువు చాలా ఎక్కువగా వుండటం వల్ల కాబోలు - వెనుకనుంచి పెద్దగా చెప్పాడు దుకాణం యజమాని.

తన బాటిల్‌ని ఒక రాతిదిమ్మ మీద పెట్టి, షెడ్డు చివరి భాగంలో కూర్చుని వున్న కస్టమర్ దగ్గరికి పోయాడా అను చరుడు.

'దూరంగా వెళ్ళిపో... నా దగ్గరికి రాకు' ఉరుము లాంటి కంఠంతో వున్నట్లుండి అతన్ని హెచ్చరించాడు ఆ కస్టమర్.

''నీకు మందేమయినా కావాలేమో అడగమనీ-' దూరంగానే నిలబడి నెమ్మదిగా మొదలుపెట్టాడు అను చరుడు.

మాట పూర్తిగా అతని నోటినుంచి బయటికి రాక ముందే రివ్వుమంటూ దూసుకువచ్చింది ఒక ఖాళీ బాటిల్.

చురుకుగా కదలగలడని పెద్దపేరు ఆ అనుచరుడికి. అతని కదలికలు చాలావేగంగా వుంటాయని మెచ్చు కుంటూ వుంటాడు అతని మేనేజర్.

అలవాటయిన వేగం కంటే రెండింతలు ఎక్కువ వేగంతో కదిలాడు అతను ఇప్పుడు. తన తలకేసి దూసుకు వచ్చిన బాటిల్‌ని తప్పించుకుని, దుకాణం లోకి పరి గెత్తాడు.

సానుభూతిగా చూసి, అలా పరిగెత్తుకు రావటానికి కారణం అడగాల్సిన దుకాణం యజమాని, అలా అగడ లేదు సరికదా, 'రాత్రి ఏదైనా ఎదవ పని చేశావా భాయీ?' అని అడిగాడు.

తాను ఏ ఎదవ పనిచేశాడో గుర్తుకు తెచ్చుకోవటానికి ప్రయత్నం చేస్తూ, అయోమయంగా చూశాడు అను చరుడు.

'బయటికి చూడు భాయీ... కళ్ళు తిరిగి పడిపోకుండా తలుపును గట్టిగా పట్టుకో' సలహా ఇచ్చాడు దుకాణం యజమాని.

ద్వార బంధాన్ని గట్టిగా పట్టుకుని వీధిలోకి తొంగి చూశాడు అనుచరుడు. రంయ్ రంయ్‌మంటూ వచ్చి దుకాణానికి వంద గజాల దూరంలో ఆగి వున్నాయి రెండు పోలీస్‌వాన్లు. బూట్లను టకటకలాడిస్తూ వాటిలో నుంచి బయటికివచ్చి వీధిలో కనిపించిన ప్రతి మనిషినీ ఆపుతున్నారు పోలీసులు.

'ఎక్కడో ఏదో గొడవ జరిగింది. అది ఆషామాషీ గొడవ అయివుండదు... వెళ్ళి ఏమిటో అడిగి వస్తావా?' అన్నాడు దుకాణం యజమాని.

తల ఊపిన అనుచరుడు వీధిలోకి వెళ్ళాల్సిన అవసరం లేకుండానే, చకచకమంటూ అక్కడికి వచ్చేశారు ఇద్దరు కానిస్టేబుల్స్.

'కూచిబీహార్ ఏరియా నుంచి ఒక హెలీకాప్టర్ మన సిటీకి వచ్చింది రాత్రి. సరిహద్దుల్లో వున్న సైనికులు ఎలర్ట్ అయి వెంటపడగానే బయటికి దూకి ఇటుగా పారిపోయి వచ్చాడు పైలట్. అతనికోసం వెతుకుతున్నాం' తనంతట తనే చెప్పాడు వారిలో ఒకతను.

'హెలికాప్టరా? లాండ్ అయిందా? అయితే దాన్ని మీరు స్వాధీనం చేసుకున్నారా?' ఆశ్చర్యంగా అడిగాడు దుకాణం యజమాని.

'దాన్ని స్టార్ట్ చేయడం ఎవరికీ చేతకాలేదు. మన వాళ్ళు పదిమంది దానికి కాపలాగా నిలబడ్డారు. ఆ పైలట్ దొరికితే తప్ప పూర్తి వివరాలు తెలియవు' అన్నాడు రెండో కానిస్టేబుల్.

లాండ్ అయిన హెలీకాప్టర్‌ని తిరిగి స్టార్ట్ చేయడం ఎవరికీ చేతకాలేదన్న మాటను వినగానే ఎలర్ట్ అయిపోయాడు అనుచరుడు.

'వీధుల వెంట తిరిగి తిరిగి గొంతులు ఎండుకుపోయి వుంటాయి. కాస్తంత తడి చేసుకువెళ్ధురుగాని, లోపలికి రండిసార్' అంటూ తనే ఆ కానిస్టేబుల్స్‌ని లోపలికి ఆహ్వానించాడు.

'వద్దు భాయి... మా వెంట ఇద్దరు ఇన్స్‌పెక్టర్స్ వచ్చారు... వాసన వచ్చిందంటే వీపులు విమానాల మోత మోగిపోతాయి. రేపు ఎప్పుడయినా వస్తాం...'' అంటూ గిరుక్కున వెనుతిరిగి వీధిలోకి వెళ్ళి పోయారు వాళ్ళిద్దరు.

'వారానికి ఒకసారి మామూళ్ళు ఇచ్చుకుంటూనే వున్నాను. అది చాలదన్నట్టు ఇప్పుడు వాళ్ళకి ఎగస్త్రాగా మందు పోస్తానా? ఆ ఖర్చు నీ నెత్తిమీదే పడేది' కోపంగా అంటున్న దుకాణం యజమాని వంక చూసి చిన్నగా నవ్వాడు అనుచరుడు.

'ఎందుకా నవ్వు?' కోపం గానే అడిగాడు దుకాణం యజమాని.

'పొద్దుపొద్దున్నే తిట్లు తిని ఇక్కడికి రావటం నాకు చాలా మంచిది అయింది. మా మేనేజర్లు ఎవరికీ చేతకాని పని నా వల్ల పూర్తి అవబోతున్నది' అంటూ అతని పర్మిషన్ అవసరం లేకుండానే, ఒక ఖరీదయిన మద్యం బాటిల్‌ని అలమరాలో నుంచి బయటికితీశాడు.

'అరె భాయీ... కొంచెం ఆగు... దాని ఖరీదు ఎంతో తెలుసా?' ఆందోళనగా హెచ్చరిస్తూ, ఆ బాటిల్‌ని లాక్కోవటానికి ట్రై చేశాడు దుకాణం యజమాని.

దుస్తుల్లో చెయ్యిపెట్టి ఒక పెద్ద కరెన్సీ నోటును అతని ఎదుట పడవేశాడు ఆ అనుచరుడు.

వెడల్పు అయిపోయాయి యజమాని కళ్ళు. 'అర గ్లాసు చీప్ లిక్కర్‌కే అరువు పెట్టమని దేబిరించేవాడివి. యాకంగా నోట్లు విసిరేస్తున్నావ్ ఏమిటి సంగతి?' ఆశ్చర్యంగా అడిగాడు.

'చెప్పాను గద భాయీ.... లేచినవేళ చాలా బాగుంది..' అంతకు మించి మరొక్కమాట కూడా మాట్లాడకుండా మద్యం బాటిల్‌తో వెనకాల వున్న షెడ్లోకి పోయాడు అనుచరుడు.

తలను ఎదుట వున్న చెక్కబల్లకు ఆనించి నిద్ర పోతున్నట్టు పడుకుని వున్నాడు అంతకుముందు అతనిమీదికి మందు బాటిల్‌ని విసిరిన మనిషి.

'లేచి కూర్చోండి సాబ్... కొంచెం నాలుక తడి చేసుకోండి. పసందుగా వుంటుంది ఈ మందు' కొంచెం ఇవతలగానే నిలబడి తాను తెచ్చిన బాటిల్ మూత తీసి ఆ చెక్కబల్ల మీద పెట్టాడు అనుచరుడు.

తాచుపాము తల ఎత్తినట్లు వేగంగా తల ఎత్తాడు ఆ మనిషి. 'పోలీసులు అదేపనిగా చక్కర్లు కొడుతున్నారు... ఇందాకా పోల్చుకోలేక పోయాను గాని, మీరు మాకు చాలా బాగా కావాల్సిన వాళ్ళు..' అంటూ తను ఎవరి క్రింద పని చేస్తున్నాడో ఆ మేనేజర్ పేరు చెప్పాడు అనుచరుడు.

ఆ మనిషి ముఖంలో ఎటువంటి రియాక్షను కనిపించకపోవడంతో తమ మేనేజర్‌కి బాస్ ఎవరో చెప్పాడు.

మంత్రం వేసినట్టు మాయమైపోయింది ఆ మనిషి మొఖంలోని చిరాకు... చిటికెలో సుప్రసన్నంగా మారిపోయింది వదనం.

'తప్పు అంటూ చేయటం చేతకాని ఈ లాలా రాత్రి ఒక పెద్దతప్పు చేశాడు బే... తప్పతాగి కంట్రోల్స్‌ని పట్టుకోకూడదనే మాట మరిచిపోయి పీకల దాకా పుచ్చుకుని బయలుదేరాను. బోర్డర్స్ దగ్గర అందరూ నిద్రలు పోతూ వుంటారని అనుకున్నానుగాని, వెంటపడి హింసపెడతారని అనుకోలేదు..' అనుచరుడు తీసుకువచ్చిన బాటిల్‌ని ఎత్తికొద్ది కొద్దిగా పుచ్చుకుంటూ చెప్పాడు.

'మరేం ఫరవాలేదు సాబ్... ఆ విమానం పోతే ఇంకో విమానం కొనుక్కోవచ్చు. మీరు అరెస్టు కాకుండా తప్పించుకున్నారు.. అది చాలు' సానుభూతిగా తల ఊపుతూ అన్నాడు అనుచరుడు.

'ఓరీ నీ దుంప తెగ... విమానం ఏమైనా అంబాసిడర్ కారు లాంటిది అనుకున్నావా? రూపాయికి రెండుకూ ఎక్కడపడితే అక్కడ దొరుకు తుందని అనుకుంటున్నావా?' ఆశ్చర్యంగా అడిగాడు ఆ మనిషి.

'రెండు రూపాయలు కాకపోతే రెండు కోట్లు... అది కూడా సరిపోకపోతే రెండు వందలు.. ఫరక్ ఏమీలేదు సాబ్... మా గంగారాం సాబ్ మీ కోసం వెతుకుతున్నాడు. ఎక్కడ వున్నా వెంటనే తన దగ్గిరికి పంపించమని మా అందరికీ ఆర్డర్స్..' చెప్పాడు అనుచరుడు.

నిట్టనిలువుగా పైకి లేచాయి ఆ మనిషి కనుబొమలు. 'గంగారాం వెతుకుతున్నాడంటే ఏదో పెద్ద పనే అయివుంటుంది. వెంటనే వెళ్ళకపోతే వళ్ళు చెడిపోను కూడా చెడిపోతుంది' ఆ బాటిల్‌ని పక్కన పెట్టేస్తు అన్నాడు.

'అందుకే చెపుతున్నాను సాబ్... మీరు రెడీ అంటే తీసుకుపోయి ఏదో ఒక విధంగా బోర్డర్స్ దగ్గరికి చేరుస్తాను' హుషారుగా చెప్పాడు అనుచరుడు.

'మూడు రోజులు పడుతుంది బే లెఫ్ట్‌రైటు కొడుతూ కోస్టల్ దగ్గరికి పోవటానికి... చాలా ఆలస్యం' నుదురు రుద్దుకుంటూ అన్నాడు ఆ మనిషి.

ఆ మాట అనుచరుడికి కూడా తెలుసు. కాని అంతకంటే వేరేమార్గం ఏముంది? ఎక్కడో మారుమూలన వుంటుంది తమ సిటీ... రాకపోకలన్నీ మోటార్ వెహికల్స్ ద్వారానే జరుగుతాయి. ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లు ఏమీ లేవు.

'నా విమానం... నా విమానాన్ని తిరిగి తీసుకోవటానికి వీలు ఏమైనా వుంటే బాగుంటుంది బే... చిటికెలో వెళ్ళిపోవచ్చు. ఈసారి బోర్డర్ వాళ్ళు కారు గదా – మీ ఎయిర్‌ఫోర్సు వాళ్ళు వెంటపడినా దొరికేది లేదు' సాలోచనగా అన్నాడు ఆ మనిషి.

సీరియస్‌గా ఆలోచించి అప్పటికప్పుడు ఒక నిర్ణయానికి వచ్చేశాడు ఆ అనుచరుడు.

'విమానానికి పది మంది కాపలా వున్నారట... పోలీసులే. సైన్యం కాదు.. ఏదో ఒకటి చేద్దాం నాతో రండి' బింకంగా చెప్పాడు.

చెక్కబల్లమీదనే పక్కకుపెట్టిన మందుబాటిల్ వంక చూడనుకూడా చూడలేదా మనిషి. షెడ్డు వెలుపల వున్న వాష్‌బేసిన్ దగ్గరికి పోయి మొఖం మీద చన్నీళ్ళు చిలకరిం


సంతాన సాఫల్యతకు సృష్టి IVF ICSI



● 45 సం॥లు పైబడిన స్త్రీలలో & కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అయిన వారిలో సంతాన సాఫల్యత.

• IUI, IVF, ICSI

• సరొగసి & ఎగ్ డొనేషన్

log on: surrogacyindia.biz

✆998943 2345, 998946 2345

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్

కె.పి.హెచ్.బి.కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-72.

జడ్.పి. జంక్షన్, మహారాణిపేట, విశాఖపట్నం-2,

లిటిల్‌కృష్ణ థియేటర్ ఎదురు, కొత్తపేట, గుంటూరు-2,

వెంకటరత్నం వీధి, సూర్యరావుపేట, విజయవాడ-2.



మధుబాబు

# హంటర్ షాడో

ఆర్డినరీ పాము కాదు అది. దగ్గర దగ్గరగా పద్దెనిమిది, ఇరవై అడుగుల పొడవున నిగనిగలాడి పోతోంది.

విశాలంగా లేదు పడగ... చాలా నారోగా వుంది. గురివింద గింజల వంటి కళ్ళతో షాడో వంకే చూస్తూ, ఆరు అడుగుల ఎత్తుకు పడగ లేపింది.

ఆరు అడుగులు!

విపరీతమైన దాహం వేస్తున్నట్టు ఎండుకు పోయింది షాడో గొంతు.

ప్రపంచంలో కనిపించే పాముల జాతులన్నిటిలోకి మహాభయంకరమైనదిగా పేరుపొందిన కింగ్ కోబ్రా అది!

ఎంతవేగంగా కదలగలిగినా మట్టి సుద్దల మాదిరి చాలా తక్కువ తెలివి తేటలను కలిగివుంటాయి ఇతర పాములు.

మనిషితో సరిసమానమైన తెలివి కలిగినటువంటి ఈ కింగ్‌కోబ్రా అన్నింటి మాదిరి పుట్టల్లోను గుట్టల్లోను గుడ్లు పెట్టదు. తన సంతానం సుఖంగా గుడ్లలో నుంచి బయటికి రావటానికి వీలుగా ఎండు టాకులతోను, ముళ్ళమండలతోను బ్రహ్మాండమైన గూడు కడుతుంది. పిల్లలు బయటికి వచ్చేదాకా ఆ గూటికి కాపలాగా వుంటుంది.

పగ పడుతుందని చెప్పటానికి ఖచ్చితమైన ఆధారాలు లేవు గాని, శత్రువును తరిమి తరిమి కొడుతుందనటానికి, ప్రాణాలు తీసిన తర్వాతనే వెనక్కి తిరుగుతుందని అనటానికి సాక్ష్యాలు చాలా వున్నాయి.

తడవకు ఐదుమిల్లీల విషం బయటికి వస్తుంది దాని కోరల్లో నుంచి. రెండు మూడు వందల మందిని ఖతమ్ చేయటానికి అందులో పావు వంతు చాలు.

నీళ్ళ బక్కెట్‌లో ముంచినట్లు తడిసిపోయింది షాడో తన చేతిచుట్టూ చుట్టుకున్న షర్టు. అయినా సరే దాన్ని వదిలివేయలేదతను. అవసరమైతే ఇంకోసారి అడ్డం పెట్టుకోవడానికి సిద్ధంగా ముందుకు చాపి వుంచుతూ, నెమ్మదిగా అతి నెమ్మదిగా ఒక అడుగు వెనక్కి వేశాడు.

ఆ కదలికను గమనించిన వెంటనే రైలు ఇంజన్ స్టీమ్‌ని వదిలినట్లు బుస్సుమని రొద చేస్తూ పడగను విసిరిందా పాము.

దానికంటె వేగంగా కదిలింది షాడో ఎడమ చేయి. కుడిచేతికి వున్న షర్టుకు దాని తల తగిలిన మరుక్షణం, తలను గట్టిగా ఒడిసి పట్టుకుంది. పట్టు కున్న మరుక్షణం తెలిసి వచ్చింది అతనికి. ఒక చెయ్యి చాలదు. తుమ్మ మొద్దు మాదిరి చాలా లావుగా వున్నది అది.

రెండో ఆలోచన లేకుండా చేతికి చుట్టుకున్న షర్టును వదిలేశాడు. రెండవ చేతిని కూడా దాని మెడ చుట్టు చుట్టాడు.

ఒక దెబ్బతో అతన్ని అనంత విశ్వంలోకి పంపించేయాలన్నంత కక్షతో రగులుకుపోతున్న ఆ పాము, గిలగిలా కొట్టుకుంది అతని పట్టులోనుంచి బయట పడటానికి.

'సారీ బేబీ... నిన్ను వదిలిపెట్టి నా ప్రాణాల మీదికి తెచ్చుకోలేను.. నీతో పాటు నీ బాయ్ ఫ్రండ్‌ని కూడా పట్టుకోగలిగితే నాకు మహదానందంగా వుంటుంధి. ఎక్కడ వున్నాడు ఆ హీరో?' అంటూ చుట్టూ చూశాడు అతను.

'అదిగో... ఆ మూలన వుంది. అదిగో...' వెంటనే వినవచ్చింది ఒక కీచు కంఠం. ఉలికిపాటును నేర్పుగా కప్పిపెట్టుకుంటూ ఆ గొంతు వినవచ్చిన దిశ లోకి చూశాడు షాడో.

ఆరు అడుగుల ఎత్తున నిర్మించి ఉన్న వేదిక మీద మరో నాలుగు అడుగుల ఎత్తులో కనిపిస్తోంది పెద్ద శివ లింగం. దాని వెనుక నిలబడి వుంది. పదహారు, పదిహేడు సంవత్సరాల వయసుండే బాలిక.

'అదిగో.. అదిగో... వచ్చేస్తోంది.. అది నీ మీదికి వచ్చేస్తోంది' అంతకు ముందు కంటె రెండింతలు అధికమైపోతున్న భయంతో మరింత కీచుగా అరిచింది ఆమె.

అదిరి పడి తల తిప్పిన షాడోకి, మృత్యువుకు ప్రతి రూపం మాదిరి వచ్చి పడుతున్న రెండవ పాము కూడా కనిపించింది.

మొదటి పాము కంటె ఒక అడుగు తక్కువగా వున్న ఆ విషపు జీవిని చూడగానే, అంత భయకరమైన పరిస్థితి లోనూ నవ్వకుండా వుండలేక పోయాడు షాడో.

మనుష్యుల్లో మగవాళ్ళకంటే ఆడవాళ్ళే అందంగాను, ఆకర్షణీయం గానూ వుంటారు. జంతువుల్లోను పక్షుల్లోను ఆడకంటే మగజాతే చూడ ముచ్చటగా



## జరిగిన కథ

థగ్గుల కాలం నాటి తరహా హత్యలు తిరిగి విజృంభించడంతో ఆ రహస్యం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి అవతలికి వెళ్ళాడు షాడో. అక్కడ యాసుకీ, ఆమెతోపాటు ఓ బాలుడు కూడా తారసపడ్డారు. యాసుకీ తనకోసమే అన్వేషిస్తోందని తెలుసుకుని ఆశ్చర్యపోతాడు. వింజారాకోటలో థగ్గుల స్థావరాన్ని కనిపెట్టి, కొంత సమాచారం రాబట్టి వారి నుండి తప్పించుకుంటాడు. ఈ లోపు థగ్గుల పూర్వచరిత్రపై కూపీ లాగే యత్నంలో గంగారాం,బిందూలకు చిక్కిన బిగ్గాతాత, రహస్యం చెప్పకుండానే ఆత్మహత్య చేసుకుంటాడు. లాలా సహాయంతో హెలికాప్టర్‌లో చంచేలీ గుట్టల దగ్గరకు వెళ్ళేందుకు సిద్ధమవుతారు గంగారాం, బిందూ.

వుంటుంది. మళ్ళీ పాముల దగ్గరికి వచ్చేసరికి రివర్స్ అవుతుంది సీను. మగపాము కంటే ఆడ పామే చాలా బలంగాను చూడ ముచ్చటగాను వుంటుంది.

మెలికలు తిరుగుతూ వికృతంగా బుసలు కొడుతూ వస్తున్న పామును చూసిన వెంటనే షాడో మనస్సులో మెదిలిన మాటలు అవి.

'నీ గర్ల్‌ఫ్రండ్‌ని నేను ఏమీచేయటం లేదు బ్రదర్. నా కండలు ఊడి పోయేటట్టు మీద పడి కాటు వేయకుండా గట్టిగా పట్టుకున్నాను. అంతే... నువ్వు కాస్త శాంతిస్తే ఈ ప్రదేశంలో ఇంకోసారి కనిపించకుండా పారి పోతాను. జస్ట్ గివ్ మీ ఓన్లీ ఫైవ్ మినిట్స్...' మృదుస్వరంతో చెపుతూ రెండు అడుగులు వెనక్కి వేశాడు.

అతని మాటల్ని అసలు పట్టించుకోలేదు పాము... తను కూడా పడగని చాలా పైకి లేపింది.

బాణా కర్రను అడ్డంగా ఊపినట్టు తాను పట్టుకున్న పామును బలంగా విసిరాడు షాడో. మెడ మీది పట్టును మాత్రం కొద్దిగా కూడా సడలించ లేదు.

మెలికలు తిరుగుతోంది దాని తోక... చర్మపుకండ పడగ ఎత్తిన మగపాముకు తగిలింది.

చెవులు చిల్లులు పడిపోయేటట్లు బుసకొడుతూ, పడగను విసిరింది అది. కోరలు దిగబడుతున్న ఆఖరి క్షణంలో తను కాటు వేయబోతున్నది తన గర్ల్ ఫ్రండ్‌నే అని తెలిసింది కాబోలు - చటుక్కున వెనక్కి జరిగింది.

'నీకు విచక్షణా జ్ఞానం చాలా అధికం బ్రదర్. ఇప్పుడు గనుక నువ్వు ఈ పామును కాటువేసి ప్రాణాలు తీస్తే, తిరిగి ఈ జన్మలో నీకు జత కట్టటానికి ఇంకో పాము లభించకపోవచ్చు. జీవితాంతం బ్రహ్మాచర్యం పాటిస్తూ బ్రతకాల్సిందే... కాబట్టి కొంచెం వెనక్కి జరుగు..' అంటూ తను కూడా ఒక గంతువేసి శివలింగం నిలబెట్టి వున్న వేదిక మీదికి ఎక్కాడు షాడో.

'అయ్యయ్యో... పాపం చుట్టుకుంటుంది. పాదరక్షలతో దేవుడి వేదిక ఎక్కావ్... పాపం.. మహాపాపం...' వెంటనే కీచుమన్నది శివలింగం వెనుక వున్న బాలిక.

'నోరు మూసుకో తల్లీ... పాపాలు పుణ్యాలు లెక్క చూసుకునే సమయమా ఇది? కీప్ క్వయిట్..' అంటూ ఆమెను భుజాలతో ఒక పక్కకు నెట్టాడు షాడో.

'నీకు అడ్డంగా నేను నిలబడతాను. నువ్వు వెంటనే బయటికి పరిగెత్తు' అంటూ వేదికమీది నించి కిందికి దూకబోతుండగా కనిపించింది - శివలింగం వెనుక భాగంలో చెక్కబడి వున్న అక్షర సముదాయం. కిందికి దూకే ఆలోచనని వెంటనే విరమించుకుని 'పరిగెత్తు బేబీ... పరిగెత్తు..' అంటూ ఆ బాలికను హెచ్చరించాడు అతను.

వేదిక దగ్గరికి పాకి, శివలింగమంత ఎత్తుకు పడగను లేపుతున్న మగ పాముకు విషయం అర్థం అయ్యే లోపు అవతలి పక్కనుంచి దూకి, అతి వేగంగా కట్టడంలో నుంచి బయటికి పరిగెత్తిందా బాలిక.

ఊపిర్లు బిగపట్టి చూస్తున్నారు కాబోలు బయట వున్న జనం - ఒక్క సారిగా గొల్లున అరవటం షాడోకి వినిపించింది.

షాడో పాదాల మీదనే దృష్టిని నిల్పి వెనక్కి ముందుకి ఊగుతోంది మగ పాము... కాటుపడిందంటే కాటికి ప్రయాణం కట్టటం డెఫినిట్... అయినా సరే ఆగ లేదు షాడో. దానికి తనకు మధ్యగా శివలింగం ఉండేటట్లు నిలబడి తనకు కనిపించిన అక్షర సముదాయం మీద దృష్టిని నిల్పాడు.

ఎప్పటిదో ఆ రాత... ఇప్పటిది కాకపోవడం వల్ల, ఒక్క ముక్క కూడా అంతుబట్టలేదు అతనికి.

గుండెల నిండా ఊపిరి పీల్చుకుంటూ, పాముల మూలంగా తనలో చెలరేగుతున్న అలజడిని అర నిముషం పాటు దూరం చేసుకుని, అదే పనిగా ఆ రాత వంక చూశాడు అతను. అర్థం కాకపోయినా ఆ లిపి తన



## ఈ వారం కవిత

# అంతర

అతికించుట., విడదీయుట
ఒక బోల్ట్ ఒక నట్.., కలిస్తే జంట... పెయిర్... రీ
పెయిర్.. రిపేర్
అనేకానేక రేఖలు కలిసి ఒకటై... విచ్చుకుని - డైవర్జెంట్...
కన్వర్జెంట్
రీ సెర్చ్... పరిశోధన, పరిపరి శోధన
ఉన్న దాన్నే మళ్ళీ మళ్ళీ వెదికి... అన్వేషణ... మరమ్మత్తు...
అభివృద్ధి
చివరికి ఎక్కడో పోగొట్టుకున్న ఏదో మరెక్కడో దాగుందని
తండ్లాట
వెదికి పట్టుకోవాలి... ఒక భూమిని,
ఒక ఆకాశాన్ని, ఒక కన్నీటి
బిందువును
పిడికెడు వెన్నెలను
ఒక తల నిమిరే చేయిని... ఒక శుద్ధ
స్పర్శను
ఒక విశుద్ధ చిర్నవ్వును

మళ్ళీ అదే.. ఏప్రిల్ నెల
ప్రాతః సంధ్య
మెడికల్ కాలేజీ డాంబర్ రోడ్డు కిరు
వైపులా చెట్లకింద పూల తివాచీలు
తెలుపు... ఎరుపు... పసుపు -
కానుగపూలు, పొన్నపూలు
పూల పరిమళానికి వంతగా,
తోడుగా పిచ్చుకల కిచకిచల నేపథ్య
ధ్వని
పాదాలు మత్తుగా ఒత్తిగిలి వచ్చి
గడ్డిపై విశ్రమించగానే
శరీరం కళ్ళనూ, చూపులనూ నిర్మలాకాశంలోకి సంధిస్తుంది
చింతతోపు గుంపుల్లోంచి పక్షులు బిలబిల ఎగిసినట్టు...
పులకింత
ఎక్కడో ఒక తాళం చెవి దొరుకుతుంది
తలుపులెక్కడోనని వెదుకులాట
తెలియని తాళాన్ని తెరచుకుని
ఆకులు వాడి, రాలి... మళ్ళీ పొటమరించి, చిగురించి
అన్నీ పుష్పించే స్వప్నాలే
రోడ్ల కిరువైపులా 'అశోకుడు నాటించిన చెట్ల నడుమ నుండి'
ఖండఖండాంతర కోనిఫర్ వనాల్లోకి, సవానా గడ్డి
భూముల్లోకి
దూది ముద్దలో నుండి ఒక దారపు పురి పుట్టి సాగుతూ
యోజనాలకు యోజనాలు,
పయనిస్తున్నప్పుడు... ముందున్నవన్నీ ఎవరివో! అడుగులు
వెనుక పరంపరగా అన్నీ పాదముద్రలే
ముద్ర ఏర్పడాలంటే ఏదో ఒక తలం కావాలి కదా
ఎవరు వెనుక... ఎవరు ముందు - రేపటి ముందు ఒక నిన్న
ద్రవించి కరగడం... కరుగుతూ ద్రవిస్తూండడం
ప్రవహించడం సంగతి తర్వాత
మధ్యలో అర్థ సుషుప్తి మత్తులో 'డాగ్' - 'గాడ్'
మీమాంస
నిద్రమత్తో, మత్తునిద్రో.... ఒక విచికిత్స
రివ్వున ఒక పక్షి దిగుడుబావిలో నుండి పైకెగిరిపోతున్న
చిత్రధ్వనిలో
ఎక్కడో, ఏవో అశరీర అమూర్తనలన్నీ పిడికెడు గుండెలో
ఉక్కిరిబిక్కిరి

మనిషి భౌతికంగా వియోగిస్తూ, సంయోగిస్తూ
అందర్లోనూ అదే అగ్ని... ఎవరి మంట వారి మంటగానే
భాసించినట్టు
వ్యష్టి అనుభూతులన్నీ సమిష్టి అనుభవాలౌతూ
రైలు పట్టాలపై ఏదో దడదడ... ఎడతెగని చప్పుడు
చినుకులు కురుస్తున్నట్టు
పైన పూలు రాల్తున్నట్టు
లోపల ఎక్కడో కుక్కపిల్ల గోళ్ళతో గుండెను గీకుతున్నట్టు
నొప్పి... నొప్పి... లోలోపల చెప్పరాని, చెప్పకూడని...
రహస్య నొప్పి-

చటుక్కున చేతిలోనుండి దారం తెగిపోయిన గాలిపటంలా
ఎక్కడో ఏదో పోయి... ఏదో ఖాళీ ఏర్పడి
అర్థం కాని కూడికల తీసివేతల ముప్పర్లు ఖాతాలో
కన్నీటి పొడి పరివ్యాప్తత




అంతా అంధుని స్వప్నం
చీకటి కన్నీళ్ళు తప్ప ఏముం
టాయా కలల్లో
వెదకాలి రవ్వంత వెలుతురు
కోసం-

నిజానికి నువ్వు తప్ప ఇతర
మంతా బూటకమేనన్న ఆత్మ
స్పృహ
లేవడం... పడడం...పడిలేవడం...
లేచి పడి... ఇక లేవకపోవడం
లేవడం అసత్యం.... అంతిమంగా
పడడమే పరమం
వెలుతురు అతిధి... చీకటి నిరం
తరం-
విస్కీ తాగుతావా, మార్ఫియా
తీసుకుంటావా, నల్లమందు
తింటావా ఏదైనా మత్తేకదా
కావలసింది
ఆడకు మగా, మగకు ఆడా.. నడుమ ఆకాశమంత ఎత్తు కుర్చీ
నిషాకేం కొదువ
కదిలే సాలీడు మెదట్లో నుండి ఖండాంతరాల్లోకి గూడు
కడ్తూంటే
అన్నీ 'ఏమిస్తావ్... ఏంతెస్తావ్' ప్రవచనాలే
ఎంతసేపూ దాక్కోడానికి ఎప్పుడు రాత్రవుతుందా అని
ఎదురు చూపే
స్విచాఫ్ చెయ్ సకలాన్నీ
తెలిసి చేసిన తప్పులిక చాలు
కావాలని నిప్పులో చేయి పెట్టిందెవడు-
ఉన్నాయి ఉన్నాయి ఐచ్ఛిక రాక్షసక్రీడలు అనేకం
ఒంటరిగా బాత్‌రూంలలో ... నగ్నంగా పడగ్గదులలో
మనను మనమే స్వదర్శనం చేసుకుంటున్నప్పుడు
భళ్ళున వాంతికొచ్చే వికార వికృతానుభూతులెన్నో
మళ్ళీ మరుక్షణం పెదవులపై ప్లాస్టిక్ నవ్వు, మురుక్కాలువ
వాసన
నిలువుటద్దం ముందర ఒక బరిబాత అవశేషం

ఇంతకూ...
గుంపుగా బయల్దేరి... గుంపుగా వచ్చి... గుంపుగా మిగిలి
తేరి కళ్ళు నులుముకుని శరీరాన్ని గిచ్చి చూచుకుంటే
మనిషి... చివరికి ఎవనికి వాడే ఒంటరి
ఒంటరి మనిషి... ఒంటరి అనుభవం... ఒంటరి జీవితం
అంతిమంగా ఒంటరి దుఃఖం-

—రామా చంద్రమౌళి
సెల్: 093901 09993

మనస్సులో ముద్రింపబడిందని నికరంగా అనిపించిన తర్వాత వేదిక మీది నుంచి కిందికి దూకాడు.

అతను తన పడగకు అందటం లేదన్న కోపంతో మరింత పెద్దగా బుస కొడుతూ వేదిక వెనక్కి వచ్చేస్తోంది మగపాము. అనుకోని విధంగా అతను కిందికి దూకేసరికి తెల్లబోయింది కాబోలు - పడగను కిందికి దించింది.

తిరిగి అది రెచ్చిపోయేంతవరకూ అక్కడే నిలబడి వుండే కోరిక షాడోకి లేదు. కిందికి దూకిన వెంటనే బాణం మాదిరి ముఖద్వారం దగ్గరికి చేరుకున్నాడు. ఒక్కగంతులో గుమ్మం దాటి బార్లా తెరిచివున్న తలుపుల్ని కుడి పాదంతో దగ్గరికి తోశాడు.

అతన్ని చూడగానే ఆనందాతిరేకంతో పెద్దగా చప్పట్లు కొట్టబోయారు గుమికూడా వున్న గ్రామస్థులు. అతని చేతుల్లో బందీగా వున్న పామును చూసి భయంతో చట్రావి మీద కొట్టిన చిల్లపెంకుల మాదిరి చెల్లాచెదురు అయ్యారు.

కొంచెం ధైర్యం చేసి వెనుతిరగబోతున్న ఒకరిద్దరు గ్రామస్తుల్ని 'పొండి.. దూరంగా పొండి... కట్టడంలో ఇంకో పాము వుంది. బయటికి వచ్చిందంటే మీ పని అఖరైపోతుంది. పొండి' అని హెచ్చరిస్తూ ఆ వీధి చివరి భాగంలోకి పరిగెత్తి, చెరువు మాదిరిగా వున్న పెద్ద నీటి గుంటను చూశాడు షాడో.

'నీళ్ళు తగిలితే వంట్లో వున్న వేడిమి కూడా తగ్గిపోతుంది. వేడిమి తగ్గితే నీ కోపం కూడా కంట్రోల్ అవుతుంది. టేక్ యే బాత్ బేబీ. నీ బాయ్ ఫ్రెండ్ నిన్ను వెతుక్కుంటూ వచ్చే సమయానికి ఫ్రెష్‌గా తయారవవచ్చు. ఇంకా అందంగా కనిపించవచ్చు' అంటూ చేతుల్లో వున్న పామును బలంగా విసిరేశాడు.

గింగిరాలు తిరుగుతూ పోయి ఆ నీళ్ళగుంట మధ్యలో పడిందా పాము. దానికోపం తగ్గిందో లేక రెట్టింపు అయిందో తెలుసుకునే అవకాశం మాత్రం షాడోకి లభించలేదు.

'నువ్వే ఒక పెద్ద నాగుపామువి. మళ్ళా నీకు ఈ పాములతో ఆటలు అవసరమా?' అని ప్రశ్నించింది ఒక కంఠం.

అదిరిపడి చూసిన అతని కనులకు చిరునవ్వు నవ్వుతూ నిలబడి వున్న ఫకీర్‌బాబా దర్శనం ఇచ్చాడు.

చాలాదూరం నించి కాలినడకనే వస్తున్నట్లున్నాడు - దుమ్ము కొట్టుకుని వున్నాయి పాదాలు... బడలిక చాలా ప్రస్ఫుటంగా కనిపిస్తోంది ముఖంలో.

గబుక్కునపోయి ఆయన పాదాలను తాకి ప్రణామం చేశాడు షాడో. 'ఈ పాములు నాకు చాలు మేలు చేశాయి. మిమ్మల్ని చాలా తేలికగా చూడ గలిగాము' వినయంగా నిలబడుతూ చెప్పాడు.

'నన్ను చూడటానికి రమ్మనమని చెపితే ఆ పనికి బదులు వేరే వేరే పనులు నెత్తికి ఎత్తుకున్నావు. కనిపించకుండా దూరంగా వెళ్ళిపోతావేమో అనిపించి నీ కోసమే వస్తున్నాను' అని భుజం మీద చెయ్యివేసి ఆప్యాయంగా అన్నాడు ఫకీర్‌బాబా.

'నేను చెయ్యవలసింది ఏమిటో చెప్పండి. ఆ పని పూర్తి అయిపోయిన తర్వాత తీరికగా మాట్లాడుకోవచ్చు' అన్నాడు షాడో.

'నిలబడిన చోటులో కూర్చోవటం, కూర్చున్న చోటిలో నిద్రపోవటం నీకు చేతకాదు. దారినపోయే తలనెప్పులన్నీ నెత్తిమీదికి తెచ్చుకోవడం నీకు అలవాటు... అయినా సరే... నా కోసం కొద్దిసేపు కుదురుగా నా ఎదుట కూర్చోవాలి. నేను చెప్పేది ప్రశాంతంగా వినిపించుకోవాలి' అతని మొఖం లోకే సూటిగా చూస్తూ అన్నాడు ఫకీర్‌బాబా.

పాముల గురించి మర్చిపోయాడు షాడో. గ్రామస్థుల్ని వదిలేశాడు. గ్రామం లోనే వుండిపోయిన యాసుకీని కూడా విస్మరించాడు. 'చెప్పండి. మీరు చెప్పేది వినటానికి నేను సిద్ధంగా వున్నాను' అంటూ ఫకీర్‌బాబాని ఒక బండరాయి మీద కూర్చోబెట్టి, తను నేల మీద బాసిపట్టు వేసుకు కూర్చున్నాడు.

***

'పక్కకు తిరగండి. ఎయిర్‌ఫోర్స్ బేస్ మీకు పది కిలోమీటర్ల దూరంలోనే వున్నది. వెంటనే అక్కడికి ప్రొసీడ్ అవండి..'

లాలా నడుపుతున్న హెలీకాప్టర్‌లో ఖంగుఖంగుమంటూ వినవచ్చింది ఆ కంఠం.

చీకట్లు స్టార్ట్ అయిన వెంటనే ఝుంఝుం బస్తీ నించి బయలుదేరింది ఆ హెలీకాప్టర్. అస్సాం మిలటరీ బేస్ నించి ఢిల్లీకి వెళుతున్న ఆయిల్ అండ్ నాచురల్ గాస్ కార్పొరేషన్ వాళ్ళ విమానాలు రెండూ గాలిలోకి లేచిన వెంటనే ఎస్కార్ట్ మాదిరి వాటి వెనుక ఢిల్లీ దాకా వచ్చింది. అక్కడినించి చీకటిమాటున బోర్డర్స్ వైపు ప్రయాణం చేస్తుండగా - రట్టు అయింది గుట్టు.

గంగానగర్ సిటీకి దగ్గర్లో వున్న ఎయిర్‌ఫోర్స్ బేస్ నించి రెండు మిగ్ ఫైటర్స్ షాడో చేయటం మొదలు పెట్టాయి. వాటి పైలట్స్ చేస్తున్న హెచ్చరికలు వైర్‌లెస్ సెట్‌లో నుంచి చాలా బిగ్గరగా వినిపించటం స్టార్ట్ అయింది.

'ఏమిటీ బే ఈ గోల? ఎంతసేపు భరించాలి??' వెనుక కూర్చొని వున్న గంగారాం విసుక్కోవటంతో, చటుక్కున చేతిని జాచి వైర్‌లెస్ సెట్‌ని స్విచ్చాఫ్ చేసేశాడు లాలా.

'బోర్డర్స్‌కి ఇంకా ఎంత దూరంలో వున్నాం మనం?' గంగారాం పక్కనే కూర్చుని వున్న బిందు అడిగింది.

'వచ్చేశాం మేడమ్... జస్ట్ ఇంకో రెండు నిమిషాలు....' అంటూ మళ్ళీ వైర్‌లెస్ సెట్‌ని యాక్టివేట్ చేశాడు లాలా.

'వెనక్కి తిరగండి. వెంటనే తిరగండి. ఆలస్యం చేశారంటే ఫైరింగ్ ప్రారంభం అవుతుంది.' ఖంగుమంటున్న కంఠం కొత్త హెచ్చరికను వినిపించింది.

'ఏం చేస్తావ్ లాలా? ఎలా తప్పించుకుంటావ్?' కొంచెం ఆందోళన ధ్వనిస్తున్న కంఠంతో అడిగింది బిందు.

'ఫికర్ చేయొద్దు మేడమ్... సరిహద్దుకు చాలా దగ్గరికి వచ్చేశాం. ఇక్కడ వాళ్ళు బెదిరిస్తారే గాని, ఫైరింగ్ ఓపెన్ చెయ్యరు...' నమ్మకంగా చెప్పాడు లాలా.

'ఒక వేళ చేస్తే?' దురుసుగా అడిగాడు గంగారాం.

'వాళ్ళ గురికి మనం దొరకం.... ఎందుకంటే నేలకు బారెడు దూరంలో కూడా ఎగరగలదు మన హెలీకాప్టర్. మనలాగా ఆ మిగ్గులు కిందికి రాలేవు. అవి ఎప్పుడూ ఎత్తులోనే వుండాలి..' అంటూ ఉన్నట్లుండి హెలీకాప్టర్‌ని వేగంగా కిందికి దించాడు లాలా.

ఎత్తుగా వున్న కొండగుట్టలు గానీ, చెట్లు గానీ, అక్కడక్కడ వున్న హైటెన్షన్ కరెంట్‌వైర్లు గాని తగిలితే తమ పని చిటికెలో అవుటైపోతుందన్న భయం మచ్చుకు కూడా అతనిలో కనిపించలేదు.

అంతకుముందు ఒక్కక్షణం వరకూ హెలీకాప్టర్ ప్రయాణం చేస్తున్న ప్లేస్ దాకా దూసుకు వచ్చి, సడన్‌గా పక్కకు తిరిగాయి చేజ్ చేస్తున్న మిగ్ ఫైటర్లు. చూస్తూ చూస్తుండగానే దూరంగా వెళ్ళిపోయాయి.

'మిగ్గుల్ని వదిలించుకున్నావ్... బాగుంది. మరి సరిహద్దు అవతలి సంగతేమిటి?' లాలా ఎఫిషియన్సీ ఎటువంటిదో తెలిసి కూడా, ఆశ్చర్య పడకుండా వుండలేక అడిగింది బిందు.

'ఇప్పుడు మనమున్న ఎత్తు-కింద వున్న సోల్జర్స్ రేంజిలో వుంటుంది. ఎవడైనా కాస్తంత పవర్‌ఫుల్ గన్‌ని పట్టుకుంటే మన పని అయిపోతుంది. కాని ఎవడూ పట్టుకోడు' నమ్మకంగా చెప్పాడు లాలా.

'ఎందుకు?' అడిగింది బిందు.

'ఎవడికీ రెస్పాన్సిబిలిటీ లేదు.. మన గురించి వాళ్ళ పై అధికారులకు రిపోర్ట్ చేయటంలో బిజీ అయిపోతారు. ఆ పై అధికారులు డెసిషన్ తీసుకునే లోపల మనం మాయం అయిపోవాలి. నేలబారున ప్రయాణం చేస్తే వాళ్ళ రాడార్లు మనల్ని గుర్తించలేవు. రాడార్లు గుర్తించాలంటే ఎత్తులో ఎగరాలి. కిందికి రాకూడదు'' అంటూ హెలికాప్టర్ వేగాన్ని ఇంకా కొంచెం పెంచాడు లాలా.

సడన్‌గా వెలిగింది ఒక సెర్చిలైటు. సూటిగా వచ్చి హెలీకాప్టర్‌ని తాకింది ఆ లైటులో నుంచి వెలువడిన కాంతిరేక...

'ఎవరు? ఎవరా హెలీకాప్టర్‌లో? ఎవరున్నారు?' బోర్డర్స్ అవతల మాట్లాడుకునే భాషలో బిగ్గరిగా వినవచ్చాయి అరుపులు.

'ఆపండి... దాన్ని వెంటనే ఆపండి.. బేస్‌కాంప్‌కి రిపోర్ట్ చేయండి' బొంగురు గొంతుక ఒకటి పెద్దగా ఆర్డర్స్ ఇవ్వటం మొదలుపెట్టింది.

హెలీకాప్టర్ చేస్తున్న శబ్దంతో సగం అరుపులు బిందు చెవికి చేరలేదు. చేరిన శబ్దాలు కూడా అస్పష్టంగా వున్నాయి.

తీక్షణంగా వున్న సెర్చిలైటు మాత్రం తుమ్మజిగురు మాదిరి హెలీకాప్టర్‌నే అంటుకు పోయి, దానితోపాటు కదులుతోంది.

'ఎవడికో ఒకడికి చేతులు దురద పెడతాయి. తప్పకుండా ఫైరింగ్ ఓపెన్ చేస్తాడు. మన పని అవుటై పోతుంది' అస్పష్టంగా చెప్పిందామె. పళ్ళు బిగపట్టి కిందికే చూస్తున్న లాలాకి.

అంత టెన్షన్‌లోను తలతిప్పి ఆమె వంక ఒక పెద్ద నవ్వు నవ్వాడు లాలా. 'వారానికి మూడుసార్లు ఇటువంటి సిచ్యుయేషన్స్‌ని ఫేస్ చేస్తూనే వుంటాను. ఇంతవరకూ దెబ్బతిన్నది లేదు... మీరు ప్రశాంతంగా కూర్చోండి మేడమ్' అంటూ వున్నట్లుండి పైకి లేపాడు హెలీకాప్టర్‌ని.

బిందు అనుమానం యదార్థమయింది. ధనాధన్‌మని వికృత శబ్దం చేస్తూ మోగింది ఒక మిషన్‌గన్. కందిరీగల గుంపు మాదిరి పైకి దూసుకు వచ్చాయి బుల్లెట్లు. వాటిలో ఏ ఒక్కటి తగిలినా తల్లక్రిందులు అయిపోవటం డెఫినిట్ అని తెలుస్తూనే వుంది బిందుకి. తనకు తెలియ కుండానే ఊపిరి బిగపట్టింది.

ఒకటి.... రెండు.. నాలుగు నిమిషాలు గడిచిపోయినా తను ఊహించిన డిజాస్టర్ ఏదీ ఎదురుకాకపోవటంతో ఆశ్చర్యంగా చూసింది లాలా వంక.

'వచ్చేశాం మేడమ్... ఒకసారి కిందికి చూడండి' నవ్వుతూ చెప్పాడతను.

చూసింది బిందు. కటిక చీకటి. నేల కనిపించటం లేదు...

'మీ ఎడమ చేతి వైపు మేడమ్..' ప్రాంప్ట్ చేశాడు లాలా.

ఎడమవైపుకు తలతిప్పిన బిందుకు మిణుకు మిణుకుమంటున్న లైట్ల మధ్య చాలా స్పష్టంగా కనిపించింది ఒక సిటీ.

'ముల్తాన్ సిటీ మేడమ్... ఇంకో రెండు నిముషాల్లో వచ్చేస్తాయి చంచేలీ గుట్టలు.. రెడీగా వుండండి' అంటూ కంట్రోల్స్ మీద దృష్టిని కేంద్రీకరించాడు లాలా.

చెదిరి పోతున్న పమిటెను భుజాల చుట్టూ టైట్‌గా చుట్టుకుని, పమిటె చెంగును బొడ్లో దోపుకుంటూ ఆమె రెడీ అవుతున్న సమయంలోనే వేగంగా కిందికి దిగి దబ్‌మనే శబ్దంతో నేలను తాకింది హెలీకాప్టర్.

'వీళ్ళ ఎయిర్‌ఫోర్స్ వాళ్ళు ఎలర్ట్ అవుతున్నారు.. పూర్తి స్థాయిలో వెతుకులాట మొదలు కాకముందే నేను వెనక్కి పారిపోవాలి. దిగండి మేడమ్. త్వరగా దిగండి' డోర్ ఓపెన్ అయ్యే స్విచ్‌ని ఆపరేట్ చేస్తూ చెప్పాడు లాలా.

క్షణం కూడా ఆలస్యం చేయకుండా కిందికి దిగాడు గంగారాం. అతని వెనకే బిందు కూడా నేలమీద అడుగు పెట్టింది. అంతే... వెంటనే క్లోజ్ అయిపోయింది డోర్.... చెవులు చిల్లులు పడే శబ్దంతో స్పీడ్ అందుకున్నది ఇంజన్. నేల మీద వాలిన ఈగ ఎంత వేగంతో తిరిగి పైకి లేస్తుందో అంతే వేగంతో ఆకాశంలోకి వెళ్ళిపోయింది హెలీకాప్టర్. చూస్తూ చూస్తూ వుండ గానే చీకట్లలో కలిసిపోయింది. పదిక్షణాల తర్వాత ఇంజన్ శబ్దం కూడా వినిపించకుండా పోయింది.

***

'చంచేలీ గుట్టల్లో హెలీకాప్టర్ లాండ్ అవటానికి అనువైన ప్రదేశం ఇదొక్కటే అని లాలా చెప్పాడు. నాలుగు కిలోమీటర్లు నడిస్తే పులాబా గ్రామం ఏదో వస్తుందిట... ఈ రాత్రికి అక్కడ ఆగి' అంటూ సడెన్‌గా మాటల్ని ఆపాడు గంగారాం.

'ఏమిటి గంగూ? ఏమయింది?' అనుమానంగా చూస్తూ అడిగింది బిందు.

'ఏదో అలికిడి... ఎవరో మనల్ని సరౌండ్ చేస్తున్న ఫీలింగ్' కళ్లు చిట్లించి చుట్టూ చూస్తూ అన్నాడు గంగారాం.

తను కూడా చూసింది బిందు. 'ఎవరూ లేరు గంగూ... నువ్వు అనవసరంగా అనుమాన పడుతున్నావ్'

## నాకు కొంచెం ఆశ ఎక్కువే!

''సాధారణంగా ఏ సినిమానైనా ఇష్టపడి, కష్టపడే చేస్తాం. కొన్ని ప్రత్యేకమైన పాత్రలు అరుదుగా దొరుకుతుంటాయి. అలాంటివి దొరికినప్పుడు మరింత ఎక్కువగా కష్టపడతాం. అంతలా కష్టపడినప్పుడు తగిన ప్రతిఫలం ఆశించడంలో తప్పులేదుగా? దాన్ని నేను కొద్దిగా ఎక్కువగా ఆశిస్తాను. ప్రేక్షకులు ఆదరిస్తేనేగా ఎక్కువ కాలం హీరోయిన్‌గా కొనసాగగలిగేది? వారి ఆదరణే లేకపోతే వెంటనే ఇంటి ముఖం పట్టాల్సిందే! అందుకే నా ప్రతి సినిమా సక్సెస్ కావాలనీ, ప్రేక్షకులు మునుపటి కన్నా కూడా ఎక్కువ ఆదరించాలని భగవంతుడిని కోరుకుంటూ వుంటాను. నాది అత్యాశగా కనిపించవచ్చు. కానీ అసాధ్యమయింది కాదుగా?'' అంటూ అందాల కాజల్ చెప్పుకొచ్చింది. ఆమెది ఆశ అంటారా? లేక అత్యాశ అంటారా?



అంటూ సడెన్‌గా మాటల్ని ఆపేసింది తను కూడా.

పాతిక అడుగుల దూరంలో వున్న పెద్ద పెద్ద బండ రాళ్ళ చాటు నుంచి, బిలబిలలాడుతూ బయటికి వస్తున్న పదిమంది దృఢకాయులు కనిపించటమే అందుకు కారణం.

చూస్తూచూస్తూ వుండగానే దగ్గరికి వచ్చేశారు వాళ్ళు... మూరెడు పొడుగు మాత్రమే వున్నాయి వాళ్ళ చేతుల్లో వున్న లావు పాటి కర్ర ముక్కలు. తలల మీద నల్లటి తలపాగాలున్నాయి. వాటి అంచులు వారి మొఖా లను మరుగు పరుస్తున్నాయి.

పొట్ట మీది నించి కిందికి జారిపోతున్న పైజమాని పైకి లాక్కుంటూ పకపకా నవ్వాడు గంగారాం.

'జానాబెత్తెడు కూడా లేని కర్రముక్కలతో మమ్మల్ని పడగొట్టాలని అందుకోవటం మీ వెర్రితనం... స్నేహితులైతే దూరంగా నిలబడి మాట్లాడండి. శత్రువులైతే వచ్చేయండి దగ్గిరికి..' అంటూ తొడచరిచి వారిని ఆహ్వానించాడు.

'కాళికా మాతకీ జై...' బిగ్గరిగా అరిచాడు వారిలో ఒకతను.

ఝల్లుమన్నాయి బిందు గుండెలు... 'గంగూ వీళ్ళు థగ్గులు... మనం వస్తామని తెలిసి వెయిట్ చేస్తున్నారు' గంగారాంని హెచ్చరించింది.




**పెళ్ళి**



కొడుకు పెళ్ళి చేసుకుంటు న్నాడు. ఆనందించారు తల్లిదండ్రులు.

"పెళ్ళికి ఎవరెవర్ని పిలుస్తున్నావు?"

"అందర్నీ పిలుస్తున్నాను, మిమ్మల్ని తప్ప."

"మమ్మల్ని ఎందుకు పిలవ్వ" కోపగించుకున్నారు తల్లిదండ్రులు.

"అబ్బ! మీ పెళ్ళికి నన్ను పిలిచారేంటి" లాజిక్కు లాగాడు కొడుకు.

మొదటి మనిషి అరిచిన అరుపును అందుకుని అందరూ కాళికకు జయ జయ ధ్వనులు చేస్తూ వచ్చే శారు. కర్రముక్కల్ని గిరగిరా తిప్పుతూ గంగారాంని పడ గొట్టటానికి ప్రయత్నం చేశారు.

కార్నర్ చేయబడిన పెద్దపులి మాదిరి చెవులు చిల్లులు పడే లెవెల్లో పెద్ద రంకె ఒకటి పెట్టాడు గంగారాం.

'రండిరా.. ప్రాణాల మీద ఆశలేని వాళ్ళు ఎవరో ముందుకురండి.. ఝుం ఝుం బస్తీ అమ్మవారికీ జై' అని తను కూడా తన దేవతకు జేజేలు పలుకుతూ వారి మీద కలబడ్డాడు.

పాదాల మీద జీరాడుతున్న చీరె కుచ్చిళ్ళు తన మూవ్‌మెంట్‌కి అడ్డం పడకుండా మునివేళ్ళతో కొంచెంగా ఎత్తి పట్టుకుంటూ, అమాంతం గాలి లోకి ఎగిరి చాలా బలంగా డెలివర్ చేసింది బిందు ఒక కిక్‌ని.

ఆమె ఫైటింగ్ ఎబిలిటీ ఎటువంటిదో గంగారాంకి బాగా తెలుసు. కరాటేలో బ్లాక్‌బెల్టు స్థాయిని ఎప్పుడో దాటిపోయింది. జూడోలో థర్డ్ డిగ్రీ తీసుకుంది. కర్రల్ని కత్తుల్ని తిప్పటంలో దగ్గర వుండి మరీ ట్రెయినింగ్ ఇప్పించాడు షాడో.

అన్నింటినీ మించి ఐరన్‌తో చేసిన గుండె ఆమెది. ఎటువంటి ప్రమాదం ఎదురయినా, భయపడటం బెదిరి పోవటం ఆమె డిక్షనరీలో లేవు.

గావురుమని అరుస్తూ వెల్లకిలా పడిపోయాడు ఆమె పాదం తగిలిన ఆగంతకుడు. అతనిమీదుగా పల్టీ కొట్టి ఇంకో పక్కన పడిపోయాడు రెండో మనిషి.

అధికమై పోయింది గంగారాం ఉత్సాహం... 'రండి రోయ్... రండి రండి' అని కేకలు పెడుతూ తన పిడికిళ్ళకు పని కల్పించాడు.

పోరాటం మొదలైన నలభై రెండు సెకన్లలో అంతం అయిపోయింది. నలుగురు ఆగంతకులు నేలను కౌగిలిం చుకునే సరికి దిగజారిపోయింది మిగిలిన వారి ధైర్యం. పడిపోయిన తమ వారిని భుజాలకు ఎత్తుకుని, దూరంగా పరుగులు తీశారు.

'దద్దమ్మలు. ఎందుకూ పనికిరాని చచ్చు పీనుగులు. దమ్ముగా నిలబడి రెండు దెబ్బలు కొట్టడం చేతకాని మట్టి మొఖాలు..' కింద కనిపించిన ఒక కర్ర ముక్కను తీసు కుని వారి కేసి విసురుతూ కోపంగా కామెంట్ చేశాడు గంగారాం.

'తిట్లు శాపనార్థాలు తర్వాత చూసుకుందాం. ముందు మనం వెంటనే వెళ్ళిపోవాలి ఇక్కడినించి' చేతులకు అంటు కున్న దుమ్మును దులుపుకుంటూ చెప్పింది బిందు.

'అంత తొందరదేనికి బిందు? దొంగ వెధవల్ని చావ కొట్టాం కదా.... ఇక ఈ జన్మలో మనమీదికి రాలేరు' నమ్మకంతో చెప్పాడు గంగారాం.

'వాళ్ళు రాలేరు. నిజమే. ఇంకో పదిమంది వాళ్ళతో చేరి రెచ్చగొడితే?' అడిగింది బిందు.

'వాళ్ళని కూడా బాది పంపిద్దాం'

'ఓ.కే... ఇంకో పదిమంది జతకడితే?' అడిగింది బిందు ఓపికగా.

ఆ మాటకు కూడా నిర్లక్ష్యంగా సమాధానం చెప్ప బోయి చటుక్కున ఆగి పోయాడు గంగారాం. 'నీ ఉద్దేశ్యం ఏమిటో వివరంగా చెప్పు. గురువుగారి మాదిరి చుట్టుదారిన చెప్పకు' అన్నాడు.

'థగ్గులు గంగూ.... వాళ్ళు మనకి కావల్సిన శాకోబా అనుచరులై వుంటారు. బిగ్గూ తాత పంపిన మెసేజ్‌ని చూసి ఆ శాకోబా ముందు జాగ్రత్తలు తీసుకుంటు న్నాడని నా అభిప్రాయం' సాలోచనగా అన్నది బిందు.

'ఆ ముసలాడిని ముందుగానే నెత్తిమీద మొట్టక పోవటం మనం చేసిన పెద్ద తప్పు. ఇప్పుడు ఏం చేద్దాం?' అడిగాడు గంగారాం.

'ఆట్టే శ్రమ పడకుండా ఆ శాకోబా ఆనుపానులు మనకి తెలిసిపోవచ్చు. ఈ రాత్రికి ఎక్కడయినా బసచేసి తెల్లవారగానే వాడిని వెతుకుదాం. వాడు ఈ చుట్టపట్ల ఎక్కడో మకాం పెట్టినట్లున్నాడు' అన్నది బిందు.

'అయితే ఆలస్యం దేనికి? పులాబా విలేజికి పోదాం..' అంటూ ఆకాశం వంక చూశాడు గంగారాం. నక్షత్రాలను బట్టి తాము అనుసరించవలసిన మార్గాన్ని ఎంచుకుని నడక మొదలు పెట్టాడు.

రెండు ఫర్లాంగుల దూరం కూడా పోలేకపోయారు వాళ్ళు. దారి ఒక పెద్ద మలుపు తిరుగుతున్న ప్రదేశంలో – ఉన్నట్లుండి వారికి అడ్డం వచ్చారు పాతిక మంది పోలీస్ కానిస్టేబుల్స్.

'ఎవరు మీరు ఎక్కడి నించి వస్తున్నారు? ఎక్కడికి పోతున్నారు?' అంటూ చుట్టూ వలయాకారంలో నిల బడి టార్చిలైట్లను మొఖాల మీదికి ఫోకస్ చేశారు.

'ఇది కూడా ఆ శాకోబా పనే అయి వుంటుందం టావా బిందూ?' తల తిప్పి బిందు వంక చూస్తూ చిన్నగా అడిగాడు గంగారాం.

సమాధానం చెప్పే అవకాశం బిందుకు లభించలేదు. 'వాళ్ళు మన వాళ్ళు కాదు. సరిహద్దులు దాటి దొంగతనంగా వచ్చిన వాళ్ళు. సందేహం లేదు... అరెస్టు చేయండి' ఖంగు మంటున్న కంఠంతో ఆర్డర్ ఇచ్చాడు ఒక ఆఫీసర్.

కన్నుమూసి కన్ను తెరిచేటంతలో గంగారాం చేతులు వెనక్కి విరిచి పట్టుకోబడ్డాయి.

'తప్పు చేశాం బిందు. మనం వస్తున్నట్టు ఆ దావూద్ మియా గాడికి వర్తమానం పంపించి వుంటే చాలా బాగుండేది. ఎన్నో కొన్ని ఐడెంటిఫికేషన్ పేపర్లు సంపా దించి ఇచ్చేశాడు...' అంటూ కనుచివరల నుంచి తమను చుట్టుముట్టిన వారందరి వంకా చూశాడు గంగారాం.

అంతకుముందు థగ్గులను తన్ని పంపించినట్టు వీళ్ళను కూడా ఎదిరించటానికి అతను ఆలోచన చేస్తున్నా డని అర్థమై తల అడ్డం తిప్పింది బిందు.

'పోలీసుల జోలికి పోతే వాళ్ళ ప్రిస్టేజి దెబ్బతింటుంది. పట్టుదల ఎక్కువై కచ్చగా వెంటపడతారు. ప్రస్తుతానికి కామ్‌గా వుందాం. తెల్లారిన తర్వాత చూసుకుందాం' అత నికి మాత్రమే వినిపించేటట్లు రహస్యంగా చెప్పింది – అతను షాడో ఉపయోగించే చిత్ర విచిత్రమైన భాషలో.

'నోళ్ళు మూసుకోండి – శబ్దం చేశారంటే పళ్ళు రాలి పోతాయి' అని హెచ్చరిస్తూ ఆమెను ముందుకు నెట్టాడు పోలీసు ఆఫీసర్. ఆ తర్వాత గంగారాం మెడ మీద చెయ్యి వేసి బలవంతంగా నడిపించాడు.

పట్టుబడిన రెండో నిముషంలో బిందు మనస్సులో అడుగు పెట్టింది చిన్న అనుమానం. నాలుగో నిము షంలో పెద్దది అయింది అది. పదో నిమిషంలో మన స్సును పూర్తిగా ఆవరించుకుంది.

'వాళ్ళు పోలీసులు కాదు గంగూ...' సడన్‌గా డిక్లేర్ చేసిందామె.

అదిరిపడినట్లు తలను గట్టిగా విదిలించాడు గంగారాం. 'వేసేద్దాం... దొరికిన వాళ్ళని దొరికినట్లు విరగదీసి మట్టిలోకి నెట్టేదాం?' హుషారుగా అడిగాడు.

తల అడ్డం తిప్పింది బిందు. 'మనకి తెలియంది ఏదో జరగటం మొదలైంది... ఎక్కడికి తీసుకుపోతారో చూద్దాం. ఎందుకు తీసుకు పోతున్నారో తెలుసు కుందాం....' కామ్‌గా చెప్పింది.

మరో ఫర్లాంగు దూరం పోయిన తర్వాత గంగా రాంకి కూడా తెలిసి పోయింది తమను పట్టుకున్న వాళ్ళకి పోలీసులకి ఎటువంటి సంబంధం లేదని.

నేరస్తుల్ని పట్టుకోవటానికి బయలుదేరిన తర్వాత సాధ్యం కాని పరిస్థితుల్లోనే కాలి నడక ఆశ్రయిస్తారు వాళ్ళు. వెహికిల్స్ లేకుండా సామాన్యంగా ఎక్కడికీ పోరు... కొండల్లోను బండల్లోను అదే పనిగా నడవ టానికి అలవాటు పడిన వాళ్ళమాదిరి అదే పనిగా నడు స్తున్నారు. తమను నడిపిస్తున్నారు.

గాలిని వాసన చూస్తే పది కిలోమీటర్లు అవతల వున్న పోలీసుల్ని కూడా కనిపెట్టగల తను అంత తేలికగా తల్లక్రిందులు అయిపోవటం ఎలా జరిగింది??

'నీ ఎబిలిటీ ఏదీ దెబ్బతినలేదు. అనవసరంగా డిప్రెస్ అవకు' హెచ్చరించింది బిందు – అంత చీకటి లోను అతని భావాలను అర్థం చేసుకుని 'వాళ్ళు వేసుకు వచ్చింది నకిలీ యూనిఫామ్స్ కదూ.. నిజమైనవే.. బహుశా ఏదో స్టేషన్లో నించి దొంగిలించుకు వచ్చి వుంటారు' అని కూడా చెప్పింది.

సమతలంగా వున్న రోడ్డును వదిలి ఎగుదు దిగుడు దారిలోకి మళ్ళించారు వారిద్దరినీ.. మరో అరగంట పాటు నడిపించి చిన్నకొండ గుట్ట మీద వున్న ఒక పాత కాలపు భవనం ఎదుటికి తీసుకుపోయారు.

(ఇంకా ఉంది)



# మధుబాబు

# హంటర్ షాడో

'నాకు భగవంతుడిని గురించి, నేను అనుసరించే మతం విశిష్టత గురించి చెప్పి నన్ను పునీతుడిని చేసిన నా గురువుకు పదిహేను తరాలకు ముందు మజ్లీస్ గ్రామంలో విస్తారంగా వుండేది థగ్గు ఆచారం'.

బాసిపట్టు వేసుకుని తన ఎదురుగా కూర్చున్న షాడో మొఖంలోకి చూస్తూ మృదుస్వరంతో చెప్పాడు ఫకీర్‌బాబా.

మజ్లీస్ గ్రామం ఎక్కడ వుందో గుర్తు చేసుకోవటానికి వెంటనే ప్రయత్నం చేశాడు షాడో. సి.బి.ఐ. హెడ్‌క్వార్టర్స్‌లోని ఇన్ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్ తనకు చూపించిన పాతకాలపు మేప్స్ అన్నిటినీ కళ్ళ ముందుకు తెచ్చు కోవటానికి ప్రయత్నం చేశాడు.



'మజ్లీస్ గ్రామం ఇప్పుడు లేదు. థగ్గులను అణిచి వేసేందుకు అలనాడు ప్రయత్నం చేసిన రాజామాన్‌సింగ్ ఏనుగులతో తొక్కించి నేలమట్టం చేసేశాడు. కాల క్రమంలో అది ఎడారిగా మారిపోయింది'. షాడో మనసులోని మాటలు తనకు అర్థం అయినట్లు వెంటనే చెప్పాడు ఫకీర్‌బాబా.

చటుక్కున షాడో కనుల ముందు ప్రత్యక్షం అయింది రాజస్థాన్‌లో విస్తరించి వున్న థార్ ఎడారి.

సస్యశ్యామలమైన ప్రదేశం అది ఒకానొకప్పుడు. సమయానికి తగిన వర్షపాతం లోపించడంతో ఇసుక గుట్టలతో నిండిపోయింది.

## జరిగిన కథ

థగ్గుల కాలం నాటి తరహా హత్యలు తిరిగి విజృంభించడంతో ఆ రహస్యం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి అవతలికి వెళ్ళాడు షాడో. అక్కడ యాసుకీ, ఆమెతోపాటు ఓ బాలుడు కూడా తారసపడ్డారు. యాసుకీ తనకోసమే అన్వేషిస్తోందని తెలుసుకుని ఆశ్చర్యపోతాడు. వింజారాకోటలో థగ్గుల స్థావరాన్ని కనిపెట్టి, కొంత సమాచారం రాబట్టి వారి నుండి తప్పించుకుంటాడు. ఫకీర్‌బాబాను కలుసుకుని తను నెరవేర్చవల్సిన కర్తవ్యాన్ని తెలుసుకునేందుకు ఆయనతో సమావేశమవుతాడు.

ఈ లోపు థగ్గుల పూర్వచరిత్రపై కూపీ లాగే యత్నంలో గంగారాం,బిందూలకు చిక్కిన బిగ్గూ తాత, థగ్గులకు పావుర సందేశం పంపించి ఆత్మహత్య చేసుకుంటాడు. లాలా చాకచక్యంగా హెలీకాప్టర్ నడిపి బిందూ,గంగారామ్‌లను సరిహద్దులు దాటించి చంచేలీ గుట్టల సమీపంలో దించుతాడు. వెంటనే వారిని థగ్గులు బంధించి తీసుకుపోతారు.

'థార్ ఎడారికి థగ్గుల అణచివేతకు చాలా దగ్గర సంబంధం వున్నది. థగ్గులు పూజించే కాళికా విగ్రహాలను నాశనం చేయటం వల్లనే, అక్కడ దుర్భిక్ష పరిస్థితులు ప్రత్యక్షమయ్యాయని అంటారు..' అన్నాడు ఫకీర్ బాబా.

'బాబా... మీరు నమ్ముతారా ఆ మాటల్ని?' ఆశ్చర్యంగా అడిగాడు షాడో.

'నాగరికత హెచ్చి దైవం మీద దైవశక్తి మీదా నమ్మకాలు సడలిపోవటం వల్లనే ఈ అనుమానాలు వస్తూ వుంటాయి' చటుక్కున ఎత్తి పొడిచాడు ఫకీర్‌బాబా.

హర్టకాలేదు షాడో... చిన్నగా నవ్వాడు. 'నాగరికత నాకు హేతువును క్వశ్చన్ చేసే అలవాటును నేర్పింది. సరైన కారణాన్ని చూపించందే నేను దేన్నీ నమ్మను..' బ్లంట్‌గా తన అభిప్రాయాన్ని తెలియజేశాడు.

'హేతుబద్ధంగా ఆలోచిస్తే దైవలీలల్ని అర్థం చేసుకోవటం చాలాకష్టం. నమ్మకం ముఖ్యం. దైవం అంటే నమ్మకమే... మర్చిపోయావా?' కనుబొమలు ముడివేస్తూ అడిగాడు ఫకీర్‌బాబా.

'ఈ ఆర్గ్యుమెంట్ మీకు నాకు చాలాకాలం నించీ నడు

స్తూనే వుంది... మాన్‌సింగ్ చర్యల వల్ల మజ్లీస్ గ్రామం థార్ ఎడారిలో కలిసిపోయింది. అలా జరగటానికి కారణం ఏదైనా నాకు అనవసరం. ఆ తర్వాత ఏం జరిగిందో చెప్పండి' అనబోతున్నాడు షాడో.

చటుక్కున చేయి జాచి అతని భుజం మీద వేశాడు ఫకీర్‌బాబా. బలంగా పక్కకు నెట్టి 'ఆగు.. ఆగిపో... ఎవరని అనుకుంటున్నావు?' ఎప్పుడు చూసినా మృదువుగా ధ్వనించే కంఠం కాస్తా కరుకుగా మారిపోతుండగా తీవ్రంగా అడిగాడు.

పక్కకు తూలి నేలమీద చేతులు ఆనించి, పడిపోకుండా ఆపుకున్నాడు షాడో. తల తిప్పి వెనక్కి చూశాడు ఆశ్చర్యంగా.

శివమెత్తినట్టు పడగ ఊపుతోంది అతను నీటి గుంటలోకి విసిరేసి వచ్చిన పాము.. నాలుగు అడుగుల దూరంలో తను కూడా ఫూత్కారాలు చేస్తోంది కట్టడంలో వుండాల్సిన రెండవ పాము.

'వెళ్ళు... నీ దారిన నువ్వు వెళ్ళిపో...' ముందున్న పాము వంకే తీక్షణంగా చూస్తూ కమాండ్ చేశాడు ఫకీర్‌బాబా.

ఒక్క అంగుళం కూడా వెనక్కి వెళ్ళలేదా పాము. మరింతగా రెచ్చి పోతున్నట్టు ఇంకా కొంచెం ఎత్తుకు పడగని లేపింది.

'మంచి మాటలు అర్థం కాకపోతే అది నీ కర్మ. నేను చూస్తుండగా నా బిడ్డ జోలికివస్తే చూస్తూ కూర్చుంటానని ఎలా అనుకున్నావ్... వెళ్ళిపో' అంటూ చేతుల రెండింటినీ గాలిలోకి విసిరాడు ఫకీర్‌బాబా... బరువైన వస్తువును దూరంగా విసిరేస్తున్నట్టు.

తమ తలల్ని కంటికి కనిపించని హస్తం ఏదో గట్టిగా పట్టుకున్నట్టు గాలి లోకి లేచి పాతిక అడుగుల దూరంలో పడిపోయాయి ఆ పాములు రెండూ. పడిన వెంటనే తలల్ని పైకి ఎత్తబోతుండగా 'పొండి ఇక్కడినించి ... పొండి'' పళ్ళు పటపటమని కొరుకుతూ పిడుగు పడినట్లు ఆదేశించాడు ఫకీర్‌బాబా.

రెప్పలు వేయకుండా చూస్తున్న షాడో విస్మయానికి హద్దులు లేకుండా పోయాయి.

వందకు పైగా వుండే పెద్దపెద్ద ముంగిసలు ఒక్కసారిగా తమ ఎదుట ప్రత్యక్షం అయినట్లు విపరీతమైన భయంతో వెనక్కి తిరిగాయి ఆ పాములు. జరజరమని పాకుతూ నీటి గుంటకి ఆవలి పక్కన వున్న బండ రాళ్ళలోకి పారిపోయాయి.

'థగ్గు ఆచారాన్ని తూచ తప్పకుండా పాటిస్తూ, అమాయకులను ఎంత మందినో పొట్టన పెట్టుకుంటున్న థగ్గులను మార్చి మంచిమార్గంలో నడిపించటానికి ఆనాటి కాలంలోని నా గురువులకు గురువు ఎంతగానో ప్రయత్నించాడు. ఫలితం లేకపోగా, ఒకసారి ప్రాణాలు పోగొట్టుకున్నంత పని అయింది. అలా జరిగినప్పుడు ఆ ఆచారాన్ని గురించి చాలా లోతుగా అధ్యయనం చేయటం జరిగింది.' మృత్యువుకు ప్రతిరూపాల వంటి పాములు రెండింటినీ







**డైటింగ్, ఎక్సర్‌సైజ్ వంటి అన్ని ఇతర ప్రయత్నాలు చేసి విసిగి పోయారా?**

ఇలా తగ్గని వాటిని రెసిస్టెంట్ ఫాట్ అని అంటారు. ఈ రెసిస్టెంట్ ఫాట్‌ను లేజర్ లైపో సక్షన్ ద్వారా మూడు నాలుగు గంటల సమయంలో 5,6 లీటర్ల కొవ్వును తీసివేయవచ్చును. ఏదైనా ఒక ఏరియాలో మాత్రమే లావుగా ఉన్నారంటే ఉదాహరణ: పొట్ట, నడుము, పిరుదులు, తొడలు మొదలగునవి. ఆ భాగాలలో మాత్రమే లోకల్ అనస్థీషియాతో రెండు మూడు గంటల సమయంతో లేజర్ లైపో సక్షన్ ద్వారా ఒక్క సిట్టింగ్‌లోనే 5-6 లీటర్ల కొవ్వును తీసివేయడం ద్వారా షేప్‌లోగా ఉన్న భాగాలను తీరైన ఆకృతిలోకి మార్చుకోవచ్చు. 1, 2 రోజులు హాస్పిటల్‌లో ఉండి తరువాత ఇంటికి వెళ్ళిపోవచ్చును. లైపో సక్షన్‌ను చాలానే ఉన్నా లేజర్ లైపో సక్షన్ అనేది ప్రపంచంలోనే అత్యాధునికమైనది. అమెరికన్ ప్లాస్టిక్ సర్జరీ అసోషియేషన్ లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరానికి 20 లక్షలకు పైగా ఈ లైపో సక్షన్ ద్వారా సన్నబడ్డారు. ఇంతకు ముందు సినీ తారలు, సెలబ్రిటీలు ఈ లేజర్ లైపో సక్షన్ కోసం అమెరికా, యూరప్ వెళ్ళేవారు. ఇప్పుడు ఈ సదుపాయం ఆకృతి కాస్మెటిక్ సర్జరీ సెంటర్‌వారు అమీర్‌పేట్, హైదరాబాద్‌లో కల్పిస్తున్నారు. మా టీమ్‌లో ఇద్దరు ప్లాస్టిక్ సర్జన్‌లు, ఇద్దరు అనస్థీషియన్లు, ఒకరు ఫిజీషియన్ కలిసి పనిచేస్తారు.

**సందేహాలకై డాక్టర్ గారిని ప్రతి 1,3, గురువారాలలో tv9లో 3.30 నిమిషాలకు తప్పక సంప్రదించండి లేదా 040-30484848, 9849000277ను కూడా సంప్రదించగలరు.**

AAKRUTHI
The Cosmetic Surgery Centre
Near Sri Krishna Sweets, Beside Ameerpet Dental Specialities, Ameerpet, Hyderabad. Ph: 040-30484848
Mobile: 9849000277
www.aakruthicosmeticsurgery.com




# తొలిసారి

ఈ భూమ్మీద
ప్రాణం పోసుకున్న తొలి మానవుడెవరు

తొలిసారి
భూమిని నాగలితో పలకరించి ప్రణమిల్లి
పంట పండించిందెవరు

తొలి పంటను తొలిసారి
రుచిమాస్తూ నేలవంకా, నాగలివంకా
కృతజ్ఞతా చూపుల్తో చూసిందెవరు

ఏ రాత్రివేళో భూమి ఆసరాగా ఆకాశం కేసి చూసి
నక్షత్రాల వింత వెల్తురుకు అచ్చెరువొంది
పరవశించిన తొలి కళా పిపాసి ఎవరు

దోసిట్లోకి నదిని తీసుకుని గొంతులో పోసుకుని
తడి తన్మయత్వంలో తొలిసారి పాటెత్తిందెవరు

పాట పరివ్యాప్తమవుతూంటే
ఆ దిశ నుంచో ఈ దిశనుంచో విని వివశుడై
నెమలి లాగా తొలిసారి నర్తించిందెవరు

తాను నర్తిస్తూ చుట్టూరా గాలితరగలూ
గరిక పరకలూ నదీజలాలూ నర్తిస్తున్నాయని
తొలిసారి గుర్తెరిగిందెవరు

ఆహారాన్ని అందుకునే చేతివేళ్ళతోనే



తొలిసారి అక్షరానికి శ్రీకారం చుట్టిందెవరు

అక్షరం లోనే లోకం దుఃఖ ద్రవాన్ని
తొలిసారి ఇమిడ్చిన కరుణాహృదయుడెవరు

నిశ్శబ్ద లోకం నుంచి ఏ తెంచినంత
నిశ్శబ్దం గానే నేల పలకమీదో పత్రమ్మీదో
మనిషి బొమ్మను తొలిసారి గీసిందెవరు

రాళ్ళ నడుమ సంచరిస్తూ సంచరిస్తూ
రాతి ముక్కతోనో మరో పదును పరికరంతోనో
శిలను తొలిసారి శిల్పంగా మలిచిన
దృఢమృదుల జీవి ఎవరు

ఆకుల్ని చుట్టుకునీ చుట్టుకునీ ఆనక
ఆ పోగునూ ఈ పోగునూ కల్పి
తొలిసారి బట్టముక్కగా పేనిందెవరు

అటవీ జీవనంలో మృగాల క్రూరత్వం నుంచి
ఉనికినీ ఊపిరినీ కాపాడుకోవడానికి
కనిపెట్టి విల్లెక్కుపెట్టిన తొలి సాయుధుడెవరు

ఉనికి దారుల్లో యాత్రించీ యాత్రించీ
ఆగి వెనక్కి తిరిగి పూర్వీకుల పాదముద్రల్ని
దర్శించి నమస్కరించిన తొలి సంస్కారశీలి ఎవరు

అందరితోనే మొదలై
ఒక్కడే ఇంకా ముందుకు వడివడిగా
తన అడుగుల్తో అందరికై దూరతీరానికి దారేసిన
తొలి దార్శనికుడెవరు

ఎవరు ఎవరు ఎవరని
ఎవరు చెప్పగలరు ఎలా తెలుస్తుంది
ఎంతెంత పురాతన యాత్ర చేస్తే
వివరం అందుతుంది
ఐనా పేర్లు తెలియకపోతే నేం - వందనీయులు వాళ్ళు!
వాళ్ళకు తొలిసారి చెప్పినంత
మనః పూర్వకంగానే రోజూ రోజూ రోజూ
వందనాలు వందనాలు వందనాలు చెబుతాను

తొలుదొల్తే చెప్పాల్సిన కడమాట!
తొలిసారి తోటిమానవుని అవమానించి హింసించిన
తొలి అ మానవుణ్ణి గుర్తించి సంహరించిన
తొలి యోధుడెవరు
అతనికి శతసహస్ర కోటి వందనాలు చెబుతాను
శిరసొంచి!

–దర్భశయనం శ్రీనివాసాచార్య

సెల్: 94404 19039

చాలా తేలికగా తరిమి కొట్టటం - ఏమంత గొప్ప పని కానట్లు తిరిగి తన సంభాషణ ప్రారంభించాడు ఫకీర్‌బాబా.

'తాంత్రిక ప్రయోగాలతో కాళిక విగ్రహానికి ఒక దుష్ట శక్తిని ఆవహింప చేసి నిరంతర దమనకాండతో తృప్తి పరిస్తే-' అంటూ మాటని ఆపాడు.

వింజారాకోటలో తనకు ఎదురైన అనుభవం గుర్తుకు వచ్చి, చలిగాలి వీచినట్టు జలదరించింది షాడో శరీరం.

'ఆపి తీరాలి స్వామి... ఆ దుష్ట పన్నాగాల్ని ఎలాగైనా సరే నియంత్రించి తీరాలి..' అనబోతూ తను కూడా సడన్‌గా మాటల్ని ఆపాడు.

నీటిగుంటకి ఇవతలగా వున్న చెట్ల చాటునుంచి పెద్దపెద్ద అడుగులు వేస్తూ యాసుకీ అక్కడికి వస్తూ వుండటమే అందుకు కారణం.

'కాస్సేపు గ్రామంలోనే కూర్చో బేబీ... కాస్సేపు వెయిట్ చెయ్యి' బిగ్గరిగా అరిచి ఆమెను వెనక్కి పంపించటానికి ట్రై చేశాడు.

ఆ మాటల్ని అస్సలు లక్ష్యపెట్టలేదు యాసుకీ. గబగబా వచ్చింది. మోకాళ్ళ మీద కూలబడి, ఫకీర్‌బాబా పాదాలకు తల ఆనించింది.

'ఎవరు? ఎవరివి తల్లీ నువ్వు?' ఆమె తల మీద చెయ్యి వేసి నిమరుతూ అడిగి, అంతలోనే గుర్తుకు వచ్చినట్టు, 'యాసుకీని... ఎక్కడో లండన్ నగరంలో వుండాల్సిన నువ్వు ఈ కుగ్రామంలోకి ఎలా?' ఆశ్చర్యంగా అడిగాడు ఫకీర్‌బాబా.

'సకలం మీకు తెలుసు. మళ్ళీ నన్ను అడగటం దేనికి బాబా?' మోకాళ్ళ మీది నించి లేవకుండా, తలను పైకెత్తి గద్గదంగా అడిగింది యాసుకీ.

నవ్వాడు ఫకీర్‌బాబా. ఆ నవ్వులో సంతోషం లేదు. బండెడు విచారం వుంది. 'చేయవలసిన పనులు చేయవలసిన తరుణంలో తప్పకుండా చేసి తీరతాను. పడుతూ లేస్తూ నువ్వు అంతదూరం నించి పరిగెత్తుకుంటూ రావాల్సిన అవరం లేదు. పసిదానివి. ఇక్కడి పరిస్థితులు ఎలా మారి పోతున్నాయో తెలియనిదానివి. లేని పోని కష్టాలకు ఎందుకు గురి కావటం?' అనునయంగా అడిగాడు.

'మనసు ఉండబట్ట లేదు.. మీరు ఏదో ఒకటి చేస్తారని తెలిసినా, నేను కూడా ఎంతో కొంత ప్రయత్నం చేయటానికని వచ్చాను' చెప్పింది యాసుకీ.

'పిచ్చి పిల్లా... నువ్వు ఏం చేద్దామనుకున్నావ్?'

'సరిహద్దులు దాటి గజదొంగ షాడోకి ఈ మాట చెప్పాలని...' అంటూ, తల వంచుకున్నది యాసుకీ.

ఆమె వంకా, ఫకీర్‌బాబా వంకా ఆశ్చర్యంగా చూస్తున్న షాడోకి మరింత అధికం అయిపోయింది అయోమయం.

'బాబా.. ఈమె ఎవరు?' అని అడగబోతుండగా - చేయి ఎత్తి అతన్ని ఆపేశాడు ఫకీర్‌బాబా.

'బందిపోటు మహమ్మద్‌కి మేనకోడలు.... లండన్‌లో వుంటుంది.' అంటూ యాసుకీతో. 'చేరవలసిన వాళ్ళకి ఎప్పుడో వార్త చేరిపోయింది. రావాల్సిన వాళ్ళు సరిహద్దులు దాటి రానే వచ్చారు. అనవసరమైన ఆలోచనలతో నిన్ను నువ్వు శ్రమ పెట్టుకోవాల్సిన అవసరం లేదు. వెళ్ళి కొద్దిసేపు గ్రామంలోనే ఎదురుచూడు' అంటూ ఆమెను వెనక్కి వెళ్ళిపొమ్మని సైగచేశాడు.

ఎదురు చెప్పలేదు యాసుకీ. అధిక ప్రసంగం చేయకుండా లేచి, వెనక్కి వెళ్ళిపోయింది.

'మహమ్మద్‌కి ఏమయింది బాబా? అసలు ఇక్కడ ఏం జరుగుతోంది' ఆతృతగా అడిగాడు షాడో.

'చెపుతాను... అన్ని విషయాలు నీకు వివరంగానే తెలుస్తాయి. థగ్గులు ఎందుకు హింసామార్గాన్ని ఎంచుకుంటున్నారనే విషయాన్ని గురించి మనం మాట్లాడుకుంటున్నాం..' అంటూ తిరిగి తన మాటల్ని కంటిన్యూ చేశాడు ఫకీర్‌బాబా.

'నిరంతరంగా జరిగే జీవబలులతో తృప్తిపడిన తర్వాత కాళిక విగ్రహం లోకి ఆవాహన చేయబడిన క్షుద్రశక్తి థగ్గులకు అపారమైన బలాన్ని ప్రసాదించి, ఈ ప్రపంచానికి వారిని సర్వం సహా చక్రవర్తులను చేస్తుందిట'.

తన చెవులు తనను ఏమారుస్తున్నాయేమోనన్న అనుమానం వెంటనే కలిగింది షాడోకి.

ప్రపంచాన్ని జయించాలంటే మంత్రాలు సరిపోవు... అంగబలం కావాలి... అలగ్జాండరు మాదిరి అపారమైన సైనిక సంపత్తిని కలిగి వుండాలి. ఆ సైన్యాన్ని పోషించటానికి గుట్టలు గుట్టలుగా ధనపు రాసులు అవసరం అవుతాయి..

పాడుపడిన కోటల్లో, కూలి పోవడానికి సిద్ధంగా వున్న పురాతన భవనాల్లో ఎవరికీ తెలియకుండా నిలబెట్టే మట్టిబొమ్మలు అటువంటి వరాల్ని ఇవ్వగలవని నమ్మటం ఎలా??

'నీకు తెలిసినవే విద్యలు. తెలియనివన్నీ అవిద్యలు అనుకోవటం మానుకోవాలి. మాటలు పూర్తిగా వినకుండా మధ్యలో నీ పాటికి నువ్వు ఏమోమే ఊహించకోవడం తప్పు'. చటుక్కున చురక అంటించాడు ఫకీర్‌బాబా.

ఎర్రబడింది షాడో మొఖం సిగ్గుతో. 'క్షమించాలి బాబా..' అంటూ తల వంచుకున్నాడు.

'ఫజియా ఎడారిలో ఎక్కడో ఒక పురాతన కాళిక ఆలయం ఉందిట. ఆ దేవత నుదుటి మీద వున్న ఒక వజ్రాన్ని తీసుకువచ్చి ఇప్పుడు ఈ థగ్గులు పూజించే కాళికా విగ్రహానికి అలంకరించిన వెంటనే, అపూర్వమైన నిధులు వుండే ప్రదేశం ఏదో కనిపిస్తుందట... ఆ నిధులను ఉపయోగించుకుని థగ్గులు బలమైన సైన్యాన్ని తయారు చేసుకుంటారట... అర్థమైందా?' అడిగాడు ఫకీర్‌బాబా.

తానున్న దేశానికి, పర్షియన్ భూభాగానికి మధ్యగా వుండే ఎడారి వెంటనే మెదిలింది షాడో కళ్ళ ముందు. రాళ్ళు రప్పలు, ఇసుక గుట్టలు, రస్కిక పొదలు తప్ప మరేమీ కనిపించని దారుణమైన డ్రై ఏరియా అది. దారి తెలియని వాళ్ళు ఎంటర్ అయితే ప్రాణాలు పోగొట్టుకోవటం డెఫినిట్.

ఆ మాట అనుకుంటూ వుండగానే ఛట్‌మని అవగతం అయింది అతనికి మరో విషయం. ఆ ఎడారి దారులన్నీ బందిపోటు మహమ్మద్‌కి బాగా తెలుసు... అలా తెలియటం వల్ల అతనికేమైనా ప్రమాదంలో-

మాటల్ని ఆపి షాడో మొఖంలోకి చూస్తున్న ఫకీర్‌బాబా

దీర్ఘంగా నిట్టూర్చి తల విదిలించాడు ఒక్కసారిగా.

'అవును... ఈ థగ్గులకు నాయకత్వం వహిస్తున్న శాకోబా అనే దుర్మార్గుడు మహమ్మద్‌ని బంధించాడు. అతని ద్వారా ఫజియా ఎడారిలో వుంటుందని అందరూ అనుకునే ఆ పాతకాలపు ఆలయాన్ని కనిపెట్టటం అతని ధ్యేయం' అన్నాడు.

కూర్చున్న చోటినించి వేగంగా లేచి బాణం మాదిరి పరిగెత్తాలన్న కోరిక వెంటనే కలిగింది షాడోకి. ఎక్కడికి పరిగెత్తాలో, ఎటుగా పోవాలో తెలియక పోవటం వల్ల కదలలేక పోయాడు.

గంగారాం తర్వాత అంతటి ఆంతరంగికుడు ఆ మహమ్మద్. అతనికి ఆపద వాటిల్లిన విషయం ఇప్పటివరకూ తనకు తెలియక పోవడం ఎలా జరిగింది??

'బాబా.. మీరు నన్ను రమ్మనమని ఆదేశించింది ఇందుకేనా?' ఆయన మొఖంలోకి చూస్తూ ఆర్తిగా అడిగాడు.

తల ఊపాడు ఫకీర్‌బాబా. 'పోలీసుల వల్ల, మిలటరీ వాళ్ళ వల్ల పూర్తి అయ్యే పనికాదు ఇది... మహమ్మద్‌ని ఆ శాకోబా ఎక్కడ దాచి వుంచాడో, ఎప్పుడు ఎడారిలోకి తీసుకుపోతాడో ఎవరికీ తెలియదు. నువ్వు తప్ప వేరెవరూ పూనుకోవటం చాలా కష్టం. అందుకే నీకు కబురు..' అన్నాడు.

'యాసుకీని మీరు సంరక్షించండి. నేను ఆ శాకోబా సంగతి చూసుకుంటాను' ఉన్నట్లుండి ఒక నిర్ణయానికి వస్తూ అన్నాడు షాడో.

'కష్టం రాజా... ఆమెను ఆపటం నాకు చేతకాని పని. మహమ్మద్ అంటే వల్ల మాలినప్రేమ... వెయ్యిచెప్పినా, లక్ష చెప్పినా వినిపించుకోదు... నువ్వు ఎవరివో తెలియకుండా నీ ప్రక్కన తిరుగుతోంది... నీతోపాటే తీసుకుపో... తన శక్తియుక్తులు నీకు ఉపయోగపడతాయి' ఉన్నట్లుండి చిరునవ్వు నవ్వుతూ చెప్పాడు ఫకీర్‌బాబా.

గాలి గట్టిగా వీస్తే ఎగిరిపోయేటంత సుకుమారంగా వుండే యాసుకీ వల్ల తనకు తలనొప్పులు కాకుండా ఉపయోగాలు ఏముంటాయో షాడోకి అర్థం కాలేదు.

ఆమెను ఆయన దగ్గిరే వదిలి వెళ్ళటం బాగుంటుందని ఇంకోసారి చెప్పాలని అనుకుంటుండగా - గుర్తుకు వచ్చింది అతనికి ఇంకో విషయం.

ఫకీర్‌బాబాని గురించి మాట్లాడుకున్నారు వింజారా కోటలోని థగ్గులు. ఆయనతో తనకు ఏదో పెద్ద అవసరం వున్నట్టే డిస్కషన్ పెట్టుకున్నారు.

షాడో మనసులోని ఆలోచనల్ని చాలా క్లోజ్‌గా ఫాలో అవుతున్నాడు కాబోలు - చిన్నగా నవ్వి భుజం తట్టాడు ఫకీర్‌బాబా.

'ఫజియా ఎడారిలోని పురాతన ఆలయాన్ని వెతకటంలో థగ్గులకు సహాయం చేయటానికి మహమ్మద్ నిరాకరిస్తూ వుండి వుంటాడు. నన్ను బంధించటం ద్వారా అతన్ని బెదిరించి పని చేయించుకోవటం వాళ్ళ ఆలోచన అయివుంటుంది?' అన్నాడు.

'మరి మీకు రక్షణ?' ఆతృతగా అడిగాడు షాడో.

'ఏది ఎప్పుడు ఎలా జరగాలో భగవంతుడు ముందుగానే నిర్ణయించి ఉంచుతాడు. నువ్వు నా గురించి ఆలోచించవద్దు... వెంటనే మహమ్మద్‌ని విడిపించాలి.. అంతే' అంటూ తన నిర్ణయాన్ని తెలియజేశాడు ఫకీర్ బాబా.

క్షణం కూడా ఆలోచించలేదు షాడో. 'నన్ను ఎటుగా వెళ్ళమంటారు?' అని మాత్రం అడిగాడు.

'చంచేలీ గుట్టల దగ్గర థగ్గుల సంచారం కనిపిస్తుంది. అక్కడికి వెళితే నీకు ఎటు ప్రయాణం చేయాలో తెలిసి రావచ్చు' అన్నాడు ఫకీర్‌బాబా.

ముందుకు వంగి ఆయన పాదాలకు మరోసారి నమస్కారం చేసి గిరుక్కున వెనుతిరిగాడు షాడో. సూటిగా గ్రామంలోకి పరిగెత్తాడు.

***

కొండగుట్ట మీది పురాతన కాలపు భవంతి ముందు భాగంలోకి తీసుకు పోబడిన గంగారాంకి. బిందుకీ, ఆ భవంతి సింహద్వారం దగ్గిరే నిలబడి వున్న వృద్ధుడు ఒకతను కనిపించాడు.

వంగిపోయిన నడుము, వత్తుగా పెరిగివున్న జుట్టు, పొడవాటి గడ్డం, నుదుటి మీద పెద్ద కుంకుమ బొట్టు, చేతిలో ఒక వంకీ కర్ర - జానపద కథల్లో మాంత్రికుడి మాదిరిగా వున్నది అతని అవతారం.

'తీసుకు వచ్చాం శాకోబా... నువ్వు చెప్పినట్లే కదలకుండా బంధించి తెచ్చాం' గబగబా ముందుకుపోయి, అతనికి రిపోర్ట్ చేశాడు పోలీసు దుస్తుల్లో వున్న వ్యక్తుల్లో ఒకతను.

'వీళ్ళు కాకుండా ఇంకా వేరేవాళ్ళు ఎవరయినా వస్తున్న జాడలు కనిపించాయా?' అడిగాడు ఆ వృద్ధుడు.

'హెలీకాప్టర్‌లో దిగింది వాళ్ళు మాత్రమే...' చెప్పాడు ఆ మనిషి.

'గంగారాం కనిపించిన ప్రదేశానికి కొద్ది దూరంలోనే ఆ గజదొంగ షాడో కూడా కనిపిస్తాడని, షాడో నిలబడిన ప్రదేశానికి దగ్గర్లోనే గంగారాం వుంటాడని అందరూ చెప్పుకుంటూ వుంటారని బిగ్గూ మనకి సందేశం పంపించాడు..' సాలోచనగా అన్నాడు వృద్ధుడు.

'మేము చాలా జాగ్రత్తగా చూశాము... వీళ్ళు మాత్రమే వచ్చారు. ఆ గజదొంగ షాడో రాలేదు..' నమ్మకంగా చెప్పాడు పోలీసు దుస్తుల్లో వున్న ఆ వ్యక్తి.

'తీసుకుపోయి లోపల బంధించండి... మీరందరూ కొంచెం జాగ్రత్తగా వుండండి... ఆ గజదొంగ గనుక ఇక్కడికి రావటం జరిగితే కాళికకు వెంటనే బలి ఇవ్వాలి. ఆలస్యం చేయటానికి వీలు లేదు' అంటూ లోపలికి బోం ు 'వింజారా కోట దగ్గిర్నించి వర్తమానం ఏదైనా వచ్చిందా?' అని అడిగాడు వృద్ధుడు.

'తెల్లవారిన తర్వాత ఫోను చేసి తెలుసుకుంటావు. చీకటి పడేంతవరకూ మనకి ఎటువంటి వార్త రాలేదు' వినయంగా చెప్పాడు ఆ వ్యక్తి.

మౌనంగా తల ఊపి లోపలికి వెళ్ళిపోయాడు వృద్ధుడు. కదలకుండా నిలబడి ఆ సంభాషణను ఆసక్తిగా ఆలకిస్తున్న బిందుని, గంగారాంని బలంగా పక్కకు నెట్టారు పోలీసు దుస్తుల్లో వున్నవారు. 'నడవండి... మట్టిముద్దల మాదిరి నిలబడి పోబోకండి' అని హెచ్చరిస్తూ భవనం పక్కభాగంలో వున్న ఔట్ హౌస్ వంటి కట్టడంలోకి తీసుకుపోయారు.

పొడుగాటి కర్ర ముక్కకు గుడ్డలు చుట్టి కాగడా మాదిరి వెలిగించాడు వారిలో ఒకతను. ఆ వెలుగులో గొళ్ళెం పెట్టి వున్న ఒక గది తలుపుల్ని తెరిచి గంగారాంని, బిందుని లోపలికి నెట్టారు మిగిలిన వాళ్ళు.

'తప్పించుకోవటానికి ప్రయత్నం చేయకండి... మా శాకోబాకి కోపం వస్తే చిటికెలో మిమ్మల్ని కాళికకు బలి ఇచ్చేస్తాడు' అని హెచ్చరించి గది తలుపులకు తిరిగి గొళ్ళెం పెట్టారు.

కన్ను పొడుచుకున్నా ఏమీ కనిపించని కటిక చీకటితో నిండి వుంది ఆ గది... దుమ్ము ధూళి, చెత్తా చెదారంతో నిండి, ఒక విధమైన దుర్వాసన వెలువడుతోంది.

'హెలికాప్టర్‌ని మనం పులాబా గ్రామానికి దగ్గిరగా దింపించి వుంటే ఇలా దొరికిపోయి వుండే వాళ్ళం కాదు.. తప్పు జరిగిపోయింది బిందూ..' కిందికి జారిపోతున్న పైజమాని పైకి లాక్కుంటూ బాధ నిండిన కంఠంతో అన్నాడు గంగారాం.

'పని కట్టుకుని వెతుకులాడకుండా మనం శాకోబా దగ్గిరికి వచ్చేశాం... అసలు మనం వచ్చింది ఈ పెద్ద మనిషి దగ్గిరికే కదా...' ఓపికగా అడిగింది బిందూ.

'అవుననుకో... మనంతట మనం రావటం వేరు... మనల్ని వాళ్ళు పట్టుకు రావటం వేరు కదా..' అన్నాడు గంగారాం.

'ఇప్పుడున్న పరిస్థితిలో దానికీ దీనికీ పెద్ద తేడా ఏదీ వుండదు. ఆ బిగ్గూ తాత మన గురించి మీ గురువుగారి గురించి మొత్తం ఇక్కడికి వార్త చేరవేశాడు... అతను పంపిన పావురం ఎటువంటిదో గాని, చాలా స్పీడ్‌గా


సంతాన సాఫల్యతకు సృష్టి IVF ICSI



● 45 సం॥లు పైబడిన స్త్రీలలో & కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అయిన వారిలో సంతాన సాఫల్యత.

● IUI, IVF, ICSI

● సరోగసి & ఎగ్ డొనేషన్

log on: surrogacyindia.biz

✆998943 2345, 998946 2345

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్

కె.పి.హెచ్.బి.కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-72.

జడ్.పి. జంక్షన్, మహారాణిపేట, విశాఖపట్నం-2,

లిటిల్‌కృష్ణ థియేటర్ ఎదురు, కొత్తపేట, గుంటూరు-2,

వెంకటరత్నం వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2.

**మధుబాబు** 12

# హంటర్ షాడో



**గం**గారాంనీ బిందూనీ బంధించి వుంచిన గది తలుపు బద్దలవుతున్న సమయం లోనే, పక్కనే వున్న గది ద్వారం దగ్గర్నించి వినవచ్చింది ఇంకో వికృత శబ్దం. ద్వారబంధాలకు బిగించి వున్న రెండు తలుపులు గింగిరాలు తిరుగుతూ ఎటో వెళ్ళిపోయాయి.

'రండిరా... రండిరా పందుల్లారా... ఇప్పుడు వచ్చి నా ఎదుట నిలబడండిరా చచ్చుదద్దమ్మలారా...' అని రంకెలు పెడుతూ ఆ గదిలో నుంచి బయటికి పల్టీ కొట్టాడు బందిపోటు మహమ్మద్.

బవిరిగడ్డం, భుజాల మీదికి పరుచుకుంటున్న పొడవాటి జుట్టు, అదే పనిగా దుమ్ములో ధూళిలో పడి తిరుగుతూ వుండడం వల్ల మలినమై అసహ్యంగా కనిపిస్తున్న దుస్తులు - యమభటుల్లో ఒకడి మాదిరిగా వుంది అతని అవతారం.

'వెళ్ళు గంగూ... తర్వగా వెళ్ళు' తమ గదిలోంచి బయటికి పరిగెత్తుకు వస్తూ గంగారాంని హెచ్చరించింది బిందు.

కారణం వుంది అలా హెచ్చరించటానికి ఖాళీగా లేవు మహమ్మద్ కరచరణాలు. బలమైన తాళ్ళతో కదలకుండా బిగకట్టి వున్నాయి.

'మనం దగ్గరే వున్నామన్న సంతోషంలో వీడు అన్నింటికీ తెగించాడు. మామూలోడు కాదు... మహా ముదురు...' నాలుగు అంగల్లో మహమ్మద్ దగ్గరికి చేరుకుంటూ అన్నాడు గంగారాం.

## జరిగిన కథ

**ధ**గ్గుల కాలం నాటి హత్యలు తిరిగి విజృంభించడంతో ఆ రహస్యం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి వెళ్ళాడు షాడో. వింజారాకోటలో ధగ్గుల స్థావరాన్ని కనిపెట్టి, కొంత సమాచారం రాబట్టి వారి నుండి తప్పించుకుంటాడు.

'ధగ్గులు ఈ ప్రపంచాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు, జీవ బలులతో క్షుద్రశక్తిని ఆవాహనం చేసి అపార సైనిక బలాన్ని సమకూర్చుకోవడానికి యత్నిస్తుంటారు. అపార ధనరాశులు ఇచ్చే విలువైన వజ్రాన్ని కూడా సంపాదించేందుకు ఎడారి దారులు తెలిసిన మహమ్మద్‌ను ధగ్గుల నాయకుడు శాకోబా బంధిస్తాడు'. ఫకీర్‌బాబా చెప్పిన సమాచారంతో శాకోబా స్థావరానికి బయలుదేరతాడు షాడో.

ఈ లోపే శాకోబాకు పట్టుబడిన షాడో అనుచరులు *గంగారాం,బిందూ, మహమ్మద్* జాడ తెలుసుకుంటారు. ఆ ముగ్గురూ తప్పించుకునేందుకు ప్రయత్నం ప్రారంభిస్తారు.

'త్వరగా... త్వరగా... విప్పేయ్ ఆ తాళ్ళని' ఇంకోసారి హెచ్చరించాలని అనుకున్నది బిందు. అవకాశం మాత్రం లభించలేదు.

గదుల తలుపులు చేసిన శబ్దాలను ఆలకించి, హంటింగ్ డాగ్స్ మాదిరి వచ్చేశారు శాకోబా అనుచరులు.

తమ ఆయుధాలైన కర్రముక్కల్ని గాలిలోకి ఊపుతూ ఒకేసారి కలబడ్డారు మహమ్మద్ మీదా, గంగారాం మీద.

హుమ్మని హూంకరించి ఒకేసారి నలుగుర్ని తన భుజాలతో అవతలికి నెట్టేశాడు గంగారాం. పిడికిటి పోట్లతో ఇంకో ఇద్దరిని క్రిందికి తోశాడు.

'గురువుగారూ ... రండి.. బయటికి రండి... బందీలు పారిపోయే ప్రయత్నం చేస్తున్నారు. బయటికి రండి' గంగారాం కొట్టిన దెబ్బకి నాశిక దెబ్బతిని, ఎర్రటి రక్తం వెల్లువలా వెలుపలికి వస్తుండగా, చేతులతో అదుముకుంటూ బిగ్గరిగా అరిచాడు ఒక అనుచరుడు.

వేటకుక్కల వంటి ఆ దుర్మార్గుల్ని చెల్లాచెదురు చేస్తూ, అదే సమయంలో మహమ్మద్ బంధనాలను వదిలించడం సాధ్యపడే పనికాదని తెలిసి, తను కూడా రంగంలోకి దిగిపోయింది బిందు.

కర్రముక్కల్ని గిరగిరా తిప్పుతూ గంగారాం తల మీదనో, భుజాల మీదనో దెబ్బకొట్టటానికి ప్రయత్నం చేస్తున్న వారిని వెనుకనుంచి ఎటాక్ చేసింది.

తమను, తమ దగ్గర వున్న ఆయుధాల్నీ, తమ వేగాన్ని చూసి ఆమె భయంతో వణికిపోతుందని అనుకున్నారు కాబోలు - రెండు క్షణాల పాటు నిర్విణ్ణులై పోయారు వాళ్ళు.

'ఇదెవరో గానీ ఆడది మాదిరిగా లేదు... ఈ బోండాం గాడు కొట్టే దెబ్బల కంటె ఎక్కువగానే కొడుతోంది. ముందు దీన్ని పడగొట్టాలి...' అని అరిచాడు బిందు చేయి దెబ్బకు గుండెలు పగిలిపోయినంత పని అయిన వ్యక్తి ఒకతను.



'విడిపించు గంగూ... ముందు నా బంధనాల్ని విడిపించు - వలుచుకు తిందాం ఈ సువ్వర్‌కీ బచ్చాల్ని... నిలబెట్టి నరికేద్దాం..' ఒకటిగా కలిపి కట్టేసి

వున్న పాదాల మీద కుదురుగా నిలబడటానికి విపరీత మైన ప్రయత్నం చేస్తూ గంగారాంకి వినబడేటట్లు అరిచాడు మహమ్మద్.

వినిపించుకునే స్టేజిని దాటిపోయాడు గంగారాం... 'జయ్‌బోలో ఝుం ఝుం బస్తీ మాతాకీ... జయ్‌బోలో...' అని కీర్తిస్తూ పూనకం వచ్చిన వాడిలా చిందులు తొక్కుతున్నాడు.

అరుపులు కేకలు తప్ప సామాన్యంగా యాక్షన్‌లోకి దిగిన అతను గనుక సీరియస్‌గా చిందులు మొదలు పెడితే ఆపటం ఆ ఝుంఝుం బస్తీ అమ్మ వారికి కూడా అసాధ్యమని బిందుకు తెలుసు.

వెనుకాముందు చూసుకోడు.. మంచిచెడు ఆలోచించడు. తన ప్రాణాలకు ముప్పు వున్నా కూడా లెక్క చెయ్యడు.

అటువంటి డైమన్షన్‌లోకి ఎంటర్ అయిన తర్వాత అతన్ని ఆపి వెనక్కి లాగడం ఒక్క షాడోకి మాత్రమే సాధ్యం. అతను ఇప్పుడు ఎవైలబుల్‌గా లేడు కాబట్టి చేసేది ఏదో తనే చేయాలి...

బిందు ఆలోచన పూర్తికాకముందే పాడుబడినట్లున్న భవనంలో నుంచి బయటికి రానే వచ్చాడు శాకోబా...

''తప్పుకోండి... అందరూ తప్పుకోండి... నా శక్తిని వదులుతున్నాను..' భవనం బయటికి రాగానే బిగ్గరగా అరిచాడు.

నివ్వెరబోయి కదలిక లేకుండా నిలబడిపోయాడు మహమ్మద్. చిందులు మాని అయోమయంగా అటుకేసి తిరిగాడు గంగారాం.

చిల్లపెంకుల మాదిరి చెల్లాచెదరైపోయారు శాకోబా అనుచరులు... దూరంగా పరుగుతీశారు.

శాకోబా ఎటువంటి శక్తిని వదలబోతున్నాడో బిందుకు తెలియదు. తెలిసిందల్లా ఒక్కటే... అక్కడే నిలబడి వుంటే మంత్రాలో తంత్రాలో ఏదో ఒకటి తమ మీద ప్రయోగించబడతాయి.

'ఎత్తుకో గంగూ... మహమ్మద్‌ని భుజాలమీదికి ఎత్తుకో... కమాన్' ఖంగుమంటున్న కంఠంతో హెచ్చరిస్తూ, తాము తలుపులు విరగగొట్టిన కట్టడం పక్క భాగంలోకి పరుగుతీసింది.

మర్రిమానులా మహాబలిష్టంగా వున్న మహమ్మద్ దగ్గరికి దుమికి అమాంతంగా భుజాల మీదికి ఎత్తుకున్నాడు గంగారాం. కన్నుమూసి కన్ను తెరిచేటంతలో బిందు వెనుకగా రన్నింగ్ మొదలు పెట్టాడు.

ప్రయోగించనే ప్రయోగించాడు శాకోబా తనశక్తిని, మంత్రాల శక్తి కాదు. తంత్రము కూడా కాదు... తారాజువ్వ మాదిరి నిప్పుల్ని వెదజల్లుతూ వచ్చి, అంతకు ముందు ఒక్కక్షణం వరకూ బందీలు నిలబడి వున్న ప్రదేశంలో నేలను తాకింది అది.

భూనభోంతరాలు బ్రద్దలైనట్లు వినవచ్చింది భయంకరమైన శబ్దం. తలుపులు విరిగిపోయిన కట్టడం భూకంపంలో చిక్కబడినట్లు వికృత శబ్దాలు చేస్తూ విరిగి పడిపోవడం మొదలైంది.

'మంత్రాల పేరుచెప్పి వాడు నాటు బాంబుల్ని విసిరాడు.. ఇది మోసం. దగా... వంచన. వాడిని ఊరికే వదిలి పెట్టకూడదు' రాళ్ళ గుట్టగా మారిపోతున్న కట్టడానికి పాతిక అడుగుల దూరం అవతలికి పోయి, సడన్‌గా ఆగిపోతూ చాలా కోపంగా అన్నాడు గంగారాం.

'వెనక్కిపోతే నీ భరతం పట్టేస్తాడు... మనల్ని దెబ్బ తీయటానికి మంత్రాలైనా ఒకటే బాంబులైనా ఒక్కటే... పిచ్చిమాటలు మాట్లాడ కుండా పరుగు మొదలుపెట్టు' కసురుకున్నది బిందు.

తీరలేదు గంగారాం కోపం... ఝుంఝుం బస్తీ అమ్మ వారిని తలచుకుని తగాదా మొదలుపెట్టి, మధ్యలోనే ఆపేయటం కొంచెంగా కూడా నచ్చటం లేదు అతనికి. 'అది కాదు బిందూ... ఆ శాకోబా గాడిని ఏసేస్తే మన ప్రాబ్లెమ్స్ అన్నీ సాల్వ్ అయిపోతాయి కదా...' అని ఆమెకు సర్ది చెప్పబోయి, ఆఖరి క్షణంలో ఆ మాటల్ని మింగేశాడు. నిప్పులు విరజిమ్ముతూ ఇంకో శక్తి వారికేసి దూసుకు రావటం అందుకు కారణం.

'ఓరి వీడి దుంపతెగ... వీడి దగ్గర చాలా స్టాకు వున్నట్లుంది..' అంటూ బిందు వెనకే పరుగుతీశాడు.

అతను నిలబడిన ప్రదేశంలో పడి చెవులు చిల్లులు పడిపోయే శబ్దాన్ని వెలువరించింది శాకోబా ప్రయోగించిన బాంబు. ఆరు అడుగుల లోతుండే పెద్ద గొయ్యి కూడా అక్కడ ప్రత్యక్షం అయింది.

ఎగుడు దిగుళ్ళు ఎత్తుపల్లాలు వేటినీ లెక్కచెయ్యకుండా ఏకబిగిన అర గంట పాటు పరిగెత్తి ఒక పెద్ద గుట్ట పక్కన కనిపించిన కాలిబాట మీద ఆగింది బిందు.

ఆమె పని కట్టుకుని హెచ్చరించవలసిన అవసరం లేకుండా భుజాల మీద వున్న మహమ్మద్‌ని కిందికి



దించి, అతని బంధనాలను వదిలించాడు గంగారాం.

'కాస్సేపు రెస్టు తీసుకో.. వచ్చిన దారినే వెనక్కి వెళ్ళిపోవాలి' అని కూడా చెప్పాడు.

వచ్చిన దారి వంకే చూస్తున్న బిందు తనకు తెలియకుండానే గాఢంగా నిట్టూర్చింది.

'వినటానికి చాలా బాగుంది ఆ మాట. ఆచరణలో మాత్రం అసాధ్యం. తాను విసిరిన బాంబులు గడబిడను సృష్టించడమే తప్ప తన శత్రువుల్ని ఏమీ చేయలేక పోయామని తెలుసుకున్నాడు కాబోలు, అనుచరులందర్ని వెంటబెట్టుకుని వెనకాలే వచేస్తున్నాడు శాకోబా. ఇంకో పావు గంటపాటు అక్కడే నిలబడి వుంటే సూటిగా వచ్చి మనల్ని కలుసుకుంటాడు.

'వెనక్కి తిరిగే ప్రసక్తి లేదు గంగారాం... మార్చ్ ఫార్వర్డ్..' అంటూ అతని సమాధానం కోసం ఎదురు చూడకుండా నడక మొదలు పెట్టింది.

'అయ్యబాబోయ్. ఇటుగా పోకూడదు... పోతామంటే నిప్పుల కొలిమి లోకి పోయినట్టే' ఖంగారుగా అన్నాడు మహమ్మద్.

ఈ భూమి మీద తాము చేయకూడని పని ఏదైనా వుందని ఎవరైనా అంటే రివ్వుమంటూ వచ్చేస్తుంది గంగారాంకి కోపం.

'ఏం ఎందుకు పోకూడదు? నిప్పులు కొలిమి అంటే మాకు భయమని అనుకుంటున్నారా?' కోరగా చూస్తూ చాలా ఎగ్రెసివ్‌గా అడిగాడు.

'ఓరి నాయనా' ఈదారి సూటిగా ఫజియా ఎడారిలోకి తీసుకుపోతుంది. నీళ్ళు లేకుండా పోయామంటే నాలుగు గంటల్లో మాడి మసి అయి పోతాం' కంగారుగా అన్నాడు మహమ్మద్.

ముందు నడుస్తోంది బిందు... చూపులన్నీ ముందుకే వున్నా చెవులు మాత్రం వారిద్దరి వైపే కేంద్రీకరించి వున్నాయి. మహమ్మద్ కంఠంలో ధ్వనించిన కంగారును గమనించగానే ఫక్కున నవ్వింది.

'ఎందుకు బహెన్ నవ్వటం. నవ్వొచ్చేది ఏముంది నా మాటల్లో?' అయోమయంగా అడిగాడు మహమ్మద్.

'బందిపోటు మహమ్మద్ అంటే ఈ చుట్టుపట్ల వెయ్యి మైళ్ళ వరకూ అన్నీ తెలిసిన వాడని పెద్దపేరు. దారి అంటూ ఏమీలేదని పేరుపొందిన లోయల్లో కూడా దారిని చూపించగల నేర్పరి. అవునా కాదా?' అడిగిందామె.

బిందు నోటి వెంట అటువంటి పొగడ్త వెలువడే సరికి, వింతగా ప్రకాశించింది మహమ్మద్ మొఖం.

'నువ్వు చెప్పింది నిజమే కాని, ఫజియా ఎడారిలో మాత్రం మన పప్పులు ఉడకవు బహెన్. అక్కడ వున్న బండల్లో ఇనుప ఖనిజం ఉంది. మామూలు ఖనిజం కాదు - ఐస్కాంత ఖనిజం... దిక్కులు తెలుసు కోవటానికి ఉపయోగించే దిక్సూచి కూడా అక్కడ పని చెయ్యదు. ఎప్పుడు చూసినా విపరీతమైన గాలి. అదేపనిగా దుమ్ముపైకి లేవటం వల్ల ఆకాశం కవురు కమ్మినట్టుంటుంది. సూర్యుడు ఎటునుండి ఎటుపోతున్నాడో తెలియదు - రాత్రిళ్ళు నక్షత్రాలు కనిపించవు ... నా బాధ అర్థం అయిందా?' అన్నాడు.

'అయినా సరే వేరేదారి లేదు. వెనక్కిపోవడం అవుటాఫ్ క్వశ్చన్' అంటూ వెనక్కి చూపించింది బిందు.

పరుగు పరుగున వచ్చేస్తున్న శాకోబా అనుచరుల్ని కొంచెం వెనుకగా అడుగులు వేస్తున్న శాకోబాని కొంచెం క్లియర్‌గానే చూశాడు మహమ్మద్.

'మన తలరాతలు తిన్నగా లేవు... నీళ్ళు నిప్పులు లేకుండా చచ్చి పోవాల్సిన కర్మ రాసి పెట్టి వుంది..' అంటూ ముందుకు అడుగు వేశాడు.

పెద్ద ఇసుక గుట్ట దగ్గర అంతం అయిపోయింది వాళ్ళు అనుసరిస్తున్న కాలిబాట. ఆ ఇసుకగుట్ట మీదికి ఎక్కి అవతలికి చూసేసరికి, ఆవిర్లు వెదజల్లుతూ ఎదుట ప్రత్యక్షం అయింది ఫజియా ఎడారి.

***

దుమ్ము తెరలు రేపుతూ వచ్చి ఆగిన పోలీస్ వెహికల్స్‌ని చూసి విపరీతంగా భయపడిపోయారు జాన్‌పుట్ గ్రామస్థులు. వస్తున్నది ఎవరో చూడటం కోసం ఇళ్ళల్లో నుంచి బయటికి వచ్చారు గాని, ఎవరో తెలిస్తే వెనుక గుమ్మాల్లో నుంచి గ్రామం వెలుపలికి పారిపోయి వుండే వాళ్ళు.

'పారిపోవద్దు ఎవరూ.... మమ్మల్ని చూసి భయపడవద్దు.... మేము అరెస్టులు చేయడానికి రాలేదు'. తామున్న వెహికల్‌లో నుంచి క్రిందికి దిగుతూ లౌడ్ స్పీకర్‌లో చెప్పినట్టు చాలా బిగ్గరిగా చెప్పాడు స్పెషల్ బ్రాంచ్ డైరెక్టర్ అబ్దుల్ రహమాన్.

'రాకరాక మా గ్రామానికి ఫకీర్‌బాబా వచ్చాడు. ఆయన్ని సేవించుకుని మా కష్టాలు కడగండ్లు చెప్పుకుంటున్నాము. మీరు అంతా చెడగొట్టడానికి వచ్చారు' ధైర్యం చేసి గ్రామస్థులందరి మనస్సులలోను మెదుల్తున్న మాటల్ని బయట పెట్టాడు గ్రామ పెద్ద.

వెక్కిరింపు మాట ఒకటి మాట్లాడి అందరి ముందు అతను తల వంచుకునేటట్లు చేయాలని అనుకున్నాడు రహమాన్. ఫకీర్‌బాబా మాట చెవుల పడేసరికి అర్జంటుగా విరమించుకున్నాడు ఆ ఆలోచనని.

'నిజంగానే మాకు తెలియదు. ఫకీర్‌బాబా ప్రవచనాలు వినకుండా మీకు మేము అడ్డం పడము. మాకు కావాల్సిన చిన్న ఇన్ఫర్మేషన్ మీరు ఇచ్చేస్తే వెళ్ళిపోతాము' మృదువుగా అన్నాడు అతనితో.

'ముల్తాన్ సిటీనుంచి వింజరాకోట మీదుగా ఇటుకేసి పారిపోయి వచ్చారు దేశద్రోహులు.. ఎంత మంది వున్నారో సరిగ్గా లెక్క తెలియదు. ఒక ఆడ ఒక మగ వాళ్ళలో తప్పకుండా వుంటారు..' క్షణం కూడా ఆలస్యం చేయకుండా చెప్పాడు రహమాన్ వెనుకే వెహికల్ దిగిన ఇన్స్‌పెక్టర్.

'మూడు రోజులయింది సాబ్ మేము కొత్త మొఖాల్ని చూసి... మీరు చెప్పే వాళ్ళు ఎవరూ ఇటుకేసి రాలేదు. కావాలంటే మా ఇళ్ళన్నీ గాలించు కోవచ్చు' తడుముకోకుండా సమాధానం ఇచ్చాడు గ్రామపెద్ద.

'ఓ.కే... మీ మాటల్ని నమ్ముతున్నాము' అంటూ వెనుతిరిగి వెహికల్‌లో కూర్చోలేదు రహమాన్. గ్రామం మధ్యలో వున్న రచ్చబండకేసి బయలు దేరాడు.

'అటుకేసి దేనికి సాబ్' ఆందోళనగా అడిగాడు గ్రామ పెద్ద.

'ఫకీర్‌బాబాని కలిసి సలాం చెప్పి పోతాము..' అంటూ అతని సమాధానం కోసం ఎదురు చూడకుండా నడిచాడు రహమాన్.

రచ్చబండ మీదే బాసిపట్టు వేసుకు కూర్చునివున్నాడు ఫకీర్‌బాబా. ఇనుప నాడాలు బిగించి వున్న పోలీసు బూట్లను టక టకలాడిస్తూ వస్తున్న పోలీసుల్ని, వారందరితో వున్న అబ్దుల్ రహమాన్‌ని చూసి చిరునవ్వు నవ్వాడు.

'సలాం బాబా..' దగ్గరికిపోయి సలాం చేశాడు రహమాన్.

'దేవుడు నిన్ను నీ వారిని దయతో చూడాలి - చాలాదూరం నించి శ్రమ పడి వచ్చారు. రాత్రంతా నిద్ర లేదని చెపుతున్నాయి మీ మొఖాలు.. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత మనం మాట్లాడుకుంటే బాగుంటుంది' మృదువుగా చెప్పాడు బాబా.

'నిద్ర ఇప్పుడు మాకు అనవసరం... మాకు ఇన్ఫర్మే

## కాపీ కొట్టడం నచ్చదు....



తనకు ఎందుకు సినిమాలు తగ్గాయో అన్న రహస్యాన్ని త్రిష చెప్పేసింది. "ఎప్పుడూ ఒకే కూర తినాలన్నా బోరుగానే వుంటుంది. అలాంటి డబ్బులు పెట్టి మూడు గంటల పాటు థియేటర్లో కూర్చుని సినిమా చూసే ప్రేక్షకులు ఒకే రకమైన సినిమాలని ఎలా చూడగలరు? వారి దాకా ఎందుకు? ఒకే రకమైన పాత్రలు చేయాలంటే నాకూ బోరే! ఇప్పటి వరకూ నేను చేసినవన్నీ వెరైటీ పాత్రలే! ఒక పాత్ర ఒక సినిమాలో చేస్తే అలాంటి పాత్ర మరో సినిమాలో చేయడానికి ఇష్ట పడను. నేను తక్కువగా సినిమాలు చేయడానికి ఇదే కారణం తప్ప మరొక కారణం కాదు. వేరొకరిని చూసి కాపీ కొట్టి అలాంటి పాత్రలు చేయడానికి అస్సలు అంగీకరించను. అంతెందుకు నా పాత్రలను నేనే కాపీ కొట్టను! సినిమాలు రాకపోయినా ఫర్వాలేదు కానీ నా మనస్సాక్షికి విరుద్ధంగా మాత్రం ప్రవర్తించను" అంటూ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది.




**కుక్క**

రాజు: రండి సార్, కుక్కని పట్టించుకోకండి.
రావు: కరవదు కదా!
రాజు: అదే తేల్చుకుందామనే చూస్తున్నాను, పొద్దునే కొన్నాను దీన్ని.

**కోతి**

బాబు: చిత్రంగా ఉందే! కోతీ, సింహం రెండూ ఒకే బోనులోనా? ఇదెలా సాధ్యం?
జూకీపర్: సాధ్యమే! కాకపోతే అప్పుడప్పుడూ కొత్త కోతిని పెట్టాల్సి వస్తోంది.

షన్ కావాలి' మంచి మర్యాద మర్చిపోయినట్లు రఫ్‌గా సూటిగా అడిగాడు రహమాన్.

'దేవుడి లీలల్ని నలుగురికీ చెప్పి భక్తి మార్గాన్ని మాత్రమే చూపించే నా దగ్గర మీకు కావాల్సిన మాటలు ఏముంటాయి బేటా?' అడిగాడు ఫకీర్‌బాబా.

'గతంలో చాలాసార్లు మన దేశంలోకి, వచ్చిన ప్రతి సారీ గుండెలు చెదిరిపోయే అలజడులు సృష్టించిన బద్మాష్ షాడో తిరిగి ఇంకోసారి వచ్చాడని మాకు అనుమానంగా వుంది. మీరు అతన్ని చూడటం జరిగిందా?' సూటిగా అడిగాడు రహమాన్.

'చూశాను బేటా..' క్లుప్తంగా సమాధానం ఇచ్చాడు ఫకీర్‌బాబా.

ఆనందాన్ని అణుచుకోవటం అసాధ్యం అయిపోయింది అబ్దుల్ రహమాన్‌కి. విసురుగా తొడచరిచి పెద్దగా నవ్వాడు. అతని వెనుక వున్న ఇన్‌స్పెక్టర్‌కయితే ఇంకా ఎక్కువ సంతోషం కలిగినట్లుంది - పొలికేక పెట్టినట్టు చాలా బిగ్గరిగా అరిచాడు.

దూరదూరంగా నిలబడి వున్న గ్రామస్థులందరూ అదిరిపడి పరిగెత్తుకు రాబోతుండగా, చేయెత్తి అందరినీ వారించాడు ఫకీర్‌బాబా.

'మీకు సంబంధించిన మాటలు కాదు. మీరెవ్వరూ కలత చెందాల్సిన అవసరం లేదు. దూరంగా వుండండి' అంటూ హెచ్చరించాడు.

'చెప్పండి బాబా... ఎక్కడ వున్నాడు? ఎటు పోయాడు? ఏం చేయటానికి వచ్చాడు?' ఆతృతగా అడిగాడు రహమాన్.

'ఈ చుట్టుపక్కల ఎక్కడా లేడు. చంచేలీగుట్టల దగ్గరికి పోయాడు. ఈ మధ్య కాలంలో మీ పోలీసులు ఏమీ చేయలేక పోయిన ఒంటరి హత్యల గురించి తెలుసుకోవటానికి వచ్చాడు' కల్మషం లేకుండా చెప్పాడు ఫకీర్ బాబా.

అసత్యం అనేది ఆయన నోటి నుంచి వెలువడదని రహమాన్‌కి బాగా తెలుసు. ఎంత తెలిసినా షాడో విషయంలో ఏ విషయాన్నయినా లైట్‌గా తీసుకోవటం చాలా ప్రమాదం అని అతనికి అనుభవం నేర్పిన పాఠం.

'మీరు చేయవలసిన పనిని తను పూర్తి చేయటానికి వచ్చిన ఆ బిడ్డడి మీద ఎందుకు కక్ష?' ఎదురు ప్రశ్న వేశాడు ఫకీర్‌బాబా.

'మీకు తెలియదు బాబా... వాడు బిడ్డడు కాదు... మాకు యముడు. వాడిని అరెస్టుచేసి కటకటాల వెనక్కి నెట్టకపోతే మా ఉద్యోగాలు ఊడి పోతాయి.' రహమాన్ కంటె ముందుగా అన్నాడు వెనకాల నిలబడిన ఇన్స్‌పెక్టర్.

'ఈ ప్రపంచంలో ఏది ఎప్పుడు జరగాలో ఎవరి ద్వారా ఏ ఏ పనులు జరగాలో ఆ భగవంతుడు ముందుగానే నిర్ణయం చేసి వుంటాడు. చేసే పని మీద శ్రద్ధ పెట్టి ముందుకు సాగండి. మీకు మంచి జరుగుతుంది' ప్రశాంతంగా చెప్పాడు ఫకీర్‌బాబా.

'ఒక్క మాట చెప్పండి బాబా... ఆ షాడో తిరిగి ఇంకోసారి మీ దగ్గరికి వస్తాడా?' ఒక్కొక్క మాటను వత్తి వత్తి పలుకుతూ అడిగాడు రహమాన్.

'రావచ్చు... రాకపోవచ్చు... చెప్పలేను. అంత దూరం భవిష్యత్తులోకి చూడాల్సిన అవసరం రాలేదు'.

'మా కోసం ఇప్పుడు చూడాలి. దయచేసి చూసి చెప్పండి'.

కనులు మూసుకుని దీర్ఘంగా నిట్టూర్చాడు ఫకీర్ బాబా.

'ఏం కనిపించింది స్వామీ... వస్తున్నట్టు అనిపించిందా?' ఆతృతగా అడిగాడు రహమాన్ వెనుకవున్న ఇన్స్‌పెక్టర్.

'దుమ్ము కనిపిస్తోంది. మీరు ప్రయాణం చేసే వాహనాలతో పాటు సైన్యానికి చెందిన భారీ వాహనాలు పరుగులు తీస్తున్న శబ్దాలు వినిపిస్తున్నాయి' అంటూ చటుక్కున కనులు తెరిచాడు ఫకీర్‌బాబా.

'ఇది ఆషామాషీ వ్యవహారం కాదు బాబా... మాకు పూర్తి వివరాలు మీరు చెప్పకపోతే -' కోపంగా అనబోయిన ఇన్స్‌పెక్టర్‌ని చేయి పట్టుకుని కనులతోనే సైగ చేశాడు రహమాన్.

'గ్రామం వెలుపల మాటువేద్దాం... ఫకీర్‌బాబా అసత్యం పలకటం లేదు గాని సూటిగా చెప్పటం లేదు.. ఆ షాడో తప్పకుండా ఇక్కడికి వస్తాడనే నాకు అనిపిస్తోంది..' అతనికి మాత్రమే వినిపిచేంటట్లు చెప్పాడు.

తల ఊపి ఎంతో ప్రయత్నం మీద తన కోపాన్ని కంట్రోల్ చేసుకున్నాడు ఇన్స్‌పెక్టర్. ఫకీర్‌బాబాకి సలాం చేసి వచ్చిన దారినే వెనక్కి బయలు దేరారు. బాబాతో జరిగిన సంభాషణనంతా విని వుండటం వల్ల, పని కట్టుకుని చెప్పాల్సిన అవసరం లేకుండానే వెహికల్స్‌ని, గ్రామం వెలుపల వున్న ఒక పెద్ద లోయవంటి పల్లపు ప్రదేశంలో నిలబెట్టారు పోలీసులు. ఆయుధాల్ని సిద్ధంగా పట్టుకుని, పొదల చాటున మాటు వేశారు.

'గ్రామంలోకి పోవాలంటే ఇదొక్కటే దారి... వంతుల వారీగా చూస్తూ వుండండి'' తన వెహికల్‌లో కూర్చుని నిద్రకు ఉపక్రమిస్తూ అందరికీ చెప్పాడు అబ్దుల్ రహమాన్.

నలుగురు పోలీసుల్ని కాపలా వుంచి మిగిలిన వారందరూ అతని మాదిరిగానే నిద్రలకు సిద్ధం అయ్యారు.

***

'చంచేలీగుట్ట అంటే అదే...' ఎత్తుగా మందంగా వున్న ఒక కొండ గుట్టకేసి చేయి ఊపుతూ షాడోకి చెప్పాడు ఒక గ్రామస్థుడు.

అక్కడికి దగ్గర్లోనే వున్న పులాబా గ్రామం వాడు అతను. కొండగుట్టల మీది బండరాళ్ళలో తేనెటీగలు పెట్టే తేనెపట్ల కోసం వచ్చాడు.

'గుట్ట మీద ఒక పెద్ద బంగ్లా వుంది. దాని దగ్గరికి మాత్రం పోకండి'' అని కూడా చెప్పాడు.

## ఇలియానాకి రేటెక్కువ పని తక్కువ...



ఈ మాటన్నది ఎవరో కాదు! కమెడియన్ అలీ! ''ఉత్తరాది నుంచి వచ్చే హీరోయిన్లు చేసే పని తక్కువ తీసుకునే సొమ్ము ఎక్కువ! దక్షిణాది అమ్మాయిలకు ఉత్తరాదివారికిచ్చే దానిలో సగానికి సగం ఇచ్చినా చక్కగా పని చేస్తారు. 'జులాయి' విషయాన్నే తీసుకుంటే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతుంది. 'బర్ఫీ'లో ఇలియానా సెకండ్ హీరోయిన్ మాత్రమే! అయినప్పటికీ ఆ సినిమా ప్రమోషన్ కోసం దేశమంతా తిరుగుతోంది. అదే 'జులాయి' ప్రమోషన్ వర్క్‌కి రమ్మంటే రానుపొమ్మది. ఉత్తరాది సినిమాలకీ, దక్షిణాది సినిమాలకు వున్న తేడా ఏంటో ఇలియానాకే తెలియాలి. ఇక్కడ ఏసీ కార్లు, స్టార్ హోటల్స్ కావాలంటారు. ఉత్తరాదికి వెడితే మాత్రం అవసరం అనుకుంటే ఆటోలో కూడా వెడతారు. ఈ తేడా ఏమిటో నాకు అస్సలు అర్థం కావడం లేదు'' అంటూ ఇలియానా మీద ఓ రేంజ్‌లో విమర్శనాస్త్రాలను సంధించాడు అలీ.




### టీచర్



క్లాసులో కూర్చుని, కిటికీ లోంచి బయట తిరుగాడుతున్న కోతిని చూస్తున్నాడో స్టూడెంట్.

''ఏంట్రా, నేనిక్కడ ఉండగా అటేం చూస్తున్నావు? నన్ను చూడు.'' కసిరాడతన్ని టీచర్.

### భార్య



పెళ్ళి చేసుకుందామనుకున్నాడతను. 'భార్య కావలెను' అని ప్రకటన ఇచ్చాడు. ఇచ్చాడో లేదో కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చిపడ్డాయి. విప్పి చూశాడు. ప్రతి దాంట్లోనూ ఒకటే వాక్యం.

'నా భార్యను తీసుకో'

### నర్సు



సినిమా టిక్కెట్ల క్యూలో ఓ అమ్మాయి వెనగ్గా ఓ అబ్బాయి నిల్చున్నాడు. మాటలు కలిపి, ఆ అమ్మాయిని ముగ్గులోకి దించాలని అబ్బాయి ప్రయత్నం.

అబ్బాయి: మిమ్మల్నెక్కడో చూశాను మేడం!

అమ్మాయి: నిజమే! చూసి ఉంటారు. పిచ్చాసుపత్రిలో నర్సుగా పని చేస్తున్నాను.

'ఎందుకు పోకూడదు?' వెంటనే అడిగింది యాసుకీ.

'దయ్యాలున్నాయి తల్లీ – పోయిన నెలలో మా కుర్రాళ్ళు ఇద్దరు మెడలు విరిగి చచ్చిపోయారు' గుట్ట పై భాగంలోకి భయం భయంగా చూస్తూ చెప్పాడు అతను.

చటుక్కున షాడోకేసి తిరిగి ఏదో కామెంట్ చేయ టానికి నోరు తెరిచింది యాసుకీ. కనులతోనే సైగచేసి నోటిని మాయించాడు షాడో.

'చంచేలీగుట్ట చూడటానికి చాలా అందంగా వుంటుందని విని ఇటుగా వచ్చాము... నువ్వు చెప్పేది వింటుంటే భయం వేస్తోంది' అన్నాడు గ్రామస్థుడితో.

'అందంగా వుండేమాట నిజమేగాని, ఆ పాడు బంగ్లా ఒకటి వుండి పోయింది. అదే వచ్చిన బాధ' అంటూ తన పనిమీద తను వెళ్ళిపోయాడా వ్యక్తి.

'వింజారాకోటలో మనం చూసిన వాళ్ళు ఇక్కడికి కూడా వచ్చి వుంటారా?' షాడోని అడిగింది యాసుకీ.

'వాళ్ళు వచ్చినా రాకపోయినా మనం ఒకసారి పైకి వెళ్ళి రావాల్సిందే. నేను తిరిగి వచ్చేదాకా నువ్వు పులాబా గ్రామంలో రెస్టు తీసుకో' అంటూ ఆమెను గ్రామం కేసి నడిపించబోయాడు షాడో.

తల అడ్డం తిప్పింది యాసుకీ. 'పొరపాటున కూడా అటువెళ్ళను. ఏది ఏమైనా సరే నీ వెనకాలే వస్తాను' అంటూ తన నిర్ణయాన్ని వినిపించింది.

మహమ్మద్ చంచేలీగుట్ట మీది బంగ్లాలో బంధింప బడి వున్నాడో లేదో షాడోకి తెలియదు. తెలిసిందల్లా ఒక్కటే అతన్ని శాకోబా అనే పేరుగల థగ్గు కిడ్నాప్ చేశాడు. ఆ శాకోబా ఎక్కడ వుంటాడో తెలియాలంటే తను థగ్గులు కనిపించే ప్రదేశానికి చేరుకోవాలి... వాళ్ళు చంచేలీ గుట్ట దగ్గిర కనిపించవచ్చని ఫకీర్‌బాబా సూచన.

పులాబాలో విశ్రాంతి తీసుకుంటూ వుండటానికి యాసుకీ నిరాకరించింది కాబట్టి, ఆమెను వెంట బెట్టు కుని పోవటం తప్పనిసరి.

గట్టిగా నిట్టూర్చి తల విదిలించాడు షాడో... కను చివరల నుంచి చుట్టూ వున్న పరిసరాల్ని జాగ్రత్తగా పరి కిస్తూ గుట్ట మీదికి బయలుదేరాడు.

ఎత్తయిన చెట్లున్నాయి గుట్ట పై భాగంలో. చాలా దగ్గరికిపోయిన తర్వాత గాని, వాటి వెనుక వున్న బంగ్లా అతని దృష్టి పథంలోకి రాలేదు.

'కొంచెం చుట్టూ చూసుకుంటూ వుండు.. కదలి కలు ఏవైనా కనిపిస్తే వెంటనే నాకు చెప్పు' అని యాసు కీని హెచ్చరించాడు అతను. హెచ్చరించడం అయితే హెచ్చరించాడు గాని, కంటికి కనిపించని ప్రమాదం ఏదో అక్కడ తమ కోసం ఆవురావురుమంటూ ఎదురు చూస్తోందన్న అనుమానం వెంటనే కలిగింది అతనికి.

చెట్లచాటున బండరాళ్ళ చాటున, బంగ్లా గోడల వెనుక అన్ని ప్రదేశాలను నిశితంగా గమనిస్తూ అడుగు అడుగు చొప్పున ముందుకు కదిలాడు. బంగ్లా ఇంకో వంద అడుగుల దూరంలో వున్నదనగా, ఝల్లుమన్నది అతని శరీరం... సూదుల మాదిరి లేచి నిలబడ్డాయి మెడమీది వెంట్రుకలు.

అనుక్షణం ప్రమాదంతో తలపట్లు పడుతూ దిన దినగండం నూరేళ్ళ ఆయుష్షు మాదిరి జీవిస్తూ వుండడం వల్ల అలవడిన సిక్స్త్ సెన్స్ చాలా గట్టిగా వార్నింగ్స్ పంపటం మొదలు పెట్టింది.

ఎత్తిన పాదాన్ని ఎత్తినట్లే క్రిందికి దించి, అమాంతం వెనక్కి దూకాడు అతను. 'కమాన్ బేబీ... కమాన్' అని యాసుకీని హెచ్చరిస్తూ పది గజాల దూరం పరిగెత్తి ఒక బండరాయి చాటున మోకరించి కూర్చున్నాడు.

నిమిషం, రెండు, పది, పదిహేను నిముషాలు గడి చినా ఎటువంటి ప్రమాదము ఎదుట ప్రత్యక్షం కాక పోవటంతో, కొద్దిగా ఉపశమించింది అతని ఆత్రత.

యాసుకీకి మాత్రం విసుగు పుట్టింది. 'నీకు అను మానం ఎక్కువ రాజామియా... జుకారా గ్రామంలో జమిలి పాముల్ని చూసిన దగ్గిర్నించీ నీలో ఏదో దుడుకు ప్రవేశించింది' సన్నటి కంఠంతో ఎత్తి పొడి చింది.

సమాధానం చెప్పలేదు షాడో. అసలు ఆ మాటలు తన చెవులకు చేరనట్లే, కింద కనిపించిన ఒక లావుపాటి బండరాయిని తీసి, అంతకు ముందు తాను ఎక్కడి నించి పారిపోయి వచ్చాడో సరిగ్గా ఆ ప్రదేశంలో పడే టట్లు బలంగా విసిరాడు.

దబ్‌మని శబ్దం చేసిందా రాయి నేలమీద పడగానే. ఆ శబ్దం వెనకే వినవచ్చింది. భయంకరమైన శబ్దం. నల్లటి పొగలు సుడులు తిరుగుతూ లేచాయి గాలి లోకి... ఎర్రటి మంటలు ప్రత్యక్షం అయ్యాయి. పెద్ద పెద్ద ప్రొక్లెయినర్స్‌తో తవ్వి పోసినట్లు చెల్లాచెదురుగా పడింది మట్టి.

రాయి నేలను తాకిన ప్రదేశంలో వారిద్దరికీ కనిపిం చింది ఆరు అడుగుల లోతున్న పెద్ద గొయ్యి.

'అయ్యబాబోయ్... మనం వెనక్కి రాకుండా ముందుకే పోయి వున్నట్లయితే మన పని' – అంటూ ఆ పైన మాట్లాడటానికి కూడా భయం వేసింది కాబోలు మాటల్ని ఆపేసింది యాసుకీ.

అంతవరకూ తనకు తారసపడిన థగ్గీలందరూ ఒక ఎత్తు, తాను కలుసు కోవటానికి ప్రయత్నించే శాకోబా ఇంకో ఎత్తని తెలిసి చిరాకుగా తల విదిలించాడు షాడో.

'నువ్వు ఇక్కడే వుండు... నా వెనక రావటానికి ప్రయత్నం చేయకు' అని యాసుకీని హెచ్చరించి బండ చాటునుంచి చూశాడు.

కళ్ళ ఎదుట ప్రత్యక్షం అయిన ప్రేలుడును కనులారా చూసి వుండడం వల్ల ఎదురు చెప్పలేదామె.

దృష్టినంతా నేలమీదే కేంద్రీకరించి మరోసారి ముందుకు కదిలాడు షాడో. ప్రేలుడు శబ్దం వినబడిన వెంటనే బంగ్లాలో నుంచి ఎవరో ఒకరు బయటికి వచ్చి నిలబడాలి.

అసలు అక్కడ ఎవరూ నివశించన ట్టు ఒక్క పురుగు కూడా లోపలినించి బయటికి రాలేదు. అంటే అర్థం ఏమిటి? శాకోబా అనుచరులు అందరూ మకాం మార్చి వేరే ప్రదేశానికి వెళ్ళిపోయినట్లా?

అరగంట పట్టింది అతనికి బంగ్లా ముఖద్వారం దగ్గరికి చేరుకోవటానికి చేరుకున్న వెంటనే అతని దృష్టిలో పడింది రాళ్ళ గుట్టగా మారిపోయి వున్న రెండో కట్టడం... దాని సమీపంలో కనిపించాయి అది పడి పోవటానికి కారణమైన ప్రేలుడు గుర్తులు.

జరిగింది ఏమిటో గ్రహించటానికి విశ్వప్రయత్నం చేస్తూ, బంగ్లాలోకి ఎంటర్ అయ్యాడతను.

జనం ఎవరూ కనిపించలేదు... అంతకుముందు కొద్ది గంటల క్రితం వరకూ ఎవరో ఆ ప్రదేశంలో తిరు గాడిన గుర్తులు, వంటలు చేసుకుని ఆహారం తీసుకున్న ఆనవాళ్ళు క్లియర్‌గానే అగుపించాయి.

పాంటు జేబులో వున్న సిగరెట్ పాకెట్‌ని తీసి సిగ రెట్ వెలిగించుకుంటూ బంగ్లా ముఖద్వారం ముందు బైఠాయించాడు అతను. ఆ తర్వాత తను చేయవలసిన దేమిటో ఆలోచించుకోవడం మొదలు పెట్టాడు.

***

ఇసుకగుట్ట మీదికి ఎక్కి, దూరంగా వెళ్ళిపోతున్న మహమ్మద్‌ని చూసి, తమకు కొంచెం వెనుకగా వచ్చిన శాకోబాకి ఆ విషయాన్ని చెప్పారు అతని అనుచరులు.

'చూస్తూ చూస్తూ ఎడారిలోకి పోతున్నారు వాళ్ళు. తిరిగి ప్రాణాలతో ఇవతలికి రాలేరు...' సంతోషంగా చెప్పాడు ఒక వ్యక్తి.

ఉన్నట్లుండి తన చేతిలో వున్న దండాన్ని పైకెత్తి అతని భుజాల మీద బలంగా మోదాడు శాకోబా.

'మూర్ఖుడా... ప్రాణాలతో తిరిగి రాలేడని అపశకు నాలు పలుకుతున్నావేమిటి? ఆ మహమ్మద్ గనుక ప్రాణాలు పోగొట్టుకుంటే ఇంతవరకూ మనం పడిన కష్టమంతా మట్టి కొట్టుకుపోతుంది' అన్నాడు కోపంగా.

బిత్తరపోయి తలను వంచుకున్నాడు ఆ అనుచరుడు.

'నీళ్ళు ఆహారం లేకుండా వాళ్ళు ఎంతో దూరం ప్రయాణం చెయ్యలేరు. దాహంతో గొంతులు ఎండి గుటుక్కుమంటారు కదా..' ఎందుకైనా మంచిదని శాకోబాకి దూరంగా నిలబడుతూ అన్నాడు ఇంకో అనుచరుడు.

'ఫజియా ఎడారిలో ప్రయాణం అంటే మనకు ప్రమాద భరితమేమో గాని మహమ్మద్‌కి కాదు... అత నికి అన్నీ కొట్టినపిండి. మనం అతన్ని బంధించింది అందుకే. మర్చిపోయారా?' ఈసారి కోపగించు కోకుండా సౌమ్యంగా అన్నాడు శాకోబా.

**(ఇంకా ఉంది)**





మధుబాబు

# హంటర్ షాడో



'మీ మాటలు నిజమేకాని, దారులన్నీ తెలిసి వుండటం వల్ల ఆ మహమ్మద్ తేలికగా తప్పించుకోవచ్చు. మరి మన సంగతేమిటి? మనం అతని మాదిరిగా ప్రయాణం చేయలేము కదా...' నిప్పుల కొలిమిలా కనిపిస్తున్న ఆ ప్రదేశం వంక పరి శీలనగా చూస్తూ అన్నాడు శాకోబా అనుచరుల్లో ఇంకో మనిషి.

'నమ్మకం వుంచండి. మనం చేసే ప్రతిపనినీ, వేసే ప్రతి అడుగును కాళీమాత గట్టిగా గమనిస్తూ వుంటుంది. తన కింకరులకు చెరుపు కలుగుతుందని అనిపించిన వెంటనే రంగంలోకి దిగి సహాయం చేస్తుంది' వత్తి వత్తి పలికాడు శాకోబా.

'కాళీ మాతాకీ జై' అని అరిచే వాడేగాని, తన అనుచరుల మొఖాల్లో ఇంకా అనుమానపు భయాలు వీడకపోవటం వల్ల ఆగిపోయాడు.

'పిచ్చి దద్దమ్మల్లారా... నిజంగానే మీవి మట్టిబుర్రలు. మీకు ముందు ఆ మహమ్మద్ నడుస్తూ వుంటాడు. ఆ అడుగు జాడల్నిఅనుసరించి నడిస్తే మీకు ఎటువంటి ప్రమాదం ఎదురుకాదు. అర్థం అయిందా?' అని అడిగాడు.

కన్విన్స్ అయ్యారు సగం మంది.. నిజమే... సరయిన మార్గాన్ని సెలక్ట్ చేసుకుంటాడు మహమ్మద్. అతన్ని ఫాలో అవటం అంటే తాము కూడా ఆ దారిలో ప్రయాణం చేస్తున్నట్టే కదా!

కనులు చిట్లించి వారందరి ఫీలింగ్స్‌ని జాగ్రత్తగా పరి శీలిస్తున్నట్టు శాకోబా... వెంటనే అరిచాడు చేతులు గాలి లోకి ఎత్తి.

'కాళికా మాతాకీ..'

తమకు తెలియకుండానే తాము కూడా చేతుల్ని గాలి లోకి ఎత్తి జయజయ ధ్వానాలు చేశారు అనుచరులు అందరు.

'నడవండి... వెనుకాముందు ఆలోచించుకోవాల్సిన అవసరం లేదు. ముందుకి నడవండి' పెద్దకంఠంతో మరిం తగా ఉత్సాహపరిచాడు శాకోబా.

'నడవండి. నడవండి అంటున్నాడు. మరి తను నడ వడా?' ఎందుకో అనుమానం వచ్చి పక్కనే వున్న తన సహచరుడిని అడిగాడు ఒక అనుచరుడు.

దానికి ఆ సహచరుడు సమాధానం చెప్పకముందే, తాను కల్పించుకున్నాడు ఆ సంగతిని గమనించిన శాకోబా.

'మట్టిమొఖాల మాదిరి ప్రవర్తించి మన థగ్గుల గౌర వాన్ని మంట కలప కండి. టపా పావురం మోసుకువచ్చిన

### జరిగిన కథ

థగ్గుల కాలం నాటి హత్యలు తిరిగి విజృంభించడంతో ఆ రహస్యం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి వెళ్లాడు షాడో. వింజారాకోటలో థగ్గుల స్థావరాన్ని కనిపెట్టి, కొంత సమాచారం రాబట్టి వారి నుండి తప్పించుకుంటాడు.

'థగ్గులు ఈ ప్రపంచాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు, జీవ బలులతో క్షుద్రశక్తిని ఆవాహనం చేసి అపార సైనిక బలాన్ని సమకూర్చుకోవడానికి యత్నిస్తుంటారు. అపార ధనరాశులు ఇచ్చే విలువైన వజ్రాన్ని కూడా సంపాదించేందుకు ఎడారి దారులు తెలిసిన మహమ్మద్‌ను థగ్గుల నాయకుడు శాకోబా బంధిస్తాడు'.ఈ లోపే శాకోబాకు పట్టుబడిన షాడోఅనుచరులు గంగారాం,బిందూ, మహమ్మద్ జాడ తెలుసుకుని అతనితో కలిసి తప్పించుకుని ఎడారిదిశగా ప్రయాణం ప్రారంభిస్తారు. ఫకీర్‌బాబా చెప్పిన సమాచారంతో యాసుకీతో కలిసి శాకోబా స్థావరానికి చేరుకుంటాడు షాడో.

వర్తమానాన్ని గుర్తుచేసుకోండి. ఎక్కడో పొరుగుదేశంలో వున్న ఒక మారుమూల గ్రామం నించి వేట కుక్క మాదిరి వెతుక్కుంటు వచ్చాడు గంగారాం... అతని స్నేహితుడు ఆ గజదొంగ షాడో మాత్రం రాలేదు.. ఇప్పుడో ఇంకాస్సేపటికో అతను కూడా తప్పకుండా వస్తాడు. అందరం ఎడారిలో కూర్చుంటే మరి అతన్ని అడ్డుకునేది ఎవరు?' అని అడిగాడు.

గజదొంగ షాడో గనుక ఏదైనా ప్రదేశంలో అడుగు పెడితే అక్కడ వున్న వారి తలరాతలన్నీ చిటికెలో మారి పోతాయని తాము విని వున్న కథల్ని వెంటనే గుర్తు చేసుకున్నారు అతని అనుచరులు.

నిరుపేదలు ధనికులు అవుతారట. ధనికులు అడుక్కుతినే వారి మాదిరి తయారైపోతారట. శత్రువులయితే జమ్మిగడ్డిలో అగ్గిపుల్ల పడినట్లు ఆనవాలు కూడా లేకుండా భస్మమైపోతారు...

'అందుకే... అందుకే నేను మన కాళికకు పూజలు చేస్తూ ఈ ఎడారి అంచుల దగ్గరే అప్రమత్తంగా వుంటాను... అతను కంటపడిన మరుక్షణం మెడలు విరిచి మన తల్లికి నైవేద్యం పెడతాను... తరతరాలుగా మన థగ్గులు ఏమి ఆశించి కాళికను పూజిస్తున్నారో, ఆ ఆశయం సిద్ధించే సమయం దగ్గరపడింది... ఈ భూమండలానికంతకీ మనం సార్వ భౌములమైపోతాము... నడవండి..' ఖంగుమంటున్న కంఠంతో ఆజ్ఞ ఇచ్చాడు శాకోబా.

అనుమానాలన్నీ పటాపంచలైపోయాయి కాబోలు కాళికకు మరింత ఉత్సాహంగా జయ జయ ధ్వానాలు చేస్తూ ఇసుకగుట్ట మీదినుంచి ఎడారి లోకి దిగటం మొదలు పెట్టారు అతని అనుచరులు అందరూ.

***

'సాబ్ – రహమాన్ సాబ్... నిద్రలేవండి సాబ్...' అంటూ తనతో వచ్చిన ఇన్స్‌పెక్టర్ చాలా చిన్నకంఠంతో పిలవటంతో ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు స్పెషల్ బ్రాంచి అధికారి అబ్దుల్ రహమాన్.

మసకచీకట్లు చుట్టుముట్టటానికి సిద్ధంగా వున్నాయి. జాన్‌పుటీ గ్రామాన్ని... అంతకుముంద వరకూ అది స్పష్టంగా కనిపించిన ఆ చుట్టుపట్ల ప్రదేశా లన్నీ మసక మసకగా అగుపిస్తున్నాయి.

'పొద్దుటినించీ అదేపనిగా ప్రవచనాలు చెప్పిన ఫకీర్‌బాబా గొంతు ఇప్పుడు వినిపించడం లేదు... చిన్నగానే రిపోర్టు చేశాడు ఇన్స్‌పెక్టర్.

'ఎందుకని? గ్రామంలో నుంచి వెళ్ళిపోయాడా? అడిగాడు రహమాన్.

'అటువంటిదేదీ జరగలేదు. ఆయన అవతలికి పోవాలంటే మనమున్న ఈ ప్రదేశంలో నుంచే పోవాలి... గ్రామంలోకి పోవటానికి బయటికి రావటా నికి ఇదొక్కటే మార్గం.' మరోసారి తాము సెలక్ట్‌చేసు కున్న ఆ ప్రదేశాన్ని గురించి అతనికి గుర్తు చేశాడు ఇన్స్‌పెక్టర్.

'ఇప్పుడు నన్ను నిద్రలేపింది ఈ మాటలు చెప్ప టానికేనా? మీరందరూ ఎంత శ్రద్ధగా డ్యూటీ చేస్తు న్నారో నేను తెలుసుకోవాలా? 'కొంచెం కోపంగా అడి గాడు అబ్దుల్ రహమాన్.



పెట్టటం సబబు కాదు. ఆలోచించు'' మృదుస్వరంతో చెప్పాడు.

'వాళ్ళు ఎవరు బాబా.. వాళ్ళు జేజేలు పలికింది ఎవరికి?' తాము దూరంలో వుండగా వినవచ్చిన జయ జయధ్వానానికి అర్థం ఏమిటో, అసలు అది ఏమిటో తెలుసుకోవాలన్న కోరికతో అడిగాడు అబ్దుల్ రహమాన్.

తాను విశ్వసించే విధి విధానాలనే తప్ప ఇతరుల నమ్మకాల్ని గురించి ఆ నమ్మకాలకు సంబంధించిన ఆకారాల గురించి పెద్దగా అవగాహన లేని అతను అంత పెద్ద అధికారి ఎలా అయ్యాడో ఫకీర్‌బాబాకి తెలియలేదు.

ఆ మాటను బయల్పరచకుండా చిన్నగా నవ్వి తల విదిలించాడు 'ఈ రోజు కాకపోయినా అతికొద్ది రోజుల్లో మీకు తప్పకుండా తెలిసి తీరు తుంది. కలత చెందవలసిన అవసరం లేదు...' అని చెప్పి మౌనం వహించాడు.

గుంపుగా నిలబడి వున్న గ్రామస్తులందరినీ వరుసలో నిలబెట్టి వారందరి ఐడెంటిఫికేషన్లు చెక్ చేయాలన్న ఆలోచన అబ్దుల్ రహమాన్ మనసు లోంచి బయటికిపోలేదు.

'ఫకీర్‌బాబా మాటల్ని పట్టించుకోకండి.. నిలబెట్టండి' అని ఆర్డర్స్ ఇవ్వబోతుండగా - అతని చెవులకు చేరాయి ఆ శబ్దాలు.

సామాన్యమైన శబ్దాలు కావు అవి. భారీగా వుండే వాహనాలు దుమ్ము తెరల్ని రేపుతూ వేగంగా వచ్చేస్తున్న మ్రోతలు.

'చూడండి. ఆ గొడవ ఏమిటో వెళ్ళిచూడండి' అని అతను ఇన్స్‌పెక్టర్‌కి చెప్పకముందే వేగంగా వచ్చి అక్కడ ఆగింది ఒక మోటార్ వెహికల్.

ముందు సీట్లోనుంచి క్రిందికి దిగాడు ఒక పరగణాకి ప్రాతినిధ్యం వహించే మిలటరీ అధికారి ఒకతను.

'పాతిక టాంకులు, పన్నెండు ఫిరంగులు, వెయ్యి మిషన్‌గన్స్ నాలుగు వేల మంది సైనికులు మాతోపాటు వస్తున్నారు. మన పొరుగుదేశంలో నుంచి ఒక హెలికాప్టర్ సరిహద్దుల్ని దాటి ఇటుగా వచ్చి, వెంటనే వెనక్కి పారిపోయింది. శత్రువులు కొంతమంది ఈ చుట్టుపట్ల డ్రైవ్ చేయబడినట్లు అనుమానం. సమయం కాని సమయంలో తాము అక్కడ ప్రత్యక్షం అవటానికి కారణాన్ని అబ్దుల్ రహమాన్‌కి వివరించాడు అతను.

ఛట్‌మంటూ రహమాన్ చెవుల్లో మార్మోగాయి. అంతకుముందు ఫకీర్‌బాబా చెప్పిన మాటలు.

బలవంతంగా భవిష్యత్‌లోకి చూస్తే గజదొంగ షాడోకి బదులు దుమ్ము తెరలను రేపే భారీ సైనిక వాహనాలు కనిపించినట్లు చెప్పాడాయన.

'ఆ హెలీకాప్టర్ ఎటుగా వెళ్ళిందో తెలిసిందా?' అటెన్షన్‌లో నిలబడక పోయినా, కొంచెం స్మార్ట్‌గానే నిలుచుంటూ అడిగాడతను మిలటరీ అధికారిని.

'దాని డెస్టినేషన్ చెంచేలీగుట్టలు కావచ్చని మన రాడార్లు నిశ్చయించాయి. సమాధానం ఇచ్చాడు ఆ అధికారి.

కనుచివరల నుంచి ఫకీర్‌బాబా కేసి చూశాడు రహమాన్.

'కొద్దిపాటి తడబాటుగాని, తత్తరపాటుగాని ఏమీ కనిపించలేదు మహానుభావుడి వదనంలో' ఎవరు చేయాల్సిన పనిని వారు తూచాతప్పకుండా చేస్తే భగవంతుడు తృప్తి చెందుతాడు..' నిర్వికారంగా చెప్పి ధ్యానంలోకి పోతున్నట్టు కనులు మూసుకున్నాడు.

'సర్... మీతో పాటు మేము కూడా వస్తాం... మేము ఇన్వెస్టిగేట్ చేస్తున్న అంశం ఒకటి మీరు చెపుతున్న హెలీకాప్టర్ ఆగమనంతో ముడిపడి వుండవచ్చు' అధికారితో చెప్పాడు రహమాన్.

'వాళ్ళకి మనకి సంబంధం ఏమిటి సాబ్?' రహస్యంగా అతన్ని అడిగాడు ఇన్స్‌పెక్టర్.

'సరిహద్దుల అవతల నించి మనకి కావాల్సిన బద్మాష్‌కి సహాయం వచ్చి వుండవచ్చు. వాళ్ళని క్లోజ్‌గా ఫాలో అయితే మన పని తేలికగా పూర్తి కావచ్చు' తాను కూడా రహస్యంగానే సమాధానం ఇచ్చాడు రహమాన్.

వచ్చినదారినే వెనక్కిపోయి, గ్రామం పక్క భాగంలో వున్న మట్టి రోడ్డు మీదుగా దూరంలో వున్న పర్వతాల వైపు ప్రయాణం మొదలు పెట్టింది మిలటరీ అధికారి చెప్పిన మిలటరీ బలగం. వారికి రెండు ఫర్లాంగుల వెనుకగా తమ వాహనాలను కదిలించారు అబ్దుల్ రహమాన్. అతని వెంట వున్న పోలీసులు.

***

'దాహం వేస్తోంది రాజుమియా... ఆకలిగా కూడా వుంది...' చీకటి పడిన రెండు గంటల తర్వాత ఉన్నట్లుండి ఎనౌన్స్ చేసింది యాసుకీ.

చంచేలీగుట్ట మీది భవనం దగ్గిరే వుండిపోయిన షాడో, విసుగ్గా తల విదిలించి, కొంచెం సీరియస్‌గానే చూశాడు ఆమె వంక.

'నువ్వు అలా మిర్రిమిర్రి చూడాల్సిన అవసరం లేదు. తిండి తిప్పలు లేకుండా పాముల కోసం పొదల్లో కాపలా కాసే నీకు, మాలాంటి వాళ్ళ బాధలు తెలియవు...' కోపంగా అన్నది ఆమె.

పెదవుల మీదికి దూసుకుపోయిన నవ్వును అవి బలవంతంగా అదుము కుంటూ, తాను కూర్చున్న ప్రదేశంలో నుంచి లేచాడు షాడో. వచ్చిన దారినే వెనక్కిపోవటం వేస్తు. తాము వచ్చిన దారిలో చెరువులు దొరువులు, ఆఖరికి చిన్నచిన్న నీటి గుంటలు గాని ఏమీ లేవు..

'తెగించి ముందుకు పోతే అవి వుంటాయనా నీ ఉద్దేశ్యం?' ఉన్నట్లుండి వికటంగా అతన్ని అడిగింది అతని అంతరాత్మ.

ఆ మాటల్ని లక్ష్యపెట్టలేదు షాడో... 'కమాన్ బేబీ... ఈ గుట్టకి ఆవలి పక్కన ఏమైనా వున్నాయేమో చూద్దాం..' అంటూ ఆ భవంతి పక్క భాగంలో నుంచి గుట్ట కిందికి బయలుదేరాడు.

వెలుగు ఉన్నప్పుడే ఆ ప్రదేశాన్నంతా కలియ తిరగటం వల్ల లాండ్‌మైన్స్ వంటి ప్రమాదాలు ఏమీ అతన్ని ఆపలేదు.

'ఈ గుంట ఎందుకుపడినట్లు? ఇక్కడ కూడా ఏదైనా ప్రేలుడు సంభవించి వుంటుందా?' ఉన్నట్లుండి తాము అనుసరిస్తున్న కాలిబాట మీద వున్న పెద్ద గోతిని చూస్తూ అడిగింది యాసుకీ.

తప్పించుకు పారిపోతున్న గంగారాం బృందం మీదికి శాకోబా విసిరిన రెండో బాంబు మూలంగా ఏర్పడిన గోయి అది. అయితే ఆ విషయం తెలియక పోవడం వల్ల, పెదవి విరిచాడే గానీ, సమాధానం సూటిగా ఇవ్వలేదు షాడో.

'ఈ బిల్డింగ్‌లో నివశించింది ఎవరోగాని పెద్ద బాంబుల బసవయ్యలు అయివుంటారు. భవనం చుట్టూ మైన్స్‌పెట్టటం, తమకు నచ్చని వారి మీద బాంబులు విసరటం వాళ్ళకి అలవాటు మాదిరిగా కనిపిస్తోంది' అంటూ ముందుకు సాగాడు.

ఒక గంట పాటు ఓపిక పట్టింది యాసుకీ. గంట తరువాత 'ఇంక నా వల్ల కాదు... నోట్లో నీటిచుక్క పడందే ఒక్క అడుగు కూడా వెయ్యలేను' అంటూ దారి పక్కనే వున్న ఒక బండరాయి మీద కూలబడబోయింది.

కంటికి కనిపించనంత వేగంతో కదిలింది షాడో చేయి. గబుక్కున ఆమె భుజాలు పట్టుకుని బలంగా పక్కకు లాగి వదిలింది.


సంతాన సాఫల్యతకు సృష్టి IVF ICSI



● 45 సం॥లు పైబడిన స్త్రీలలో & కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అయిన వారిలో సంతాన సాఫల్యత.
● IUI, IVF, ICSI
● సరోగసి & ఎగ్ డొనేషన్
log on: surrogacyindia.biz
✆998943 2345, 998946 2345

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్

కె.పి.హెచ్.బి.కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-72.
జడ్.పి. జంక్షన్, మహారాణిపేట, విశాఖపట్నం-2,
లిటిల్‌కృష్ణ థియేటర్ ఎదురు, కొత్తపేట, గుంటూరు-2,
వెంకటరత్నం వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2.

అలా జరుగుతుందని ఊహించలేదు యాసుకీ. కాలు నిలదొక్కుకోవడం చేతకాక కాలి బాటన రెండో పక్కన వెల్లకిలా పడిపోయింది.

నడుములు విరిగినంత పని అయింది కాబోలు, 'నీకు అసలు మతి వుందా? నువ్వు చేసింది ఏమిటి?' కోపంగా అడుగుతూ లేచి నిలబడింది.

ఆమె మాటల్ని కొంచెంగా కూడా పట్టించుకోలేదు షాడో. పాంటు జేబులో నుంచి సిగరెట్ పాకెట్‌ని తీసి సిగరెట్ వెలిగించుకున్నాడు. అందుకోసం వెలిగించిన అగ్గిపుల్లను ఆర్పి అవతల పారేయకుండా, ఆమె కూర్చో బోయిన బండరాయి పక్కభాగంలోకి చూపించాడు.

'నువ్వు మామూలు మనిషికావు. మొరటువాడివి. మొండి బండ మనిషివి' నోటికి వచ్చిన మాటలు మాట్లాడబోతూ, అగ్గిపుల్ల వెలుగులో కనిపించిన దృశ్యాన్ని చూసి, అవాక్కయి పోయింది యాసుకీ.

పాములపుట్ట మాదిరిగా వున్న చిన్న సైజు చెదల పుట్ట వుంది బండరాయి దగ్గిర. పాములుగాని, చెదలు గాని ఆఖరికి చీమలు గాని తిరగడం లేదు దాని దగ్గర. అరచేయంత వెడల్పుగా వున్న మండ్రగబ్బలు లుకలుక మంటున్నాయి. కొండీలను ఊపుతూ, అస్పష్టమైన శబ్దాలు వెలువరిస్తూ ఒక దాని మీదుగా మరొకటి ఆ పుట్టలోకి రాకపోకలు చేస్తున్నాయి.

'అయ్యబాబోయ్... ఇంపాజిబుల్... ఇన్ని మండ్ర గబ్బలు ఒకే చోట కనిపించటం నమ్మశక్యంగా లేదు..' తడి ఆరిపోయినట్లయిన కంఠాన్ని తడుముకుంటూ కామెంట్ చేసింది యాసుకీ.

'ఒళ్ళు దగ్గర పెట్టుకుని నడవకపోతే, ఇలాంటివి ఈ బండల్లో ఇంకా చాలా కనిపిస్తాయి. బీ కేర్ ఫుల్..' సిగరెట్ పొగను గుండెల నిండా పీల్చుకుని, బయటికి వదులుతూ కామ్‌గా చెప్పాడు షాడో. చెప్పిన తర్వాత ముందుకు కదలలేదతను. అక్కడే నిలబడి చుట్టూ చూడటం మొదలు పెట్టాడు.

'ఏమిటి చూస్తున్నావు? వాటి బ్రదర్స్‌గాని, సిస్టర్స్ గాని ఇంకెక్కడయినా వుంటాయనా?' తన దాహపు బాధని, కోపాన్ని మరిచిపోయి మృదువుగా అడిగింది యాసుకీ.

'యస్... నువ్వు కూడా చూడు' అన్నాడు షాడో.

కళ్ళు చిట్లించుకు చూసింది యాసుకీ. బండరాయి దగ్గిర్నించి కదిలి పాతిక అడుగులు ముందుకువేసిన తర్వాత సడన్‌గా ఆమెకు అగుపించింది ఇంకో బండ రాయి పక్కభాగంలో దట్టంగా పట్టి వున్న పెద్దకొండ తేనె పట్టు. పెద్దగా అరిస్తే ఆ శబ్ద తరంగాలకు ఆ పట్టు లోని తేనెటీగలు చెదిరి తను మీద దాడి చేస్తాయేమో అని భయపడి, చిన్న కంఠంతో షాడోని పిలిచి దాన్ని అతనికి చూపించింది.

'శహభాష్ బేబీ... మన అవసరం చాలా త్వరగా తీరిపోయే సూచనలు కనిపిస్తున్నాయి...' అంటూ కొండ తేనెపట్టు ఏ బండకు పట్టి వున్నదో ఆ బండ రాయి మీదికే మెత్తగా ఎక్కి గాలిని గట్టిగా వాసన చూశాడు షాడో.

'ఏం చేస్తున్నావు నువ్వు? ఏం పనది?' అతను అలా ప్రవర్తించటానికి కారణం ఏమిటో తెలియక ఆశ్చ ర్యంగా అడిగింది యాసుకీ.

'వాళ్ళకోసం బేబీ... ఈ తేనెటీగలే కాదు. ఆ మండ్ర గబ్బలకి కూడా నీళ్ళు చాలా అవసరం... నీళ్ళు దొరకని ప్రదేశంలో పొరపాటున కూడా కనిపించవు అవి' అంటూ ఉన్నట్లుండి బండమీదినించి క్రిందికి దూకి 'కమాన్..' అంటూ కాలిబాటను వదిలి, ఇంకో పక్క నుంచి నడవటం మొదలు పెట్టాడు.

శరీరంలో వున్న ఓపికనంతా కూడగట్టుకుని అతన్ని అనుసరించింది యాసుకీ. అరగంట తర్వాత ఉన్నట్లుండి ఆగిపోయి, ముందుకు చూడమన్నట్లు చేయి ఊపాడు షాడో.

అతని భుజాల మీదినించి అటు చూసింది యాసుకీ.

చంచేలీగుట్టకు అరఫర్లాంగు దూరంలో ఆమెకు అగుపించింది ఒక పెద్ద తటాకం... ఆకాశంలోని నక్ష త్రాల వెలుగును రిఫ్లక్ట్ చేస్తున్నాయి నిండుగా వున్న నీళ్ళు.

'నిజంగా రాజుమియా... నీ అబ్జర్వేషన్ శక్తి చాలా గొప్పది. ఆర్డినరీ పాములు పట్టేవాళ్ళకి అలాంటి పవర్ వుండటం విచిత్రమే..' హుషారుగా చెప్పి వేగంగా ముందుకు కదిలింది ఆమె.

'ఆగు బేబీ... తొందరపడకు.. ఆగు... నెమ్మదిగా వెళ్ళాలి' అంటూ ఆమెను ఆపటానికి ట్రై చేశాడు షాడో.

అప్పటికే పది అడుగుల దూరం వెళ్ళిపోయిం దామె. అడ్డం వచ్చిన బండల మీది నుంచి ఎగిరెగిరి దూకుతూ తటాకం గట్టు మీదికి ఎక్కింది. ఏటవాలుగా వున్న ఆ గట్టు మీదినించి నీటి అంచును సమీపించి, దోసిటితో నీటిని అందుకుని, ఆబగా తాగటం మొదలు పెట్టింది.

'దాహంతో గొంతు ఎండుకు పోయిన వాళ్ళు ఒకే సారి ఆత్రంగా నీళ్ళు తాగ కూడదు. నెమ్మది... నెమ్మది' అంటూ తాను కూడా పరిగెత్తుకు వచ్చాడు షాడో.




అతని మాటల్ని యాసుకీ వినిపించుకోలేదు గబా రెండు గుటకలు వేసింది. మూడో గుటక బోతుండగా – గొంతుపట్టి పొలమారింది.

అంతకు ముందు తాగిన నీళ్ళు నాశికా రంధ్ర నుంచి వేగంగా బయటికి వచ్చేసరికి, ఉక్కిరి పెద్దగా దగ్గటం మొదలు పెట్టింది.

'ఆత్రత పడితే అన్ని పనులు ఇలాగే ఎండ్ పోతాయి... నీళ్ళే కదా అని తొందరపడితే ఉక్కిరి అవటం అవటమే' దగ్గిరికిపోయి అరచేత్తో మృదు ఆమె నెత్తిమీ తడుతూ అన్నాడు షాడో.

అర నిమిషం పాటు ఆపకుండా దగ్గి, నీళ్ళు కళ్ళతో అతని వంక చూసి నవ్వింది యాసుకీ.

'పుట్టల వెంట గుట్టల వెంటా పాముల కోస తిరిగి నువ్వు చాలా విషయాలు నేర్చుకున్నావు మియా... పెద్ద చదువులు చదివిన వాళ్ళకి కూడ వంటి వాటిమీద అవగాహన ఉండదు' అంటు దోసిటితో నీటిని అందుకోబోయింది.

'సారీ బేబీ... నీకు దాహం తీర్చుకునే అ ఇవాళ ఉన్నట్టు కనిపించడం లేదు కమాన్' ఆమె భుజాన్ని పట్టుకుని బలంగా వెనక్కి అ షాడో.

ఏమిటని అడిగే అవకాశం యాసుకీకి లభిం

'ఎవరు? నీటి దగ్గిర వున్నది ఎవరు?? అ అక్కడే ఆగిపోండి' ఖంగుమంటు వినవచ్చిం కరుకు కంఠం.

ఆగిపోయే కోరికగాని, ఆ ప్రశ్నలకు సమ ఇవ్వాలనే వాంఛగాని షాడోకి లేదు.

'ఆలస్యం చేస్తే మన పని గల్లంతయిపోతుం గెత్తాలి బేబీ..' అని యాసుకీని హెచ్చరిస్తూ దారినే గుట్ట మీదికి వెళ్ళాడు.

'ఆగండి... ఆగండి' అని అరుస్తూ వారి వెన మీదికి బయలుదేరాడు కరుకు కంఠంతో ప్రశ్నల మనిషి.

'వాడు ఒక్కడే కదా రాజుమియా... బహ చెరువుకు వాచ్‌మన్ అయి వుంటాడు. నిలబడ తాగటానికి వచ్చామని సమాధానం చెపితే తుంది కదా..' భుజాల మీది నించి వెనక్కి షాడోతో అన్నది యాసుకీ.

'ఇంకోసారి చూడు బేబీ..' అన్నాడు షాడో.

పరిగెత్తటాన్ని కొంచెంగా ఆపి గట్టిగా దామె.

నీడల మాదిరి కదులుతూ కనిపించారు కళ్ళకి మరో పాతిక మంది నల్లటి తలపాగాల వాటి అంగీలు – చేతుల్లో కర్రముక్కలు.

'ఓరి దేవుడా... వాళ్ళు మళ్ళీ ప్రత్యక్షం అం వింజారాకోట దగ్గిర్నించి వదిలిపెట్టకుండా వెం నట్లున్నారు' తడబడుతూ చెప్పింది యాసుకీ.

'వాళ్ళు వాళ్ళు అయి వుండటానికి అవ చాలా తక్కువ బేబీ... ఎవరయినా ఇప్పుడు తప్పించుకోలేక పోతే చాలా ఇబ్బందుల్లో పడ అంటూ చటుక్కున కుడిచేతి వైపుకు తిరిగి మొదలు పెట్టాడు షాడో.

చంచేలీగుట్ట మీది నించి దిగి కొద్దిపాటి పోగానే కనిపించింది ఇంకో గుట్ట. దాని పక్క పించింది వారిద్దరికీ చిన్నకాలిబాట.....

(ఇంకా



## మధుబాబు

# హంటర్ షాడో

కాలిబాట మీద పాతిక అడుగుల దూరం కూడా పోకముందే షాడోకి అర్థమైపోయింది ఒక ముఖ్యమైన విషయం. మరో పది అడుగుల దూరం వెళ్ళిన తర్వాత యాసుకీకి కూడా తెలిసివచ్చింది అది.

'ఈ దారిలో మనం వెళ్ళటం చాలా ప్రమాదం రాజామియా. ఇది చూడటానికి చెరువుకు దూరంగానే వున్నా, గుట్ట చుట్టు తిప్పి మళ్ళీ చెరువు దగ్గరికే తీసుకుపోయేటట్టుంది. ఇటుగా వద్దు' అంటూ ఎక్కడిదక్కడ నిలబడిపోయింది.

ఆగిపోవటం వరకూ ఆమె పరిశీలనా శక్తి అమోఘం. బాగానే వుంది. మరి వెనకాల నించి తరుముకుంటూ వస్తున్న వాళ్ళ సంగతేమిటి??

'ఆగవద్దు బేబీ... ఆగితే కష్టాల్లో పడిపోతాం' అంటూ ముందుకు నెట్టాడు యాసుకీని.

ఎంతో సమయం పట్టలేదు వారి తటపటాయింపు అంతం అయిపోవటానికి. అయినా సరే ఆ కాస్త సమయంలోను చాలా దగ్గరికి వచ్చేశారు వెనుక నుంచి తరుముకుంటూ వస్తున్న వాళ్ళు.

'ఆగండి.. ఆగిపోండి.. ఆగండి' అని కేకలు పెడుతూ ఇంకాస్త వేగంగా పరిగెత్తటానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు.

'ఏంచేస్తారు రాజామియా? ఆగిపోయి వాళ్ళ చేతికి చిక్కితే కర్ర ముక్కలతో కొట్టి కొట్టి ప్రాణాలు తీస్తారంటావా?' ఎగసుకు రాబోతున్న ఆయాసాన్ని అదుముకోవటానికి ప్రయత్నం చేస్తూ అడిగింది షాడోని - యాసుకీ.

ఎటువంటి సందేహం అవసరం లేదని చెప్పాలి షాడో ఆ ప్రశ్నకు సమాధానాన్ని. కాని చెప్పలేదతను. కాలిబాట మీద కనిపిస్తున్న చిన్నచిన్న బండల మీదినించి ఎగిరెగిరి

### జరిగిన కథ

థగ్గుల కాలం నాటి హత్యలు తిరిగి విజృంభించడంతో ఆ రహస్యం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి వెళ్ళాడు షాడో. వింజారాకోటలో థగ్గుల స్థావరాన్ని కనిపెట్టి, కొంత సమాచారం రాబట్టి వారి నుండి తప్పించుకుంటాడు.

'థగ్గులు ఈ ప్రపంచాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు, జీవ బలులతో క్షుద్రశక్తిని ఆవాహనం చేసి అపార సైనిక బలాన్ని సమకూర్చుకోవడానికి యత్నిస్తుంటారు. అపార ధనరాశులు ఇచ్చే విలువైన వజ్రాన్ని కూడా సంపాదించేందుకు ఎడారి దారులు తెలిసిన మహమ్మద్‌నూ థగ్గుల నాయకుడు శాకోబా బంధిస్తాడు'. ఈ లోపే శాకోబాకు పట్టుబడిన షాడో అనుచరులు గంగారాం, బిందూ, మహమ్మద్ జాడ తెలుసుకుని అతనితో కలిసి తప్పించుకుని ఎడారి దిశగా ప్రయాణం ప్రారంభిస్తారు. ఫకీర్‌బాబా చెప్పిన సమాచారంతో యాసుకీతో కలిసి శాకోబా స్థావరానికి చేరుకుంటాడు షాడో. ఫకీర్‌బాబాను నిలదీసి షాడో ఉనికిని నిర్ధారించుకుంటాడు పోలీసు అధికారి రెహ్మాన్. ఇంతలో సైన్యం కూడా రంగ ప్రవేశం చేస్తుంది. తర్వాత....



దూకుతూ పరిగెత్తుతున్న వాడు కాస్తా, చటుక్కున ఆగిపోయాడు.

'అయ్యయ్యో... నాకు ఆగకూడదని నీతులు చెప్పి ఇప్పుడు నువ్వు చేస్తున్నది ఏమిటి?' ఆందోళనగా అడిగింది యాసుకీ - తను కూడా ఆగిపోతూ.

'కాళికా మాతాకీ... జై.... జై... బోలో కాళికా మాతాకీ' రెండు చేతులనీ నోటి దగ్గర చేర్చి, మైకులో అరిచినట్లు అరిచాడు షాడో.

కాళ్ళకు బంధాలు పడినట్లు సడన్‌గా ఆగిపోయారు వెనుక వున్న ఆగంతకులు... నోళ్ళు తెరుచుకుని విచిత్రంగా చూశారు.

హుషారు వచ్చేసింది యాసుకీకి. 'జయ్... జయ్... జయహో' తను కూడా చెవులు గింగిర్లెత్తేలా బిగ్గరిగా అరిచింది.

మరింతగా అయోమయంలో ఇరుక్కుపోయారు కాబోలు - ఒకరి వంక ఒకళ్ళు చూసుకోవటం మొదలు పెట్టారు ఆ ఆగంతకులు.

'ఇంకోసారి అరుస్తాను బేబీ... అరిచిన వెంటనే మళ్ళీ పరుగు మొదలు పెట్టాలి. ఆలస్యం చేయకూడదు...?'

అని యాసుకీని హెచ్చరించి, చంచేలీ గుట్టలు ప్రతిధ్వనించేటట్టు కాళికామాతకి జై కొట్టాడు షాడో.

అరుపు అంతం అయిపోకముందే పరుగు మొదలు పెట్టింది యాసుకీ. నీడ మాదిరి వెనుకే వెళ్ళాల్సిన షాడో మాత్రం కాళ్ళు నేలకు అతుక్కు పోయినట్టు ఎక్కడ వున్న వాడు అక్కడే బిగుసుకు పోయాడు.

***

పగటి సమయంలో కమ్మరి కొలిమి మాదిరి భరించరానంత వేడిమితో నిండి వున్న ఫజియా ఎడారి, సూర్యుడు పడమటి దిశలోకి పోయి మాయం అయిపోయిన మరుక్షణం - చల్లబడటం మొదలు పెట్టింది.

అంతకుముందు వరకు ఉక్కపోతను భరించలేక కస్సుబుస్సుమన్న గంగారాంకి, ఇప్పుడు తాము ఆర్కిటిక్ మంచు ఎడారుల్లో నిలబడిన సెన్సేషన్ కలగసాగింది.

'అబ్బో... దారుణం ఇది... చీకటి పడీపడక ముందే ఇంత చలిగా వుంటే, అర్ధరాత్రి అయ్యేటప్పటికి కాళ్ళు చేతులు గడ్డ కట్టుకుపోతాయేమో...' తన అనుమానాన్ని చిన్నగా బిందు చెవిలో వేశాడు.

ముందు నడుస్తున్న మహమ్మద్ చెవుల పడ్డాయి ఆ మాటలు. నడుస్తున్న వాడు కాస్తా, చటుక్కున ఆగి అతనికేసి చూశాడు.

'ఏంటి ఆ చూపు? మాట్లాడకూడని మాట ఇప్పుడు ఏదైనా మాట్లాడానా?' ఎగ్రెసివ్‌గా అడిగాడు గంగారాం.

తెల్లటి పల్వరుస తళుక్కుమని కనిపించేటట్టు నవ్వాడు మహమ్మద్. 'నువ్వు కాబట్టి చలిగా వుందని వట్టిమాటలతో సరిపెట్టావ్... ఇంకొకళ్ళయితే గజగజ వణుకుతూ చతికిలపడి కూర్చునే వాళ్ళు...' అంటూ చుట్టూ చూశాడు.

'చీకటి పడిపోయింది కదా... మనం ఆగిపోవటానికి ఏమైనా అవకాశం వుంటుందా?' నెమ్మదిగా అతన్ని అడి



గింది బిందు.

'అదే చూస్తున్నాను... ఈపాటికి మనం బూర్గుపొదల దగ్గరికి వచ్చేయాలి. ఈ చీకట్లో అవి కనిపించి చావటం లేదు..' అంటూ అరిచేతుల్ని తన దుస్తుల కేసి గట్టిగా రుద్దుకున్నాడు మహమ్మద్. తర్వాత ఆ చేతులతోనే కళ్ళను గట్టిగా నులుముకున్నాడు.

'బూర్గు పొదలంటే ఏమిటి గంగూ?' చిన్నకంఠంతో గంగారాంని అడిగింది బిందు.

'మన గోగు పుల్లల మాదిరిగా వుంటాయి... నిప్పు ముట్టుకుంటే వరి గడ్డి మండినట్టు గబగబా కాలి పోతాయి.. వాటి మధ్యలో నడవటం మహా ప్రమాదం...' చెప్పాడు అతను.

'పగటి పూట ప్రమాదం బే... రాత్రిపూట మరేం ఫర వాలేదు. ఇప్పుడు మనం విశ్రాంతి తీసుకోవటానికి అవి చక్కగా వుంటాయి' అంటూ వున్నట్లుండి తొడ చరిచి చిన్నగా నవ్వాడు మహమ్మద్.

'ఎందుకు నవ్వటం?' కోపంగా అడిగాడు గంగారాం.

'వట్టిగా విశ్రాంతి. తీసుకోవడం కాదు.. కాలే కడుపుల్లో కాస్తంత తిండి కూడా వేసుకునే అవకాశం లభించింది. మీరిద్దరూ ఇక్కడే వుండండి. ఇప్పుడే వస్తాను' అంటూ ముందుకు పరిగెత్తాడు మహమ్మద్.

'మనం కూడా పోదాం' తన నిర్ణయాన్ని వెంటనే వినిపించింది బిందు.

ఎందుకు ఏమిటి అనే ప్రశ్నలు వేయలేదు గంగారాం. మహమ్మద్ వెనకే పరుగు మొదలు పెట్టాడు.

నడుము ఎత్తున్న ఒక ఇసుకగుట్ట మీది నుంచి కిందికి దిగి, పరుగు వేగాన్ని మరింతగా పెంచాడు మహమ్మద్.

'ఎందుకు పరిగెత్తుతున్నామో చెపితే నాకు ఎంతో సంతోషంగా వుంటుంది. చెప్పు' వెనుక నుంచి అతన్ని హెచ్చరించాడు గంగారాం.

తలను ముందుకు వంచి, పిడికిళ్ళు గట్టిగా బిగించి, పందెపు పొట్టేలు మాదిరిపోతున్న మహమ్మద్, అమాంతం గాలిలోకి ఎగిరి ఆరు అడుగుల దూరంలో వున్న, ఒక పెద్ద బొరియ దగ్గర పడ్డాడు.

'ఆలస్యం చేస్తే అంతా గల్లంతు అయిపోతుంది..' అంటూ చేతులతో ఆ బొరియను ఇంకా పెద్దది చేయటం మొదలుపెట్టాడు.

ఎడారుల్లో తిరగటం, సుతీమతీలేనట్టు ప్రవర్తించే వాళ్ళని చూడడం గంగారాంకి కొత్తేమీ కాదు... అయినా సరే ఇప్పుడు మాత్రం అతనికి ఏమీ అర్థం కాలేదు.

'ఎడారి కుందేలు ఏదైనా కనిపించిందా? నీ సంతోషం అందుకేనా?' అని అడుగుతూ తాను కూడా చేయి అందించాడు.

రెండే రెండు నిముషాల్లో రెట్టింపు సైజుకు చేరుకున్నది ఆ బొరియ. మూడో నిమిషంలో పెద్దగా గురక పెడుతూ లోపలినుంచి బయటికి జంప్ చేసింది అడుగున్నర ఎత్తున్న జంతువు ఒకటి.

'తన కంటె తెలివైన వాళ్ళు ఈ ఎడారిలో ఎవరూ లేరని అనుకుంటూ వుంటుంది ఇది. అనుకోని విధంగా ప్రమాదాలు ఎదురైతే తప్పించు కోవటానికి ఇట్లాంటి బొరియల్నే ప్రతిపాతిక అడుగులకీ ఒక దాన్ని సిద్ధం చేసుకుని కూర్చుంటుంది' అంటూ దాన్ని పట్టుకోవటానికి డైవ్ చేశాడు మహమ్మద్. అతనితోపాటు గంగారాం కూడా ముందుకు బోర్లా పడ్డాడు.

అతని చేతులు ఆ జంతువు వంటిని తాకకముందే ఇంతెత్తున గాలిలోకి ఎగిరి తప్పించుకున్నది అది.

'పట్టుకో... పట్టుకో...' అని అరుస్తూ ఇంకో ప్రయత్నం చేశాడు మహమ్మద్. మోకాళ్ళ మీద లేచాడు గంగారాం.

అదే సమయంలో క్రికెట్ బాల్ మాదిరి గింగిరాలు తిరుగుతూ వచ్చి ఆ జంతువు తలకు తగిలిందొక పలుకురాయి.

కీచుగా అరిచి తల్లక్రిందులైపోయిందా జంతువు... తల పగిలి చిటికెలో ప్రాణాలు పోగొట్టుకుంది.

క్రింది నించి తీసిన రెండో రాయిని రెడీగా పట్టుకుని ముందుకు వచ్చింది బిందు.. 'ఇంత చీకట్లో అంత గురిగా కొట్టటమంటే మాటలు కాదు. అదిరి పోయింది గురి...' కుందేలు చెవులు మాదిరి పొడవుగా వున్న ఆ జంతువు చెవుల్ని పట్టుకొని పైకి తీస్తూ మెచ్చుకోలుగా అన్నాడు మహమ్మద్.

'చూడటానికి చాలా పెద్దదిగా వున్నా ఇది వేరే జంతువుకాదు. కుందేలే... ఈ ఎడారి తిండి తినీ తినీ దుక్కలా బలిసిపోయింది' చేతులకు అంటిన ఇసుకను దులుపుకుంటూ చెప్పబోయి – మాటల్ని ఆపి మహమ్మద్ వంక ప్రశ్నార్థకంగా చూశాడు గంగారాం.

'కరెక్టు భాయీ... దీనికి నీళ్ళు కావాలి... నీళ్ళు లేని చోట ఇది పొరపాటున కూడా కనిపించదు' అంటూ నిటారుగా నిలబడి గాలిని గట్టిగా వాసన చూడబోయాడు మహమ్మద్.

'అదుగో... ఆ పక్కనుంచి వస్తోంది నీళ్ళ వాసన...' అంటూ ఒక పక్కకు చేయి చూపించింది బిందు.

పెద్దపెద్ద అడుగులు వేస్తూ అటు పోయారు ముగ్గురు... రెండు వందల గజాల దూరం వెళ్ళిన తర్వాత వారికి కనిపించాయి వత్తుగా ముళ్ళచెట్ల మాదిరిగా పెరిగి వున్న బూర్గుపొదలు. వాటి మధ్యభాగంలో చిన్నచిన్న అలల్ని రేపుతూ వున్నది ఒక చిన్న నీటి మడుగు.

ఆయుధాలు ఏమీ లేవు. అర్థాంతరంగా పారిపోయి రావటం వల్ల ముందస్తు ఏర్పాట్లు ఏమీ చేసుకోలేదు. ఇప్పుడు ఈ జంతువును మనం ఆరగించాలంటే మంటల మీద కాల్చాలి. ముక్కలు ముక్కలుగా కోయాలి. ఎలా?' నీటిమడుగులో దాహం తీర్చుకుని మడుగు దగ్గరికి రాగానే ఇసుకలో కాళ్ళు జాపుకుని అడిగాడు మహమ్మద్.

'ఈ మాటలన్నీ దాన్ని పట్టుకోవటానికి ముందే మాకు చెప్పాలి... నానా బాధలు పడి పట్టుకున్న తర్వాత తత్వాలు పాడితే ఏమిటి ఉపయోగం?' విసుగ్గా అంటూ బిందుకేసి చూశాడు గంగారాం.

పట్టులాంటి తన కురులు జారి మొఖం నిండా పరుచుకోకుండా పెద్ద పెద్ద చెంప పిన్నులు రెండింటిని పెట్టుకుని వున్నది ఆమె. వెంటనే వాటిని తీసి అతనికి అందించింది.

పైకి పిన్నుల మాదిరిగా చాలా అందంగా వున్నాయి అవి. రెండో పక్కన మాత్రం పల్చటి లబ్బర్ తొడుగును కలిగి వున్నాయి. ఆ తొడుగును తొలగించిన వెంటనే పందెపుకోళ్ళ కాళ్ళకు కట్టే సన్నపాటి కత్తుల వంటి మొనలు ప్రత్యక్షం అయ్యాయి.

చూపుడు వేలితో సగభాగం కంటె ఎక్కువ పొడవు లేవు అవి. గట్టిగా పట్టుకుని వేగంగా ఊపితే ఎదుటి మనిషి వంటి మీద లోతైన గాయం ఖచ్చితంగా ఏర్పడి తీరుతుంది.

'కత్తులు వచ్చాయి... ముందు వాటిని ఉపయోగించు'' అంటూ చిన్న పిల్లడి మాదిరి మోకాళ్ళ మీద ఇసుకలో తచ్చట్లాడాడు గంగారాం.

నీటి మడుగుకు దూరంగా వెళ్ళి తాము పట్టుకున్న జంతువు చర్మాన్ని వలిచి శుభ్రంగా డ్రెస్సింగ్ చేశాడు మహమ్మద్. అరచేయి వెడల్పున్న బూర్గీ ఆకుల్లో పెట్టుకుని తీసుకువచ్చాడు.

చుట్టుపట్ల వంద అడుగుల దూరం కలియ తిరిగిన తర్వాత గంగారాం చేతులకు చిక్కాయి గరుకుగా వున్న రెండు పలుగురాళ్ళు. ఒక దానితో ఒకటి గట్టిగా రాపాడించే సరికి వెంటనే ప్రత్యక్షం అయ్యాయి నిప్పు రవ్వలు.

బూర్గుపొదల కిందినించి పూర్తిగా ఎండిన మండలను చిన్నచిన్న ముక్కలు చేసి, ఓపికగా పని చేశాడు అతను. పావుగంట తర్వాత నిప్పును సృష్టించి చిన్న నెగడును ఏర్పాటు చేశాడు.

బుల్లి ఆకుల్లో తీసుకువచ్చిన మాంస ఖండాలను ఆ మంట మీద కాల్చి వారిద్దరి ముందూ పెట్టాడు మహ మ్మద్.

'మరి నువ్వు?' అతను తన కోసం ఏమీ మిగుల్చుకోకపోవటాన్ని గమనించి అడిగింది బిందు.

'దేవుడికి అర్పించిన ఆహారాన్ని తప్ప నేను ముట్టుకోను. ఆదరా బాదరాగా పని చేయటం వల్ల అది జరగలేదు. మరేం పరవాలేదు. కన్నుల పండువుగా నీళ్ళున్నాయి. కడుపు నిండా తాగటానికి' అంటూ మరోసారి మడుగులోని నీటితో కడుపు నింపుకొని, ఇసుకలో వెల్లకిలా పడుకున్నాడు మహమ్మద్.

'నిప్పుల కొలిమిలాంటి ఈ ప్రదేశంలో కూడా దైవశక్తిని చూపటం నిజంగా గ్రేట్.. ఏది ఏమైనా ఈ మహమ్మద్ గాడు పెద్ద మొండివాడు..' తనవంతు ఆహారాన్ని గబగబా నమిలి మింగుతూ అన్నాడు బిందుతో గంగారాం.

'ఒకళ్ళ నొకళ్ళు పొగుడుకునే పనిని తర్వాత పెట్టుకుందాం. మన వెనకాల వస్తున్న శాకోబా గాంగ్ గురించి ఆలోచించు..' చెప్పింది బిందు.



'మహమ్మద్‌కి అన్నీ తెలుసు. నెమ్మదిగా అడుగు తాను' అన్నాడు గంగారాం.

నీటి మడుగులోని నీటితో దాహం తీర్చుకుని తాను కూడా ఇసుకలో విశ్రమించింది బిందు.

ఆమె తలలో నుంచి తీసి ఇచ్చిన జడ పిన్నును ఒక దాన్ని పట్టుకుని, నీటి మడుగుకు దూరంగా పోయి కూర్చున్నాడు గంగారాం. తాము ఎటు వైపు నుంచి వచ్చారో అటువైపుకే చూస్తూ, వెయిటింగ్ మొదలు పెట్టాడు.

***

'నన్ను పరిగెత్తమని చెప్పి నువ్వు అక్కడే ఆగిపోయా వేమిటి రాజు మియా? వచ్చేయ్ త్వరగా... వచ్చేయ్' కొద్ది దూరం పోయిన తర్వాత, షాడో తన వెనుక లేడని గ్రహించి, వెనక్కి చూస్తూ ఆందోళనగా అరిచింది యూసుకీ.

అప్పుడు కూడా కదలలేదు షాడో. తల తిప్పి చంచేలీగుట్ట పైభాగంలోకి చూస్తున్నాడు. అటుకేసి తల తిప్పిన యూసుకీకి ఛక్‌ఛక్‌మని వెలుగుతూ కనిపించాయి కొన్ని టార్చిలైట్లు.

ఆమె చూస్తూ వుండగానే వినవచ్చిందొక గంభీరమైన కంఠం. 'ఎవరు? గుట్ట కింద గుంపుగా నిలబడింది ఎవరు? ఏం చేస్తున్నారు?'

ఆ కంఠాన్ని విన్న వెంటనే చెంగున పక్కకు దూకి పది అంగల్లో యూసుకీని సమీపించాడు షాడో.

'వాళ్ళు ఎవరు రాజుమియా?' అయోమయంగా అడిగిందామె.

తమ వెనుక వున్నట్టు తాము అనుకుంటున్న పోలీసులు అంత త్వరగా ఆ కొండల్లోకి వస్తారంటే నమ్మబుద్ధి కావడం లేదు షాడోకి. కాని ఆ కంఠం డెఫినెట్‌గా పోలీసులదే... ఆ కరుకుదనం, ఆ గాంభీర్యం వాళ్ళకి తప్ప వేరే ఎవరికీ వుండవు.

'మన పని ముందు నుయ్యి వెనుక గొయ్యి మాదిరిగా తయారయింది బేబీ... వింజారాకోట దగ్గర మనల్ని చూసిన పోలీసులు తరుముకుంటూ వచ్చేసినట్లున్నారు' ఆమె చేయి పట్టుకుని పరిగెత్తిస్తూ చెప్పాడు.

'మరి మనల్ని తరుముతున్న వాళ్ళు?' అడిగింది యూసుకీ.

'వాళ్ళ తిప్పలేవో వాళ్ళు పడతారు. మనకి అనవసరం. వెంటనే మాయం అవకపోతే చాలా కష్టం' అన్నాడు షాడో.

'నేను ఎవరికీ ఎటువంటి ద్రోహం చేయలేదు. చేయాలని అనుకోను కూడా అనుకోలేదు. కేవలం సరిహద్దులు దాటి అవతలికి పోవాలని మాత్రమే అనుకున్నాను. అదే పెద్ద తప్పయిపోయినట్లు ఇట్లా వెంట పడుతున్నారు. నాకు చాలా బాధగా వుంది' విషాదం నిండిన కంఠంతో అన్నది యూసుకీ.

వెదుకులాట, వెంట పడటం మొదలయినవి ఆమె కోసం కాదని తన కోసమని బయట పెట్టలేదు షాడో.

బయటపెడితే ఆమెకు తాను ఎవరో తెలియ చెప్పాల్సి వస్తుంది. చెప్పిన తర్వాత ఎలా రియాక్ట్ అవుతుందో తెలియదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అది అంత అవసరమా?.

పరిగెత్తటాన్ని మాత్రం ఆపలేదు అతను. చాలా వేగంగా పరిగెత్తి, ఒక బండ చాటున నిలబడి వెనక్కి చూశాడు.

ఒకటి కాదు రెండు కాదు. దగ్గర దగ్గరగా రెండు మూడొందల టార్చిలైట్లు

వెలిగి ఆ ప్రదేశాన్నంతా పట్టపగలుగా మార్చేస్తున్నాయి. ఆ వెలుగులో అధునాతనమైన ఆయుధాల్ని ధరించి వేగంగా గుట్ట దిగుతున్నారు మిలటరీ వాళ్ళు. వాళ్ళని చూసి, వచ్చిన దారినే వెనక్కి పరిగెత్తుతున్నారు ఆగంతకులు.

'అయ్య బాబోయ్... మిలటరీ వచ్చింది? ఎందుకు??' ఆశ్చర్యంగా అడగ బోయిన యూసుకీ చేయి పట్టుకుని, కాలి బాటను అనుకుని వున్న ఇంకో గుట్ట మీదికి తీసుకుపోయాడు షాడో.

పావుగంట పట్టింది పై భాగాన్ని చేరుకోవటానికి. చేరుకున్న తర్వాత అవతలి వైపుకు చూసిన వెంటనే కనిపించింది అంతకుముందు వారు చూసిన చెరువు. దాని అవతలిగట్టు వెనుక పెద్ద సమతల ప్రదేశం కూడా అగుపించింది. ఆ సమతల ప్రదేశంలో నిలబెట్టి వున్నాయి పెద్ద పెద్ద డేరాలు.

***

'అవి ఎవరివై వుంటాయి రాజుమియా?' వింతగా ఆ డేరాల వంక చూస్తూ అడిగింది యూసుకీ.

రకరకాల అనుమానాలు షాడో మనస్సును అల్లకల్లోలం చేయటం మొదలుపెట్టాయి. తమను వెంటాడిన వాళ్ళు తప్పకుండా శాకోబా అనుచరులే అయివుంటారు... ఇప్పుడు కనిపిస్తున్న డేరాలు కూడా శాకోబావే అయితే - ప్రపంచాన్ని జయించటానికి అతను ఆల్రెడీ సైన్యాన్ని సేకరించటం మొదలు పెట్టాడనే అనుకోవాలి...

దాదాపు ఐదారు వేల మంది తల దాచుకునేందుకు వీలుగా కనిపిస్తున్నాయి అవి. అంత సైన్యాన్ని సిద్ధం చేసుకోగలిగిన శాకోబాని తక్కువగా అంచనా వేయ కూడదు.

షాడో ఆలోచనలు పూర్తి కాలేదు. ఉన్నట్లుండి వెలిగాయి డేరాల దగ్గర కొన్ని లైట్లు. ఆ వెలుగులో అటూ ఇటూ పరుగులు తీస్తూ కనిపించారు అనేక మంది దృఢకాయులు.

'వాళ్ళు ఎలర్ట్ అయ్యారు... మిలటరీ వాళ్ళు వచ్చినట్లు వాళ్ళకి తెలిసి పోయింది' ఉన్నట్లుండి చెప్పింది యూసుకీ.

ఆమె మాటలు ముగియడం, 'కదలకండి - చేతులు గాలిలోకి ఎత్తి నిలబడండి.. పారిపోవటానికి ప్రయత్నం చేస్తే కాల్చి చంపేస్తాం..' ఖంగు మంటూ వినవచ్చింది అంతకుముందు చంచేలీ గుట్ట మీది నించి వినబడిన కంఠం.

లెక్కచేయలేదు డేరాల దగ్గర వున్న దృఢకాయులు. తాము వెలిగించిన దీపాల్ని కొండెక్కించి ఆ ప్రదేశాన్నంతా చీకటి మయం చేసేశారు.

చీకటిమాటున తప్పించుకుని దూరంగా పారిపోవాలని వాళ్ళు అనుకుని వుంటే, ఆ ఆలోచన తప్పని వెంటనే తేలిపోయింది.

డేరాల దగ్గర వున్న లైట్లు మలిగిపోయిన మరుక్షణం గప్పుమంటూ వెలిగాయి చంచేలీగుట్ట మీద కొన్ని పవర్‌ఫుల్ సెర్చిలైట్లు.

ఆ వెలుగులో డేరాలను చూసిన వెంటనే తాను ఊహించింది అక్షరాలా నిజమని షాడోకి తెలిసిపోయింది. కాని అంతలోనే అతనికి కలిగింది మరో సందేహం.

ఫజియా ఎడారిలో ఎక్కడో ఎవరికీ తెలియని రహస్య ప్రదేశంలో వున్న కాళిక ఆలయంలోని విగ్రహం దగ్గర్నించి అపూర్వమైన వజ్రాన్ని తీసుకు వచ్చి, తాము పూజించే విగ్రహానికి అలంకరించిన తర్వాత కనిపించే నిధిని స్వాధీనం చేసుకుని, ఆ నిధి సహాయంతో సైన్యాన్ని తయారుచేసి ప్రపంచాన్ని జయించాలన్న కోరిక శాకోబాకి ఉండి ఉండవచ్చు.

మాటలు చెప్పినంత తేలిక కాదు ఆ పని చేయటం.. లక్షలకు లక్షల సైన్యం కావాలి... ఆటంబాంబుల కంటె అధునాతనమైన ఆయుధాలు కావాలి... మిలియన్లు ఒక మూలకి కూడా చాలవు... కొన్నివందల వేల బిలియన్లు అవసరం అవుతాయి. ఎంత అపురూపమైన నిధి లభించినా అంత పెద్ద మొత్తంతో సరిసమానమౌతుందా?

కొండల చాటున డేరాల్లో కూర్చోబెట్టిన ఈ కాసిని మంది దృఢకాయులు అందుకు సరిపోతారా??

శాకోబా సైన్యాన్ని తయారుచేసే పని మొదలు పెట్టాడని ప్రత్యక్షంగానే కనిపిస్తున్నా, ఆ సైన్యం లక్ష్యం ఫకీర్ బాబా చెప్పినట్లు ప్రపంచాన్ని జయించడం కాదేమో అనిపించింది అతనికి.

'సైనికులు రాజూమియా... గుట్ట మీదినించి సైనికులు చెరువును దాటి ఆ గుడారాల దగ్గరికి పోతున్నారు' ఉన్నట్లుండి యూసుకీ హెచ్చరించడంతో అంతం అయిపోయాయి షాడో ఆలోచనలు.

పారిపోవటానికి ప్రయత్నిస్తున్న దృఢకాయులందర్నీ

## మోస్ట్ వాంటెడ్ హీరోయిన్....

సాధారణంగా క్రిమినల్స్‌కే 'మోస్ట్ వాంటెడ్' అని వాడుతుంటారు. కానీ ఇక్కడ హీరోయిన్ క్రిమినల్ కాదు. అందాల బొమ్మ. పేరు నిత్యామీనన్. మళయాళీ కుట్టి అయిన నిత్యా తెలుగులో చేసింది తక్కువే అయినా సక్సెస్ రేటు మాత్రం ఎక్కువే సంపాదించుకుంది. అందుకే స్టార్ హీరోలు కాకుండా మామూలు హీరోలకు, ఫ్లాప్ హీరోలకు నిత్యా సాక్షాత్తు శ్రీమహాలక్ష్మిలా కనిపిస్తోంది. నిత్యా చేసిన సినిమాలకు తెలుగులో మినిమమ్ గ్యారంటీ వుంటుందన్న టాక్ రావడంతో ఆమెకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగిపోయింది. అయితే నిత్యా మాత్రం తన మాతృభాష మళయాళంలో నటించడానికే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తోంది. తెలుగులో చేయడానికి పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో నిత్యా డిమాండ్ మరింత పెరిగి ఇప్పుడు 'మోస్ట్ వాంటెడ్ హీరోయిన్' అన్న బిరుదును సొంతం చేసుకుంది.






**రెండో దెబ్బ వేయటానికి రెడీ అవుతున్నాడు రహమాన్. అదిరిపడినట్లు ఒక అడుగు వెనక్కి వేశాడు.**

**'ఏమిటది? వాడు ఏమని అరిచాడు?' అయోమయం ఆశ్చర్యం కలగలపిన కంఠంతో అడుగుతూ తను ఒక అడుగు ముందుకు వేశాడు మిలటరీ అధికారి.**

**'జయ్ బోలో కాళికా మాతాకీ... జయ్ బోలో..' ఈసారి మరింత బిగ్గరిగా అరిచి, నోళ్ళు తెరుచుకు చూస్తున్న వారిద్దరి వంకా చూస్తూ పకపకమని నవ్వాడు ఆ మనిషి.**

**'నా మెదలు విరిచినా, మొఖం పగలకొట్టినా భయపడి మీకు లొంగి పోతానని మాత్రం అనుకోకండి... నా తల్లి నన్ను రక్షిస్తూ వుంటుంది. అవకాశం దొరికిన వెంటనే కచ్చ తీర్చుకోవటానికి సహాయం చేస్తుంది. జయ్ బోలో–' అంటూ నోటిని విశాలంగా తెరిచాడు. చెవులు చిల్లులు పడిపోయేటట్లు మరోసారి అరవటానికి.**

ఛెంగున కదలి, అతని నోటిని అతిబలంగా అదిమేశాడు రహమాన్.

'అరవనీ.. ఆ అరుపుతో పాటు ఇంకా ఏమేమి మాట్లాడతాడో విందాం... అసలు ఆ అరుపుకి అర్థం ఏమిటో తెలుసుకుందాం.' నడుము మీద చేతులు వేసుకుంటూ అన్నాడు మిలటరీ అధికారి.

'ఎవరక్కడ? ఎవరు టెంట్ వెలుపల?' తల తిప్పి టెంట్ ద్వారం వైపు చూస్తూ అడిగాడు రహమాన్.

వెంటనే లోపలికి వచ్చాడు క్లోజ్‌గా అతన్ని ఫాలో అవుతున్న ఇన్స్‌పెక్టర్.

'ఇతన్ని దృఢంగా బంధించి వెంటనే సిటీకి తీసుకుపోవాలి... మా హెడ్ క్వార్టర్స్‌లో కూర్చోబెట్టి ఇతని బుర్రలో వున్న విషయాలన్నిటినీ బయటికి రప్పించాలి... కమాన్ మూవ్' ఖంగుమంటున్న కంఠంతో ఆర్డర్ ఇచ్చాడు రహమాన్.

'ఒన్ మినిట్... వెయిట్ ఫర్ వన్ మినిట్. ఇది మా మిలటరీ వ్యవహారం. వాడిని ఇంటరాగేట్ చేయవలసింది మేము. మీరు కాదు' కోపంగా అంటూ అడ్డుకోబోయాడు మిలటరీ అధికారి.

అనవసరమైన చనువు తీసుకోవటం, అతని అధికారం ఎటువంటిదో తెలుసుకోకుండా మాట్లాడటం తప్పే అయినా, అటువంటి విషయాలను గురించి ఆలోచించ లేదు అబ్దుల్ రహమాన్. అధికారి భుజం మీద చెయ్యి వేసి, లోగొంతుకతో మాట్లాడుతూ టెంట్ వెలుపలికి తీసుకుపోయాడు.

***

ఆరిపోయిన సిగార్‌ని అప్పటికి మూడోసారి వెలిగించుకుంటూ తన ఛాంబర్‌లో నుంచి బయటికి వచ్చారు కులకర్ణి.

కంప్యూటర్ స్క్రీన్ వంక తదేకంగా చూస్తోంది ఆయన సెక్రటరీ సులోచన. చటుక్కున లేచి నిలబడింది.

'వాటీజ్ దిస్ సులోచనా – నేను ఎన్నిసార్లు ఛాంబర్‌లో నుంచి బయటికి వస్తే అన్నిసార్లు లేచి నిలబడుతూనే వుంటావా? నీ వర్క్‌మీద దృష్టి పెట్టవా?' కోపంగా క్వశ్చన్ చేశారాయన.

చక్కటి పల్వరుస సులోచనది... కనిపించేటట్లు అందంగా నవ్వింది. 'గౌరవం చూపించటానికి నిలబడలేదు సర్.. నేను చెప్పబోయే విషయాన్ని స్ట్రెస్ చేయటం కోసం నిలుచున్నాను' మృదుస్వరంతో చెప్పింది.

'ఓకే... ఓకే... కమవుట్ విత్ దట్... ఐయామ్ ఇన్ ఎ హర్రీ..' చిరాకుగా చెప్పి, చేతిలో వున్న సిగార్‌ని పక్కనే వున్న డస్ట్‌బిన్‌లోకి విసిరా రాయన.

'మిమ్మల్ని అర్జంటుగా రమ్మని హోమ్ మినిస్టర్‌గారు మెస్సేజి ఇచ్చారు' చెప్పింది సులోచన.

'రెండురోజులు క్రిందటే కదా కలిసింది. అప్పుడే అంత అర్జంట్ ఏమొచ్చింది?' తనలో తను అనుకుంటున్నట్టు పైకే అన్నారు కులకర్ణి.

'ది సీజ్ డిఫరెంట్ సర్... సమ్‌థింగ్ టు డూ విత్ అవర్ నైబర్స్...' అసలు విషయాన్ని అప్పుడు నెమ్మదిగా బయట పెట్టిందామె.

ఝల్లుమని అవలేదుగాని, కొంచెం అటు ఇటుగా అటువంటి రియాక్షన్‌నే చూపించింది కులకర్ణిగారు శరీరం.

తనకు తెలియకుండానే కోటు జేబులో నుంచి ఇంకో ఫ్రెష్ సిగార్‌ని బయటికి తీశారాయన.

'థగ్గుల గోల మన నైబర్స్‌కి పూర్తిగా అర్థం అయింది సర్... చంచేలీ గుట్టల దగ్గర ఒక చిన్నసైజు సైన్యం అందరినీ చుట్టుముట్టి అరెస్టు చేసిందట... కావాలనే మనం వాళ్ళని అక్కడికి పంపించి అశాంతి ఆందోళనలను రెచ్చగొడుతున్నామని – ' అంటూ చెప్పుకుపోతున్న సులోచనను అర్జంటుగా ఆపేశారాయన.

'నాకు బోధ పడింది... వినాల్సిన మాటలేమిటో మినిస్టర్ గారి నోటి వెంటే వింటాను.. బై ది వే వాట్ ఎబౌట్ అవర్ బిగ్ మంకీ? ఎనీ న్యూస్ ఎబౌట్ హిమ్?' అని అడిగారు.

'నథింగ్ సర్...' ముక్తసరిగా సమాధానం ఇచ్చింది సులోచన.

కనులు చిట్లించారు కులకర్ణి. సులోచన నోటివెంట ముక్తసరి సమాధానాలు వచ్చాయంటే – ఆమె చెప్పిన దానికంటే, చెప్పనివే చాలా ఎక్కువగా వుంటాయని ఆయ

## జరిగిన కథ

థగ్గుల కాలం నాటి హత్యలు తిరిగి విజృంభించడంతో ఆ రహస్యం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి వెళ్ళాడు షాడో. వింజారాకోటలో థగ్గుల స్థావరాన్ని కనిపెట్టి, కొంత సమాచారం రాబట్టి వారి నుండి తప్పించుకుంటాడు. 'థగ్గులు జీవ బలులు చేసి, ఈ ప్రపంచాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు క్షుద్రపూజలు చేస్తూ సైనిక బలాన్ని సమకూర్చుకుంటూ ఉంటారు.

అపార ధనరాశులు ఇచ్చే విలువైన వజ్రాన్ని కూడా సంపాదించేందుకు ఎడారి దారులు తెలిసిన మహమ్మద్‌ను థగ్గుల నాయకుడు శాకోబా బంధిస్తాడు'. ఈ లోపే చంచేలి గుట్టలకు వచ్చి శాకోబాకు పట్టుబడిన షాడో అనుచరులు గంగారాం, బిందూ, మహమ్మద్‌ను చెర విడిపించి ఎడారి దిశగా తప్పించుకుపోతారు.

మరోవైపు షాడో, యాసుకీతో కలిసి శాకోబా కోసం గాలింపు మొదలెడతాడు. పోలీసు అధికారి రెహ్మాన్, సైన్యం సంయుక్త గాలింపులో భారీ సంఖ్యలో శాకోబా అనుచరులు దొరికిపోతారు. షాడో, యాసుకీ మాత్రం వారికి కనిపించకుండా దాక్కుంటారు.

నకు బాగా తెలుసు.

అందులోను షాడో విషయంలో అయితే మరీ అధికం. అతనంటే విపరీతమైన అభిమానం సి.ఐ.బి. స్టాఫ్ అంద రికీ... ఎటువంటి పని చేసినా అతన్ని మాత్రమే వెనకే సుకు వస్తారు అందరూ. అతని పనుల్ని దాచిపెట్టటానికి ప్రయత్నాలు చేస్తారు.

పోలీస్ అధికారి మాదిరి అప్పుడు ఇంటరాగేషన్ మొదలుపెడితే - సులోచన మాత్రమే కాకుండా మిగిలిన స్టాఫ్ కూడా ఆలుచిప్పలు మాదిరి నోళ్ళు గట్టిగా మూసే సుకుంటారు. ఏ రకంగా ప్రయత్నించినా షాడోకి సంబం ధించిన నెగటివ్ మాటలు బయటకు రావు.

'ఆల్రైట్ సులోచనా... దట్స్ ఆల్రైట్... మన మంకీ దగ్గర్నించి మెసేజీలు వచ్చిన వెంటనే నాకు తెలియాలి... అండర్‌స్టాండ్?' హుందాగా అడిగారాయన.

తల ఊపింది గబగబా సులోచన. మరింత అధికం అయిపోయాయి కులకర్ణిగారికి అనుమానాలు.

రెండు అడుగులు ముందుకు వేసినట్లే వేసి చటుక్కున ఆగిపోయా రాయన. 'బైదివే... నాకు ఒక్కసారి బిందుతో మాట్లాడాలని అనిపిస్తోంది. కమాన్... కనెక్ట్' అంటూ సులోచన టేబిల్ఎదుట వున్న స్పేర్ చైర్లో కూర్చున్నారు.

ఆయన అవతలికి వెళ్ళిపోవటం అంటే గుండె మీది నించి కొండంత బరువు దిగి పోవటం వంటిదని సులో చన భావన. తేలికగా నిట్టూరుస్తూ ఆమె తన సీట్లో కూర్చోబోతున్నది. సడన్‌గా వినవచ్చిన ప్రశ్నను వినేసరికి బిత్తరపోయింది.

'కమాన్... అవతల హోమ్ మినిస్టర్ గారు వెయిట్ చేస్తున్నారని నువ్వే చెప్పావు.... కనెక్ట్ మీ టు బిందు' అంటూ ఆమె కదలకముందే చేయి జాచి, టేబిల్ మీది ఇంటర్‌కమ్ స్విచ్‌ని ప్రెస్ చేశారు కులకర్ణి.

'వాటీజ్ ఇట్ సులోచనా... బాస్ టైగర్ బయటికి వెళ్ళి పోయారా?' స్పష్టంగా, అతి స్పష్టంగా వినవచ్చింది రిసెప్షనిస్టు బెట్టీ కంఠం.

'యస్... బాస్ టైగర్‌నే మాట్లాడుతున్నాను. ఇంకా బయటికి వెళ్ళి పోలేదు... మీరు చెప్పుకునే అచ్చట్లకీ ముచ్చట్లకీ అడ్డంకిగా తయారయినందుకు అయామ్ సారీ...' పళ్ళు బిగపట్టి కోరగా అన్నారు కులకర్ణి.

తను కంప్యూటర్ స్క్రీన్ మీద చూడవలసిన విషయం ఏదో, జస్ట్ అప్పుడే గుర్తుకు వచ్చినట్లు తలను బర్రున పక్కకు తిప్పుకున్నది సులోచన.

అనుకోని విధంగా వినవచ్చిన సమాధానం తనను అన్‌నెర్వ్ చేసినట్లుంది, తడబడిపోతూ మాట్లాడింది బెట్టీ.

'సార్... అదీ... నేను మీరు...' అంటూ వుండగా అస హనంగా కట్ చేసేశారు కులకర్ణి.. 'కనెక్ట్ మీ టు బిందు' అన్నారు ఇచ్ఛితంగా.

'సార్ బిందు... షీ వెంట్ టు కోస్టిల్'.

'వ్వాట్? కోస్టిల్ వెళ్ళిందా? ఎందుకు?' తన చెవుల్ని తనే నమ్మలేక పోతున్నట్టు అరిచినంత పని చేశారు కులకర్ణి.

'గంగారాంని కలవటానికి సర్... కాని గంగారాం కోస్టి ల్‌లో లేదు. అందుకని అటునుంచి సరాసరి షీ వెంట్ టు ఝుం ఝుం బస్తీ...' చెప్పింది బెట్టీ.

'ఓ.కే... ఓ.కే...నాకు తెలియనివి మీకు మాత్రమే తెలి సినవి చాలా విషయాలు ఈ మధ్యన నా నోటీస్‌కు వస్తు న్నాయి..... ఓకే... కనెక్ట్ మీ టు ఝుంఝుం బస్తీ...' ఉబికి వస్తున్న కోపాన్ని అతి ప్రయత్నం మీద అదుముకుంటూ అన్నారు కులకర్ణి.

'సారీ సర్... ఇప్పుడు బిందు ఝుంఝుం బస్తీలో కూడా లేరు' చెప్పింది బెట్టీ.

చేతిలోనే వున్న సిగార్‌ని నేలకేసి కొట్టాలన్నంతగా పెరిగిపోయింది కులకర్ణిగారి కోపం... కను చివరనుంచి చూస్తూనే వున్నది సులోచన. 'ఆల్రైట్ బెట్టీ. బిందు మేడమ్ అక్కడ కూడా లేకపోతే ఇంకెక్కడికి పోయి వుంటారో నీకు తెలిస్తే వెంటనే చెప్పేయ్... మరేం ఫరవా లేదు. ఆలస్యం చేయకు'' అంటూ ప్రాంప్ట్ చేసింది.

తనకు తెలిసిన విషయాన్ని బయట పెట్టమనే ఆ సులోచనను వెంటనే అర్థం చేసుకున్నది బెట్టీ.

'పైలట్ లాలాని కాంటాక్ట్ చేసి అతని హెలీకాప్టర్‌లో సరిహద్దులు అవతలికి పోయినట్లు తెలిసింది సర్... అంతే' అసలు విషయాన్ని చటుక్కున బయటపెట్టేసి ఊపిరి బిగపట్టింది బెట్టీ.

ఆమె ఎదురు చూసినట్లు ఫ్లేరప్ అయి పోలేదు కులకర్ణి. సిగార్‌ని నేలకేసి కొట్టి రంకెలు పెట్టలేదు.

'ఆల్ రైట్ బెట్టీ. ఐ కెన్ అండర్‌స్టాండ్... గంగారాం పిక్చర్‌లోకి వచ్చాడంటే ఎప్పుడు ఏం జరుగు తుందో చెప్పగలిగిన వాళ్ళు ఎవరూ లేరు... సరిహద్దులకి అవతలి పక్కకు పోవాలన్న ఆలోచన అతనిదే అయి వుంటుంది. ఒక్కోసారి చాలా మూర్ఖంగా ప్రవర్తి స్తాడు. ఎందుకో తెలియదు' గాఢంగా నిట్టూ రుస్తూ అన్నారా యన.

'క్లోజ్‌ఫ్రెండ్ కదా సార్.... ఒక విధంగా చూస్తే బిందు కంటె ఎక్కువ... ఆరోప్రాణం.' ధైర్యం చేసి షాడోకి గంగారాంకి మధ్యన వున్న అనుబంధాన్ని గుర్తు చేసింది బెట్టీ.

'యువ్వార్ రైట్.. అదే ఇప్పుడు వచ్చిన బాధ. వాళ్ళు ముగ్గురూ కలిసి అక్కడ ఏం రాంభజన చేస్తున్నారో ఏమిటో..' అంటూ కుర్చీలో నుంచి లేచి ఆ గది ద్వారం కేసి నడిచారు కులకర్ణి.

అప్పుడు ఇంకా గట్టిగా నిట్టూర్చింది సులోచన.

***



'అసలు మీ గురించి మీరు ఏమనుకుంటున్నారు? మీ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించి లేనిపోని తలనెప్పుల్ని మా తలల మీదికి తెచ్చిపెట్టటమే మీ లక్ష్యమా?' విపరీతమైన కోపంతో తాచుపాము బుసకొట్టినట్లు అరిచారు డిఫెన్స్ మినిస్టర్ గారు.

'కూల్ కూల్ సర్... అంత కోపం వద్దు. ఇందులో కుల కర్ణి చేసిన తప్పేముంటో నాకు అర్థం కావడం లేదు' అను నయంగా అంటూ సర్ది చెప్పటానికి ట్రై చేశారు హోమ్ మినిస్టర్ గారు.

'తప్పా తప్పున్నరా.. ఎవడు పొమ్మన్నాడు ఆ దేశం లోకి? ఎందుకు పొమ్మన్నాడు? ఎవడు ఎట్లాపోతే మనకెం దుకు? ఆ ధగ్గులందర్నీ మనమే అటు పంపించినట్లు ఆడి పోసుకుంటున్నారు వాళ్ళు. ఈ గొడవ ఇంకాస్త ముదిరితే ఏం జరుగుతుందో మీకు తెలుసా?' శాంతించకపోగా, ఇంకాస్త కంఠాన్ని పెంచి అడిగారు డిఫెన్స్ మినిస్టర్.

గంగారాంతో కలిసి బిందు కూడా సరిహద్దులు దాటిన విషయం ఆయనకు తెలిసిపోయిందేమోనన్న అనుమానం వెంటనే కలిగింది కులకర్ణి గారికి.

'మొన్న రెండు రోజుల క్రితం ఒక హెలికాప్టర్ మన సరిహద్దుల్లో నుంచి అక్కడికి పోయిందిట. ఈ ధగ్గులు కనిపించిన ప్రదేశం లోనే లాండ్ అయిందిట' కులకర్ణి గారి మొఖంలోని భావాలను గమనించి నెమ్మదిగా చెప్పారు హోమ్ మినిస్టర్.

'కమాన్ కులకర్ణి. ఐ వాన్ట్ ఏన్ ఎక్స్‌ప్లనేషన్... మీకు చెప్పకుండా నువ్వు ఎవరిని పంపించావు?' ఉన్నట్లుండి డైరెక్ట్ ఎటాక్ స్టార్ట్ చేశారు డిఫెన్స్ మినిస్టర్.

'నేను ఎవరినీ పంపించలేదు సర్... సరిహద్దులో ఏవైనా రాకపోకలు జరిగితే అవి మా కంట్రోల్‌లో వుండవు. మీరు బోర్డర్ సెక్యూరిటీని అడగండి. లేదా మీ స్పెషల్‌బ్రాంచిని అడగండి. మా మీద కోపం చూపినందు వల్ల ఎటువంటి ఉపయోగము వుండదు..' బ్లంట్‌గా సమాధానం ఇచ్చారు కులకర్ణి.

సి.బి.ఐ.కి హోమ్ మినిస్టర్ గారు పాట్రన్ అయినట్లే



స్పెషల్ బ్రాంచికి డిఫెన్స్ మినిస్టర్ గారు శ్రేయోభిలాషి.

దొంగగా జీవితాన్ని గడిపినప్పుడు స్పెషల్ బ్రాంచిని ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించిన షాడో, ఆ తరువాత కులకర్ణి గారి వత్తిడి మీద సి.ఐ.బి.లో చేరటం జరిగింది.

అతను దొంగ జీవితాన్ని వదిలేసినా, అతనిమీది కోపాన్ని స్పెషల్ బ్రాంచి వదిలి పెట్టలేదు. అతన్ని సాధించటానికి వాళ్ళుచేయని ప్రయత్నం అంటూ కూడా ఏమీ లేదు.

అప్రతిహతంగా కంటిన్యూ అవుతోంది సి.బి.ఐ. స్పెషల్ బ్రాంచిల మధ్యన ఆ బేడ్ ఫీలింగ్.

'నో... నో... కులకర్ణి. వి డోన్ట్ బిలీవ్ యూ... నువ్వు ఆ షాడోని తప్పకుండా అక్కడికి పంపే వుంటావు... నిన్న మొన్నటి వరకు ప్రశాంతంగా వున్న పరిస్థితులు ఉన్నట్లుండి వేడెక్కిపోయాయంటే, అది తప్పకుండా ఆ షాడో పనే అయివుంటుంది. నథింగ్ బట్ దట్.' నిష్కర్షగా అన్నారు డిఫెన్స్ మినిస్టర్.

'అల్లర్లు ఆందోళనలు చేయమని నేను ఎవరినీ అక్కడికి పంపలేదు. థగ్గుల వ్యవహారం ఇప్పటిది కాదు... చాలారోజుల నించీ నడుస్తూనే వుంది. వాళ్ళకి మాత్రం తెలిసింది ఇప్పుడే... మనం ఎవరిని పంపించినా పంపించకపోయినా వాళ్ళు తప్పకుండా మన మీదే నింద వేస్తారు. థగ్గులు స్వాతంత్ర్యం రాకముందు ఆ ప్రాంతంలో అల్లకల్లోలం చేశారు.. ఒక విధంగా అది వాళ్ళ ప్లే గ్రౌండ్'

నెమ్మదిగా చెప్పారు కులకర్ణి.

'నేను నమ్మను' కోపంగా అన్నారు డిఫెన్స్ మినిస్టర్.

'నమ్మినా నమ్మకపోయినా ఫాక్ట్ అది...' మేము చేయ గలిగింది ఏమీ లేదు... ఒకవేళ థగ్గులతో పాటు మావాళ్ళు ఎవరైనా పట్టుబడితే నిరభ్యంతరంగా ఉరి తీయమని మీరు వాళ్ళకి తెలియజేయండి. అయిన దానికి కాని దానికి మా మీద నిందలు వేస్తే ఎదురుదాడి చేయాల్సింది పోయి ఇంకా నిలవరించటం మాత్రం బాగోలేదు.' నిర్మొహమాటంగా చెప్పారు కులకర్ణి.

ఆయన అంత ఖరాకండీగా మాట్లాడేసరికి కొంచెంగా తగ్గింది డిఫెన్స్ మినిస్టర్ గారి కోపం. 'అది కాదు... వాళ్ళ అధికారులు మనల్ని ఎక్స్‌ప్లనేషన్ అడుగుతున్నారు... సమాధానం సరిగ్గా చెప్పకపోతే రియాక్షన్లు చాలా ఎగ్రెసివ్‌గా వుంటాయని కూడా అంటున్నారు' కొంచెం సాఫీగా అన్నారు.

'ఆస్క్ దెమ్ టు గో టు హెల్... చెపుతున్నాము కదా... మన వాళ్ళు దొరికినప్పుడు మాట్లాడమని..' ఇంకాస్త తీవ్రంగా చెప్పారు కులకర్ణి.

తర్వాత ఏమి మాట్లాడాలో తెలియలేదు కాబోలు - ఉరిమిచూసి, చటుక్కున లేచి బయటికి వెళ్ళిపోయారు డిఫెన్స్ మినిస్టర్.

'కులకర్ణి... ఏకు మేకయ్యేటట్టుంది. పరిస్థితి చక్కబడ్తుందా?' ఆయన పూర్తిగా బయటికి వెళ్ళిపోయారని నిశ్చయం అయిన తరువాత నెమ్మదిగా అడిగారు హోమ్ మినిస్టర్.

ఆటంబాంబును వదిలిన తర్వాత అది పేలకూడదని కోరుకోవటం ఎటువంటిదో, మా మంకీని పంపించిన తర్వాత గోలలు గొడవలు జరగ కూడదని అనుకోవడం కూడా అటువంటిదే. ఒక విషయం మాత్రం డెఫినిట్ సర్. అటునుంచి వచ్చే ప్రెషర్స్‌ని తట్టుకోండి. ఆ థగ్గులు తిరిగి తలలు ఎత్తటం ఇంపాజిబుల్.... అన్నారు కులకర్ణి.

గట్టిగా నిట్టూర్చి తల ఊపారు హోమ్ మినిస్టర్.

***

'రాజూమియా... అటు చూడు... ఆకాశంలోకి' ఉన్నట్లుండి యాసుకీ హెచ్చరించటంతో తల ఎత్తి చూశాడు షాడో.

వలయాకారంలో చక్కర్లు కొడుతూ కనిపించాయి అతనికి రాబందులు. ఒకటి కాదు రెండు కాదు... దగ్గర దగ్గరగా ఒక వందకు పైనే వున్నాయి.

'మనం నడవడం మొదలు పెట్టినప్పటి నుంచీ ఇంత వరకూ ఒక్క పురుగు గాని పుట్రగాని కనిపించలేదు.. ఇప్పుడు సడన్‌గా ఇది ప్రత్యక్షం అవటం ఏమిటి?' అడిగింది యాసుకీ.

ఎడారిలో సంచరించే జంతువు ఏదైనా మరణించటం జరిగితే అవి ప్రత్యక్షం అవుతాయి... కాని ఎడారిలో

## స్టేజెక్కిన అంకిత...



'రస్నా బేబీ'గా అంకితకు బాగానే గుర్తింపు వచ్చింది. ఆ గుర్తింపుతో వెండితెర మీద అడుగు పెట్టినా నటిగా పెద్దగా పేరు మాత్రం మూటకట్టుకోలేకపోయింది. ఇండియాలో డబ్బులు సంపాదించడం తన వల్ల కాదని అనుకుందేమో అమెరికా వెళ్ళి అక్కడ స్టేజి ప్రదర్శనలు ఇస్తోందట! అక్కడి తెలుగు వారు ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో అంకిత ఇచ్చిన స్టేజ్ పర్‌ఫామెన్స్‌కి మంచి స్పందన వచ్చిందని వినికిడి. డబ్బు సంపాదనకు స్టేజ్ పర్‌ఫామెన్స్‌లే బెటర్ అని వాటి వైపే దృష్టి సారించిందట!

సంచరించే జంతువులు వంద రాబందుల్ని ఆకర్షించేటంత పెద్దవి అయి వుండవు. ఎవరైనా ఒంటెల మీద అటుగా వచ్చి వుంటారా? ఆ ఒంటెల్లో ఏదైనా అనారోగ్య పరిస్థితుల కారణంగా గుటుక్కుమన్నదా??

'అదిగో.. రాజుమియా.. అక్కడ చూడు... ఏదో పొగ..' ఉన్నట్లుండి యాసుకీ మరోసారి తన భుజాన్ని తట్టేసరికి మళ్ళీ కళ్ళు చిట్లించాడు షాడో.

గాలి చాలా బలంగా వీస్తూ వుండటం వల్ల చెల్లాచెదరై, తిరిగి గాలి స్తంభించినప్పుడు నిట్టనిలువుగా గాలిలోకి లేస్తున్నాయి కొన్ని ధూమ స్తంభాలు.

ఒకే ప్రదేశం నుంచి కాదు.. దట్టంగా వుండే పొదలు ఏవో పూర్తిగా అగ్నికి ఆహుతి అయినట్లు...

'కమాన్ బేబీ... అదేమిటో చూడాలి..' అంటూ పరుగు మొదలు పెట్టాడు అతను... అరగంట తరువాత ఒక ఇసుక దిబ్బను అధిగమించి అవతలి పక్కకు పోగానే కనిపించాయి. నిప్పుల బారిన పడి పూర్తిగా కాలిపోయిన బూర్గు పొదలు..

గంధకంలో ముంచిన గోగుపుల్లల మాదిరిగా వుండే ఆ పొదల్లో వుండగా నిప్పు అంటుకోవడం జరిగితే ప్రాణాలతో బయట పడటం అసంభవం అని అతనికి తెలుసు.

అటువంటి సాహసమే ఏదో చేసి అన్యాయమై పోయినట్లున్నారు అనేక మంది దృఢకాయులు... ఆనవాలు కూడా పట్టలేనంతగా మాడి మసి అయిపోయారు. చెల్లాచెదురుగా పడివున్న ఆ మృతదేహాలను ఆరగించటానికి ప్రత్యక్షం అయివున్నాయి యాసుకీ చూపించిన రాబందులు.

'అయ్యోపాపం... ఎందుకు ఇలా అయిపోయారో..' నేలమీదికి రాబోయిన కొన్ని రాంబదుల్ని చెదరగొట్టి తిరిగి ఆకాశంలోకి పంపించటానికి ప్రయత్నిస్తూ కామెంట్ చేసింది యాసుకీ.

పొగలు వెలువరుస్తున్న పొదల్లోకి పోయాడు షాడో - పూర్తిగా తగల బడని పొదలు ఏమీలేవని నిశ్చయం చేసుకున్న తర్వాత. పాతిక అడుగులు కూడా పోకముందే కనిపించింది అతనికి ఆ నీటిమడుగు.

'కమాన్ యాసుకీ... ఎడారిలో ప్రయాణం చేసేటప్పుడు నీళ్ళు ఎప్పుడు కనిపిస్తే అప్పుడు వెంటనే దాహం తీర్చుకోవాలి..' అంటూ యాసుకీని పిలిచాడు.

పరుగులాంటి నడకతో వచ్చింది యాసుకీ. గాలి గట్టిగా వీచినప్పుడల్లా చిన్నచిన్న అలలు రేపుతున్న మడుగును చూడగానే ముచ్చట పడి పోయింది.

'స్నానం చేస్తాను రాజూమియా... వంటి మీద మురికిని వదిలించు కుంటాను' అంటూ అందులోకి దిగబోయింది.

చటుక్కున చేయిజాచి ఆపేశాడు షాడో. 'తాగటానికి పనికి వచ్చే నీటిని నీ వంటి మీది మురికితో కలుషితం చేయవద్దు. జస్ట్ దాహం తీర్చుకోవాలి. అంతే' అంటూ హెచ్చరించాడు.

మూతిని ముచ్చటగా మూడువంకర్లు తిప్పి, ముందుకు వంగింది యాసుకీ - దోసిటితో నీటిని అందుకోవటానికి. వంగిన వెంటనే కనిపించింది ఆమెకు మడుగు వడ్డు మీద పడి వున్న చిన్నపాటి కత్తిలాంటి వస్తువు.

'ఇదేమిటి రాజూమియా... ఇలా వుంది' అంటూ అతనికి అందించింది దానికి.

చేతిలోకి తీసుకున్న వెంటనే కరెంట్ షాక్ తగిలినట్లు అదిరి పడ్డాడు షాడో.

'అయ్యయ్యో... అదేమైనా ప్రమాదాన్ని కలిగించే వస్తువా?' అది చూసి ఆందోళనగా అడిగింది యాసుకీ.

ఏమని సమాధానం చెప్పాలో షాడోకి అవగతం కాలేదు. పొడుగాటి శిరోజాలు ముడి వేసుకునేటప్పుడు - ముడిలో నుంచి జారిపోకుండా పట్టి వుంచేందుకు పెట్టుకొనే చెంప పిన్ను అది. అవసరం పడితే ఆయుధం మాదిరి ఉపయోగించుకునేందుకు వీలుగా చిన్నసైజు చాకును ఎటాచ్ చేయించాడు తను. తలకు తగిలి గాయం కాకుండా రబ్బర్ తొడుగు వుంటుంది.

ఒక్కటిందు మాత్రమే ఉపయోగించే ఆయుధం అది. దిక్కుమొక్కు లేని ఆ ఎడారి ప్రదేశంలోకి ఎలా వచ్చింది??

కందిరీగల గుంపు మాదిరి తయారై పోయాయి షాడో ఆలోచనలు. ఎంత ఆలోచించినా సమాధానం లభించక పోయేసరికి విసురుగా తల విదిలించి వడ్డు మీద చతికిల పడ్డాడు.

అతను చతికిలపడిన ప్రదేశానికి పది అడుగుల దూరంలోనే పడి వున్నాయి నాలుగు శరీరాలు. దగ్గర్లో వున్న పొదల కారణంగా మాడి పోయినాయి అవి. ఇసుకలో కూరుకుపోవడం వల్ల సగం వరకూ కాలి స్పష్టంగా కనిపిస్తోంది. కారు నలుపురంగు తలపాగా.

మరింతగా కలతకు గురి అయిపోయాడు షాడో. థగ్గులకు చెందిన వాళ్ళు చనిపోయిన ఆ దృఢకాయులు?



యులు..?

ఎక్కడో తమకు వెనుకభాగంలో మిలటరీ వాళ్ళకు చిక్కకుండా పారిపోతూ వుండాల్సిన ఆ థగ్గులు తమ కంటే ముందుగా అక్కడికి ఎలా రాగలిగారు?

'ఏమిటి ఆలోచిస్తున్నావు రాజూమియా?' యాసుకీ అడగటంతో తన ఆలోచనలలో నుంచి బయటపడ్డాడు అతను.

'తీరికగా కూర్చో బేబీ... నాకు చిన్న పని వుంది' అంటూ మడుగుకు దూరంగా పెద్ద గొయ్యిని తయారు చేయటం మొదలు పెట్టాడు.

తీరికగా కూర్చోలేదు యాసుకీ. తగలబడిన పొదల మధ్యలో ఇష్టం వచ్చినట్లు చక్కర్లు కొట్టింది. అరగంట తరువాత కాలిపోయిన ఒక శరీరం దగ్గర కనిపించాయి ఆమెకు రెండు నలుపురంగు తలపాగా ముక్కలు. సగం విడిపోయిన కర్రముక్క కూడా అగుపించింది.

'రాజూ మియా... వాళ్ళు వింజారా కోట దగ్గర నా వెంటపడిన వాళ్ళ మాదిరిగా వున్నారు' పరిగెత్తుకుంటూ వచ్చి షాడో చేస్తున్న పనిని చెడగొట్టి మరీ చెప్పింది.

'ఓ.కే... బేబీ... నీ అబ్జర్వేషన్ బాగుంది. లెట్ మీ కంప్లీట్ మై వర్క్' అంటూ తిరిగి గోతిని తయారు చేయటంలో బిజీ అయిపోయాడు షాడో.

'వాళ్ళ మనకి శత్రువులు.. వాళ్ళని పూడ్చిపెట్టటం శుద్ధ దండగ. వాళ్ళని రాబందులు తినటమే సరయిన శిక్ష'. కచ్చగా అంది యాసుకీ.

'చచ్చికూడా సాధించటం అనే మాట ఎప్పుడయినా విన్నావా?' అడిగాడు షాడో.

అయోమయంగా చూసింది యాసుకీ.

'మిలటరీ వాళ్ళను తప్పించుకోవటానికి మనం ఈ ఎడారిలోకి వచ్చాం. వాళ్ళ దృష్టికి అందనంత దూరంలో తల దాచుకోవటం మన ఆశయం. ఎక్కడికీ కదలకుండా ఇక్కడే ఇంకో రోజు కాలక్షేపం చేస్తే ప్రమాదం గడిచిపోతుంది... ఇప్పుడు ఈ రాబందుల్ని వాళ్ళు కూడా గమనిస్తే ఏమౌతుంది?' అడిగాడు షాడో.

'అయ్యబాబోయ్... మనం వచ్చినట్టే వాళ్ళు కూడా ఇక్కడికి వచ్చి మనల్ని చూస్తారు... అసలు వాళ్ళందరికీ ఈ గతి పట్టించింది మనమే అని నింద వేస్తారు' ఆందోళనగా అన్నది యాసుకీ.

చిన్నగా నవ్వి గోతిని తీయటం పూర్తి చేశాడు షాడో. చెల్లాచెదురుగా పడి వున్న దేహాలన్నిటినీ తీసుకువచ్చి గోతిలోకి నెట్టి ఇసుకతో కప్పాడు.

'ఇప్పుడు మనం ఎటుగా పోవాలి?' అడిగింది యాసుకీ.

'ఎక్కడికీ పోవద్దు. నీళ్ళున్నాయి ఇక్కడే వెయిట్ చేద్దాం. ఒకటి రెండు రోజుల్లో మిలటరీ వాళ్ళు చంచేలీ గుట్ట దగ్గర్నించి వెళ్ళి పోతారు. వెనక్కి పోయి మన పనేదో మనం చూసుకుందాం' అన్నాడు షాడో.

'మన పని ఏమిటి?' అడిగింది యాసుకీ.

మహమ్మద్ ఆచూకీ తెలుసుకోవటానికి ఫకీర్‌బాబా తనను అటుగా పంపించినట్లు తెలిసికూడా ఆమె అలా అడగటంతో చిర్రెత్తుకు వచ్చింది షాడోకి. 'ఎడారిలో ఏమైనా పూలమొక్కలున్నాయో లేదో టెస్ట్ చేసి చూడాలి... వీలుపడితే కొన్ని పళ్ళ మొక్కల్ని కూడా తీసుకు వచ్చి పాతి పెట్టాలి..' తాము చేయవలసిన పనిని గురించి ఆమెకు చెప్పాడు.

తనను ఆట పట్టిస్తున్నాడని అర్థమై కోపంతో ముక్కును గట్టిగా ఎగ బీల్చింది యాసుకీ. ఏదో అనటానికి నోరు తెరిచింది గాని, మాట బయటికి రాక ముందే ... ఆమె చేతిని గట్టిగా పట్టుకుని' పరిగెత్తు బేబీ... స్పీడ్‌గా పరిగెత్తు..' అంటూ పొదలకు వెనుక భాగంలో కనిపించిన ఒక ఇసుక గుట్ట దగ్గరికి వేగంగా తీసుకుపోయాడు.

'ఏమైంది రాజుమియా... మిలటరీ వాళ్ళు ఎవరైనా..' అంటు మాటల్ని మధ్యలోనే మింగేసింది యాసుకీ.

అంతకుముందు ఒక్కక్షణం వరకూ తేటగా వున్న ఆకాశం కాస్తా కారు మబ్బులు కమ్మినట్టు మూసుకు పోవటమే అందుకు కారణం.

గట్టిగా అరిస్తే పదిమైళ్ళ దూరం వరకు వినిపించేటంత నిశ్శబ్దంతో నిండి వున్న ఆ ప్రదేశం ఇప్పుడు ఉన్నట్లుండి కోటి మంది ప్రజలు ఒకే చోట నిలబడి పెద్దగా మూలుగుతున్నట్టు అదో రకమైన వికృత శబ్దంతో ప్రతిధ్వనించటం మొదలు పెట్టింది.

'తుఫాను ఏదైనా ముంచుకు వస్తోందా?' అని అడగబోయి ఆ మాటను కూడా మింగేసింది యాసుకీ.

తుఫాన్ వస్తోంది అక్కడ. ఆర్డినరీ తుఫాను కాదు. దారుణమైన ఇసుక తుఫాను.

బలంగా వీస్తున్న గాలి అదుటుకు వర్షపు చినుకుల మాదిరి ఎగురు తున్నాయి ఇసుక రేణువులు. చూస్తూ చూస్తూ వుండగానే చీకట్లు కమ్మినట్టు మసకబారి పోయింది ఎడారి.

ఇసుకదిబ్బ చాటుకుపోయి యాసుకీని కిందికి నెటాడు షాడో. ఆమెకు అడ్డంగా తను ముడుచుకూర్చుని, మొఖాన్ని చేతుల్లో దాచుకున్నాడు.

పదే పది నిమిషాల్లో రానే వచ్చింది ఇసుక వర్షం... ఇసుక దిబ్బను తనలో ఇముడ్చుకుని, ఎడారి మధ్య భాగంలోకి దూసుకుపోయింది.

***

'పరిగెత్తండి. వేగంగా పరిగెత్తండి... ఆలస్యం చేస్తే అన్యాయం అయి పోతాము..' గట్టిగా అరిచి పరుగు మొదలు పెట్టాడు మహమ్మద్.

అటువంటి మాటల్ని మరోసారి చెప్పించుకునే కోరిక బిందుకి లేదు. గంగారాంకి అంతకన్నా లేదు. ఇద్దరూ బాణాల మాదిరి మహమ్మద్‌ని అనుసరించారు.

విపరీతమైన ఆయాసం తనను వివశుడిని చేస్తున్నా ఆగకుండా ముందుకు దారి తీశాడు మహమ్మద్. పది నిముషాల తర్వాత తమ దారిలో ఎదురైన ఒక పెద్ద బండ రాయి చాటుకు వారిద్దరినీ తీసుకుపోయాడు.

'ఇది మనల్ని కాపాడుతుందని ఆశిద్దాం... ఫజియా ఎడారిలో ఎప్పుడో గాని ఇసుక తుఫానులు రావు. వస్తే మాత్రం చండ ప్రచండంగా వస్తాయి.'' అంటూ ముడుచుకుని కూర్చున్నాడు.

అతని వెనుకే కూర్చుంది బిందు. ఆమె వెనుక కాపలా మాదిరి సెటిలైనాడు గంగారాం. ఆ వెంటనే వచ్చింది ఇసుకతెర. 00000 నిలుచుని వున్న ఆ బండరాయి నాలుగు అడుగుల లోతున ఇసుకలో దిగబడిపోయింది.

'తలలు ఎత్తకండి... సూదులు మాదిరి మొఖాన్ని గాయపరుస్తుంది ఇసుక... కళ్ళకు తగిలితే గుడ్డి వాళ్ళయి పోవడమే..' తల ఎత్తకుండానే వారిద్దరినీ హెచ్చరించాడు మహమ్మద్.

మోకాళ్ళ మీద మొఖాన్ని ఆనించుకుని, చేతుల్ని తలకు అడ్డంగా పెట్టుకున్నది బిందు.

***

నాలుగు గంటల పాటు అడ్డు అదుపు లేకుండా నిరంకుశంగా విజృంభించింది ఇసుక తుఫాను.

సూదుల మాదిరి వంటికి తగిలి విపరీతమైన బాధను కలుగ చేస్తున్న ఇసుకరేణువుల్ని తప్పించుకోవటానికి, తను కూర్చున్న పొజిషన్‌ని చాలాసార్లు ఛేంజ్ చేసుకున్నాడు షాడో.

అలా అటూఇటూ జరగటంతో యాసుకీకి అతనికి మధ్యన గాప్ అధికం అయింది. తుఫాను ఆగిపోయిన వెంటనే తేట పడింది కవురు కమ్మిన ఆకాశం.

మంటల బారినపడి మాడిపోయిన బూర్గుపొదల్లో ఒక్కటి కూడా షాడోకి కనిపించలేదు. అన్నీ ఇసుకలో కూరుకుపోయాయి. అవేకాదు, దాహం తీరుస్తుందని ఎంతగానో నమ్మకం పెట్టుకున్న నీటి మడుగు కూడా మాయం అయిపోయింది. 'ఇది మంచి శకునం కాదు... మనం డెఫినిట్‌గా ట్రబుల్ ఫేస్ చేస్తాము' యాసుకీకి చెపుతూ పక్కకు తిరిగి అదిరిపడ్డాడు.

యాసుకీ కనిపించలేదు అతనికి.

*(ఇంకా వుంది)*

## చెరగని అందానికి చిరునామా

**ఆ**రుపదులు వయస్సు దాటడం అంటే వృద్ధాప్యంలోకి అడుగుపెట్టినట్టే! ఆ ఛాయలు శరీరం మీద ప్రస్ఫుటంగా కనపడతాయి. బాలీవుడ్ డ్రీమ్‌గర్ల్ హేమమాలిని మాత్రం వయస్సును జయించిందనే చెప్పాలి. అరవైనాలుగు సంవత్సరాల వయస్సులో కూడా అందంగా, హుందాగా కనపడడం ఆమెకే సాధ్యమైంది. అమ్మమ్మ అయినా ఇంకా అమ్మాయిల అందాన్నే ఎలా మెయిన్‌టెయిన్ చేయగలుగుతోందో ఆమె మాటల్లోనే... ''ఇప్పటికీ నేను అందంగా, ఆరోగ్యంగా కనపడుతున్నానంటే అది భగవంతుడు నాకు ప్రసాదించిన వరం! జరిగిపోయిన నిన్నను వెనక్కు తీసుకురాలేం. అలాగే రేపు జరగబోయేది మనకు తెలియదు. అలాంటప్పుడు ఈ రోజును ఎందుకు వృధా చేసుకోవాలి. వున్నంతలో సంతోషంగా, ఆనందంగా వుండాలి. ఇదేనా పాలసీ, నా సౌందర్య రహస్యం'' అని చెప్పుకొచ్చింది.





# మధుబాబు



# హంటర్ షాడో

'ఎక్కడ? ఎక్కడ వున్నావ్ యాసుకీ? ఎక్కడ??' తుఫాను ఆగిపోయిన తర్వాత తిరిగి పరమ నిశబ్దంగా మారిపోయిన ఆ ప్రదేశ మంతా దద్దరిల్లి పోయేటట్లు గొంతు చించుకుని అరిచాడు షాడో.

సమాధానం రాలేదు...

అధికమైపోయింది షాడో ఆత్రుత. ఇసుక తుఫాను తీవ్రత ఎంతోసేపు లేదు. అయినాసరే అంతుబట్టకుండా తయారయి పోయాయి పరిసరాలన్నీ. అంతకుముందున్న గుట్టలు సమతలంగా మారి పోయాయి. వాటి స్థానంలో మైదానం మాత్రమే మిగిలింది. కొత్తకొత్త గుట్టలు ఎక్కడెక్కడో ప్రత్యక్షం అయి వున్నాయి. వాటిని ఆధారంగా చేసుకుని అంతకుముందు తాము ప్రయాణం చేసిన మార్గాన్ని గుర్తు పట్టటం ఇంపాజిబుల్.



గట్టిగా మాట్లాడితే తాము ఎటునుంచి అక్కడికి వచ్చారో, ఎటువైపు ప్రయాణం చేయాలని అనుకుంటు న్నారో తెలుసుకోలేని పరిస్థితి.

ఆకాశం తెరిపిన పడింది గాని, వాన మబ్బులు కమ్మినట్లు పూర్తిగా దుమ్ము కణాలతో కావురు కమ్మి, సూర్యుడు కనిపించడం లేదు.

'ఏమైపోయావు యాసుకీ. నా వెనుకే కూర్చుని వుండవలసిన దానివి ఇంతలోనే ఎటుగా మాయం అయిపోయావు?' క్షణక్షణానికి అధికం అయిపోతున్న ఆందోళనను అదుముకోవటానికి ప్రయత్నం చేస్తూ మరో సారి యాసుకీని తలుచుకున్నాడు షాడో.

'నిలబడిన చోటినించి కదలకుండా అదేపనిగా అరిచి కేకలు పెడితే కనిపించకుండా పోయిన మనిషి తిరిగి నీ దగ్గరికి వస్తుందనుకున్నావా? ఏమిటి నీ ఉద్దేశ్యం?' ఉన్నట్లుండి అతన్ని అడిగింది అతని అంత రాత్మ.

కూర్చుని కూర్చుని కాళ్ళు పట్టేసి వుంటాయి యాసుకీకి. సర్దుకోవటానికి పక్కకు తిరగటానికో, కాళ్ళను ఒకసారి పూర్తిగా జాపి తిరిగి ముడుచు కోవ టానికో లేచి నిలబడి వుంటుంది. వెంటనే అవతలికి నెట్టేసి వుంటుంది తుఫానుగాలి. తన అంతరాత్మ వెక్కిరి స్తున్నట్టు ఒకేచోట నిలబడి కేకలు పెట్టడం వల్ల ఏమీ ఉపయోగం వుండదు.

ఆలోచనల్ని ఆత్రుత ఆందోళనల్ని అదివేసు కున్నాడు షాడో... తను ఎటుకేసి పోతున్నాడో తెలియక పోయినా, నిలబడిన ప్రదేశంలో నుంచి కదిలాడు.

ఇసుక తుఫాను దయవల్ల ఎండ కనిపించడం లేదు. కాని వేడిమి ఎక్కడికీ పోలేదు.. దారుణమైన ఉక్కపోత అతన్ని అతలాకుతలం చేయటం మొదలు పెట్టింది.

అరగంట కూడా గడవకముందే దాహం పీడిం చటం మొదలుపెట్టింది. గొంతు ఎండుకుపోయింది. నాలుక తడి ఆరిపోయింది. దుమ్ము కణాల అలజడికి కళ్ళు ఎర్రబడి చూపు కొంచెంగా అస్తవ్యస్తమవటం స్టార్ట్ అయింది.

## జరిగిన కథ

థగ్గుల కాలం నాటి హత్యలు తిరిగి విజృంభించడంతో ఆ రహస్యం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి వెళ్ళాడు షాడో. వింజారాకోటలో థగ్గుల స్థావరాన్ని కనిపెట్టి, కొంత సమాచారం రాబట్టి వారి నుండి తప్పించుకుంటాడు.

'థగ్గులు జీవ బలులు చేసి, ఈ ప్రపంచాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు క్షుద్రపూజలు చేస్తూ సైనిక బలాన్ని సమకూర్చుకుంటూ ఉంటారు.

అపార ధనరాశులు ఇచ్చే విలువైన వజ్రాన్ని కూడా సంపాదించేందుకు ఎడారి దారులు తెలిసిన మహమ్మద్‌ను థగ్గుల నాయకుడు శాకోబా బంధిస్తాడు'.

ఈ లోపే చంబేలి గుట్టలకు వచ్చి శాకోబాకు పట్టుబడిన షాడో అనుచరులు గంగారాం, బిందూ, మహమ్మద్‌ను చెర విడిపించి ఎడారి దిశగా తప్పించుకుపోతారు.

మరోవైపు షాడో, యాసుకీతో కలిసి శాకోబా కోసం గాలింపు మొదలెడతాడు. పోలీసు, సైన్యం గాలింపులో భారీ సంఖ్యలో శాకోబా అనుచరులు దొరికిపోతారు. బిందూ ఎడారివైపు వచ్చిందని షాడో గుర్తుపడతాడు. తర్వాత...

నడుస్తూనే వున్నాడు అతను. ఎంతసేపు అలా నడిచాడో అతనికే తెలియని పరిస్థితి వచ్చేసింది.

ఉన్నట్లుండి దారికి అడ్డంగా ప్రత్యక్షం అయిన అతి పెద్ద ఇసుకగుట్ట మీదికి ఎక్కి 'యాసుకీ? ఎక్కడ వున్నావ్? యాసుకీ??' అని బిగ్గరిగా అరిచాడు.

బిగ్గరిగా అరిచానని అనుకున్నాడు గాని, నోటిని బలంగా ఎవరైనా అదిమి పట్టుకున్నప్పుడు వెలుపలికి వచ్చే సన్నపాటి శబ్దం మాత్రమే కీచుగా వెలువడింది.

ఝల్లుమన్నది అతని శరీరం. ఎడారిలోకి అడుగు పెట్టిన తర్వాత మొట్ట మొదటిసారి ఏదో తెలియని శంక అతని మనస్సులోకి అడుగు పెట్టింది.

యాసుకీని వెతికి పట్టుకోగలడా తను? అసలు వెతికి పట్టుకునేటంత వరకూ తను ప్రాణాలతో వుండగలడా??

నెప్పి తెలియకుండా శక్తియుక్తుల్ని ఆవిరి చేసేస్తోంది ఆ ఎడారి. తనను ఊరికే వదిలి పెడుతుందా??

ఇసుకగుట్ట మీదినించి అవతలివైపుకు దిగబోయి, అడుగులు తడబడే సరికి క్రిందికి పడిపోయాడు. ఇసుకలో పట్టు దొరక్క పోయేసరికి, ఆపుకో లేక పోయాడు. ఆయిల్‌డ్రమ్ దొర్లినట్లు దొర్లుకుంటూ క్రిందికి వెళ్ళి పోయాడు.

***

వేడి... దారుణమైన వేడి... ఇనుపరేకును మంటల మీదపెట్టి, అది ఎర్రగా కాలిన తర్వాత దానికి అత్యంత సమీపంలో నిలబడితే ఎటువంటి సెగ వంటికి తగులుతుందో, అంతకు రెండింతల వేడి బిందు శరీరాన్ని మలమల మాడ్చటం మొదలు పెట్టింది.

ఇసుక తుఫాను ఆగిపోయి అప్పటికి నాలుగైదు గంటలు కావస్తోంది. దుమ్ము కణాలతో మసకబారిన ఆకాశం పూర్తిగా తెరిపిన పడింది.

'ఇదే ఇప్పుడు వచ్చిన బాధ... ఇసుక తుఫాను మనల్ని చెదరగొట్టటానికి చూసినా, దానివల్ల రేగిన దుమ్ము ఈ వేడిని కొంత వరకూ ఆపింది. ఇంకో అర గంట పాటు ఇలాగే నడిచామంటే వళ్ళు ఎందుకూ పనికి రాకుండా పోతుంది...' అంటూ నడక ఆపి నడుము మీద చేతులు వేసుకుని చుట్టూ చూశాడు మహమ్మద్.

'చూసేది ఏదో తొందరగా చూడరా నాయనా... నా పని ఇప్పుడో ఎప్పుడో అయిపోయేటట్టుంది'. ఎర్రగా కాలిన ఇసుకలోనే చతికిల పడుతూ వాపోయాడు గంగారాం.

ఆ మాటల్ని విని ఆత్రతపడలేదు మహమ్మద్. అతనికి సమాధానం కూడా ఇవ్వలేదు. సూర్యకిరణాలు సూటిగా వచ్చి కళ్ళ మీద పడకుండా చేతులు అడ్డం పెట్టుకుని అలాగే అటూ ఇటూ చూశాడు.

'నువ్వు దేనికోసం చూస్తున్నావ్?' ఉండబట్టలేక అడిగింది బిందు.

'ఈ చుట్టుపట్ల దియోబీ రాళ్ళు వుండాలి... వాటి కోసం చూస్తున్నాను' చూడటాన్ని మానకుండా సమాధానం ఇచ్చాడు మహమ్మద్.

దియోబీ రాళ్ళంటే ఏమిటో తెలియలేదు బిందుకి. ఆ మాటను బయట పెట్టకుండా అలాగే ఓపికగా నిలబడింది.

ఉన్నట్లుండి ఎగిరి గంతేసినంత పని చేశాడు మహమ్మద్. 'బతికి పోయాం.. మనం రక్షింపబడ్డాం... భగవంతుడు నిజంగా చాలా దయా వంతుడు' అంటూ పరుగులాంటి నడకతో తన ఎడమ చేతివేపు బయలు దేరాడు.

'ఆగరా నాయనా... కొంచెం ఆగి మమ్మల్ని కూడా కలుపుకుపో... నీ దారిన నువ్వు వెళ్ళి మాయం అయి పోతే మా పని గల్లంతయి పోతుంది' అని అరుస్తూ అతన్ని అనుసరించాడు గంగారాం – బిందుతో సహా.

అరగంట తర్వాత వారి ఎదుట ప్రత్యక్షం అయ్యాయి – మైలు రాళ్ళ మాదిరి నేలలో నుంచి పొడు



చుకు వస్తున్న నల్లటి బండరాళ్ళు.

'ఇవి మామూలుగా పది అడుగుల ఎత్తుంటాయి. తుఫాను మూలంగా మూడు అడుగులే మిగిలాయి..' మొట్టమొదటి రాయి దగ్గర మోకరించి, అది వెలువ రిస్తున్న వేడిమిని లక్ష్య పెట్టకుండా గట్టిగా కౌగలించు కుంటూ ఆనందంగా అన్నాడు మహమ్మద్.

అతను అంతగా ఆనందపడిపోయేంతటి విశేషం ఆ రాయిలో ఏముందో బిందుకు తెలియలేదు.. దాహంతో విలవిలలాడిపోతోంది ఆమె...

తను కౌగలించుకున్న రాయి చుట్టూ వున్న ఇసుకను గబగబా చెల్లాచెదరు చేసేశాడు మహమ్మద్.

ఒక అడుగు.... రెండు... మూడు అడుగుల లోతుకు వెళ్ళిన వెంటనే అతని వెనుక వున్న బిందుకు కనిపిం చింది. ఆ రాయి చుట్టూ పరుచుకుని వున్న తేమ...

రెండో ఆలోచన లేకుండా తను కూడా ఇసుకను తొలగించే పనిలోకి దిగి పోయింది ఆమె... పది క్షణాల తరువాత గంగారాం కూడా జత కలిశాడు.

ఖచ్చితంగా మరో పది నిమిషాల తర్వాత ఆ రాయి అడుగు భాగాన్ని బయల్పరచ గలిగారు వారు ముగ్గురు...

'సాయం పట్టు గంగూ... ఇది నా ఒక్కడి వల్లా అయ్యేపని కాదు' అంటూ రాయిని చూసీ చూడగానే కౌగలించుకున్నట్టు మళ్ళీ కౌగలించుకున్నాడు మహ మ్మద్.

రెండో పక్కనుంచి తను కూడా అలాగే పట్టు కున్నాడు గంగారాం... హుమ్మని హుంకరిస్తూ, ఇద్దరూ కలిసి అమాంతంగా ఎత్తి అవతల పెట్టారు వారిద్దరూ ఆ రాయిని.

అడుగు భాగంలో ఏర్పడిన గోతిలో బిందు చూస్తూ ఉండగానే ఊరటం మొదలు పెట్టింది చల్లటి నీరు..

'ఈ ఎడారిలో నీటిచుక్క అనేది లభించక ప్రజలు అల్లాడిపోతుంటే ఫకీర్ బాబా గురువుల్లో ఎవరో భగవం తుడిని ప్రార్థించాట్ట.... భగవంతుడు ఈ మడుగుల్ని సృష్టించి, ఎండలు, తుఫాన్లు వీటిని నాశనం చేయకుండా ఈ రాళ్ళను రక్షణగా నిలబెట్టాట్ట..' బిందు గంగారాం దాహం తీర్చుకున్న తర్వాతనే తను కూడా ఆ నీటితో గొంతు తడుపుకుంటూ అన్నాడు మహమ్మద్.

చుట్టూ చూసింది బిందు. దగ్గర దగ్గరగా వెయ్యికి పైగా పెద్ద గుంపుగా వున్నాయి. వాళ్ళు పెకలించిన రాళ్ళ వంటి రాళ్ళు. వాటి అన్నిటి కిందా మహమ్మద్ చెపు తున్నట్టు నీరు లభిస్తే – అది తప్పకుండా దైవ మహ త్యమే అయి వుండాలి.

ఆరారగా అరడజను మార్లు దాహం తీర్చుకున్న తర్వాత, పక్కన పెట్టిన దియోబీ రాయిని ఎత్తి యథా ప్రకారం గోతిలో నిలబెట్టేశాడు మహమ్మద్. తొలగించిన ఇసుకను తిరిగి రాయి చుట్టూ పోగేశాడు.

'ఎందుకు అలాచేయటం? మనం ఇంకా కొద్దిసేపు ఇక్కడేవుంటే బాగుంటుంది కదా..' అని అడగబోయి, ఆ మాటల్ని మింగేసింది బిందు.

'ఇక్కడ ఎంతోసేపు ఉండ కూడదు... పదండి పోదాం' అంటూ రాళ్ళ దగ్గర్నించి లేచాడు మహమ్మద్.

'ఏంటి మహమ్మదూ? మళ్ళీ తుఫాను ఏదైనా?' అని అడగబోతూ తను కూడా మాటల్ని మింగేశాడు గంగారాం.

దియోబీ రాళ్ళకు అల్లంత దూరంలో కనిపిస్తోంది ఒక ఇసుక గుట్ట. ఆ గుట్ట చాటునుంచి ఒకరి తర్వాత ఒక రుగా ఇవతలికి వస్తున్నారు అనేక మంది ఆగంతకులు. కాలి నడకన కాదు... ఒంటెలు గుర్రాల మీద.

భయం అంటే ఏమిటో తెలియదు మహ్మద్‌కి. అటు వంటి మనిషి మొఖం కూడా కొంచెంగా కళ తప్పటం కని పించింది.

'దియోబీ రాళ్ళంటే పోతున్న ప్రాణాల్ని నిలబెట్టే నీళ్ళని ప్రసాదించేవి.. దియోబీ తండా అంటే నరరూప రాక్షసుల గుంపు అని అర్థం. మనం చిక్కుల్లో పడ్డాం గంగూ... ఈ దొంగనాయాళ్ళు ఇంత తొందరగా ప్రత్యక్షం అవుతారని అనుకోలేదు..' అసహనంగా అంటూ, గిరుక్కున వెనక్కి తిరిగి రాళ్ళగుంపు చివరి భాగంలోకి పరిగెత్తాడు మహమ్మద్.

పని కట్టుకుని చెప్పవలసిన అవసరం లేకుండానే, అతని వెనక పరిగెత్తారు బిందు-గంగారాం. ఉన్నవాటి న్నిటిలోకి ఎత్తుగావున్న రాళ్ళను ఎంచుకుని వాటి చాటున తల దాచుకు న్నారు.

అరగంటకు పైగానే పట్టింది దియోబీ తండా అక్కడికి చేరుకోవటానికి. తాము కూడా దాహంతో అలమటిస్తూ వచ్చారు కాబోలు – వాళ్ళను చేరుకో గానే వాటిచుట్టూ వున్న ఇసుకను తొలగించి, రాళ్ళను పక్కకు పెట్టి నీళ్ళు తాగారు. తమ దగ్గర వున్న తోలు తిత్తుల్లో నింపు కున్నారు. తమ వాహనాలకూ నీళ్ళు పట్టారు. తిరిగి రాళ్ళను యథాప్రకారం వాటి స్థానాల్లో పెట్టేసి తీరికగా నిలబడ్డారు.

'దొంగ నాయాళ్ళు తలలు కిందికి దించకుండా వెళ్ళి పోతే బాగుంటుంది' సన్న కంఠంతో పక్కనే వున్న గంగా రాంకి చెప్పాడు మహమ్మద్.

'దించితే ఏమౌతుంది?' అడిగాడు గంగారాం.

'ఏమౌతుందేమిటి నీ మొఖం.. మనం పెళ్ళగించిన రాయి దగ్గర మన అడుగులున్నాయి సరిగ్గా చూడు...' అన్నది బిందు.

ఆమె ఆ మాటలు అంటూ వుండగానే, మహమ్మద్ భయపడినంతా అక్కడ జరగనే జరిగింది. ఆ అడుగుల గుర్తుల్ని చూడనే చూశారు వాళ్ళు. చూసిన వెంటనే ఒక్క సారిగా నోళ్ళు తెరిచి గగ్గోలుగా అరిచారు.

'అడుగులు ఇంతకుముందే పడినట్లున్నాయి. వెత కండి. వెళ్ళి పట్టుకోండి' పెద్దగా ఆజ్ఞ ఇచ్చాడు నాయ కుడు.

నడుములకు బిగించుకుని వున్న ఆయుధాల్ని బయ టికి తీసి, గట్టిగా పట్టుకుంటూ తలా ఒక పక్కకు పరి గెత్తారు తండా మెంబర్స్.

'ఇది కూడా మంచిదే... మనం ఈ రాళ్ళ మధ్యనే వున్నామని గమనించ లేదు. మనం ఇటుగా వచ్చిన పాద ముద్రలు వాళ్ళ అడుగుజాడల్లో మిక్స్ అయిపోయినయ్. వీలు చూసుకుని వాహనాలు సంపాదించుకుంటే మన ప్రయాణం తేలిక అవుతుంది' కామెంట్ చేసింది బిందు.

పది పదిహేను నిముషాల వరకూ అటువంటి అవ కాశం వారికి లభించ బోతున్న సూచనలే కనిపించాయి. ఆ తర్వాత ఒక్కసారిగా వచ్చి పడింది ప్రమాదం.

దియోబీ రాళ్ళ దగ్గర కనిపించే తేమకు ఆశపడి ఆకా శంలో ప్రత్యక్షం అయ్యాయి రెండు డేగలు. సూటిగా రాళ్ళమీదికి దిగబోయి రాళ్ళచాటున తల దాచుకున్న మహమ్మద్‌ని అతని సహచరుల్ని చూసి, వేగంగా అవ తలికి వెళ్ళిపోయాయి. ఆ దృశ్యం తండా నాయకుడి కంట పడింది.

గొంతెత్తి కర్ణ కఠోరంగా అరిచాడతను. రాళ్ళకు దూరంగా పోతున్న అతని అనుచరులందరూ ఒక్క సారిగా వెనక్కి వచ్చారు.

'అయిపోయింది గంగూ మన పని..' అంటూ బ్రహ్మరాక్షసుడి మాదిరి తను తల దాచుకున్న రాయి చాటునుండి లేచాడు మహమ్మద్.

అతనితోపాటు గంగారాం కూడా అదే వేగంతో లేవ టాన్ని చూసేసరికి విపరీతమైన కలతకు గురి అయింది బిందు.

'తొందర పడకండి... పిచ్చిపనులు ఏవీ చేయకండి. వాళ్ళ దగ్గర ఆయుధాలు చాలా వున్నాయ్... చూడండి' అని అరుస్తూ తాను కూడా లేచింది.

ఆమె మాటల్లో అబద్ధం ఏమీ లేదు. కత్తులు బాకులు, బాణాలతో పాటు తుపాకులు కూడా వున్నాయి ఆ తండా మెంబర్స్ దగ్గిర.

పిడికిటి పోట్లతో పదిమందిని పడగొట్టే లోపల చెమ డాలు ఎక్కదీసేస్తారు వాళ్ళు. ప్రాణాలు తీసి ఎడారి పక్షు లకు ఆహారంగా వేసి వెళ్ళిపోతారు.

బిందు అరుపు కాళ్ళకు బ్రేకులు మాదిరిగా అడ్డం పడడంతో ఆగి పోయింది అనీజీగా ఒకరి వంక ఒకరు చూసుకున్నారు గంగారాం- మహమ్మద్.

'మనం బయలుదేరిన వేళావిశేషం చాలా బాగుంది. కొవ్వుబట్టిన కణుజుల లాంటి ఇద్దరు. పరకాపక్షి మాదిరి నవనవలాడిపోతున్న ఆడది అయాచితంగా దొరికారు.

**షాడో చూస్తూ వుండగానే దగ్గరికి వచ్చే సింది అశ్వం. దానితో పాటుగా వచ్చేశాయి తరుముతున్న జంతువులు.**

**డాగర్‌ని బయటికి లాగే లోపల అమాంతం గాలిలోకి ఎగిరి అతని మీద పడనే పడ్డాయి ఆ జంతువులు.**

**నోళ్ళను తెరిచి, అతని మెడను పట్టుకో బోయింది ఒక జంతువు. కుడి భుజాన్ని కరు వబోయింది రెండవది.**

**జంతువు మొఖం మీద బలంగా పొడిచి అర్జంటుగా అవతలికి దొర్లాడు షాడో. అదే ఊపులో పైకి లేచి, చేతిలోకి వచ్చిన డాగర్‌ని బలంగా గాలిలోకి దూశాడు.**



ఎడారి అవతల వాళ్ళకి బోలెడంత విలువ వుంటుంది. నెల రోజుల పాటు మనం విందులు చేసుకునేందుకు సరిపడా డబ్బులు వచ్చేశాయ్' పెద్దగా నవ్వుతూ బిగ్గరిగా అరిచాడు నాయకుడు.

ఎడారి దేశాల్లో అంతరించిపోయిందనుకున్న బానిస వ్యాపారపు మాటలు చెవులు పడేసరికి కారం వంటికి రాసుకున్న అనుభూతి కలిగింది గంగారాంకి. తనను మహమ్మద్‌ని చూసి ఆ మాటలు మాట్లాడితే కొంచెం కూడా పట్టించుకుని వుండేవాడు కాదతను. బిందును చూసి మాట్లాడిన మాటలు మాత్రం అధికం చేసేశాయి అతని ఆగ్రహాన్ని.

'మీ అంతు చూస్తాను. మిమ్మల్నే తీసుకుపోయి అమ్మి పారేస్తాను' అంటూ ఎగబడ్డాడతను దగ్గర్లోకి వచ్చిన తండా మెంబర్స్ మీద.

తొడ చరిచాడు మహ్మద్... 'అదీ పద్ధతి స్నేహితుడు... చావుకు మనం భయపడ కూడదు... ఇవాళ ఛస్తే రేపటికి రెండు రోజులు అయిపోతాయి. ఎల్లుండి మన మొఖాన్ని కూడా మర్చిపోతారు అందరూ. మనం చూపించే దమ్మును మాత్రం ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. వేసేయ్ దొంగనాయాళ్ళని..' అంటూ ఎనుబోతు మాదిరి దూరిపోయాడు గుంపు లోకి.

వద్దువద్దని తానుచేసిన హెచ్చరికల్ని వారిద్దరూ లక్ష్య పెట్టనందుకు కొంచెంగా కూడా బాధపడలేదు బిందు. తాను కూడా ముందుకు జంప్ చేసింది.

నలుగుర్ని పడగొట్టాడు గంగారాం. మరో నలుగుర్ని ఇసుకలోకి దొర్లించాడు మహమ్మద్. అంతే... తన దగ్గిర వున్న బరిశెల్ని తిరగేసి వాళ్ళిద్దరి తలల మీద బలంగా మోదారు పడిపోకుండా వున్న తండా మెంబర్స్.

కళ్ళ ముందు పంచరంగుల నక్షత్రాలు ప్రత్యక్షం అవుతుండగా మోకాళ్ళ మీద కూలబడిపోయారు వాళ్ళిద్దరూ. నేలపడిన వేట చుట్టూ గుమికూడే వేట కుక్కల మాదిరి చుట్టుముట్టి కాళ్ళు చేతులు కదలకుండా పట్టు కున్నారు అందరూ. బిందు చేతుల్ని వెనక్కి విరిచి కట్టి పడేశారు.

'దెబ్బ తగలకూడదు... వంటిమీద చిన్నగాటు కూడా కనిపించ కూడదు... సుబ్బరంగా స్నానం చేయించి పట్టుబట్టలు కట్టబెడితే కళ్ళు చెదిరిపోయే అందం... నేను చెప్పిన రేటుకు చిల్లిగవ్వ తగ్గినా అమ్మేది లేదు' బిందు విషయంలో నాయకుడు కామెంట్ చేయటం వల్ల, అనుచిత ప్రవర్తన చూపించలేదు వాళ్ళు.

గంగారాంని మహమ్మద్‌ని కలిపి ఒక ఒంటె మీద పడవేశారు. బిందును ఒక గుర్రం మీద కూర్చోబెట్టారు. దియోబీ రాళ్ళకు తలలు వంచి సలాంలు చేసి, తిరిగి తమ ప్రయాణాన్ని మొదలుపెట్టారు.

సూర్యుడు పడమటి దిశకు మరలే సమయం వరకు సాగింది వారి ప్రయాణం. ఉన్నట్లుండి నాయకుడు సైగ చేయటంతో ఆగింది.

'ఆకలి అధికం అయిపోతోంది... నెగళ్ళు వేసి రొట్టెలు కాల్చండి' తన వాహనం మీది నించి దిగుతూ ఆర్డర్ ఇచ్చాడు అతను.

చుట్టూవున్న ఇసుక గుట్టల్లో తిరిగి ఎండు పొదల్ని వెతికి తీసుకు వచ్చారు తండా మెంబర్స్. చిన్నచిన్న మంటలు వేసి, తమతో వున్న ఆహార పదార్థాలను ఆ మంటల మీద కాల్చటం మొదలు పెట్టారు.

'ఇళ్ళు వాకిళ్ళు వుండవు.... ఎడారిన పడి ఇలా తిరుగుతూనే వుంటారు. నెలకో రెండు నెలలకో ఒకసారి ఈ ఎడారి అంచుల మీద గుడారాలు వేసుకుని వుంటే తమ భార్యా బిడ్డల దగ్గిరికి పోయి వస్తూ వుంటారు' విచిత్రంగా చూస్తున్న తీరుకి చెప్పాడు మహమ్మద్.

'వీళ్ళ వృత్తి ఏమిటి?' అడిగింది బిందు.

'ఎడారి జంతువుల్ని వేటాడి చర్మాలను సేకరించటం.. మనలా ఒంటరి ప్రయాణీకులు ఎవరైనా ఏమరుపాటుగా వున్న సమయంలో బంధించి బయట బానిసలుగా అమ్మేయటం..' చెప్పాడు మహమ్మద్.

ప్రపంచ దేశాలన్నిటి కంటె ముందుగా ఎంతో నాగరికతతో పరిఢవిల్లిన భారతదేశానికి దగ్గర్లోనే ఇంకా ఆటవిక యుగపు ఛాయలు కనిపించట మేమిటో బిందుకు అర్థం కాలేదు.

అర్థం చేసుకునేందుకు అవసరమైన వ్యవధి కూడా ఆమెకు లభించలేదు. మంటల మీద కాల్చిన రొట్టెల్లో రెండింటిని తెచ్చి ఆమె చేతిలో పెట్టాడు నాయకుడు. చిన్న చెక్కపావులో మూడు ఔన్సుల నీటిని కూడా ఇచ్చాడు.

'తిండి తక్కువైనా బింకం పొంకం తగ్గిపోతే నేను ఎదురుచూసే ధనం నా చేతికి రాదు' అంటూ హెచ్చరించాడు.

గంగారాం వంక గాని, మహమ్మద్ వంకగాని అతను ఒక్కసారిగా చూడకపోవడం, తనకు ఇచ్చినట్లు వారికి ఆహారం ఇవ్వక పోవడం బిందుకు కష్టం అనిపించింది.

తనకు ఇవ్వబడిన రొట్టెలను వారికి అందించటానికి ప్రయత్నం చేసింది. పట్టువంటి ఆమె శిరోజాలను గట్టిగా పట్టుకుని చాలా రఫ్‌గా రెండు ఊపులు ఊపాడు నాయకుడు.

'నీ సంగతి నువ్వు చూసుకోకపోతే ఇంతకుముందు నేను అన్నమాటల్ని మర్చిపోయి నిన్ను కూడా మాడ్చి చంపేస్తాను' అంటూ ఆ రొట్టెల్ని ఆమె నోటిలో కుక్కి, చెక్క గ్లాసులో నీటిని లోపలికి వంపాడు.

ఉక్కిరి బిక్కిరైనంత పని అయింది బిందుకి. కళ్ళ వెంట నీళ్ళు కూడా వచ్చేశాయి. వీడికి బానిసగా అమ్ముడుపోవటం కంటె, అప్పటికప్పుడు ఎదురు తిరిగి తాడో పేడో తేల్చుకోవటమే బెస్ట్ అనిపించింది.

పళ్ళు బిగపట్టి పైకి లేవబోతుండగా – గొల్లుగొల్లున అరిచారు మంటల దగ్గిర కూర్చుని రొట్టెల్ని ఆరగిస్తున్న తండా మెంబర్స్.

'వస్తోంది... ఇంకో ధనపు మూట తనంతట తానుగా నడిచి మన దగ్గిరికే వస్తోంది' నాయకుడి దగ్గిరికి దుమికి ఆనందంగా చెప్పాడు ఒక మెంబర్.

ఎగుడు దిగుడు ఇసుక గుట్టల్లో, అన్‌స్టెడీగా అడుగులు వేస్తూ వస్తోంది ఒక పడుచు... చాలా దూరం నించి వస్తున్నది కాబోలు వడిలిపోయి వుంది మొఖం. తడుముకున్నాయి పాదాలు..

''పారిపో... పారిపోయి నీ ప్రాణాలు దక్కించుకో... రావద్దు ఇక్కడికి'. తనకు తెలియకుండానే బిగ్గరిగా అరిచింది బిందు.

అప్పటికే పూర్తిగా అలసిపోయినట్లుగా కనిపిస్తున్న ఆ పడుచు పిల్ల, తనంతట తానుగా ఎక్కడికీ పారిపోలేదని ఆమెకు తెలుసు. ఒకవేళ అలా ప్రయత్నం చేసినా, తోడేళ్ళ గుంపు మాదిరి వెంటపడివాళ్ళు పట్టుకుంటారని కూడా తెలుసు. ఎంత తెలిసినా ఆమెకు కూడా తమకు పట్టిన గతి పట్టేస్తుందన్న బాధ ఆమెను అలా అరిచేటట్టు చేసింది.

వృథా అయిపోయిందామె ప్రయత్నం – అసలు ఆ హెచ్చరిక తన చెవులకు చేరనట్టు సూటిగా వచ్చేసిందా పడుచు.

## నమిత సన్నపడుతుందట!

*ఈ వార్త ఫన్నీగా లేదూ! కాని నిజం! నిజంగానే నమిత సన్నపడడానికి ప్రయత్నిస్తోందన్న వార్తలు కోలీవుడ్‌లోనే కాదు టాలీవుడ్‌లోనూ హల్‌చల్ చేస్తున్నాయి. బాలీవుడ్‌లో నమితకు ఓ ఆఫర్ వచ్చింది. ఈ ఛాన్స్ దక్కించుకోవాలంటే ఉన్నపళంగా సన్నపడాలని ఆ సినిమా దర్శక నిర్మాతలు నమితకు షరతుపెట్టారట! ప్రస్తుతం కోలీవుడ్‌లో కూడా నమిత పరిస్థితి అంతంత మాత్రంగానే వుంది. అందుకని వచ్చిన ఈ అవకాశాన్ని వదులుకోకుండా సన్నపడితే తప్పేంముంది? అన్న నిర్ణయానికి వచ్చిందట! నిర్ణయం తీసుకోవడమే కాదు...వెంటనే దాన్ని ఆచరణలో కూడాపెట్టేసింది! యుద్ధప్రాతిపదికన 20కిలోల బరువు తగ్గాలని టార్గెట్‌గా పెట్టుకుందట! ఇప్పటికైనా నమిత కళ్ళు తెరిచినందుకు కొందరు తెగ సంతోషపడుతున్నారు.*



'నా పేరు యాసుకీ... ఇసుక తుఫానులో చిక్కుపడి దారి తప్పాను. దయచేసి కాసిని మంచినీళ్ళు ఇవ్వండి' అంటూ స్పృహ తప్పి కిందకి వాలిపోయింది.

***

అడుగుతీసి అడుగు వెయ్యటం తన తలకు మించిన పని అవుతోందని తెలిసి వచ్చింది షాడోకి. ఎడారిలో ప్రయాణం డీ హైడ్రేషన్‌కి కారణం అవుతుందని అతనికి తెలుసుగాని, ఫజియా ఎడారిలో ప్రయాణం శరీరపు అణువుల్లోని ఆఖరి నీటి బొట్టును కూడా హరించి వేస్తుందని తెలియలేదు.

'అయిపోయింది మన పని. ఏదో సాధిద్దామని వచ్చి ఎందుకూ పనికిరాని మరణానికి గురి కాబోతున్నాం. సిగ్గుపడాలి మిస్టర్ షాడో. నీతోపాటు ఆ అమాయకురాలిని కూడా ఈ ఎడారికి బలి ఇచ్చేశావు... సిగ్గుపడి' అంటూ వెక్కిరించింది అతని అంతరాత్మ.

ఎటువంటి కఠిన పరిస్థితులనైనా తట్టుకునేందుకు అనువుగా కండిషన్ చేయబడిన తనే తలక్రిందులు అయిపోతున్నప్పుడు, అటువంటి పరిస్థితులను కలలో కూడా ఊహించి వుండని యాసుకీ సర్‌వైవ్ అవుతుందనే

నమ్మకం పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది షాడో మనసులో నుంచి.

'ఐ యామ్ సారీ బేబీ... నేను తప్పు చేశాను...' అని అనుకుంటూ గుడ్డిగా అడుగులు వేస్తున్న సమయంలో చురుక్కుమన్నది అతని కాలు. అదిరి పడి కిందికి చూసే సరికి, నవనవలాడుతూ కనిపించింది చిన్న కాక్టస్ పొద.

ఆలస్యం చేయలేదు షాడో... అలాగే చతికిల పడ్డాడు దాని పక్కన. అరచేతి వెడల్పున వున్న దాని ఆకు నొక దాన్ని విరిచి, ముళ్ళను కూడా లక్ష్య పెట్టకుండా గట్టిగా కొరికాడు.

జిగురు జిగురుగా, వగరు వగరుగా అతని నోటి లోకి వచ్చింది అందులో నిక్షిప్తమై వున్న లిక్విడ్... పోతున్న ప్రాణాలు తిరిగి తన శరీరంలోకి వచ్చినంత హాయి కలిగింది అతనికి.

ఒకదాని తర్వాత ఒకటిగా నాలుగు ఆకులను తుంచి నోటిని తుడిచేసుకుంటున్న సమయంలో అతని చెవికి చేరింది. బలమైన జంతువు ఏదో వేగంగా పరిగెత్తుకు వస్తున్న సవ్వడి.

నోటి దగ్గిర పెట్టుకున్న కాక్టస్‌ని పక్కకు తీయ కుండానే తల తిప్పి ఆ శబ్దం వినవచ్చిన వైపు చూశాడు అతను.

నాలుగు కాళ్ళ మీద సవారి చేస్తూ వస్తోంది ఒక గుర్రం. దాని మెడను కౌగలించుకున్నట్టుగా పూర్తిగా వంగిపోయి వున్నాడు రౌతు.

కంట్రోల్ చేయటానికి ప్రయత్నం చేయటం లేదు, మరింత వేగంగా పరిగెత్తమని చెపుతున్నట్టు ఒక చేత్తో దాని మెడపక్కన కొడుతున్నాడు.

పది అడుగుల వెనుకగా అదే వేగంతో ఆ అశ్వాన్ని తరుముతున్నాయి. తోడేళ్ళ మాదిరిగా వున్న రెండు జంతువులు. ఏ క్షణంలోనైనా సమీపించి, అశ్వం మీదా, ఆ రౌతు మీద దాడి చేయవచ్చని తెలిసిపోతోంది.

షాడో చూస్తూ వుండగానే దగ్గిరికి వచ్చేసింది అశ్వం. దానితో పాటుగా వచ్చేశాయి తరుముతున్న జంతువులు.

పట్టుబడకుండా వుండేందుకు పరుగులు తీసే ఎరను పట్టుకోవటం కంటే, శిలా విగ్రహంలా నిలబడి పోయి వున్న మనిషి మీద దుముకడం తేలిక అని భావిం చినట్టు ఉన్నట్లుండి తమ చూపుల్ని షాడో మీద కేంద్రీక రించాయి అవి.

ఆలస్యం చేస్తే తనకు భూమి మీద నూకలు చెల్లి పోవడం గారెంటీ అని అర్థమై, ఛటాలున కిందికి వంగాడు షాడో.

సామాన్యంగా అతను ధరించిన కుడికాలి బూటుకు అడ్డంగా బిగించి వుంటుంది అతని ఆయుధం డాగర్. అక్కడ లేదది... అలవాటు ప్రకారం కిందికి పోయిన చేయి, ఆ విషయాన్ని గుర్తు చేసుకుని, పాంటు వెనక నుంచి డాగర్‌ని బయటికి లాగే లోపల అమాంతం గాలి లోకి ఎగిరి అతని మీద పడే పడ్డాయి ఆ జంతువులు.

ఆ అదటుకు వెల్లికిలా పడిపోయాడు షాడో. బొటన వేలంత పొడవుగా వున్న కోరపళ్ళు బయటికి కనిపించే టట్లు నోళ్ళను తెరిచి, అతని మెడను పట్టుకోబోయింది ఒక జంతువు. కుడి భుజాన్ని కరువబోయింది రెండవది.

ఎడమ పిడికిలితో తన మెడ మీదికి వచ్చిన జంతువు మొఖం మీద బలంగా పొడిచి అర్జంటుగా అవతలికి దొర్లాడు షాడో. అదే ఊపులో పైకి లేచి, చేతిలోకి వచ్చిన డాగర్‌ని బలంగా గాలిలోకి దూశాడు.

అంగుళం లోతున, ఎనిమిది అంగుళాల పొడవున ప్రత్యక్షం అయింది బలమైన గాయం – రెండో జంతువు వంటి మీద.

ఎదుటపడిన ఎరను తను గాయపరచటమే తప్ప, తాను గాయాల పాలవటం అనే మాట అంతవరకూ తెలి యలేదు కాబోలు – గావురు గావురుమని అరుస్తూ పక్కకు దూకింది జంతువు.

నోటిని మరింతగా తెరిచి తనమీదికి లంఘించ బోయిన మొదటి జంతువు మీద కూడా తన డాగర్‌ని ప్రయోగించాడు షాడో.

బెత్తడు పొడవున తెగి కిందపడిపోయింది బయటికి వచ్చిన దాని నాలుక.. పక్కకు దూకబోతున్న సమ యంలో పడింది రెండవ దెబ్బ... సగం వరకు తెగి పోయింది తోక.

చెవులు చిల్లులు పడేటట్లు శబ్దాలు చేస్తూ వేటాడే ఆలోచనను విరమించు కుని, దూరంగా పారిపోయింది అది.

'నీ ఫ్రెండ్ పని అయిపోయింది.... నాలుక తెగితే నెత్తురు చాలా త్వరగా కారి నీరసం ముంచుకు వచ్చే స్తుంది. కమాన్... నీకు కూడా అటువంటి గతే పట్టిస్తాను' అంటూ రెండో జంతువు దగ్గిరికి జరిగాడు షాడో.

జరిగానని అతను అనుకున్నాడు. అంగుళంలో పదో వంతు కూడా కదల లేక పోయాడు... కాని ఆ సంగతి అర్థం కాని, ఆ జంతువు విపరీతంగా భయపడింది కాబోలు – వెనుతిరిగి మొదటి జంతువు వెనకే పరుగు తీసింది.

అదే గనుక తనని ఎదిరించటానికి డిసైడ్ అయి వుంటే – తాను ఏం చేయగలిగి వుండేవాడో షాడోకి అవ గతం కాలేదు. రెండో జంతువును గట్టిగా దెబ్బకొట్టాలని అనుకుంటున్న సమయంలోనే దిగజారిపోయింది అతని వంట్లోని ఓపిక.

అది చూస్తుండగా ఇసుకలో పడిపోలేదు. అది దూరంగా పారిపోతున్న సమయంలో బోర్లా పడ్డాడు. పడుతున్న సమయంలోనే స్పృహ తప్పిపోయింది.

***

'మరేం ఫరవాలేదు.. ఇసుక గుట్టల్లో అదేపనిగా పరుగులు తీయటం వల్ల ఎండదెబ్బ చాలా గట్టిగా తగి లింది... ఓపిక లేకపోయినా బాకును పట్టుకుని యుద్ధా నికి సిద్ధం అవటం వల్ల ఓపిక హరించుకు పోయి తెలివి తప్పింది..' మొఖం మీది తడి ఆరకుండా నీళ్ళు జల్లుతూ వుండండి.. వీలైతే పెదవుల మీద కూడా రెండు మూడు బొట్లు చిలకరించండి.

ఎక్కడో రెండు మూడు కిలోమీటర్ల దూరంలో నుంచి వినవస్తున్నట్టు మాటలు వినిపిస్తూ వుండగా కళ్ళు తెరిచాడు షాడో.

వెంటనే తెలిసివచ్చింది అతనికి తను ఒక పెద్ద గుడా రంలో వున్నట్టు. ఒంటె చర్మంతో తయారుచేసిన కరాలీ మీద పడుకుని వున్నాడు తను... చుట్టూ నలుగురు ఎడారి వాసులు మోకాళ్ళ మీద కూర్చుని వున్నారు.

'కళ్ళుతెరిచాడు... పరదేసి కళ్ళు తెరిచాడు..' అతనికి మెలకువ రావటాన్ని చూసి ఆనందంగా అరిచాడు ఒక వ్యక్తి.

వెంటనే లోపలికి వచ్చాడు ఒక ఆజానుబాహుడు. 'ప్రాణాలకు ప్రమాదం అని కూడా చూడకుండా నా కూతురుని కాపాడే ప్రయత్నం చేశావు నువ్వు. నాకు అది చాలా నచ్చింది. కృతజ్ఞతలు' లోపలికి వస్తూనే ఉరుము లాంటి కంఠంతో అన్నాడు అతను.

అతను ఎవరో షాడోకి అవగతం కాలేదు. అతని కూతురు ఎవరో, తాను అన్నిటికీ తెగించి కాపాడే ప్రయత్నం చేయటం ఏమిటో అంతకన్నా అర్థం కాలేదు.

'నేను ఎవరినీ కాపాడలేదు. నన్ను నేను కాపాడుకో బోయాను. అంతే' అతి ప్రయత్నం మీద పెదవులు కది లిస్తూ చెప్పాడు.

అతనితో విభేదిస్తున్నట్టు తల అడ్డంగా తిప్పాడు ఆజానుబాహుడు. 'ఈ ఫజియా ఎడారిలో ఒకప్పుడు సింహాలు తిరిగేవి. ఎవరు కనిపిస్తే వారిని అమాంతం ఆరగించి అవతలికి పోయేవి. వాటి స్థానంలో ఇప్పుడు ఆ గురకలు వచ్చాయి. బలం తక్కువే అయినా వాటికి ఆకలి మాత్రం చాలా ఎక్కువ... మనిషి వాసన తగిలితే చాలు వెంటపడి చంపుతాయి..' అన్నాడు.

తనను ఎదిరించిన జంతువుల్ని వాళ్ళు గురకలు అంటారని తెలిసింది షాడోకి. 'ఇసుకలో బోర్లాపడి వుండాల్సిన వాడిని ఇక్కడికి ఎలా వచ్చానో?' అని అడి గాడు.

'అదే చెపుతున్నా స్నేహితుడా... అని నా కూతురి వెనక పడినప్పుడు నువ్వు వాటిని తరిమికొట్టావు... పడి పోయిన నిన్ను నా కూతురు తన గుర్రం మీద వేసుకుని తీసుకు వచ్చింది. నువ్వు కళ్ళు తెరిచావు. తీసుకు వచ్చినందుకు ఫలితం దక్కింది.'' సంతోషంగా చెప్పాడు ఆజానుబాహుడు.

తాను చూసిన రౌతు అతని కూతురని తెలిసింది షాడోకి. తనకు తెలియకుండానే తల తిప్పిచుట్టూ చూశాడు.

(ఇంకా ఉంది)

## తమన్నాలో ఏం వుంది?



తమన్నా...తమన్నా...టాలీవుడ్‌లో చాలా మంది దర్శకుల నోళ్ళల్లో నానుతున్న పదం ఇది. తమన్నా ప్రేక్షకులకే కాదు దర్శకులకు కూడా ఫేవరేట్ హీరోయిన్ అయిపోయింది. దీనికి కారణం ఆమె అందచందాలే అన్న విషయం ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. నటన విషయాన్ని పక్కన పెడితే అందాల ఆరబోతకు ఏమాత్రం వెనకడుగు వేయకపోవడం.....కరెక్ట్ టైముకు షూటింగ్‌కు రావడం.... ఇవన్నీ తమన్నాకు ప్లస్ పాయింట్లు అయ్యాయంటున్నారు. దాదాపు ఇవే విషయాలను హీరో ప్రభాస్ కూడా ఓ సంద ర్భంలో చెప్పాడు కూడా! 'దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే' చందంగా తమన్నా కూడా వచ్చిన ఆఫర్‌నల్లా అంగీకరిస్తూ ఎడా పెడా సినిమాలు చేసేస్తోంది.

# మధుబాబు

17

# హంటర్ షాడో



**గు**డారం ఎంట్రన్స్‌లో నిలబడి కనిపించింది అతనికి ఒక చందనపు బొమ్మ. ఎండలో తిరిగితిరిగి ఎర్రచందనం పూసినట్టుగానే వున్నది ఆమె వంటి రంగు. నేరేడు పళ్ళ మాదిరి నిగనిగ మెరిసిపోతున్నాయి కనులు. గట్టిగా వంచి నారి బిగించిన విల్లు మాదిరి మహా సొగసుగా వున్నాయి కనుబొమలు.

ఎడారి జనాల్లోనే కాదు – ఏ జాతిలోనైనా పరిచయం లేని పడుచు వంక తేరిపార చూడటం చాలా తప్పుగా పరిగణించబడుతుంది కాబట్టి, చటుక్కున చూపుల్ని తిప్పుకున్నాడు షాడో. 'నా ప్రాణదాతకి వేలకు వేల సలాంలు... నేను నీకు పూర్తిగా రుణపడిపోయాను' కొంచెం కొంచెంగా బలం పుంజుకుంటున్న కంఠంతో మృదువుగా అన్నాడు షాడో.

వంటి రంగు వేరేగా వున్న పల్వరుస మాత్రం మహా తెల్లగా వున్నది. ఆ రంగు కొట్టొచ్చేటట్లు నోటిని విశాలంగా తెరిచి పకపకా నవ్వింది పడుచు.

'నువ్వు గనుక ఆ గురకల్ని పక్కదారి పట్టించకుండా వుంటే ఈపాటికి నేను రాబందులకు ఆహారం అయిపోయి వుండేదాన్ని... కాబట్టి నువ్వు నాకు రుణపడటం నిజం కాదు. ఆ మాటని మర్చిపో' అంటూ అక్కడి నించి కదిలి అవతలికి వెళ్ళిపోయింది.

'నువ్వు విశ్రాంతి తీసుకో స్నేహితుడా – ఎడారిలో మాడటం అంటే మాటలు కాదు.. నీరసం నిలువెల్లా ఆవరించుకుంటుంది..' అంటూ తాను కూడా గుడారం బయటికి వెళ్ళిపోయాడు ఆజానుబాహుడు.

## జరిగిన కథ

థగ్గుల కాలం నాటి హత్యలు తిరిగి విజృంభించడానికి కారణం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి వెళ్ళాడు షాడో. వింజారాకోటలో థగ్గుల స్థావరాన్ని కనిపెట్టి, కొంత సమాచారం రాబట్టి వారి నుండి తప్పించుకుంటాడు.

'థగ్గులు జీవ బలులు చేసి, ఈ ప్రపంచాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు క్షుద్రపూజలు చేస్తూ సైనిక బలాన్ని సమకూర్చుకుంటూ ఉంటారు.

అపార ధనరాశులు ఇచ్చే విలువైన వజ్రాన్ని సంపాదించేందుకు శాకోబా ప్రయత్నాలు ప్రారంభించాడు. బిందూ,గంగారాం,మహమ్మద్‌లు శాకోబానుంచి తప్పించుకుని ఫజియా ఎడారిదార్లో పారిపోతూ ఎడారి ఆగంతకులకు పట్టుబడతారు. ఈలోపు ఎడారి తుపానులో దారితప్పిన యాసుకీ కూడా వారికే పట్టుబడుతుంది. బిందూ,యాసుకీల కోసం వెతుకుతున్న షాడో గురకల (ఎడారి జంతువులు) బారి నుండి గుర్తుతెలియని ఓ యువతిని కాపాడతాడు.

చిన్నపాత్రలో తన ముందు ఉంచిన తేనెవంటి తీపి పదార్థాన్ని రుచి చూస్తూ 'ఇప్పుడు వచ్చి వెళ్ళింది ఎవరు?' అని అడిగాడు షాడో తనకు సేవలు చేస్తున్న వారిని.

'అబుల్ ఖదీర్... ఈ తండాకి నాయకుడు. ఖాదిర్ తండా ఇది..' చెప్పాడు చుట్టూ కూర్చుని వున్న వారిలో ఒకతను.

'ఖదీర్‌కి దేవుడు నిండు నూరేళ్ళ ఆయుస్సు ఇవ్వాలి. వేటకి వెళ్ళినప్పుడల్లా నాలుగు ఒంటెలు మోయగలిగిన వేట లభించాలి... చిన్నపిల్లల ఏడ్పులతో అతని గుడారం ఎప్పుడూ సందడి సందడిగా వుండాలి...' తనకు తెలిసిన పద్ధతిలో నాయకుడికి అంతా మంచే జరగాలని కోరుకున్నాడు షాడో.

అతను ఆ పొగడ్తలు మొదలుపెట్టక ముందు ఉల్లాసంగా ఉత్సాహంగా వున్నాయి సేవలు చేస్తున్న వారి వదనాలు. మాటలు ముగిసిన వెంటనే తీవ్రమైన బాధ తను గుండెల్ని తొలిచి వేస్తున్నట్టు చిన్నగా అయిపోయాయి.

'అదేంటి? నేనేమైనా తప్పుగా మాట్లాడానా?' వెంటనే అడిగాడు షాడో.

'తప్పు నీది కాదు పరదేశీ... దేవుడిది.. నువ్వు చెప్పినట్టు ఖదీర్ నిజంగానే అదృష్టవంతుడు.. రెండు వారాల క్రితం వరకూ. ఇప్పుడు మాత్రం కాదు!' నెమ్మదిగా అన్నాడు ఒక వ్యక్తి.

'ఎందుకని? ఏం జరిగింది?' ఆశ్చర్యంగా అడిగాడు షాడో.

'రెండు వారాల క్రితం వేటకి వెళ్ళినప్పుడు దియోబీ రాక్షసులు కొందరితో పెద్ద పోరాటం జరిగింది. ఖదీర్ కొడుకు బాగా గాయపడి వాళ్ళకి దొరికిపోయాడు. ఖదీర్ తర్వాత మా తండాకి నాయకుడు కావల్సిన వాడు. ఇప్పుడు వారసుడు లేకుండా పోయాడు' విచారంగా చెప్పాడు రెండో వ్యక్తి.

ఎడారి తండాల్లో నాయకత్వం అనేది వారసత్వంగా వస్తూ వుండటం షాడోకి తెలుసు... ఖదీర్ కొడుకు దియోబీ తండాకి పట్టుబడటం అంటే బానిసగా మారి ఎటెటో వెళ్ళిపోవటమే... తిరిగి అతన్ని వాళ్ళు చూడటం ఇంపాజిబుల్...

'ఖదీర్‌కి ఒక్కడేనా కొడుకు?' అడిగాడు వారిని.

'ఒక్కడే... నువ్వు కాపాడిన పిల్లకి ముందుగా పుట్టినవాడు. ఎప్పుడు చూసినా ఆడుతూ పాడుతూ ఆనందంగా కనిపించే ఖదీర్ ఇప్పుడు తీరని విచారంతో పూర్తిగా ముసలి వాడయిపోయాడు..' చెప్పాడు మూడో మనిషి.

దియోబీ గురించి, నరరూప రాక్షసుల వంటి ఆ జాతి వారిని గురించి, వారి ఆచారాలు అలవాట్లు వ్యాపారాలు అన్నిటి గురించి తనకు తెలిసిన విషయాలను గుర్తు చేసుకోవటం మొదలు పెట్టిన షాడోకి నోరు చేదుగా అనిపించటం మొదలు పెట్టింది.



'కత్తి పట్టటం తెలిసిన వాళ్ళందర్నీ వెంట బెట్టుకు పోయి ఆ దుర్మార్గుల అంతు చూడకపోయారా? వెంటాడి వేటాడలేదా?' రెండు నిముషాలు తరువాత అడిగాడు నెమ్మదిగా.

అడుగుతూ వుండగానే, తను అర్థరహితంగా మాట్లాడుతున్నట్టు తెలిసి పోయింది అతనికి.

నిలుచున్నచోట కూర్చోరు దియోబీ తండావాళ్ళు. కూర్చున్నచోట నిద్ర పోరు. ఆగమ్మ కాకులమాదిరి అదే పనిగా ఎడారిలో చక్కర్లు కొడుతూ వుంటారు.. వాళ్ళని వెతకటం వెంటాడడం అంటే గడ్డివామిలో పడిన సూదిని వెతికి పట్టుకోవడం వంటిదే.

'ఖదీర్ చేయని ప్రయత్నం అంటూ ఏమీలేదు.. వారం రోజుల పాటు పిచ్చిపట్టినట్టు ఎడారిలో తిరిగాడు. ఆ దుష్మన్‌గాళ్ళు మాత్రం కనిపించ లేదు' చెప్పాడు సేవలు చేయటానికి నియమించబడిన వాళ్ళలో నాలుగో మనిషి.

నోరు మరింత చేదెక్కిన అనుభూతి కలిగింది షాడోకి... ఆ తరువాత ఒంటె చర్మంతో చేయబడిన ఆ కంబళీ మీద కుదురుగా పడుకోలేక పోయాడతను.

'వద్దు... వద్దు... పరదేశీ... ఓపిక వచ్చినట్టే అనిపిస్తుంది. నిజానికి నీరసం ఇంకా పోంచి వుంటుంది. రెండు అడుగులు వేయగానే కళ్ళు గిర్రున తిరిగి ధామ్మని పడి పోతావు' అతని ఆలోచనల్ని కనిపెట్టి వెంటనే హెచ్చరించారు ఆ వ్యక్తులు.

వినిపించుకోలేదు షాడో... నెమ్మదిగా లేచాడు కంబళీ మీది నించి, చేతుల్ని విదిలించి చూసుకున్నాడు. కళ్ళను కదిలించి గుడారం ముందు భాగం లోకి చేరుకున్నాడు.

'దూరంగా నిలబడి నువ్వు గురకలతో ఎలా పోట్లాడావో చూసిందిట రష్మి... మహాగొప్పగా చెప్పింది మా అందరికీ' పడిపోతుంటే పట్టు కోవటానికి వెనుక రెడీగా నిలబడుతూ అన్నాడు. అతనికి సేవలు చేస్తున్న వారితో మొదటి మనిషి.

'ఏదో నా మీద అభిమానంతో అలా చెప్పి వుంటుంది. నిజం ఏమిటంటే ప్రాణాలు కాపాడుకోవటానికి నేను చాలా తంటాలు పడాల్సి వచ్చింది' గుడారం వెలువల ఫ్రష్ ఎయిర్‌ని గుండెల నిండా పీల్చుకుంటూ అన్నాడు షాడో.

చిన్న నీటి గుంట చుట్టూ రెండు వందల గజాల వెడంగా వృత్తాకారంలో నిలబెట్టి వున్నాయి ఆ తండా వారి గుడారాలు.

నీటి గుంటకి దగ్గరిగా వున్న చిన్న చిన్న బండరాళ్ళ దగ్గిర బొంగరాల మాదిరి గిర్రు గిర్రున తిరుగుతూ ఆడుకుంటున్నారు అనేకమంది చిన్న పిల్లలు. టెన్నిస్ బంతుల మాదిరి చర్మంతో తయారు చేయబడిన గుండ్రటి ఆట వస్తువుల్ని అటూ ఇటూ విసిరేసి వాటి వెనుక పరుగులు తీస్తున్నారు.

'అదుగో... ఆ ఎర్ర తలపాగా బుడ్డోడున్నాడు చూడు' అందరిలోకి చాలా యాక్టివ్‌గా కనిపిస్తున్న ఒక ఆరేళ్ళ పిల్లాడిని చూపిస్తూ షాడోకి చెప్పాడు వెనకాల నిలబడిన వారిలో ఒక వ్యక్తి.

'అవును.. చాలా ఉషారుగా వున్నాడు' అన్నాడు షాడో.

'ఖదీర్ తమ్ముడి కొడుకు... ఇప్పటి పరిస్థితి



ప్రకారం తండాకి కాబోయే నాయకుడు అతనే...'

ఎర్ర తలపాగా చుట్టుకున్న బుడతడు విసిరిన చర్మపు బంతి గింగిరాలు తిరుగుతూ వచ్చి షాడోకి దగ్గర్లో పడింది.

'నీకు తగిలిందా పరదేశీ? తగిలితే క్షమాపణలు... కావాలని విసరలేదు' బంతి వెనుకే పరిగెత్తుకు వచ్చి, చిన్నగా అన్నాడు ఆ బాలుడు.

చిన్నగా నవ్వుతూ అతని తల నిమరటానికి చేతిని ముందుకు జాచాడు షాడో ... చూస్తూ వుండగానే ఝల్లుమన్నది అతని శరీరం. తనకు తెలియ కుండానే పాంటు వెనుక నుంచి డాగర్‌ని చర్రున బయటికి లాగాడు.

కిందపడిన బంతిని తీసుకుని పైకి వేస్తున్నాడు బాలుడు. కంటికి కనిపించి నంత వేగంతో డాగర్‌ని గాలిలో అడ్డంగా దూశాడు షాడో.

'ఆగు... ఆగరా బద్మాష్... ఆగు... ఏంటిరా నువ్వు చేస్తోంది?' గుండెలు జలదరించేటట్టు అరిచారు వెనుక వున్న వ్యక్తులు. పిడికిళ్ళు బిగించి దభీ దభీమని అతని వెన్ను మీద కొట్టారు.

తట్టుకోవటం షాడోకి చేతకాలేదు. తూలి ముందుకు పడిపోయాడు. 'రండి... అందరూ రండి.. వచ్చి ఈ దుర్మార్గుడు చేయబోయిన పనేమిటో చూడండి' కిందపడిన షాడో తిరిగి పైకి లేవకుండా పాదాలతో కిందికి అదుముతూ అరిచారు వాళ్ళు.

జరిగింది ఏమిటో బాలుడికి తెలియలేదు. పెద్ద పెద్ద కళ్ళతో అమా యకంగా చూస్తూ అలాగే నిలుచుం డిపోయాడు.

ఒకటి నుంచి పది అంకెలు లెక్కబెట్టే లోపల తండా మెంబర్స్ అందరూ వచ్చేశారు ఆ గుడారం దగ్గి రికి.

'మనకి మిగిలిన ఏకైక వారసుడని ఈ బుడతడిని చూపించగానే బాకుతో మెడ తెగిపోయేటట్టు కొట్ట బోయాడు. వాడు కావాలనే కుట్ర చేయటానికి మన తండాలోకి వచ్చాడు...' షాడోని మరింత బలంగా కిందికి అదుముతూ బిగ్గరిగా అరిచి చెప్పారు అతన్ని కిందికి నెట్టిన వాళ్ళు.

అందరి కంటె కొంచెం వెనుకగా వచ్చిన నాయకుడి కళ్ళు ఎరుపెక్కాయి. విపరీతమైన కోపంతో నడుముకు వేలాడుతున్న పొడవాటి తల్వార్‌ని చర్రున బయటికి లాగి బలంగా షాడో మెడ మీద కొట్టబోయాడు.

'ఆగండి రోయ్... ఆగండి... ఆగిపొండి' ఉన్న ట్లుండి కీచు కంఠంతో బిగ్గరిగా అరిచింది. అందరితో పాటు అక్కడికి వచ్చిన ఒక ముదుసలి.

'ఎందుకు ఆగాలి? నీకు ఏమీ తెలియదు... నోరు మూసుకుని నీ గుడారం లోకి వెళ్ళిపో...' పళ్ళు పటపట మని కొరుకుతూ ఆమెను హెచ్చరించాడు నాయకుడు.

ఎంత కోపంగా మాట్లాడినా, అతను కత్తిని తన మెడ మీదికి దించకుండా ఆగటం షాడో దృష్టికి వచ్చింది.

'నాకు ఏమీ తెలియదని అనే వాళ్ళకే ఏమి తెలి యదు... అసలు జరిగింది ఏమిటో తెలుసుకోకుండా కత్తులు దూయటం తప్పు' నడుము మీద చేతులు వేసు కుంటూ అన్నది ముదుసలి.

'నువ్వు నాకు తల్లివి కాబట్టి ఇంకా నేను శాంతంగా మాట్లాడుతున్నాను. ఇదే వేరే ఎవరయినా అయితే ఈపాటికి వాళ్ళ తలలు కూడా కిందపడి పోయి వుండేవి' పళ్ళు బిగపడుతూ అన్నాడు నాయకుడు.

అవునన్నట్టు తలలు ఊపుతున్న తండా జనం వంక తిరస్కారంగా ఒక చూపు చూసి ఖాండ్రించి ఇసు కలోకి ఉమ్మేసిందా ముదుసలి.

'కళ్ళున్న గుడ్డివాళ్ళు మీరందరూ... గొప్పలు చెప్పు కోవటం తప్ప మీకు ఏమీ తెలియదు... వట్టి పనికి మాలినవాళ్ళు.' పెద్దగా తిట్టింది.

ఒక్క క్షణం పాటు తత్తర పడినట్టు అంతలోనే సర్దు కున్నాడు నాయకుడు. సరే తల్లీ... మేము కళ్ళున్న గుడ్డి వాళ్ళమే... సూదిలో దారం ఎక్కించాలంటే ఎవరినో ఒకరిని దేబిరించాల్సిన నువ్వు చాలా గొప్ప చూపున్న దానివి. ఇంతకీ మేము చూడందీ, నువ్వు చూసిందీ ఏమిటో చెప్పు' వెటకారంగా అడిగాడు.

'నా గుడారం దగ్గిర నిలబడి ఇటుకేసే చూస్తుంటే నాకు కనిపించింది. ఒకసారి కిందికి చూస్తే మీకు కూడా కనిపిస్తుంది.... బాగా చూడండి' చూపుడు వేలితో కిందికి చూపిస్తూ చెప్పింది ముదుసలి.

కిందికి చూశారు అందరూ. నాయకుడు కూడా చూశాడు.

బోర్లాపడిన షాడో కుడిచేతిలో అలాగే వున్నది డాగర్. దానికి చాలా దగ్గరగా రెండు ముక్కలై, ప్రాణం ఇంకా పూర్తిగా పోలేదు కాబోలు తోకను అటూఇటూ కదుపుతోంది సరిగ్గా జానెడు పొడవు మాత్రమే వున్న పాము పిల్ల.

ఎడారిలో మాత్రమే కనిపించే పాడల జాతికి చెందిన పాము అది. చిన్న దైనా, పెద్దదైనా కాటుపడితే మాత్రం పరలోకానికి ప్రయాణం కట్ట వలసిందే.. మందులు లేవు... మాకులు లేవు.. మంత్రాలు పని చేయవు.

ఎండ వేడిమిని తప్పించుకోవటానికి నీటి మడుగు దగ్గర బండల దగ్గరికి వచ్చి వుంటుంది. ఆటల తమ కంలో అవి తన తలపాగాలోకి ఎక్కిన విషయాన్ని గమ నించలేదు ఖదీర్ తమ్ముడి కొడుకు.

అంతవరకూ తనకు ఎటువంటి వత్తిడి తగలక పోవడం వల్ల హేపీగా తలపాగా మడతల మీద పడు కుని వున్నది అది. వత్తిడి తగిలీ తగలగానే ఆ బాలుడి తలమీద కాటు వేసేది. చిటికెలో అతని ప్రాణాలు తీసి వుండేది.

'తప్పుకోండి – అందరూ దూరంగా తప్పుకోండి' గుండెలు జలదరించేటట్లు అరిచాడు నాయకుడు.

సగానికి సగం తెగిపోయి ఆ పాము ప్రాణాలను కోల్పోయిందని తెలుస్తూనే వున్నా, విపరీతంగా భయ పడి, పది అడుగుల దూరం వెనక్కి పరిగెత్తారు అక్కడికి వచ్చిన మెంబర్స్ అందరు.

తన తల్వార్‌ని గిర్రుగిర్రున తిప్పి అంతకుముందే రెండు ముక్కలైన ఆ పామును ఇంకో నాలుగు ముక్కలు చేశాడు ఖదీర్.

'జరిగింది ఏమిటో తెలియక నిన్ను అనుమానించి, అవమానించాము. మమ్మల్ని మన్నించు స్నేహి తుడా... ఇది నువ్వు మాకు చేసిన రెండో ఉపకారం' షాడో చేయి పట్టుకుని పైకి లేపుతూ సాదరంగా అన్నాడు.

కనుచివరల నుంచి తన వెనక వున్న వ్యక్తుల వంక చూశాడు షాడో. సేవలు చేయటానికి నియమించబడిన తాము, అతన్ని కిందికి నెట్టటమే కాకుండా, నడుము మీద పాదాలు వేసి అదిమినందుకు అపరిమితంగా సిగ్గు పడిపోతున్నారు వాళ్ళు.

'ఇప్పటికిప్పుడు కత్తితో మా తలలు నరికినా నిన్ను ఎవరూ తప్పు పట్ట లేరు.. మన్నించమని అడగటానికి కూడా మాకు అర్హతలేదు' తల వంచి సలాం చేస్తూ అస్పష్టంగా అన్నారు వాళ్ళు.

చిన్నగా నవ్వి వాళ్ళ భుజాలు తట్టాడు షాడో. 'సేవలు చేసి నా ప్రాణాలు కాపాడిన వాళ్ళు మీరు.. నన్ను ఏదైనా అనటానికి, ఏమైనా చేయటానికి నీకు పూర్తి అర్హత వుంది.'' అంటూ నాయకుడి కేసి చూశాడు.

'నువ్వు చాలా త్వరగా తేరుకున్నావు..' ఈ రాత్రికి నీ కోసం పెద్ద విందు ఏర్పాటు చేస్తాము... ఇప్పుడే ఎడా రిలోకి పోయి వేటాడి వస్తాము' అంటూ తన వారికి సైగ చేశాడు నాయకుడు.

వేట అనే మాట చెవుల పడేసరికి పిచ్చి పట్టినట్టు పెద్దపెద్ద కేకలు పెడుతూ తమ తమ నివాసాల దగ్గరికి పరిగెత్తారు జనం.

'నేను కూడా మీతో రావటానికి వీలుంటుందా?' అడిగాడు షాడో.

'నువ్వు గుర్రం ఎక్కగలవా? మేము ఉపయోగించే వాహనాలు మహా పొగరుబోతువి.. నా మాట వినవు' అన్నాడు నాయకుడు.

**'ఏడ్వండి.. ఒకరినొకళ్ళు కౌగలించుకుని బాగా ఏడ్వండి..' అంటూ తన అనుచరులకు సైగ చేశాడు' ఈ ఒక్క పూటకీ అందరికీ రెండు రొట్టెలూ కాసిని నీళ్ళూ ఇవ్వండి... మంచిచెడులు మాట్లాడుకునేందుకు ఒక్క చోటు లోనే కూర్చోబెట్టండి'' అంటూ తను కూర్చున్న చోటినుంచి లేచి దూరంగా వెళ్ళిపోయాడు.**




### దేవుడు



దేవుణ్ణి బైక్ ఇమ్మంటే ఇవ్వలేదు. అందుకని, బైక్‌ని దొంగతనం చెయ్యాలి. దేవుడు క్షమిస్తాడు కదా, క్షమించమని దేవుణ్ణడగాలి.

### ఎదుగుదల



నిజం చెప్పాలంటే మనిషి ఎదగడం అనేది ఎప్పుడూ ఉండదు. కాకపోతే సమాజానికి అనుగుణంగా నటించడం నేర్చుకుంటాడు. దాన్నే ఎదగడం అంటారంతా.

'మాట విన్నా వినకపోయినా పరదేశీ మాత్రం తండాలోనే వుండి పోవాలి. ఓపిక వచ్చిందని అతను అనుకుంటున్నాడు. నిజానికి అతనికి ఇంకా పూర్తి బలం రాలేదు' ఆఖరి క్షణంలో వచ్చి అతన్ని కాపాడిన నాయకుడి తల్లి గట్టిగా తన అభిప్రాయాన్ని వెల్లడించింది.

ఆమె మాటల్లో అసత్యం ఏమీ లేదని ఆ తర్వాత రెండే రెండు నిముషాల్లో షాదోకి తెలిసిపోయింది.

తనకు కేటాయించిన ఒంటె చర్మపు కంబళీ దగ్గరికి పోతూ వుండగానే గిర్రున తిరిగాయి కళ్ళు. వెనుకే వచ్చిన నలుగురూ గట్టిగా పట్టుకోవటం వల్ల మొదలు నరికిన చెట్టులా ముందుకు పడిపోలేదు. పట్టుకోకపోయినట్లయింతే ఖచ్చితంగా బోర్లా పడిపోయి వుండేవాడు.

***

'నేను ఎక్కడ వున్నాను?' దియోబీ తండా దగ్గరికి వచ్చి క్రింద పడి పోయిన తర్వాత ఒక రాత్రంతా తెలివి లేని స్థితిలో గడిపి, తెల్లవారిన అరగంటకు కళ్ళు విప్పుతూ అడిగింది యాసుకీ.

'చెప్పు... మేము ఎవరిమో, మిమ్మల్ని తీసుకుపోయి ఏం చేస్తామో వివరంగా తెలియచెప్పు' వెంటనే దూరంగా కూర్చుని వున్న బిందు వైపు తిరుగుతూ ఆర్డర్ ఇచ్చాడు దియోబీ నాయకుడు.

వెనక్కి విరిచి కట్టబడిన తన చేతుల్ని అతనికి చూపించింది బిందు. 'ఊడ తీయండి.. ఒక కన్ను మాత్రం వేసి వుంచండి' తన అనుచరులకు చెప్పాడు నాయకుడు.

బిందు చేతులకు కట్టిన తాళ్ళను ఊడదీసి, ఒక చిన్న నీటి సంచీని ఆమెకు ఇచ్చి యాసుకీ దగ్గరిగా నడిపించారు వాళ్ళు.

'మీరు మీరు ఎవరు?' నీరసం నిండిన కంఠంతో బిందును అడిగింది యాసుకీ.

చెడు సమాచారాన్ని సాగతీసి సాగతీసి నెమ్మదిగా చెప్పటం బిందుకు ఇష్టం లేదు... అందుచేత నిర్మొహమాటంగా అన్ని విషయాలను బయట పెట్టేసింది.

'మనం ఈ రాక్షసుల చేతుల్లో బందీలం... ఓపిక రాగానే వాళ్ళు నిన్ను, నన్ను మనతో పాటుగా వున్న ఇద్దర్నీ తీసుకుపోయి బానిసలుగా అమ్మేస్తారు.. నువ్వు గుండె రాయి చేసుకోవటం చాలా మంచిది' అన్నది.

ఆమె అందించిన నీటి సంచిలోని నీటితో దాహం తీర్చుకుంటూ చుట్టూ చూసింది యాసుకీ.

ఏడ్పి రాగాలు తీస్తుందనీ, గుండెలు బాదుకుంటుందనీ, అనుకుంటున్న బిందు గండం గడిచినట్లు తేలికగా నిట్టూర్చింది.

'వీళ్ళు దియోబీ తండా వాళ్ళే కదూ?' అడిగింది యాసుకీ.

ఈసారి ఆశ్చర్యపడటం బిందు వంతు అయింది. 'నీకు వాళ్ళని గురించి తెలుసా?' ఆశ్చర్యంగా అడిగింది.

'వాళ్ళని గురించి, వాళ్ళ పూర్వీకులు గురించి అన్నీ తెలుసు... నీతో పాటు ఇంకెవరో వున్నారన్నావు.. ఎవరు వాళ్ళు?' అడిగింది యాసుకీ.

నడుము ఎత్తున్న ఇసుకగుట్ట చాటున కూర్చోబెట్టారు గంగారాంనీ, మమహ్మద్‌నీ.

'ఒకసారి వాళ్ళని కూడా ఈ పిల్లకి చూపిస్తే ఒక పని అయిపోతుంది. పరిస్థితి పూర్తిగా అర్థం అవుతుంది' పది అడుగుల దూరంలో కూర్చుని వున్న దియోబీ నాయకుడికి వినబడేటట్టు చెప్పింది బిందు.

'తీసుకురండిరా వాళ్ళని. తీసుకువచ్చి ఇక్కడ కూర్చో బెట్టండి' ఖంగు మంటున్న కంఠంతో ఆర్డర్ ఇచ్చాడు నాయకుడు.

పశువుల్ని అదిలించినట్టు వికృత పదాలతో హెచ్చరిస్తూ, ఇసుక గుట్ట చాటున వున్న ఇద్దర్నీ తీసుకువచ్చి యాసుకీ ముందు కూర్చోబెట్టారు అతని అనుచరులు.

పట్టుబడిన తర్వాత అంతవరకూ తినటానికి ఒక రొట్టె కాదుగదా, తాగటానికి గుక్కెడు నీళ్ళు కూడా ఇవ్వలేదు గంగారాంకి, మహమ్మద్‌కి. ఎండిపోయిన పెదవులతో, నీరసం నిండిన కళ్ళతో యాసుకీ వంక చూశారు వాళ్ళిద్దరు.

కన్నీళ్ళ పర్యంతం అయిపోతుందని భావించింది బిందు. బావురుమని ఏడ్చినా ఏడ్వవచ్చని కూడా అనుకున్నది.

ఏడ్వటం కాదు గదా – కనీసం కళ్ళు కూడా చిట్లించలేదు యాసుకీ.... 'ఎలాంటి వాడికి ఎలాంటి గతి పట్టింది? ఎవరినీ లెక్కచేయని మకురు మహామనిషి ఆఖరికి ఈ ఎడారి ఎలుకల చేతిలో బందీ అవటం నిజంగా హాస్యాస్పదం..' చిన్నగా నవ్వుతూ అన్నది.

బిందుకి మతిపోయినంత పని అయింది. నోరు వెళ్ళబెట్టాడు గంగారాం.. కాళ్ళూ చేతులు కదలకుండా కట్టి వుండటం వల్ల ఆగిపోయాడు గాని, తొడ చరిచి, గుండెలు జలదరించేటట్లు పెద్ద పొలికేక పెట్టేందుకు సిద్ధం అయ్యాడు మహమ్మద్.

'ఎవరు భాయీ? ఈమె ఎవరో నీకు తెలుసా?' అయోమయంగా అడిగాడు గంగారాం.

'తెలియదు భాయీ... తెలిసినా తెలియక పోయినా మాటల్లో దమ్ము కనిపిస్తోంది... అందుకు మనం మెచ్చుకోవాలి కదా' అన్నాడు మహమ్మద్.

మాటలయితే బింకంగానే బయటికి వచ్చాయి. గంగారాంకి ఎటువంటి అనుమానము రాలేదు... దూరంగా వున్న దియోబీ నాయకుడికి కూడా డౌట్ ఏర్పడలేదు.

'ఏడ్వండి.. ఒకరినొకళ్ళు కౌగించుకుని బాగా ఏడ్వండి..' అంటూ తన అనుచరులకు సైగ చేశాడు' ఈ ఒక్క పూటకీ అందరికీ రెండు రొట్టెలూ కాసిని నీళ్ళూ ఇవ్వండి... మంచిచెడులు మాట్లాడుకునేందుకు ఒక్క చోటు లోనే కూర్చోబెట్టండి'' అంటూ తను కూర్చున్న చోటినుంచి లేచి దూరంగా వెళ్ళిపోయాడు.

నీళ్ళు రొట్టెలు తెచ్చి బిందు ముందు పడేసి, తాము కూడా దూరంగా వెళ్ళి పోయారు అతని అనుచరులు.

అప్పుడు అతి వేగంగా బయటికి వచ్చేశాయి యాసుకీ కళ్ళ వెంట నీళ్ళు. 'అయ్యబాబోయ్.. ఏంటిది? ఇప్పటివరకూ బాగానే వున్నావు. ఇంతలోనే ఏమయింది?' ఆందోళనగా అడగబోయిన గంగారాం భుజాన్ని తన భుజంతో ఢీ కొట్టాడు మహమ్మద్ - నెమ్మదిగా.

'నా మేనకోడలు భాయీ. పేరు యాసుకీ... లండన్‌లో డాక్టరు చదువు చదువుతోంది..' పరిచయం చేశాడు.

'లండన్‌లోనా? డాక్టరు చదువు చదువుతోందా? మరి ఇక్కడికి ఎలా వచ్చింది? ఈ ఎడారిలో ఏం చేస్తోంది?' అయోమయంగా చూస్తూ అడిగింది బిందు.

'ఆ విషయాలు నన్ను అడిగినందువల్ల ఉపయోగం లేదు. తననే అడగండి' తన కనుల్లో కూడా ప్రత్యక్షం కాబోయిన నీటి తెరను తల విదిలించి దూరం చేసుకుంటూ అన్నాడు మహమ్మద్.

ఎంతో ప్రయత్నం మీద తన దుఃఖాన్ని అదుపు చేసుకుని చిన్నగా నవ్వింది యాసుకీ... మహమ్మద్ మాయం అయిపోయాడన్న వార్త తెలిసి తను ఆ దేశంలోకి ఎలా వచ్చిందో చెప్పింది. ఎందుకు ఎవరికోసం బోర్డర్స్‌ని దాటాలని అనుకున్నదో చెప్పింది.

'బోర్డర్స్‌ని దాటి అవతలికి పోవటం నాకు సాధ్యం కాదని తెలిసి పోయింది. పాములు పట్టుకోవడంలో నేర్పరి అయిన రాజూమియా సహాయం అడిగాను.

## అసిన్ ప్రేమిస్తోందట!



ఎవరినో కాదు....నటనని ప్రేమిస్తోందట! బాలీవుడ్‌లో చాలా మంది హీరోలతో అసిన్‌కు సంబంధం వుందంటూ బోలెడన్ని గాసిప్స్ వచ్చాయి. అసిన్ విషయంలో సినిమాలు తక్కువ గాసిప్స్ ఎక్కువ అయ్యాయి. నటన మీద కన్నా కూడా అసిన్ గాసిప్స్‌ను ఖండించడానికే ఎక్కువ సమయం కేటాయిస్తోందనేది బాలీవుడ్‌లో హల్‌చల్ చేస్తున్న తాజా పుకారు! దీని మీద వివరణ ఇవ్వడానికి అసిన్ తయారై పోయింది. అందులో భాగంగానే పై వివరణ! బాలీవుడ్ హీరోల నుంచి చాలా నేర్చుకున్నాను. ఇక్కడ నాకు చాలా మంది స్నేహితులు వున్నారు తప్పించి 'సన్నిహితులు' లేరు అంటూ చెప్పుకొచ్చింది. అన్నట్లు బాలీవుడ్‌లో విపరీతమైన పోటీని కూడా ఎదుర్కొంటోందట!

ఫకీర్‌బాబా కూడా నా ఎంపికను హర్షించాడనే నా భావన. హర్షించక పోతే అతనితో పాటు నన్ను రానిచ్చే వాడు కాదని..' ఆ తరువాత జరిగిన సంఘటనలను కూడా చెప్పి గాఢంగా నిట్టూర్చింది.

సానుభూతిగా చూసి ఆమె భుజం తట్టాల్సిన బిందు, అయ్యో పాపం అన్నట్టుగా చూడాల్సిన గంగారాం, ఆమె పడిన కష్టాలకు చలించి పోవాల్సిన మహమ్మద్ అటువంటి పనులు ఏమీ చేయకపోగా, విప రీతమైన సంతోషం కలిగినట్టు ఒక్కసారిగా గొంతులెత్తి బిగ్గరగా అరిచారు.

ఎంత బిగరగా అరిచారంటే... పరిగెత్తుకుంటూ వచ్చేశాడు దియోబీ నాయకుడు. కత్తులు, తుపాకులు పట్టుకుని చుట్టూ కమ్ముకున్నారు అతని అనుచరులు.

'మీ పని అయిపోయిందిరా పందికొక్కుల్లారా... మీకు ధైర్యం వుంటే తీసుకుపోయి మమ్మల్ని వెంటనే ఎవరికో ఒకరికి అమ్ముకోండి. ఆలస్యం చేశారంటే ఈ జన్మలో ఎవరినీ అమ్ముకోలేరు... అసలు మీరు ఎవరూ ప్రాణాలతో వుండరు' పెద్ద కంఠంతో ఎనౌన్స్ చేశాడు మహమ్మద్.

ఒకరి మొఖాలు ఒకరు చూసుకున్నారు దియోబీ తండా మెంబర్స్.

'ఎండ దెబ్బకి వీళ్ళకి మతులు పోయినట్లు న్నాయి... తీసుకుపోయి త్వరగా వదిలించుకోకపోతే రేటు పడిపోతుంది' అంటూ వెనక్కి వెళ్ళి పోయాడు నాయకుడు.

'నాకు ఏమీ అర్థం కావటం లేదు... నేను చెప్పిన మాటల్లో విచిత్రం ఏమైనా వుందా?' అప్పటికి కూడా ఏమీ తెలియక పోవడంతో అయోమయంగా అడిగింది బిందుని - యాసుకీ.

'నువ్వు గజదొంగ షాడో కోసం సరిహద్దులు దాటా లని అనుకున్నావ్. అవునా?' అడిగింది బిందు.

అవునన్నట్లు తల ఊపింది యాసుకీ.

'ఆ పని చేతకాక నీకు మధ్యలో పరిచయం అయిన రాజూమియా సహాయం తీసుకోవాలని డిసైడ్ అయ్యావు'

'అవును. రాజూమియా సమర్థుడు. ఎంతటి సాహసమైనా చెయ్యగలడు'.

'పిచ్చి పిల్లా... ఏ షాడో కోసం నువ్వు బయలు దేరావో, ఆ షాడోనే నీకు రాజూ మియాగా పరిచయం అయ్యాడు. షాడో కాకుండా ఇంకెవరైనా ఆ థగ్గులను ఎదిరించే సాహసం చెయ్యగలరా? ఆలోచించు' నవ్వుతూ చెప్పింది బిందు.

వెడల్పు అయ్యాయి యాసుకీ కనులు. గుండెల మీద చెయ్యి వేసుకున్నది ఆమె అమితమైన ఆశ్చర్యంతో.

'అతిగా ఆశ్చర్యపడకు... అసలు మేము సరిహ ద్దులు దాటి వచ్చిన పని అటుతిరిగి ఇటుతిరిగి మహ మ్మద్‌ని రక్షించటం కోసమే అన్నట్లు తయారయింది' అన్నది బిందు.

'ఈ రాక్షసులు పరమ దుర్మార్గులు. వాళ్ళ నించి తప్పించుకోవటం చాలా కష్టమని మా మామయ్య నాకు గతంలో చెప్పినట్లు గుర్తు' సాలోచనగా అన్నది యాసుకీ.

'అది అప్పుడు తల్లీ. ఇప్పుడు మనం ఒంటరి వాళ్ళం కాదు.. మన వెంట బిందు మేడమ్ వున్నది. సైతానులకు సైతాన్ వంటి గంగారాం వున్నాడు. అన్ని టినీ మించి ఆ గజదొంగ ఎడారిలోనే ఎక్కడో చక్కర్లు కొడు తున్నాడు. మన గురించి కాస్తంత తెలిసినా పరి గెత్తుకుంటూ వచ్చేస్తాడు' సంతోషంగా అన్నాడు మహమ్మద్.

'మనం ఇప్పుడు చేయాల్సింది ఏమిటి?' అడిగింది యాసుకీ.

'ధైర్యంగా వుండటం... ఆకలికి దాహానికి లొంగి పోయి బలహీన పడకుండా చూసుకోవటం' అన్నాడు మహమ్మద్.

'వాళ్ళు మనల్ని ఎక్కడికి తీసుకుపోతారు?' మళ్ళీ ఇంకో ప్రశ్న వేసింది యాసుకీ.

'మనలాగే ఇంకా ఎవరినైనా బంధించి వుంటే, అలా బంధించిన చోటికి తీసుకుపోయి, మనల్ని వాళ్ళతో కలిపి ఎడారి చివరికి ప్రయాణం మొదలు పెడతారు... ఎడారి చివర మనల్ని కొనేందుకు వ్యాపా రస్థులు సిద్ధంగా వుంటారు..' చెప్పాడు మహమ్మద్.

ఆ మాటలన్నీ తనకు తెలిసినవే అయినా మొట్టమొ దటిసారిగా వాటిని వింటున్నట్లు అమాయకంగా తల ఊపింది యాసుకీ.

'పాడు ఇసుక తుపాను రాజూమియా దగ్గర్నించి నన్ను దూరంగా తీసుకు వచ్చింది. అటువంటిదే ఇంకొ కటి వస్తే బాగుండును. వీళ్ళని తప్పించుకోవచ్చు...' తల తిప్పి బిందుతో చెప్పింది.

మాటలు పూర్తికాక ముందే స్టార్టయింది దారుణ మైన గాలి... మందపాటి తెరలు కింది నించి పైకి లేస్తు న్నట్టు గాలిలోకి లేవసాగింది ఇసుక....

'వచ్చేసింది. తుపాను వచ్చేసింది..' చప్పట్లు కొట్టి అరవబోయి, తాము ఎటువంటి పరిస్థితిలో వున్నామో గుర్తుకు రావటంతో, నాలుక కరుచుకుని ఆగిపోయింది యాసుకీ.

ఆమె ఆశించినట్టు ఇసుక తుపాను రాలేదు. చూస్తూచూస్తూ వుండగానే కావురు కమ్మింది ఆకాశం. ఛటాఛట్‌మని మొదలయ్యాయి మెరుపులు. గుండెలు జలదరించే శబ్దంతో పడటం మొదలు పెట్టాయి పిడు గులు.

'నువ్వు గమనించావా భాయీ... ఉరుములు మెరు పులే... ఒక్క నీటి బొట్టు ఇంకా నేలమీద పడటం లేదు' గంగారాంతో అన్నాడు మహమ్మద్.

ప్రళయకాలంలో కనిపించే కారు మబ్బులతో నిండి పోయినట్లుంది ఆకాశం. అటువంటి మబ్బులు ప్రత్యక్షం అయితే కుంభవృష్టి కురవాలి... వాగులు వంకలు వరద లతో పోటెత్తిపోవాలి.

మహమ్మద్ చెప్పినట్టు ఆర్భాటమే తప్ప చిన్నపాటి చినుకు కూడా నేల మీదికి రావటం లేదు. ఎందుకని?

ప్రశ్నలు నిండిన కళ్ళతో బిందుకేసి చూశాడు గంగారాం.

'ఈ ఏరియాని గమనించి తెలిసినవాడు ఒక్కడే. అతన్నే అడుగు' మహమ్మద్ కేసి తల ఊపుతూ చెప్పింది బిందు.

'అయస్కాంత శిలలున్న కొండలు... వాటి కార ణంగా ఉరుములు మెరుపులు. వర్షం ఆ పర్వతాలకు ఆవలి పక్కన పడుతుంది' అన్నాడు మహమ్మద్.

అయస్కాంత శిలలకు వర్షానికి సంబంధం ఏమిటో గంగారాంకి బోధ పడలేదు. బిందుకు కూడా తెలియలేదు.

'అవేవీ కాదు... ఈ ఎడారిలోనే ఎక్కడో పాత కాలపు కాళికాలయం వుందిట... సరైన పూజలు పున స్కారాలు జరపక పోవటం వల్ల ఆ దేవతకు కోపం వచ్చి వర్షాలు కురవకుండా ఆపేస్తోందిట..' ఇది వరకు మా మామయ్య నాకు చెప్పిన కారణం ఇది'. గతంలో మహ మ్మద్ తనకు చెప్పిన మాటలను చెప్పింది యాసుకీ.

(ఇంకా వుంది)

## శ్రియకి మంచిరోజులు



వెండితెరపై శ్రియ పని అయిపోయిం దనుకుంటున్న తరుణంలో కోలీవుడ్ శ్రియను అక్కున చేర్చుకుంది. కన్నడం, తమిళ భాషలలో రూపొందుతున్న ఓ సినిమాలో శ్రియ ముఖ్యపాత్ర పోషి స్తోంది. ఈ సినిమాలో శ్రియ మరింత గ్లామరస్‌గా కనిపిస్తోందట! సహజం గానే అందగత్తె అయిన శ్రియను ఈ సినిమాలో మరింత అందంగా చూపించ బోతున్నారనేది తాజా సమా చారం! ఈ సినిమా కనుక హిట్ అయితే దక్షిణాది భాషలలో శ్రియ శకం మరల ఆరంభం అయి నట్టే అంటున్నారు.



# మధుబాబు

18

# హంటర్ షాడో

చటుక్కున గంగారాం వైపు చూసింది బిందు – యాసుకీ మాటల్ని విన గానే. బయటికి చెప్పకపోయినా ఆమె మనస్సులో మెదులుతున్న దేమిటో చాలా తేలికగా కనిపెట్టేశాడు అతను. 'శాకోబా గాడు నిన్ను పట్టుకోవటానికి కారణం ఆ ఆలయమేనా? ఈ ఎడారిని గురించి నీకు బాగా తెలుసని అనుకోవటం వల్లనేనా వాడు నిన్ను వదిలి పెట్టకుండా వెంటపడమని ఆ దొంగ నాయాళ్ళని పంపించింది?' అని మహమ్మద్‌ని అడిగాడు వెంటనే.

గాఢంగా నిట్టూర్చి తల ఊపాడు మహమ్మద్.

'నిజం గానే నీకు ఆ ఆలయం ఎక్కడున్నదో తెలుసా మహమ్మదూ?' ఈసారి బిందే స్వయంగా అడిగింది మహమ్మద్‌ని.

'ఖచ్చితంగా తెలుసని చెప్పలేనుగాని, చూచాయిగా తెలుసు... ఈ అయస్కాంత పర్వతాల్లోనే వుంది అది..' సాలోచనగా చెప్పాడు మహమ్మద్.

రెండు క్షణాలు ఆలోచించి అప్పటికప్పుడు ఒక నిర్ణయానికి వచ్చేసింది బిందు. 'థగ్గులతో తలపడటానికి వచ్చిన నీ స్నేహితుడు వాళ్ళకుండే క్షుద్రశక్తుల కారణంగా ఏదైనా ఆపదలో చిక్కుపడ వచ్చునే భయంతో మేము ఇక్కడికి వచ్చాము. ఆ ఆలయాన్ని వెతికి అందులోని రహస్యాన్ని బట్టబయలు చేసేస్తే ఆ థగ్గుల పథకాలన్నీ మట్టి కొట్టుకుపోతాయి. ఏమంటావ్?' అని అడిగింది.

'అడిగేదేదో సూటిగా అడుగు... ఇప్పుడు ఏం చేయాలి మనం?' చుట్టూ చూస్తూ ప్రశ్నించాడు మహమ్మద్.

'ఓరి నీ దుంపతెగ... థగ్గులకు దొరికి పోయేటప్పటికి నీ బుద్ధి మంద గించి పోయిందిటే మహమ్మదూ... ఇంకా సమఝువ లేదా?' చటుక్కున అతనికేసి తిరుగుతూ అన్నాడు గంగారాం.

అప్పటికీ అర్థం కాలేదు మహమ్మద్‌కి. అయోమయంగా చూశాడు.

'ఓరి నీ... నిజంగానే నీ బుర్ర మొద్దుబారిపోయింది బే... జంప్ అయి పోవాలి మనం... ఈ వెధవలకి మస్కా కొట్టి మాయం అయిపోవాలి. అందరికంటె ముందుగా మనమే ఆ ఆలయం ఎక్కడుందో కనిపెట్టాలి.' బిందు మనసులోని నిర్ణయాన్ని మాటల రూపంలో బయట పెట్టాడు గంగారాం.

డల్‌గా వున్న మహమ్మద్ కళ్ళు కరెంట్ దీపాల మాదిరి వెలిగిపోయాయి ఒక్కసారిగా. తొడలు చరిచి ఎడారి దద్దరిల్లిపోయేటట్లు పొలికేక ఒకటి పెట్టే వాడే గాని, బిందు కోపంగా చూడటంతో ఆగిపోయాడు.

'మీరు పట్టుబడిన వెంటనే చేసి వుండాలి తప్పించుకోవటానికి ప్రయత్నం. ఇప్పటిదాకా ఆ పని చేయలేదంటే మిమ్మల్ని పట్టుకున్న ఈ దియోబీలు మీ కంటే గొప్ప వాళ్ళని అర్థం. అప్పుడు చేయలేని పనిని ఇప్పుడు మాత్రం ఎలా చేయగలరు?' వెంటనే అడిగింది యాసుకీ.

'అప్పుడు మేము ఆ పనిచేసి వుంటే నువ్వు మాకు ఎలా కనిపించి వుండే దానివి తల్లీ?' ఆప్యాయంగా ఆమె వంక చూస్తూ అడిగాడు మహమ్మద్.

'నాకు ఏమీ అర్థం కాలేదు' నిర్మొహమాటంగా చెప్పింది యాసుకీ.

'పిచ్చితల్లీ... మనం ఎప్పుడు ఏం చెయ్యాలో, ఎలా చెయ్యాలో ముందుగానే నిర్ణయించి వుంచుతాడు భగవంతుడు... ఆయన నిర్ణయం ప్రకారమే సాగుతాయి మనం చేసే ఆలోచనలు.. వీళ్ళ దగ్గర్నించి తప్పించుకోవాలనే మాట బిందు మేడమ్ నోట ఇంతకుముందే వచ్చి వుంటే – ఎప్పుడో మాయం అయిపోయి వుండే వాళ్ళం. అప్పుడు నువ్వు ఒక్కదానివే వాళ్ళ మధ్య బందీగా పడి వుండే దానివి...' చెప్పాడు మహమ్మద్.

'అంటే నీ ఉద్దేశ్యం ఏమిటి? నా కోసమే భగవంతుడు మీకు ఇంతవరకూ తప్పించుకోవాలనే ఆలోచన కలిగించ లేదనా?' మూతి ముడుస్తూ అడిగింది యాసుకీ.

''చాలు... ఇప్పటికే చాలా ఎక్కువైంది..' ఉన్నట్లుండి బిందు విసురుగా కసురుకునే సరికి ఆగిపోయింది ఆ సంభాషణ.

ఉరుములు మెరుపులతో అల్లకల్లోలం అయిపోతున్న ఆకాశం వంక అరక్షణం పాటు దీక్షగా చూసి, 'ఆలస్యం అనవసరం... ఈ రభస తగ్గిపోక ముందే మన దారి మనం చూసుకోవటం మంచిది' అని చెప్పింది ఆమె.

'ఇసుకలో పరిగెత్తగలవా భాయి? ఓపికవుందా?' గంగారాంని అడిగాడు మహమ్మద్.

ముంచుకు వచ్చేసింది కోపం గంగారాంకి. 'నీ కంటె మూడు అడుగులు ముందే వుంటాను. నువ్వు పడిపోతే భుజాల మీద వేసుకు తీసుకు పోతాను.. పందెం' విసురుగా అన్నాడు.

ఇసుక రేణువులతో మెలిక పడిపోయి వున్న బవిరి గడ్డాన్ని భుజానికేసి రుద్దుకుంటూ బిందుకేసి చూశాడు మహమ్మద్.

దుస్తుల్లో దాచి పెట్టుకుని వున్నది బిందు చిన్నసైజు పెన్‌నైఫ్ వంటి రెండో జడ పిన్నుని.

దూరదూరంగా వున్నారు దియోబీలు. అందరి దృష్టి అకాశం వంకే వున్నది. కూర్చున్న చోట నించి కదిలితే ఉరుములు కాస్తా పిడుగుల రూపాన్ని పొంది తమ తలల మీద పడతాయన్న భయంతో కాబోలు – ఒక్క అంగుళం

## జరిగిన కథ

థగ్గుల కాలం నాటి హత్యలు తిరిగి విజృంభించ డానికి కారణం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి వెళ్ళాడు షాడో. వింజారాకోటలో థగ్గుల స్థావరాన్ని కని పెట్టి, కొంత సమాచారం రాబట్టి వారి నుండి తప్పించు కుంటాడు.

'థగ్గులు జీవ బలులు చేసి, ఈ ప్రపంచాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు క్షుద్రపూజలు చేస్తూ సైనిక బలాన్ని సమకూర్చుకుంటూ ఉంటారు.

అపార ధనరాశులు ఇచ్చే విలువైన వజ్రాన్ని సంపాదించేందుకు శాకోబా ప్రయత్నాలు ప్రారంభించాడు. బిందూ,గంగారాం,మహమ్మద్‌లు శాకోబానుంచి, తప్పించుకుని ఫజియా ఎడారిదార్లో పారిపోతూ ఎడారి అగంతకులకు పట్టుబడతారు. ఈలోపు ఎడారి తుపానులో దారితప్పిన యాసుకీ వాళ్ళని కలుసుకుంటుంది.

ఎడారిలో తిండీ నీళ్ళూ లేక అలమటించిపోయిన షాడో

ఓ గుడారంలో ఆశ్రయం పొందుతాడు.

కూడా అవతలికి జరగటం లేదు.

ఛట్‌ఛట్‌మని మహమ్మద్ చేతుల్ని కట్టేసి వున్న బంధ నాల్ని వదిలించేసింది బిందు. తర్వాత గంగారాంని బంధ విముక్తుడిని చేసింది.

ఒక్కసారిగా లేచి తమకు పాతిక అడుగుల దూరంలో వున్న ఇసుకగుట్ట దగ్గరికి పరుగు మొదలు పెట్టింది బిందు.

'అరెరే... అదేమిటి? ఏమయింది వాళ్ళకి?' పది క్షణాలు ఆలస్యంగా ఆ దృశ్యాన్ని చూసి పెద్దగా అరిచాడు ఒక దియోబీ.

అప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది. ఇసుక గుట్ట చాటున నిలబెట్టి వుంచిన వారి వాహనాలకు అతి సమీపంగా వెళ్ళిపోయారు బందీలు.

నలుగురంటే నలుగురే దియోబీలు వాటికి రక్షణగా నిలబడి వున్నారు. వెళ్ళటం వెళ్ళటమే పెద్దపులుల మాదిరి వాళ్ళమీద కలబడ్డారు గంగారాం – మహమ్మద్.

పట్టుబడిన క్షణం నించీ సరయిన తిండి నీరు ఇవ్వక పోవడం వల్ల, చాలా నీరసించి పోయి వున్నారు వారిద్దరూ. అయినా సరే ఆ బలహీనతల్ని లక్ష్య పెట్ట కుండా ఎడాపెడా విసిరారు పిడికిళ్ళని.

మొదటి క్షణం లోనే నేల కూలిపోయారు ముగ్గురు. ఆఖరి వ్యక్తి దగ్గిర వుంది ఒక తుపాకీ. దాన్ని అతను గురి చూడబోతుండగా – నడినెత్తి మీద పడింది మహమ్మద్ పిడికిలి. నాశికా రంధ్రాల నుంచి, చెవుల్లో నుంచీ ఎర్రటి రక్తం వెల్లువలా వెలువడుతుండగా నేలమీద పడి పోయాడు అతను.

అతని చేతుల్లోనుంచి జారిపోతున్న తుపాకీని గాలిలో వుండగానే పట్టు కుంది బిందు. గుట్ట అవతల వున్న దియోబీల వైపు తిప్పి నిర్దాక్షిణ్యంగా ట్రిగ్గర్‌ని ప్రెస్ చేసింది.

రెండే రెండు తూటాలు వుండే డబుల్ బారెల్ తుపాకీ అది. రెండుసార్లే గర్జించింది. అయినా సరే ఆమె కోరుకున్న ఎఫెక్ట్ వెంటనే వచ్చేసింది.

గోలగోలగా అరుస్తూ కూర్చున్న ప్రదేశాల నించి పైకి లేవబోతున్న దియోబీలందరూ – అదిరిపడి తలల్ని చేతు లతో కప్పుకుంటూ ఇసుకలో బోర్లా పడిపోయారు.

'పట్టుకోండి రోయ్... వాళ్ళని పారిపోనీయకండి. పట్టుకోండి' అని అరుస్తూ తాను కూడా ఇసుకను కౌగ లించుకున్నాడు నాయకుడు.

పట్టుబడాలన్న కోరిక గంగారాంకి గాని, మహ మ్మద్‌కి గాని, ఎవరికీ లేదు. తుపాకీ మోతకు ఖంగారు పడి కాళ్ళు తొక్కుకుంటున్న గుర్రాల్లో నాలుగిం టిని కళ్ళేలు పట్టుకుని ముందుకు లాగారు వీళ్ళు.

ఇసుకలో బోర్లా పడిన దియోబీలు తలలు ఎత్తిచూసే లోపలి వాటిని అధి రోహించి పరుగులు తీయించటం మొదలు పెట్టారు.

గోలగోలగా అరుస్తూ, తాము కూడా వాహనాల దగ్గ రికి జంప్ చేశారు దియోబీలు.

దబదబమని వికృత శబ్దాలు చేస్తూనే వుంది ఆకాశం. చీకటి పడినట్లు దట్టంగా ముసురుకునే వున్నాయి మబ్బులు. పది నిముషాల్లో రెండు మైళ్ళ దూరం వెళ్ళి పోయారు బందీలు.

"వీళ్ళు ఎక్సలెంట్ రైడర్స్... గుర్రం మీదగాని, ఒంటె మీదగాని ఎక్కి కూర్చుంటే జెట్ విమానాల మాదిరి చాలా వేగంగా నడిపిస్తారు. ఇంకా మనకి సమీపంలోకి రాకపోవ టానికి కారణం ఏమిటి?' ఉన్నట్లుండి తన అనుమానాన్ని బయట పెట్టాడు మహమ్మద్.

చిన్నగా నవ్వి తన చేతిలో వున్న తుపాకీని గాలిలో ఊపింది బిందు.

'అందులో తూటాలు లేవు కదా..' అన్నాడు మహ మ్మద్.

'ఆ మాట మనకు తెలుసు. దియోబీలకు తెలియదు కదా' అన్నాడు గంగారాం.

పెద్దగా నవ్వి తన గుర్రాన్ని కాలి మడమలతో గట్టిగా అదిలించాడు మహమ్మద్. పెద్దగా సకిలించి మరింత



వేగంగా పరుగు తీయటం మొదలు పెట్టింది. అదే వేగంతో అనుసరించాయి మిగిలినవి.

***

దారుణంగా వీస్తున్న గాలి దెబ్బకి గుడారం ఎగిరి పోకుండా, దాన్ని పట్టి వుంచిన తాళ్ళ దగ్గిర నిలబడ్డాడు షాడో.

'పిడుగు పడిందంటే అన్యాయమైపోతావు. లోపలికి వచ్చేయ్' వణుకు తున్న కంఠంతో అతన్ని హెచ్చరించాడు అతనికి సేవలు చేసే వాళ్ళలో ఒకతను.

పిడుగులు సామాన్యంగా నేల మీద పడవు.. పడితే గిడితే ఎత్తుగా వున్న చెట్టుమీదనో, పుట్టమీదనో, గట్టిగా మాట్లాడితే ఆ గుడారాల వంటి కట్టడాల మీదనో పడ తాయి. ఆ మాటను వాళ్ళకి అర్థం అయ్యేటట్లు చెప్పటం తనకు చేతకాదని డిసైడ్ అయినట్లు మౌనంగా వుండి పోయాడు షాడో.

ఎంత వయొలెంట్‌గా మొదలైందో, అంతే వయొ లెన్స్‌తో కంటిన్యూ అయి వున్నట్లుండి ఎవరో మంత్ర దండాన్ని ఊపి ఆపినట్లు సడన్‌గా ఎండ్ అయిపోయిందా పిడుగుల రభస.

కావురు కమ్మిన ఆకాశం తేటగా మారిపోయింది. మబ్బులన్నీ మాయం అయిపోయాయి. అంతవరకూ గుడారాల్లో మునగదీసుకు కూర్చున్న వారంతా వెంటనే బయటికివచ్చి గుంపుల గుంపులుగా నిలబడి గోల గోలగా ఏదో విషయాన్ని గురించి తర్కించుకోవటం మొదలు పెట్టారు.

'ఏమయింది భాయీ? అందరూ ఏం మాట్లాడు కుంటున్నారు?' తనతో వున్న వారిని అడిగాడు షాడో.

'వేటకు వెళ్ళారు మా వాళ్ళు. ఈ మెరుపుల తుఫాను దెబ్బకు తట్టు కున్నారో తల్లక్రిందులు అయిపోయారో తెలి యక తల్లడిల్లి పోతున్నారు' చెప్పాడు వారిలో ఒకతను.

వెంటనే గుర్తుకువచ్చాయి షాడోకి – తాను పడిపోక ముందు నాయకుడు చెప్పిన వేట మాటలు. అందరూ భయపడుతున్నట్లు ఆ బృందానికి ఏమైనా జరిగి వుంటే – ఆ పైన ఊహించడానికి అంగీకరించలేదు అతని అంత రంగం.

'నిలబడిన చోటినించి కదలకుండా ఊరికే చెవులు కొరుక్కోవటం వల్ల ఉపయోగం వుంటుందా? ఎడారిలో అటూ ఇటూ తిరిగి చూస్తే తెలిసి పోతుంది జరిగింది ఏమిటో' అంటూ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

'దియోబీ తండాతో యుద్ధం జరిగినప్పటి నించీ ఒంటరిగా ఎడారిలోకి వెళ్ళటం ప్రమాదంగా పరిణమిం చింది... వెంట కనీసం పాతిక మందైనా వుండాలి..' చెప్పారు వాళ్ళు.

దియోబీ తండా, వాళ్ళని ఎంతగా భయపెడుతోందో ఆ మాటల ద్వారా పూర్తిగా అర్థమైంది షాడోకి. 'జబ్బు చేసిన మనిషి మాదిరిగా గుడారంలో పడుకోవటం నాకు నచ్చలేదు. కాస్సేపు అటు ఇటు తిరిగి వస్తాను' అని చెప్పి, వాళ్ళు సమాధానం ఇవ్వకముందే అక్కడినించి కదిలి, నీటి గుంటకు ఆవలి పక్కన వున్న గుడారాల దగ్గరికి పోయాడు.

గూడేనికి కాబోయే నాయకుడిగా అనుకుంటున్న బాలుడిని రక్షించటం వల్ల అధికమైపోయింది అతని పర పతి. చిన్నచిన్నగా నవ్వారు గుడారాల దగ్గర పనీ పాటలు మొదలు పెట్టుకుంటున్న ఆడవాళ్ళు.

'మాంసం పులుసు మహారుచిగా చేసింది నా పెళ్ళాం. రుచి చూసి వెళ్ళవు గాని. వచ్చేయ్' అంటూ ఒకటి రెండు ఆహ్వానాలు కూడా అందాయి.

అన్ని మాటలకి కృతజ్ఞతా పూర్వకంగా తల అడ్డం తిప్పి ముందుకు సాగాడు షాడో. గుడారాల వరు సను అధిగమించి, విశాలంగా వున్న ఇసుక పర్రల కేసి చూస్తుండగా – అతనికి వినిపించింది సన్నటి ఆ రోదన ధ్వని.

తల తిప్పి చూసేసరికి, అన్నిటికంటె పెద్దదిగా వున్న నాయకుడి గుడారం పక్కన నిలబడి చిన్నగా రోదిస్తున్న నాయకుడి తల్లి కనిపించింది.



'దియోబీ రాక్షసులకి పట్టుబడి మాయం అయిపోయాడు నా మనవడు. ఇప్పుడు వేటకు వెళ్ళి ఖదీర్ కూడా ఏమైపోయి వుంటాడోనని భయంగా వుంది. ఎప్పుడూ లేనిది మా తండాకి చెడు రోజులు మొదలు అయినట్లు అనుమానంగా వుంది..' దగ్గరికి వచ్చిన షాడోని చూడగానో కళ్ళు తుడుచుకుని, దుఃఖాన్ని దిగమింగుకుంటూ చెప్పింది ఆమె.

"నేను వెళ్ళి చూసి వస్తానని చెపుతుంటే వినిపించుకోకుండా ఒకటే ఏడుపు... వినలేక ఛస్తున్నాను.... నువ్వయినా చెప్పు పరదేశీ...' అంటూ గుడారం చాటు నుంచి ఇవతలికి వచ్చింది ఖదీర్ కూతురు.

'పెద్దవాళ్ళ మాటలు ఎప్పుడూ అసత్యాలు కాదు. వాళ్ళు వద్దని అంటే అందుకు బలమైన కారణం ఏదో ఒకటి వుండే వుంటుంది..' అంటూ ఖదీర్ తల్లి చూడకుండా, ఆ పిల్లకి సైగ చేశాడు షాడో.

చురుకుతనం హెచ్చుగా వుండడం వల్ల వెంటనే అర్థం చేసుకున్నది ఆమె. 'నీ మాటల్లో కూడా యదార్థం వుంది... నా ఆలోచన తప్పని నేను వప్పుకుంటున్నాను అంటూ వెళ్ళిపోయింది అక్కడినించి.

ఖదీర్ తల్లికి సలాం చేసి ఇవతలికి వచ్చేశాడు షాడో. నాలుగు గుడారాల్ని దాటి ఐదో గుడారం దగ్గిరికి పోగానే, కనిపించింది నాయకుడి కూతురు.

తమ దగ్గిర వున్న గుర్రాల్లో బలిష్టంగా కనిపించే రెండింటిని చాలా త్వరగా సిద్ధం చేసి, ఆ గుడారం వెనుక నిలబెట్టింది ఆమె.

'త్వరగా రావాలి పరదేశీ... ఎవరైనా గమనిస్తే చివాట్లు పెట్టి ఆపేస్తారు... ఒక్క అడుగు కూడా అవతలికి వెయ్యనియ్యరు' అంటూ తొందర పెట్టింది.

రెండో ఆలోచన లేకుండా వెళ్ళాడు షాడో. ఒక అశ్వం మెడ మీద అరచేత్తో గట్టిగా తట్టి, దానికి తనను తాను పరిచయం చేసుకున్నాడు... కళ్ళేలను పట్టుకుని, ఒక్కసారిగా పైకెగిరి జీనుమీద ఆశీనుడైనాడు.

'పరవాలేదు. నువ్వు ఇంతకుముందు వాటిని ఎలా స్వారీ చెయ్యాలో తెలుసుకునే వున్నావు...' అని కామెంట్ చేస్తూ తను కూడా తన గుర్రం మీద కూర్చుంది ఆమె. కళ్ళేలను అదిలించి దాన్ని ఎడారిలోకి పరుగు తీయించింది. ఒక ఇసుకగుట్టను దాటీ దాటగానే, వారిద్దరి ముందు పరుచుకుని కనిపించింది విశాలమైన ఫజియా ఎడారి.

'మేము మా వంటి తండాలు తప్ప బుద్ధి జ్ఞానం వున్నా వాళ్ళు ఎవరూ ఈ ఎడారిలోకి అడుగుపెట్టరు. నువ్వు దేనికి వచ్చావ్?' తన అశ్వాన్ని వేగంగా నడుపుతూ షాడోని అడిగింది ఆమె.

సరయిన సమాధానం ఇవ్వకపోతే తనను అవమానించినట్లు ఫీల్ అవుతుందని వెంటనే తెలిసిపోయింది షాడోకి.




'బుద్ధి జ్ఞానం లేని వాడినే నేను. ఈ చుట్టుపట్ల ఎక్కడో ఒక పాడుపడిన కాళికాలయం వుందని ఎవరో చెప్పారు. ఆ మాటల్ని నమ్మి అది ఎక్కడ వుందో తెలుసుకోవటానికి బయలుదేరి, ఇసుక తుఫానులో దారి తప్పాను' నిజాయితీగా సమాధానం ఇచ్చాడు.

సీరియస్‌గా చూస్తున్న నాయకుడి కూతురు ఫక్కున నవ్వింది. ఆ మాటల్ని వినగానే. 'నేను పుట్టిన క్షణం నుంచీ ఈ మాట వింటూనే వున్నాను. జంజీర్ గుట్టల్లో పాడు పడిన రాతి స్తంభం తప్ప ఆలయాలు, ఆలయాల వంటి కట్టడాలు ఏవీ ఇక్కడ లేవు. అంతా వట్టి కట్టు కథ...' అంటూ దృష్టిని ఎదుట వున్న ఎడారి మీద కేంద్రీకరించింది.

జంజీర్‌గుట్ట పేరు వినగానే ఎలర్ట్ అయ్యాడు షాడో. 'పాడుపడిన రాతి స్తంభం అనే మాట అధికం చేసేసింది అతని క్యూరియాసిటీని.

'ఒకసారి వెళ్ళి ఆ స్తంభాన్ని చూసి వస్తే ఎలా వుంటుంది? అని అడగ బోతూ ఆ మాటల్ని తనలోనే అదుముకున్నాడు.

మైలు దూరంలో వున్న ఒక గుట్ట దగ్గిర ఏదో కదలిక కనిపించటమే అందుకు కారణం.

అతనే కాదు... నాయకుడి కూతురు కూడా గమనించింది ఆ విషయాన్ని. గమనించిన వెంటనే మ్లానమై పోయింది ఆమె వదనం. 'వద్దు వద్దని ఎంత హెచ్చరించినా వినిపించుకోకుండా వచ్చాను. ఇప్పుడు ప్రమాదంలో చిక్కుపడ్డాము..' అంటూ ఒక్కసారిగా తన గుర్రాన్ని వెనక్కి తిప్పింది.

'ఏమిటది? ఏమిటా ప్రమాదం?' అయోమయంగా అడిగాడు షాడో.

'ఆ కదలిక దియోబీ తండాది... ఆ గుట్ట దగ్గర వీళ్ళ ఒంటెలు నిలబడి వున్నాయి. మనల్ని చూస్తే వెంట పడతారు.." అంటూ తన అశ్వాన్ని వేగంగా పరుగు తీయించబోయింది.

చటుక్కున చేయి జాచి గుర్రపు జూలును గట్టిగా పట్టుకుని, కదలకుండా నిలబెట్టేశాడు షాడో.

'వాళ్ళు మనల్ని చూస్తే ప్రమాదం. చూడకపోతే ఏమీ లేదు... తొందర పడితే మనల్ని వాళ్ళు తప్పకుండా చూస్తారు..' అంటూ తన గుర్రం మీది నుంచి క్రిందికి దూకాడు.

'మీ వాహనాలన్నీ మీరు చెప్పినట్లు వింటాయి. ముందు వాటిని ఇసుకలో పడుకోబెట్టాలి. ఆ పని చూడు' అంటూ ఆమె చేయి పట్టుకుని కిందికి లాగాడు.

పరాయి మగవాడు తన వంటి మీద చెయ్యి వేసినందుకు ఆగ్రహంతో రగులుకు పోవాల్సిన ఆమె, అసలు ఆ విషయాన్ని పట్టించుకోలేదు. కిందికి లాగబడిన వెంటనే తన గుర్రం చెవి దగ్గిర నోరు పెట్టి ఏదో విచిత్రమైన ధ్వని చేసి వెన్ను మీద గట్టిగా చరిచింది.

అటువంటి శబ్దాలకు చర్యలకు ఎలా స్పందించాలో బాగా ట్రెయినింగ్ ఇవ్వబడి వుండడం వల్ల, వెంటనే ఇసుకలో పడుకున్నది ఆ వాహనం, రెండవ గుర్రాన్ని కూడా అలాగే పడుకోబెట్టి షాడో వంక ప్రశ్నార్థకంగా చూసిందామె.

'నెమ్మదిగా వెళ్ళి ఆ దియోబీలు ఏం చేస్తున్నారో చూసి వద్దాం. ఒక వేళ ఇంకోసారి మన మీద యుద్ధానికి సిద్ధం అవుతుంటే, ముందుగానే మన వాళ్ళని హెచ్చరించటానికి వీలవుతుంది' అన్నాడు షాడో.

అంగీకరించినట్లు తల ఊపి అతని పక్కనే అడుగులు వేసింది నాయకుడి కూతురు. అరగంట తరువాత ఇద్దరూ ఆ ఇసుకగుట్టకు సమీపంలోనే వున్న మరో ఎత్తయిన ప్రదేశం దగ్గరికి చేరుకున్నారు.

దగ్గరికి పోయిన తర్వాత తెలిసివచ్చింది వారికి, దియోబీల వాహనాలన్నీ బాగా అలసిపోయి వున్నాయి. వాటిని గుట్ట దగ్గర వదిలి, గుట్ట వెనుక వున్న పల్లపు ప్రదేశంలో వలయాకారంలో కూర్చుని వున్నారు అందరూ.

'వాళ్ళు ఏదో ముఖ్యమైన విషయాన్ని గురించి సమావేశం పెట్టుకున్నారు. వేడిగావాడిగా జరుగుతోంది సమావేశం' వాళ్ళ ముఖాల్ని , ముఖాల లోని భావాల్ని చూసి షాడో చెవిలో ఊదింది నాయకుడి కూతురు.

ఆ మేటర్ తనకు కూడా అవగతం అయినట్లు ఆమెకు చెప్పలేదు షాడో. ఇసుకలో మొహరించి, శ్రద్ధగా గమనించటం మొదలు పెట్టాడు.

'మొదలు పెట్టిన పనిని మధ్యలో వదిలేయటం ఎంత వరకు సబబు?' కోపంగా అడుగుతున్నాడు ఒక దియోబీ.

'సబబా కాదా అని కాదు ఇప్పుడు మనం ఆలోచించాల్సింది... మనం చేసే పని మనకు ఎంతవరకూ లాభకరం అని' అంటున్నాడు ఇంకో వ్యక్తి.

'వాళ్ళు దేన్ని గురించి తగాదా పడుతున్నారో!' తనను తాను ప్రశ్నించు కుంటున్నట్లు పైకే అన్నది షాడో పక్కన వున్న నాయకుడి కూతురు.

'కామెంట్లు వద్దు. ఓపికగా వింటే నీకే అవగతం అవుతుంది' తన దృష్టిని దియోబీల మీది నించి తిప్పకుండా హెచ్చరించాడు షాడో.

అవునని కాదని మరో పావుగంట పాటు వాదోపవాదాలు కొనసాగాయి ఆ ఇసుక గుట్ట వెనుక భాగంలో.

ఉన్నట్లుండి లేచి నిలబడ్డాడు నాయకుడి మాదిరిగా కనిపిస్తున్న వ్యక్తి.

'మనం తరుముకు వచ్చిన వాళ్ళు జంజీర్ గుట్టలోకి పోయారు... ఆ కొండరాళ్ళ మధ్య వాళ్ళని వెతికి పట్టుకోవడం మాటలు చెప్పినంత సులభం కాదు. దగ్గర్లోనే అచితా తండా వుంది. ఒకసారి మన చేతుల్లో చావు దెబ్బ తిని వుండటం వల్ల, ఇంకోసారి మనల్ని చూడగానే భయంతో బిగుసుకుపోతారు. కిందటిసారి వాళ్ళకి నాయకుడు కాబోయే బుడతడని పట్టుకుపోయి దేబాసీకి అమ్మేశాం. ఇప్పుడు వెళ్ళి యాకంగా నాయకుడినే పట్టుకుందాం'' అన్నాడు.

ఆ సమావేశం ఎందుకో షాడోకి అర్థమైపోయింది.

ఎడారిలోకి వచ్చిన ఎవరో ప్రయాణీకుల వెంట పడినట్లున్నారు ఆ దియోబీలు. ఆ ప్రయాణీకులు తప్పించుకుని, నాయకుడి కూతురు తనకు చెప్పిన జంజీర్ గుట్టల్లోకి పారిపోయారు. వాళ్ళని వదిలి దగ్గిర్లో వున్న నాయ



### గాజులు



**భర్త:** పెళ్ళయి ఇన్ని సంవత్సరాలైనా ఎప్పుడూ నాది...నాది అంటావే తప్ప మనది, మనం అని ఒక్కసారన్నా అన్నావా? అంటూ భార్య మీద మండిపడ్డాడు ఆ భర్త.

**భార్య:** సరే ఈ రోజు మార్కెట్‌కి వెళ్ళినప్పుడు ఓ డజను గాజులు పట్రండి మనం వేసుకుందాం! అంటూ మరక అంటించింది.

మధుబాబు



# హంటర్ షాడో

**దేబాసి ఎవరో బిందుకు తెలియదు. అచితా తండా పేరు కూడా ఆమె అంత వరకూ విని వుండలేదు.**

**అయితే వివరాలు చెప్పమని అడగలేదు ఆమె. 'ఎవరూ రారని, రాలేరని నువ్వు చెప్పిన మాటలకు విరుద్ధంగా ఇప్పుడు వాళ్ళు ఇక్కడికి వచ్చారంటే అది ప్రాణాలు దక్కించుకోవటానికి మన లాగా పారిపోయి రావటమో, లేకపోతే మన మాదిరిగానే ఆ పాడుపడిన ఆలయాన్ని వెతకటానికో అయి వుంటుంది. విషయం ఏమిటో మనకి ఖచ్చితంగా తెలియాలి. లేకపోతే తిప్పలు తప్పవు' సాలోచనగా చూస్తూ చెప్పిందామె.**

**చెపుతూ చెపుతూ చేతుల్లో వున్న తుపాకీని కింద పెట్టింది. ఆ ప్రదేశంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా చేసిన పని అది. అంతవరకూ ఆ తుపాకినీ వళ్ళో పెట్టుకుని కూర్చుంది.**



కనులు చిట్లించి ఆమె వంకే చూస్తున్న మహమ్మద్ చిన్నగా నవ్వి తల విదిలించాడు.

'ఎందుకు నవ్వు? నా మాటలు నీకు నువ్వు తెప్పిస్తున్నాయా?' ఉన్నట్లుండి ఎగసుకు వచ్చిన కోపాన్ని బలవంతంగా అదుము కోవటానికి ప్రయత్నిస్తూ అడిగింది బిందు.

'లేదు తల్లీ... పొరపాటున కూడా అటువంటిదేమీ లేదు.. దేవుడి తోడు..' గబుక్కున అన్నాడు మహమ్మద్ చేతుల్ని తల మీద పెట్టుకుంటూ.

వదల లేదు బిందు. 'మరెందుకు నవ్వటం?' ఇంకాస్త సీరియస్‌గా అడిగింది.

'తోడేళ్ల మంద మాదిరి తరుముకు వచ్చే దియోబీలు మనల్ని ఈ ప్రదేశంలో వుండగా ఏమీ చెయ్యలేరని నేను చెప్పిన మాటలు గుర్తున్నాయా?' మరింత విశాలంగా నవ్వుతూ అడిగాడు మహమ్మద్.

కోపం కాస్తా అయోమయంగా మారి పోతుండగా, తల విదిలించింది బిందు.

'అలా చెప్పటానికి సరయిన కారణం ఏమిటో నువ్వు నన్ను అడగలేదు... కనీసం అనుమానాల్ని కూడా వ్యక్తం చేయలేదు' చెప్పాడు మహమ్మద్.

విసుగు వచ్చేసింది గంగారాంకి. 'ఇప్పుడు నేను వ్యక్తం చేస్తున్నది అదే చెప్పు... ఇక్కడ వుండగా దియోబీలు మనల్ని ఎందుకని ఏమీ చేయలేరు' విసురుగా అడిగాడు.

'కింద పెట్టిన ఆ తుపాకీని ఇటివ్వు. చెపుతాను' చేతిని ముందుకు చాస్తూ అడిగాడు మహమ్మద్.

బిందు కంటె ముందుగా చేయిజాచి ఆమె కింద పెట్టిన తుపాకీని అందుకో బోయాడు మహమ్మద్.

పవర్‌ఫుల్ గమ్‌తో నేలకు అంటించి వేసినట్లు కింది నించి పైకి లేవలేదు అది. బలంగా లాగేసరికి తుపాకీ మొదటి భాగం కొద్దిగా లేచింది దాని బారెల్స్ మాత్రం నేలకు అంటుకునే వుండిపోయాయి.

'అయ్య బాబోయ్. ఏమిటిది?' ఆశ్చర్యంగా అంటూ బలవంతంగా దాన్ని పైకి లాగాడు గంగారాం.

అప్పుడు అతను ఎంతో శ్రమపడుతూ ఆ పని చేసినప్పుడు అవగతం అయింది బిందుకు – మహమ్మద్ మాటల్లోని అంతరార్థం.

'ఐస్కాంత శిలలు – ఈ ప్రదేశంలో ఇనుప వస్తువును అమాంతంగా తమ కేసి ఆకర్షించుకుంటున్నాయి' అప్రయత్నంగా విశ్లేషించింది.

'తుపాకులే కాదు... కాళ్ళకున్న ఇనుప నాడాల మూలకంగా మనం ఎక్కి వచ్చిన అశ్వాలు కూడా త్వరగా కదలలేదు. అలసిపోయి వుండటం వల్ల అవి నెమ్మదిగా నడుస్తున్నాయి అనుకుంటున్నాం. అసలు సంగతేమంటే వాటి నాడాలను ఈ నేల తనకేసి లాక్కుంటూ వుంటుంది' వివరంగా చెప్పాడు మహమ్మద్.

ఆ ప్రదేశంలో అడుగుపెట్టిన క్షణం నుంచీ కదలికల్ని గుర్తు చేసుకోవటానికి ప్రయత్నం చేసింది బిందు.

నిజమే మహమ్మద్ మాటలు... ప్రతి కదలికా చాలా స్లోగా కనిపించింది. అలసటే అందుకు కారణం

ంది తను.
అంతలోనే ఆమెకు వచ్చింది ఇంకో అనుమానం. కుముందు ఏ జడ పిన్నుతో మహమ్మద్, గంగా బంధనాల్ని విడిపించిందో, ఆ పిన్నునే దుస్తుల్లో బయటికి తీసి, బలంగా ఒక బండకేసి విసిరింది. ఆమె విసిరిన విసురుకు రెట్టింపు వేగంతో ఇంకో కుపోయి, వేరే పక్కనే వున్న బండరాయికి అతుక్కు ంది పిన్ను మొన.

'అయ్య బాబోయ్... ఇక్కడ కత్తుల్ని ఉపయోగిం కూడా కష్టమే' కనుల్ని పెద్దవి చేస్తూ కామెంట్ డు గంగారాం.

'అందుకే భాయీ... దియోబీలు గనుక ఇక్కడికి బండలు విసిరి తలలు పగలగొట్టేయ వచ్చని కు నేను చెప్పాను. ఇనుప లోహంతో చేయబడిన స్తువూ ఇక్కడ పనికిరాదు. మన బుద్ధిబలం కండ మాత్రమే పనికి వస్తాయి' అంటూ చాలా తాపీగా వెనుక వున్న బండకు ఆనుకున్నాడు మహమ్మద్.

'మన వెనకాముందు ఎవరూ లేరన్నట్టు చాలా ంతిగా కూర్చుంటున్నావ్.. మనతో పాటు వేరే ఎవరో ఇక్కడికి వచ్చినట్టు నువ్వే చెప్పావ్' వెంటనే గుర్తు చేసింది అంతవరకూ మౌనంగా వున్న యాసుకీ.

'మర్చిపోలేదు తల్లీ... మేడమ్ ఆజ్ఞల కోసం ఎదురు చూస్తున్నా' వెంటనే సమాధానం ఇచ్చాడు మహమ్మద్.

'మొదటి అడుగు వాళ్ళనే వేయనిద్దాం. వాళ్ళని చూసి మనం ఆశ్చర్య పడటం కంటె వాళ్ళే మనల్ని చూసి స్టన్ అయిపోవాలి. అప్పుడే వాళ్ళు ఇక్కడికి ఎందుకు వచ్చారో మనకి తెలుస్తుంది' సాలోచనగా అన్నది బిందు.

'అయితే ఆలస్యం అనవసరం... కాసేపు నడుము వాల్చిన తర్వాత మనం వెతుకులాట మొదలు పెడతాము' అంటూ కూర్చున్న చోటనే నేల మీద పడుకున్నాడు మహమ్మద్. క్షణాల మీద నిద్రలోకి జారి పోయాడు.

గంగారాం కేసి చూసింది బిందు. ఆమె మాటలతో చెప్పాల్సిన అవసరం లేకుండానే అర్థం చేసుకున్నాడు అతను.

'మీరు కూడా కాస్సేపు కునుకు తీయండి. నేను

## జరిగిన కథ

ధగ్గుల కాలం నాటి హత్యలు తిరిగి విజృంభించడానికి కారణం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి వెళ్ళాడు షాడో. వింజారాకోటలో ధగ్గుల స్థావరాన్ని కనిపెట్టి, సమాచారం రాబట్టి వారి నుండి తప్పించుకుంటాడు.

'ధగ్గులు ఈ ప్రపంచాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు క్షుద్రపూజలు చేస్తూ సైనిక బలాన్ని సమకూర్చుకుంటూ ఉంటారు.

అపార ధనరాశులు ఇచ్చే కాళికాలయం గురించి విలువైన వజ్రం కోసం శాకోబా అన్వేషణ ప్రారంభించాడు. బిందూ,గంగారాం,మహమ్మద్‌లు శాకోబా నుంచి తప్పించుకుని ఫజియా ఎడారిదార్లో పారిపోతూ ఎడారి అగంతకులకు పట్టుబడతారు. ఈలోపు ఎడారి తుపానులో దారితప్పిన యాసుకీ వాళ్ళని కలుసుకుంటుంది. వారంతా మళ్ళీ తప్పించుకుని కాళికాలయం వైపు వెళతారు.

మరోవైపు అచితా తండాల ఆశ్రయం పొందిన షాడో ఆ తండా నాయకుడి కూతురుతో కలిసి గుర్రాలపై కాళికాలయంవైపు బయలుదేరతాడు.

ఎలర్ట్‌గా వుంటాను' అంటూ ఖాళీ తుపాకీని భుజం మీద వేసుకొని కొంచెం అవతలికి పోయి నిలబడ్డాడు.

యాసుకీని ఒక బండచాటున పడుకోమని సైగ చేసి, తను ఇంకో బండకు ఆనుకుని కూర్చుంది బిందు. కూర్చునే నిద్రలోకి జారిపోయింది.

***

ఎటు చూసినా ఇసుక వాతావరణం కాస్తా ఉన్నట్లుండి ఏదో మార్పుకు గురి అయిన ఫీలింగ్ షాడోకి కలిగింది.

ఇంతవరకూ ఆఘమేఘాల మీద ప్రయాణం



చేస్తున్న తమ వాహనాలు, విపరీతమైన అలసటకు గురి అవుతున్నట్టు వేగాన్ని కోల్పోవటం స్టార్ట్ అయినట్లు కూడా అతనికి తెలిసి వచ్చింది.

అయినా సరే పట్టుదలగా మరో మైలు దూరం స్వారీ చేశాడు... ఇసుక గుట్టల స్థానంలో పెద్ద పెద్ద రాళ్ళు కనిపించటం మొదలయ్యే సరికి తెలిసి వచ్చింది అతనికి. తాము అయస్కాంత పర్వతాల్లోకి వచ్చేసినట్టు.

ఆ మాట మనసులో మెదిలి వెంటనే తమ ప్రయాణం స్లో అవటానికి కారణం కూడా అవగతమయిపోయింది.

'ఈ మాగ్నటిక్ పవర్ వల్ల మనం ఒక్కళ్ళమే కాదు. మన వెనుక వచ్చే వెధవలు కూడా ఎఫెక్ట్ అవుతారు. కాబట్టి ఖంగారు అనవసరం' అంటూ అశ్వం మీది నించి కిందికి దూకాడు.

అతను మాట్లాడిన మాటలు అన్నీ అర్థం అయ్యాయి నాయకుడి కూతురికి.

మధ్యమధ్యలో ఉపయోగించిన ఇంగ్లీషు పదాలు మాత్రం కొరుకుడు పడ లేదు. 'మాగ్నటిక్ పవర్ అంటే ఏమిటి?' అని అడిగింది.

ప్యాంటు వెనక పెట్టుకుని వున్న డాగర్‌ని తీసి బలంగా ముందుకు విసిరాడు షాడో. గింగిరాలు తిరుగుతూ దూరంగా పోవాల్సిన ఆ ఆయుధం కాస్తా, అతనికి దగ్గర్లోనే వున్న ఒక కొండరాయి దగ్గరికి దూసుకుపోయి టపుక్కున్న దానికి అంటుకు పోయింది.

'నీకు నేను ఈ బండల ప్రభావాన్ని గురించి చెప్ప లేదు. నీకుగా నువ్వే ఎలా తెలుసుకున్నావు?' ఆశ్చర్యంగా అడిగింది నాయకుడి కూతురు.

ఎలా తెలిసిందో చెప్పాలంటే తను ఎంతవరకూ చదువుకున్నాడో, ప్రపంచ దేశాల్లో ఎన్నెన్ని వింతల్ని చూశాడో వివరించాల్సి ఉంటుంది కాబట్టి, ఆ ప్రయత్నం చేయలేదు షాడో. చిన్న నవ్వు నవ్వి ఊరుకున్నాడు.

'వెనుక వున్న దియోబీలు ఇంకా కాస్సేపట్లో ఇక్కడికి వచ్చేస్తారు..' గుర్తు చేసిందామె అతనికి.

తమ వాహనాల కళ్ళేలను గట్టిగా పట్టుకుని, అతి బలవంతంగా అడుగులు వేయించాడు షాడో... బండలు విపరీతంగా వున్న ప్రదేశంలో వాటిని నిలబెట్టి తాము వచ్చిన దారికేసి చూశాడు.

దుమ్ము తెరలు లేపుతూ వచ్చేస్తున్నారు దియోబీలు... తప్పించుకు పోతున్న వారిద్దరినీ పట్టుకు తీరాలన్న పట్టుదల వారి అరుపుల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.



చుట్టూ చూసి, క్రికెట్ బాల్ సైజులో వున్న అయస్కాంత శిలల్ని వెతికి ఒక చోట గుట్టగా పోశాడు షాడో. మొదటి దియోబీ తనకు అందేంతటి దూరం లోకి రాగానే మొదటి రాయిని బలంగా విసిరాడు.

గింగిరాలు తిరుగుతూ పోయి ఆ దియోబీ తలకు తగిలింది అది. గావురుమని అరిచాడు అతను. కూర్చున్న వాడు కూర్చున్నట్లే పక్కకు వంగి అశ్వం మీది నించి కిందికి జారిపోయాడు.

గగ్గోలుగా అరిచి తమ వాహనాలన్నిటినీ ఆపేశారు మిగిలిన వాళ్ళు.

'ముందుకు రాకండి. వచ్చారంటే మీ అందరికే అదేగతి పడుతుంది' బిగ్గరగా అరిచాడు షాడో.

'అరేయ్... నీ అంతు చూస్తాను. నిన్ను నిప్పుల మీద పడుకోబెట్టి చంపుతాను' తర్జని చూపిస్తూ తాను కూడా బిగ్గరగా అరిచాడు.

'చంపాలంటే ముందుకు రావాలి... వచ్చి చూడు' అంటూ ఇంకో రెండు రాళ్ళను వెంట వెంటనే విసిరాడు షాడో.

నాయకుడి పక్కనే వున్న ఇంకో దియోబీ బాధగా అరిచి బోర్లాపడి పోయాడు బండలమీద. తల వంచి చటుక్కున తప్పించుకున్నాడు నాయకుడు. ఎందుకైనా మంచిదని పాతిక అడుగుల దూరం వెనక్కి వెళ్ళి పోయాడు.

దూరదూరంగా నిలబడిన దియోబీలందరూ నాయకుని చుట్టూ గుమికూడటాన్ని చూసింది నాయకుడు కూతురు.

'అందరూ కలిసి ఒకేసారి వచ్చిపడితే ఎలా?' అని అడిగింది షాడోని.

'ఒక్కసారిగా అంతధైర్యం వాళ్ళకి రాదు... కాస్తంత సమయం పడుతుంది. ఈ లోపల మనం ఇంకాస్త లోపలికి వెళ్ళిపోవచ్చు' అంటూ బండల మధ్య భాగంలోకి నడక మొదలు పెట్టాడు షాడో.

తీరికగా నిలబడిన తన వాహనం దగ్గరికి పరిగెత్తి, దాని నడుముకు బిగించి తీసుకువచ్చిన ఒక చర్మపు సంచినీ తీసుకుంది నాయకుడి కూతురు.

నీళ్ళ తిత్తి వున్నది అందులో... ఒకటి రెండు పూటలకు సరిపడే ఆహారం కూడా వున్నది.

గుంపుగా నిలబడి వున్న దియోబీలు అందరూ ఒకేసారి బండల మధ్యకు పరిగెత్తుకు వస్తే ఎదిరించటం చాలా కష్టమనే మాట మరోసారి మనసులో మెదిలి, మ్లానమైపోయింది ఆమె వదనం.

అసలు అటువంటి పని ఏమీ జరగదని ఖచ్చితంగా తెలిసినట్టు నిరామయంగా నడిచిపోతున్న షాడోని చూసేసరికి కారం రాసినట్టు చిమ చిమ లాడింది ఆమె శరీరం.

'నువ్వు అనవసరంగా నీ అందమైన ఆలోచనల్ని అతిగా కష్టపెట్టుకో బోకు. ఇప్పటికిప్పుడు వాళ్ళు రారు... చీకటిపడిన తర్వాత వస్తారు..' ఆమె ఆలోచనలు తనకు అర్థం అయినట్లు కొంచెం బిగ్గరిగానే చెప్పాడు షాడో.

**మహమ్మద్ తిరిగి చున్నీని విసరటం, అతను దాన్ని పట్టుకోవడం, ఇసుకలో కూరుకుపోతున్న బిందుని, పాదాలను పట్టుకుని గంగారాం బయటికి లాగటం ఒకేసారి జరిగిపొయ్యాయి. ఇసుకలో నుంచి బయటికి వచ్చిన వెంటనే నాయకుడి కొడుకు చేసిన మొట్టమొదటి పని, ముందుకు వంగి బిందు పాదాలకు సలాం చేయడం.**

రెండే రెండు క్షణాల తర్వాత అతను చెప్పినట్లే జరగటాన్ని చూసి ఆశ్చర్య పోయిందామె.

గుంపుగా వున్న దియోబీలందరూ తమ వాహనాల మీది సరంజామా అన్నిటినీ కిందికి దించి, బండలకు దూరం గానే మకాం పెట్టటం మొదలు పెట్టారు.

'వాళ్ళు చీకట్లోనే కదులుతారని నీకు ఎలా తెలుసు? నీకు భవిష్యత్‌ని చూడటం వచ్చా?' పరిగెత్తుకుంటూ పోయి షాడోని కలుసుకుంటూ అడిగిందామె.

నవ్వాడు షాడో. నవ్వుతూనే ముందుకు సాగాడు. ఆ నవ్వుని ఇంకోసారి చూడాలన్న కోరిక ఎందుకో వున్నట్లుండి కలిగింది ఆమెకు. కనురెప్పలు బరువెక్కినట్లు గుండెల్లో ఏదో గుబులు మొదలయినట్లు, అంతకు ముందు లేని ఏవో ఆలోచనలు చెలరేగటం ఆరంభం అయింది.

తలను గట్టిగా విదిలించి అతి ప్రయత్నం మీద ఆ భావాలను అణిచి వేసుకున్నది ఆమె. ఎక్కడినించి వచ్చాడో, ఏ దేశం వాడో, ఏ జాతికి చెందినవాడో తెలియని ఆ పరదేశీ ఎంత ఆకర్షణీయంగా వున్నా, నాయకుడి కూతురైన తను ఆ విధంగా బలహీనపడిపోకూడదు. తమకానికి లొంగి పోకూడదు. బెట్టును వదిలి పెట్టకూడదు.

ఒకటికి పదిసార్లు ఆ మాటల్నే వల్లె వేసుకుంటూ నడిచిందామె షాడో వెనుక... అరగంట తరువాత అడిగాడు షాడో.. 'నువ్వు చెప్పిన రాతి స్తంభం ఎక్కడ వుంటుందో చెప్పగలవా?'

ఆకాశంలోకి చూసింది ఆమె. తమ చుట్టూ వున్న బండలను జాగ్రత్తగా పరిశీలించి, ఒక మైలు దూరంలో నిట్టనిలువుగా వున్న చిన్న పర్వత శిఖరాన్ని అతనికి చూపించింది.

'జంజీర్ గుట్టలకు అది కేంద్ర బిందువు. దాని ప్రక్కనే ఆ స్తంభం వుంటుందని మా తాత నాకు చెప్పాడు. నేను ఎన్నడూ ఇటుకేసి రాలేదు. ఇనుప వస్తువులన్నిటినీ ఆకర్షించి తనుకు అంటించుకునే దెయ్యపు రాళ్ళు వున్నాయి కదా ఇక్కడ' అంది.

అయస్కాంత శిలల ముఖ్య లక్షణమే ఆ ఆకర్షించటం అని ఆమెకు వివరంగా చెప్పలేదు షాడో... ఆమె చూపించిన గుట్టకేసి నడక మొదలు పెట్టాడు.

***

తనకంటె రెండింతలు లావుగా వున్న వ్యక్తిని చూశాడు తూటాలు లేని తుపాకీని పట్టుకుని తనవారికి కాపలాగా నిలబడిన గంగారాం. తుపాకీని వెనక్కితిప్పి అతని తలను పగలగొట్టాలో వద్దో అతను తేల్చుకునే లోపల ఆ లావుపాటి మనిషి వెనకే ప్రత్యక్షం అయ్యాడు సన్నగా రివట మాదిరిగా వున్న యువకుడు ఒకతను.

'మనం దూదీ గుట్ట దగ్గరికి పోవాలి. పాడుపడిన రాతి స్తంభం ఆ గుట్ట పక్కనే వుంటుంది' దూరంలో

స్తున్న ఒక కొండగుట్టను చూపిస్తూ లావుపాటి
తో అన్నాడు అతను.
మహమ్మద్ తమకు చెప్పిన దేబాసీ అంటే ఆ లావు
మనిషే అయి వుంటాడని ఊహించాడు
రాం. ఆ రివట మాదిరిగా వున్న కుర్రాడు అచితా
నాయకుడి కొడుకై వుంటాడని కూడా అనుకు
.
వారిద్దరి గురించి యథాలాపంగా చెప్పాడేగాని,
వల్ల తమకు ముప్పు వుందని మహమ్మద్ చెప్ప
ముప్పేగనుక వుండి వుంటే మహమ్మద్ అంత
గా పడుకుని గురకలు తీయడు.
రెయిట్ చేయటానికే నిశ్చయించుకున్నాడు
రాం. వాళ్ళు తమను గమనించి అనవసరమైన
క్షన్స్ చూపిస్తే అప్పుడు ఆలోచించు కోవచ్చని
ంచుకుంటూ, కామ్‌గా నిలబడిపోయాడు.
చుట్టూ చూస్తూ నడుస్తున్న ఆ యువకుడు
ట్టుండి ఆగిపోయాడు.
ఎందుకు ఆగావ్?' అడిగాడు లావుపాటి మనిషి.
ఎవరో మనల్ని చూస్తున్నట్టు అనిపిస్తోంది' తమ
ట్టా వున్న బండ రాళ్ళ వంక పరిశీలనగా చూస్తూ
డు యువకుడు.
'దెయ్యాలు తప్ప నరమానవుడు ఎవడు కని
ని ప్రదేశం... నిన్ను నాకు విక్రయించిన దియోబీ
కూడా ఇక్కడికి రావటానికి వెనుకంజ వేస్తారు..'
డు లావుపాటి మనిషి.
'అయినా సరే. నాకు అనుమానంగా వుంది' పట్టు
గా అన్నాడు యువకుడు.
'అనుమానం గినుమానం జాన్తానై. ఏదో ఒక
తో నన్ను తప్పించు కోవటానికి చూడకు... నాకు
తి స్తంభాన్ని చూపిస్తానని మాట ఇచ్చావు. నిన్ను
జీర్‌లో అమ్మి పారేయకుండా నా వెంట తీసుకు
ంది అందుకే. ఇప్పుడు మాట తప్పుతావా?'
ంగా అడిగాడు లావుపాటి మనిషి.
'మాట తప్పటం మా అచితా తండాలో ఇంతవ
జరగలేదు. నీకు ఆ స్తంభాన్ని చూపించి తీర
' కోపంగా చెప్పి ముందుకు అడుగు వేశాడు
వకుడు.
తనలో తాను నవ్వుకుంటున్నట్టు తల ఊపుతూ
వెనకే అడుగులు వేశాడు లావుపాటి మనిషి.
పాతిక అడుగుల ఎత్తున్న రెండు బండల మధ్యకు
వారిద్దరూ కను మరుగు అవగానే వెనక్కి

తిరిగాడు గంగారాం - విషయాన్ని వెంటనే బిందుకు రిపోర్ట్ చెయ్యటానికి.

వెనక్కి తిరిగిన మరుక్షణం అతని ఆశ్చర్యానికి అంతులేకుండా పోయింది. ఎందుకంటే నిద్రపోతూ వుండాల్సిన అతని సహచరులు అందరూ పూర్తి మెలకువతో అతని వెనక్కి వచ్చి నిశ్శబ్దంగా నిలబడి వున్నారు.

'వాళ్ళని బెదిరించి మంచి అవకాశాన్ని మిస్ చేస్తావని భయపడ్డాను... మనం అట్టే శ్రమ పడకుండా వాళ్ళు ఆ స్తంభం దగ్గరికి మనల్ని తీసుకు పోతారు' గంగారాం భుజం తడుతూ మెచ్చుకుంది బిందు.

నీది పెద్ద మొద్దు బుర్ర అని నేను అనుకుంటూ వుండే వాడిని. పరవాలేదు భాయీ... నీకు తెలివి తేటలున్నాయి' అన్నాడు మహమ్మద్.

తుపాకీ మడమతో అతని తల మీద లాగి పెట్టి కొడితే ఎలా వుంటుందోనని ఆలోచించాడు గంగారాం. అతని ఆలోచన పూర్తి కాక ముందే, 'పదండి... మనం వాళ్ళని అనుసరిద్దాం' అని ఎనౌన్స్ చేసింది బిందు.

గుర్రాల మీది నించి దింపిన ఆహార పదార్థాల్లో అంతకుముందు ఆరగించగా మిగిలినవి పట్టుకున్నది యాసుకీ...

తమ అడుగుల శబ్దం ముందు వెళుతున్న వారికి వినబడకుండా మెత్తగా అడుగులు వేస్తూ ప్రయాణం ప్రారంభించారు అందరూ.

***

'ఆగండి... అందరూ ఆగిపోండి' నడుస్తూ నడుస్తూ వున్న వాడు కాస్తా ఉన్నట్లుండి ఆగిపోయి తన వారిని హెచ్చరించాడు మహమ్మద్.

ఎత్తినపాదాల్ని అడుగు ముందుకు వేయకుండానే వెనక్కి తీసుకుని, విచిత్రంగా చూశారు అందరూ అతనివంక.

ముందుకు వంగి కింద వున్న మట్టిని చేతుల్లోకి తీసుకుని గట్టిగా వాసన చూశాడు మహమ్మద్. ఏదో అర్థం అయినట్లు తల విదిలిస్తూ లేచి నిలబడ్డాడు.

'నీలో నువ్వు మాట్లాడుకోబోకు. విషయం ఏమిటో మాకు కూడా చెప్పు' అసహనంగా అన్నాడు గంగారాం.

'మట్టి దుర్వాసన వస్తోంది. ఈ చుట్టుపక్కల ఎక్కడో. ఊబి నేల వుంది. అడుగు వేస్తే అధః పాతాళానికి వెళ్ళిపోతాం' అన్నాడు మహమ్మద్.

'వర్షం బొట్టు అంటే ఎట్టా వుంటుందో తెలియని చోటు ఇదని నువ్వే చెప్పావు. తడి తగలకుండా ఊబి నేలలు ఎలా పుడతాయి బే మహమ్మదు? నువ్వు అనవసరంగా భయపడుతున్నావ్' వెక్కిరింపుగా అన్నాడు గంగారాం.

కోపంగా చూడబోయిన మహమ్మద్‌ని చేయెత్తి ఆపేసింది బిందు. 'మా గంగారాంకి చిన్నపిల్లలకీ తేడా లేదు. తనకు తెలిసిందే విద్య తెలియంది మిధ్య అనుకుంటాడు. నువ్వు వివరంగా చెప్పు' అన్నది.

'ఇసుక మేడమ్... సన్నపాటి ఇసుక లూజు లూజుగా పెద్ద పెద్దగోతుల్లో పేరుకుని వుంటుంది. పాదం పడగానే ఆ బరువుకు లోపలికి కుంచించుకుపోతుంది. ఎడారి భూమిలో ఊబులంటే అవే. తడి తగలాల్సిన అవసరం లేదు' వివరంగా చెప్పాడు మహమ్మద్.

'మరి నీకంటే నాకంటే లావుగా వున్న ఆ పర్సనాలిటీ -' అనబోయాడు గంగారాం.

'వాడి పేరు దేబాసి... ఎడారి అంచుల్లో -' అని సమాధానం ఇవ్వబోతున్న మహమ్మద్ వంక విసురుగా చూసింది బిందు.

'ఆర్గ్యుమెంట్లు వద్దు. సూటిగా చెప్పు' అని ప్రాంప్ట్ చేసింది.

''ఊబి నేలలు ఏర్పడి వున్న ప్రదేశం ఇది... ఇక్కడికిక్కడ వున్నాయని అనటం లేదు. ఎందుకైనా మంచిది మనం ఇంకోదారి వెతుక్కోవటం' అని మహమ్మద్ చెపుతూ వుండగానే - బిగ్గరగా వినవచ్చింది ఒక అరుపు.

'చచ్చిపోతున్నాను. నేనూ చచ్చిపోతున్నాను - కాపాడు - నన్ను కాపాడు'

అదిరిపడినట్లు ఒకళ్ళ వంక ఒకళ్ళు చూసుకున్నారు మహమ్మద్ బృందం.

'నా మాట నిజం అయింది. ఆ దేబాసీగాడు ఇసుకలో కూరుకు పోయాడు' అంటూ ముందుకు అడుగు వేశాడు మహమ్మద్.

అతని కంటె ముందుగా తను దేబాసి దగ్గరికి పోవాలన్న తపనతో కొంచెం వేగంగా అడుగులు వేశాడు గంగారాం.

పది అడుగులే వేశాడు అతను. పదకొండోది వేయబోతుండగా - బలమైన చెయ్యి ఏదో తన పాదాల్ని పట్టుకుని కిందికి గుంజినట్లు అనిపించింది.

మహమ్మద్ చెప్పింది నిజమేనని వెంటనే తెలిసిపోయింది అతనికి. ఊపిరి బిగపట్టి ఒక్కసారిగా గాలిలోకి ఎగిరాడు.

పాదాలు పూర్తిగా ఆ ఊబికి పట్టుబడక ముందే కదలటం వల్ల సులువు గానే పైకి లేవగలిగాడు... బండ

## హన్సిక హవా!



తెలుగులో హన్సిక నటించిన 'దేనికైనా రెడీ' మంచి సక్సెస్ సాధించిన అనంతరం ఇటు టాలీవుడ్, అటు కోలీవుడ్‌లలో హన్సిక హవా కొనసాగుతోంది. ఇటీవల తమిళంలో కార్తి సరసన నటించే అవకాశాన్ని చేజిక్కించుకుంది. ఈ సినిమాకు మొదట రిచాను అనుకున్నా కొన్ని కారణాల వలన ఇది హన్సిక చేతికి వచ్చింది. ఇక తెలుగులో సిద్ధార్థ్‌తో తిరిగి జత కట్టనుంది. తెలుగులో రెండు, తమిళంలో రెండు సినిమాలు అంగీకరించిందని అంటున్నారు.



జోక్స్...



రమణ ఆ రోజే ఓ
ఫ్ట్‌వేర్ కంపెనీలో
డు. ఉదయం నుంచి
యంత్రం వరకూ కదల
డా కూర్చుని పనిచేసిన రమణని చూసి ముచ్చట
ఆ కంపెనీ మేనేజర్ ఇలా అడిగాడు...
మేనేజర్: పొద్దుట నుంచి చాలా కష్టపడినట్టు
వు?
రమణ: సార్! కీబోర్డ్‌లో ఎబిసిడిలు అడ్డదిడ్డంగా
ంటే ఒక ఆర్డర్‌లో సర్దేశాను సార్!



## మధుబాబు



# హంటర్ షాడో

'అయ్యబాబోయ్... ఉన్నట్లుండి మాయం అయిపోయాడు... ఎందుకని?' ఆశ్చర్యంగా అంటున్న గంగారాం వంక ఒకసారి చూసి, నాయకుడి కొడుకు కేసి తిరిగాడు మహమ్మద్.

ప్రత్యేకంగా పని కట్టుకుని అతను అడగ వలసిన అవసరం లేకుండా దేబాసి ఎందుకు మాయం అయిపోయాడో – కారణాన్ని వివరించాడు ఆ కుర్రవాడు.

'కొన్ని రోజుల క్రితం మాకు ఆ దియోబీ గాళ్ళకి పోట్లాట జరిగింది. నాకు తలమీద దెబ్బ తగిలి కింద పడిపోయాను. తెలివి వచ్చేసరికి ఆ రాక్షసులకి బందీ అయినట్లు తెలిసింది' అంటూ జరిగింది చెప్పటం మొదలు పెట్టాడు.

పూర్తిగా చెప్పేదాకా ఆగలేదు మహమ్మద్. 'వాళ్లు నిన్ను తీసుకుపోయి ఈ దేబాసీగాడికి అమ్మేశాడు. అవునా?' అని అడిగాడు.

అవునని తల ఊపాడు నాయకుడి కొడుకు.

'మీ తండాతో దేబాసీ గాడికి మంచి సంబంధాలున్నాయి. మీ తండ్రి తాతలతో కలిసి వాడు కబాబులు తిన్నాడు. ఆ విశ్వాసం ఏమయింది?' ఆశ్చర్యంగా అడిగాడు మహమ్మద్.

'విశ్వాసం అవిశ్వాసం మంచి చెడు మొదలయిన మాటలతో వాడికి అవసరం లేదు. వాడికి కావల్సిందల్లా కేవలం డబ్బు మాత్రమే. ఆ డబ్బు వస్తోంది అంటే వాడు తన సొంత కూతురినయినా తీసుకుపోయి టాంజీర్ మార్కెట్‌లో అమ్మకానికి పెట్టేస్తాడు' కచ్చగా అన్నాడు నాయకుడి కొడుకు.

'అడిగితే నిన్ను విడిపించుకోవడానికి మీ నాయన ఎంత డబ్బయినా తీసుకు వచ్చి దేబాసి పాదాల ముందు గుట్టుగా పోస్తాడు. నిన్ను చూడ గానే వాడు మీ నాన్నకి కబురు పెట్టకుండా రహస్యంగా వుంచటానికి కారణం ఏదో వుండే వుంటుంది. అదేమిటో చెప్పు' వెంటనే అడిగాడు మహమ్మద్.

'కారణం అంటూ ప్రత్యేకంగా ఏమీ లేదు. ఈ మధ్యకాలంలో దేబాసీకి శాకోబా అనే ఒక విచిత్రమైన మనిషితో పరిచయం అయింది. ఈ ఎడారిలో ఎప్పటి నించో వుంటుందని అందరూ అనుకుంటున్న పాత కాలపు ఆలయాన్ని కనిపెట్టి తనకు తెలియచేస్తే, అడిగినంత ధనం ఇస్తానని చెప్పాట్ట ఆ శాకోబా. తనకు ఆ ఆలయాన్ని చూపిస్తే నాకు విముక్తి కలుగుతుందని దేబాసి బేరం మొదలు పెట్టాడు. బానిసగా జీవితాంతం బతికే కంటే ఆ ఆలయాన్ని వెతికి అతనికి చూపించటమే మంచిదని నాకు అనిపించి వెంట వచ్చాను! చెప్పాడు నాయకుడి కొడుకు.

'ఆ ఆలయం ఎక్కడ వున్నదో తెలుసుకోవటం కోసమే ఆ శాకోబా నన్ను కూడా బంధించి చిత్రహింసలు పెట్టాడు... నేను వాడి దగ్గర బందీగా పడివున్న సంగతి ఈ దేబాసీ గాడికి తెలుసు. గొంతు పిసికి చంపేస్తానని భయపడినట్లున్నాడు. అందుకే పారిపోయాడు' దేబాసీ అంతర్ధానానికి తనకు తోచిన రీజన్‌ని అందరికీ వినిపించాడు మహమ్మద్.

### జరిగిన కథ

థగ్గుల కాలం నాటి హత్యలు తిరిగి విజృంభించ డానికి కారణం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి వెళ్ళాడు షాడో. వింజారాకోటలో థగ్గుల స్థావరాన్ని కని పెట్టి, కొంత సమాచారం రాబట్టి వారి నుండి తప్పించుకుంటాడు.

'థగ్గులు జీవ బలులు చేసి, ఈ ప్రపంచాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు క్షుద్రపూజలు చేస్తూ సైనిక బలాన్ని సమకూర్చుకుంటూ ఉంటారు.

అపార ధనరాశులు ఇచ్చే విలువైన వజ్రాన్ని సంపాదించేందుకు శాకోబా, కాళికాలయం ఎక్కడుందో కనిపెట్టే ప్రయత్నాలు ప్రారంభించాడు. బిందూ,గంగారాం,మహమ్మద్‌లు శాకోబానుంచి తప్పించుకుని ఫజియా ఎడారిదార్లో పారిపోతూ ఎడారి ఆగంతకులకు పట్టుబడతారు. ఈలోపు యాసుకీ వాళ్ళని కలుసుకుంటుంది. వారంతా మళ్ళీ తప్పించుకుని కాళికాలయం వైపు వెళతారు.

మరోవైపు అచితా తండాల ఆశయం పొందిన షాడో ఆ తండా నాయకుడి కూతురుతో కలిసి గుర్రాలపై కాళికాలయంవైపు బయలుదేరతాడు.



'ఎవడు ఎట్లాపోయిన మనకి అనవసరం. మరో సారి ఆ దియోబీలు మన మీదకి రాకముందే వచ్చిన పని పూర్తిచేసుకోవటం బాగుంటుంది. ఎవరికీ కనిపిం చని ఆ ఆలయాన్ని ఇప్పుడు మీలో ఎవరు మాకు చూపి స్తారు?' అతని వంకా, నాయకుడి కొడుకు వంక చూస్తూ అడిగింది బిందు.

నాయకుడి కొడుకు, మహమ్మదు ఇద్దరూ కలిపి ఒకే సారి దూరంలో వున్న కొండగుట్ట కేసి చేతులు చూపిం చారు.

'అది ఉంటే గింటే ఆ గుట్టకి దగ్గర్లోనే వుంటుంది. అక్కడ గనుక అది లేకపోతే ఇప్పటిదాకా అందరూ చెప్పుకుంటున్న కథలన్నీ వట్టి కల్పితాలని అర్థం' అని కూడా చెప్పారు.

'నేను మా గురువుగారితో కలిసి ఎన్నోసార్లు ఎన్నెన్నో గాలి మాటల్ని పట్టుకుని పిచ్చివాడిలా చక్కర్లు కొట్టాను. ఇటువంటి గాలివన్నర మాటని మాత్రం ఎప్పుడు వినలేదు..' తల తడుముకుంటూ అన్నాడు గంగారాం.

అతని గురువుగారి ప్రసక్తి వచ్చేసరికి ఒక్కసారిగా మ్లానమయింది బిందు వదనం. అంతలోనే తనను తాను సంబాళించుకున్నది ఆమె.

'సరిసరి... వెతికి చూస్తే తప్ప నిజమో కాదో తెలియదు... కాలాన్ని వృథా చేయకుండా పని మొదలు పెట్టటం బాగుంటుంది' అంటూ హెచ్చరించింది అందర్నీ.

ఎడారిలో పుట్టి పెరిగిన తనవే లోపలికి లాక్కో బోయిన ఇసుక ఊబికి ఎడంగా వున్న బండరాళ్ళ మధ్యకు దారితీశాడు నాయకుడు కొడుకు.

'నువ్వు మాతో రావల్సిన అవసరం లేదు బే... నువ్వు ఏమైపోయావో తెలియక అల్లాడి పోతూ వుంటారు నీ తల్లిదండ్రులు... నువ్వు వెనక్కి పోయి వాళ్ళకి కనిపించటమే న్యాయం... ఇంకోసారి ఆ దియోబీలకి గాని, డేటాసీ గాడికి కాని దొరికావంటే



మధుబాబు

21

# హంటర్ షాడో



ఆలస్యం చేస్తే ఆ సంభాషణ హద్దులు దాటి ఇంకా చాలా దూరం వెళ్ళి పోతుందనే అనుమానం కలిగినట్లుంది - వెంటనే కలుగచేసుకున్నారు ప్రైమ్ మినిస్టర్.

'ఆవేశ కావేశాలకు గురి కావాల్సిన సమయం కాదు ఇది. ప్రశాంతంగా ఈ సమస్యను అధిగమించటం ఎలాగో చర్చించవలసిన టైమ్.... కొంచెం సమయం కావాలని మినిస్టర్ గారు అడుగుతున్నారు కాబట్టి - ఇచ్చి చూద్దాం. తిరిగి మళ్ళీ ఈ సాయంత్రం అందరూ కూర్చుని మాట్లాడు కుందాము' అంటూ ఆ సమావేశం అప్పటికి ఎండ్ అయిపోయి నట్లు ప్రకటించారు.

'సరిహద్దుల దగ్గర ఉద్రిక్తతలు తీవ్రతరం అయిపో తున్నాయి. సరయిన ఆర్డర్స్ కోసం మన ఆర్మీ హెడ్స్ ఎదురు చూస్తున్నారు' ఆ మాటలు తనకు రుచించనట్లు వెంటనే అబ్జెక్ట్ చేశారు డిఫెన్స్ మినిస్టర్.

'నో ప్రాబ్లెమ్. ఎటువంటి పరిస్థితినయినా ఎదుర్కో వటానికి సిద్ధంగా వుండమని చెప్పండి. అవసరం అయితే మేము కాబినెట్ మీటింగ్ ఏర్పాటుచేసి రాష్ట్రప తికి పరిస్థితిని ఎక్స్‌ప్లెయిన్ చేస్తాం' అంటూ చైర్లో నుంచి లేచి వెనుకభాగంలో వున్న తమ ఆంతరంగిక మందిరం లోకి వెళ్ళిపోయారు ప్రైమ్ మినిస్టర్.

స్పెషల్ బ్రాంచి అధికారులు, మిలటరీ ఎడ్వయి జర్స్ కొంతమంది ప్రముఖులు అనుసరిస్తుండగా సమా వేశమందిరంలో నుంచి బయటికి వెళ్ళిపోయారు డిఫెన్స్ మినిస్టర్ - విసురుగా.

తీవ్రమైన ఆలోచనలతో సతమతమవుతూ అందరి కంటే ఆఖరున అక్కడి నుంచి బయటికి పోబోయిన హోమ్



మినిస్టర్ గారిని, వెంటనే ఆపి, పి.ఎం. గారి మందిరం వైపు తల ఊపాడు ఒక సెక్రటరీ.

'నాకు నిజం ఏమిటో తెలియాలి... అసలు అక్కడ జరుగుతున్నది ఏమిటి?' లోపలికి వచ్చిన వెంటనే హోమ్ మినిస్టర్ గారిని సూటిగా అడిగారు ప్రధానమంత్రి.

ఐదయతుల్లా వచ్చి తనను హెల్ప్ అడగటం దగ్గర్నించి మొదలు పెట్టి, అప్పటివరకు తమకు తెలిసినంత వరకు జరిగిన సంఘటనల్ని సవివరంగా ఏకరువు పెట్టారు హోమ్ మినిస్టర్.

'అదే సమస్య ఇక్కడ మొదలైవుంటే ఈపాటికి కార్చిచ్చుమాదిరి దేశ మంతా వ్యాపించి వుండేది. ఏపీ పాట లేకుండా సమాజంలోని ఒడిదుడుకుల్ని సాకుగా తీసుకుని, అనవసరమైన కల్లోలాల్ని సృష్టించే అధములు చాలా మంది వున్నారు మన దేశంలో. వాళ్ళకు ఆ అవసరం ఇవ్వకూడదనిపించింది. అక్కడి సమస్య సరిహద్దుల్ని దాటి మన దాకా రాకముందే అడ్డుకోవాలని అనిపించింది' అంటూ గాఢంగా నిట్టూర్చారాయన.

'వెళ్ళింది షాడో అయినప్పుడు మనం అధికంగా ఆరాట పడవలసిన అవసరం లేదు' సాలోచనగా అన్నారు ప్రధానమంత్రి.

'వెళ్ళింది షాడో గనుకే ఈ ఆరాటం – సమస్యను శాంతింప చేయటం కాదు. సమూలంగా పెకలించి సర్వనాశనం చేసేస్తాడు. ఆ చేయటంలో ఎటువంటి ఉద్రిక్తలు ఎదురయినా కొంచెంగా కూడా లెక్క చేయడు' మరింత గట్టిగా నిట్టూరుస్తూ చెప్పారు హోమ్ మినిస్టర్.

తెల్లటి పల్వరుస తళుక్కుమని కనిపించేటట్లు పెద్దగా నవ్వారు ప్రధాన మంత్రి. 'నా ఆరాటం అణిగిపోయింది... నాకు ఎటువంటి సందేహాలు లేవు. ఈ సమస్యను నేను ఇక్కడ 'హేండిల్ చేస్తాను. అక్కడి విషయాలు మీరు చూసుకోండి.. 'హేవ్ ఎ గుడ్ టైమ్' అంటూ మాటలు ముగిసినట్లు తల ఊపారు.

సమావేశానికి వస్తూవస్తూ దారి మధ్యలో గల్లంతయి పోయిన కులకర్ణి గారి గురించి బయట పెట్టలేదు హోమ్ మినిస్టర్ గారు. తలవంచి అభివాదం చేసి ఆ గదిలోనుంచి బయటికి వచ్చేశారు.

***

నడుస్తూ నడుస్తూ వున్నవాడు కాస్తా చటుక్కున ఆగి చుట్టూ చూశాడు షాడో. తల వంచుకుని అతని వెనకే వస్తున్నది నాయకుడి కూతురు. అతను అంత సడన్‌గా ఆగిపోతాడని అనుకోకపోవడం వల్ల అతని మీద పడిందామె. బాలెన్స్ నిలబెట్టుకోవటానికి ప్రయత్నం చేస్తూ, ఒక అడుగు అవతలికి వేసింది.

జర్రున జారిపోయింది. ఆమె పాదం పడిన ప్రదేశం లోని ఇసుక... కన్ను మూసి కన్ను తెరిచేంతలో, మోకాలి లోతుకు దిగబడిపోయింది కాలు.

'అయ్యయ్యో...' అని ఆమె అరిచేలోపల, చటుక్కున చేయిజాచి బలంగా కౌగిలించి పట్టుకున్నాడు షాడో.

అంత ప్రమాదకర పరిస్థితిలో ఆ ఆలింగనం ఏదో రకమైన అనుభూతిని కలిగించింది ఆమెకు. అర మూసిన కనులతో అలాగే కదలకుండా వుండిపోయింది.

'చూసి నడవాలని నేను పనికట్టుకుని చెప్పాల్సిన అవసరం లేదు. ఇది ఎలాంటి ప్రదేశమో నా కంటె నీకే ఎక్కువగా తెలుసు..' కోపంగా అంటూ ఆమెను బొమ్మ మాదిరిగా ఎత్తి ఇవతలగా నిలబెట్టాడు షాడో.

వేడిగా వెలువడసాగాయి నాయకుడి కూతురి నిట్టూర్పులు. 'నడవటాన్ని ఆపి ఇక్కడే కొద్దిసేపు విశ్రాంతి తీసుకుందాం..' అతని మీద పడి పోతున్నట్టుగా ముందుకు వాలుతూ చెప్పింది.

పాంటు జేబుల్ని తడుముకున్నాడు షాడో సిగరెట్‌కోసం. ఎప్పుడో అయి పోయాయవి. చూసుకోకుండా జేబులోకి నెట్టుకున్న ఖాళీ పాకెట్ బయటికి వచ్చింది. దానివంక ఒకసారి ఉసూరుమన్నట్టు చూసి, అవతలికి విసిరేశాడు.

'రా... పక్కకి రా..' మరింత తమకంగా అంటూ అతని భుజాల్ని గట్టిగా పట్టుకున్నది నాయకుడి కూతురు.

ఆలోచించే వ్యవధి లేదు. ఆమె ఆత్రుత చాలా హెచ్చుమోతాదులో కనిపించటం మొదలయ్యేసరికి, తనకు తెలియకుండానే, చాచిపెట్టి చెంప మీద బలంగా కొట్టాడు షాడో.

అదిరిపడిందామె... అంతలోనే ముంచుకు వచ్చింది కోపం. 'నన్నే కొడ తావా? ఎంత ధైర్యం? నీ అంతు చూస్తాను' అంటూ తన దుస్తుల్లో వున్న చిన్న పిడిబాకుని బయటికి లాగింది.

'ఎడారిలో గురకలు నా ప్రాణాలు తీయకుండా కాపాడి మీ తండాకి తీసుకుపోయిన ప్రాణదాతవి... మీ ఉప్పు తిన్నాను.. మీకు ద్రోహం చేయటం నాకు ఇష్టం లేదు... బాగా ఆలోచించుకో నిలబడిన చోటి నించి కదలకుండా, ఆమెను అడ్డుకునే ప్రయత్నం కూడా మొదలు పెట్టకుండా కామ్‌గా అన్నాడు షాడో.

ఎర్రబడిపోయిన ఆమె వదనం ఒక్కసారిగా విపరీతమైన సిగ్గుతో కిందికి వాలిపోయింది.

'కంటికి కనిపించని ప్రమాదాలు మనల్ని కమ్ముకుంటున్నాయని తెలిసిన సమయాల్లో ఎక్కడెక్కడో అణిగిమణిగి వుండే అల్పభావనలది పై చెయ్యి అవుతూ వుంటుంది ఒక్కోసారి. సిగ్గుపడవలసిన అవసరం లేదు..' అంటూ వెనుతిరిగి మళ్ళీ నడకను కంటిన్యూ చేశాడు షాడో.

అతను తనను వెక్కిరించకుండా అలా కామ్‌గా ముందుకు సాగటాన్ని చూసి ఆశ్చర్యపడుతూ అనుసరించింది నాయకుడి కూతురు.

పది అడుగులు కూడా వేయకముందే గుర్తుకు వచ్చింది ఆమెకు. అంతకు ముందు షాడో సడన్‌గా ఆగిపోయిన సంగతి.

'ఎందుకు ఆగావ్? ఏం కనిపించింది నీకు?' అని అడిగింది వెనుక నుంచి.

ఆమెకు సర్దిచెప్పే సమయంలో తను కూడా ఆ విషయాన్ని మర్చిపోయిన సంగతి వెంటనే గుర్తుకు వచ్చింది షాడోకి. క్షణం కూడా ఆలస్యం చేయలేద తను. 'కమాన్ బేబీ... కమాన్' అని ఆమెను హెచ్చరించి, దగ్గర్లో వున్న ఒక పెద్ద బండరాయి మీదికి, అక్కడినించి దాని వెనుకవున్న రాతి నేల మీదికి దుమికాడు.

అప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది. తాచుపాముల మాదిరి మెలికలు తిరుగుతూ రివ్వురివ్వున వచ్చి అతని మెడకు చుట్టుకున్నాయి రెండు పొడవాటి పగ్గాలు.

'మైగాడ్... పారిపో... మనం వచ్చిన దారిలో నుంచి దూరంగా పారిపో' ఆ పగ్గాలను వదిలించుకోవటానికి ప్రయత్నం చేస్తూ, నాయకుడి కూతుర్ని హెచ్చరించే ప్రయత్నం చేశాడు.

అతను చూస్తుండగానే దూసుకువచ్చాయి ఇంకో రెండు తాళ్ళు. నాయకుడి కూతురు మెడను కూడా చుట్టుకుని కిందికి లాగాయి.

ఊపిరి తీసుకోవటానికి విఫల ప్రయత్నం చేస్తూ, ఆ తాళ్ళను విసిరింది ఎవరో గమనించటానికి

## జరిగిన కథ

థగ్గుల కాలం నాటి హత్యలు తిరిగి విజృంభించడానికి కారణం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి వెళ్ళాడు షాడో. థగ్గుల సమాచారం రాబడతాడు. వారి నుండి తప్పించుకుంటాడు.

'థగ్గులు ఈ ప్రపంచాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు.

ధనరాశులు ఇచ్చే విలువైన వజ్రాన్ని సంపాదించేందుకు శాకోటా ప్రయత్నాలు ప్రారంభిస్తాడు. బిందూ, గంగారాం, మహమ్మద్‌లు శాకోటానుంచి తప్పించుకుని థజియా ఎడారిదార్లో పారిపోతూ యామూకినీ కలుస్తారు. వారంతా కాళికాలయం వైపు వెళతారు.

మరోవైపు ఆచితా తండాల ఆశ్రయం పొందిన షాడో ఆ తండాలో నాయకుడి కూతురుతో కలిసి గుర్రాలపై కాళికాలయంవైపు బయలుదేరతాడు.

కాగా సిబిఐ డైరెక్టర్ కులకర్ణి మార్గమధ్యలో అదృశ్యమయ్యారు. సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులపై ప్రధానమంత్రి ఉన్నత స్థాయి సమావేశంలో చర్చిస్తారు తర్వాత...



తెలుగు కవిత్వము చెప్పం
దలచిన కవి యర్థమునకు దగి యుండెడు మా
టలు గొని వళులుం బ్రాసం
బులు నిలుపక యొగిని బులిమి పుచ్చుట చదురే?

–తిక్కన సోమయాజి

## కదలవోయి ఆంధ్రకుమారా!



కదలవోయి ఆంధ్ర కుమారా!
నిద్ర వదలవోయ్ నవయుగం
నిర్మింప సాగవోయ్
కదలవోయ్ ఆంధ్ర కుమారా!
అదిగదిగో రేయిపోయి
వేగుచుక్క వెలిగెనోయ్
సుదూరాన విశాలాంధ్ర
విజయవాణి పిలిచెనోయ్ క...

ధనగర్వం తగదనీ
కుటిలత్వం చెరుపనీ
జనులంతా ఒకటనీ
జగమంతా చాటవోయ్ క....

వరద లెన్ని వచ్చినా
కరువు లెంత హెచ్చినా
నిలిచి నిగ్రహించవోయ్
నీ ధైర్యం విడువకోయ్ క...

కారుమొగిలు బారుకొనల
కాంతిరేఖ చూడవోయ్
కలహాలను విస్మరించి
శాంతిగీతి పాడవోయ్ క....

-శ్రీశ్రీ

ప్రయత్నించాడు షాజ్.

ఫలించలేదు అతని ప్రయత్నం. ఇసుక మేటలకు తాళ్ళు కట్టి ఈడ్వ బడినట్లు వంద అడుగుల దూరం లాగబడ్డాడు అతను. పదునైన రాళ్ళు పొడుచుకుని తల ఖంగుఖంగుమని శబ్దం చేసింది. అతనికి తెలియ కుండానే స్పృహ తప్పిపోయింది.

***

'మీ దగ్గర్నించి తప్పించుకు వచ్చిన బందీలు మీకు కావాలి... అంతేనా? దియోబీల నాయకుడు ఇచ్చిన తోలు తిత్తిలోని నీటితో దాహాన్ని తీర్చుకుని, మూతి తుడుచుకుంటూ అడిగాడు దేబాసి.

'అవును... ఇంతకాలంగా మేము మహావీరుల మని తెచ్చుకున్న పేరు పాడయి పోకుండా వుండా లంటే వాళ్ళని పట్టుకుని ఎడారి గుర్రాలకు ఆహా రంగా వేసి తీరాలి. అలా చెయ్యలేకపోతే అందరూ మమ్మల్ని చూసి నవ్విపోతారు. మాకు చాలా నామోషీ అయిపోతుంది.' పళ్ళు బిగ పడుతూ కచ్చగా అన్నాడు దియోబీ నాయకుడు.

'వాళ్ళే కాదు... వాళ్ళతోపాటు అమోఘమయిన సంపదని కూడా స్వాధీన పరుచుకోవచ్చు. మీకు సగం. నాకు సగం..' అప్పటికప్పుడు ఒక మాటని అతనికి వినిపించాడు దేబాసి.

అప్పుడు అతను అలా మాట్లాడినప్పుడు గుర్తుకు వచ్చింది నాయకుడికి తరతరాలుగా తమకు తెలిసిన రహస్యం.

'అవును... ఆ నిధి... పాడుపడిన ఆలయంలోని నిధి..' ఆనందంగా అంటు వుండగానే ఏదో అను మానం వచ్చినట్లు! అది ఎక్కడ వున్నదో నీకు తెలుసా?' అని అడిగాడు.

తల అడ్డం తిప్పాడు దేబాసి. 'నాకు తెలియదు. మీరు పట్టుకోవటానికి వచ్చిన వారికి తెలుసు' అన్నాడు.

తనకు కనిపించిన బందిపోటు మహమ్మదు, అతనితో పాటుగా వున్న విదేశీయుల కోసమే ఆ దియోబీలు అటుగా వచ్చారని అనుకుంటున్నాడు అతను. తన నుంచి తప్పించుకున్న అచితా తండా నాయకుడి కొడుకు వాళ్ళతో జత కట్టాడని చెప్పకపో వటమే మంచిదని అనిపించింది అతనికి.

దియోబీల సాయంతో వాళ్ళని పట్టుకున్న తర్వాత, అన్ని విషయాలు తీరికగా ఆలోచించుకోవ చ్చని అనిపించింది అతనికి.

అతను ఆ ఆలోచనల్లో వుండగానే దియోబీల నాయకుడు అంతకు ముందు అడగని ప్రశ్నను అడ గనే అడిగాడు.

'ఎడారి అవతల నించి ఒక్క అడుగు కూడా ఇవ తలకి వెయ్యవు నువ్వు – ఈ నరక కూపంలోకి వంట రిగా కనీసం నీళ్ళ సంచీ కూడా లేకుండా ఎందుకు వచ్చావ్? ఎలా వచ్చావ్?'

'మొన్న రాత్రి నాకు ఒక కల వచ్చింది. ఈ రోజున ఈ సమయానికి ఈ గుట్టల దగ్గరికి నువ్వు వస్తావని, నిన్ను కలుసుకుంటే ఆ పాడుపడిన ఆల యపు ఆచూకీ లభిస్తుందనీ ఎవరో నా చెవిలో ఊదారు. తెల్లవారు ఝామున వచ్చింది కల. అబద్ధం అవటానికి ఆస్కారం లేదు. ఉన్న పళాన వచ్చాను. ఉరుముల తుపాను దెబ్బకి నా వాహ నాలు పారి పోయాయి. నా అనుచరులు చెల్లాచెదరై పోయారు. కాని నా కలలో చెప్పబడినట్లు నువ్వు కని పించవు' అదంతా పెద్ద దైవ మాయ అన్నట్లు భక్తిగా చెప్పాడు – అసలు విషయాన్ని కొంచెంగా కూడా చెప్పకుండా దాచిపెట్టి.

'నువ్వు కాస్సేపు దూరంగా కూర్చో.. మేము సమావేశం ఏర్పాటు చేసుకోవాలి' అంటూ తన అను చరులకు సైగ చేశాడు దియోబీల నాయకుడు.

దేబాసిని దూరంగా తీసుకుపోయి కూర్చోబెట్టి, నాయకుడి చుట్టూ గుమికూడారు వాళ్ళు.

'వచ్చిన వాళ్ళం ఎలాగూ ఇంతదూరం వచ్చాము. ఆ ఆలయం జాడలు మనకి తెలియాలని రాసిపెట్టి వుండబట్టే మనం ఇక్కడికి రావటం సంభ వించిందని నాకు అనిపిస్తోంది..' అంటూ అందరి వంకా చూశాడు అతను.

'గుట్టల్లో మన ఆయుధాలు పనిచేయవు. ఆ దుర్మార్గుడు, ఆ దుర్మార్గురాలు బండలచాటున దాక్కుని మన మీద దాడి చేస్తే?' అడిగారు కొందరు అనుచరులు.

'వాళ్ళేనా ఆయుధాలు లేకుండా యుద్ధం చేయ గలిగింది? మనం చేయలేమూ?' అడిగాడు నాయ కుడు.

నచ్చింది ఆ మాట అందరికీ. రెండో ఆలోచన లేకుండా తలలు ఊపారు. 'మన వాహనాల్ని ఇక్కడే వదిలేద్దాం. ఇక్కడ వస్తువుల్ని కూడా ఇక్కడే భద్ర పరుద్దాం..' అంటూ దేబాసీకి సైగ చేశాడు నాయ కుడు.

'మనం ఎదిరించాల్సింది ఇద్దరినే కాబట్టి నీ మాటని మేము ఒప్పుకుంటున్నాము... దొరికే సంపదలో రెండు వంతులు నాకు, నా వాళ్ళకి. నీకు ఒక వంతు మాత్రమే. అంగీకారమేనా?' అని అడి గాడు.

బందిపోటు మహమ్మద్‌తో కలిసి గుట్టల్లో కని పించిన వాళ్ళు నలుగురుగా దేబాసీకి తెలుసు. ఇప్పుడు నాయకుడి కొడుకుతో కలిసి ఐదుగురు, ముగ్గురు మగ, ఇద్దరు ఆడ.

'మరి నాయకుడు ఇద్దరే అనటం ఏమిటి?'

'ఏమిటి ఆలోచన?' అని దియోబీ నాయకుడు అడిగేసరికి, అర్థాంతరంగా తన ఆలోచనలలో నుంచి బయటపడ్డాడు దేబాసి.

'నువ్వు ఎలా చెపితే అలాగే... కాదని అనటం నాకు చేతకాదు. నీకు రెండు వాటాలు రావడం నాకు సమ్మతమే...' నడుముకు చుట్టుకున్న తోలు పట్టీని తడుముకుంటూ చెప్పాడు.

ఆ పట్టీలో భద్రపరచి వున్నది చిన్నపాటి పింగాణీ సీసా... అందులో వుంటుంది కాలకూటం కంటె భయంకరమైన విషం. రెండు రేణువుల్ని విది లిస్తే చాలు – వందమంది ప్రాణాల్ని అవలీలగా హరించివేయగల శక్తి దానికి వుంటుంది.

పాడుపడిన ఆలయం లోని సంపద కంటపడిన వెంటనే అచితా తండా నాయకుడి కొడుకుని ఆ విషం తోనే పై లోకానికి పంపించటం కోసం వెంట బెట్టుకు వచ్చాడు అతను.

ఇప్పుడు మరింతగా ఉపయోగపడబోతున్నది



### ఆంధ్రకే సరి



శ్లేషలో మాట్లాడడం కట్ట మంచికే చెల్లింది. టంగుటూరి ప్రకాశంగారితో కట్టమంచికి బాగా స్నేహం ఉండేది. వారి ప్రతిభా పాటవాలు కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కావడం కట్టమంచికి నచ్చేది కాదు. దాంతో–

''ఆంధ్రకేసరి, ఆంధ్రకే సరి అయితే ఎలా?'' అని చురకంటించేవారు.

ుదిపోటు మహమ్మద్‌ని, అతనితో పాటుగా
విదేశీయుల్ని, అందర్నీ, ఆఖరికి దియోబీ
వాళ్ళందర్ని బలి తీసుకోబోతున్నది.
ట్ల వెలుపల వదలబడుతున్న వాహనాలు
తనకు ఎంతగానో ఉపయోగపడబోతు
సంపదని వాటి మీద వేసుకుని తన నగరా
ుకుపోవచ్చు.
లోచిస్తున్న కొద్దీ అధికం అవుతున్న తన ఆనం
దియోబీ నాయకుడు పసికడితే ప్రమాదం
ని తెలిసి వుండడం వల్ల, అతి ప్రయత్నం
ాచి పెట్టుకున్నాడు అతను. తన భావాల్ని.
'గుట్టల్లోకి పోవాలని నిర్ణయించుకున్న తర్వాత
్యం చేయడం అనవసరం. కదలండి' అని
ఇచ్చాడు.
తమ వాహనాలన్నిటినీ ఒక ఇసుకగుట్ట దగ్గర
ాడు దియోబీ నాయకుడు. తన వారిని ఇద్దర్ని
కి కాపలాగా పెట్టి, మిగిలిన వారితో బండల
్కకు బయలుదేరాడు.

***

దుమ్ముతెరలు రేపుతూ సరిహద్దుల దగ్గరికి
తున్న యుద్ధటాంకుల్ని చూసి, విపరీతమైన కల
గురి అయ్యాడు ఫకీర్‌బాబా.
యుద్ధట్యాంకులు మాత్రమే కాదు, విమానాలు
ా కనిపించడం మొదలు పెట్టాయి ఆకాశంలో.
'దేశంలో వున్న సైనిక సంపత్తి అంతా సరిహ
మీదనే వుంది... ఏ సమయంలోనైనా యుద్ధం
ఆవవచ్చు...' రెప్పవేయకుండా టాంకుల వంక
తున్న ఫకీర్‌బాబాకి చెప్పాడు ఒక పౌరుడు.
కూర్చున్న ప్రదేశంలో నుంచి చటుక్కున
ాడు ఫకీర్‌బాబా. 'నేను ఒకసారి ఇదయతుల్లా
రికిపోయి రావాలి... వెళ్ళి వస్తాను' అంటూ నడక
దలు పెట్టాడు.
యుద్ధాన్ని గురించి అభిప్రాయం వెలువర్చిన
ుడి మొఖంలో తీవ్ర మైన ఆందోళన ప్రత్యక్షం
ుంది.
'కాలినడకన పోతే మీకు పది పన్నెండు గంటలు
ుతుంది. ఈ లోపల ఆయన ఎక్కడికయినా పోతే
వటం మాట్లాడడం కుదరక పోవచ్చు. నా దగ్గర
ోటార్ సైకిల్ వుంది. ఆగండి' అంటూ తన ఇంటికి
గెత్తి, పది నిముషాల తరువాత మోటార్ సైకిల్‌తో
ి వచ్చాడు.
'నీకు అనవసరమైన శ్రమ ఇస్తున్నాను'
న్నాడు ఫకీర్‌బాబా.
'మా కోసం మీరు పడుతున్న శ్రమల ముందు
చాలా చిన్నది. ఎక్కండి బాబా. ఎక్కి
ర్చోండి' అంటూ ఆయన్ని వెనకాల కూర్చోబెట్టు
వేగంగా ముందుకు పోనిచ్చాడు ఆ పౌరుడు.
అతని ఆలోచన యదార్థమని తేలిపోయింది
ాడు గంటల తరువాత. దేశ రాజధానికి వెళ్ళి
ాలన్న కోరికతో ప్రయాణం అవుతున్నాడు ఇద
ుతుల్లా. అనుకోని విధంగా తన నివాసం
ుందుకు వచ్చిన ఫకీర్‌బాబాని చూసి, సంభ్ర
ంగా ఎదురు వెళ్ళాడు.

ఈ ప్రదేశాల్లో జరుగుతున్న గొడవల్ని నివారించటానికి ఈ మధ్య నువ్వు సరిహద్దులు దాటావ్...' అతని భుజం మీద చెయ్యివేసి, అందరికీ దూరంగా తీసుకుపోతూ నెమ్మదిగా అన్నాడు ఫకీర్‌బాబా.

**అయ్యయ్యో... అని అరిచేలోపల చటుక్కున చేయి జాచి ఆమెను బలంగా కౌగలించుకుని పట్టుకున్నాడు షాదో. అరమూసిన కనులతో అలాగే ఉండిపోయింది ఆమె. ఇక్కడే కాసేపు విశ్రాంతి తీసుకుందాం. అతని మీద పడిపోతూ వేడి నిట్టూర్పులు విడుస్తూ అంది ఆమె. రా, పక్కకి రా అంటూ తమకంగా అతని భుజాన్ని గట్టిగా పట్టుకులాగింది.**

ఆశ్చర్యపడలేదు ఇదయతుల్లా. ఆయనకి ఎలా తెలిసిందోనని వితర్కించ లేదు.. 'మీకు తెలియనిది అంటూ ఏమీ వుండదు. నా ప్రయత్నం ఏదో నేను చేశాను కాని అది చాలలేదు' బరువైన కంఠంతో చెప్పాడు.

'చాలుతుంది... తన నిర్ణయాన్ని అమల్లో పెట్టేందుకు ఆ భగవంతుడు అసమర్థుల్ని ఎంపిక చేసుకోడు. సర్వసమర్థుల్నే గుర్తిస్తాడు..' అన్నాడు ఫకీర్‌బాబా.

'ఎలా బాబా? ఏ విధంగా? ఇంకో ఏడెనిమిది గంటల్లో నా ప్రయత్నం విఫలం కాబోతున్నది. యుద్ధం అంటూ మొదలయితే, అశాంతి చెల రేగుతుంది.. మన జీవితాలు దుర్భరం అయిపోతాయి. మన శ్రేయస్సు కోసం ఖర్చు చేయవలసిన సంపద మొత్తం మంటల్లో మాడి మసి అయి పోతుంది. వాతావరణమంతా కలుషితమై దుర్భిక్షం అడుగు పెడుతుంది' ఆవేదనగా అన్నాడు ఇదయతుల్లా.

'అది జరగకూడదు. జరగదు కూడా... నువ్వు వెంటనే వెళ్ళి నీ నాయకులను కొంచెం ఆగమని చెప్పు.'

'నా మాట వినేది ఎవరు?'

'మనసుపెట్టి నీ కర్తవ్యం నువ్వు నిర్వర్తించు. ఫలితాన్ని భగవంతుడికి వదిలేయ్''.

'ఈ లోపల ఈ సమస్యకు సమాధానం లభిస్తుందా బాబా?'

తలఎత్తి ఆకాశంలోకి చూస్తూ చిరునవ్వు నవ్వాడు ఫకీర్‌బాబా. 'భవిష్యత్తును నిర్ణయించాల్సింది భగవంతుడు ఒక్కడే. ఆయన నిర్ణయాలను ముందుగానే తెలుసుకోవాలని అనుకోవటం ఘోరమైన తప్పిదం, అయినా సరే నీ ఆర్తిని తీర్చటానికి నేను ముందు కాలంలోకి చూశాను. విషాన్ని మధిస్తే అమృతం ఆవిర్భవించినట్లు ఈ గందర గోళంలో నుంచి మనకు ఒక మహత్తరమైన అవకాశం లభించబోతున్నది. నా మాట మీద విశ్వాసం వుంచి నీ పని నువ్వు చెయ్యి' ఆర్ద్రంగా చెప్పాడు.

'మీరు ఇంత గట్టిగా చెప్పిన తర్వాత అనుమానపడటం అవివేకం. రండి బాబా. మీ ఎదుటే నా ప్రయత్నం నేను చేస్తాను' అంటూ ఆయన చేయి పట్టుకుని, తన భవనంలోకి తీసుకుపోయాడు ఇదయతుల్లా. మెత్తటి కుషన్ ఛైర్లో కూర్చోబెట్టి ఆయన ఎదుటే ఒక ఫోన్‌ని అందుకుని, ఒక నెంబర్‌ని డయల్ చేశాడు.

'హల్లో...' అంటూ వినవచ్చింది అవతలివైపు నుంచి అసహనంగా ఒక కంఠం. 'స్పెషల్ బ్రాంచి డైరెక్టర్ అబ్దుల్ రహమాన్ గారితో మాట్లాడాలి' అంటూ తన ఊరు పేరు చెప్పాడు ఇదయతుల్లా.

'నేనే రహమాన్‌ని. చెప్పండి' సమాధానం ఇచ్చింది అవతలి కంఠం.

'సరిహద్దుల దగ్గర ఆందోళనకి అర్థం లేదు. అసలు సమస్య మన దగ్గరే వుంది. అవతలి నుంచి ఏదీ రాలేదు... మీకు అంతగా అవసరం అయితే ప్రభుత్వానికి నేను అన్ని వివరాలు సమర్పిస్తాను. ఎందుకంటే శాంతిని కాంక్షించి నేనే స్వయంగా సమస్య అని మీరు అనుకుంటున్న వారిని ఇక్కడికి రప్పించాను'.

'మీరు చాలా పెద్ద తప్పు చేశారు.. అందుకు ఎటువంటి శిక్ష విధించ వచ్చునో తెలుసా?' కోపంగా అడిగాడు అవతలివైపు నుంచి రహమాన్. 'కమ్‌సేకమ్ ఉరిశిక్ష.. లేదా దేశద్రోహి క్రింద జమకట్టి దేశ బహిష్కరణ... అవునా?' అడిగాడు ఇదయతుల్లా.

'అవును...'

'అచ్చా... నేను ఇప్పుడే బయలుదేరి మీ దగ్గరికి వస్తాను. మీరు మాత్రం సరిహద్దుల దగ్గరి సంరంభాన్ని ఇంకో రెండు రోజులు ఆపండి. ఈ లోపల మీకు అన్ని విషయాలు అవగతం అవుతాయి..'

'పరిస్థితి నా చేయి దాటిపోయింది. నేను ఏమీ చేయలేను'.

'అయితే నేను ఇప్పుడే టెలివిజన్‌వాళ్ళని, పత్రికాధిపతుల్ని పిలిచి జరిగింది ఏమిటో వివరంగా చెప్తాను. జరగబోయే దారుణం ఆగక పోయినా, అవి అర్థరహితమని అందరికీ తెలియాలి'



'బెదిరిస్తున్నారా?'

'మీ ఇష్టం వచ్చినట్లు అనుకోవచ్చు. నాతోపాటు ఫకీర్‌బాబా కూడా వున్నారు. ఆయన్ని కూడా సమావేశంలో కూర్చోబెడతాను. ఆయన పెదవులు విప్పి ఏదయినా మాట్లాడితే, ఈ వెస్ట్రన్ మౌంటెయిన్స్ ఏరియాలోని ప్రజలు ఎలా రియాక్ట్ అవుతారో మీకు బాగా తెలుసు' నిర్మొహమాటంగా చెపుతూ ఫకీర్ బాబా వైపు చూశాడు ఇదయతుల్లా.

అతని మాటలతో పూర్తిగా ఏకీభవించినట్లు తల ఊపాడు ఆ పవిత్ర మూర్తి.

'ఇదయతుల్లా చెప్పినట్లు చెయ్యటానికి ప్రయత్నించు బేటా... నీ మాటకు అందరూ విలువ ఇస్తారు.. అసలు ఈ గందరగోళానికి తెరలేపింది నువ్వేనని మర్చిపోకు... నీకు పట్టుబడిన వాళ్ళు ఎవరి సాహసం మూలకంగా పట్టుబడ్డారో కాస్తంత ఊహించటానికి ప్రయత్నించు. ఆత్మాభిమానం ప్రతి మనిషికీ అవసరమే. కాని అది మన నిష్పక్షపాత నిర్ణయాలను నిరోధించేందుకు ఉపయోగ పడకూడదు' మృదువుగా చెప్పాడు.

నెమ్మదిగానే ఉంది ఆయన కంఠం. లౌడ్ స్పీకర్లో నుంచి వెలువడినట్లు వినిపించింది కాబోలు ఉలిక్కిపడినట్లు మాట్లాడాడు అబ్దుల్ రహమాన్.

'తప్పకుండా.... తప్పకుండా నేను చేయగలిగింది చేస్తాను బాబా. యుద్ధాన్ని వాయిదా వేయిస్తాను..' అన్నాడు గబగబా.

రిసీవర్‌ని ఫోన్ మీద పడేస్తూ బాబా వంక చూసి బరువుగా నవ్వాడు ఇదయతుల్లా.

'తాచుపాముని బుట్టలోనుంచి బయటికి వదిలేటప్పుడే ఆ తర్వాత ఎదుర్కోవాల్సిన ఇబ్బందుల్ని గురించి ఆలోచించుకోవాలి. వదిలిన తర్వాత బాధ పడడం చాలా తప్పు' అన్నాడు ఫకీర్‌బాబా.

'షాడోని మన దేశంలోకి రప్పించి నేను తప్పు చేశానా బాబా?' అడిగాడు ఇదయతుల్లా.

'ఈ ప్రశ్నకు సమాధానం చెప్పే అర్హత నీకు లేదు. ఎందుకంటే నీకంటే ముందుగా నేనే ఆ పనిచేశాను గనుక..' ముక్తసరిగా చెప్పాడు ఫకీర్‌బాబా.

నివ్వెరబోయినట్లు నిలబడిపోయాడు ఇదయతుల్లా.

***

'మనల్ని ఎవరో బండల చాటునుంచి చూస్తున్నట్టు అనిపిస్తోంది' ఉన్నట్లుండి ముందుకు పోవటాన్ని ఆపుతూ అన్నాడు అచితా తండా నాయకుడి కొడుకు.

'ఇందాకటి నుంచి నాకు కూడా అదే భావన కలుగుతోంది. కారణం తెలియటం లేదు. ఎవరూ కనిపించటం లేదు' అన్నాడు మహమ్మద్.

మొహం మీది నించి కిందికి జారుతున్న చెమటను తుడుచుకుంటూ బిందుకేసి చూశాడు గంగారాం.

'చీకటి పడటానికి వ్యవధి ఎంతో లేదని అనిపిస్తోంది. పర్వతాల మధ్యలో టైము తెలుసుకోవటం చాలా కష్టం' అంటూ పక్కనే వున్న బండ మీద కూర్చుంది బిందు.

ఆమె అభిప్రాయం ఏమిటో అందరికీ తెలిసిపోయింది. అక్కడే ఆగి, మరి కొంచెం సేపు నిలబడితే ఎవరో తమను వాచ్ చేస్తున్న ఫీలింగ్‌కి అర్థం తెలుస్తుంది. అదేమిటో తెలిసిన తర్వాత నడవటం ఆరోగ్యాలకు చాలా మంచిది.

'అయితే ఆలోచన అనవసరం. ఈ రాత్రికి మన మకాం ఇక్కడే' అంటూ నిలుచున్న చోటునే చతికిల పడ్డాడు మహమ్మద్.

తమ వెంట తీసుకువచ్చిన ఆహార పదార్థాలలో మిగిలిన వాటిని అందరికీ పంచింది యాసుకీ. వాటిని సమభాగాలు చేసింది.

'విందుభోజనాల యోగం ఇక్కడితో సరి. తెల్లవారిన క్షణం నుంచీ తిండికి వెతుక్కోవాల్సిందే' అని కూడా చెప్పింది.

'భయంగా వుందా?' ఆమె అందించిన రొట్టె ముక్కను నములుతూ అడిగాడు నాయకుడు కొడుకు.

'మా మామయ్య పక్కన వుండగా నాకు భయం దేనికీ?' ఎదురు ప్రశ్న వేసింది యాసుకీ.

సాలోచనగా తల ఊపుతున్న నాయకుడి కొడుకు కేసి అదోలా చూస్తూ చిన్నగా నవ్వాడు మహమ్మద్.

'తను బాగా చదువుకున్న పిల్ల. నాగరిక ప్రపంచంలో పుట్టి నాగరికతలో పెరిగినటువంటిది. ఎడారిలో బతకడం చాలా కష్టం' అతను చూసిన చూపును గమనించి వెంటనే కామెంట్ చేసింది బిందు.




ఆ మాటలకు అర్థం తెలిసినట్లు వెంటనే తల వంచుకున్నాడు నాయకుడి కొడుకు. యాసుకీకి మాత్రం అంతుబట్టలేదు.

'ఎవరు నాగరికతలో పుట్టారు? ఎడారిలో బతకటం ఏమిటి?' అని అడగబోతూ పక్కకు చూసి కెవ్వున అరిచింది. 'గెట్ రెడీ గంగూ... గెట్‌రెడీ... మనం ఇక్కడ ఆగటం ఎవరికో ఇష్టం లేదు' అంటూ బండమీది నించి వెనక్కి పల్టీకొట్టి ఇంకో బండచాటున పడింది బిందు.

అయస్కాంత కాలల్లో ఎందుకూ పనికి రాకుండా పోయిన నాటు తుపాకీని గిర్రున తిప్పుతూ ఎగిరి ముందుకు దూకాడు గంగారాం.

అతను అలా ఆ తుపాకీని తిప్పటమే ఆ క్షణంలో వారందరి ప్రాణాలను కాపాడింది.

తాచుపాముల మాదిరి మెలికలు తిరుగుతూ, ఆ ప్రదేశంలోకి వచ్చిన సన్నపాటి మోకుల్ని చెల్లాచెదరు చేసిందా తుపాకీ.

'ఝుంఝుంబస్తీ అమ్మవారికి జై... నా కన్నతల్లికీ జైజై...' అని కేకలు పెడుతూ మరికొంచెం దూరం ముందుకు దూకాడు గంగారాం.

మొదటిసారి విసిరిన మోకులు చెల్లాచెదురు కావటం తమకు చికాకు కలిగించినట్లు కోపంగా శబ్దాలు చేస్తూ, మరోసారి విసరటానికి సిద్ధం అవుతున్నారు పది మంది మరుగుజ్జులు.

మహమ్మద్ బృందం అనుసరిస్తున్న మార్గంలోనే వున్న బండల మధ్య నిలబడి వున్నారు వాళ్ళు.

'చూస్తావేమిటి భాయీ... భూమికి జానెడు ఎత్తుకూడా లేని ఈ చవటలు మనల్ని పట్టుకోవటానికి చూడటమా? ఇంతకంటె అవమానం ఇంకోటి వుంటుందా?' గావుకేక పెట్టి వారి మీదికి దూకాడు గంగారాం.

అతని వెనుకే కదిలాడు మహమ్మద్. అతన్ని అనుసరించారు అచితా తండా నాయకుడి కొడుకు.

తమ దగ్గరి మోకుల్ని ఇంకోసారి విసిరే అవకాశం ఆ మరుగుజ్జులకి లభించలేదు. గంగారాం కొట్టిన దెబ్బకి ఎగిరి పది అడుగుల దూరంలో పడిపోయారు ఇద్దరు. మహమ్మద్ చేతులకి చిక్కకుండా తమంతట తామే దూరంగా పరుగుతీశారు ఇంకో నలుగురు.

మిగిలిన వాళ్ళమీద అచితా తండా నాయకుడి కొడుకు కాలినడక ముందే, చీరె కుచ్చిళ్ళు పాదాలకు అడ్డం పడకుండా కొంచెంగా పైకెత్తి పట్టుకుని ఫెడీఫెడీమని డెలివర్ చేసింది బిందు రెండు సైడ్‌కిక్స్‌ని.

గావురు గావురుమని అరుస్తూ వెనక్కి పారిపోయారు మిగిలిన వారు అందరూ. ఎంత సడన్‌గా ప్రారంభం అయిందో అంతే సడన్‌గా ఎండ్ అయిపోయిందా పోరాటం.

తాము తీసుకువచ్చిన మోకుల్ని అక్కడే వదిలేసి మంత్రం వేసినట్లు మాయం అయిపోయారు మరుగుజ్జులు.

'మంద్ర గబ్బిలు పోయి, ఎడారి జంతువులు తప్ప వేరే ఎవరూ కనిపించరని పేరు పడిన ఈ గుట్టల్లోకి ఈ మరుగుజ్జులు ఎక్కడి నించి వచ్చారో' తమ మీద నిజంగానే దాడి జరిగిందని నిశ్చయ పరచుకుంటూ కామెంట్ చేశాడు మహమ్మద్.

'అదిగో... అదిగో రాతి స్తంభం...' ఉన్నట్టుండి అరిచాడు నాయకుడి కొడుకు. అటుకేసి చూసిన అందరికీ కనిపించింది నెలువెత్తు వున్న ఒక లావుపాటి స్తంభం.

(ఇంకావుంది)



# మధుబాబు

# హంటర్ షాడో

22

'ఆగండి.... తొందరపడకండి ... నెమ్మదించండి' క్షణం కూడా ఆలస్యం చేయకుండా పెద్దగా అరిచి అందర్నీ హెచ్చరించింది బిందు.

ఉపయోగం లేకుండా పోయింది. రాతిస్తంభాన్ని చూసిన వెంటనే వెనుకాముందు ఆలోచించుకోకుండా పరిగెత్తాడు మహమ్మద్. క్లోజ్‌గా అతన్ని ఫాలో అయ్యాడు గంగారాం. అతన్ని వెన్నంటాడు అచితా తండా నాయకుడి కొడుకు.

నడుము ఎత్తున వున్న బండరాళ్ళ మధ్య వారికి కనిపించింది పాతిక అడుగుల చదరం మాదిరిగా వుండే సమతల ప్రదేశం. దాని మధ్యన శివ లింగం మాదిరి నిట్టనిలువుగా నిలబడి వుంది ఆ రాతి స్తంభం.

'శతాబ్దాల తరబడి ఎవరికీ కనిపించదని అనుకుంటున్న ఆలయానికి దారి ఈ స్తంభం దగ్గిర్నించే ప్రారంభం అవుతుందని నేను విన్న కథలు చెపుతున్నాయి' అంటూ సమతల ప్రదేశంలోకి అడుగుపెట్టాడు మహమ్మద్. అతనికి అటు ఇటూ నిలబడి తాము కూడా అడుగు వేశారు మిగిలిన ఇద్దరూ.

'ఆగండి... తొందర పడకండి... ఆగండి' అని అరుస్తూనే వున్నది బిందు.

రెండో అడుగు వేయబోతుండగానే, నడుముల్ని ఎవరో పట్టుకుని బలంగా కిందికి లాగినట్టు భూమిలోకి వెళ్ళిపోయారు మహమ్మద్ అతని సహచరులు.

ఒక్కక్షణం ముందు కంటె ఎదుట వున్న ఆ ముగ్గురు చటుక్కున మాయం అయ్యేసరికి, ఆందోళనను తట్టుకోలేక వేగంగా ముందుకు పరిగెత్తుకు వచ్చింది యాసుకీ.

ఆపటానికి బిందు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం అయ్యాయి. సమతల ప్రదేశం లోకి పోయిన వెంటనే మాయం అయిపోయింది ఆమె కూడా.

వంటరిగా మిగిలిపోయింది బిందు. వేగంగా కొట్టుకుంటున్న గుండెల్ని చిక్కబట్టుకుంటూ ముందుకు వచ్చి చుట్టూ చూసింది.

అంతకుముందు ఎటువంటి ఇసుక ఊబిలో నుంచి తాము అచితా తండా నాయకుడి కొడుకును కాపాడారో, అటువంటిదే ఆ రాతి స్తంభం చుట్టూ పరుచుకుని వుంది.

క్రింద కనిపించిన ఒక చిన్న కొండరాయిని తీసి స్తంభం దగ్గర పడేటట్లు విసిరిందామె. పడిన వెంటనే ఇసుకలో దిగబడి కనిపించకుండా పోయిందది.

అన్నీ తెలుసు మహమ్మద్‌కి. ఎడారిలో వుండే ప్రతి ఇసుక రేణువు వెనుకా ఎటువంటి రహస్యాలు దాక్కుని వుంటాయో పూర్తిగా ఎరిగినవాడు అచితా తండా నాయకుడు కొడుకు.

అయినాసరే తొందరపాటును తట్టుకోలేక తాము ప్రమాదంలో చిక్కు పడ్డారు. తమను గుడ్డిగా అనుసరించి వస్తున్న వాళ్ళని కూడా తమతో పాటు తీసుకుపోయారు.

థగ్గులు పూజించే కాళికా విగ్రహం ఎదుటికిపోయిన వారు ఎవరైనా సరే ఆ విగ్రహపు సమ్మోహన శక్తికి వశులైపోతారని తెలిసినప్పుడు ఎంత ఆందోళనకు గురి అయిందో,

## జరిగిన కథ

బ్రిటీష్ కాలంలోనే అంతమైపోయిన థగ్గులు మళ్ళీ ఎందుకు విజృంభించి జీవబలులు చేస్తున్నారో రహస్యం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి వెళ్ళాడు షాడో. షాడో వారి కంట్లో పడతాడు. అపార ధనరాశులు కుమ్మరించే మహిమగల వజ్రాన్ని సంపాదించేందుకు థగ్గుల నాయకుడు శాకోబా,కాళికాలయం జాడ తెలుసుకునేందుకు అన్వేషణ ప్రారంభించాడు. బిందూ,గంగారాం, మహమ్మద్‌లు శాకోబానుంచి తప్పించుకుని ఎడారిలో ప్రవేశించి కాళికాలయంవైపు ప్రయాణిస్తున్నారు. దారితప్పిన యాసుకీ వాళ్ళని కలుస్తుంది. మరోవైపు అచితా తండా నాయకుడి కూతురుతో కలిసి షాడో కాళికాలయంవైపు వెళుతున్నాడు. మరోవైపు ఢిల్లీలో ప్రధానమంత్రి సమావేశానికి బయలుదేరిన సిబిఐ డైరెక్టర్ కులకర్ణి మార్గమధ్యలో అదృశ్యమయ్యాడు. షాడో కారణంగా సరిహద్దుల్లో చెలరేగిన యుద్ధ పరిస్థితిపై ప్రధానమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఆ తర్వాత....



అంతకు రెట్టింపు భయం ఇప్పుడు బిందును ఆవరించుకున్నది.

సమస్య అంతా ఆ రాతి స్తంభం మూలంగానే వచ్చింది. సమస్యకు పరిష్కారం కూడా ఆ స్తంభం ద్వారానే లభించవచ్చు. ఇసుక ఊబిలో చిక్కు పడకుండా దాన్ని సమీపించడం ఎలా?

రామభక్త హనుమాన్ మాదిరి, నిద్ర పోతున్నప్పుడు కూడా తమ సంక్షేమాన్ని గురించే ఆలోచించే గంగారాం మటుమాయం అయి పోవడం, అతనితోపాటు మహమ్మద్ కూడా కనిపించకపోవడం – బాగా దెబ్బకొట్టింది ఆమెను.

ఆమెకు తెలియకుండానే నీటితో నిండిపోయాయి కళ్ళు. నిలబడటం అసాధ్యమై పోతున్నట్టు చతికిలబడి పోయింది.

***

హోమ్ మినిస్టర్ గారి సూచన ప్రకారం సి.ఐ.బి.కి ఇన్‌ఛార్జి హెడ్‌గా బాధ్యతలను తీసుకున్నాడు స్పెషల్ ఎఫెక్ట్స్ డిపార్ట్‌మెంట్‌కి హెడ్ డాక్టర్ అరుణాచలం.

'బాంబులు చేయమంటే ఒక్క ఆటం బాంబు తప్ప ఇంకే ప్రేలుడు పదార్థానయినా చిటికెలో తయారు చేయించగలరు. గవర్నమెంట్ గట్టిగా కావాలని అనుకుంటే మనిషిని పక్షిమాదిరిగా గాలిలోకి తీసుకుపోయే మిషన్స్‌ని క్రియేట్ చేయగలదు. ఈ సి.ఐ.బి. బరువు బాధ్యతలను మోయటం మాత్రం నా వల్ల అయ్యే పని కాదు..' కులకర్ణిగారి ఛాంబర్ లోకి వెళ్ళి కూర్చోమని సులోచన చెప్పగానే, విపరీతమైన ఆందోళనతో చెప్పాడతను.

'మీ బాధలన్నీ తర్వాత తీరికగా వింటాను... ముందు మన ఇన్‌ఫార్మర్స్ నెట్‌వర్క్‌ని యాక్టివేట్ చేయాలి... అర్జంటుగా సంతకం పెట్టండి' అంటూ కంప్యూటర్ ప్రింట్ అవుట్స్ రెండింటిని తీసి అతని ముందు పెట్టింది సులోచన.

అదేమిటో అరుణాచలానికి తెలియదు. వాటిలో ఏం ప్రింట్ చేయబడి వుందో అంతకన్నా తెలియదు. తెలుసుకోవాలనే ప్రయత్నం కూడా చేయలేదు అతను. కామ్‌గా సంతకం పెట్టేశాడు. 'నేను నా లాబరేటరీలో వుంటాను. అవసరం అయితే నువ్వే అక్కడికి వచ్చి



## అనుష్కకి ఇంత పొగరా!



ఈ మాట అంటోంది ఓ తమిళ దర్శకుడు! ఆ దర్శకుడి పేరు సుందర్.జి! దర్శకుడిగా కన్నా కూడా ఖుష్బూ భర్తగా బాగా గుర్తింపు పొందిన సుందర్‌కీ టాలీవుడ్ జేజమ్మ అనుష్కకీ ఎప్పటి నుంచో మంచి స్నేహం వుంది. అలాంటి స్నేహితుడు వచ్చి సినిమా చేయమని అడిగితే జేజమ్మ 'నో' అని చెప్పేసింది. దాంతో సుందర్‌కి చాలా చాలా కోపం వచ్చేసిందట! దాంతో అనుష్క మీద తెగ మండిపడిపోతూ...'అనుష్కకి సినీ లైఫ్ ఇచ్చింది నేనే! నేనే పరిచయం చేసాను. అలాంటిది నాకే డేట్స్ లేవంటూ తిప్పి పంపింది. అనుష్క కన్నా అందగత్తెను తీసుకొచ్చి సినిమా పూర్తి చేస్తాను' అంటూ సుందర్ వీరంగం వేస్తున్నాడట! మంచిదేగా సుందర్ కోపం సినీ పరిశ్రమకు వరంగా మారి మరో అందగత్తె దొరుకుతుందన్నమాట!

మాట్లాడు' అంటూ ఆమె సమాధానం కోసం ఎదురు చూడకుండా వేగంగా వెళ్ళిపోయాడు అక్కడినించి.

తన టేబిల్ దగ్గిరికి పోయి ఇంటర్‌కామ్‌ని ఓపెన్ చేసింది సులోచన. 'మన బాస్‌ని అపహరించింది ఎవరో మనకి తెలియదు. ప్రస్తుతం మనం ఫేస్ చేస్తున్న ప్రాబ్లెమ్‌ని బట్టి అది ఆ ధగ్గా గాంగ్ పనే అయివుండవచ్చు. లేదా ఆ విదేశీ సంస్థల పని అయినా అయివుండవచ్చు. ఏది ఏమయినా ఆ పని చేసిన వాళ్లు ఇంకా మన నగరాన్ని దాటి బయటికి వెళ్ళి వుండరని అనుకుంటున్నాము. సిటీ అంతా గాలించాలి.. మన వాళ్ళందర్నీ ఎలర్ట్ చేయండి' అంటూ ఆర్డర్స్ పాస్ చేసింది.

***

చర్నాకోల మాదిరి ఉపయోగపడే పేము బెత్తాన్ని గాలిలో గిరగిరా రెండు సార్లు తిప్పి, ఫెడమనీ కొట్టాడు డ్రయివర్ చంద్ర తాను నడుపుతున్న టాంగా గుర్రం నడుము మీద.

మతిపోయినంత పని అయింది కాబోలు – పిచ్చిగా సకిలిస్తూ, ముందు కాళ్ళు రెళ్ళు రెంటినీ గాలిలోకి ఎత్తింది అది.

'ఒట్టొట్టి అరుపులు కేకలు నీకు అనవసరం. నువ్వు ఇవాళ స్పీడ్‌గా పరిగెత్తకపోతే నీ వెన్ను మీది చర్మం ఊడిపోవటం ఖాయం' ఇంకోసారి బెత్తాన్ని గాలిలో ఊపుతూ హెచ్చరించాడు అతను.

ఆలస్యం చేస్తే అతను అన్నంత పనీ చేస్తాడని అర్థం అయినట్లు, వేగంగా పరుగులు తీయటం మొదలు పెట్టింది అశ్వం.

రెండు సందులు దాటి మూడో సందు దగ్గిరికి పోతూ వుండగానే రింగ్ అవటం మొదలు పెట్టింది అతని సెల్‌ఫోన్.

'ట్రాఫిక్‌లో వున్నాను. ఇప్పుడు మాట్లాడటం కుదరదు' సందు మీది నుంచి దృష్టిని మరలించకుండా ఫోన్‌కి సమాధానం ఇచ్చాడు అతను.

'పిచ్చిమాటలు మాట్లాడకు. వాసుతో పాటు బాస్ కూడా మాయం అయి పోయారు. వెంటనే వెతుకు... సిటీ అంతా తిరుగు..' అన్నది అవతలి నుంచి రిసెప్షనిస్టు బెట్టీ కంఠం.

ఎదురులేని మొనగాడి డ్రయివర్‌గా పేరుపొందిన తను దగ్గిర వుండగా బాస్‌ని కాలినడనక ఒక మీటింగ్‌కి పంపించాల్సి వచ్చిందన్న కచ్చతో టాంగా నడుపుతున్నాడు చంద్ర. మీటింగ్ అయిపోయే లోపల తను అక్కడికి పోయి బాస్ కోసం ఎదురు చూడాలని అతని ఆశయం. బెట్టీ మాటల్ని వినేసరికి విపరీతమైన నీరసం ఆవరించుకున్నది అతన్ని.

'హల్లో... ఏమయింది బెట్టీ. అసలు ఆ పని ఎలా జరిగింది?' అని క్వశ్చన్ చేయటానికి ప్రయత్నించాడు.

అప్పటికే కట్ అయిపోయింది కనెక్షన్.

తన వెన్ను మీద పేము బెత్తపు దెబ్బ ఎక్కడ పడుతుందోనన్న భయంతో, ఒక కంటిని అతని మీదే వేసి పరిగెత్తుతోంది టాంగా గుర్రం. అతను అదోలా అయిపోవటాన్ని వెంటనే గమనించి, వేగాన్ని తగ్గించేసింది.

'ఇందాక అనవసరంగా నీ జోలికి వచ్చాను. ఏమీ అనుకోబోకు. ఇప్పుడు మనకి వేరే పని పడింది. ఇవాళ నా తెలివి నీ తెలివి రెండు వెల్లడి అయిపోవాలి. బకూర్‌పురా వెళ్ళొద్దాం' అంటూ టాంగాని వెనక్కి తిప్పి మరో వీధికేసి పరిగెత్తించాడు చంద్ర.

***

సింహాసనం వంటి ఎత్తుగా వున్న కుర్చీ మీద కూర్చుని వున్నాడు బసూర్ పురాకి మకుటం లేని మహారాజుగా చెలామణీ అయ్యే చౌకీసింగ్. చత్వారం వల్ల చూపును కోల్పోతున్న కళ్ళకు చేతిని అడ్డం పెట్టుకుంటూ ఎదుట నిలుచున్న తన అనుచరులందరూ వంకా తీక్షణంగా చూశాడు.

'మిస్రీ బజారల్లో పేలుడు వల్ల ట్రాఫిక్ జామ్ అయిపోయింది. ట్రాఫిక్ జామ్ అయిపోవటం వల్ల మన వాళ్ళు అనుకున్న సమయానికి ఎయిర్ పోర్ట్ దగ్గిరికి పోలేక పోయారు. వాళ్ళు సమయానికి వెళ్ళలేక పోవటం వల్ల మనకి అందవలసిన సరుకు ముంబాయికి వెళ్ళిపోయింది. కోటీ నలభై రెండు లక్షల నష్టం' తన చేతిలో వున్న ఒక కాయితం వంక చూస్తూ అతనికి చెప్పాడు పక్కనే నిలబడి వున్న మనిషి.

'వాతలు పెట్టేయండి అందరికీ... వళ్ళు వాయగొట్టి కారం అంటించండి. ఉన్నట్లుండి పెద్ద కంఠంతో ఆజ్ఞ ఇచ్చాడు చౌకీసింగ్.

గొల్లుమన్నారు అతని అనుచరులు. 'అన్యాయం చౌకీసాబ్... దురన్యాయం – మిస్త్రీబజార్లో ట్రాఫిక్ జామ్ అవుతుందని మాకు తెలియదు. అక్కడ ఆ ఇబ్బంది వస్తే చచ్చినట్టూ ఆగిపోవాల్సిందే... పక్కకు పోయి ఇంకో దారి వెతుక్కునే వెసులుబాటు వుండదు' గబగబా చెప్పాడు ఒకతను.

ఆ మాటలు తనకు వినిపించనట్టు, 'ఎవడ్రా అక్కడ? తీసుకురండిరా బెత్తాన్ని... ఇవాళ నేనే వీళ్ళ వీపులు వాయగొడతాను?' ఖంగుమంటున్న కంఠంతో ఆజ్ఞ ఇచ్చాడు చౌకీసింగ్.

'సింగు సాబ్. మీరు కొంచెం శాంతిస్తే బాగుంటుంది' వెంటనే అన్నాడు అతని పక్కన కాయితాన్ని పట్టుకు నిలబడిన మనిషి.

'ఎందుకు? ఎందుకు శాంతించాలి?' కోరగా అడిగాడు సింగు.

'మిస్రీ బజార్లో ప్రేలుడు జరిగి ట్రాఫిక్ జామ్ అవుతుందని మీకు తెలుసు. తెలిసి కూడా తెలియనట్లు నటించటానికి రాత్రి పది లక్షలు తీసుకున్నారు. అది మీరు మన వాళ్ళకి కూడా చెప్పలేదు'.

'చెప్పకపోతే?'

'తప్పు మనదే. ఈ విషయం తెలిస్తే మన వాళ్ళు తిరగబడే ప్రమాదం వుంది...'

చకచకా మారిపోయాయి చౌకీసింగ్ ముఖంలో రంగులు. 'ఓరి నీ.... వెధవ పది లక్షలకు కక్కుర్తిపడి కోటీ నలభై రెండులక్షలు పోగొట్టుకున్నానా?' చిన్న కంఠంతో అన్నాడు.

ఒక్కోసారి అంతే జరుగుతుంది. మనం చేసే పనులు మనల్నే దెబ్బ కొడతాయ్.... దీన్ని ఇక్కడితో వదిలేయండి..' సలహా ఇచ్చాడు కాయితం మనిషి.

'ఇంతకీ అక్కడ ప్రేలుడు ఎందుకు జరిగినట్లు? ఆ పని చేస్తామని వచ్చింది ఎవరు?' అడిగాడు చౌకీసింగ్.

'ఊళ్లు పేర్లు అడగటం మనకి అలవాటు లేదు. మనం అడిగింది మనకి ఇచ్చేశారు. మనం తల పక్కకు తిప్పుకుని, ఏమీ తెలియనట్లు కామ్‌గా వుండిపోయాము. ఖేల్ ఖతమ్' అన్నాడు ఆ మనిషి.

'ఏడిశావ్... నువ్వు అక్కడితో ఆగిపోయావంటే నమ్మటానికి నేను వెర్రిపప్పని కాదు... నిజం చెప్పు' కోరగా అడిగాడు చౌకీసింగ్.

అటు ఇటూ చూసి, అక్కడ వున్నది తమ మనుష్యులే అయినా చాలా చిన్నగా మాట్లాడాడు ఆ మనిషి.

'నిన్న మధ్యాహ్నం సరిహద్దుల్ని దాటి వచ్చారు కొందరు... ఇక్కడ వుండే పెద్దమనిషిని ఎవర్నో పట్టుకుని ఏదో విషయం గురించి తెలుసు కోవాలట... ఈ సాయంత్రం లోపల పని ముగించుకుని తిరిగి వెళ్ళిపోతారట... అంతవరకే తెలుసు'.

'ఓరినీ... ఇప్పుడు ఎక్కడున్నారో వాళ్ళు?' మరో ప్రశ్నవేశాడు చౌకీసింగ్.

ఆ మాటకు కాయితం మనిషి సమాధానం చెప్పక ముందే... చెలరేగింది ఆ భవనం ఎదుట ఒక పెద్ద గందరగోళం.

'చౌకీసాబ్... ఎవడో కుర్రాడు టాంగా మీద వచ్చాడు... వచ్చీ రావటం తోటే పేము బెత్తంతో మన వాళ్ళ వీపులు వాయగొట్టేస్తున్నాడు...' అని అరుస్తూ లోపలికి పరిగెత్తుకు వచ్చారు ఇద్దరు అనుచరులు.

చటుక్కున చేయిజారి తన కుర్చీ వెనుక వేలాడుతున్న తల్వార్‌ని తీసుకున్నాడు చౌకీసింగ్. 'పదండిరా' అన అందరినీ అదిలిస్తూ బిల్డింగ్ బయటికి పరుగు తీశాడు.

భయంకరంగా వుంది అక్కడ అతనికి కనిపించిన

దృశ్యం.

పేముబెత్తాన్ని గిరగిరా తిప్పుతూ వీరంగం వేస్తున్నాడు డ్రయివర్ చంద్ర. నోరు విప్పి ఒక్కమాట కూడా మాట్లాడడం లేదు. దొరికిన వారినెవరినీ వదిలి పెట్టడం లేదు.

పళ్ళు బిగించి ముందుకు దూకబోయిన చౌకీసింగ్ షర్టు వెనుక భాగాన్ని బిగించి పట్టుకుని బలంగా వెనక్కి లాగాడు కాయితం మనిషి.

'వదర్లా... నన్ను వదులు.. ఛోడ్ దో' రంకె పెట్టాడు చౌకీసింగ్.

'శాంతించండి సింగ్ సాబ్... చత్వారం మీకు. చూపు సరిగ్గా ఆనటం లేదు. ఆ కుర్రాడి జోలికి పోవటం పెద్ద ప్రమాదం' హెచ్చరించాడు ఆ మనిషి.

'ఎందుకని? ఎందుకని ప్రమాదం? వాడు అంత పెద్ద మొనగాడా?' తల్వార్‌ని కిందికి దించకుండానే అడిగాడు చౌకీసింగ్.

'వాడు మొనగాడు కాదు. కాని వాడి వెనక వున్న వాళ్ళు మామూలోళ్ళు కాదు. వాళ్ళు తలుచుకుంటే మన బస్తీని తీసుకుపోయి బంగాళాఖాతంలో కలిపేస్తారు.. మనలందర్నీ చాందినీ చౌక్‌లో అందరూ చూస్తుండగా ఉరి తీస్తారు' చెప్పాడు ఆ మనిషి.

ఎంత స్పీడ్‌గా వచ్చిందో అంతే స్పీడ్‌గా తగ్గిపోయింది చౌకీసింగ్ కోపం. 'ఇంతగా చెప్పుతున్నావంటే వాడు నిజంగానే చాలా గొప్పవాడయి వుండాలి. ఇంతకీ వాడు ఎవడ్రా?' అని అడిగాడు నెమ్మదిగా.

'కౌన్సిల్ సిటీలో వుండే గంగారాం సాబ్‌కి గురువు ఎవరో మీకు తెలుసు కదా?'

'తెలియక పోవటం ఏమిటి బే? షాడో సాబ్...'

'ఆ షాడో సాబ్ ఇప్పుడు దొంగతనాలు చెయ్యటం లేదు... అదేదో గవర్న మెంట్ సంస్థలో ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. ఈ కుర్రాడు కూడా అదే సంస్థలో డ్రయివర్'.

కళ్ళు ఒకసారి గిర్రున తిరిగి ఆగిన సెన్సేషన్ చౌకీసింగ్‌ని ఆవరించు కున్నది. 'అంటే ఇప్పుడు మనం వాడని ఏదైనా చేస్తే ఆ షాడోసాబ్, అతని వెనకే కౌన్సిల్ నించి గంగారాం సాబ్ అందరూ కట్టకట్టుకుని వచ్చేస్తారు' అడిగాడు అస్పష్టంగా.

'వచ్చేస్తారు సాబ్... ఏం జరుగుతున్నదో మనకి తెలిసే లోపల అంతా పూర్తి అయిపోతుంది. మనమూ వుండమూ. మన బస్తీ వుండదు. మన దందాలు కూడా వుండవు'.

'ఓరినీ.. పొద్దు పొద్దున్నే ఇట్లాంటి మాటలు మాట్లాడతావేంటిరా? వెళ్ళి ఆ కుర్రాడిని కాస్త నెమ్మదించమని చెప్పు. ఏం కావాలో అడుగు. ఎందుకు అందరినీ హడలగొడుతున్నాడు తెలుసుకో' చెప్పాడు చౌకీసింగ్.

తనను ఎదిరించటానికి వస్తున్న వారందరికీ పేము బెత్తంతో మర్యాద చేస్తున్నాడన్న మాటేగాని, చంద్ర చూపంతా బయటికి వచ్చిన చౌకీసింగ్ మీదే వున్నది.

బసూర్‌పురా ఏరియాకి సర్వం సహా చక్రవర్తి ఆ చౌకీసింగ్. ఆ ఏరియాలో అతనికి తెలియకుండా పిట్టలు కూడా గాలిలోకి ఎగరవు. ప్రేలుడు జరిగిన మిస్రీ బజారు అతని ఏరియాలోకే వస్తుంది.

వాళ్ళు ఖచ్చితంగా అతని అనుమతి తీసుకున్న తర్వాతనే ఆ పని చేసి వుంటారు...

'అరే భాయీ... కొంచెం ఆగి నీ గొడవ ఏమిటో మాకు చెప్పు. పిచ్చిపట్టిన వాడిలా మన వాళ్ళని బాదటం మానుకో... నీకు ఏం కావాలో వెంటనే చెప్పుకో' దగ్గరికి పోయి, అవసరం అయితే వేగంగా అవతలికి దూకేందుకు సిద్ధంగా నిలబడుతూ చంద్రని అడిగాడు కాయితం మనిషి.

'మిస్రీ బజారు గురించి చెప్పండి... ఆ ప్రేలుడు జరిపింది ఎవరో ఎక్కడ వుంటారో చెప్పండి' బెత్తాన్ని ఒక్క క్షణం ఆపి అడిగాడు చంద్ర.

'అరె భాయీ... నీకు తెలియంది ఏమీ లేదు.. మేము అడిగిన డబ్బు ఇచ్చిన తర్వాత ఇచ్చింది ఎవరో తెలుసుకోవాల్సిన అవసరం వుండదు కదా' అన్నాడు ఆ మనిషి.

పైకెత్తి పట్టుకున్న బెత్తాన్ని ఒకసారి గట్టిగా ఝళిపించాడు చంద్ర. 'ఆగు ఆగరా భాయీ.. నువ్వు వట్టి తొందరపాటు మనిషివి లాగా వున్నావు..' అంటూ చౌకీసింగ్ దగ్గిరికి వచ్చాడు కాయితం మనిషి.

'ఇదేదో చాలా పెద్దగొడవ మాదిరిగా కనిపిస్తోంది. వాళ్ళు ఎవరో చెప్పక పోతే మనం పడక తప్పేటట్లు లేదు' అని రిపోర్ట్ చేశాడు.

'డబ్బు తీసుకున్న తర్వాత ఎట్టి పరిస్థితిలోను పెదవులు విప్పకపోవటం మన పద్ధతి. ఇచ్చినమాట తప్పేవాళ్ళమని తెలిస్తే మనల్ని ఎవరూ నమ్మరు. మన దందాలు ఆగిపోతాయ్. మనం చిప్పలు పట్టుకుని మిస్రీ బజార్లో అడుక్కు తినాలి' సాలోచనగా అన్నాడు చౌకీసింగ్.

'ఈ ఒక్కసారికీ మాట తప్పాలి. లేకపోతే చిప్పలు పట్టుకోవటానికి మనకి చేతులు వుండవు. ఇంకాస్త ఆలస్యం చేస్తే ఆ షాడో సాబే ఇక్కడికి రావచ్చు. ఆ కుర్రాడు చాలా సీరియస్‌గా వున్నాడు' చెప్పాడు కాయితం మనిషి.

షాడో సాబ్ పేరును విని కంగారు పడలేదు గాని, షాడో సాబ్‌తో పాటు కౌన్సిల్ గంగారాం కూడా వస్తాడేమోనన్న అనుమానం చౌకీసింగ్‌ని కొంచెం ఆలోచనలో పడేసింది.

మూర్ఖుల్లో పరమమూర్ఖుడు ఆ గంగారాం.... షాడో సాబ్‌కి సంబంధించిన పనుల్లో రాక్షసుడి మాదిరి ప్రవర్తిస్తాడని పెద్ద పేరు...

'మనల్ని ఇంత గందరగోళం లోకి నెట్టిన ఆ బడా చోర్లు ఎక్కడ వున్నారో నాకు తెలియదు. నీకు తెలిస్తే చెప్పేయ్..' అంటూ అనుమతి ఇచ్చాడతను.

మాట తేడాగా వినిపిస్తే మళ్ళీ తన బెత్తాన్ని ఉపయోగించేందుకు సిద్ధంగా వున్న చంద్ర దగ్గరికిపోయి చిన్న కంఠంతో తనకు తెలిసిన మాటలు చెప్పేశాడు కాయితం మనిషి.

'థార్ ఎడారి అంచుల మీద వున్న ఒక పట్టణం దగ్గిర్నించి వచ్చామని నాకు చెప్పారు... అది నిజమని నేను అనుకోవటం లేదు.... సిటీలోకి వచ్చిన తర్వాత వాళ్ళు దుల్హన్ బజార్లో వున్న ఒక హోటల్లో మకాం పెట్టారు. ప్రస్తుతానికి వాళ్ళు తిరిగి అక్కడికే వెళ్ళి వుండవచ్చు'.

'గారెంటీయేనా?' అడిగాడు చంద్ర.

'మా వృత్తిలో దేనికీ సరైన గారెంటీలు ఉండవని నీకు తెలిసే వుంటుంది. దుల్హన్ బజారు గురించి నా అంతట నేనుగా తెలుసుకున్నాను. నాకు తెలుసని వాళ్ళకి తెలియదు కాబట్టి కొంచెం గారంటీయే' అన్నాడు ఆ మనిషి.

సాలోచనగా తల ఊపుతూ పైకెత్తి పట్టుకున్న బెత్తాన్ని కిందికి దించేశాడు డ్రయివర్ చంద్ర.

తను ఎవరితో బిజినెస్ కనెక్షన్స్ పెట్టుకుంటాడో, వాళ్ళ గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడం చౌకీసింగ్‌కి అలవాటు. ఎక్కడికీ పోకుండా తను సూటిగా అక్కడికి రావటానికి కారణం అదే....

వచ్చిన పని విజయవంతంగా పూర్తి అయింది. ఇక అక్కడ నిలబడి టైమ్ వేస్ట్ చేయటం దేనికి?

వెనుతిరిగి వేగంగా వీధి మధ్యలోకి వచ్చేశాడు అతను. ఓపిగ్గా వెయిట్ చేస్తున్న టాంగా గుర్రం నడుము మృదువుగా నిమిరి ఛెంగున టాంగా ఎక్కాడు. జేబులో వున్న ఫోన్‌ని తీసి రిసెప్షనిస్టు బెటీకి జరిగినదంతా రిపోర్టు చేస్తూ వెనక్కి బయలుదేరాడు వేగంగా.

***

బరువైన ఇనుప సమ్మెటలతో తన తల మీద ఎవరో బాదుతున్నట్లు అనుభూతిని పొందుతూ కళ్ళు తెరిచాడు షాడో.

అయస్కాంత శిలలున్న ఆ కొండ గుట్టల్లో సహజంగా ఏర్పడిన ఒక గుహలో పడి వున్నాడు అతను.

పక్కనే వున్నది అచితా తండా నాయకుడి కూతురు. ఆ గుహలో వెలుగుతున్న చితుకులమంట వెలుగులో గుహ ముందు భాగాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తోంది.

'మనల్ని పట్టుకున్న వాళ్ళకి ఏ మాత్రం తెలివి తేటలున్నా, పారి పోయేందుకు వీలున్న ప్రదేశంలో మనల్ని బంధించరు. ముందు జాగ్రత్తలు చాలా తీసుకుని వుంటారు' బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటు అన్నాడు షాడో.

అప్పటివరకూ అతనికి తెలివి వచ్చినట్లు తెలియదు కాబోలు. అదిరిపడి వెనక్కి చూసిందామె. విపరీతమైన సంతోషం కలిగినట్లు అందంగా నవ్వింది.

'ఎంతసేపటికీ నువ్వు కళ్ళు తెరవకపోయేసరికి నేను చాలా భయపడ్డాను' అంటూ దగ్గరికి వచ్చింది.

చనువుగా ఆమె భుజం మీద చిన్న దెబ్బ వేసి, గుహ ద్వారం దగ్గరికి పోయాడు షాడో. అతని ఊహ కరెక్ట్ అని వెంటనే తేలిపోయింది. లావుపాటి బండ రాయితో టైట్‌గా మూసివుంది గుహ ద్వారం...

లోపలినించి నెట్టినా వేరే ప్రయత్నం ఏది చేసినా



కొంచెంగా కూడా కదలదు ఆ బండ... బయటినుంచే దాన్ని ఆపరేట్ చేయాలి...

'పరాయి జాతి కంటపడితే వెనుకా ముందు ఆలోచించకుండా ప్రాణాలు తియ్యటం మా ఎడారి బతుకులకు అలవాటు. ఎడారి మధ్యలోనే వున్నారు కాబట్టి ఈ మరుగుజ్జులు కూడా అదే విధంగా మన ప్రాణాలు తీస్తారని నేను భయపడ్డాను. ప్రాణాలతో వుంచుతారని అనుకోలేదు.' తను కూడా అతని దగ్గరికి వస్తూ అన్నది నాయకుడి కూతురు.

'కారణాలు లేకుండా ఏ జాతికి ఆచారాలు అలవాట్లు ఏర్పడవు. వాళ్ళు మనల్ని ఇంకా చంపక పోవడానికి ఏదో బలమైన కారణం వుండే వుంటుంది.... అంటూ గుహ ముందు భాగంలో నుంచి వెనక్కి వచ్చాడు షాడో.

సహజ సిద్ధంగా ఏర్పడిన గుహే అయినా, వెనుక భాగంలో వున్న గోడ మాత్రం అసహజంగా కనిపించింది అతనికి.

'ఇది మనుష్యుల పనే... కావాలని చెక్కారు ఈ గోడని...' అంటూ అరిచేతుల్ని గోడకి ఆనించి బలంగా నెట్టాడు.

అంగుళంలో వెయ్యోవంతు కూడా కదలలేదు ఆ గోడ.

'చూడటానికి ఎవరో చెక్కినట్లు అనిపిస్తోంది గాని, ఇది ఈ గుట్టల్లో ఒక భాగమే. మనం ఎంత ప్రయత్నం చేసినా కదలకపోవచ్చు' తను కూడా దాని మీద చేతులుంచి నెట్టటానికి ప్రయత్నిస్తు అన్నది నాయకుడి కూతురు.

గుహ ముఖద్వారం దగ్గర వెలుగుతున్న చితుకుల మంటలో నుంచి ఒక మండుతున్న పుల్లని తెచ్చి ఆ గోడ నంతా కలియజూశాడు షాడో.

మొదట కనిపించలేదు గాని, మూడు పుల్లలు పూర్తిగా తలబడిపోయిన తరుణంలో నేలకు జానెడు ఎత్తులో ఆ గోడమీద చెక్కబడి వున్న అక్షరాలు కొన్ని అతనికి కనిపించాయి.

ఈసారి మొత్తం చితుకులన్నిటీ తెచ్చి గోడ దగ్గరే మంట పెట్టాడు షాడో. ఆ మసక వెలుగులో ఆ అక్షరాలను శ్రద్ధగా గమనించాడు.

'ఏమిటవి? వాటి అర్థం ఏమిటి?' ఆశ్చర్యంగా అడిగింది నాయకుడి కూతురు.

నొసలు ముడివేసి తదేకంగా చూస్తున్న షాడో, తన వెన్నుమీద ఎవరో గట్టిగా కొట్టినట్లు ఉలిక్కిపడ్డాడు.

యస్... అటువంటి అక్షరాలనే తను జాన్‌పుటీ గ్రామంలోని శివలింగం వెనక చూశాడు. అదే లిపి... అదే వరుస క్రమం.

వేగంగా కొట్టుకోవటం మొదలుపెట్టిన గుండెల్ని చిక్కబట్టుకుంది. శివ లింగం మీద చూసి, తన మనసులో నిక్షిప్తం చేసుకున్న అక్షరాలను క్రింది ఇసుక మీద చూపుడు వేలితో వ్రాశాడు అతను.

గోడ మీద వున్న రాతను చూసిన తర్వాత అతనికి తెలిసి వచ్చింది ఒక విషయం. శివలింగం మీద వున్నవి సగం సగం అక్షరాలే... పూర్తి అక్షరం కాదు. ఎప్పుడు ఈ గోడ మీదివి కూడా సగమే...

ఆ సగం అక్షరాన్ని ఈ సగం అక్షరాల్ని కలిపితే పూర్తి అక్షరం వస్తోంది... వంచిన తల ఎత్తకుండా తన పని తను చేసుకుపోతున్న షాడో వంక ఆశ్చర్యంగా చూస్తూ, అతని ఏకాగ్రతకు భంగం కలిగించకుండా ఒక పక్కన నిలబడింది నాయకుడి కూతురు.

చూసిన అక్షరాలను గాని, మొఖాలను గాని, దృశ్యాలను గాని యథా తథంగా మనసులో నిక్షిప్తం చేసుకోవటం ఒక విచిత్రమైన విద్య. సి.ఐ.బిలో చేరిన వెంటనే ఆ సబ్జక్ట్ మీద రకరకాల ట్రెయినింగ్‌లకు హాజరయినాడు షాడో.

దిక్కుమొక్కు లేదని అనిపించే ఆ ఎడారి మధ్యలో అక్కరకు వచ్చాయి ఆ ట్రెయినింగ్‌లు... సరిగ్గా అర గంట తర్వాత తన పనిని పూర్తిచేసి, చితుకులు మంట వెలువరిస్తున్న అస్పష్టపు వెలుగులో పూర్తిగా తయారయిన అక్షరాలను అన్నింటినీ కలిపి చదివాడు అతను. పురాతన కాలపు దేవనాగరి లిపిలో ఎడారి మధ్యలో వున్న కాళికాలయాన్ని గురించి చెపుతున్నాయి అవి.

అయస్కాంత గుట్టల మధ్య ఒక ఇసుక ఊబి వుందిట.. ఆ ఊబి మధ్య ఒక శివలింగం వంటి రాతి స్తంభం వుంటుందిట...

సూర్యుడు ఉదయించేటప్పుడు ఆ స్తంభం నీడ ఏ బండ మీద పడు తుందో ఆ బండ వెనుక వుండే గుహలోనే కాళికాలయం కనిపిస్తుందిట.

బిగపట్టి వుంచిన ఊపిరిని తేలికగా బయటికి వదులుతూ, వెనుక వున్న గుహ గోడకు ఆనుకుని కళ్ళు మూసుకున్నాడు షాడో.

తమకు చిక్కిన వారిని బంధించి వుంచే గుహలో ఆ అద్భుత రహస్యం దాగి వున్నట్లు మరుగుజ్జులకు తెలియదు?

అందరి మాదిరిగా వాళ్ళు ఆ ఆలయాన్ని గురించి తెలుసుకోవటానికి ప్రయత్నాలు చేసి వుండరా?? అసలు ఎవరు వాళ్ళు?

'ఏమిటి ఆలోచిస్తున్నావ్? ఇక్కడినించి తప్పించుకోవటానికి మార్గం ఏదైనా కనిపించిందా?' ఇసుకలో అతను వ్రాసిన అక్షరాలను చదవటం చేతకాక, అసలు అతను అలా ఎందుకు వ్రాశాడో తెలుసుకోలేక అయోమయంగా అడిగింది నాయకుడి కూతురు.

'దారి ఏదీ కనిపించలేదు గాని, నేను మీ ఎడారిలోకి వచ్చిన పని ఒకటి విజయవంతంగా నెరవేరింది. ఇక ఇక్కడినించి తప్పించుకోవటమే మిగిలి వున్నది' అన్నాడు షాడో.

'అది అనుకున్నంత తేలిక కాదు. చీకటి సమయం కాబట్టి మనల్ని ఇక్కడ బంధించి వుంటారు. వెలుగు రాగానే నరికి పోగులు పెట్టచ్చు' నిరాశగా అన్నది ఆమె.

'ఎప్పుడో ఏదో జరగబోతున్నదని ఇప్పటినుంచే మనసును కలవర పెట్టుకోవటం మంచిది కాదు. వాళ్ళు మనల్ని నరికి పోగులు పెట్టటానికి వచ్చినప్పుడు చూసుకుందాం. ఇప్పుడు విశ్రాంతి తీసుకుందాం..' అంటూ గుహ క్రింది భాగంలో వున్న ఇసుక మీద వెల్లకిలా పడుకున్నాడు షాడో.

పక్కనే పడుకుని కళ్ళు మూసుకున్నది నాయకుడి కూతురు. క్షణాల్లో గాఢమైన నిద్రలోకి జారిపోయింది.

***

చూస్తూ చూస్తూ వుండగానే తన వారందరూ రాతి స్తంభం చుట్టూ వున్న ఇసుక ఊబికి ఆహారం అయిపోవటం - బాగా కలత పెట్టింది బిందుని. చీకట్లు చుట్టుముట్టి, ఆకాశంలోని నక్షత్రాలు అతి స్పష్టంగా అగుపించడం మొదలైన తర్వాత కూడా ఉపశమించలేదు ఆమె బాధ.

నిరపాయకరంగా కనిపించే ఆ రాతి స్తంభం చుట్టూ ఇసుక ఊబి ఏర్పడ టానికి ఏదో బలమైన కారణం ఉండే వుంటుందని కూడా అనిపించడం మొదలు పెట్టింది.

సరయిన విశ్రాంతి తీసుకోకపోతే, మరునాడు ఎండని తట్టుకోవటం చాలా కష్టమని తెలుసు ఆమెకి. అయినా లెక్క చేయకుండా నక్షత్రాల వెలుగులోనే ఇసుక ఊబి చుట్టూ రౌండ్స్ కొట్టడం మొదలు పెట్టింది.

అరగంట... గంట... రెండు గంటలు గడిచిన తర్వాత కూడా ఆమెకు ఎటువంటి రహస్యము ఎదురు కాలేదు. ఏమీ తెలియలేదు.

పాదాలలో సత్తువ సన్నగిల్లిపోతుండే సరికి, మళ్ళీ చదును స్థలం పక్కనే చతికిలబడి కూర్చుంది. మోకాళ్ళ మీద తలపెట్టుకుని కనులు మూసుకో బోతున్న సమయంలో ఆమె అరికాళ్ళకు తెలిసిందా ఆ చప్పుడు.

అదిరిపడి నిటారుగా కూర్చుంది.

చదును స్థలం చుట్టూ వున్న రాతినేల అడుగు భాగంలో ఏదో చప్పుడు - ఎలుకలు నేలలో బొరియలు చేస్తున్నట్టు, బలమైన చేతులు నేల అడుగు భాగాన్ని గట్టిగా తడుతున్నట్లు...

విశ్రాంతి తీసుకోక పోవడం వల్ల తను భ్రమ పడుతున్నట్టుగా భావించి, తిరిగి మోకాళ్ళ మీద తల ఆనించ బోయిందామె.

మరోసారి వినవచ్చిందా ప్రకంపన. ఆమె పాదాల దగ్గర వున్న ఒక గులకరాయి రెండు అంగుళాల ఎత్తుకు ఎగిరి అవతలకి దొర్లింది.

*(ముగింపు వచ్చేవారమే)*

**ఈ ఎడారి ప్రాంతం గురించి క్షుణ్ణంగా తెలిసిన మహమ్మద్ తప్పటడుగులేసి ఇసుకు ఊబిలో కూరుకుపోవడం అతడితోపాటు అతడి అనుచరులు, యాసుకీ కూడా కూరుకుపోయి అదృశ్యం కావటం బిందూని కలచి వేసింది. ఆమె ఆ నిర్జన ప్రదేశంలో ఒంటరైపోయింది. మరోవైపు షాడో కాళికాలయం ఎక్కడ ఉందీ అనే రహస్యాన్ని కని పెట్టాడు**




## రక్షించావు

**అబ్బాయి:** మన ప్రిన్సిపాల్ ఓ పిచ్చాడు కదా?
**అమ్మాయి:** నేనెవరో తెలుసా?
**అబ్బాయి:** తెలీదు
**అమ్మాయి:** నేను ప్రిన్సిపాల్‌గారి కూతుర్ని.
**అబ్బాయి:** సరే! నేనెవరో తెలుసా?
**అమ్మాయి:** తెలీదు.
**అబ్బాయి:** రక్షించావు.
అంటూ ఊపిరి పీల్చుకున్నాడు.





# మధుబాబు

23

# హంటర్ షాడో

**కా**వాల్సిన వాళ్ళందరూ కళ్ళ ముందే మటుమాయం అయిపోయారన్న బాధతో తల్లడిల్లి పోతున్నది బిందు. ఎదురుగా వున్న గులకరాయిని ఎవరో కిందినించి గట్టిగా నెట్టినట్లు పైకి ఎగిరి పడటాన్ని చూసేసరికి, పోతున్న ప్రాణాలు తిరిగి వచ్చినట్లు అయింది.

తన పాదాల కింద ఏదో డిప్రెషన్ ఉంది. అందులోనుంచి వచ్చిన వత్తిడి కారణంగానే కదిలిందా గులకరాయి. తన కదలికల వల్ల మాత్రం కాదు.

ఆ మాట మనసులో మెదిలిన వెంటనే, ఇసుకలో వున్న గులకరాళ్ళు తన చేతి వేళ్ళను గాయపరుస్తాయని కూడా చూడకుండా, గబగబా చేతులతో ఆ ఇసుకను చెల్లా చెదరు చేయటం మొదలుపెట్టింది.

ఎంతసేపు అలా పనిచేసిందో ఆమెకు తెలియదు. చీకట్లు తొలగిపోయి తూర్పుదిక్కున తొలివెలుగులు ప్రత్యక్షం అవుతూ వుండగా నడుము లోతు గోయి తయారయింది.

మొఖం మీద నుంచి బొట్లుబొట్లుగా కారుతున్న స్వేదబిందువుల్ని పమిటి చెంగుతో అద్దుకోవటానికి – ఒక్క క్షణం పాటు ఆగిందామె. అలా ఆగిన సమయంలోనే మరోసారి ఆమె పాదాలకు తెలిసివచ్చింది. కింది నించి ఎవరో బలంగా తడుతున్నట్లు – ఒక ప్రకంపన.

గుబగుబలాడుతున్న గుండెల్ని చిక్కబట్టుకుంటూ,

## జరిగిన కథ

బ్రిటీష్ కాలంలోనే అంతమైపోయిన థగ్గులు మళ్ళీ ఎందుకు విజృంభించి జీవబలులు చేస్తున్నారో రహస్యం కనిపెట్టేందుకు సరిహద్దులు దాటి వెళ్ళాడు షాడో. షాడో వారి కంట్లో పడతాడు. అపార ధన రాశులు కుమ్మరించే మహిమగల వజ్రాన్ని సంపాదించేందుకు థగ్గుల నాయకుడు శాకోబా, కాళికాలయం జాడ తెలుసుకునేందుకు అన్వేషణ ప్రారంభించాడు. ఎడారిలో కాళికాలయంకోసం వెతుకుతున్న గంగారాం, మహమ్మద్, యాసుకీలు బిందూ మినహా అంతా ఇసుకవూబిలో కూరుకుపోతారు. మరోవైపు షాడో కూడా అచితా తండా నాయకుడి కూతురుతో కలిసి ఎడారిలో తిరుగుతూ కాళికాలయం రహస్యాన్ని కనిపెట్టాడు. అంతకుముందు ఢిల్లీలో సిబిఐ డైరెక్టర్ కులకర్ణి ప్రధానమంత్రి సమావేశానికి వెళుతూ మార్గమధ్యలో అదృశ్యమయ్యాడు. షాడో కారణంగా సరిహద్దుల్లో చెలరేగిన యుద్ధ పరిస్థితిపై ప్రధానమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఆ తర్వాత....

ఇంకోసారి తవ్వటాన్ని ప్రారంభించబోతుండగా – ఉన్నట్లుండి ఆమె పాదాలకు అడుగు దూరం లో ఆ గోతిలో ప్రత్యక్షం అయిందొక పెద్దరంధ్రం. అందులో నుంచి మంత్రం వేసినట్లు పైకి ప్రత్యక్షం అయిందొక తల.

శరీరంలోని శక్తి అంతా క్షీణించిపోయిన ఫీలింగ్ కలుగుతుండగా – తాను తవ్విన ఆ గోతి అంచులకు ఆనుకుని నిశ్చలంగా వుండిపోయింది ఆమె. పెద్దగా అరిచి కేకలు పెట్టాలని అనుకున్నది గాని, శబ్దం ఆమె పెదవుల్ని దాటి బయటికి రాలేదు.

బయటికి వచ్చిన తల ఏ దయ్యానిదో భూతానిదో కాదు. అక్షరాల బంది పోటు మహమ్మద్‌ది.

రంధ్రంలో నుంచి బయటికి వచ్చినవెంటనే బిందును గమనించి, పట్టరాని సంతోషంతో పెద్ద పొలికేక పెట్టబోయాడు అతను.

శబ్దం అతని నోటిలోనుంచి బయటికి రాకముందే, అతని మెడ చుట్టూ చేతులు చుట్టి బలంగా పైకి లాగింది బిందు.

అర నిముషం ఆలస్యం అయితే ఊపిరి ఆడక అటో ఇటో అయిపోయే వాడు మహమ్మద్. ఆమె తన మెడను పట్టుకున్న మరుక్షణం, రంధ్రంలో నుంచి తన పొడుగాటి చేతుల్ని పైకెత్తి, ఆమె చేతుల్ని పట్టుకున్నాడు గట్టిగా.

అవసరం బిందుకు అమితమైన శక్తిని ప్రసాదించింది. ఊపిరి బిగపట్టి అతన్ని రంధ్రంలో నుంచి గోతిలోకి లాగి పడేసింది.

'ఇది ఎంతో లోతులేదు.... గంగారాం మన పాదాల కిందనే వున్నాడు. నువ్వు విశ్రాంతి తీసుకో. నేను చూసుకుంటాను' అంటూ రాక్షసుడి మాదిరి పని చేశాడు మహమ్మద్.

అర నిముషం తర్వాత గంగారాం. అతని వెనుకగా యాసుకీ, ఆమె వెనుక అచితా తండా నాయకుడి కొడుకు దుమ్ము కొట్టుకున్న దేహాలతో బయటికి వచ్చారు.

***

మెత్తటి చెయ్యి భుజాన్ని స్పృశించేసరికి ఉలిక్కిపడి కనులు తెరిచాడు గాఢ నిద్రలో వున్న షాడో.

పక్కనే మొహరించి కూర్చుని వుంది అచితా తండా నాయకుడి కూతురు. 'బండరాయి దగ్గర ఏదో అలికిడి వినవస్తోంది.... నాకు భయంగా వుంది' చిన్న కంఠంతో అతని చెవిలో ఊదింది.

ఎప్పుడో ఆరిపోయి బూడిదగుట్టగా మారిపోయింది చితుకుల మంట. చిక్కటి చీకటి ఆ ప్రదేశాన్నంతా గట్టిగా ఆవరించుకుని వుంది.

కనులు చిట్లిస్తూ ఆమె చూపించిన వైపు చూశాడు షాడో. అరక్షణం తరు వాత అతనికి కూడా వినిపించింది



అలికిడి – పొడవుగా బరువుగా వున్న ప్రాణి ఏదో గుహకు అడ్డంగా వున్న బండరాయి క్రింది నించి గుహలోకి పాకుతున్నట్లు.

పాంటు వెనుక భద్రపరచుకున్న డాగర్‌ని వేగంగా బయటికి లాగి ఒక్క గంతులో ఆ బండ దగ్గరికి పోయా



దతను.

బుస్సుమని రొదచేస్తూ నడుము ఎత్తుకు పడగను పైకి లేపింది. బండ కింద వున్న ఒక బొరియలో నుంచి గుహలోకి వచ్చిన పాము.

నాయకుడి కూతురు గనుక మెలకువగా వుండి, దాన్ని ముందుగానే గమనించి వుండకపోతే, ఏం జరిగేదో ఊహించుకునేసరికి చీమలు పాకినట్టు జలదరించింది షాడో శరీరం.

పూనకం వచ్చినట్లు ఊగిపోవడం మొదలుపెట్టింది అది. కోరలు బయటికి కనపడేలా నోటిని తెరిచి ఒక్కసారిగా అతని మీదికి దుమికింది.

జాలి దయ అనే మాటలకు అర్థం తెలియనట్లు నిర్మొహమాటంగా డాగర్‌ని అడ్డంగా దూశాడు షాడో.

అతని గుండెల మీద దృష్టిని నిలిపి కాటు వేయటానికి కదిలిన ఆ మహా నాగం తల చిటుక్కున తెగి అవతల పడింది. పన్నెండు అడుగుల పొడవు వున్న దాని శరీరం తనలో ఇంకా ప్రాణం మిగిలివున్నట్లు గిలగిలా కొట్టు కోవటం మొదలు పెట్టింది.

'అదేదో మంత్రాల పాము మాదిరిగా వుంది. వచ్చేయ్... వెనక్కి వచ్చేయ్..' విపరీతమైన ఆందోళనతో షాడోని హెచ్చరించింది నాయకుడి కూతురు. భుజాన్ని పట్టుకుని వెనక్కి లాగటానికి ప్రయత్నం చేసింది.

విదిలించి కొట్టాడు షాడో. 'కాస్సేపు నోరుమూసుకో బేబీ... ఈ పాము మనల్ని చంపటానికి వచ్చి ఒక విధంగా మంచి సహాయం చేసింది' అంటూ అది ఏ బొరియలో నుంచి గుహలోకి వచ్చిందో ఆ బొరియలోకి చేతుల్ని జొలిపి ఇసుకను చెల్లాచెదురు చేసేశాడు షాడో.

అరగంట తరువాత అడుగు ప్రయాణం, ఆ తరువాత మరో అరగంటకు ఒక మనిషి ప్రవేశించగలిగే రంధ్రం – గుహకు అడ్డంగా పెట్టబడిన బండ రాయి కింద ప్రత్యక్షం అయ్యింది.

డాగర్‌ని వదిలి పెట్టకుండా, అవసరం అయితే ముందుకు విసరటానికి సిద్ధంగా పట్టుకుని అందులోకి దూరాడు షాడో... అర నిమిషంలో గుహ వెలుపలికి చేరుకున్నాడు.

తెల్లవారుతోంది అప్పుడప్పుడే. లావుపాటి కర్రల్ని పట్టుకుని గుంపుగా నిలబడి వున్న మరుగుజ్జులు కనిపించారు అతనికి.

ఆశ్చర్యపడలేదు లేదు షాడో. తన వెనుకే బయటికి పాకుతూ వస్తున్న నాయకుడి కూతుర్ని హెచ్చరించే ప్రయత్నం కూడా చెయ్యలేదు. బండ క్రింది నించి బయ

టికి వచ్చిన వెంటనే బ్రహ్మ రాక్షసుడి మాదిరి మరుగుజ్జుల మీదికి ఎగబడ్డాడు. ఏం జరుగుతున్నదో వాళ్ళకు అర్థం అయ్యే లోపల టపటపా నేల కూలిపోయారు పదిమంది. క్రింద పడిన రెండు కర్రలను తాను చేజిక్కించుకుని, బర్రుబర్రున తిప్పాడు అతను.

గావుకేకలు పెడుతూ దూరంగా పరిగెత్తటానికి ప్రయత్నం చేశారు మిగిలిన వారిలో కొంతమంది. రెండు అడుగుల దూరం కూడా పోక ముందే కీచుధ్వనులు చేస్తూ క్రిందికి దొర్లారు వారిలో మరో పదిమంది.

పారిపోటానికి ప్రయత్నం చేస్తున్న వాళ్ళు ఎవరో, కదలకుండా నిలబడి కర్రలతో తనను కొట్టటానికి చూస్తున్నది ఎవరో గమనించుకునే స్థితిని దాటి పోయాడు షాడో.

కంటికి కనిపించనంత వేగంతో తిరిగాయి అతను పట్టుకున్న కర్రలు. పొలి కేకలు పెడుతూ నేలకూలి పోయారు ఎదిరించటానికి ప్రయత్నించిన వాళ్ళు.

గుహలో నుంచి అతను బయటికి వచ్చిన రెండే రెండు నిముషాల్లో పూర్తి అయిపోయిందా పోరాటం.

పాతిక మందికి పైగా మరుగుజ్జులు గాయపడిన తమ అవయవాల్ని అదుముకుంటూ నేల మీద పడి దొర్లుతున్నారు. ఎదిరించే ధైర్యం లేక దూరంగా పారిపోయిన మరో పాతికమంది, గుహకి వంద అడుగుల దూరంలో వున్న బండల చాటున తలలు దాచుకున్నారు.

'రండిరా... రండి. నా ఎదుటికి రండి..' అటూ ఆ బండల దగ్గరికి పోబోతున్న షాడో దారికి అడ్డుగా వచ్చింది ఇంకో పెద్ద గుంపు.

'ఆగు పరదేశీ... వాళ్ళందరూ ఆడవాళ్ళు. మగవాళ్ళు కారు. ఆగిపో' గుహ బయటికి పాక్షి, అక్కడే నిలబడి వున్న నాయకుడి కూతురు బిగ్గరిగా అరిచేసరికి, దూరంగా తొలగి పోయింది షాడోని ఆవరించుకుని వున్న ఆగ్రహం.

అతను కర్రల్ని కిందికి దించిన వెంటనే మోకాళ్ళ మీద కూలబడి దీనంగా చూస్తూ 'మమ్మల్ని మా మగవాళ్ళని నువ్వు హింసించవద్దు... మేము చేయవలసిన పనిచేశాము. ఇందులో మా తప్పేమీ లేదు..' గద్గద కంఠంతో చెప్పింది. ఆడవాళ్ళ గుంపులో అందరిలోకి పెద్దదాని మాదిరిగా కనిపిస్తున్న ఒక వృద్ధ మహిళ.

'నా ప్రశ్నలకు సజావుగా సమాధానం చెపితే నేను మీ జోలికి రాను. అతి తెలివి చూపించి మమ్మల్ని మళ్ళీ గుహలోకి నెట్టాలనుకున్నా, పాముల్ని తేళ్ళను వదిలి భయపెట్టాలని చూసినా మీలో ఎవరినీ ఊరికే వదిలిపెట్టను. అందరి కాళ్ళు విరగగొట్టి నేనే మిమ్మల్ని ఆ గుహలోకి నెడతాను' కరుకు కంఠంతో అన్నాడు షాడో.

'పరాయివాళ్ళు ఎవరు ఈ పర్వాతాల్లోకి వచ్చినా ఉచ్చుతాళ్ళతో బంధించి, ఆ గుహలోకి నెట్టాల్సిన విధి మాది. అందులో నివశించే ఆ పాము కాటుకు బలి అయిపోతే తీసుకుపోయి ఇసుకలో పూడ్చిపెట్టాల్సిన బాధ్యత. ఇందులో మా తప్పు ఏ మాత్రము లేదు..' గద్గదంగానే చెప్పింది ఆ వృద్ధ మహిళ.

మాయమైపోయింది షాడో మొఖంలోని కరుకుతనం. దాని స్థానంలో విపరీతమైన ఆశ్చర్యం ప్రత్యక్షం అయింది.

'పాము కాటుకు బలి అయిపోతే తీసుకుపోయి ఇసుకలో పాతి పెడతారు. బాగానే వుంది. మరి బలికాకుండా బతికి వుంటే?' అని అడిగాడు.

'తెల్లారిన తర్వాత తీసుకుపోయి ఇసుక స్తంభం దగ్గర వదిలి పెట్టాలి. అక్కడ వున్న ఇసుక ఊబిలో చిక్కుకుని ప్రాణాలతో బయట పడగలిగితే కాళ్ళను మొక్కి వెనక్కి వచ్చేయాలి.... అంతే' అన్నది ఆమె.

సిగరెట్ వెలిగించుకుని పొగను గట్టిగా గుండెల్లోకి పీల్చుకుంటే తప్ప ఆ మాటలు తమకు అర్థం కావని వెంటనే అనిపించింది షాడోకి.

## అదే అంజలి రహస్యం!



**టా**లీవుడ్‌కి వచ్చిన కొత్తల్లో అంజలి బొద్దుగా వుండేది. అయితే ఇప్పుడు 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమాలో అంజలిని చూసిన వారు ఆశ్చర్యపోతున్నారట! దానికి కారణం అంజలి స్లిమ్‌గా తయారవడమే అంటున్నారు. దీని కోసం అంజలి బాగానే కష్టపడిందట! ప్రతి రోజూ ఓ రెండు మూడు గంటలు వ్యాయామం, ఓ అరగంట ధ్యానం ఇలా శరీరాన్ని ముప్పుతిప్పలు పెట్టి బొద్దుగా వుండే అంజలి ఇప్పుడు ముద్దుగా తయారైంది. స్లిమ్‌గా అందంగా తయారైన అంజలిని చూసి దర్శక నిర్మాతలు ఆమె ఇంటి ముందు క్యూ కడుతున్నారట! ఆమెను చూడడానికి కాదు. ఆమెను తమ సినిమాల్లో తీసుకోవడానికి! మొత్తానికి అంజలి డైరీ వచ్చే సంవత్సరానికి ఫుల్‌గా నిండిపోయింది.

సిగరెట్లు ఎప్పుడో అయిపోవటం వల్ల ఆ పని చేయటం సాధ్యం కాదు. క్రిందికి దించి పట్టుకున్న కర్రల్ని వదిలి వేశాడతను. నిలుచున్న చోటనే చతికిలపడి, పాదాల దగ్గర కనిపించిన ఒక ఎడారిగడ్డి మొక్కలో నుంచి సన్నగా పొడుగ్గా వున్న గడ్డి పరకను తీసి సిగరెట్ మాదిరి నోటిలో పెట్టుకున్నాడు.

అతని ఆవేశం పూర్తిగా అణిగిపోయిందని గ్రహించి గబగబా అతని పక్కకు వచ్చి నిలబడింది నాయకుడి కూతురు.

'అసలు మీరు ఎవరు? ఎంతకాలం నించి ఈ బండల్లో వుంటున్నారు? ఎడారిని ఆశ్రయించుకుని బతికే మాకు గాని, మా పెద్దలకు గాని, మా పూర్వీకులకు గాని మీ గురించి ఏమీ తెలియకపోవటానికి కారణం ఏమిటి?' మోకరించే వున్న వృద్ధ మహిళను అడిగింది.

'అబ్బో... ఎంతకాలం నుంచి అని అడిగితే ఏం చెప్పను తల్లీ? చాలా కాలం నించి... మా అమ్మ, ఆమెకు అమ్మ, ఆమెకు అమ్మమ్మ ఇంకా ఇంకా వెనక్కి పోవాలి...' వేళ్ళమీద లెక్క పెట్టటానికి వీలు కాలేదు కాబోలు, మాటను ఆపేసిందా మహిళ.

'అప్పుడెప్పుడో ఒక పెద్దాయన మా పూర్వీకులు పదిమంది మగవాళ్ళని పది మంది ఆడవాళ్ళని తీసుకువచ్చి ఈ గుహకు కాపలాగా వదిలి వెళ్ళాడట. గుహలో నుంచి ప్రాణాలతో ఎవరైనా బతికి బయటపడి, ఇసుక స్తంభం రహస్యాన్ని బట్టబయలు చేసేంతవరకూ ఇక్కడే నివశించాలని, గట్టిగా కాపలా కాయాలని చెప్పి వెళ్ళాడట...' వెంటనే అందుకుని చెప్పింది మరో మహిళ.

గడ్డి పరకను సిగరెట్ మాదిరిగా పట్టుకుంటూ 'మీ మగవాళ్ళందర్నీ పిలవండి త్వరగా' హెచ్చరించాడు షాడో.

మరుగుజ్జు మహిళల మొఖాల్లో వెంటనే ప్రవేశించింది భయం.

'మా పరదేశికి కోపం తగ్గిపోయింది. మీ మగవాళ్ళని ఏమీ చెయ్యడు. ధైర్యంగా రమ్మని చెప్పండి' షాడో తరపున వెంటనే భరోసా ఇచ్చింది నాయకుడి కూతురు.

పక్కకు తిరిగి ఎడారి నక్క ఊళవేసినట్లు శబ్దం చేసింది ఆ మహిళ. బండలచాటున తలలు దాచుకున్న వాళ్ళతో పాటు, దెబ్బలు తిని నేల మీద పడిపోయిన వాళ్ళు కూడా వెంటనే వచ్చి గుంపుగా షాడో ఎదుట నిలుచున్నారు.

'ఇంతమంది మరుగుజ్జులను ఇంత దగ్గరిగా నేను ఏనాడు చూడలేదు. ఎక్కడో నూటికి కోటికి ఒకరు వుంటారని వినటమే గాని, ఒక జాతి మొత్తం ఇలా వుంటుందని అనుకోలేదు' ఆశ్చర్యంగా చూస్తూ అన్నది నాయకుడి కూతురు.

'నీ అనుమానం నిజమేనే నా తల్లీ... మొట్టమొదటగా ఇక్కడికి తీసుకు రాబడినప్పుడు మేము కూడా మీ మాదిరిగానే పొడుగ్గా వుండే వాళ్ళ మట. బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా బతకటము, మాలో మేమే పెళ్ళిళ్ళు చేసుకోవటము జరగటం వల్ల మా ఎత్తులు తగ్గిపోయి పొట్టిగా మారిపోయాము..' తమ వారి వంక జాలిగా చూస్తూ చెప్పింది వృద్ధ మహిళ.

'ఎంతకాలం మీకు ఈ బాధ్యత? ఎప్పుడు విమోచనం?' అని అడిగింది నాయకుడి కూతురు.

'బెమ్మండమయిన ఇసుక తుఫాను ఎడారిని అల్లకల్లోలం చేసినప్పుడు దారి తప్పిన నీడ ఒకటి ఈ బండల్లోకి వస్తుందిట. గుహలో నివశించే పామును చంపి, ఇసుక స్తంభపు రహస్యాన్ని బట్టబయలు చేస్తుందిట... అప్పుడు మాకు విమోచనమట..' అడిగింది తనను కాకపోయినా గబగబా సమాధానం ఇచ్చాడు ఒక వృద్ధ మరుగుజ్జు.

ఇసుక తుఫాను అనే మాట నాయకుడి కూతురికి వెంటనే అర్థం అయింది. నీడ ఎడారిలోకి రావటం ఏమిటో తెలియలేదు.

'అర్థం పర్థం లేని మాటల్ని పట్టుకుని ఇంతకాలం ఎడారి జంతువుల మాదిరి బతకటం మీ మూర్ఖత్వం... మీరు ఎప్పుడో బయటికి వెళ్ళి పోయి వుండాల్సింది. ఎప్పుడో ఎవరో ఏదోపెట్టిన ఆంక్షకు కట్టుబడి మీ జీవితాల్ని నాశనం చేస్తున్నారా' జాలిగా చూస్తూ అన్నదామె.

'అది కూడా అయింది తల్లి... ఆరు తరాల క్రితం వరకూ అప్పుడప్పుడు బయటికి వెళ్ళేందుకు మాలో కొంతమంది ప్రయత్నాలు చేశారు. బండల్ని దాటిన వెంటనే ఎక్కడినించో వచ్చి వాళ్ళందర్నీ కాటువేసి ప్రాణాలు తీసింది గుహలో వుండే పాము...' దీనంగా చూస్తూ చెప్పింది వృద్ధమహిళ.

'ఈ ఎడారిని ఆశ్రయించుకుని బతికే అచితా తండా నాయకుడి కూతురిగా మీకు నేను అభయం ఇస్తున్నాను. గుహలో వుండే పాము చచ్చిపోయింది. మీరు నిర్భయంగా బయటికి పోవచ్చు. కావాలంటే నేనే స్వయంగా మిమ్మల్ని మా తండాకి తీసుకుపోయి మాతో పాటు జీవించే ఏర్పాట్లు చేస్తాను' గంభీరంగా చెప్పింది నాయకుడి కూతురు.

కాగడాల మాదిరి గప్పున కాంతివంతం అయ్యాయి మరుగుజ్జుల మొఖాలు. గోలగోలగా మాట్లాడుకోవటం మొదలుపెట్టిన వెంటనే, పెద్దగా అరిచి అందరినీ నోళ్ళ

మాయించాడు వారి నాయకుడిలాంటి వృద్ధుడు.

'ఇసుక స్తంభం దగ్గర ఏ రహస్యం దాక్కుని వుందో బయట పడందే మనం విముక్తులం అయినట్లు అనుకో కూడదు.. ముందు అక్కడికి పదండి.. తర్వాత మనం ఎక్కడికి పోవాలో ఆలోచించుకుందాం' అన్నాడు.

చేతుల్ని గాలిలోకి ఎత్తి బిగ్గరిగా కేకలు పెట్టారు అందరూ. గబగబా ముందుకు వచ్చి షాడో చేతులు పట్టుకుని ఒక పక్కకు తీసుకు పోబోయారు.

గుహలో తాను డీ కోడ్ చేసిన మాటల్ని గుర్తుకు తెచ్చుకుంటున్న షాడోకి వెంటనే కనిపించారు ఆయాసంతో వగరుస్తూ వస్తున్న ఇంకో ఇద్దరు మరుగుజ్జులు.

'ఎడారిలో నించి గుంపుగా వస్తున్నారు అనేకమంది పోటుగాళ్ళు. కంటికి కనిపిస్తే వట్టి చేతులతోనే మన గొంతులు పిసికి చంపేసేటట్టుంది వాళ్ళ వాలకం' వగరుస్తూ నాయకుడికి చెప్పారు.

'ఇసుక స్తంభం దగ్గరికి పోగల పోటుగాడు మనకి కనిపించిన తర్వాత, ఇంకెవరి గురించీ మనం ఆలోచించాల్సిన అవసరం లేదు. వాళ్ళ మానాన వాళ్ళని బండల్లో చక్కర్లు కొట్టనీయండి. ముందు మనం ఇసుక స్తంభం దగ్గరికి పోవాలి' అన్నాడు నాయకుడు.

గోలగోలగా అరుస్తూ బయలుదేరారు మరుగుజ్జులు అందరూ. షాడోని, నాయకుడి కూతుర్ని నెట్టినంత పని చేస్తూ తమతోపాటు నడిపించారు.

'పరదేశీ... ఇప్పుడు వచ్చిన గుంపు దియోబీ రాక్షసులే అయివుండ వచ్చు. నిన్ను నన్ను వెతుకుతూ వాళ్ళు కూడా బండల్లోకి వచ్చినట్లున్నారు. ఇప్పుడు ఎలా?' చిన్న కంఠంతో షాడోని అడిగింది నాయకుడి కూతురు.

అదే అనుమానం షాడోని కూడా పట్టి పీడిస్తోంది.

ఇసుక స్తంభం దగ్గరే వుంది పాత కాలపు కాళికాలయం. దాన్ని కనిపెట్టి అందులో ఏముందో తెలుసుకునే లోపల ఆ దియోబీలు వచ్చి పడితే ఏం చేయాలి?

అతని ఆలోచనలకు సరియైన సమాధానం లభించకముందే, దూరం నించి వారి దృష్టి పథంలోకి వచ్చింది ఎత్తుగా వున్న ఇసుక రాతిస్తంభం.

'అదిగో... అదే... మనం వెళ్ళాల్సింది దాని దగ్గరికీ' ఆనందంగా అరిచి చెప్పబోతూ ఆఖరి క్షణంలో ఆగిపోయాడు మరుగుజ్జు నాయకుడు.

స్తంభం దగ్గర ముగ్గురు మగవాళ్ళు, ఇద్దరు ఆడవాళ్ళు నిలబడి వుండటమే అందుకు కారణం.

'ఆగిపోండి... అందరూ ఆగిపోండి' బిగ్గరిగా ఆజ్ఞ ఇచ్చాడు నాయకుడు.

ఆగిపోయారు అందరూ... షాడో కూడా ఆగిపోయి తన కళ్ళు తనని ఏమారుస్తున్నాయేమో అన్నట్టు ఆశ్చర్యంగా చూశాడు.




### దైవభక్తి...



*కొడుకు:* నాన్నా మా టీచర్‌కి పాఠాలు చెప్పడం కన్నా దేవుడి మీదే భక్తి ఎక్కువ!

*తండ్రి:* ఎలా చెప్పగలవురా?

*కొడుకు:* మేం ఏం మాట్లాడినా 'ఓ మైగాడ్' అంటూంటుంది.

***

'ఊబి మాదిరి కనిపిస్తోంది గాని, ఈ స్తంభం చుట్టూ వున్నది నిజమైన ఊబి కాదు. దాని కింద పెద్ద గది వుంది. ఇసుకలో నుంచి జారి మేము ఆ గదిలో పడిపోయాము' ఆయాసం అణిగిపోయిన తర్వాత బిందుకు చెప్పాడు గంగారాం.

'నువ్వు గోతిని తవ్విన తర్వాత మేము ఆ గది పై కప్పును పగల గొట్ట గలిగాము. నువ్వే గనుక గోతిని తవ్వకుండా వుంటే సజీవ సమాధి అయిపోయే వాళ్ళం...' అని కూడా అన్నాడు.

అతనికి ఇష్టం లేక పోయినా, ఇంకోసారి గోతిలోకి దిగింది బిందు. ఏ రంధ్రంలో నుంచి వాళ్ళు బయటికి వచ్చారో ఆ రంధ్రంలో నుంచి లోపలికి తొంగి చూసింది.

ఇసుక స్తంభం దగ్గరే పాడుపడిన ఆలయం వుంటుందన్న నమ్మకంతో వెనుకాముందు చూసుకోకుండా దాని దగ్గరికి పోయినట్లున్నారు గతంలో కొంతమంది. కింద వున్న గదిలో పడిపోయి, బయటికి వచ్చేమార్గం తెలియక అస్థి పంజరాలుగా మారిపోయారు.

ఒకరి భుజాల మీద ఒకరు నిలబడి ఆ గది పై కప్పును బలంగా తట్టారు గంగారాం మహమ్మద్. అలా చేయటం వల్ల ఉద్భవించిన ప్రకంపనల కారణం గానే ఆమె ఆ గోతిని తవ్వి వారిని బయట పడవేయగలిగింది.

'ఇప్పటివరకు మనం చేసిన సాహసాలు చాలు. ఇక్కడ ఈ పాడు స్తంభం తప్ప ఇంకేమీ లేదు. ఆలయం వున్నదనే మాట అవాస్తవం. మన దారిన మనం వెళ్ళిపోవడం ఉత్తమం' బిందుకు చేయి అందించి గోతిలో నుంచి బయటికి లాగుతూ అన్నాడు మహమ్మద్.

'ఈ గది పైభాగంలో ఊబి ఇసుక ఎలా ఏర్పడింది? మీరు గదిలో పడి పోయినప్పుడు ఆ ఇసుక కూడా మీతో పాటు గదిలో పడి పైభాగం ఖాళీ అయిపోవాలి. అలా జరగలేదు. ఇసుక మళ్ళీ యథాతథం అయింది. ఎందుకు అలా జరిగింది?' సాలోచనగా అడిగింది బిందు.

ఆ ప్రశ్నకు మహమ్మద్‌గాని, గంగారాం గాని సమాధానం చెప్పకముందే, 'వచ్చేశారు... దియోబీ గాళ్ళు మనల్ని వెతుకుతూ వచ్చేశారు.. ఆ దేబాసి గాడు దగ్గర వుండి వాళ్ళని నడిపిస్తున్నాడు' ఆవేశం నిండిన కంఠంతో చెప్పాడు అచితా తండా నాయకుడి కొడుకు.

అధికంగా ఆలోచించలేదు మహమ్మద్. అసలు అలా ఆలోచించే అలవాటు కూడా అతనికి లేదు.

'దొరికిన వాళ్ళని దొరికినట్టు విరిచేద్దాం.. మనల్ని పట్టుకుని వాళ్ళు పెట్టిన బాధలకు రెట్టింపు బాధలు వాళ్ళూ అనుభవించేటట్టు చేద్దాం... చూస్తావేమిటి భాయ్. అందుకో గులకరాళ్ళని' అంటూ వెనక్కి తిరిగాడు సరయిన సైజు రాళ్ళను ఏరటం కోసం.

'ఇప్పుడే కాదు... నువ్వు ఎప్పటికీ మారవు.. నీ మొండితనం కూడా మారదు. బాగున్నావా మహమ్మదు?' నవ్వుతూ పలకరించాడు మెత్తగా అడుగులు వేస్తూ వచ్చి బండల దగ్గర నిలబడిన షాడో.

తెరిచిన నోరు తెరిచినట్లుండగానే బొమ్మలా బిగుసుకుపోయాడు మహమ్మద్. అతనితోపాటు తల తిప్పి చూసి, గుండెలు చెదిరిపోయేటట్లు పొలికేక పెట్టాడు గంగారాం.

కళ్ళ వెంట ఉబికి రాబోయిన నీటిని బలవంతంగా అదుముకుంటూ చెంగున గెంతి షాడో దగ్గరికి పోయింది బిందు.

ఒక చేత్తో ఆమెను దగ్గరికి తీసుకుని గట్టిగా గుండెలకు హత్తుకున్నాడు షాడో. రెండో చేత్తో గంగారాం భుజం పట్టుకొని గట్టిగా ఊపాడు.

బిందు అతనికి ఆరో ప్రాణమనీ, ఆమె కంటె

**కాళికాదేవాలయంలో నుదిటిన ఉన్న మరకతమణిని షాడో స్వాధీనం చేసుకున్నాడు. సి.ఐ.బి డైరెక్టర్ కులకర్ణి దానిని పొరుగు దేశం హై కమిషనర్‌కు అందజేశారు. ''వింజారాకోటలో కాళికా విగ్రహం నుదుటున ఈ మణిని ఉంచండి. అపార నిధులు లభిస్తాయి. దాంతో మీ దేశాన్ని అభివృద్ధి చేసుకోండి'' అని చెప్పారు.**

ముందుగా గంగారాం అతనికి ఐదో ప్రాణమనీ మహమ్మద్‌కి తెలుసు.

ఆ సంగతి తెలియని యామునికి కొంచెం ఏదోలా అనిపించిన మాట వాస్తవం. మరుగుజ్జులతో కలిసి మెల్లగా వచ్చిన నాయకుడి కూతురు కూడా కొంచెం అసూయపడేదే గాని, మహమ్మద్ పక్కనే నిలబడి వున్న తన సోదరుడిని చూసిన ఆనందంతో ఆ విషయాన్ని పట్టించుకోలేదు.

'పరదేశీ దియోబీలు వచ్చేస్తున్నారు... మనల్ని చూడనే చూశారు'' అని మాత్రం హెచ్చరించింది.

మరుగుజ్జుల వంకా, కాళ్ళ దగ్గర వున్న ఉచ్చుతాళ్ళ వంకా చూసి తల ఊపాడు షాడో... బిందుని అవతలికి నెట్టి, గుండెలు అదిరిపోయేటట్లు సింహనాదం ఒకటి చేసి ముందుకు పరిగెత్తాడు.

***

దుల్హన్ బజారుకు ఒక చివరగా వున్న పాతకాలపు హవేలీ పక్కన టాంగాని ఆపి క్రిందికి దిగాడు చంద్ర. పాంటు జేబులోనించి బీడిని తీసి వెలిగించుకుంటూ చుట్టూ చూశాడు.

వంద గజాల దూరంలోనే కనిపించింది అతనికి చిన్నచిన్న గదుల్ని, మడత మంచాల్ని రెంట్‌కి ఇచ్చే ఖయ్యామ్ లాడ్జి.

తీరికగా నిలబడటమో, తాపీగా విచారించటమో చేసే ఓపిక చంద్రకి ఎప్పుడు లేదు... చకచకా అడుగులు వేసి ఆ లాడ్జి దగ్గర ఫుట్‌పాత్ మీద వచ్చేపోయే వారిని యాచిస్తూ కూర్చున్న ఒక వృద్ధురాలి దగ్గరికి పోయాడు.

'ఎవ్వరైనా వచ్చి నా దగ్గర ఊరికే నిలబడితే ఇంత వరకూ నేను చూసిన వన్నీ చెప్పమని మా సంఘం నాయకురాలు నాకు చెప్పింది' నాలుగు నిముషాల పాటు అతను కదలకుండా నిలబడేసరికి తనంతట తానుగా మాట్లాడిందా యాచకురాలు.

అప్పుడు పాంటు జేబులో నుంచి ఒక కరెన్సీ నోటును తీసి ఆమె చేతికి అందించాడు చంద్ర.

'లాడ్జి వెనకాల ఒక రేకుల షెడ్డు వుంది. ఇద్దర్ని మోసుకువచ్చి ఆ షెడ్‌లో పడుకోబెట్టారు... ఏ క్షణంలో నైనా తిరిగి ఇక్కడినించి తీసుకు వెళ్ళి పోవచ్చు' చిన్న కంఠంతో చెప్పిందామె.

కులకర్ణి గారు ఆర్డర్స్ ఇవ్వకపోయినా, సెక్రటరీ సులోచన తనంత తానే తమ ఇన్‌ఫార్మర్ల నెట్‌వర్క్‌ని యాక్టివేట్ చేసిందని తెలిసిపోయింది చంద్రకి.

శత్రువుల జాడల్ని మాత్రమే కాదు. సిబిఐకి చెందిన వారి అందరి కదలికల్ని కూడా వాచ్‌చేస్తూ వుంటారు ఆ ఇన్‌ఫార్మర్స్. అంటే ఇప్పుడు తనని కూడా ఎవరో ఒకరు గమనిస్తూనే వుంటారు. అవసరం అనుకుంటే రంగంలోకి దిగి తమకు హెల్ప్ చేస్తారు.

ఆ మాట అనుకున్న మరుక్షణం ఆలస్యం చేయలేదతను. పరుగులాంటి నడకతో షెడ్ దగ్గరికి పోయాడు. ఓరగా వేసి వున్న తలుపుల్ని బలంగా ఒక తన్ను తన్ని లోపలికి జంప్ చేశాడు.

యాచకురాలు చెప్పిన మాటల్లో అసత్యం ఏమీ

లేదు. కాళ్ళు చేతులు కదలకుండా కట్టి వేయబడి, ఒక మూలగా పడుకోబెట్టబడిన కులకర్ణి గారు, కెప్టెన్ వాసు అతనికి కనిపించాడు.

వారి దగ్గరికి పోబోతూ ద్వారం దగ్గర ఏదో నీడ కది లేసరికి, గిరుక్కున వెనక్కి తిరిగాడు అతను.

'నాకు తెలుసు... మీలో ఎవరో ఒకరు వస్తారని నేను ఊహించి అందుకు సిద్ధంగానే వున్నాను..' అంటూ లోపలికి వచ్చాడు శాకోబా.

సరిహద్దుల దగ్గర మొహరించిన మిలటరీ బలగా లకు కనిపించకుండా ఇవతలికి వచ్చాడు అతను. 'నా జీవితాశయాన్ని నాశనం చేయదలచిన షాడోని నేను వదిలి పెట్టను. మిమ్మల్ని అందరినీ ఎరగా పెట్టి అతన్ని సాధిస్తాను' అంటూ చిన్న రబ్బర్ బంతి వంటి వస్తువును నేలకేసి బాదాడు.

గప్పుమంటూ లేచింది నల్లటి పొగ. అతని మీదికి దుమికిబోతున్న చంద్రకు వెంటనే స్పృహ తప్పిపోయింది.

'వీడిని కూడా కాళ్ళు చేతులు కట్టేసి ఒక పక్కన పడే యండి. సరయిన టైములో మనం ఈ చోటును కూడా ఖాళీచేసి, ఇంకో ప్రదేశానికి వెళ్ళి పోదాం.' తన వెనుక నిలబడిన అనుచరులకు చెప్పాడు శాకోబా.

తెలివితప్పి పడిపోయిన చంద్ర దగ్గరికి వెళ్ళారు వాళ్ళు. తమ దగ్గర వున్న నైలాన్ తాళ్ళతో అతని కరచర ణాలకు దృఢంగా బంధించబోతుండగా.

అంతకుముందు శాకోబా విసిరిన బంతి వంటి వస్తువు కంటె చాలా చిన్న పరికరం ఒకటి వచ్చి ఆ గదిలో పడింది.

'పరిగెత్తండి. బయటికి పరిగెత్తండి. త్వరగా' ఆందోళ నగా అరిచాడు శాకోబా. అతని అనుచరులు ఆ పని చేయ కముందే గది నిండా అలుము కున్నది తెల్లటి పొగ..

అనుచరులతో పాటు తాను కూడా స్పృహ తప్పి పడిపోయాడు శాకోబా. తాను ధరించి వున్న తెల్లటి కోటును తీసి అవతలకి విసిరేస్తూ పరిగెత్తుకు వచ్చాడు స్పెషల్ ఎఫెక్ట్ హెడ్ డాక్టర్ అరుణాచలం. తనతో పాటు వచ్చిన సి.ఐ.బి. సెక్యూరిటీ గార్డులకు శాకోబాని, అతని అనుచరుల్ని అప్పగించి, తాను కులకర్ణి గారికి వాసుకి చంద్రకి తెలివి తెప్పించే ప్రయత్నాలు మొదలు పెట్టాడు.

***

లోహంతో చేసిన ఆయుధాలు సరిగ్గా ఉపయోగ పడని అయస్కాంత శిలలు చుట్టు వుండటం వల్ల, తమ కత్తుల్ని బరిశెల్ని ఎఫెక్టివ్‌గా ఉపయోగించ లేక పోయారు దియోబీలు.

బండల మధ్య గిరికీలు కొడుతూ దొరికిన వాళ్ళని దొరికినట్టు విరగ తీసేశాడు షాడో. అందిన వాళ్ళని అందినట్లు బండలకేసి బాది వదిలారు మహమ్మద్, గంగారాం.

మరుగుజ్జులు తమ ఉచ్చు తాళ్ళతో దియోబీలను ఉక్కిరిబిక్కిరి చేస్తే, మరుగుజ్జులు దగ్గర వున్న కర్రల్ని పట్టుకొని చిందులు తొక్కారు అచితా తండా నాయకుడి కొడుకు, కూతురు.

ఎంతోసేపు కొనసాగలేదు ఆ పోరాటం. ఆ బండల మధ్య తమ ప్రతాపం ఎందుకూ పనికిరాదని గ్రహించి, వచ్చిన దారినే ఎడారిలోకి పారి పోయారు దియోబీలు అందరూ. వారికంటె ముందుగా మాయం అయి పోయాడు దేబాసి.

'గెలిచాము... వట్టిచేతులతో యుద్ధం చేసి మనం దియోబీలను గెలిచాము' ఆనందంగా అరుస్తున్న అచితా తండా నాయకుడి కూతురి వంక నవ్వుతూ చూసి, బిందును దగ్గరికి పిలిచాడు షాడో.

ఇసుక స్తంభం దగ్గర ఆమె ఎదుర్కొన్న అనుభవాల న్నిటినీ విన్న తర్వాత ఒక ప్రశ్న అడిగాడు.

'తూర్పుదిక్కు తెల్లబడిన సూర్యోదయం అయిన తర్వాత ఇసుక స్తంభం నీడ మొదటగా ఏ బండ మీద పడింది?'

పరిచయం లేని ప్రదేశాల్లో సంచరించవలసిన అవ సరం ఏర్పడినప్పుడు, చుట్టూ ఏం జరుగుతున్నదో, వాతావరణం ఎలా వున్నదో గమనించు కోవటం చాలా ముఖ్యం. అది బిందుకు తెలుసు. కాళ్ళ క్రింది ప్రకంపన లేమిటో తెలుసుకోవటం కోసం గోతిని తవ్వుతూ కూడా ఆమె గమనించింది ఇసుక స్తంభం నీడ పొడవుగా బండల మీదికి పోవటాన్ని - ఇప్పుడు షాడో తనను అడ గగానే అతన్ని తీసుకుపోయి ఒక బండని చూపించింది.

అరగంట తర్వాత ఆ బండ వెనుక వున్న సన్నపాటి పగులు వంటి సందును గమనించాడు షాడో. పొడవాటి కర్ర ముక్కని ఆ పగులులో దూర్చి గట్టిగా కదిలించిన వెంటనే దడదడమని శబ్దం చేస్తూ విరిగి పడి పోయింది పెద్ద బండ. ఆరడుగులు ఎత్తున వెడల్పుగా వున్న గుహ, అందులో నిలువెత్తున నిలబడి వున్న కాళిక విగ్రహం, ఆ విగ్రహం నుదుటన మిలమిల మెరిసిపోతున్న ఒక మర కత శిల దర్శనం ఇచ్చాయి.

***

పొరుగు దేశపు హైకమిషనర్‌ని హోమ్‌మినిస్టర్ గారి బంగ్లాకి ప్రత్యేకంగా ఇన్వయిట్ చేయించారు కుల కర్ణి - రెండు రోజుల తర్వాత.

సరిహద్దులు దాటి రాజధానిలో ప్రవేశించిన శాకోబా ఫోటోని ఆ దేశపు మిలటరీ అధికారులకు అందించే ఏర్పాట్లు అంతకుముందే చేశారాయన.

'మీ దేశం నించి వచ్చిన దుర్మార్గుడు ఇతను. మా దేశంలో అల్లకల్లోలాలు సృష్టించటానికి పథకాలు రచిం చాడు. మీరు యుద్ధ ప్రక టనల్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే చంచేలీగు ట్టల దగ్గర మీరు పట్టు కున్న ధగ్గుల గురించి, ఆ నిందను మా మీద రుద్ద టానికి మీరు చేసిన ప్రయ త్నాల గురించి ప్రపంచా నికంతటికీ తెలియచే యటం జరుగుతుంది' అని హెచ్చరికను కూడా వారికి పంపించారు.




డిఫెన్స్ మినిస్టర్ గారు భయపడినట్లు యుద్ధం మొదలు కాలేదు. శాకోబాపేరు, చంచేలీ గుట్టల దగ్గరి సైనిక శిబి రాలు మొదలైన వివరాలను చూడగానే కామ్ అయి పోయాడు అబ్దుల్ రహమాన్. తమ మిలటరీ అధికారు లను కూడా శాంతింపచేశాడు.

కాళిక నుదుటిమీద మరగత శిలను తీసుకున్న తర్వాత, మరుగుజ్జు లందరినీ వెంట బెట్టుకుని అచితా తండా దగ్గరికి పోయాడు షాడో.

దక్కకుండా పోయాడని అనుకున్న తమ కుమా రుడు తిరిగి రావటంతో పట్టరాని సంతోషంతో పరవశిం చిపోయాడు నాయకుడు. అప్పటికప్పుడు మహమ్మద్ మేనకోడలు యాసుకీని తన కుమారుడికి ఇచ్చి పెళ్ళిచేసి, తండాకి రాణిగా ప్రకటిస్తానని వెల్లడించాడు.

మహమ్మద్‌ని అతని దగ్గరే వదిలి, గంగారాం, బిందులతో కలిసి వెనక్కి వచ్చేశాడు షాడో.

అప్పటికి సరిహద్దుల దగ్గర సందడి తగ్గిపోవటం వల్ల, తేలికగానే బోర్డర్స్‌ని దాటి - రాజధానిలో అడుగు పెట్టాడు.

ఈ విషయాలన్నిటినీ బయటపెట్టలేదు కులకర్ణి గారు. షాడో తీసుకు వచ్చిన మరకత శిలను హై కమిష నర్‌కి అందచేశారు.

'వింజరాకోట వెనుక భాగంలో ఒక పెద్ద బావి వుంది. నీళ్ళు కనిపించవు దానిలో... జాగ్రత్తగా గమనిస్తే ఒక సొరంగంలోకి వెళ్ళే మార్గం కనిపిస్తుంది. కోట క్రింద అండర్ గ్రౌండ్ మందిరంలో కాళిక విగ్రహం ఒకటి నిల బెట్టి వుంటుంది. సూటిగా ఆ విగ్రహం కనుల్లోకి చూడ కండి. మతి చలించే ప్రమాదం వుంది. ఇంతకుముందే మేము అధికారులకు అప్పచెప్పిన శాకోబాతో ఈ విలు వైన శిలను ఆ విగ్రహం నుదుటి మీద అతికించండి. ఏదో నిధి చాలా అద్భుతమైనది కనిపిస్తుందిట... మాకు వాటా అవసరం లేదు. మీ దేశాభివృద్ధికే దాన్ని ఉపయో గించుకోండి. ఇంకెప్పుడు తొందరపడి యుద్ధ ప్రకటనలు చేయకండి' అంటూ చిన్న చిన్న చురకలు అంటించారు.

శాకోబాని తమ దేశానికి అప్పగించినప్పుడే అటు వంటి మాటలు విన వలసి వస్తుందని హై కమిషనర్‌కి తెలుసు. అధికంగా మాట్లాడకుండా అవతలికి వెళ్ళిపోయా డాయన.

'కులకర్ణి నిజంగానే అక్కడ నిధి వుంటుందం టారా?' తాము ఇద్దరే వున్నప్పుడు కులకర్ణిగారిని అడి గారు హోమ్ మినిస్టర్ గారు.

'ధగ్గులు వున్నది నిజం. వాళ్ళు కాళికను క్షుద్రశక్తిగా పూజించి హత్యలు చేసింది నిజం. ఉప్పెనలా మనల్ని గడగడలాడించిన ఆ ధగ్గులు గమ్మత్తుగా అంతరించి పోయింది నిజం... ఇప్పుడు ఈ నిధి మాట కూడా ఎందుకు నిజం కాకూడదు?' నవ్వుతూ అడిగారు కులకర్ణి.

'ఒకసారి నేను మన మంకీతో మాట్లాడాలి...' ఉన్న ట్లుండి అన్నారు హోమ్ మినిస్టర్.

బిందు గంగారాంలను వెంట బెట్టుకుని షాడో, చుట్టుదారిన మరోసారి వెస్టర్న్ మౌంటెయిన్స్ దగ్గరికి పోయాడని, ఫకీర్‌బాబా ఆధ్వర్యంలో మహమ్మద్ మేన కోడలికి, అచితా తండా నాయకుడి కొడుక్కి జరుగు తున్న వివాహ కార్యక్రమంలో పాలు పంచుకోబోతున్నా డని చెప్పలేదు కులకర్ణిగారు.

'తప్పకుండా... అతను నాకు కనిపించిన వెంటనే మీరు రమ్మన్నారని గట్టిగా చెపుతాను..' అంటూ సెలవు తీసుకుని తన అంబాసిడర్‌లో కూర్చున్నారు.

యాక్సిలేటర్‌ని బలంగా అదిమి, హెడ్‌క్వార్టర్స్ వైపు పోనిచ్చాడు చంద్ర.

**(అయిపోయింది)**